హెచ్. వాన్ డామ్

యవ్వన పిల్లలకు
బైబిలు కథలు
2వ సంపుటి

యవ్వన పిల్లలకు బైబిలు కథలు
2వ సంపుటి

బొమ్మలు : యూప్ క్రామర్

విషయ సూచిక

పాత నిబంధన

1.	రెండు కుటుంబాలు	12
2.	షేము, హాము మరియు యాపేతు	14
3.	లోతును అబ్రాహాము విడిపించుట	16
4.	ఇస్సాకు మరియు రిబ్కా	18
5.	దేవుని చేత యాకోబు దీవించబడుట	20
6.	యోసేపు తన సహోదరులను క్షమించుట	22
7.	మోషే, అహరోను మరియు మిర్యాము	24
8.	కోరహు, దాతాను, మరియు అబీరాము	26
9.	శపించే ప్రవక్తయైన బిలాము	28
10.	బిలాము ఇశ్రాయేలును ఆశీర్వదించుట	30
11.	ఆకాను పాపము	32
12.	సూర్యుడా, నిలిచిపో!	34
13.	దెబోరా మరియు బారాకు	36
14.	ధనవంతుడైన యోబు	38
15.	భీదవాడైన యోబు	40
16.	యోబు స్నేహితులు	42
17.	నోబు యాజకులు	44
18.	సిక్లగులో దావీదు	46
19.	దావీదు మరియు మందసము	48
20.	దావీదు మరియు మెఫీబోషెతు	50
21.	దావీదు ప్రజలను లెక్కించుట	52
22.	సొలొమోను, మందిరాన్ని నిర్మించుట	54
23.	దేవుని మందిరమైన ఆలయము	56

24.	సొలొమోను పాపము: రెండు రాజ్యాలు	58
25.	నాబోతు ద్రాక్షా తోట	60
26.	ఇశ్రాయేలులో దేవుడు లేడా?	62
27.	ఎలీషా, ప్రవక్తగా మారుట	64
28.	ఏలీయా పరలోకానికి వెళ్ళుట	66
29.	దేవుని ఆశీర్వాదము	68
30.	దేవుని నుండి శిక్ష	70
31.	ఎలీషా యుద్ధమునకు వెళ్ళుట	72
32.	బీద విదవరాలు	74
33.	షూనేములో ఎలీషా	76
34.	మరణించిన బాలుడు తిరిగి జీవించుట	78
35.	ఇంకా మరిన్ని ఆశీర్వాదములు	80
36.	ప్రభువు తన సేవకుడిని సురక్షితముగా ఉంచుట	82
37.	చిట్టచివరికి రక్షించబడెను	84
38.	గొప్ప అవసరతలో	86
39.	ప్రభువు సహాయము చేయును	88
40.	ఎలీషా మరణించుట	90
41.	ఇమ్మానుయేలును గూర్చి యెషయా ప్రవక్త పలుకుట	92
42.	ద్రాక్షాతోటను గురించిన యెషయా పాట	94
43.	హిజ్కియా రాజు మరియు విడిపించబడిన యెరూషలేము	96
44.	హిజ్కియాను యెషయా మూడుసార్లు సందర్శించుట	98
45.	దేవుని చేత మనష్షే రాజు మార్చబడెను	100
46.	ప్రవక్తగా ఉండటానికి ప్రభువు యిర్మీయాను పిలుచుట	102
47.	యిర్మీయా మరియు గ్రంధము	104
48.	యిర్మీయా నడికట్టు మరియు మట్టి పాత్ర	106

49.	యిర్మీయా మరియు చెక్క కాడి	108
50.	చెరసాలలో యిర్మీయా	110
51.	గొయ్యిలో యిర్మీయా	112
52.	యెరూషలేము నాశనమైనది	114
53.	యిర్మీయా మరియు చెరలు	116
54.	యిర్మీయా ఐగుప్తుకు వెళ్ళుట	118
55.	దానియేలు మరియు నెబుకద్నెజరు	120
56.	దానియేలు మరియు బెల్షజరు	122
57.	అవిధేయురాలైన రాణి	124
58.	ఒక కొత్త రాణి	126
59.	కోపగించిన శత్రువు	128
60.	గొప్ప ఆపదలో	130
61.	రాజు వద్దకు	132
62.	మొర్దెకై ఘనపరచబడెను	134
63.	హామాను అంతము	136
64.	ప్రభువు సహాయము చేయును	138
65.	ఒక ప్రత్యేకమైన దినము	140
66.	కనానుకు తిరిగి వచ్చుట	142
67.	మందిర నిర్మాణము	144
68.	ఎజ్రాతో పాటు కనానుకు తిరిగి వచ్చుట	146
69.	నెహెమ్యా యెరూషలేముకు వెళ్ళుట	148
70.	నెహెమ్యా యెరూషలేము ప్రాకారములను నిర్మించుట	150
71.	నెహెమ్యా మరియు అతని శత్రువులు	152
72.	ఎజ్రా, ప్రజలకు బోధించుట	154
73.	రెండవసారి నెహెమ్యా యెరూషలేముకు వచ్చుట	156

క్రొత్త నిబంధన

1.	యోసేపు..... అతడు ఆయనకు యేసు అని పేరు పెట్టాడు	160
2.	యేసు అరణ్యములో శోధింపబడుట	162
3.	యేసు ప్రభువు మందిరాన్ని శుద్ధీకరించుట	164
4.	యేసు ప్రభువు మరియు నికోదేము	166
5.	యేసు మరియు సమరయ స్త్రీ	168
6.	యేసు ప్రధాని కుమారున్ని స్వస్థపరచుట	170
7.	సుంకరియైన లేవిని యేసు ప్రభువు పిలుచుట	172
8.	బేతెస్డ వద్ద యేసు	174
9.	మరణించిన బాలుడు మరల బ్రతికింపబడుట	176
10.	రెండు ఇండ్లు	178
11.	యేసు శతాధిపతి సేవకున్ని స్వస్థపరచుట	180
12.	యేసు మరియు పాపియైన స్త్రీ	182
13.	యేసు మరియు పేతురు నీళ్ళ మీద నడుచుట	184
14.	యేసు ప్రభువు మరియు కనానీయ స్త్రీ	186
15.	మూర్ఛరోగం గల బాలున్ని యేసు స్వస్థపరచుట	188
16.	పది మంది స్వస్థపడ్డారు - తొమ్మిది మంది ఎక్కడ?	190
17.	ఐదుగురు బుద్ధిగల కన్యకలు మరియు ఐదుగురు బుద్ధిలేని కన్యకలు	192
18.	యేసు సిలువ వద్ద మరియ	194
19.	పునరుత్థాన మరియు అరోహణ దినమునకు మధ్య	196
20.	మరియొక్క పన్నెండవ అపోస్తలుడు	198
21.	కుంటివాడు స్వస్థపరచబడుట	200
22.	చెరసాలలో అపోస్తలులు	202
23.	అననీయా మరియు సప్పీరా ప్రభువుతో అబద్దమాడుట	204
24.	మరల చెరసాలలో	206
25.	పరిచారకులు	208

26. స్తెఫను 210
27. ప్రభువు కార్యము కొనసాగును 212
28. గారడివాడైన సీమోను 214
29. ఫిలిప్పు మరియు నపుంసకుడు 216
30. పేతురు ప్రయాణమై వెళ్ళుట 218
31. కొర్నేలీ 220
32. కొర్నేలి ఇంటిలో పేతురు 222
33. పౌలు, బర్నబాలు ప్రయాణమై వెళ్ళుట 224
34. అంతియొకయ మరియు ఈకోనియాలో పౌలు 226
35. లుస్త్రలో పౌలు మరియు బర్నబా 228
36. వచ్చి మాకు సహాయము చేయుము - లుదియా 230
37. థెస్సలోనికయ మరియు బెరయలో 232
38. ఏథెన్సులో పౌలు 234
39. కొరింథీలో పౌలు 236
40. ఎఫెసీలో పౌలు 238
41. కంసాలివాడైన దేమేత్రియ 240
42. త్రోయలో పౌలు 242
43. యోరూషలేమునకు ప్రయాణము 244
44. యెరూషలేములో పౌలు 246
45. మహా సభ ఎదుట పౌలు 248
46. అధిపతియైన ఫెలిక్సు ఎదుట పౌలు 250
47. ఫేస్తు ఎదుట పౌలు 252
48. అగ్రిప్ప రాజు 254
49. పౌలు రోమాకు ప్రయాణించడము 256
50. ఓడ బ్రద్దలగుట 258
51. మెలితే ద్వీపము మీద 260
52. రోమాలో పౌలు 262

ముందుమాట

మొదటి పుస్తకము వలె చిన్న పిల్లలకు బైబిలు కథల యొక్క ఈ రెండవ పుస్తకములోని 125 బైబిలు కథలు వీలైనంత సులువుగా చెప్పబడ్డాయి.

'ఒక' కథ తప్ప అన్ని కథలు కొత్తవే. అవి మొదటి పుస్తకములో చెప్పబడలేదు. నేను బైబిలును మొదటి నుండి మరల ఆరంభించగా అనేక కథలను విడిచిపెట్టవలసి వచ్చింది. పొందికను భద్రపరచడానికి నేను కొన్ని కథలకు ఉపోద్ఘాతాన్ని జతపరిచాను. అలాంటి ఉపోద్ఘాతములో మొదటి పుస్తకములో ఇదివరకే చెప్పబడిన కథల సారాంశాన్ని తెలియజేశాను.

మొదటి పుస్తకము అత్యంత సులువైన కథలను కలిగియున్నది. కాబట్టి నేను కష్టతరమైన పదాల వాడకాన్ని నిరోధించడానికి మళ్ళీ ప్రయత్నించినప్పటికి ప్రస్తుత పుస్తకములోని కొన్ని కథలు కొంచెం కష్టతరముగా ఉంటాయి.

ప్రభువు ఆశీర్వాదాలతో తమ (చిన్న) పిల్లలను పెంచడములో ఈ పుస్తకము తల్లిదండ్రులకు సహాయపడాలనేదే నా కోరిక.

హెచ్. వాన్ డామ్

హౌడా, మే 2000

పాత నిబంధన

ఉచిత పంపిణి మాత్రమే
FOR FREE DISTRIBUTION ONLY

1. రెండు కుటుంబాలు

ప్రభువు ప్రతి ఒక్కటి ఎంతో చక్కగా, సుందరముగా చేసియున్నాడు!

సూర్యుడు, చంద్రుడు, కోట్లకొలది నక్షత్రాలు దేవుడు ఎంతటి బలవంతుడైయున్నాడోనన్న దాన్ని మనకు చూపుచున్నాయి. ప్రభువు ఎంతటి జ్ఞానవంతుడైయున్నాడోనన్నది జంతువులు, మొక్కలు, ఆకాశ పక్షులు, సముద్ర చేపలు మనకు చెబుతున్నాయి. ఆదాము, అవ్వలు మొదటి వ్యక్తులు. వారు కూడ దేవుని చేత సృష్టించబడ్డారు. వారు ప్రభువును సేవించి ఆయనను పరదైసులో స్తుతించారు. భూమి మీద బాధ, దు:ఖం, ఆకలి దప్పికలు లేకుండెను. తాను చేసిన ప్రతి ఒక్కదానిని సృష్టికర్త ఎంతో చక్కగా చూసుకొన్నాడు!

కాని అయ్యో, అది ఆ విధముగానే నిలిచి యుండలేదు. ఆదాము, అవ్వలు అవిధేయులైనారు. వారు దేవునికి గొప్ప శత్రువైన అపవాది మాటను విన్నారు. "ఆ వృక్ష ఫలమును తినకూడదు" అని దేవుడు చెప్పిన వృక్ష ఫలములను వారు తిన్నారు. ఆ విధముగా వారు పాపాత్ములై ఘోరమైన వ్యక్తులుగా మారారు.

వారి జీవితాలలోకి విచారము కూడ వచ్చింది. అది పాపము వలన వచ్చింది. ఏమి సంభవించెను? వారికి కయీను, హేబెలు అనే ఇద్దరు కుమారులు పుట్టారు. ఆ బాలలు పెరిగినప్పుడు విచారకరమైనది ఒకటి సంభవించెను. కయీను తన సహోదరుడైన హేబెలును వధించాడు. భయంకరమైనది!

చూడండి, బయటకు నడుచుకొంటూ వెళ్ళుచున్న కయీనును మనము చూచుచున్నాము. లేదు! అతడు తన తండ్రి వద్దకు లేక తల్లి వద్దకు వెళ్ళడము లేదు. అతడు తన తల్లి దండ్రుల నుండి మరియు దేవుని నుండి కూడ దూరముగా, మరింత దూరముగా నడుచుకొంటూ వెళ్ళుచున్నాడు. ప్రభువు లేకున్నా తాను సంతోషముగా జీవించగలనని అతడు భావించుచున్నాడు. అది అత్యంత విచారకరమైన భాగము. అతడు ఒక సుదీర్ఘ కాలము పాటు నడిచిన తరువాత పని చేయడము మొదలుపెట్టాడు. అతడు ఒక పట్టణమును నిర్మించాడు. సహజముగా అది మొదట చాలా చిన్న పట్టణముగా ఉండెను. అతడు తన గుడిసె చుట్టు కొమ్మలను ఉంచి, ఇసుక గోడను కట్టి యుండవచ్చును. అప్పుడు అతడు ఆ పట్టణములో నివసించడానికి వెళ్ళాడు. లేదు! అతడు ఒంటరిగా జీవించడము లేదు. కయీను ఒక స్త్రీని పెండ్లి చేసుకొన్నాడు. వారికి పిల్లలు పుట్టారు. ఆ పిల్లలు పెరిగి పెద్దవారైనప్పుడు వారికి కూడ పిల్లలు పుట్టారు. ఆ విధముగా ఆ పట్టణములో మరింత మంది ప్రజలు నివసించారు. వారంతా కయీను బంధువులే.

ఆ ప్రజలలో ఒకని పేరు లెమెకు. లెమెకు ఇద్దరు స్త్రీలను పెండ్లి చేసుకొన్నాడు. ప్రభువు దానిని కోరుకోలేదు. ప్రభువు ఆదాముకు ఒకే ఒక భార్యను ఇవ్వలేదా? లెమెకుకు ముగ్గురు కుమారులు పుట్టారు. అతని మొదటి కుమారుని పేరు యాబాలు. గుడారములు ఎలా వేసుకొనవలెనో యూబాలు ప్రజలకు నేర్పించాడు. రెండవ కుమారుని పేరు యూబాలు. అతడు సితారా, పిల్లన గ్రోవి వంటి సంగీత పరికరాలను తయారు చేశాడు. మూడవ కుమారుని పేరు తూబల్కయీను. అతడు రాగి, ఇనుప పనిముట్లను చేశాడు. అతడు ఖడ్గాలను, కత్తులను కూడ చేశాడు. అతని తండ్రియైన లెమెకుకు అవి చాలా అత్యధికముగా నచ్చాయి! ఈ ఆయుధములతో లెమెకు తన్ను తానుఇ ఎంతో బలవంతునిగా, యోధునిగా భావించుకొన్నాడు! 'ఒకవేళ ఎవరైనా ఏదైనా నాకు చేస్తే, నేను అతనికి తిరిగి చెల్లిందెను. నేను అతనిని వంద సార్ల కంటే ఎక్కువగానే గట్టిగా కొట్టెదను! అవును. నా ఆయుధములతో నేను అతడు చనిపోయే వరకు కొడుతాను! నన్ను గాయపరిచేది బాలుడు అయినా సరే ఆ విధముగా నాకు నేను పగ తీర్చుకొంటాను. నా



కంటే అధిక బలవంతుడు ఎవరు లేరు' అని అతడు చెప్పాడు. లెమెకు ఎంతటి క్రూరుడు, గర్విష్టి! ప్రభువు కోరుకొనేదానిని లెమెకు అడుగడము లేదు. అతడు దేవుని గురించి కూడ ఆలోచించడం లేదు. అతని దుష్ట హృదయము చెప్పే దానిని మాత్రమే అతడు చేయాలని కోరుచున్నాడు. కయీను బంధువుల మధ్యలో ప్రభువును ప్రేమించిన వారు ఒక్కరైనా కూడ



ఉన్నారా? లేరు. వారిలో ఏ ఒక్కరి పేరు బైబిలులో పేర్కొనబడలేదు. అది ఎంత విచారకరమైన విషయము!


ఇప్పుడు మనము ఆదాము, అవ్వల వద్దకు తిరిగి వద్దాము. హేబెలు చంపబడినప్పుడు వారు ఎంతగానో దు:ఖించారు. అదృష్టవశాత్తు ప్రభువు వారికి మరో కుమారున్ని అనుగ్రహించాడు. వారు అతనికి షేతు అని పేరు పెట్టారు. షేతు పెద్దవాడైనాడు. అతనికి కూడ పిల్లలు పుట్టారు. తరువాత ఆ పిల్లలకు కూడ పిల్లలు పుట్టారు. వారు కయీను కుటుంబము వలె ఒక పెద్ద కుటుంబముగా మారారు. కాని కయీను కుటుంభానికి షేతు కుటుంబము మరింత విభిన్నముగా ఉన్నది. షేతు కుటుంబములో ప్రభువును ప్రేమించే వారు అనేక మంది ఉన్నారు. వారు ప్రభువును గురించి ఆలోచిస్తున్నారు. వారు ఆయనకు లోబడవలెనని ఆశించుచున్నారు. ఎందుకలా? షేతు కుటింభీకులు పుట్టినప్పుడు వారికి దుష్ట హృదయాలు లేవా? నిశ్చయముగా అతని కుటుంబము కయీను కుటుంబము కంటే ఉత్తమమైనదేమి కాదు. ఉత్తమమైనదా? అది నిజము. కాని మన దుష్ట హృదయముల కంటే ప్రభువు బలవంతుడై యున్నాడు. ఆయన మనకు ఒక నూతన హృదయమును అనుగ్రహించగలడు. అప్పుడు నీవు ప్రభువును ప్రేమిస్తావు. అప్పుడు నీవు ఆయనకు లోబడవలెనని ఆశిస్తావు. ఆ విధముగా ప్రభువు శత్రువులను మిత్రులనుగా చేయును. అది అలాంటి అద్భుతము. అవును, ప్రభువు మాత్రమే అది చేయగలడు. ఆయన అది ఇంకా చేయగలడు. ఆయన దానిని ఇంకా చేయాలని కోరుతున్నాడు. మనము ఆ అద్భుతము కొరకు అనుదినము ప్రార్థించవలెను.

షేతు కుటుంబ సభ్యులలో అనేకులు తరచు కలిసి కూడుకోవడాన్ని చూడగలము. వారేమి చేస్తారు? వారు ప్రభువుకు ప్రార్థిస్తారు. మనము ఆదివారము నాడు సంఘములో చేయునట్లే వారు ఒకరితో మరొకరు, ఒకరికొరకు మరొకరు ప్రార్థిస్తారు. అప్పుడు వారు ప్రభువును గురించిన భయభక్తులతో కలిసి మాట్లాడుకొంటారు. ఆ విధముగా వారు కలిసికట్టుగా ప్రభువును సేవించుదురు. ఎందుకు? వారు ప్రభువును ప్రేమించారు గనుక. ఎంతగా దీవించబడిన ప్రజలు!

2. షేము, హాము మరియు యాపేతు

అది భూమి మీద అత్యంత దారుణముగా మారెను. నీకు షేతు కుటుంబము గుర్తున్నదా? మొదట ప్రభువుకు భయపడినవారు అనేక మంది ఉన్నారు. అయితే తరువాత పుట్టిన ప్రజలలో అనేకులు పాపములో జీవించారు. దాదాపుగా వారిలో ఎవరికి కూడ ప్రభువుకు లోబడాలనే ఆశ లేదు. అప్పుడు దేవుని శిక్ష వచ్చింది. చాలా సుదీర్ఘ కాలము పాటు, చాలా చాలా తీవ్రంగా వర్షము కురిసింది. జల ప్రళయము వచ్చింది. ప్రతి ఒక్కరూ మునిగిపోయారు. నోవహు, అతని ముగ్గురు కుమారులు మాత్రమే రక్షించబడ్డారు. ఆ కుమారుల పేర్లు షేము, హాము మరియు యాపేతు. వారు నోవహు నిర్మించిన ఓడలో ప్రవేశించడానికి అనుమతించబడ్డారు. ఈ మనుష్యుల యొక్క నలుగురు భార్యలు కూడ ఓడలో ఉన్నారు. వారు ఓడలో సురక్షితముగా ఉన్నారు.

నోవహు దేవుని బిడ్డ. కాని ప్రభువు పిల్లలు కూడ పాపపు పనులు చేయగలరు. నోవహు విషయములో కూడ అది వాస్తవమై యుండెను. ఏమి జరిగింది? నోవహు ద్రాక్షా తోటను నాటాడు. అతని ద్రాక్షా తోటలో అనేక ద్రాక్షాపండ్లు పెరిగాయి. ద్రాక్షా నుండి వచ్చిన రసముతో నోవహు ద్రాక్షా రసాన్ని తయారు చేశాడు. ద్రాక్షా రసము త్రాగడానికి చక్కగా ఉంటుంది. కాని నీవు



మత్తుడవు కాగలవు గనుక నీవు దానిని అత్యధికముగా సేవించకూడదు.

ఒక రోజున తాను తయారు చేసిన ద్రాక్షా రసము నుండి కొంత నోవహు త్రాగాడు. అతడు మత్తుడైనాడు. మత్తుడైన వ్యక్తికి తానేమి చేయుచున్నాడో తెలియదు. ఏలయనగా అతడు ఇక ఏమాత్రము స్పష్టముగా ఆలోచించలేడు.

ఇప్పుడు నోవహు ఏమి చేశాడు? అతడు తన బట్టలన్ని ఊడదీశాడు. అప్పుడు అతడు తన గుడారములో నేల మీద పండుకొని నిద్రపోయాడు. గుడారము తెరచి యుంటుంది గనుక అక్కడ దిగంబరిగా పండుకొన్న అతనిని ప్రతి ఒక్కరూ చూడగలరు. నోవహు చేసిన పని సరియైనది కాదు. ప్రతి ఒక్కరూ బట్టలు ధరించుకోవలెనని ప్రభువు కోరుచున్నాడు.

ఏవరో సమీపించుచున్నారు. అది హాము. అతడు ఆగి తెరచుకొనియున్న గుడారములోకి తొంగి చూశాడు. అక్కడ పండుకొనియున్న తన తండ్రిని చూశాడు. నిశ్చయముగా హాము భయకంపితుడై చాలా దు:ఖపడాలి. కాని లేదు! హాము నవ్వాడు. అతడు ఎగతాళి చేసే విధముగా నవ్వాడు. అప్పుడు హాము తన సహోదరులైన షేమును, యాపేతును కలుసుకోవడానికి వెళ్ళాడు. అతడు వారికి చెప్పడానికి తొందరపడ్డాడు. వారు దానిని చూసినప్పుడు వారు కూడ నవ్వుతారని అతడు భావించాడు.

అయితే తమ తండ్రిని గురించి షేము, యాపేతులు విన్నప్పుడు వారేమి చేశారు? వారు నవ్వలేదు. వారు కలిసికట్టుగా పెద్ద దుప్పటిని తీసుకొని దానిని తమ భుజాల మీద పెట్టుకొన్నారు. అప్పుడు వారు కలిసికట్టుగా గుడారములోకి వెనుక నుండి నడుచుకొంటూ వెళ్ళారు. ఈ విధముగా వారు తమ తండ్రిని చూడలేదు. వారు గుడారములోకి వచ్చినప్పుడు దుప్పటిని దింపారు. ఈ విధముగా వారు తమ తండ్రిని దుప్పటితో కప్పారు. ఇప్పుడు ఇతరులు అతనిని ఏ మాత్రమును చూడలేరు. ఈ ఇద్దరు బాలలు తమ తండ్రిని ఎగతాళి చేయదలచుకోలేదు. వారు తమ తండ్రిని ప్రేమించారు. అతడు ఏదైనా తప్పు చేసినప్పుడు కూడ వారు అతనిని గౌరవించారు.

కొంత సేపటి తరువాత నోవహు మేల్కొన్నాడు. అతడు ఇక ఏ మాత్రము మత్తునిగా లేడు. తాను చేసినదేమిటో గుర్తించాడు. కాని ఎవరు అతని మీద దుప్పటిని ఉంచారు? ఏమి జరిగినదో నోవహు గ్రహించాడు. గనుక అది హాము యొక్క భయానకమైన పాపము. ప్రభువు అది ప్రతి ఒక్కరికి, మనకు కూడ చెబుతున్నాడు.

వినండి! నోవహు మాట్లాడటము మొదలు పెట్టాడు. నోవహు దేవుని సేవకుడు గనుక మాట్లాడుతున్నది నిజముగా ప్రభువైయున్నాడు. అతడు ప్రభువు వాక్కును పలికాడు. అది నోవహు మాట్లాడవలసిన ప్రభువు సందేశమైయున్నది. వినండి: నోవహు హాము మీద శాపమును ఉంచాడు. హాము దేవుని చేత శిక్షించబడుతాడు. హాముకు పెద్ద కుటుంబము ఉంటుంది. తరువాత వారు పెద్ద దేశములుగా మారుతారు. అలా ఆ దేశములకు హాము నిజానికి తండ్రియైయున్నాడు. ఈ దేశాలన్ని షేము, యాపేతు దేశాలకు సేవకులుగా ఉంటారు. హాము దేశాలు భానిస దేశాలుగా ఉంటాయి. కాని షేము, యాపేతులు ఆశీర్వాదాలను పొందుకొన్నారు. షేముకు ఇవ్వబడిన అత్యంత గొప్ప ఆశీర్వాదము ఏమిటో మీకు తెలుసా? షేము కుటుంబము నుండి రక్షకుడైన యేసు ప్రభువు జన్మిస్తాడు. ఆయన ప్రతి దేశము నుండి అనేక మంది ప్రజలను రక్షిస్తాడు.

హాము దేశాల నుండి కూడ రక్షించునా? అవును, ఈ భానిస దేశాల నుండి కూడ ప్రజలను రక్షించును. ఎంత అద్భుతమైనది! అవును, పాపము భయంకరమైనది. కాని అత్యంత గొప్ప పాపి కూడ రక్షించబడగలడు. ఆ విధముగా దేవుడు ఎంతో బలవంతుడై యున్నాడు! ప్రభువు ఎంతో మంచివాడు! కాబట్టి మనము ఎంత నీచముగా పాపము చేసినా కూడ మనము రక్షించబడటము కూడా సాధ్యమే.

3. లోతును అబ్రాహాము విడిపించుట


అబ్రాహాము ఎవరు? అబ్రాహాము దేవుని బిడ్డ. అతడు ఎల్లప్పుడు దేవుని బిడ్డగా లేడు. మొదట అతడు విగ్రహాలను ఆరాధించిన ప్రజలుగల దేశములో జీవించాడు. అబ్రాహాము కూడ అదే చేశాడు. తరువాత అబ్రాహాము విషయములో పరిస్థితులు మారాయి. అప్పుడు అతడు ప్రభువును ప్రేమించడము మొదలుపెట్టాడు. అతడు ప్రభువుకు లోబడ్డాడు. అది ఎలా సంభవించింది? ప్రభువే స్వయముగా కార్యము చేశాడు. ఎంత అద్భుతము! అవును, ప్రభువు మాత్రమే దానిని చేయడానికి సమర్థుడు.

తన భార్య శారాతో పాటు, తన సకల సేవకులతో, తన గొర్రెలతో, పశువులతో, తనకున్న ప్రతి ఒక్క దానితో తన దేశమును విడిచిపెట్టమని ప్రభువు అబ్రాహాముకు చెప్పాడు. ప్రభువు అతనిని కనాను దేశమునకు పంపాడు. "అబ్రాహామా, నేను నిన్ను గొప్ప దేశముగా చేసెదను. ఆ పెద్ద దేశము ఈ కనాను దేశములో నివసించును. అది నా దేశముగా ఉండును. తరువాత ఆ ప్రజల నుండి యేసు ప్రభువు జన్మించును. ఆయన కోట్లకొలది ప్రజలకు రక్షకునిగా ఉండును" అని ప్రభువు చెప్పాడు.

లోతు అబ్రాహాముకు అన్న కుమారుడై యున్నాడు. అతడు అబ్రాహాముతో కనానుకు ప్రయాణించాడు. వారు కనానుకు చేరుకొన్న తరువాత లోతు, అతని కుటుంబముతో పాటు అతని సేవకులు, పశువులు సొదొమలో జీవించడానికి వెళ్ళారు. అబ్రాహాము మరో చోట జీవించడానికి వెళ్ళాడు.

ఒక దినమున తన వైపు పరుగెత్తుకొంటూ వచ్చుచున్న మనుష్యున్ని అబ్రాహాము చూశాడు. అతడు చాలా వేగముగా పరుగెత్తుచున్నాడు. అతడు చాలా విచారముగా ఉన్నాడు. ఆ మనుష్యుడు ఎవరు? ఏమి జరిగింది?

'అబ్రాహాము' అని అతడు ఊపిరి పీల్చుకొంటూ చెప్పాడు. 'అబ్రాహాము, ఏదో భయంకరమైనది జరిగింది. శత్రువులు సొదొమకు వచ్చారు. వారు ప్రతి ఒక్కటి తీసుకొని వెళ్ళారు. వారు సమస్త ప్రజలను, జంతువులను తీసుకెళ్ళారు. ప్రతి ఒక్కటి' అని అతడు చెప్పాడు. అబ్రాహాము ఎంతగా విభ్రాంతి చెందాడు! ఈ శత్రువులు ఎవరు మరియు ఎందుకు వారు ఇది చేశారు? కనాను దేశములో అనేక పట్టణములు కలవు. ఆ పట్టణాలలో ఒక దానికి కదొర్లాయోమెరు రాజుగా ఉన్నాడు. అయితే అతడు వాస్తవానికి సొదొమ, గొమొర్ర పట్టణాలతో పాటు మిగతా కొన్ని ఇతర పట్టణాల మీద పాలించుచున్నాడు. ఆ పట్టణాలు అతనికి ఎల్లప్పుడు ధనమును చెల్లించవలసి యున్నది కాని అది చేయడము వారికి ఏ మాత్రం ఇష్టము లేదు. వారితో పోరాడటానికి కదొర్లాయోమెరు వచ్చాడు. అతనికి సహాయముగా మిగతా నలుగురు రాజులు, వారి సైన్యములు ఉన్నాయి. ఎవరు గెలిచెదరు? కదొర్లాయోమెరు, అతని మిత్రులు గెలిచారు. వారు సొదొమ, ఇతర పట్టణాల నుండి ప్రతి ఒక్కటి తీసుకొని వెళ్ళారు: సకల పురుషులను, స్త్రీలను, పిల్లలను, జంతువులను తీసుకెళ్ళారు. గనుక వారు నిజమైన దొంగలై యున్నారు. కాని ఒక వ్యక్తి తప్పించుకొన్నాడు. ఈ మనుష్యుడు ఇప్పుడు ప్రతి ఒక్కటి అబ్రాహాముకు చెప్పడానికి వచ్చాడు. అబ్రాహాము విభ్రాంతి చెందాడు. మరి ప్రత్యేకముగా సకల సంపదలతో పాటు లోతును కూడా తీసుకొని పోయారని విన్నప్పుడు విభ్రాంతి చెందాడు. ఇప్పుడు అబ్రాహాము ఏమి చేయును? దాని గురించి ఎక్కువ సేపు అతడు ఆలోచించనక్కర లేదు. తన సేవకులందరూ తన వద్దకు రావాలని అతడు పిలిచాడు. ప్రతి సేవకుడు అతని నుండి ఒక ఆయుధాన్ని అనగా ఖడ్గాన్ని, బల్లెమును, లేక ఏదైనా మరొక ఆయుధాన్ని తీసుకొన్నారు. ఈ విధముగా అతని వద్ద మూడువందల పద్దెనిమిది మనుష్యులతో కూడిన సైన్యము ఉండెను. "మనము శత్రువును తరిమి కొట్టెదము. మనము



ఖైదీలను విడిపించడానికి ప్రయత్నించెదము'' అని అబ్రాహాము చెప్పాడు. వారు వీలైనంత వేగముతో బయటకు వెళ్ళారు. వారు రాత్రి వేళ శత్రువుకు సమీపముగా వచ్చారు. అబ్రాహాము తన సైన్యములో రెండు గుంపులను చేశాడు. ఈ రెండు గుంపులు శత్రువు చుట్టూ ఒక వృత్తాకారములో ఆవరిస్తారు. ఆ విధముగా వారు చిక్కుకొన్నారు. ఒకే సమయములో అబ్రాహాము సైనికులంతా దాడి చేశారు. శత్రువుకు ఎంతటి విభ్రాంతి! వారు అది ఊహించలేదు. అనేక మంది శత్రువులు చంపబడ్డారు. ఇతరులు పారిపోయారు. అబ్రాహాము సైనికులు వీలైనంత వేగంగా వారి వెంట పరిగెత్తారు.

చూడండి, ఒక పెద్ద ఊరేగింపు తిరిగి వచ్చుచున్నది. అది సకల ఖైదీలతో పాటు వచ్చుచున్న అబ్రాహాము సైన్యము. వారి నుండి శత్రువు తీసుకొన్న ప్రతి దానిని కూడ వారు మరల తెచ్చారు.


వారు సొదొమను చేరుకొన్నప్పుడు ''అబ్రాహామా, మా భార్యలు, పిల్లలు, సేవకులు తమ ఇండ్లకు తిరిగి వెళ్ళనివ్వుము? శత్రువు దొంగిలించిన ప్రతి ఒక్కటి నీ మట్టుకు నీవే ఉంచుకోవచ్చు. నీవు మమ్ములను విడిపించావు గనుక నీవు దీనిని తీసుకోవచ్చును' అని సొదొమ రాజు చెప్పాడు.

కాని ''లేదు, నాకు ఏది అక్కర లేదు. ఒకవేళ నేను దానిని తీసుకొంటే నేను అబ్రాహామును ధనవంతున్ని చేసియున్నాను అని నీవు చెప్పగలవు' అని అబ్రాహాము చెప్పాడు.

అనుకోకుండా మరొకరు వారి వద్దకు వచ్చారు. అతని పేరు మెల్కీసెదెకు. అతడు షాలేము అని పిలువబడే చిన్న పట్టణమునకు రాజైయున్నాడు. చూడండి, అతని వద్ద రొట్టె, ద్రాక్షారసము ఉన్నది. అతడు దీనిని అబ్రాహాముకు, అతని మనుష్యులకు ఇచ్చాడు.

ఇప్పుడు అతడు ఏమి చేయును? అతడు తన చేతులను అబ్రాహాము మీద చాపి దీవించాడు. అతడు దేవుని నామములో అతనిని దీవించాడు. అవును, ఏలయనగా మెల్కీసెదెకు మహోన్నతుడైన దేవునికి యాజకునిగా కూడ ఉన్నాడు. మెల్కీసెదెకు కూడ ప్రభువును స్తుతించుచున్నాడు. ఏలయనగా అబ్రాహాముకు విజయాన్ని అనుగ్రహించింది ప్రభువే గనుక.

అబ్రాహాము మౌనముగా, భక్తి శ్రద్ధలతో వినుచున్నాడు. ప్రభువు దేవుని సేవకుడైన ఈ యాజకున్ని పంపాడని అతనికి తెలుసు. ప్రభువు ఎంతటి మంచివాడు! తన కృతజ్ఞతను చూపడానికి అబ్రాహాము మెల్కీసెదకుకు కానుకలనిచ్చాడు. అతడు సమస్తములో పదవ భాగమును ఇచ్చాడు. అబ్రాహాము ఎలా ప్రతి ఒక్కటి తీసుకోవద్దని కోరుకొన్నాడో మీకు గుర్తున్నదా? అయినను అబ్రాహాము చాలా ధనవంతుడైయున్నాడు. దేనితో? దేవుని ఆశ్వీరాదములతో. అవును, ప్రభువు ఆశీర్వాదములు మాత్రమే నిన్ను నిజమైన ధనవంతునిగా చేయును. అలాగే ప్రభువు కూడ ఇదే మనకు చెబుతున్నాడు.



4. ఇస్సాకు మరియు రిబ్కా

ఇస్సాకు ఎవరు? ఇస్సాకు అబ్రాహాము, శారాలకు పుట్టిన ఏకైక కుమారుడు. ఇస్సాకు పుట్టినప్పుడు వారు అప్పటికే వృద్ధులై యున్నారు. కాని ప్రభువు దానిని వాగ్దానము చేసియున్నాడు గనుక అది జరిగింది. తరువాత ఇస్సాకు ఒక గొప్ప దేశముగా మారును. ఆ దేశము నుండి యేసు ప్రభువు పుట్టును.


బాగా వృద్ధురాలైన తరువాత శారా మరణించింది. ఇస్సాకు, అబ్రాహాములు చాలా దు:ఖించారు కాని ఇప్పుడు శారా సదాకాలము ప్రభువుతో ఉన్నదని వారికి తెలియును.

ఇస్సాకు పెరిగి పెద్దవాడైనాడు. తండ్రియైన అబ్రాహాము బాగా వృద్ధుడైనాడు. నిశ్చయముగా అతడు కూడ త్వరలోనే మరణించును. తాను మరణించక ముందే ఇస్సాకు పెండ్లిని చూడాలని అబ్రాహాము ఆశించాడు. కాని ప్రభువును సేవించే అమ్మాయిలు కనాను దేశములో లేరు. ఇస్సాకు అలాంటి అమ్మాయిని పెండ్లి చేసుకోకూడదు. అయితే ఇస్సాకు ఎవరిని పెండ్లి చేసుకోవాలి.

ఎంతో కాలము నుండి తనతో పని చేయుచున్న ఒక వృద్ధ సేవకున్ని అబ్రాహాము పిలిచాడు. అతని పేరు ఎలియాజరు. ''ఎలియాజరు, నేను పచ్చిన సుదూర దేశమునకు నీవు వెళ్ళాలి. ప్రభువును సేవించే ప్రజలు అక్కడే ఉంటారు గనుక అక్కడ నీవు ఇస్సాకుకు ఒక భార్యను వెదకవలెను' అని అతడు చెప్పాడు.

'కాని ఒకవేళ ఆ స్త్రీ నాతో పాటు రావడానికి ఇష్టపడకపోతే ఎలా? అప్పుడు నేను ఇస్సాకును ఆ దేశమునకు తీసుకొని వెళ్ళాలా?' అని ఎలియాజరు అడిగాడు. 'లేదు, అది అనుమతించబడదు. ఇది వాగ్దాన దేశము గనుక ఇస్సాకు ఇక్కడే జీవించుచూ నిలిచియుండవలెను. కాని ఎలియాజరు, వినుఁ! ప్రభువు నీతో పాటు వచ్చును. అనగా అది నిశ్చయముగా సవ్యముగా సాగునని దాని అర్థము'' అని అబ్రాహాము చెప్పాడు.

ఎలియాజరు అక్కడికి వెళ్ళుచున్నాడు. అతడు తనతో పాటు పది ఒంటెలను తీసుకొన్నాడు. వాటిని అన్నపానీయాలతో పాటు అందమైన నగలతో కూడ నింపాడు.



ఇది అరణ్యము గుండా సాగే చాలా, చాలా, సుదీర్ఘమైన ప్రయాణము.

తుదకు, ఎలియాజరు చేరుకొంటాడు. అతడు ఒక బావి దగ్గరకు వచ్చుచున్నాడు. ఇప్పుడు సాయంకాలమైనది గనుక అతడు అక్కడ ఒంటెలతో పాటు విశ్రమించుచున్నాడు.

వినండి. ఎలియాజరు ప్రార్థించుచున్నాడు. 'ప్రభువా, బావి నుండి నీళ్ళను చేదుకోవడానికి పట్టణము నుండి అమ్మాయిలు కొద్ది సేపటికి వస్తారు. నాకు త్రాగడానికి కొన్ని నీళ్ళను చేది ఇస్తారా అని నేను అమ్మాయిలలో ఒకరిని అడుగుతాను. అప్పుడు 'అవును, త్రాగండి. నీ ఒంటెలకు కూడ కొన్ని నీళ్లను చేదుతాను' అని ఆ అమ్మాయి చెబితే 'అప్పుడు ఆ అమ్మాయి ఇస్సాకుకు భార్య కావడము నీ చిత్తమని నేను నమ్ముతాను' అని అతడు మరింత భయభక్తులతో ప్రార్థించుచున్నాడు.

ఇంకా ఎలియాజరు ప్రార్థించుచుండగానే ఒక అమ్మాయి తన భుజాల మీద ఒక కూజాను పెట్టుకొని బావిని సమీపించుచున్నది. ఆమె కూజాను నీళ్ళతో నింపుతున్నది. ''నీ కూజా నుండి నేను కొన్ని నీళ్ళను త్రాగవచ్చా?' అని ఎలియాజరు ఆమెను అడిగాడు.

''అవును, మీకు కావలసినంత త్రాగండి. మీ ఒంటెలకు కూడ నేను నీళ్ళను చేదుతాను'' అని ఆమె చెప్పింది. అప్పుడు ఒంటెలన్ని తగినన్ని నీళ్ళు త్రాగే వరకు ఆమె బావి నుండి నీళ్ళను చేదుతున్నది.

ఎలియాజరు ఎంతగానో ఆశ్చర్యపోయాడు! అతడు ఎంతో సంతోషముగా ఉన్నాడు!

అతడు ఆమెకు కొన్ని బంగారు కడియాలతో పాటు అందమైన నగలను ఇచ్చాడు. అప్పుడు ఆమె ఎవరని అతడు అడగుచున్నాడు.

తన పేరు రిబ్కా అని ఆమె అతనికి చెప్పింది. ఆమె తండ్రి అబ్రాహాముకు సహోదరుడై యున్నాడు గనుక ఆమె అబ్రాహాముకు సంబంధించిన వ్యక్తి.

'మీరు వచ్చి మాతో పాటు ఉండండి. ఒంటెలకు కూడ తగినంత ఆహారము, గడ్డి ఉన్నది' అని రిబ్కా చెప్పింది.

ఎలియాజరు రిబ్కాతో పాటు వెళ్ళాడు. అయితే ప్రభువే స్వయముగా రిబ్కాను నియమించి యున్నాడు గనుక అతడు మొదట ప్రభువుకు వందనాలు చెల్లించాడు. ప్రభువు ఎంతగా మంచివాడు!

రిబ్కా ఇంటికి వెళ్ళింది. ఆమె ప్రతి ఒక్కటి తన తల్లిదండ్రులతో పాటు తన సహోదరుడైనా లాబానుకు కూడ చెప్పింది. లాబాను ఎలియాజరును కలుసుకోవడానికి వెంటనే వెళ్ళాడు. 'నాతో పాటు నేరుగా రండి' అని అతడు చెప్పాడు. ఒంటెలను చాలా చక్కగా చూచుకొన్నారు. అతడు అబ్రాహాము గురించి, సుదీర్ఘమైన ప్రయాణాన్ని గురించి, బావి వద్ద తాను చేసిన ప్రార్థన గురించి వారికి చెప్పాడు.

అతడు ప్రతి ఒక్కటి చెప్పడము ముగించినప్పుడు ఇస్సాకుకు భార్యగా కావడానికి అతనితో పాటు రిబ్కాను పంపడానికి వారంతా అంగీకరించారు. ఇది ప్రభువు చిత్తమని వారు గ్రహించారు. భోజనము చేసిన తరువాత వారు నిద్రించారు.

మరునాడు తెల్లారి వెంటనే ఎలియాజరు ప్రయాణాన్ని మొదలుపెట్టాలని ఆశించాడు. అయితే 'ఇంకా కొన్ని రోజుల పాటు మాతో గడుపండి' అని లాబాను చెప్పాడు. కాని లేదు, ఎలియాజరు ఉండటానికి ఇష్టపడలేదు. సాధ్యమైనంత త్వరగా ఇస్సాకు వద్దకు వెళ్ళాలని కూడ రిబ్కా ఆశించుచున్నది. అప్పుడు వారు వెళ్ళిపోతారు. వారు అనేక, అనేక దినముల తరువాత కనానుకు చేరుకొన్నారు. అనుకోకుండా పొలములో నడచుచున్న ఒకరిని రిబ్కా చూసింది. 'ఆ మనుష్యుడు ఎవరు?' అని ఆమె అడిగింది.

''అతడు ఇస్సాకు' అని ఎలియాజరు చెప్పాడు. అవును, ఇస్సాకు ప్రభువుకు ప్రార్థించడానికి ఒంటరిగా ఉండాలని ఆశించాడు గనుక అతడు పొలములోకి వెళ్ళాడు. వెంటనే రిబ్కా తాను కూర్చొన్న ఒంటె నుండి దిగింది. ఆమె ఇస్సాకు వద్దకు వెళ్ళింది.

ఇస్సాకు, రిబ్కాలు పెండ్లి చేసుకొన్నారు. వారు తల్లియైన శారా గుడారములో జీవించారు. ఇస్సాకు తన తల్లిని కోల్పోయాడు గనుక అతడు విచారముగా ఉండెను. కాని ఇప్పుడు ప్రభువు అతనికి భార్యను ఇచ్చాడు. అది అతనికి గొప్ప ఆదరణగా ఉండెను.

ఎలియాజరు వలె హృదయము నుండి తనకు నిజముగా ప్రార్థించువారిని, తన అవసరతను నిజముగా గుర్తుంచువారిని ప్రభువు చాలా చక్కగా చూచుకొనును. ప్రభువు ఇంకా అలా చేయాలని ఆశపడుచున్నాడు. కాబట్టి ''నీ నోటిని విశాలముగా తెరువుము...'' అని ఆయన చెబుతున్నాడు.

5. దేవుని చేత యాకోబు దీవించబడుట


ఇస్సాకు, రిబ్కాలకు ఏశావు, యాకోబులనే ఇద్దరు పిల్లలు పుట్టారు.

వారు పెరిగి పెద్దవారైన తరువాత దు:ఖకరమైన విషయాలు సంభవించాయి. అత్యంత గొప్ప ఆశీర్వాదాన్ని పొందుకోవాలని యాకోబు నిజముగా ఆశించాడు. అతడు దేవుని ప్రజలకు గొప్ప దేశముగా మారునని దీని అర్థము. తరువాత ఈ దేశము నుండి యేసు ప్రభువు జన్మించును. కాని ఏశావు పెద్దవాడు గనుక ఇస్సాకు ఏశావుకు అత్యంత గొప్ప ఆశీర్వాదమును ఇవ్వాలని ఆశించాడు. అప్పుడు యాకోబు తన తండ్రిని మోసగించాడు. తాను ఏశావునన్నట్లుగా అతడు నటించాడు.

యాకోబు చేసినది సరియైనది కాదు. అతడు అతిగొప్ప ఆశీర్వాదమును పొందుకొనేలా ప్రభువు నిశ్చయముగా చేసియుండేవాడు. ఇది జరుగునని ప్రభువు ఇదివరకే రిబ్కాకు చెప్పాడు. ఏశావు ఎంతగా కోపించాడు! కాబట్టి యాకోబు పారిపోవలసి వచ్చింది.

ఒక రాత్రి పూట యాకోబు బేతెలులో నిద్రించుచున్నప్పుడు ప్రభువు అతనిని ఇంకా సంరక్షిస్తానని వాగ్దానము చేశాడు. యాకోబు ఇంకా దీవించబడును. అది అతనికి ఎంతటి అద్భుతము!


యాకోబు తన మామయైన లాబానుకు గొర్రెల కాపరిగా పనిచేశాడు. అతడు లేయా, రాహేలును పెండ్లి చేసుకొన్నాడు. వారికి పన్నెండుగురు కుమారులు, ఒక కుమార్తె పుట్టారు. అలాగే యాకోబు మరిన్ని గొర్రెలను, పశువులను పొందుకొన్నాడు. అతడు ధనవంతుడైన మనుష్యునిగా మారాడు. అవును, ప్రభువు అతనిని దీవించాడు. అనేక ఏండ్ల తరువాత యాకోబు తిరిగి కనాను దేశానికి వచ్చాడు. కనాను వాగ్దానము చేయబడిన దేశము గనుక ఈ విధముగా అక్కడికి రావాలని ప్రభువు కోరాడు. చూడండి, యాకోబు తన భార్యా పిల్లలతో, సేవకులతో, తన సకల పశువులతో తిరిగి కనానుకు వచ్చాడు. అతడు అక్కడ పెద్ద భూమి కొని జీవించాడు. వారు గుడారాలను ఏర్పాటు చేసుకొన్నారు. వారు జంతువుల కొరకు ఆశ్రమాలను, కొట్టాలను నిర్మించారు.



ఒక దినమున ప్రభువు యాకోబుతో చెప్పాడు, 'యాకోబు, నీవు బేతెలునకు వెళ్ళవలెను. చాలా కాలము క్రితము నీవు ఏశావు నుండి తప్పించుకొని పారిపోతున్నప్పుడు నేను అక్కడ రాత్రి వేళ నీ వద్దకు వచ్చాను. అక్కడ బేతెలులో నాకు బలిపీఠమును కట్టి నన్ను ఆరాధించవలెను.' ప్రభువు అతనిని కాపాడుతానని, అతనిని దీవిస్తానని ప్రభువు బేతెలులో యాకోబుకు వాగ్దానము చేశాడు. అతడు కనానుకు తిరిగొచ్చినప్పుడు అక్కడ ప్రభువును ఆరాధిస్తానని యాకోబు ప్రమాణము చేశాడు. తాను వాగ్దానము చేసినది ప్రభువు చేసియున్నాడు కాని యాకోబు చేసిన వాగ్దానమును అతడు ఇంకా నెరవేర్చలేదు. అవును, తాము చేసిన వాగ్దానాలను ప్రజలు తరచు మరచిపోతారు. కాని ప్రభువు ఎన్నడూ మరచిపోడు!

యకోబు ఒంటరిగా బేతెలుకు వెళ్ళలేదు. అతని భార్యలు, పిల్లలు, సేవకులు అతనితో పాటు వెళ్ళారు. అయితే ఏదైనా మొదట జరుగవలెను. తమ వద్ద దేవతల విగ్రహా రూపాలున్నాయని యాకోబుకు తెలియును. వారు వాటిని తన వద్దకు తేవాలని చెప్పాడు. వాటితో యాకోబు ఏమి చేశాడు? వాటి గురించి ఎవరికి తెలియని స్థలములో అతడు ఆ విగ్రహాలను నేలలో పాతిపెట్టాడు. అవును, ప్రభువు మాత్రమే నిజమైన దేవుడు. ఆ విగ్రహాలు కావు గాని ఆయన మాత్రమే ఆరాధించబడాలి.

తరువాత తమను తాము కడుక్కొమని యాకోబు వారికి చెప్పాడు. వారు చక్కని వస్త్రాలను కూడ ధరించాలి. ప్రభువును సత్యముతో ఆరాధించు నిమిత్తము హృదయాలు కూడ దు:ఖకరమైన పాపాల నుండి కడిగి వేయబడవలెననే భావముతో యాకోబు చెప్పాడు.



వారు ప్రయాణము చేయుచున్నారు. శత్రువులు దాడి చేసి వారిని అపహరించవచ్చును గనుక అదొక ప్రమాధకరమైన ప్రయాణము.

కాని అలా జరుగదు. ప్రభువు దాని గురించి పట్టించుకొంటాడు. ఆయన యాకోబు, సకల ప్రజలను కాపాడుతాడు. వారికి ఏదైనా హాని చేయడానికి ఒక్క శత్రువు కూడ ధైర్యము చేయలేడు.

అవును, నీ పూర్ణ హృదయముతో ప్రభువును సేవించాలని ఆశపడితే ప్రభువు నిన్ను కాపాడుతాడు. ఆయన ఇంకా అది ఈనాడు కూడ చేయుచున్నాడు!

వారు బేతెలునకు చేరుకొన్నప్పుడు యాకోబు ఒక బలిపీఠాన్ని నిర్మించాడు. ఆ బలి పీఠము మీద అతడు ప్రభువుకు బలులర్పించాడు. అతడు తనను సమృద్ధిగా దీవించిన ప్రభువును ఆరాధించాడు.

ప్రభువు యాకోబుతో చెబుతున్నాడు, 'యాకోబు, కొంత కాలం క్రితము నేను ఇశ్రాయేలు అనే నూతన నామమును నీకిచ్చాను. అనగా నీవు నా బిడ్డవు అని దాని అర్థము. యాకోబు, ఆ పేరు సదాకాలము నిలిచియుంటుంది. నీ పేరు 'ఇశ్రాయేలు' అని సదాకాలము నిలిచియుంటుంది. నేను ఇంకా నీ దేవుడనై యున్నాను. నేను నిన్ను ఒక గొప్ప దేశముగా చేసెదను. ఆ దేశము నుండి రాజులు పుట్టెదరు. ఈ కనాను దేశము నీ ప్రజలకు చెందును. ఇదియే నేను అబ్రాహాముకు, ఇస్సాకుకు వాగ్దానము చేశాను. నేను ఈ వాగ్దానమును నీకు కూడ చేయుచున్నాను.' యాకోబు అలాంటి మోసగాడైనప్పటికి అతడు ఎన్ని ఆశీర్వాదములను పొందుకొన్నాడు! యాకోబు ఒక పెద్ద రాయిని తీసుకొన్నాడు. అతడు దానిని పైకి లేపి ఉంచాడు. అతడు దాని మీద నూనెను కుమ్మరించాడు. అది కూడ దేవునికి బలియే. ఆ రాయి ఒక జ్ఞాపకార్థమైన రాయిగా ఉన్నది. 'ప్రభువు నా పట్ల ఎంతో దయాళునిగా ఉన్నాడు. నేను దానిని ఎన్నడూ మరచిపోను' అని యాకోబు ఆ రాయితో చెప్పాలని భావించాడు. గనుక యాకోబు వలె పాపులైన ప్రజలు కూడ ఇంకా దీవించబడటాన్ని చూడండి. మనము ఇంకా ప్రార్థించవలసిన అతి గొప్ప ఆశీర్వాదము ఏమిటి? మనము దేవుని బిడ్డగా మారునట్లు ప్రార్థించవలెను.

6. యోసేపు తన సహోదరులను క్షమించుట

యోసేపు యాకోబు కుమారుడు. యాకోబు యోసేపును అత్యధికముగా ప్రేమించాడు కాని యోసేపు సహోదరులు అతనిని ప్రేమించలేదు. వారు అసూయపడ్డారు. వారు అతని పట్ల బాగా కోపగించుకొన్నారు. ఒక దినమున అది ఎంత దారుణంగా మారిందంటే వారు అతనిని గొయ్యిలో పడేశారు. ఆ తరువాత వారు అతనిని పరదేశునికి అమ్మగా అతడు యోసేపును ఐగుప్తులో భానిసగా అమ్మాడు. సహోదరులు తమ తండ్రిని మోసగించారు. వారు యోసేపు వస్త్రము మీద రక్తాన్ని పూశారు గనుక క్రూర జంతువు చేత యోసేపు చంపబడి యున్నాడని యాకోబు భావించాడు. యోసేపు చెరసాలలో కూడ ఉంచబడ్డాడు. కాని ప్రభువు అతనిని జ్ఞాపకము చేసుకొన్నాడు.

ఐగుప్తు రాజైన ఫరోకు రెండు కలలు వచ్చాయి. ఆ కలల భావము ఏమిటి? ఏడు ఏండ్ల కాలములో అధికమైన ధాన్యము పండునని ఫరోకు యోసేపు చెప్పాడు. ఆ తరువాత ఏమి పండని ఏడేండ్లు కాలము వచ్చునని చెప్పాడు. తన కలల భావము యోసేపుకు తెలిసినందుకు ఫరో ఎంతగానో ఆనందించాడు. అతడు యోసేపును ప్రధానిగా చేశాడు. మొదటి ఏడు ఏండ్ల కాలములో ధాన్యము పెద్ద మొత్తంలో కళ్ళాలలో భద్రపరచబడునట్లు యోసేపు చూసుకోవాలి. తరువాత మరో ఏడు ఏండ్ల పాటు ప్రజలు ధాన్యమును కొనుకొంటారు. అదే సంభవించింది.

కొన్నిసార్లు ధాన్యమును కొనడానికి యోసేపు సహోదరులు కూడ వచ్చారు. వారితో పాటు బెన్యామీను వెళ్ళడానికి తండ్రియైన యాకోబు అనుమతించలేదు. వారు ఎవరై యున్నారో యోసేపు వెంటనే గమనించాడు కాని సహోదరులు అతనిని గుర్తించలేదు. మొదట యోసేపు వారితో కోపపడిన విధానములో మాట్లాడాడు. వారు వేగులవారని అతడు చెప్పాడు. వారు ఎంతగా భయపడ్డారు? మరి ప్రత్యేకముగా షిమ్యోను చెరసాలలో ఉంచబడినప్పుడు, బెన్యామీనును తేవాలని యోసేపు చెప్పినప్పుడు వారు ఎంతగానో భయపడ్డారు.

వారు మూడవసారి వచ్చినప్పుడు తానెవరో యోసేపు వారికి చెప్పాడు. సహోదరులు ఎంతగానో విభ్రాంతి చెందారు! కాని వారి పట్ల యోసేపు కోపముగా లేడు. యోసేపు ఇంకా బ్రతికే ఉన్నాడని విన్నప్పుడు యాకోబు ఎంతగానో సంతోషించాడు! ఐగుప్తులో కాకుండా ప్రతి చోటా ఇంకా కరువు ఉంది గనుక ఇక్కడికి వచ్చి ఐగుప్తులో జీవించాలని వారందరిని ఆహ్వానించారు.

కొంత కాలము తరువాత యాకోబు మరణించాడు. అతడు కనానులో సమాధి చేయబడ్డాడు. తరువాత ఏమి సంభవించును?

చూడండి, యోసేపు సహోదరులు కలిసికట్టుగా కూడుకొన్నారు. వారు చాలా భయపడినట్లుగా కనబడుచున్నారు. విషయము ఏమిటి? వినండి. ఒకరితో మరొకరు ఇలా చెప్పుకొనుచున్నారు: "ఇప్పుడు మన తండ్రి ఏ మాత్రము సజీవునిగా లేడు గనుక యోసేపు ఏమి చేస్తాడు? బహుశా అతడు ఇలా చెప్పను: ఇప్పుడు నేను మిమ్ములను శిక్షిస్తాను. నాకు విరోధముగా మీరు ఎంతో చెడును చేశారు. తండ్రి ఇంకా బ్రతికి ఉన్నప్పుడు అతడు అది చేయదలచుకోలేదు. లేకుంటే తండ్రి ఎంతగానో విచారించేవాడు. కాని ఇప్పుడు తండ్రి మరణించాడు గనుక...!"

సహోదరులు ఒకరితో మరొకరు ఇలా చెప్పుకొనుచున్నారు. వారేమి చేస్తారు? వారికి ఒక ఆలోచన వచ్చింది. "మనం ఒకరిని సందేశముతో యోసేపు వద్దకు పంపుదాము' అని వారు ఒకరితో మరొకరు చెప్పుకొన్నారు. అదే జరిగింది. ఆ మనుష్యుడు యోసేపుతో ఏమి చెప్పాలో వారు అతనికి చెప్పారు.

ఆ సందేశకుడు యోసేపు వద్దకు వెళ్ళాడు. అతడు యోసేపుతో చెప్పాడు, ''నీకు ఎంతగానో కీడును చేసియున్నారని నీ సహోదరులు బహిరంగంగానే ఒప్పుకొనుచున్నారు. దానికి వారు చాలా దు:ఖిస్తున్నారు. ఇప్పుడు వారు నీ క్షమాపణ కొరకు అడుగుచున్నారు. వారు నీ సహోదరులు. వారు నీ వలె ప్రభువును కూడ సేవించుచున్నారు. తండ్రియైన యాకోబు బ్రతికి ఉన్నప్పుడు నీవు వారిని క్షమించాలని కూడ ఆయన కోరాడు.'


అయ్యో, చూడండి, యోసేపు ఏడ్వడం మొదలు పెట్టాడు. తన సహోదరులు తమ పాపాన్ని నిజాయితీగా

ఒప్పుకొన్నందుకు అతడు సంతోషించాడు. కాని అతని సహోదరులు తనను బట్టి భయపడటాన్ని చూశాడు గనుక అతడు కూడ విచారించాడు. అతడు తమను శిక్షిస్తాడని వారు భయపడ్డారు.

కొంత సేపటి తరువాత సహోదరులే స్వయముగా యోసేపు వద్దకు వెళ్ళారు. బహుశా యోసేపు వారిని పిలిచి యుండొచ్చు. వారు తమ సహోదరుని ముందు క్రిందికి వంగి మోకరించారు. తాము అతని సేవకులముగా ఉంటామని వారు చెప్పారు. అవును, సహోదరులు నిజముగా దీనులైనారు.

యోసేపు వారితో చెప్పాడు, "భయపడకండి. మీకు మేలు చేయాలని, మీ గురించి పట్టించుకోవాలని ప్రభువు నన్ను కోరుచున్నాడు. నాకు విరోధముగా మీరు దుష్ట ప్రణాళికలు రచించారనేది నిజమే కాని ప్రభువు ఆ ప్రణాళికలను మేలు కొరకు వాడాడు. అందుకు ప్రభువు జ్ఞానవంతుడు, మంచివాడై యున్నాడు. ఎందుకు నేను ఐగుప్తు దేశానికి ప్రధానిగా చేయబడ్డానో మీకు తెలుసా? మన గొప్ప దేశాన్ని కాపాడటానికి, ఎవరూ కూడ ఆకలితో చావకుండునట్లు చూచుకోవడానికి. నేను మిమ్ములను, మీ పిల్లలను సంరక్షిస్తాను. మీరు ఇక ఏమాత్రము భయపడనక్కర లేదు. అలా యోసేపు తన సోదరులను ఆదరించాడు. వారు నిశ్చయతను పొందుకొన్నారు.

ఇక్కడ యోసేపు యేసు ప్రభువునకు మాదిరిగా ఉన్నాడు. యోసేపు చేసిన దాని కంటే ఎక్కువగా పాపులైన ప్రజలకు, చెడు ప్రణాళికలు రచించిన ప్రజలకు కరుణను చూపాలని యేసు ప్రభువు ఆశించుచున్నాడు. నిజమైన మారుమనస్సుతో యేసు ప్రభువు వద్దకు వచ్చి ఆయనకు ప్రతి ఒక్కటి నిజాయితీగా చెప్పే ప్రతి ఒక్కరి పాపములు క్షమించబడును.



7. మోషే, అహరోను మరియు మిర్యాము

ఐగుప్తు దేశములో అబ్రాహాము, ఇస్సాకు, యాకోబుల ప్రజలు ఎంతో బలవంతులైనారు. అది ప్రభువు చేసిన వాగ్దానము. కాని ఐగుప్తులోవారికి ఎంతటి కష్ట కాలము వచ్చింది. వారు భానిసలైనారు. అది యోసేపు మరణించిన తరువాత సంభవించింది. అయితే ప్రభువు ఇశ్రాయేలీయులను విడిపించబోవుచున్నాడు. ఆయన అది కూడ వాగ్దానము చేశాడు! ప్రజలను ఐగుప్తు నుండి బయటకు నడిపించడానికి ప్రభువు ఒక మనుష్యున్ని పిలిచాడు. ఆ మనుష్యుని పేరు మోషే. అతడు జమ్ము పెట్టెలో దాచిపెట్టబడి నదిలో వదిలేయబడ్డాడు. ఐగుప్తీయుల రాకుమారి అతనిని కనుగొన్నది. ఈ మోషే రాకుమార్తె యొక్క రాజ భవనములో ఒక ప్రముఖ వ్యక్తిగా మారాడు. అతడు ఐగుప్తీయున్ని చంపాడు గనుక ఒక దినమున అతడు పారిపోవలసి వచ్చినది. తరువాత మోషే గొర్రెల కాపరిగా మారాడు. లేదు, మోషే స్వయముగా ప్రజలను విడిపించలేకపోయాడు. అయితే నలుబై ఏండ్ల తరువాత ఐగుప్తు రాజైన ఫరో వద్దకు వెళ్ళమని ప్రభువు అతనికి చెప్పాడు.

'ఫరో, నీవు ప్రజలను వెళ్ళనివ్వాలి' అనేది ఫరోకు ఇవ్వబడిన దేవుని సందేశము. అది చేయడము ఫరోకు ఇష్టము లేదు. పది కఠినమైన శిక్షలు అనగా పది తెగుళ్ళు వచ్చాయి. అప్పుడు ఇశ్రాయేలీయులు విడిచిపెట్టబడ్డారు. కొన్ని దినముల తరువాత ఫరో తన మనసును మార్చుకొని ఎర్ర సముద్రము వరకు వారిని వెంటాడాడు. ప్రభువు తన ప్రజల కొరకు సముద్రము గుండా ఒక మార్గాన్ని చేశాడు. వారు మరో వైపునకు సురక్షితముగా వచ్చారు కాని ఫరో, అతని సైనికులంతా నీళ్ళల్లో మునిగారు.

ఇశ్రాయేలీయులు తమ ప్రయాణాన్ని అరణ్యములో ఆరంభించారు. మోషే వారికి నాయకునిగా ఉన్నాడు కాని ప్రభువు వారికి మేఘ స్తంభముతో, అగ్ని స్తంభముతో దారిని చూపాడు. సీనాయి కొండ వద్ద ప్రభువు ప్రజలతో ఒక నిబంధన చేశాడు. అనగా ప్రభువు ఇశ్రాయేలీయుల దేవునిగా ఉండాలని కోరుకొన్నట్లుగా దాని భావము. వారు దేవుడు ఎన్నుకొన్న ప్రజలై యుండిరి కాని వారు ప్రభువుకు లోబడవలసి యుంటుంది. అందుకే ప్రభువు తన దర్మశాస్త్రమైన పది ఆజ్ఞలను వారికిచ్చాడు. దేవుడు వాటిని కొండ మీద మోషేకు ఇచ్చాడు.

మోషే కొండ మీద ఉండగా ప్రజలు ఒక బంగారు దూడ విగ్రహం చుట్టూ నాట్యం చేయాలని నిర్ణయించుకోవడం ఎంతటి భయానకమైన విషయము. అవును, వారు పాపులైన ప్రజలుగానే నిలిచియున్నారు. కాని ప్రజల కొరకు మోషే ప్రార్థించడం సంతోషదాయకము. ప్రభువు అతని ప్రార్థన విని జవాబిచ్చాడు. ప్రభువు వారితో నిలిచి యుండాలని ఆశపడ్డాడు. ఎంతటి అద్భుతము!

మోషే ప్రజలను అత్యధికముగా ప్రేమించుచున్నాడు కాని ప్రజలు చాలా తరచుగా సణుగుతున్నారు గనుక అతనికి కష్ట కాలము ఉండెను. వారు తరచు అసంతోషముగా ఉండి మోషేకు ఫిర్యాదు చేయుచున్నారని దాని అర్థము.

చూడండి, మరల ఇద్దరు వ్యక్తులు అతనిని సమీపించుచున్నారు. వారు ఎవరు? వారు అహరోను మరియు మిర్యాము. అహరోను మోషే సహోదరుడు. మిర్యాము వారి సోదరి. అహరోను కూడ దేవుని సేవకుడే. అతడు ప్రధాన యాజకునిగా ఉన్నాడు. మిర్యాము ఒక ప్రవక్తిని గనుక ఆమె కూడ దేవుని సేవకురాలే. వారు మోషే వద్దకు వచ్చినప్పుడు వారేమి చేయబోవుచున్నారు? వారు అసంతోషులుగా ఉన్నారు. అవునా? అవును, వారు అసంతోషులుగా ఉన్నారు. అది మరింత దారుణమైన విషయము. వారు మోషేను బట్టి అసూయపడ్డారు. దాని గురించి మిర్యాము అహరోనుతో మాట్లాడటం ఆరంభించింది. ఇప్పుడు వారిద్దరు కలిసికట్టుగా మోషే వద్దకు వచ్చారు. 'మోషే, నీవు ఒక్కనివి మాత్రమే దేవుని సేవకునివి కాదు. మేము కూడ ప్రభువు సేవకులమే. నీవు అత్యంత ప్రముఖ సేవకునివి కావు' అని వారు చెబుతున్నారు. ప్రభువు ఇది ఈ విధముగా ఉండాలని ఆశించాడు గనుక అలా చెప్పడము ఎంతటి భయంకరమైన విషయము.

మన హృదయాలలో కూడ అసూయ ఉండవచ్చును. దానిని నీ హృదయములో గమనించినప్పుడు దానిని తొలగించమని నీవు ప్రభువును అడిగి క్షమించమని కూడ ప్రార్థించాలి.

మోషేకు కోపము పుట్టిందా? లేదు. మోషే చాలా సాత్వికుడు. అనగా అతడు అంత త్వరగా కోపపడడని



దాని అర్థము. అతనికి అధికమైన ఓర్పు ఉంది గనుక అతడు తిరిగి ఏమి చెప్పలేదు. కాని అతడు చాలా విచారించాడు. నీ సోదరి, సోదరుడు నీకు అలాంటి అసహ్యమైన విషయాలను చెప్పడం భయానకమైన విషయమే. కాని మోషేను ఎవరు సమర్థించారో మీకు తెలుసా? ప్రభువు సమర్థించాడు. 'మీరు ప్రత్యక్ష గుడారము వద్దకు రావలెను' అని ప్రభువు ఆ ముగ్గురితో చెప్పాడు. అక్కడే ప్రభువు నివసిస్తున్నాడు. వారు అక్కడికి చేరుకొన్నప్పుడు ప్రత్యక్ష గుడారము ద్వారము వద్ద మేఘ స్తంభము వచ్చింది. అనగా ప్రభువు అక్కడ ఉన్నాడని దాని అర్థము.

అప్పుడు ప్రభువు అహరోను, మిర్యాములతో చెబుతున్నాడు, 'మోషే నాకు అత్యంత ప్రాముఖ్యుడైన సేవకుడు. మిగతా సేవకులంతా నిద్రిస్తున్నప్పుడు వారితో తరచు కలలో మాట్లాడుతాను. కాని మోషేతో నేను ముఖాముఖిగా మాట్లాడుతాను. అతడు నాకు చాలా సమీపముగా ఉన్నాడు. అతడు నాకు నమ్మకమైన సేవకుడు. అహరోను, మిర్యాము, ఎందుకు ఇలా మోషేకు చేశారు? అలా చేయడానికి మీరు సాహసించడం భయానకమైన విషయము.' ప్రభువు వారి విషయములో కోపపడినట్లుగా మీరు గమనించగలరు. ఆయన చాలా కోపంగా ఉన్నాడు.

అయ్యో, మిర్యాము వైపు చూడండి! మిర్యాము అనుకోకుండా కుష్టురోగియైనది. ఆమె చర్మము మంచు వలె తెల్లగా మారింది. అది ఆమెకు ఇవ్వబడిన శిక్ష. అహరోను ఎంతగా విభ్రాంతి చెందాడు! 'మేము పాపము చేసియున్నాము. మేము మూర్ఖులముగా ఉన్నాము. మిర్యాము మరణించిన వ్యక్తి వలె కనబడుచున్నది. ఎంతగా భయానకమైనది! ఓ, మోషే, ఆమెను మరణించనివ్వకు!' అని అతడు మోషేకు చెప్పాడు.

మోషే ఏమి చేశాడు? 'అది మిర్యాము స్వంత తప్పిదము' అని అతడు చెప్పాడా? లేదు, అతడు ఆమె కొరకు ప్రార్థించాడు. 'ఓ ప్రభువా, దయచేసి ఆమెను స్వస్థపరచుము' అని అతడు ప్రభువుకు మొరపెట్టాడు. అవును, మోషే నిజముగా సాత్వికుడైన మనుష్యుడే.

ప్రభువు సంతోషముగా అతని ప్రార్థనను విని జవాబిచ్చాడు. ప్రభువు మిర్యామును స్వస్థపరిచాడు. అయితే ఆమె కుష్టు రోగి గనుక ఇతర ప్రజలకు దూరముగా ఆమె ఏడు రోజుల పాటు ఒంటరిగా జీవించవలెను.

మిర్యాము తిరిగి రావాలని ఇశ్రాయేలీయులు ఎదురుచూశారు. అప్పుడు మాత్రమే వారు తమ ప్రయాణాన్ని కొనసాగిస్తారు.

8. కోరహు, దాతాను మరియు అబీరాము

ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశమైన కనాను దేశానికి చాలా సమీపముగా ఉన్నారు. మోషే పన్నెండు మంది వేగులవారిని కనానులోకి పంపాడు. వారు తిరిగి వచ్చినప్పుడు అదొక చాలా అందమైన చక్కని దేశమని వారు నివేదించారు. అయితే అక్కడ పొడవైన, బలవంతులైన శూరులు జీవించారు. అక్కడ మందమైన, ఎత్తైన గోడలు పట్టణాలు చుట్టు ఉన్నాయి. ఆ శూరులపై ఇశ్రాయేలీయులు ఎన్నడూ యుద్ధాన్ని గెలువలేరని పది మంది వేగులవారు చెప్పారు. ఇశ్రాయేలీయులు పది మంది వేగులవారి మాటలను నమ్మారు. "ప్రభువు మమ్ములను మోసము చేశాడు. మనము తిరిగి ఐగుప్తుకు వెళ్లుదాము' అని వారు మొరపెట్టారు. వారు ఎంత భయంకరముగా దేవునికి విరోధముగా పాము చేశారు! ఆ తరువాత వారు వాగ్దాన దేశములోకి ప్రవేశించడానికి అనుమతించబడలేదు. అది వారికి శిక్షయై యున్నది. నలుబై ఏండ్ల పాటు వారు అరణ్యములో సంచరించవలసి వచ్చింది. వారు అక్కడే చనిపోతారు. తరువాత వారి పిల్లలు వాగ్దాన దేశములోకి వెళ్ళడానికి అనుమతించబడుతారు.

ఇశ్రాయేలీయులు మళ్ళీ అరణ్యములోకి వెళ్ళవలసి వచ్చింది. కాని కొద్ది కాలానికి మరొక భయానకమైన విషయము చోటు చేసుకొన్నది.

కోరహు తన భార్యా పిల్లలతో కలిసి ఒక గుడారములో జీవించాడు. కోరహు ఒక లేవీయుడు. ప్రత్యక్ష గుడారములో ప్రభువుకు సేవ చేయడమే లేవీయుల పని. వారు యాజకులకు సహాయము చేశారు.

దాతాను, అబీరాములు కోరహుకు ఇద్దరు మిత్రులు. ఒక దినమున ఆ ముగ్గురు కలిసి మాట్లాడుకొనుచున్నారు. 'మన కంటే తాము చాలా ప్రముఖ వ్యక్తులని అహరోను, మోషేలు భావించుచున్నారు కాని అది నిజము కాదు' అని వారు ఒకరితో మరొకరు చెప్పుకొనుచున్నారు.

వారు తిరుగుబాటు చేశారు. వారు దాని గురించి ఇతరులతో కూడ మాట్లాడుచున్నారు. 'కోరహు, దాతాను, అబీరాముల మాట సరియైనదే' అని అనేక మంది ప్రజలు చెబుతున్నారు. వారు కూడ తిరుగుబాటు చేశారు.

కోరహు మరియు రెండు వందల యాబై మంది ప్రజలు మోషే, అహరోనుల వద్దకు వెళ్ళారు. వారు మోషే, అహరోనులతో చెబుతున్నారు, 'మీరు మా కంటే ఎంత మాత్రము అత్యంత ప్రముఖ వ్యక్తులు కారు. అహరోను వలె మేము కూడ యాజకులముగా ఉండాలని ఆశపడుతున్నాము. మేము కూడ మోషే వలె ఉండాలని కోరుతున్నాము.'

మోషే, అహరోనులు ఎంతగానో విభ్రాంతి చెందారు! సమస్యలను పుట్టించువారిగా వారు ఈ మనుష్యులను చూశారు. వారు ప్రభువుకు విరోధముగా తిరుగుబాటు చేయుచున్నారు. 'ఎవరు యాజకులుగా ఉండాలో రేపటి దినమున ప్రభువే స్వయముగా బయలుపరచును. రేపటి దినము మీరు ఒక దూపార్తితో తిరిగి రావలెను' అని మోషే వారికి చెప్పాడు. బలులు చేయడానికి యాజకులు దూపార్తిని వాడుతారు. వారు వెళ్ళక ముందు మోషే వారిని హెచ్చరించాడు. "మీరు అంతగా అసంతృప్తిగా ఉండవద్దు. మీరు కూడ ప్రత్యక్ష గుడారములో దేవుని సేవకులే. మీరు సేవకులు కాదా? మీరు ఇప్పుడు యాజకులుగా ఉండాలని కోరుతున్నారా? జాగ్రత్త! మీరు ప్రభువుకు విరోధముగా తిరుగుబాటు చేయుచున్నారు' అని అతడు చెప్పాడు. అప్పుడు వారంతా తమ గుడారాలకు వెళ్ళారు.

దాతాను, అబీరాములు అక్కడ లేరు. మోషే వారిని పిలిచాడు కాని రావడము వారికి ఇష్టము లేదు. వారు క్రూరంగా చెప్పారు, 'మోషే మమ్ములను ఐగుప్తు నుండి బయటకు తెచ్చాడు. ఐగుప్తు ఒక మంచి దేశమై యుండెను. మాకు అక్కడ సమృద్ధియైన ఆహార పానీయాలు ఉండేవి. కాని ఇప్పుడు అతడు మమ్ములను అరణ్యములో చనిపోయేలా చేయుచున్నాడు. అతడు మా మీద కూడ పాలించాలని ఆశపడుతున్నాడు. అనేక పొలాలు, ద్రాక్షా తోటలు గల దేశానికి మనలను తెస్తాడని అతడు వాగ్దానము చేశాడు. అతడు మనలందరిని మోసము చేశాడు. లేదు, మేము అతనికి లోబడదలచుకోలేదు. మేము రాము.'

ఇది విన్నప్పుడు మోషేకు కోపం వచ్చింది. వారు అతనిని అబద్ధముగా నిందించారు కాని దారుణమైన విషయము ఏమిటంటే వారు ప్రభువును గురించి చెడుగా మాట్లాడారు.

మరునాడు వారు మరల అక్కడ ఉన్నారు: కోరహు మరియు రెండు వందల యాబై మంది మనుష్యులు ప్రత్యక్ష గుడార ద్వారము వద్ద ఉన్నారు. వారు తమతో పాటు దూపార్తిని పట్టుకొని యున్నారు.



అది ఏ విధముగా ముగియునో చూడటానికి అనేక మంది మిగతా ప్రజలు కూడ వచ్చారు. ప్రభువు కూడ అక్కడ ఉన్నాడు. దీనిని అగ్ని స్తంభములో చూడగలము. ప్రభువు కోపోద్రేక్తునిగా ఉన్నాడు. 'ప్రజల నుండి మిమ్ములను మీరు ప్రత్యేకపరచుకోండి. నేను వారినందరిని చంపబోవుచున్నాను' అని ఆయన మోషే, అహరోనులకు చెప్పాడు.

అయితే మోషే, అహరోనులు భక్తి శ్రద్ధలతో నేల మీద మోకరించారు. 'ప్రభువా, ఒక్క మనుష్యుడే ఈ తిరుగుబాటును ఆరంభించాడు. నీవు ప్రజలందరిని నాశనము చేసెదవా?' అని వారు ప్రార్థించారు.


అప్పుడు 'కోరహు, దాతాను, అబీరాము గుడారాలకు వెళ్ళండి. దూరముగా ఉండమని ప్రజలకు చెప్పండి. అప్పుడు నేను ఎవరిని నాయకునిగా ఎన్నుకొన్నానో వారు చూస్తారు' అని ప్రభువు చెప్పాడు.

అది జరిగింది. చూడండి, దాతాను, అబీరాములు తమ భార్యా పిల్లలతో కలిసి ప్రత్యక్ష గుడారపు ద్వారము వద్ద నిలబడ్డారు. వారు భయపడలేదు. 'ప్రభువు ఒక అద్భుతాన్ని జరిగించినప్పుడు ఈ ప్రజలు భూమిలోకి వెళ్ళిపోవడాన్ని మీరు చూస్తారు. వారు దేవునికి విరోధముగా భయానకమైన పాపము చేశారని మీరు తెలుసుకొంటారు' అని మోషే చెప్పాడు.

ఓ, చూడండి! ఇప్పుడు ఏమి సంభవించుచున్నది? కోరహు, దాతాను, అబీరాము గుడారాల దగ్గర భూమి చీల్చుకొని తెరచుకొన్నది. ఆ చీలిక మరింత ఎంత వెడల్పుగా మారిందంటే ప్రతి ఒక్కటి అందులో పడింది. ఆ వ్యక్తులు, గుడారములోని సమస్తము ఆ రంధ్రములో పడిపోయాయి. ఇశ్రాయేలీయులు అరుపులను వినగలిగారు. భయముతో వారు వెంటనే దూరముగా పారిపోయారు. మళ్ళీ భూమి మూసుకొని పోయింది. ఆ విధముగా తిరుగుబాటుదారులు సజీవముగా నరకానికి వెళ్ళారు.

ఇంకా అనేక విషయాలు చోటు చేసుకొన్నాయి. అనుకోకుండా మేఘ స్తంభము నుండి అగ్ని ఉద్భవించింది. ధూపార్తిని పట్టుకొనియున్న రెండు వందల యాభై మంది మనుష్యులు అగ్నితో చంపబడ్డారు. ఇప్పుడు వారు నేల మీద మృతులుగా పడియున్నారు. ఆ విధముగా తిరుగుబాటుదారులు దేవుని చేత శిక్షించబడ్డారు.

ప్రభువుకు విరోధంగా చేసే తిరుగుబాటు ఎంతగా భయానకమైనది! అది మన హృదయాల్లో కూడ కనుగొనబడింది. కాబట్టి 'ప్రభువా, నీకు లోబడుటను నేర్పించుము. నా హృదయము నుండి తిరుగుబాటును దయచేసి తీసివేయండి' అని మనము ఎల్లప్పుడు ప్రార్థించవలెను.



9. శపించే ప్రవక్తయైన బిలాము

నలుబై ఏండ్ల పాటు ఇశ్రాయేలీయులు అరణ్యములో సంచరించారు. కనాను దేశములోకి వెళ్ళడానికి వారు అనుమతించబడటానికి ఇంకా ఎక్కువ సమయమేమి లేదు. కాని కనాను దేశములోనికి ప్రవేశించక ముందు వారు రెండు బలమైన దేశాలతో పోరాడవలసి యున్నది. ప్రభువు ఇశ్రాయేలీయులకు సహాయము చేయును గనుక ఈ శత్రువులు ఓడించబడ్డారు.

ఇప్పుడు ఇంకా మూడవ శత్రువు ఉన్నాడు. వారు మోయాబీయులు. వారి రాజు పేరు బాలాకు. అతడు చాలా భయపడ్డాడు. మిగతా రెండు దేశాలు ఓడించబడ్డాయి. అయితే అతడు గెలువగలడా? లేదు, నిశ్చయముగా గెలువలేడు. ఇశ్రాయేలు ప్రజలకు సహాయపడే బలమైన దేవుడు ఉన్నాడు. బాలాకు ఏమి చేయవలెను? అతనికి ఒక ఆలోచన తట్టింది. ఎక్కడో సుదూర ప్రాంతములో ఒక ప్రవక్త నివసిస్తున్నాడు. అతని పేరు బిలాము. ప్రజలను దీవించడానికి కాకుండా వారిని శపించడానికి రమ్మని ఈ ప్రవక్తను బాలాకు అడిగాడు. అప్పుడు వారి దేవుడు వారికి నిశ్చయముగా ఏమాత్రము సహాయము చేయలేకపోతాడు. అప్పుడు ఇశ్రాయేలీయులు ఇక బలవంతులుగా ఉండరు.

బాలాకు కొంత మంది ప్రముఖ సేవకులను బిలాము వద్దకు పంపాడు. వారు తమతో పాటు చాలా ధనాన్ని తీసుకెళ్ళారు.

వారు బిలాము వద్దకు వచ్చినప్పుడు వారు అతనికి ప్రతి ఒక్కటి చెప్పారు. ఇశ్రాయేలు ప్రజలను శపించడానికి వెంటనే అతడు తమతో రావాలని వారు అడిగారు. 'ఈ రాత్రి ఇక్కడ ఉండండి. ప్రభువు నన్ను ఏమి చేయమని చెబుతున్నాడో రేపు ఉదయానే మీకు చెబుతాను' అని బిలాము చెప్పాడు. రాత్రి అయ్యింది. 'నీవు ఈ మనుష్యులతో వెళ్ళకూడదు. నీవు ఆ ప్రజలను శపించకూడదు. ఏలయనగా నేను ఆ ప్రజలను దీవించియున్నాను' అని ప్రభువు రాత్రి వేళ బిలాముతో చెప్పాడు.

మరునాడు ఉదయానే 'మీ దేశానికి తిరిగి వెళ్ళండి. నేను మీతో వెళ్ళడము ప్రభువుకు ఇష్టము లేదు' అని బిలాము సేవకులతో చెప్పాడు.

మరల సేవకులు తిరిగి వస్తారు. వారు తమ దేశమునకు వెళుతారు. వారు బాలాకు వద్దకు వచ్చినప్పుడు 'మాతో రావడము బిలాముకు ఇష్టము లేదు' అని చెబుతారు.

అయితే బాలాకు మరల సేవకులను బిలాము వద్దకు పంపాడు. ఈసారి అనేక మంది సేవకులున్నారు. వారు చాలా ఎక్కువ ప్రాముఖ్యతగల సేవకులు. 'నీవు రావాలని బాలాకు రాజు నిన్ను వేడుకొనుచున్నాడు. ఒకవేళ నీవు వచ్చి ఈ ప్రజలను శపిస్తే ఆయన మీకు చాలా ధనమును ఇస్తాడు' అని వారు బిలాముతో చెప్పారు.

'ఈ రాత్రి ఇక్కడే ఉండండి. ఈ రాత్రి ప్రభువు మరల నాతో మాట్లాడవచ్చును. ఆయన ఈసారి నాతో ఎక్కువగా మాట్లాడవచ్చును' అని బిలాము చెప్పాడు.

బిలాము ప్రభువుకు లోబడుతున్నట్లుగా కనబడుతున్నది కాని నిజానికి అది కాదు. బాలాకు సేవకులతో వెళ్ళడము ప్రభువుకు ఇష్టము లేదని అతనికి తెలుసు. అయినా అతడు నిజముగా వెళ్ళాలని కోరుచున్నాడు. ఎందుకు? ఎందుకంటే అతడు చాలా ధనమును పొందుకొంటాడు. ధనవంతున్ని కావాలని బిలాము కోరుచున్నాడు. అతడు ప్రభువుకు లోబడటం కంటే ఎక్కువగా ధనము కావాలని కోరుచున్నాడు. అతడు ప్రభువును ప్రేమించడము లేదు. అతడు ధనాన్ని ప్రేమించుచున్నాడు. 'రేపటి దినమున ఈ మనుష్యులతో వెళ్ళుము. కాని నేను నీకు చేయమని చెప్పినది మాత్రమే చేయవలెను' అని ఆ రాత్రి ప్రభువు సెలవిచ్చాడు. మరునాడు బిలాము ప్రయాణాన్ని ఆరంభించాడు. అతడు ఆడ గాడిద మీద స్వారీ చేశాడు.

అనుకోకుండా గాడిద రోడ్డు మార్గాన్ని విడిచిపెట్టి పొలములోకి నడుచుకొంటూ వెళ్తుంది. బిలాముకు చాలా కోపమేసింది. అతడు జంతువును కొట్టాడు. మంచిది, ఇప్పుడు వారు మరల రోడ్డు మీదికి తిరిగొచ్చారు. కొంత సేపటి తరువాత రోడ్డు మార్గము రెండు గోడల మధ్యన ఉంటుంది. మరల గాడిద వింతగా ప్రవర్తిస్తుంది. గాడిద తన్ను తాను గోడకు గుద్దుకొంటుంది. ఫలితముగా బిలాము కాలు గాడిదకు, గోడకు మధ్య నలిగింది. బిలాముకు మరింతగా కోపమేసింది. అతడు మళ్ళీ గాడిదను కొట్టాడు. వారు కొంత దూరము ప్రయాణించినప్పుడు రోడ్డు మార్గము ఎంత ఇరుకుగా ఉందంటే గాడిద కుడికి

గాని లేక ఎడమకు గాని కదలలేకపోతుంది. కాని అది ముందుకు వెళ్ళడానికి నిరాకరించింది. ఎవరో రోడ్డు మీద నిలబడినట్లుగా ఉన్నది. అది పడిపోయింది. బిలాముకు ఇప్పుడు మరింతగా కోపమేసింది! అతడు జంతువును కట్టెతో గట్టిగా కొట్టాడు. అనుకోకుండా అతడు ఒక స్వరాన్ని వింటాడు. ఎవరు మాట్లాడుచున్నారు? దగ్గర్లో ఎవరూ లేరు. ఎవరైనా యున్నారా? లేరు. కాని గాడిద మాట్లాడుచున్నది. నిశ్చయముగా అది సాధ్యము కాదు. సాధ్యమేనా? అవును, గాడిదే. ప్రభువు ఎంత శక్తిమంతుడంటే ఆయన గాడిద కూడ మాట్లాడగలిగేలా చేయడానికి సమర్థుడు! 'ఎందుకు నీవు నన్ను మూడుసార్లు కొట్టావు? నేనేమి చేశాను' అని గాడిద బిలామును అడిగింది.

''నీవు తప్పుడు మార్గములో వెళ్ళుచున్నావు గనుక నేను నిన్ను కొట్టుచున్నాను. ఒకవేళ నా వద్ద ఖడ్గము ఉంటే నిన్ను చంపియుండేవాన్ని'' అని బిలాము చెప్పాడు.

'కాని నేను నీ గాడిదను. నీ గాడిదను కాదా? నేను ఎన్నడైనా ఇలాంటిది చేసియున్నానా?' అని గాడిద అడిగింది.


'లేదు' అని బిలాము జవాబిచ్చాడు.

అనుకోకుండా ఎందుకు గాడిద అంత విచిత్రముగా ప్రవర్తించుచున్నదని బిలాము చూశాడు. అతని ముందు ఒక దూత నిలబడి యున్నాడు! చేతిలో పదునైన ఖడ్గాన్ని పట్టుకొని యున్న దూతను గాడిద ఇదివరకే చూసింది. అతడు తన తలను వంచాడు.

''నీవు గాడిదను ఎందుకు మూడుసార్లు కొట్టావు? ఇక ఏమాత్రము ముందుకు వెళ్ళకుండునట్లు నిన్ను ఆపడానికి నేను వచ్చియున్నాను. ఏలయనగా నీవు ఏమి చేయవద్దని ప్రభువు కోరుచున్నాడో అది చేయుచున్నాను. ఒకవేళ గాడిద నడవడము కొనసాగించి యుంటే నేను నిన్ను నా ఖడ్గముతో చంపియుండేవాన్ని. నేను గాడిదను సజీవముగా ఉంచేవాన్ని'' అని దూత చెప్పాడు.

''నేను పాపము చేసియున్నాను. ఇక్కడ నీవు నిలబడియున్నావని నాకు తెలియదు. నీవు కావాలంటే నేను తిరిగి ఇంటికి వెళుతాను' అని బిలాము చెప్పాడు. అయితే 'ఈ మనుష్యులతో పాటు వెళ్ళు. కాని ప్రభువు చెప్పమని చెప్పునది మాత్రమే నీవు చెప్పవలెను' అని దూత చెప్పాడు. తరువాత బిలాము ముందుకు ప్రయాణించాడు.

బిలాము ప్రభువుకు లోబడవలసి వచ్చింది కాని అతనికి లోబడటము ఇష్టము లేదు. అతడు తన హృదయముతో లోబడలేదు. అతడు ప్రభువును ప్రేమించలేదు. హృదయము నుండి ప్రభువును ప్రేమించాలని ప్రభువు మనలను కోరుచున్నాడు. మన పాప హృదయమునకు అలా చేయాలనే ఆసక్తి లేదు. కాని ప్రభువు ఆ ఆశను మనకు ఇవ్వగలడు. మనము దాని కొరకు ఆయనను అడుగవచ్చును.



10. బిలాము ఇశ్రాయేలును ఆశీర్వదించుట


బిలాము తన గాడిద మీద అక్కడికి వచ్చాడు. బాలాకు రాజు విన్నప్పుడు అతడు బిలామును కలుసుకొని ''ఎందుకు నీవు తక్షణమే రాలేదు?' అని అడిగాడు. 'ఎందుకు అంత కాలము పాటు వేచియున్నావు?'

'నేను వచ్చియున్నాను. కాని ప్రభువు నాకు చెప్పమని చెప్పినది మాత్రమే నేను చెబుతాను' అని బిలాము జవాబిచ్చాడు.

అప్పుడు వారు కలిసి భోజనము చేశారు.

మరునాడు బాలాకు, బిలాములు కలిసి ఒక ఎత్తైన పర్వతము మీదకి వెళ్ళారు. ఆ పర్వత శిఖరము నుండి ఇశ్రాయేలీయులు నివసిస్తున్న వేలాది గుడారాలను వారు చూడగలరు. 'ఇక్కడ ఏడు బలి పీఠములను కట్టుము. ప్రతి బలి పీఠము మీద ఒక ఆవును, గొర్రెను బలి ఇవ్వండి" అని బిలాము బాలాకుతో చెప్పాడు. అలా చేయబడింది. అప్పుడు 'నేను కొంత సేపు బయటకు వెళుతాను. ప్రభువు నాతో మాట్లాడుతుండవచ్చును. అప్పుడు ఆయన చెప్పిన దానిని మీకు చెబుతాను' అని బిలాము చెప్పాడు.

కొంత సేపటి తరువాత బిలాము తిరిగి వచ్చాడు. మండుచున్న బలులు ఉన్న బలిపీఠాలకు ప్రక్కనే అతడు నిలబడ్డాడు. రాజు, అతని ప్రధాన సేవకులు కూడ ఉన్నారు. వినండి, బిలాము మాట్లాడటం మొదలుపెట్టాడు: 'ఇశ్రాయేలును శపించడానికి బాలాకు నన్ను పిలిచియున్నాడు. కాని ప్రభువు ఆ దేశాన్ని దీవించాడు గనుక నేను ఆ దేశాన్ని శపించలేకపోతున్నాను. అక్కడ లెక్కకు మించిన అనేక మంది ప్రజలు ఉన్నారు. వారు దేవుని ప్రజలు. నేను చనిపోయినప్పుడు దేవుని ప్రజలకు చెందినవానిగా ఉండాలనుకొనుచున్నాను' అని అతడు చెప్పాడు. బిలాము చెప్పినది బాలాకు విన్నాడు.




'ఇప్పుడు నీవేమి చేశావు? నా శత్రువులను శపించడానికి నేను నిన్ను పిలిచాను. కాని నీవు వారిని దీవించావు' అని అతడు అరిచాడు.

'నాకు చెప్పమని దేవుడు చెప్పిన దానిని తప్ప మరేది నేను చెప్పలేకపోవుచున్నాను' అని బిలాము జవాబిచ్చాడు.

'నాతో పాటు మరో స్థలమునకు రా' అని బాలాకు చెప్పాడు.

వారు మరొక ఎత్తైన పర్వతము మీదికి వెళ్ళారు. అక్కడ కూడ వారు బలి పీఠాలను కట్టి బలులను అర్పించారు. మరల కొంత సేపు బిలాము దూరముగా వెళ్ళాడు. మరల అతడేమి చెప్పవలెనో ప్రభువు చెప్పాడు. అతడు తిరిగొచ్చినప్పుడు 'దేవుడు అబద్ధమాడడు. ప్రభువు దీవించాలనుకొన్నప్పుడు ఆయన నిశ్చయంగా దీవించును. ఆయన తన ప్రజల పాపములను క్షమించును. దేవుడు ఇశ్రాయేలుకు రాజై యున్నాడు. అందుకే ఈ ప్రజలు సింహము వలె బలమైనవారిగా ఉన్నారు' అని అతడు చెప్పాడు.

బిలాము ప్రజలను మరల దీవించడాన్ని మీరు వినుచున్నారా? బాలాకుకు ఎంతగానో కోపమేసింది! అతడు బిలామును మరో ఎత్తైన కొండ మీదికి తీసుకొని వస్తాడు. అక్కడ కూడ బిలాము ప్రజలను దీవిస్తాడు. అతడు ఏమి చెప్పాడో మీకు తెలుసా? ఇశ్రాయేలు ప్రజల మధ్యలో నుండి ఒక నక్షత్రము, రాజ దండము వచ్చునని అతడు చెప్పాడు. అనగా ఇశ్రాయేలు దేశము నుండి ఒక ప్రముఖ బలమైన రాజు వచ్చునని దాని అర్థము. ఆయన భూమి మీదున్న సకల రాజులందరి కంటే బలవంతుడు. ఆయన వారినందరిని జయిస్తాడు. ఈ మాటలు యేసు ప్రభువును సూచిస్తున్నాయి. ఇది ఎలా బిలాముకు తెలియును? బిలాము నుండి వచ్చిన ఈ మాటలు నిజముగా ప్రభువు మాటలు. ఆయన మాట్లాడుచున్నాడు. ఇది దేవుని నుండి వచ్చిన సందేశము. ఇది దేవుని నుండి వచ్చిన వాగ్దానము. దేవుని కుమారుడును, రక్షకుడైన యేసు ప్రభువు వచ్చును! బాలాకుకు మరింతగా కోపమేసింది! 'నీ స్వంత దేశమునకు తిరిగి వెళ్ళుము. నీవు మూడు సార్లు ఈ ప్రజలను దీవించావు. నేను వారిని శపించడానికి నిన్ను పిలిచియున్నాను' అని అతడు బిలాముతో చెప్పాడు.



కొంత సేపటి తరువాత చూడండి, బాలాకు ప్రజలైన మోయాబీయులు ఒక పెద్ద విందును సిద్ధపరుస్తున్నారు. ఇశ్రాయేలీయులు దానిని వినగలరు, చూడగలరు. మోయాబీయులు ఎంతగా మిత్రులైనారు! ఇశ్రాయేలీయులు కూడ ఆహ్వానించబడ్డారు. వారు కూడ మోయాబీయులతో పాటు విందులో పాల్గొనవచ్చును.

ఇశ్రాయేలీయులలో అనేక మంది స్త్రీపురుషులు విందుకు వెళ్ళారు. అది చాలా అపవిత్రమైన పండుగ. వారు విగ్రహాలను కూడ ఆరాధించారు. అనేక మంది విగ్రహాల ముందు మోకరించి నాట్యమాడారు! ఎంతటి పాపము! అవును, బిలాము బాలకుతో చెప్పాడు, 'ఇశ్రాయేలీయులు పాపము చేసినప్పుడు వారి దేవుడు ఉగ్రతతో నిండియుంటాడు. ఆయన చాలా కోపముగా ఉంటాడు. కాబట్టి వారు పాపము చేయునట్లు నీవు ప్రయత్నించవలెను.' ఈ దుష్ట ప్రణాళిక పనిచేసింది. ఎంతగా భయానకమైనది! 'పండుగలో పాల్గొనిన ప్రతి ఒక్కరూ సంహరించబడవలెను' అని ప్రభువు మోషేతో చెప్పాడు. కాబట్టి అనేక మంది ప్రజలు చంపబడ్డారు. ఇరవై నాలుగు వేల మంది ఇశ్రాయేలీయులు చంపబడ్డారు! ఈ భయానకమైన పాపానికి ఇది వారికి కలిగిన శిక్ష. కాని తమ దుష్ట ప్రణాళికను బట్టి శత్రువులైన మోయాబీయులు కూడ శిక్షించబడుతారు. ఇశ్రాయేలీయులు మోయాబీయులకు విరోధముగా పోరాడవలెను. యుద్ధము తరువాత అనేక మంది శత్రువులు నేల మీద మృతులుగా పడియున్నారు. వారి మధ్యలో ఎవరు పడియున్నారో చూడండి. బిలాము చంపబడ్డాడు. అవును బిలాము శత్రువులకు సహాయము చేశాడు. అతడు కూడ శత్రువులతో పాటు నేల మీద మృతునిగా పడియున్నాడు. తరచు ప్రభువు అతనిని హెచ్చరించాడు. కాని అతడు వినదలచుకోలేదు. తన హృదయముతో ప్రభువుకు లోబడాలనే ఆశ అతనికి లేదు.

అలాగే మనము బైబిలును తెరిచి చదువుతున్నప్పుడు ప్రభువు మనలను తరచు హెచ్చరిస్తాడు. అప్పుడు 'నీవు నాకు లోబడి నీ హృదయముతో నన్ను సేవించాలని కోరుతున్నాను' అని ప్రభువు మనతో చెబుతాడు. ఇది చేయడానికి మనకు నూతన హృదయము అవసరం. ఎందుకంటే అప్పుడు మాత్రమే మనము నిజముగా హృదయము నుండి ప్రభువుకు లోబడటానికి ఇష్టపడుతాము. అవును, అప్పుడు మాత్రమే మనము నిజముగా సంతోషముగా ఉంటాము.

11. ఆకాను పాపము

ఇశ్రాయేలీయులు కనాను దేశములోనికి వెళ్ళడానికి అనుమతించబడ్డారు. ఈ దేశము యొర్దాను నదికి మరో వైపున ఉన్నది. మోషే, అహరోనులు ఇదివరకే మరణించారు. వారు పరలోక కనానుకు వెళ్ళారు. యెహోషువా మోషే స్థానాన్ని చేపట్టాడు. ఇప్పుడు అతడు ప్రజలకు నాయకునిగా ఉన్నాడు. ప్రభువు యొర్దాను నదిలో ఒక మార్గాన్ని చేశాడు. ఆ విధముగా ప్రజలందరూ దాటగలిగారు. మందసము వారికి ముందుగా వెళ్ళింది. ఈ విధముగా వారు వాగ్దాన దేశములోకి ప్రవేశించారు.

వారు మొదట చేజిక్కించుకొన్న పట్టణము యెరికో పట్టణము. పెద్ద పట్టణపు గోడలు కూలిపోయాయి. అది ప్రభువు చేశాడు. దీని తరువాత సైనికులు పట్టణాన్ని ఆక్రమించారు. రాహాబు ఇంటిలో నివసిస్తున్న ప్రజలు తప్ప మిగతా ప్రజలంతా చంపబడవలసిందే. బంగారాన్ని, వెండిని, ఇత్తడిని లేక ఇనుప వస్తువులను ఉంచుకోవడానికి సైనికులకు అనుమతి లేదు. ఇవన్ని ప్రభువుకు సంబంధించినవి. వారు ప్రతి ఒక్కటి ప్రత్యక్ష గుడారానికి తేవలెను. మిగతావన్ని నాశనము చేయబడాలి. చూడండి! కూలిన ఇండ్ల చెత్తలో నడుచుచున్న ఒక సైనికుడు ఉన్నాడు. అతడు కిందికి వంగి ఏదో తీసుకొన్నాడు. అది చక్కని విలువైన వస్త్రము! ఎంతటి రాజరికమైన వస్త్రము! అది చాలా ధనవంతుడైన వ్యక్తికి చెంది యుండొచ్చు. తళతళ మెరుస్తున్నట్లుగా అతడు చూసినది ఏమిటి? ఒక పెద్ద వెండి ముద్ద. కొంత దూరం వెళితే అతడు ఒక బంగారు కడ్డీని చూశాడు! అతడు వెంటనే దానిని తీసుకొన్నాడు. అతడు చుట్టు పక్కల చూశాడు. దగ్గర్లో ఎవరూ లేరు. వెంటనే అతడు తన గుడారములోకి నడుచుకొంటూ వెళ్ళాడు. అతడు నేలలో రంధ్రాన్ని త్రవ్వాడు. చక్కని వస్తువులన్ని అందులో ఉంచాడు. అతడు వెంటనే దానిని ఇసుకతో కప్పాడు. అది బాగానే పని చేసింది. ఎవరూ అతనిని చూడలేదు. ఎవరూ చూడలేదా? ప్రభువు దానిని చూసి యుండలేదా? మనము ప్రభువు నుండి దేనిని దాచి పెట్టలేము. ఆయన సమస్తాన్ని చూచుచున్నాడు. మనము దాని గురించి ఎల్లప్పుడూ ఆలోచించాలి.

ఇశ్రాయేలీయులు చేజిక్కించుకోవలసిన రెండవ పట్టణము హాయి పట్టణము. అది ఒక చిన్న పట్టణము మాత్రమే. యెహోషువా మొదట కొద్ది మంది వేగులవారిని మాత్రమే పంపుతాడు. వారు తిరిగి వచ్చినప్పుడు 'సైనికులంతా అక్కడికి వెళ్ళవలసిన అవసరము లేదు. ఏలయనగా అది చాలా చిన్న పట్టణము' అని వారు యెహోషువాకు చెప్పారు.

మూడు వేల మందిగల సైన్యాన్ని యెహోషువా ఆ పట్టణానికి పంపాడు. వారు పట్టణానికి వెళ్ళారు. కాని ఏమి జరిగింది? హాయి మనుష్యుల ముందు సైన్యము పారిపోవలసి వచ్చింది. వారు ఓడిపోయినవారై యెహోషువా వద్దకు తిరిగి వచ్చారు. కాని వారిలో అందరూ రాలేదు. ముప్పై ఆరు మంది సైనికులు చంపబడ్డారు. ఎంత విచారము! ప్రజలంతా విసుగు చెందారు. ప్రభువు సైనికులకు సహాయము చేయలేదు.

యెహోషువా మందసము వద్దకు వెళ్ళాడు. అక్కడే ప్రభువు నివసిస్తున్నాడు. యెహోషువా తన బట్టలను చింపుకొన్నాడు. అతడు చాలా విచారకరముగా ఉన్నాడని దీని అర్థము. అతడు మందసము ముందు దీనముగా సాష్టంగపడ్డాడు. అతడు దేవునికి ప్రార్థించాడు. 'ప్రభువా, మమ్ములను ఇక్కడికి ఎందుకు తీసుకొని వచ్చావు? ఇప్పుడు మేమంతా శత్రువుల చేత సంహరించబడుతామా? ఒకవేళ మేము యొర్దాను నదిని దాటి యుండకపోతే బాగుండును. ఇప్పుడు మా శత్రువులంతా నీ పరిశుద్ధ నామాన్ని ఎగతాళి చేస్తారు ప్రభువా' అని అతడు చెప్పాడు.

వినండి! ప్రభువు యెహోషువాతో మాట్లాడాడు. ఆయన చెప్పాడు, 'యెహోషువా నిలబడు. ఇశ్రాయేలీయులు పాపము చేసియున్నారు. యెరికో పట్టణము నుండి వారు తమ మట్టుకు కొన్ని చక్కని వస్తువులను రహస్యముగా దాచి పెట్టుకొనియున్నారు. వారు వాటిని నా నుండి అపహరించారు. ఆ భయానకమైన పాపము తుడిచి వేయబడేంత వరకు నేను ఏమాత్రము సహాయము చేయను. యెహోషువా, ప్రజలకు చెప్పుము. మరునాడు రమ్మని కూడ వారికి చెప్పండి. అప్పుడు నేను దొంగను సూచిస్తాను' అదే జరిగింది. మరునాడు ప్రతి ఒక్కరూ యెహోషువా వద్దకు వచ్చారు. అప్పుడు యెహోషువా చీట్లు వేశాడు. చీట్ల ద్వారా ప్రభువు దొంగను చూపించాడు. ఎవరూ సూచించబడ్డారు? ఆకాను. అక్కడ అతడు యెహోషువా

ముందు నిలబడ్డాడు. 'నీవు చేసిన ప్రతి ఒక్కటి మాతో చెప్పుము' అని యెహోషువా అతనిని అడిగాడు. ఆకాను అపహరించిన ప్రతి ఒక్క దానిని యెహోషువా అతని గుడారము నుండి తీసుకొన్నాడు. ఇప్పుడు ఏమి జరుగును? ఆకాను తన భార్య పిల్లలు, పశువులతో పాటు ఆకోరు లోయలోకి వచ్చారు. అవును, అతనికి సంబంధించిన ప్రతి ఒక్కటి అక్కడికి వచ్చింది. వారు లోయకు వచ్చినప్పుడు 'నీవు మా మీద గొప్ప కీడును తెచ్చియున్నావు. ఇది ప్రభువు శాపము. అందుకే ప్రభువు మన సైనికులకు సహాయము చేయలేదు. అందుకే ముప్పై ఆరు మంది సైనికులు చంపబడ్డారు. ఇప్పుడు ప్రభువు నిన్ను శిక్షించును' అని యెహోషువా చెప్పాడు. అప్పుడు అనేక మంది ప్రజలు పెద్ద రాళ్ళను తీసుకొన్నారు. వారు చనిపోయేంత వరకు ప్రజలు ఈ రాళ్ళను ఆకాను వైపు, మిగతా వారివైపు విసిరారు. అది దేవుని శిక్ష. అందుకే వారు రాళ్ళతో చంపబడ్డారు. కొంత సేపటి తరువాత నీవు చూడగలిగేదంతా రాళ్ళ దిబ్బనే. పాపము ఎంత తీవ్రమైనదో ప్రతి ఒక్కరికి చూపబడింది.

ప్రభువు పరిశుద్ధుడు గనుక ఆయన పాపమును ద్వేషించును. మనము దానిని ఎన్నడూ మరచిపోవద్దు. 'ప్రభువా, పాపమును ద్వేషించడం నాకు నేర్పుము. నన్ను పాపము నుండి దూరముగా ఉంచుము. ఎందుకంటే ఆకాను పాపము నా హృదయములో కూడ నివసిస్తున్నది' అని మనము అడుగవలెను.



12. సూర్యుడా, నిలిచిపో!

చిట్టచివరికి హాయి పట్టణము ఇశ్రాయేలీయుల చేత చేపట్టబడింది. రెండవసారి ఇశ్రాయేలు సైనికులు హాయిలోని శత్రువులతో పోరాడటానికి వెళ్ళారు. ఈసారి వారు గెలిచారు. ప్రభువు వారికి మరల సహాయము చేశాడు.

కాని శత్రువులు జీవిస్తున్న అనేక పట్టణములు కలవు. ఆ పట్టణాలలోని ప్రజలు ఇశ్రాయేలీయులకు మరింతగా భయపడ్డారు. యెరికో, హాయి పట్టణాలకు ఏమి సంభవించిందో వారు విన్నారు. వాటిలో ఒక పట్టణము గిబియోనుగా పిలువబడింది. వారు కూడ అలాగే భయపడ్డారు. ఇప్పుడు వారు ఒక ప్రణాళికతో వచ్చారు. వారు ఏమి చేశారు? కొంత మంది మనుష్యులు బాగా చినిగిన పాత బట్టలను ధరించారు. వారు చినిగిన పాత చెప్పులు వేసుకొన్నారు. వారు ఎల్లప్పుడు ద్రాక్షారసాన్ని ఉంచుకొనే చినిగిన పాత తోలు సంచులను గాడిదల మీద మోపారు. వారు నిల్వయున్న బూజు రొట్టెలను కూడ తమతో పాటు తీసుకెళ్ళారు.

వారు ఇశ్రాయేలీయుల వద్దకు ఈ విధముగా వెళ్ళారు. వారు యెహోషువాతో ఇలా చెప్పారు, 'మేము ఒక సుదూర దేశము నుండి వచ్చియున్నాము. మేము నీతో ఒక నిబంధన చేయాలనుకొనుచున్నాము. ఎంతో శక్తిమంతుడైన మీ దేవుని గురించి చాలా అధికముగా విన్నాము గనుక మేము మీతో మిత్రులముగా ఉండాలని కోరుచున్నాము.' 'మీరు కనానులో జీవింతురు గాక! కనానులో జీవించే ప్రజలతో మేము నిబంధన చేయము' అని యెహోషువా చెప్పాడు. 'లేదు, మేము ఒక సుదూర దేశము నుండి వచ్చాము. చూడండి. మేము అక్కడి నుండి వచ్చినప్పుడు ఈ రొట్టె తాజాగా ఉండెను. ఇప్పుడు ఇది బూజు పట్టింది. సుదీర్ఘ ప్రయాణము వలన మా బట్టలు కూడా చాలా పాతబడి చినిగిపోయాయి. మేము బయలుదేరినప్పుడు ఈ తోలు సంచులు కొత్తవిగా ఉండెను. ఇప్పుడు అవి చినిగిపోయాయి' అని గిబియోనీయులు చెప్పారు.

ఈ విధముగా వారు యెహోషువాను, ఇతర ఇశ్రాయేలీయులను మోసం చేశారు. యెహోషువా వారిని నమ్మాడు. 'సరే, మేము మీతో ఒక నిబంధన చేయుచున్నాము' అని అతడు చెప్పాడు. ఇశ్రాయేలీయులు వారికి హాని చేయరని యెహోషువా వాగ్దానం చేశాడు. వారితో సమాధానముతో జీవిస్తారు. ప్రభువు ఏకీభవిస్తున్నాడా లేదా అని యెహోషువా మొదట ప్రభువును అడుగలేదు. అతడు మరచిపోయాడు. అది అవమానకరముగా ఉండెను.

గిబియోనీయులు వెళ్ళిపోయారు. ఇశ్రాయేలీయులు తమ ప్రయాణములో ముందుకు సాగారు. మూడు రోజుల తరువాత వారు శత్రువులు నివసిస్తున్న మరిన్ని పట్టణాలను చేరుకొన్నారు. వాటిలో ఒకటి గిబియోను పట్టణము! ఇప్పుడు గిబియోనీయుల చేత తాము మోసగించబడ్డామని ఇశ్రాయేలీయులు కనుక్కొన్నారు. వారు సుదూర దేశము నుండి రానే రాలేదు! కాని అయినా ఇశ్రాయేలీయులు వారికి హాని చేయమని వాగ్దానము చేశారు గనుక గిబియోనీయులతో ఇంకా పోరాడలేదు. ఇప్పటి నుండి గిబియోనులు ఇశ్రాయేలీయుల కొరకు పని చేయాలని యెహోషువా గిబియోనీయులకు చెప్పారు. వారు కట్టెలను నరికి బావుల నుండి నీళ్ళను చేదవలెను. అబద్దాలు చెప్పినందుకు అది వారికి శిక్ష.


గిబియోనీయులు చేసిన దానిని గురించి ఇతర పట్టణాల శత్రువులు విన్నారు. వారి విషయములో వారు చాలా కోపగించారు. వేచియుండండి. వారు గిబియోనీయులతో పోరాడుతారు. అదే జరిగింది. ఐదు పట్టణాల నుండి వచ్చిన పెద్ద సైన్యము గిబియోనుకు వెళ్ళింది. గిబియోనీయులు ఎంతగానో భయపడ్డారు! యెహోషువా వచ్చి తమకు సహాయము చేయాలని వారు అడిగారు. మంచిది! ఈసారి ప్రభువు లేకుండా యెహోషువా ఏది చేయడు. 'సరే, నేను మీకు విజయాన్ని అనుగ్రహిస్తాను' అని ప్రభువు సెలవిచ్చాడు.

మనకు నిజముగా ప్రభువు అవసరమైనప్పుడు, మనము నిజముగా ఆయన సహాయము కొరకు ప్రార్థించినప్పుడు ఆయన మనకు సహాయము చేస్తాడు. సహాయము చేయడానికి ఆయన ఒక్కడు మాత్రమే సమర్థుడు. ఆ పెద్ద సైన్యముతో పోరాడటానికి యెహోషువా, అతని సైనికులు వెళ్ళారు. శత్రువులు ఓడిపోయారు. కాని అనేక మంది శత్రువులు తమ

పట్టణాలకు తప్పించుకొన్నారు. అప్పుడు ఏమి జరిగింది? చీకటి మేఘాలు కనబడ్డాయి. వెంటనే భయానకమైన వడగండ్లు కురిశాయి. పెద్ద వడగండ్ల వాన శత్రువుల మీద కురిసింది. అవి ఎంత పెద్దగా, గట్టిగా ఉన్నాయంటే అనేక మంది శత్రువులు వాటి చేత చంపబడ్డారు. అది ప్రభువు చేశాడు. అవును, ఇశ్రాయేలీయుల చేత కంటే వడగండ్ల వాన చేత అనేక మంది శత్రువులు కూడ చంపబడ్డారు.

కాని ఇంకా కొంత మంది శత్రువులు పారిపోయారు. ఇశ్రాయేలీయులు వారిని వెంటాడుతూనే ఉన్నారు. వారినందరిని చంపాలనుకొన్నారు. కాని వెంటనే సూర్యుడు అస్తమించబోతున్నాడు. అప్పుడు చీకటిగా ఉంటుంది. అప్పుడు వారు శత్రువులను ఏ మాత్రము చూడలేకపోతారు. ఎంతటి దయనీయమైన పరిస్థితి!

వినండి! ఇప్పుడు యెహోషువా ఏమి చేశాడు? ఆయన ఒకరితో మాట్లాడాడు. ఎవరితో? ఆయన సూర్యునితో, చంద్రునితో మాట్లాడాడు! 'సూర్యుడా, గిబియోనులో నిలువుము. చంద్రుడా, నీవు అయ్యాలోను లోయలో నిలువుము' అని చెప్పాడు. కాని నిశ్చయముగా అది సాధ్యము కాదు. నిశ్చయముగా యెహోషువాకు సూర్యుని మీద నియంత్రణ లేదు? అతనికి లేదు. కాని అతడు అదే సమయములో ప్రభువుకు ప్రార్థించుచున్నాడు. ప్రభువు ఆదీనములో ఉన్నది. ఆయన సూర్య చంద్రులను కూడ సృష్టించిన గొప్ప సృష్టికర్త. ఓ, చూడండి. సూర్యుడు, చంద్రుడు నిలిచిపోయాడు. అవి రాత్రంతా కూడ అస్తమించలేదు. అవి ఇంకా ప్రకాశిస్తూనే ఉన్నాయి. ఎన్నడూ అలాంటి గొప్ప అద్భుతము జరుగలేదు! ఆ విధముగా ప్రభువు యెహోషువా ప్రార్థనకు జవాబిచ్చాడు. అనేక మంది శత్రువులు పట్టబడి చంపబడ్డారు. ఎంత అద్భుతముగా ప్రభువు వారికి సహాయము చేశాడు!




13. దెబోరా మరియు బారాకు

ఇశ్రాయేలీయులు కనానులోని అనేక గ్రామాలలో, పట్టణాలలో నివసిస్తున్నారు. ఒక పట్టణము నుండి మరో పట్టణానికి ప్రయాణించడానికి అక్కడ చాలా చక్కని మార్గాలు ఉన్నాయి. కాని ఈ మార్గాలలో ఎంతటి ప్రశాంతత ఉన్నది! లేదు, ప్రజలు ఆ అద్భుతమైన మార్గాలలో ప్రయాణించడము లేదు. వారు చిన్న మార్గాలను, మలుపులున్న మార్గాలనే ఎంచుకొనుచున్నారు. ఎందుకు వారు అలా చేయుచున్నారు? వారు భయపడుచున్నారా? అవును. మార్గములో ప్రయాణిస్తున్న ప్రజల మీద కన్ను ఉంచే దొంగలకు వారు భయపడుచున్నారు. వారు ప్రజలను కొట్టి వారి నుండి సమస్తాన్ని తీసుకెళ్తారు. కొన్నిసార్లు వారు ప్రజలను కూడ చంపుతారు. శత్రువులు ప్రతి చోట ఆధీనములో ఉన్నారు. ఇలా ఇరవై ఏండ్ల పాటు కొనసాగుతున్నది!

కాని ఇశ్రాయేలు ప్రజలకు ప్రభువు ఇక ఏమాత్రము సహాయము చేయదలచుకోలేదా? అవును. ఆయన సహాయము చేస్తాడు. కాని వారు ఆయనను విడిచిపెట్టారు. వారు విగ్రహాలను సేవిస్తున్నారు. అందుకే దొంగలు వచ్చారు. ఇది ప్రభువు నుండి వచ్చిన శిక్ష. కాని శిక్ష మూలంగా తమ పాపములను ప్రజలు గుర్తించడం మంచి విషయం. వారు మరల ప్రభువుకు మొరపెట్టుచున్నారు. అప్పుడు ప్రభువు చాలా దయాళుడై యున్నాడు. ఆయన వారికి మరల సహాయము చేయాలనుకొన్నాడు. శత్రువుల నుండి ప్రజలను విడిపించడానికి ప్రభువు ఒకరిని పంపాడు. ఆయన ఒక న్యాయాధిపతిని పంపాడు. తరచు న్యాయాధిపతి పురుషుడే కాని ఈసారి ఒక స్త్రీయై యున్నది. ఆమె పేరు దెబోరా. ఆమె ఒక ప్రవక్తిని. ఆమె ప్రభువు నుండి సందేశాలను ప్రజలకు అందజేయుచున్నది. ఇశ్రాయేలీయులు తరచు ఆమె వద్దకు వెళుతున్నారు. వారు ఆమె సలహా కొరకు అడుగుచున్నారు. దెబోరా చాలా తెలివైన స్త్రీ. ఆమె ఇశ్రాయేలులో తల్లిగా పిలువబడింది.

ఒక దినమున మరో పట్టణములో నివసిస్తున్న బారాకుకు దెబోరా వర్తమానాన్ని పంపింది. దెబోరా వద్దకు రావాలని సందేశకుడు బారాకును కోరాడు. అప్పుడు ఆమె అతనితో చెప్పింది, 'నీవు పదివేల మంది సైనికుల సైన్యాన్ని ఏర్పాటు చేయవలెను. వారితో నీవు తాబోరు



కొండ మీదికి వెళ్ళాలి. శత్రువులు కూడ అక్కడికి వస్తారు. అప్పుడు నీవు వారితో పోరాడవలసి యుంటుంది. అది చేయాలని ప్రభువు నిన్ను కోరుతున్నాడు. ప్రభువు నీకు విజయాన్ని కూడ అనుగ్రహిస్తాడు.'

అది ప్రభువు నుండి వచ్చిన సందేశము గనుక బారాకు అది చేస్తాడు. 'కాని నీవు మాతో పాటు రావాలి. ఒకవేళ నీవు మాతో పాటు రాకపోతే నేను వెళ్ళను' అని అతడు దెబోరాతో చెప్పాడు. 'మంచిది, నేను నీతో పాటు వస్తాను. కాని శత్రువుల సైనికాధికారి నీ వలన చనిపోకుండా ప్రభువు చూసుకొంటాడు. ఒక స్త్రీ అతన్ని చంపును' అని దెబోరా చెప్పింది.

ఇశ్రాయేలు పురుషులను రమ్మని బారాకు ప్రతి చోటకు సందేశకులను పంపాడు. ఆ విధముగా అతడు పది వేల సైనికుల సైన్యాన్ని రూపొందించాడు. వారంతా తాబోరు కొండకు వెళుతారు. అక్కడే శత్రువు కూడ ఉన్నాడు. వారి సైనికధికారి పేరు సీసెరాగా పిలువబడ్డాడు. చూడండి, వారు ఇనుముతో చేయబడిన తొమ్మిది వేల యుద్ధ రధాలతో వచ్చారు. అవి బలమైన గుర్రాల చేత లాగబడ్డాయి. వేగముగా నడిచే ఈ రధాలు తమ దగ్గరికి వచ్చే ప్రతి ఒక్కరిని నలుగగొట్టును. నిశ్చయముగా ఇశ్రాయేలీయులు వారితో పోరాడలేరు. కాని దెబోరా ఏమి చెప్పిందో వినండి.

'బారాకు, వెళ్ళి శత్రువుతో పోరాడుము. ప్రభువు నీకు ముందుగా వెళ్ళుచున్నాడు.' బారాకు, అతని సైనికులు వెళ్ళారు. దట్టమైన మేఘాల వలన ఆకాశము నల్లగా మారింది. ఉరుము ఆరంభమైనది. వర్షము కురిసింది. నేల బురదగాను, మెత్తగాను మారింది. ఉరుము వలన శత్రువులు భయపడ్డారు. కాని దారుణమైన విషయము ఏమిటంటే బురదలో గుర్రాలు, రధాలు చిక్కుకొన్నాయి. అవి ముందుకు వెళ్ళలేకపోయాయి. శత్రువులు పారిపోవాలని భావించారు కాని ఇశ్రాయేలీయులు వచ్చారు. వారు తమ ఖడ్గాలతో చేధించారు. తమ బళ్ళాలతో గుచ్చారు. పారిపోవాలని ప్రయత్నించిన శత్రువులు పట్టుబడ్డారు. ఈ విధముగా శత్రువులంతా చంపబడ్డారు.

ఎవరు త్వరగా పారిపోవుచున్నారో చూడండి? అది సైనికాధికారియైన సీసెరా. అతడు పారిపోవడానికి ప్రయత్నించుచున్నాడు. అతడు ఒక గుడారానికి వచ్చాడు. అతడు లోనికి రావడము ఒక స్త్రీ చూసింది. ఆమె పేరు యాయేలు. 'త్వరగా గుడారము లోనికి రండి' అని ఆమె సీసెరాకు చెప్పింది. అతనికి చాలా దాహమేసింది గనుక అతనికి త్రాగడానికి పాలు ఇచ్చింది. అప్పుడు అతడు నేల మీద పండుకొన్నాడు. అతడు చాలా అలసిపోయాడు. యాయేలు అతనిని దుప్పటితో కప్పింది. 'ఎవరైనా నా కొరకు వస్తే గుడారములో ఎవరూ లేరని చెప్పుము. వింటున్నావా?' అని సీసెరా చెప్పాడు. వెంటనే సీసెరా పండుకొన్నాడు. మెల్లగా యాయేలు ఒక గుడారపు మేకును, సుత్తెను తీసుకొంది. ఆమె ఏమి చేయబోతున్నది? ఆమె సుత్తెను వాడి మేకును సీసెరా తలలోకి దిగగొట్టింది. ఇప్పుడు సీసెరా చనిపోయాడు. బారాకు పరుగెత్తుకొంటూ వచ్చాడు. అతడు సీసెరాను పట్టుకొని చంపాలని భావించాడు. 'గుడారములోకి రండి. నేను మీకు సీసెరాను చూపిస్తాను' అని యాయేలు అతనికి చెప్పింది. తన శత్రవు నేల మీద మృతి చెంది యుండటాన్ని బారాకు చూశాడు.


ప్రభువు వారికి ఎంతటి విజయాన్ని అనుగ్రహించాడు! దాని గురించి దెబోరా బారాకుతో కలిసి ఒక గీతాన్ని పాడింది. 'యెహోవాను స్తుతించుడి' అనే మాటతో ఆ పాట మొదలైంది. ఆ విధముగా వారు దేవున్ని మహిమపరిచారు. వారు దేవుని మంచితనము గురించి పాడారు. ప్రభువును మరచిన ప్రజల పట్ల ఆయన ఎంతటి దయాళునిగా ఉన్నాడు! అవును, పాపులైన ప్రజలకు ఈనాడు కూడ ప్రభువు దయాళునిగా ఉండటములో ఆనందించుచున్నాడు. అప్పుడు నిశ్చయముగా ప్రభువు సేవింపదగుటకు యోగ్యుడు కాదా?

14. ధనవంతుడైన యోబు

యోబు నివసించుచున్న ఊజు దేశములో అతని వలె మరెవరూ అంతగా ధనవంతునిగా లేరు. అవును, యోబు ధనవంతుడు. నిజానికి అతడు చాలా ధనవంతుడు. యోబుకు ఏడుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు గల పెద్ద కుటుంబము ఉన్నది. అతనికి అనేక మంది సేవకులు కూడ ఉన్నారు. వారు విస్తారమైన యోబు పొలాలలో, పచ్చిక బయళ్ళలో పని చేయుచున్నారు. యోబుకు అనేక జంతువులు ఉన్నాయి గనుక వారు జంతువులను, పశువులను చూసుకొనేవారు. అతనికి ఏడు వేల గొర్రెలు, మూడు వేల ఒంటెలు, ఐదు వందల ఎద్దులు, ఐదు వందుల గాడిదలు ఉన్నాయి.

యోబుకున్న సమస్తము అదేనా? కాదు, యోబు గురించి బైబిలు మరింతగా వ్రాసింది. అతడు దేవుని పట్ల భయభక్తులు గల వ్యక్తిగా ఉన్నాడు. అనగా అతనికి దేవుడంటే భయమని దాని అర్థము కాదు. అతనికి ప్రభువు పట్ల గౌరవము, భక్తి ఉన్నదని దాని అర్థము. యోబు ప్రభువును ప్రేమించుచున్నాడు. అతడు ప్రభువును ఘనపరచుచున్నాడు. అతడు ప్రభువును సేవిస్తూ లోబడుచున్నాడు. అదేదో అతడు చేయాలని కాదు గాని అతడు చేయాలని కోరుచున్నాడు గనుక. అవును, యోబు ధనవంతుడే. నిజానికి చాలా ధనవంతుడు. ఏలయనగా అతడు దేవుని బిడ్డ. అది అతని అత్యంత గొప్ప ఐశ్వర్యం. అది అతని అత్యంత గొప్ప సంపద. దాని విషయములో అతడు నిజముగా సంతోషించుచున్నాడు. ఒకవేళ మనము నిజముగా ధనవంతులము, సంతోషస్థులము కావాలంటే ఎలాంటి సంపద కొరకు వెదుకవలెనో ఇప్పుడు మనకు తెలిసింది.

దేని గురించి యోబు చాలా జాగ్రత్తగా ఉన్నాడో మీకు తెలుసా? చెడు విషయాలను చేయడము గురించి. ప్రభువుకు విరోధముగా పాపము చేయడము భయంకరమైనదిగా అతడు భావించాడు. అతడు ఏదైనా చేసినప్పుడు ప్రభువు దానిని చేయాలని నన్ను కోరుతున్నాడా లేదా అని అతడు తన్ను తాను మొదట అడిగేవాడు. మనము కూడ అదే చేయవలెను.



యోబు పిల్లలంతా పెరిగి పెద్దవారైనారు. వారు తరచు తమ పుట్టిన రోజుల సందర్భముగా విందు కొరకు కలుసుకొనేవారు. అప్పుడు విందులో వారు ఏదైనా తప్పుడు పని చేస్తారో అని లేక చెబుతారో అని యోబు ఆలోచించేవాడు. అతడు ఏమి చేసేవాడో మీకు తెలుసా? అతడు బలి పీఠము మీద ప్రభువుకు బలి అర్పించాడు. అతడు బలి పీఠము వద్ద ప్రార్థించాడు. వారి పాపములను క్షమించమని అతడు ప్రభువును అడిగాడు.


ఎవరైనా ప్రభువును ప్రేమిస్తే అతడు కూడ పొరుగువానిని ప్రేమించాడు. అది మరో విధముగా ఉండదు. 'పొరుగువాడు' అంటే మిగతా ప్రజలందరూ అని అర్థము. అది యోబు విషయములో కూడ నిజమై యున్నది. ప్రజలు అవసరతలో ఉన్నప్పుడు యోబు వారికి సహాయం చేస్తాడు. యోబు తరచు పేద ప్రజలకు ఏదైనా ఇస్తాడు. అందుకే ప్రజలు యోబును గురించి మంచి విషయాలే చెబుతున్నారు. వారు అతనిని కలిసినప్పుడు వారు అతనిని సౌమ్యంగా పలకరిస్తారు. పిల్లలకు కూడ యోబు ఎవరో తెలుసు. యోబు వారి దగ్గరికి వచ్చినప్పుడు వారు ఆటను ఆడటం ఆపివేస్తారు. వారు యోబును గౌరవిస్తారు. యోబును ద్వేషించేవాడు ఎవరైనా ఉన్నారా? అవును, సాతాను ఉన్నాడు. వాడు సకల దయ్యాలకు నాయకుడు. వాడు దేవునికి అత్యంత గొప్ప శత్రువు. కాబట్టి సాతాను కూడ దేవుని బిడ్డలందరికి శత్రువు.

ఒక దినమున దూతలందరూ దేవుని ముందు నిలబడ్డారు. వారు ప్రభువుకు నమ్మకమైన మంచి సేవకులు. అలాగే సాతాను కూడ వచ్చాడు. 'నీవు ఎక్కడి నుండి వస్తున్నావు?' అని ప్రభువు సాతానును అడిగాడు.

'నేను భూమి మీద ఉన్నాను' అని వాడు చెప్పాడు. అప్పుడు 'నన్ను సేవించి, నాకు భయపడే నా సేవకుడైన యోబును చూశావా? యోబు ప్రేమించినంతగా భూమి మీద నన్ను ప్రేమించేవారు ఎవరూ లేరు. అంతగా ఎవరూ లోబడటము లేదు' అని ప్రభువు అతనితో అనెను.

'అది ఎందుకో నాకు తెలుసు. నీవు యోబును దీవించియున్నావు. నీవు అతన్ని ధనవంతునిగా చేశావు. అందుకే అతడు నిన్ను సేవించుచున్నాడు. లేకుంటే అతడు సేవించేవాడు కాదు. ఒకవేళ నీవు అతని నుండి సమస్తాన్ని తీసివేస్తే అతడు నిన్ను శపిస్తాడు' అని అపవాది చెప్పాడు.

అది నిజమా? అది నిజము కాదని ప్రభువు చూపిస్తాడు. కాబట్టి 'నీవు అతని ఐశ్వర్యం విషయములో చేయాలనుకొన్నది చేయవచ్చును. కాని నీవు యోబుకు మాత్రం ఎలాంటి హాని చేయకూడదు' అని ప్రభువు సాతానుతో చెప్పాడు. సాతాను తిరిగి భూమి మీదకి వచ్చాడు. యోబు సమస్తాన్ని కోల్పోవునట్లు వాడు చేశాడు. అవును. అతడు అది చేయగలడు. సాతాను శక్తిమంతుడు. వాడు కీడు చేయడానికే తన శక్తిని ఎల్లప్పుడు వాడుచున్నాడు. కాని ప్రభువు దానిని అనుమతించినప్పుడు మాత్రమే అతడు ఏదైనా చేయగలడు. కాబట్టి 'ప్రభువా, దుష్టుని నుండి మమ్మును తప్పించుము' అని మనము ప్రభువును అడుగవలెను.



15. బీధవాడైన యోబు

ఎవరు వీలైనంత వేగముతో పరుగెత్తుచున్నారు? అది యోబు సేవకులలో ఒకడు. అతని వద్ద ఒక ప్రముఖ సందేశము ఉందన్న విషయము స్పష్టమవుచున్నది. అతడు యోబు వద్దకొచ్చి ఇలా చెప్పాడు, 'యోబు, భయానకమైనది జరిగింది. మేము పొలములో ఎద్దులతో దున్నుచున్నాము. సమీపముగానే గాడిదలు పచ్చిక బీడులో గడ్డిని తింటున్నాయి. అనుకోకుండా దొంగలు ప్రత్యక్షమైనారు. వారు నీ సేవకులందరిని ఖడ్గాలతో చంపారు. వారు జంతువులన్నిటిని తీసుకెళ్ళారు. నేను ఒక్కన్ని మాత్రమే సజీవునిగా ఉన్నాను. నేను ముందుగానే తప్పించుకోవడానికి ప్రయత్నించాను.' అతడు మాట్లాడటం ముగించక ముందే మరొక సేవకుడు యోబు వద్దకు వచ్చి నిలబడ్డాడు. అతడు ఇలా చెప్పాడు, 'యోబు, మేము గొర్రెలను కాయుచున్నాము. అనుకోకుండా ఒక పెద్ద ఉరుము మొదలైనది. మెరుపు వలన భయంకరమైన అగ్ని వచ్చింది. సేవకులు, గొర్రెలన్ని కాలిపోయాయి. నేను ఒక్కన్ని మాత్రమే సజీవంగా ఉన్నాను.'

మూడవ సందేశకుడు యోబు వద్దకు వచ్చాడు. అతడు చెప్పాడు, 'మేము ఒంటెలను చూసుకొనుచున్నాము. కాని చేతుల్లో ఖడ్గాలను పట్టుకొన్న కల్దీయులు మా వద్దకు పరుగెత్తుకొంటూ వచ్చారు. వారు మూడు వైపుల నుండి మమ్ములను దాడి చేశారు. వారు నీ సేవకులందరిని చంపి ఒంటెలన్ని తీసుకెళ్ళారు. నేను ఒక్కని మాత్రమే ఇంకా సజీవునిగా ఉన్నాను.'


మరల మరో యోబు సేవకుడు పరుగెత్తుకొంటూ వచ్చాడు. యోబు నాలుగవసారి విచారకరమైన సందేశాన్ని పొందుకొన్నాడు. ఈసారి అది మరింత విచారకరమైనది. నాలుగవ సేవకుడు చెప్పాడు, 'యోబు, నీ పిల్లలు కలిసి పెద్ద సహోదరుని ఇంటిలో విందు చేసుకొంటూ భోజనం చేయుచున్నారు. అనుకోకుండా పెద్ద గాలి వచ్చింది. వారు కుర్చొన్న ఇంటి మీదికి అరణ్యము నుండి భయంకరమైన తుఫాను వచ్చింది. అది ఇంటి స్తంభాలన్ని కూల్చివేసింది. నాలుగు స్తంభాలు ఒకేసారి కూలిపోయాయి. పైకప్పు కూలింది. మీ పిల్లలందరూ మరణించారు. నేను ఒక్కన్ని మాత్రమే సజీవునిగా ఉన్నాను.'

ఇప్పుడు యోబు వద్ద మిగిలిందేమి లేదు. సేవకులు లేరు, పిల్లలు లేరు, జంతువులు లేవు. ఒక్క రోజులోనే అతడు బీదరికము బారిన పడ్డాడు. ఇప్పుడు యోబు ఏమి చెబుతున్నాడు? అతడు నిలబడి తన బట్టలను చింపుకొనుచున్నాడు. అతని దు:ఖము చాలా గొప్పదని అది చూపుచున్నది. అతడు నేల మీద కూర్చొని తన తలను క్రిందికి వంచాడు.

ఇప్పుడు అతడు ఏమి చెబుతున్నాడో వినండి. 'ప్రభువు ఇచ్చెను, ప్రభువు తీసికొని పోయెను. ప్రభువు నామమునకు స్తుతి కలుగును గాక.' అనగా నేను కలిగియున్న ప్రతి ఒక్కటి దేవుని చేత ఇవ్వబడినదని దాని అర్థము. ఇప్పుడు ప్రభువు మరల నా నుండి ప్రతి ఒక్కటి తీసుకొని యున్నాడు. కాని ఇంకా ప్రభువే ఘనపరచబడి, స్తుతించబడవలెను! ఏలయనగా ఆయన ఎన్నడూ పొరపాట్లు చేయడు. మీరు అది వినుచున్నారా? యోబు దేవునిని శపించడము లేదు. అతడు దేవునిని మహిమపరచుచున్నాడు!

సాతాను మరల దేవుని వద్దకు తిరిగి వచ్చినప్పుడు 'నా సేవకుడైనా యోబును గమనించావా? యోబు వలె నాకు భయపడి నన్ను సేవించే వారు భూమి మీద మరొకరు లేరు. ఇప్పుడు నేను ఇచ్చిన సమస్తాన్ని అతడు కోల్పోయినప్పుడు కూడా!' అని ప్రభువు వానితో చెప్పాడు. కాని 'బ్రతికి ఉన్నంత కాలము ప్రజలు ప్రతి ఒక్కటి చేయుదురు. కాబట్టి ఒకవేళ అతడు రోగియైతే అతడు నిన్ను శపించును' అని సాతాను ప్రభువుతో చెప్పాడు. అప్పుడు 'నీవు యోబుకు చేయాలనుకొంటున్నది చేయవచ్చు. కాని యోబును సజీవముగా ఉంచవలెను' అని ప్రభువు సాతానుతో చెప్పాడు. సాతాను మరల వెళ్ళిపోయాడు.

యోబును చూడండి. అతడు అసహ్యకరముగా కనబడుచున్నాడు. అతని శరీరము వికారమైన పెద్ద పుండ్లతో కప్పబడియుంది. శిరస్సు నుండి అరి పాదాల వరకు అతడు వాటితో కప్పబడియున్నాడు. అతని శరీరము ప్రతి చోటా దురదగా ఉన్నది. గనుక అతడు పెంకును తీసుకొని తనను తాను దానితో గీచుకొన్నాడు. అది దానిని మరింత దారుణంగా చేయుచున్నది. అతడు ఇంటిలో ఏమాత్రము జీవించడు. అతడు బూడిదతో కప్పబడిన చెత్త కుప్ప మీద కూర్చొన్నాడు. ఎంతటి



భయానకము! యోబుకు సంభవించిన దాని గురించి ప్రజలు వినుచున్నారు. అతనికి ఎంతటి దారుణమైన పరిస్థితులు వచ్చాయని వారు వినుచున్నారు. వారు అతనిని చూడటానికి వచ్చారు కాని వారు అతని దగ్గరికి రావడము లేదు. అతడు ఎంతో మురికిగా ఉన్నాడు! వారు అతన్ని గతంలో గౌరవించినట్లుగా పలకరించడము లేదు. యోబు సేవకులను పిలిచినప్పుడు వారు రావడము లేదు. అతడు తన బందువులను కూడ చూడలేదు. పిల్లలు కూడ అసహ్యించుకొన్నారు. వారు అతనిని ఎగతాళి చేశారు. వారు అతని ముఖము మీద కూడ ఉమ్మివేశారు. ఎంతటి నీచమైన పని!

ఇక్కడ యోబు భార్య వచ్చుచున్నది. ఆమె అతని మీద నిశ్చయముగా జాలి పడుతుంది. ఆమె నిశ్చయముగా అతన్ని ఓదారుస్తుంది. కాని ఆమె ఏమి చెబుతుందో మీకు తెలుసా? 'నీవు ఇంకా దేవుని యందు విశ్వాసాన్ని ఉంచుతున్నావా? నీవు ఎల్లప్పుడు దేవున్ని సేవించియున్నావు. ఇప్పుడు నీ జీవితము ఎలా ముగించబడుతుందో చూడుము. నీవు దేవున్ని శపించడము ఉత్తమము. ఆయనతో ఇక ఎలాంటి సంబంధము లేదని చెప్పండి. నీవు త్వరగా మరణించేలా చూసుకోండి. అది శ్రేష్ఠమైన విషయము.'

అతని భార్య అలా చెప్పడము యోబుకు ఎంత విచారముగా ఉండును. ఆమె దేవుని గురించి కూడ చెడుగా మాట్లాడి యోబును మరింత విచారకరముగా చేయును. అతడు ఆమెతో ఇలా చెప్పాడు, 'నీవు చెప్పినది చాలా మూర్ఖమైనది. ప్రభువు మనకు అనేక మంచి వాటిని ఇచ్చియున్నాడు. మనము వాటిని ఆయన హస్తము నుండి పొందుచున్నాము. అలాగే ఆయన చేతి నుండి మనము చెడు విషయాలను అంగీకరించకూడదా?'


దేవుని గురించి ఒక్క చెడు మాటను కూడ యోబు చెప్పినట్లుగా మనము వినడం లేదు. ఎందుకు అలా? ఇతర ప్రజల కంటే యోబు ఉత్తముడైనందుకా? లేదు. ప్రభువు యోబు హృదయములో నివసిస్తున్నాడు గనుక. యోబు శపించకుండా దేవున్ని ప్రేమించేలా పరిశుద్ధాత్ముడు కార్యం చేశాడు.

అలాగే మనలో పరిశుద్ధాత్మ కార్యము కూడ అవసరమై యున్నది. దాని కొరకు మనము ప్రతి దినము అడిగి ప్రార్థించవలెను.

16. యోబు స్నేహితులు

యోబు పట్ల జాలిపడేవారు ఎవరూ లేరా? అతనిని ఆదరించడానికి వచ్చేవారు ఎవరూ లేరా? అవును, ముగ్గురు యోబు స్నేహితులు వచ్చారు. వారి పేర్లు ఎలిఫజు, బిల్దదు, జోఫరు. యోబుకు ఎలాంటి చెడు సంగతులు జరిగాయో వారు వినియున్నారు. ఇప్పుడు వారు ఆయనను ఆదరించడానికి వచ్చారు. వారు యోబు వద్దకు వచ్చినప్పుడు విభ్రాంతి చెందారు! అది ఇంత దారుణముగా ఉందని వారికి తెలియదు. వారు అతనిని ఏమాత్రము గుర్తించరు. అతడు చాలా మట్టుకు మారిపోయాడు. ఎంత దారుణంగా యోబు శ్రమపడుచున్నాడు! అతని మిత్రులు కన్నీళ్ళను ఆపుకోలేకపోయారు. వారు ఏడ్చుచున్నారు. వారు ఏమి చెప్పగలరు? ఏడు రోజుల పాటు ఏమి చెప్పకుండా కూర్చొన్నారు. తుదకు వారు మాట్లాడటం ఆరంభించారు. నిశ్చయముగా వారు యోబుతో ఆదరణ మాటలు మాటలాడుదురా? లేదు. వారు చెప్పారు, 'యోబు, నీవు ప్రభువుకు విరోధముగా గొప్ప పాపమును నిశ్చయముగా చేసియున్నావు. అందుకే దేవుడు నిన్ను ఈ విధముగా శిక్షించాడు. నీవు దేవునికి-భయపడే వ్యక్తివని మేము భావించాము కాని అది నిజము కాదని ఇప్పుడు మేము గుర్తించుచున్నాము. నీవు మమ్ములను నిజముగా మోసగించావు.' ఈ విధముగా యోబు స్నేహితులు చెప్పారు.

కాని 'నేను వేషధారిని కాను. నేను మోసగాన్ని కాదు. అది ప్రభువుకు తెలుసు' అని యోబు వారితో చెప్పాడు. యోబు దు:ఖం ఎంత అత్యధికముగా గొప్పదాయెను. అతి ఎంత గొప్పదంటే యోబు తాను పుట్టిన దినమును శపించుచున్నాడు. అనగా తానెన్నడూ పుట్టి యుండకుంటే బాగుండునని కోరుకొన్నాడని దాని అర్థము. అలా చెప్పడము యోబుకు మంచిది కాదు. కాని యోబు ఇలా కూడ చెప్పాడు, "ప్రభువు నాకు సహాయము చేయును. ఏలయనగా నా విమోచకుడు సజీవునిగా జీవించుచున్నాడు. నేను మరణించినప్పుడు నా రోగ శరీరము సమాధి చేయబడును. కాని నేను సమాధి నుండి లేచే దినము ఒకటి రాబోవుచున్నది. అప్పుడు నా విమోచకునిని నేను చూచి ఆయనతో ఉండెదను. ఆ దినము కొరకు నేను ఎంతగా ఆపేక్షించుచున్నాను.' యోబు తన విమోచకుని గురించి మాట్లాడినప్పుడు ఒక దినమున రాబోవుచున్న యేసు ప్రభువు గురించని అతని అర్థము. యోబు చక్కని, ఆరోగ్యకరమైన శరీరముతో సదాకాలము పాటు తనతో ఉండునట్లు ఆయన చూచుకొనును. అప్పుడు అతనికి



ఇక ఏమాత్రము ఎన్నడూ నొప్పి, విచారము ఉండదు. ప్రభువే స్వయముగా దానిని చూచుకొనును. దేవుని బిడ్డలకు భూమి మీద చాలా దు:ఖము ఉన్నప్పటికి వారు ఎంతగా ధన్యులు.

యోబుకున్న నాలుగవ మిత్రుడు చేరుకొన్నాడు. అతని పేరు ఎలీహు. అతడు మిగతా వారందరి కంటే చిన్నవాడు. అందుకే అతడు మొదట ఏమి చెప్పలేదు. అతడు యోబు, ఇతర మిత్రుల మాటలను వినుచున్నాడు. కాని తరువాత అతడు మాట్లాడటం మొదలుపెట్టాడు. ఎలీహు మిగతా వారందరి కంటే చాలా తెలివైనవాడు. యోబు అన్ని వేళలా ప్రభువును గురించి మంచిగా మాట్లాడలేదని అతడు చెప్పాడు. అతని హృదయములో దేవుని గురించిన చెడు తలంపులు కూడ ఉన్నాయి. అది నిజమే. ఎందుకు ఆ విధముగా శ్రమపడవలసి వచ్చిందో అని యోబు అర్థము చేసుకోలేదు. కాని మనుష్యులందరి కంటే ప్రభువు ఎంతో అత్యధికంగా ఉన్నతునిగాను, జ్ఞానిగాను ఉన్నాడు. ఆయన దేవుడు. కాబట్టి ప్రభువు చేయుచున్న ప్రతి ఒక్కదానిని మనము భక్తి శ్రద్దలతో నిదానించవలెను. మనము ఎంతగా మూర్ఖులమో, ఎంతగా చిన్నవారిమో, ఎంతగా పాపులమో మనము గుర్తించవలసి ఉంది. మనము ప్రభువును అర్థము చేసుకోలేము. కాని తన యందు విశ్వాముంచిన వారందరికి ప్రభువు ఎంతటి దయాళునిగా ఉంటాడో కూడ ఎలీహు చెప్పాడు. మిగతా ముగ్గురు మిత్రులు యోబుకు తప్పుడు విషయాలను చెప్పారని కూడ అతడు వారితో చెప్పాడు. ఏలయనగా దేవుడు భక్తిహీనులను శిక్షిస్తాడు కాని ఆయన తన ప్రజలు తరచు శ్రమపడేలా కూడ అనుమతిస్తాడు. మనము దానిని అర్థము చేసుకోలేము. కాని ప్రభువు జ్ఞానవంతుడు మాత్రమే కాదు. ఆయన న్యాయవంతుడు కూడ. ఆయన ఎన్నడూ తప్పిదము చేయడు. యోబు మోసగాడని ముగ్గురు మిత్రులు చెప్పారు కాని అది నిజము కాదు. యోబు, అతని మిత్రులు ఎలీహు మాటలను ప్రశాంతముగా వినుచున్నారు.

అప్పుడు ప్రభువే స్వయముగా యోబుతో మాట్లాడుచున్నాడు. ఆయన సుడి గాలి ద్వారా మాట్లాడుతాడు. దాని ద్వారా తాను ఎంతటి శక్తి మంతుడో, గొప్పవాడోనన్నది ప్రభువు చూపుచున్నాడు. తాను సృష్టించిన వాటన్నిటి గురించి మరియు ప్రతి ఒక్క దాని పట్లున్న తన పట్టింపును గురించి కూడ ప్రభువు మాట్లాడుచున్నాడు. ఆయన చిన్న, పెద్ద జంతువులు, ప్రతి దాని పట్ల పట్టింపును కలిగియున్నాడు. ఆయన జ్ఞానము, శక్తి ఎంత గొప్పది. అవును, యోబు ఇప్పుడు దానిని కూడ చూడగలడు. భక్తి శ్రద్దలతో అతడు తలను వంచాడు. అతడు ప్రభువు ముందు తన్ను తాను ఎంతటి చిన్నవానిగా, పాపిగా గుర్తించాడు. తన మాటలో, తన హృదయములో ఉన్న పాపముల విషయములో అతడు పశ్చాత్తాపపడ్డాడు. దాని గురించి అతడు ప్రభువుకు బహిరంగముగా చెప్పాడు.

ప్రభువు ముగ్గురు మిత్రులతో కూడ మాట్లాడుచున్నాడు. 'యోబు గురించి సరియైన విధానములో మీరు మాట్లాడలేదు. అతడు వేషధారి అని మీరు చెప్పాడు కాని అతడు వేషధారి కాదు. మీ కొరకు బలి అర్పించి ప్రార్థించమని యోబును మీరు అడుగవలసి ఉంటుంది' అని ప్రభువు చెప్పాడు. వారు యోబును అడిగారు. యోబు వారి కొరకు బలి అర్పించి ప్రార్థించాడు. ప్రభువు అతని ప్రార్థనకు జవాబిచ్చాడు. ఆయన వారి పాపములను క్షమించాడు. ఇప్పుడు ప్రభువు యోబును స్వస్థపరుస్తున్నాడు. అతడు మరల సంపూర్ణముగా చేయబడ్డాడు. అంతే గాక ప్రభువు మరల యోబును ఐశ్వర్యముతో దీవించాడు. అతనికి గతంలో ఉన్న దానికంటే ప్రతి ఒక్కటి రెండింతలుగా పొందుకొన్నాడు. అతడు పది మంది పిల్లలను కూడ పొందుకొన్నాడు. అతడు మరో 140 ఏండ్లు జీవించాడు. తరువాత యోబు మరణించాడు. అతడు పరలోకానికి వెళ్తాడు. అతడు మరల ఎన్నడూ జబ్బు బారిన పడడు. పరలోకములో అతనికి హాని చేయడానికి అపవాది ఉండడు.

ఎందుకు యోబు పరలోకమునకు వెళ్ళాలని ఆశపడుచున్నాడు? ప్రభువుతో సదాకాలము ఉండటానికి. అతడు తన రక్షకున్ని ప్రేమించుచున్నాడు. అతడు ప్రేమించడము లేదా? ఎల్లప్పుడూ 'ప్రభువు నామము స్తుతింపబడును గాక' అని పాడెదము.

మనము కూడ పరలోకమునకు వెళ్ళాలని ఆశపడుచున్నామా? అప్పుడు మనము యోబు వలె ఉండవలెను. ఒకవేళ అది మన విషయములో ఇంకా నిజము కాకపోతే మనము పరిశుద్ధాత్మ ద్వారా ఆ విధముగా కాగలము.

17. నోబు యాజకులు



ఇశ్రాయేలు ప్రజలకు ఒక రాజు అనుగ్రహించబడెను. సౌలు మొదటి రాజుగా ఉండెను. కాని సౌలు మంచి రాజు కాదు. అతడు ప్రభువుకు లోబడలేదు. అప్పుడు 'విధేయునిగా ఉండే మరో రాజును నేను అనుగ్రహిస్తాను' అని ప్రభువు సమూయేలుతో చెప్పాడు. గనుక సమూయేలు మరో రాజును అభిషేకించవలసి వచ్చెను. తరువాత గొర్రెల కాపరియైన దావీదు సౌలు సైన్యంలో సైనికాధికారిగా మారాడు. అతడు ధైర్యవంతుడైన వీరుడు. ప్రజలు దావీదును ప్రేమించడము మొదలుపెట్టారు. సౌలుకు అసూయ కలిగింది. ప్రజలు దావీదును నా కంటే అధికముగా ప్రేమించుచున్నారని అతడు భావించాడు. అతడు రాజుగా కావాలని ఆశిస్తుండవచ్చును. కాబట్టి అతడు దావీదును చంపాలని భావించాడు. తాను భద్రముగా ఏమాత్రము లేనని దావీదుకు తెలియును. అతనిని చంపడానికి సౌలు ప్రతి చోటా చూచుచున్నాడు. దావీదు సౌలు నుండి పారిపోవలసి వచ్చింది.

చూడండి! దావీదు అక్కడ వెళ్ళుచున్నాడు. కొంత సేపటి తరువాత అతడు నోబు అని పిలువబడే పట్టణానికి వచ్చాడు. ఇది మందసముతో కూడిన ప్రత్యక్ష గుడారము గల పట్టణము. కాబట్టి అక్కడ అనేక మంది యాజకులు నివసించుచున్నారు. వారు ప్రత్యక్ష గుడారములో పని చేయుచున్నారు. వారు దేవుని సేవకులు. అతి ప్రాముఖ్యమైన సేవకుడు ప్రధాన యాజకుడు. అతని పేరు అహీమెలెకు. అతడు ప్రత్యక్ష గుడారములో ఉన్నాడు. అతడు దావీదు రావడాన్ని చూచుచున్నాడు. దావీదు ఒంటరిగానే ఉన్నాడు. అతడు వింతగా ఉన్నాడు. సాధారణముగా అతనితో పాటు సైనికులు ఎల్లప్పుడూ ఉంటారు. ఏదైనా చెడు జరిగిందా? అతడు దావీదును కలుసుకోవడానికి వెళ్ళుచున్నాడు. వణుకుచున్న స్వరముతో 'నీవు ఎందుకు ఒంటరిగానే వచ్చుచున్నావు?' అని అతడు దావీదును అడుగుచున్నాడు. ఇప్పుడు దావీదు ఏమని చెప్పగలడు? తాను సౌలు నుండి పరుగెత్తుచున్నానని అతడు చెప్పదలచుకోలేదు. అతడు ఒక అబద్ధమును గురించి ఆలోచిస్తున్నాడు. 'నేను రాజు కొరకు చేయవలసిన పని ఉన్నది. కాని నేను ఎవరితోను చెప్పడానికి అనుమతించబడలేదు. నా సైనికులు తరువాత వస్తారు' అని అతడు చెప్పాడు. దావీదు అబద్ధం చెప్పడము ఎంతటి భయానకము! అబద్ధాలు చెప్పడము ఒక భయంకరమైన పాపము. మనము ఎల్లప్పుడూ సత్యాన్నే చెప్పవలెనని ప్రభువు కోరుచున్నాడు. తరువాత 'తినడానికి ఏదైనా ఉన్నదా?' అని దావీదు అహీమెలెకును అడిగాడు. 'ఒకే ఒక రొట్టె ఉంది. అది సన్నిధి రొట్టె. కాని కొత్త రొట్టె ఇప్పుడే బల్ల మీద ఉంచబడింది. నీవు పాత రొట్టెను తీసుకోవచ్చు' అని అహీమెలెకు చెప్పాడు. దావీదు ఎంతో సంతోషముగా ఉన్నాడు. ఒకవేళ ఖడ్గము లేక బల్లెము ఉన్నదా అని కూడ అతడు అహీమెలెకును అడుగుచున్నాడు. 'చూడండి. ఇక్కడ ఒక పెద్ద



ఖడ్గము ఉన్నది. ఇది నీవు గొల్యాతును చంపినప్పటి ఖడ్గము' అని అహీమెలెకు చెప్పాడు. దావీదు దానిని నిజముగా కలిగియుండాలని కోరుచున్నాడు. ఇప్పుడు దావీదు త్వరగా ముందుకు కొనసాగుచున్నాడు. ప్రత్యక్ష గుడారములో దావీదు, అహీమెలెకులు మాత్రమే ఉన్నారా? లేదు, అక్కడ మరొకరు ఉన్నారు. అతడు ప్రతి ఒక్కటి వింటున్నాడు. అతడు ఏదోమీయుడైన దోయేగు. దోయేగు సౌలు సేవకుడు. అతడు సౌలు గొర్రెల కాపరులలో ముఖ్యుడు.

సౌలు, అతని సైనికులు దావీదు కొరకు చూచుచున్నారు. అక్కడ అతడు చేతిలో బల్లెముతో కొండ మీద కూర్చొన్నాడు. అతని చుట్టూ సైనికులు ఉన్నారు. దోయేగు కూడ ఉన్నాడు. సౌలు తన సైనికులను కూడ ఎదిరించుచున్నాడు. ఏలయనగా వారు దావీదుకు రహస్యముగా సహాయము చేయుచున్నారని అతడు భావించుచున్నాడు. సౌలు ఎవరిని ఏమాత్రము నమ్మడము లేదు. దానికి కారణము అతని హృదయములోని అసూయ, ద్వేషం.

ఈ రెండు విషయాలు మన హృదయములో ఉన్నప్పుడు వాటిని మన నుండి తీసివేయమని మనము ప్రభువును అడుగవలెను. అవి రెండు భయంకరమైన పాపములు గనుక వాటికి విరోధముగా పోరాడటము నేర్చుకోవాలి. అది దేనికి నడిపించునో మీకు తెలుసా? వినండి.

అహీమెలెకు దావీదుకు సహాయము చేశాడని ఇప్పుడు దోయెగు సౌలుకు చెబుతున్నాడు. అహీమెలెకు వెంటనే రాజు వద్దకు తేబడ్డాడు. అలాగే యాజకులంతా తేబడ్డారు. వారు చేరుకొన్నప్పుడు 'మీరు ఎందుకు దావీదుకు సహాయము చేశారు? నీవు తిరుగుబాటుదారునికి రొట్టెను ఇచ్చావు. నాపై పోరాడటానికి ఖడ్గాన్ని ఇచ్చావు' అని సౌలు అడుగుచున్నాడు.

'కాని రాజా, దావీదు నిశ్చయముగా నీకు నమ్మకమైన సేవకుడే గదా? అతడు తిరుగుబాటుదారుడా? ఒకవేళ అది నిజమే అయితే దాని గురించి నాకు తెలియదు' అని అహీమెలెకు చెప్పాడు.

'అహీమెలెకు, నీవు చావవలసినదే. అలాగే యాజకులంతా చావవలసినదే' అని సౌలు చెప్పాడు. అప్పుడు 'నా నుండి దావీదు పారిపోవుచున్నాడని వారికి తెలియును గనుక యాజకులందరిని చంపండి' అని అతడు సైనికులకు చెప్పాడు.

కాని సైనికులు కదలడము లేదు. దేవుని సేవకులైన యాజకులందరిని చంపవలెనా? లేదు, వారు అది చేయడం లేదు. అది చాలా భయానకమైనది. ఇప్పుడు సౌలు ఎంత కోపముగా ఉన్నాడు! 'నీవు దానిని చేయుము' అని అతడు దోయేగుకు చెప్పాడు.

అది చేయడానికి దోయేగు సాహసించాడు. అతడు ఖడ్గాన్ని తీసుకొన్నాడు. వెంటనే నేల మీద తెల్లని వస్త్రాలను ధరించియున్న ఎనభై-ఐదు మంది మృతులుగా పడియున్నారు. అప్పుడు యాజకులు నివసిస్తున్న నోబు పట్టణానికి కూడ వెళ్తున్నాడు. అక్కడ అతడు నోబులో నివసిస్తున్న ప్రజలందరిని చంపాడు. అవును పిల్లలను, శిశువులను కూడ చంపాడు. భయానకమైనది! ఒకే ఒక వ్యక్తి తప్పించుకొంటాడు. అతని పేరు అహీమెలెకు కుమారుడైన అబ్యాతారు. అతడు దావీదు వద్దకు పారిపోయి అప్పటి నుండి దావీదుతో ఉంటాడు. సౌలు, దోయేగులు హంతకులు. అది అసూయ, ద్వేషముతో ఎలా ఆరంభమైనదో మీకు గుర్తున్నదా?

18. సిక్లగులో దావీదు

సౌలు ఇంకా దావీదును వెంటాడుచున్నాడు. ఒక దినమున అతడు నన్ను నిశ్చయముగా పట్టుకొని చంపుతాడని దావీదు అనుకొనుచున్నాడు. కాబట్టి దావీదు తన మనుష్యులతో పాటు ఫిలిష్తీయుల దేశానికి వెళ్ళుచున్నాడు. నిశ్చయముగా సౌలు అతనిని అక్కడి వరకు వెంబడించడు. అతడు అక్కడికి వెళ్ళాలని ప్రభువు కోరుచున్నాడా? దావీదు ప్రభువును అడుగలేదు. ఎంతటి దయనీయ పరిస్థితి! దావీదు ఇంకా ఏమి మరచిపోయాడో మీకు తెలుసా? అతడు రాజుగా నియమించబడుతాడని ప్రభువు చేసిన వాగ్దానాన్ని మరచిపోయాడు. కాబట్టి సౌలు అతనిని చంపలేదు. ఈ సమయములో దావీదు నిజముగా ప్రభువును నమ్మడము లేదు. అప్పుడు అది నిశ్చయముగా సవ్యంగా సాగదు.

దావీదు ఫిలిష్తీయులలోని ఒక రాజు వద్దకు వచ్చాడు. అతని పేరు ఆకీషు. తాను, తన మనుష్యులు ఒక పట్టణములో నివసించవచ్చా అని దావీదు అడిగాడు. అతడు నివసించడానికి ఆకీషు అనుమతించాడు. వారు సిక్లగు అని పిలువబడే పట్టణములో నివసించవచ్చును. అతడు సైన్యముతో పాటు శత్రువులపై పోరాడటానికి తరచు వెళ్ళుచున్నాడు. తరువాత 'దావీదు, నీవు ఎక్కడ పోరాడావు?' అని ఆకీషు అతనిని అడిగాడు. 'ఇశ్రాయేలు దేశములో' అని దావీదు ఎల్లప్పుడు చెప్పాడు. అది పూర్తిగా నిజము కాదు. అలా దావీదు నిరంతరము అబద్దాలు చెబుతున్నాడు. ఎంతటి భయానకం! ఆకీషు సంతోషముగా ఉన్నాడు. 'దావీదు ఇశ్రాయేలు దేశానికి నిజముగా శత్రువైనాడు. అతడు నన్ను ఎల్లప్పుడు సేవించునని నేను నమ్ముచున్నాను' అని అతడు భావించాడు.

ఒక దినమున ఆకీషు తన సైన్యముతో వెళ్ళడము మనము చూచుచున్నాము. అతడు ఇశ్రాయేలీయులపై యుద్ధము చేయడానికి వెళ్ళుచున్నాడు. దావీదు, అతని మనుష్యులు ఆకీషు సైన్యముతో చేరారు. రమ్మని ఆకీషు అతనిని ఆజ్ఞాపించాడు. దావీదు చాలా విచారించాడు. ఇప్పుడు తన స్వంత ప్రజలతో అతడు పోరాడునా? లేదు, అతడు అలా చేయదలచుకోలేదు. కాని అతడు దాని గురించి ఆకీషుకు చెప్పడానికి సాహసించడము లేదు. ఇప్పుడు దావీదు ఎంతగానో ఇబ్బందిపడుచున్నాడు! నీవు నిరంతరము అబద్ధాలు చెప్పినప్పుడు అలా జరుగుతుంది. ఇతర ఫిలిష్తీయుల రాజులు కూడ సైన్యముతో ఆకీషుతో చేరారు. వారు పెద్ద సైన్యముగా మారారు. ఈ సైన్యముతో వారు సౌలుతో పోరాడుతారు. కాని దావీదు కూడ వారితో పాటు చేరాడని మిగతా రాజులు గమనించారు. వారు ఆకీషుతో చెప్పారు, 'దావీదు మనలను అప్పగించును గనుక దావీదు, అతని మనుష్యులు మనతో పోరాడటము మాకిష్టము లేదు. అతడు ఇశ్రాయేలీయుడు గనుక అతడు మనకు విరోధముగా పోరాడును. అతడు ఇశ్రాయేలీయుల సైన్యములో ధైర్యవంతుడైన వీరునిగా కూడ ఉన్నాడు.'

'లేదు, మీరు దావీదును నిజముగా నమ్మవచ్చును. సౌలుతో పోరాడటానికి అతడు మనకు సహాయము చేయును' అని ఆకీషు చెప్పాడు. కాని దావీదు తమతో రావడము ఇతర రాజులకు నిజముగా ఇష్టము లేదు. అప్పుడు దావీదును వెళ్ళిపొమ్మని ఆకీషు చెప్పాడు. 'ఎందుకు? నేను నమ్మకముగా నీకు ఎల్లప్పుడు సేవ చేశాను' అని దావీదు అడిగాడు. 'అవును. కాని నీవు రావడము ఇతర రాజులకు ఇష్టము లేదు' అని ఆకీషు చెప్పాడు. తాను రాలేనందుకు దు:ఖిస్తున్నట్లుగా దావీదు నటించుచున్నాడు కాని తన హృదయములో అతడు చాలా సంతోషముగా ఉన్నాడు. గనుక దావీదు నిజాయితీగా లేడు. అతడు ఆకీషును మోసగించుచున్నాడు. దావీదు తన స్వంత ప్రజలతో పోరాడటము ప్రభువుకు కూడ ఇష్టము లేదు. ఇప్పుడు అతడు పోరాడవలసిన అక్కర లేకుండునట్లు ప్రభువు కార్యం చేశాడు.

దావీదు తన సైన్యముతో పాటు సిక్లగుకు తిరిగి వెళ్ళుచున్నాడు. వారు చాలా కాలం నుండి ఇంటికి దూరముగా ఉన్నారు. ఇప్పుడు వారు మరల ఇంటికి చేరడం ఎంత బాగుంటుంది! వారు అప్పటికే సిక్లగుకు సమీపముగా ఉన్నారు. కాని అదేమిటి? వారు దూరము నుండి ఏమి చూచుచున్నారు? ఆవిరి పొగలు

పైకి ఎగచిమ్ముతున్నాయి. మనుష్యులు వేగముగా కూడ పరుగెత్తుచున్నారు. ఇప్పుడు వారు చాలా స్పష్టముగా చూడగలుగుతున్నారు. ఇండ్లన్ని నాశనము చేయబడి అగ్నితో కాల్చబడ్డాయి. అక్కడ ఎవరూ కనిపించలేదు. స్త్రీలు, పిల్లలందరూ కొనిపోబడ్డారు. అవును, అమాలేకీయులు వచ్చి ప్రతి ఒక్కటి అపహరించి పట్టణాన్ని అగ్నితో కాల్చారు.

చూడండి. ఈ బలవంతులైన పెద్ద మనుష్యులు ఏడ్వడము మొదలుపెట్టారు. అలాగే దావీదు కూడ ఏడుచుచున్నాడు. అది ఎంతో భయానకమైనది! మనుష్యులు దావీదు వైపు కోపముగా చూచుచున్నారు. దీనంతటికి వారు అతనిని నిందించుచున్నారు. దావీదును రాళ్లతో కొట్టి చంపాలని వారు కలిసి మాట్లాడుకొనుచున్నారు. అది వారి గొప్ప దు:ఖము వలన.

దావీదు దానిని గమనించాడు. ఏమి చేయాలో అతనికి తెలియలేదు. అతని వద్ద ఎలాంటి ధైర్యము, బలము లేదు. అవును, ఇది నిజముగా నా పొరపాటే అని అతడు భావించుచున్నాడు. నేను దేవునియందు విశ్వాసముంచలేదు. నేను అబద్ధాలు చెప్పి ఇతరులను మోసగించాను. నేను ప్రభువుకు విరోధముగా పాపము చేశాను. ప్రభువు ఇంకా నాకు సహాయము చేయునా? అవును, ప్రభువు అతనికి సహాయము చేయాలని కోరుచున్నాడు. ఆయన అతనికి సహాయము చేయును. దావీదు రాజు అవుతాడని ప్రభువు అతనికి వాగ్దానము చేసియున్నాడు. ప్రభువు తన వాక్కును నిలబెట్టుకొనును. అది దావీదుకు ధైర్యాన్ని, బలానిచ్చింది. అతడు తన దేవుడైన ప్రభువునందు బలాన్ని కనుక్కొన్నాడు. ప్రభువు అతని పట్ల ఎంతటి దయాళునిగా ఉన్నాడు! ఏమి చేయాలని ఇప్పుడు దావీదు ప్రభువును మరల అడుగుచున్నాడు. తన మనుష్యులతో కలిసి అమాలేకీయులను వెంబడించడానికి ప్రభువు అతనికి అనుమతినిచ్చాడు. అతడు శత్రువులపై విజయము సాధిస్తాడని, అంతేగాక వారు స్త్రీలను, పిల్లలందరిని విడిపిస్తారని ప్రభువు అతనికి వాగ్దానము చేశాడు. ఇదే జరిగింది. ఏ ఒక్క స్త్రీ లేక పిల్లవాడు చంపబడలేదు.

గనుక ఎప్పుడు దావీదుకు పరిస్థితులు చక్కగా సాగాయి? ఏమి చేయాలని దావీదు ప్రభువును అడిగినప్పుడు. అలాగే మనకు కూడ అప్పుడు మాత్రమే పరిస్థితులు చక్కగా సాగుతాయి.




19. దావీదు మరియు మందసము

దావీదు ఇశ్రాయేలు దేశానికి రాజైనాడు. ఇదే ప్రభువు అతనికి వాగ్దానము చేశాడు. ప్రభువు ఏదైతే వాగ్దానము చేయునో ఆయన దానిని ఎల్లప్పుడు చేయును. దావీదు యెరూషలేములోని అందమైన రాజ భవనములో నివసించుచున్నాడు. అది చాలా చక్కగా ఉన్నది కాని అలాగే మందసము కూడ యెరూషలేములో సమీపముగా ఉండాలని అతడు కోరుకొన్నాడు. మందసము అనేది గత కాలాల్లోని ప్రత్యక్ష గుడారములో బంగారంతో చేయబడిన వస్తువు. మందసము ఉన్నచోట ప్రభువు నివసించాలని ఆశించుచున్నాడు. దావీదు ప్రభువును ప్రేమించుచున్నాడు. అవును, అతడు ప్రాముఖ్యమైన రాజే కాని ప్రభువు మహోన్నతుడైన రాజై యున్నాడు. అలాగే దావీదుకు రాజై యున్నాడు. మందసము యెరూషలేములో ఉండాలని దావీదు కోరుచున్నాడు.

ఆ క్షణమందు మందసము యెరూషలేములో లేదు. అది ప్రత్యక్ష గుడారములో కూడ లేదు. అది కిర్యత్యారీములో అబీనాదాబు ఇంటిలో ఉంది. కాని ఇప్పుడు మందసము యెరూషలేమునకు వచ్చునట్లు దావీదు ప్రయత్నించుచున్నాడు. దావీదు సందేశకులను ప్రతి చోటకు, అలాగే దేశములోని అనేక మంది ముఖ్యమైన వ్యక్తుల వద్దకు కూడ పంపుచున్నాడు. వారంతా మందసాన్ని తెచ్చుటకు వస్తారు. అవును, ప్రభువు సకల ప్రజలకు రాజుగా లేడా? మందసాన్ని మోయడానికి దావీదు ఒక నూతన బండిని ఏర్పాటు చేశాడు. కాని అది చేయడము దావీదుకు సరియైనది కాదు! ఎడ్ల బండి మీద మందసము మోయబడటం ప్రభువుకు ఇష్టము లేదు. ఇదే విషయాన్ని బైబిలు చెబుతుంది. మందసాన్ని ఎల్లప్పుడూ మోయవలెను. దాని గురించి దావీదు ఆలోచించకపోవడం ఎంతగా విచారకరము!

అబీనాదాబు ఇంటికి వెళ్ళే దారిలో వేలాది మంది ప్రజలు పాడగాటి ఊరేగింపుగా వెళ్ళుచున్నారు. చూడండి. అతని ఇంటి నుండి మందసము తీయబడి



ఎడ్ల బండి మీద ఉంచబడింది. బలమైన ఎద్దులు బండిని లాగుచున్నాయి. అబీనాదాబు కుమారులలో ఒకరు ఎడ్ల బండికి ప్రక్కనే నడుచుచున్నాడు. అతని పేరు ఉజ్జా. అతడు మందసాన్ని చూచుకొంటున్నాడు. వేలాది మంది ప్రజలు వెంబడించుచున్నారు. వినండి, అక్కడ సంగీతకారులు కూడ ఉన్నారు. వారు చక్కని సంగీతాన్ని వాయించుచున్నారు. అవును, అది నిజముగా ఒక పండుగ దినము! ప్రతి ఒక్కరూ సంతోషముగా ఉన్నారు. ప్రత్యేకముగా దావీదు! సంతోషముగా ఉన్న ఊరేగింపు యెరూషలేమునకు ప్రయాణించుచున్నది. కాని ఏమి జరిగింది? ఒక ఎద్దు కాలు తడబడింది. మందసము బండి నుండి క్రింద పడిపోవచ్చని ఉజ్జా భావించాడు. అతడు మందసము పడిపోకుండునట్లు తన చేతులను చాచాడు. కాని ప్రభువు దానిని కోరుకోలేదు. ఎవరూ మందసాన్ని ముట్టుకోవద్దు. ప్రభువు దానిని స్పష్టము చేశాడు. ఏలయనగా ప్రభువు పరిశుద్ధుడైన దేవుడు. మనము పాపులైన ప్రజలము. అది ఉజ్జాకు సంబంధించిన విషయము కాదు. దేవుడు పరిశుద్ధ దేవుడు అనే వాస్తవాన్ని గురించి అతడు ఆలోచించలేదు. అయ్యో, ఉజ్జా నేల మీద పడిపోయాడు. అతడు ఏమాత్రం కదలడము లేదు. అతడు చనిపోయాడు!

ఆ యావత్తు ఊరేగింపు ఆగింది. సంగీతం ఆగిపోయింది. సకల సంతోషము వెంటనే మటుమాయమైనది. మందసము గురించి వారేమి చేయవలెను? లేదు, ప్రభువు కోపముగా ఉన్నాడు గనుక వారు దానిని ఈ విధముగా యెరూషలేమునకు తీసుకెళ్ళలేరు. గిత్తియుడగు ఓబేదెదోము ఇల్లు ఉన్నది. మందసాన్ని అతని ఇంటిలోకి తెమ్మని దావీదు వారికి చెప్పాడు. ఇదే జరిగింది. ప్రజలు నిదానముగా ఇంటికి వెళ్ళారు.

దావీదు గురించేమిటి? దావీదు కోపముగా, విచారముగా ఉన్నాడు. మొదట అది చాలా చక్కగా సాగింది. అతడు ఎంతగానో సంతోషించాడు. ఇప్పుడు అది పూర్తిగా పొరబాటుతో ముగిసింది. కాని అది ఎవరి తప్పిదము? దేవుడు ఆశించింది మంచిదే. అతడు మందసాన్ని తేవడానికి అనుమతించబడ్డాడు. కాని అది తన స్వంత విధానములో కాకుండా ప్రభువు ఆశించిన విధానములో తేవలెను. కాబట్టి 'ప్రభువా, నేను ఏమి చేయాలని నీవు కోరుచున్నావు?' అని మనము ఎల్లప్పుడు అడుగవలెను. కొంత కాలము తరువాత దావీదు మరల మందసాన్ని తేబోవుచున్నాడు. అవును, ప్రభువు గిత్తీయుడగు ఓబేదెదోము ఇంటి వారిని దీవించాడని అతడు విన్నాడు. గిత్తియుడగు ఓబేదెదోము మందసాన్ని భక్తి శ్రద్ధలతో చూచుకొన్నాడు. కాని ఇప్పుడు దావీదు జాగ్రత్తగా ఆలోచిస్తున్నాడు. ఇప్పుడు దేవుడు ఆశించిన విధానములో అతడు చేస్తాడు. ఊరేగింపులో ఎడ్ల బండి లేదు. లేదు. తమ భుజాల మీద కాడిలతో లేవీయులు మందసాన్ని మోశారు. అది సరియైన విధానము. ఇప్పుడు అది నిజముగా ఒక పండుగ దినము అని చక్కని సంగీతము, పాటల వలన నీవు చెప్పగలవు. నీవు దానిని ప్రజలలో చూడగలవు. దావీదును చూడండి. అతడు ఎంత సంతోషముగా ఉన్నాడు! అతడు మందసము ముందు సంతోషముగా నాట్యము చేయుచున్నాడు!

ఆ విధముగా వారు మందసాన్ని యెరూషలేముకు తెచ్చారు. మందసాన్ని ఒక గుడారము మధ్యలో ఉంచారు. బలులను ప్రభువు వద్దకు తెచ్చారు. దావీదు ప్రతి ఒక్కరికి మాంసాన్ని, పెద్ద రొట్టె ముక్కను, ఒక ద్రాక్షారసపు సీసాను ఇచ్చాడు. ప్రజలందరూ చాలా సంతోషముతో ఇంటికి వెళ్ళారు. ప్రతి ఒక్కరూ సంతోషముగా ఉన్నారా? లేదు. మీకాలు సంతోషముగా లేదు. మీకాలు దావీదు భార్య. ఆమె రాజ భవనము యొక్క కిటికిలో నుండి చూసింది. మందసము ముందు దావీదు నాట్యము చేయడాన్ని చూసింది. అతడు తన రాజరికపు వస్త్రాలను కూడ ధరించలేదు! తన హృదయములో ఆమె తన భర్తను తృణీకరించింది.

దావీదు రాజ భవనములోకి ప్రవేశించుచున్నాడు. 'నీవు ప్రాముఖ్యుడవైన ఇశ్రాయేలు రాజువేనా? సేవకులందరి మధ్యలో నీవు నాట్యమాడుచున్నావు. నీవు అలా చేస్తే వారు నిన్ను రాజుగా ఏమాత్రము గౌరవించరు' అని మీకాలు పరిహసిస్తూ చెప్పింది. కాని 'ప్రభువు మన మధ్యలో నివసించాలని ఆశపడుచున్నాడు. అందుకే నేను చాలా సంతోషముగా ఉన్నాను. అందుకే నేను సేవకులందరితో పాటు దీనత్వముతో ప్రభువును సేవించి ఆరాధించాలని ఆశపడుతున్నాను' అని దావీదు ఆమెతో చెప్పాడు.

20. దావీదు మరియు మెఫీబోషెతు

దావీదు తన రాజ భవనములో కూర్చొని ఆలోచిస్తున్నాడు. 'సౌలు బంధువులలో ఇంకా ఎవరైనా మిగిలియున్నారా? ఏలయనగా నేను అతనికి దయను చూపాలనుకొంటున్నాను. నేను అతనిని పట్టించుకోవాలని ఆశపడుతున్నాను. అందుకే నేను యోనాతానుకు వాగ్దానము చేశాను' అని అనుకోకుండా అతడు తనకు దగ్గర్లో నిలబడిన ఒక సేవకున్ని అడిగాడు. యోనాతాను సౌలు కుమారుడు. దావీదు, యోనాతానులు నిజమైన స్నేహితులు. వారు ఒకరినొకరు చాలా అత్యధికముగా ప్రేమించుకొన్నారు. యోనాతాను యుద్ధములో మరణించాడు కాని అతనికి తాను చేసిన వాగ్దానమును దావీదు మరచిపోలేదు.

సేవకులు సీబాను పిలిచారు. అతడు సౌలుకు సేవకునిగా ఉండేవాడు. సీబా రాజు వద్దకు వచ్చినప్పుడు 'సౌలు కుటుంబములో ఎవరైనా మిగిలియున్నారా? నేను అతనికి సహాయము చేయాలనుకొంటున్నాను' అని దావీదు అతనిని అడిగాడు. 'అవును, యోనాతాను కుమారుడు మిగిలియున్నాడు. కాని అతనికి రెండు కుంటి కాళ్ళు ఉన్నాయి గనుక అతడు నడువలేడు. అతడు లోదెబారు అనే గ్రామములో నివసించుచున్నాడు. అతడు తనను చూసుకొనే వ్యక్తితో నివసించుచున్నాడు' అని సీబా చెప్పాడు.

వెళ్ళి అతనిని వెంటనే తీసుకొని రమ్మని దావీదు సేవకులకు చెప్పాడు. సేవకులు లోదెబారుకు వెళ్ళారు. అవును, అక్కడ వారు యోనాతాను యొక్క కుంటి కుమారున్ని కనుగొన్నారు. అతని పేరు మెఫీబోషెతూ. తమతో పాటు రాజు వద్దకు రావాలని వారు అతనికి చెప్పారు. అయ్యో, మెఫీబోషేతూ ఎంతగానో విభ్రాంతి చెందాడు! అతడు ఎందుకు అంతగా భయపడుచున్నాడు? 'నేను సౌలు మనవన్ని. సౌలు దావీదుకు గొప్ప శత్రువై యున్నాడు. కాబట్టి దావీదు నన్ను నిశ్చయముగా చంపాలను కొంటున్నాడు' అని మెఫీబోషెతూ భావిస్తున్నాడు. వణికే హృదయముతో మెఫీబోషెతూ రాజు వద్దకు వెళ్ళాడు. దావీదు హృదయములో ఏమి సంభవించుచున్నదో అతనికి తెలియదు. వెంటనే రాజ భవనములో అతడు రాజు ముందు నిలబడుతాడు. అతడు కర్రల సహాయముతో మాత్రమే నిలబడగలడు. కాని మెఫీబోషేతూ నిలబడుతూ నిలిచియుండలేడు. అతడు దావీదు ముందు కొంచెము క్రిందిగి వంగుతున్నాడు. 'మెఫీబోషేతూ' అని దావీదు చెప్పాడు. వినండి. దావీదు స్వరము చాలా స్నేహపూర్వకముగా ఉన్నది! దావీదు అతనిని చంపడు. 'మెఫీబోషేతూ, భయపడకుము. నేను మీకు మేలు చేయాలని ఆశపడుచున్నాను. అదే నీ తండ్రియైన యోనాతానుకు వాగ్దానము చేసియున్నాను. సౌలుకు సంబంధించిన భూమి మొత్తాన్ని నీవు పొందుకొంటావు. అతని పొలాలన్ని నీవే. నీవు వచ్చి రాజ భవనములో నివసించవచ్చును. ప్రతి దినము నీవు నాతో పాటు బల్ల వద్ద తినవచ్చును' అని దావీదు చెప్పాడు. మెఫీబోషేతూ ఇంకా మరింతగా క్రిందికి మోకరిస్తాడు. అతడు దానిని నమ్మలేకున్నాడు. కాని అది నిజముగా వాస్తవము. దావీదు రాజే స్వయముగా చెప్పియున్నాడు. 'రాజా, నీవు ఎందుకు నా పట్ల అంత మంచివానిగా యున్నావు? నా మట్టుకైతే నేను చచ్చిన కుక్కను మాత్రమే. నేను దీనియంతటికి యోగ్యున్ని కాదు' అని అతడు చెప్పాడు. సీబాను లోనికి పిలిచాడు. 'సీబా, నీవు మెఫీబోషేతూ భూమి మొత్తాన్ని చూసుకోవాలి. నీ కుమారులు, నీ సేవకులు అతని భూమిలో పని చేయవలసి యుంటుంది' అని దావీదు చెప్పాడు. ఇది మెఫీబోషేతూకు ఎంతగా అద్భుతమైనది. తాను చంపబడుతానని అతడు భావించాడు. కాని ఇప్పుడు అతడు ఎల్లప్పుడు దావీదు రాజుకు దగ్గరగా జీవించవచ్చును. అతడు అతనిని ఎల్లప్పుడూ పట్టించుకొంటాడు.

దావీదు ఎవరిని పోలియున్నాడో మీకు తెలుసా? అతడు యేసు ప్రభువును పోలియున్నాడు. ఆయన దావీదు కుటుంబములో జన్మించాడు. అందుకే ఆయన దావీదు కుమారునిగా పిలువబడ్డాడు. అవును, ఆయన దావీదు వలె రాజై యున్నాడు. కాని ఆయన మరింత అత్యధికముగా మహిమకరునిగాను, బలవంతునిగాను ఉన్నాడు. ఏలయనగా ఆయన దేవుని కుమారుడు. కాబట్టి ఆయన సదాకాలము పాటు రాజుగా ఉంటాడు.



యోగ్యుడు కాని మెఫీబోషేతూకు దావీదు ఎంతో మేలు చేశాడు. ఆ విధముగానే యోగ్యతలేని ప్రజలకు యేసు ప్రభువు కూడ మేలు చేయాలని ఆశపడుచున్నాడు. దావీదు మెఫీబోషేతూకు చాలా ఇచ్చాడు. ప్రభువు ఇంకా ఎంతో ఎక్కువగా ఇవ్వగలడు. ఆయన ఒక పాపిని రక్షించగలడు. దావీదు బీదవాడైన కుంటివానికి మేలు చేయాలని ఆశించాడు. మన పాపముల మూలముగా మనము అలాగే బీదలమైనాము. ఏలయనగా దేవుడు లేకుండా మనము బీదలమై యున్నాము. మెఫీబోషేతూ ఏమాత్రము నడువలేకపోయాడు. మనము దేవున్ని ఏమాత్రము ప్రేమించము, సేవించము. ఆ విధముగా మనకు చెడు విషయాలు ఉన్నాయి.


కాని మెఫీబోషేతూకు దావీదు చేసినదే ప్రభువు కూడ మనకు చేయగలడు. మనము తన ముందు దీనముగా కూర్చోవాలని ప్రభువు ఆశించుచున్నాడు. దావీదు ముందు మెఫీబోషేతు ఉన్న విధముగానే ఆయన ముందు దీనముగా మోకరించేవారి పట్ల ప్రభువు దయను చూపాలని ఆశించుచున్నాడు. ఎలాంటి దయను? దేవుని బిడ్డగా మారే దయను. అప్పుడు నీవు ఎంతటి ధనవంతుడవి!

21. దావీదు ప్రజలను లెక్కించుట

దావీదు రాజు యెహోవాబును పిలుచుచున్నాడు. అతడు సైనికాధికారి. 'యెహోవాబు, నా కొరకు నీవు ప్రజలను లెక్కించవలసి యున్నది. నీవు దేశమంతటా వెళ్ళవలెను. నీవు వెళ్ళిన ప్రతి చోటా గ్రామాలలో, పట్టణాలలో ఎంత మంది ప్రజలు నివసించుచున్నారో లెక్కించవలసి యున్నది' అని దావీదు చెప్పాడు.

ఎందుకు దావీదు అలా చేయాలని ఆశపడుచున్నాడు? అలా చేయమని ప్రభువు అతనికి చెప్పాడా? లేదు, అతడు స్వయముగా దాని గురించి ఆలోచించాడు. ఒకవేళ లెక్కించవలెనా అని దావీదు ప్రభువును అడుగలేదు. అయితే అతడు ఎందుకు అది చేయాలనుకొంటున్నాడు? తాను ఎంతటి బలవంతున్నో, ప్రాముఖ్యున్నో తెలుసుకోవాలని దావీదు ఆశించుచున్నాడు. ఎంతో మంది ప్రజలు అతని మాటను వినవలసి వచ్చింది. దావీదు గర్విష్టుడైనాడు. అంతే గాక, అతడు తన కొరకు యుద్ధము చేయగల పురుషులు ఎంత మంది ఉన్నారో తెలుసుకోవాలని ఆశపడుచున్నాడు. ఒకవేళ తనకు అనేక మంది సైనికులు ఉంటే అతడు శత్రువులను గురించి భయపడనక్కర లేదు. శత్రువులతో పోరాడటానికి తనకు ప్రభువు ఎల్లప్పుడు సహాయము చేశాడని దావీదు అప్పుడు మరచిపోయి ఉండవచ్చును? అయితే అతడు ప్రభువు కంటే ఎక్కువగా ప్రజలను నమ్ముచున్నాడు? ఎంతగా భయానకమైనది! అలాగే మనము దీనిని మన దుష్ట హృదయములో కూడ తరచు కనుక్కోమా?

రాజును హెచ్చరించాలని యెహోవాబు అనుకొన్నాడు. కాబట్టి 'ప్రభువు నిన్ను మరింత బలవంతునిగా చేయును. కాని రాజా, ఇది ఇప్పుడు ఎందుకు చేయాలని అనుకొనుచున్నారు?' అని అతడు దావీదును అడుగుచున్నాడు. దాని గురించి ఏమాత్రం దావీదు మాట్లాడదలచుకోలేదు. అతడు ఏది చెప్పినా అది జరుగవలెను. అప్పుడు యెహోవాబు దానిని చేస్తాడు. అతడు మనుష్యులతో పాటు దేశమంతా ప్రయాణిస్తాడు. వారు దర్శించిన ప్రతి చోట అక్కడ నివసించుచున్న ప్రజల సంఖ్యను లెక్కించాడు. వారు తొమ్మిది నెలల పాట్వుక లేకుండా ఉన్నారు. తుదకు వారు యెరూషలేముకు



తిరిగి చేరుకొన్నారు. దేశములో ఎంత మంది ప్రజలు జీవించుచున్నారో యోవాబు దావీదుకు చెప్పాడు. దాని గురించి దావీదు సంతోషముగా ఉన్నాడా? అతడు చాలా విచారముగా కనబడుచున్నాడు. దావీదు చాలా విసుగు చెందాడు. ఏమి జరిగింది? తాను ప్రభువునకు విరోధముగా దారుణమైన పాపము చేశానని దావీదు గుర్తించాడు. వినండి! దాని గురించి అతడు ప్రభువుకు నిజాయితీగా చెప్పాడు. 'ప్రభువా, నేను చేసినది చాలా మూర్ఖమైన పని. నీకు విరోధంగా నేను గొప్పగా పాపము చేసియున్నాను' అని అతడు చెప్పాడు. అతని హృదయములో నిజమైన మారుమనస్సు ఉంది. క్షమాపణ కొరకు అతడు భయభక్తులతో ప్రభువును వేడుకొన్నాడు.

అవును, మనము కూడ అలాగే చేయాలని ప్రభువు కోరుచున్నాడు. మనము చేసిన సకల తప్పుడు పనులన్నిటి గురించి నిజాయితీగా ఆయనతో చెప్పవలెను. అప్పుడు ఆయన క్షమాపణ కొరకు కూడ మనము అడుగవచ్చును.

మరనాడు తెల్లారింది. ఎవరో రాజ భవనములోకి ప్రవేశించుచున్నారు. అతడు గాదు ప్రవక్త. ప్రభువు అతనిని పంపి యున్నాడు. దావీదు ఒకటి ఎంచుకోవాలని ప్రభువు కోరుతున్నాడని గాదు చెబుతున్నాడు. అతడు మూడు శిక్షలలో ఏదో ఒకటి ఎంచుకొనవలసి యున్నది. దేశములో ఏడు ఏండ్ల కరువు అనేది మొదటి శిక్ష. అనేక మంది ప్రజలు ఆకలితో చనిపోతారు. దేశములో మూడు నెలల పాటు శత్రువులు దాడి చేయడము అనేది రెండవ శిక్ష. అప్పుడు అనేక మంది ప్రజలు చంపబడుతారు. మూడు రోజుల తెగులు అనేది మూడవ శిక్ష. ప్రజలకు జబ్బు వచ్చినప్పుడు వారు వెంటనే మరణిస్తారు. దావీదు ఎంచుకొన్న శిక్ష ఏమిటి? అతడు ఎంతగానో చింతించి విచారించాడు. ఏది ఎంచుకోవాలో అతనికి తెలియదు. అప్పుడు అతడు దానిని ప్రభువు హస్తములో ఉంచుతాడు. ప్రభువు పరలోకము నుండి దూతను పంపాడు. అతడు మరణ దూత. అతడు వెళ్ళిన ప్రతి చోటా ప్రజలు తెగులుతో మరణించుచున్నారు. మొదటి దినమున అప్పటికే అనేక మంది చనిపోయారు. కాని ఆ దినము చివరలో 'అది చాలు. ఇక ఏమాత్రము ముందుకు వెళ్ళవద్దు' అని ప్రభువు దూతతో చెప్పడము సంతోషదాయకము. దూత యెరూషలేమునకు చాలా సమీపముగా ఉన్నప్పుడు ఆగిపోయాడు. చూడండి. అతడు చేతిలో ఖడ్గముతో ఆకాశములో నిలబడియున్నాడు. దావీదు అతనిని చూచుచున్నాడు. అతడు ఎలా ప్రార్థన చేయుచున్నాడో వినండి. 'ప్రభువా, నేను పాపము చేసియున్నాను. నేను తప్పిదము చేసియున్నాను. కాని ఈ గొర్రెలు ఏమి చేసియున్నారు? ప్రభువా, నేను దానికి యోగ్యుడను గనుక నన్ను శిక్షించుము' అని అతడు చెప్పాడు.

గొర్రెలు అనగా మిగతా సకల ప్రజలని దావీదు భావము. దావీదు పాపము చేసినందుకు ప్రభువు ఇతర ప్రజలందరిని శిక్షించునా? లేదు, మిగతా ప్రజలందరూ కూడ అలాగే పాపము చేసియున్నారు. వారు ప్రభువును సేవించవలసిన విధముగా ఆయనను ఏమాత్రము సేవించలేదు. ప్రజలు కూడ శిక్షకు యోగ్యులే. ఇక్కడ గాదు ప్రవక్త మరల వచ్చుచున్నాడు. దావీదు బలి పీఠాన్ని కట్టవలెనని అతడు చెప్పాడు. అరౌనాకు చెందిన కళ్ళెము దగ్గర దూత ఉన్న చోటున కట్టవలెను.


దావీదు దానిని వెంటనే చేస్తాడు. అతడు అరౌనా నుండి కళ్లెమును కొంటాడు. అతడు బలి పీఠాన్ని నిర్మించాడు. అతడు వధించబడిన జంతువులను దాని మీద ఉంచాడు. చూడండి. అనుకోకుండా పరలోకము నుండి అగ్ని వచ్చింది! జంతువులు కాల్చివేయబడ్డాయి. ప్రభువే స్వయముగా బలిని వెలిగించాడు. ఇప్పుడు మరణ దూత తన ఖడ్గాన్ని తొడుగులో పెట్టాడు. అప్పుడు అతడు పరలోకానికి వెళ్ళిపోయాడు. ఈ బలి యేసు ప్రభువును సూచించుచున్నది. ఆయన సిలువ మీద మరణించి తన్ను తాను బలిగా అర్పించుకోవడానికి వస్తాడు. ఆయన నిజమైన బలి గొర్రెపిల్లయై యున్నాడు. తన బలితో ఆయన తన సకల ప్రజలందరి పాపాలకు మూల్యం చెల్లించును. దావీదు పాపములకు కూడ. ఆయన వారి శిక్షను భరించును. ఆ విధముగా దేవుడు మన పాపములను కూడ క్షమించగలడు. ఆ బలి మూలముగా మాత్రమే. కాబట్టి 'ప్రభువా, యేసు నిమిత్తము మా పాపములను క్షమించండి' అని మనము భయభక్తులతో ప్రార్థించవచ్చును.

22. సొలొమోను, మందిరాన్ని నిర్మించుట

దావీదు వృద్ధుడైనాడు. అతడు రాజుగా ఇక ఎక్కువ కాలం నిలిచి యుండలేడు. అతడు గతించిన కొన్ని ఏండ్ల పాటు్ వక లేకుండా ఉన్నాడు. ఏ విషయములో తెలుసా? విస్తారమైన బంగారము, వెండి, ఇత్తడి ఉండునట్లు అతడు చూసుకొన్నాడు. అతడు ప్రశస్తమైన రాళ్ళను, నగలను కూడ భద్రపరిచాడు. ఆ సంపదంతటితో అతడు ఏమి చేయాలని ఆశించుచున్నాడు? ఒక మందిరాన్ని నిర్మించడానికి అదంతా వాడబడుతుంది. అనేక మంది ప్రజలు మందిరము కొరకు చక్కని, ప్రశస్తమైన వాటిని తెచ్చారు. వారు ఇవ్వడములో సంతోషించారు. వారు హృదయము నుండి ఇచ్చారు. అది దావీదును ఎంతగానో సంతోషపరిచింది! దేవుడు అదంతా సమకూర్చాడు గనుక అతడు దానిని బట్టి ప్రభువుకు వందనాలు చెల్లించుచున్నాడు. కాని దావీదు మందిరాన్ని నిర్మించడు. అతడు కుమారుడైన సొలొమోను దానిని నిర్మించును. ఈ విధముగా ప్రభువు దానిని కోరుచున్నాడు. తరువాత దావీదు మరణించాడు. అతడు పరలోక మందిరానికి వెళ్ళాడు. అక్కడ అతడు ప్రభువుతో పాటు సదాకాలము ఉంటాడు. ధన్యుడైన దావీదు!

ఇప్పుడు సొలొమోను రాజైనాడు. అతనికి గల అత్యంత ప్రాముఖ్యమైన లక్ష్యము ఏమిటి? దేవుని ఇల్లు అయిన దేవుని మందిరాన్ని నిర్మించడము. మరో దేశమైన లెబానానులో అనేక మంది మనుష్యులు పని చేయుచున్నారు. వారు కొండలు, బండల నుండి పెద్ద రాళ్ళను మలుచుచున్నారు (చెక్కుట). అవి చాలా పెద్ద మొద్దులు. అంతేగాక అనేక చెట్లు, చక్కని సెదారు వృక్షాలు నరికివేయబడ్డాయి. ఈ రాళ్ళు, చెట్లన్ని కనానుకు తేబడ్డాయి. అది ఎంత పెద్ద పని! అవును, అప్పుడు ట్రక్కులు, క్రేనులు, ట్రాక్టర్లు లేవు. కాబట్టి ఈ పనిమీద వేలకొద్ది మనుష్యులు పని చేయుచున్నారు. అవి సరియైన పరిమాణములో ఉండాలి గనుక యెరూషలేము దగ్గర వారు రాళ్ళను చెక్కారు. వాటిని చక్కగా కలుపవలెను. తరువాత వాటిని మోరీయా కొండ మీదకి తెచ్చారు. అక్కడే చాలా కాలము క్రితము అబ్రాహాము తన కుమారుడైన ఇస్సాకును బలిగా అర్పించవలసి వచ్చింది. ఈ రాళ్ళన్ని మందిరము కొరకు పెద్ద అంతస్థుగా చేయబడ్డాయి. అది పునాది. అది చాలా దృఢమైనది. మందిరము పెద్ద వర్షాలకు, తుఫానులకు దీటుగా నిలబడేలా మందిరము దృఢమైనదై యుండవలెను. పునాది సిద్ధమైనప్పుడు గోడలు మరింత ఎత్తైనవిగా నిర్మించబడ్డాయి. దూలాలను, లోహపు పలకను కొండ మీదికి మోయబడ్డాయి. అవి కొండ మీద ఉన్నతముగా నిర్మించబడ్డాయి. చాలా వింతయైన విషయము ఏమిటో మీకు తెలుసా? మీరు ఏది వినలేరు. ఎలాంటి సుత్తె శబ్దాన్ని, రంపం శబ్దాన్ని వినలేరు. ఈ రాళ్ళు, దూలాలు, పలకలన్ని పరిమాణములో కోయబడ్డాయి. అవి చాలా చక్కగా ఉంచబడ్డాయి. మందిరము ప్రత్యక్ష గుడారము కంటే పెద్దదిగా చేయబడింది కాని అది ప్రత్యక్ష గుడారము వలె కనబడుతుంది. మరల రెండు గదులు, అనగా పరిశుద్ధ స్థలము మరియు అతి పరిశుద్ధ స్థలము ఉన్నాయి. గోడలు అందమైన సెదారు చెక్కలతో పూర్తి చేయబడ్డాయి. అద్భుతమైన దూతల రూపాలు, ఖర్జూర చెట్లు, పువ్వులు చెక్కతో చెక్కబడ్డాయి. ప్రతి ఒక్కటి బంగారముతో కప్పబడింది! నేల కూడ బంగారముతో చేయబడింది. దాని మూలముగా ప్రతి ఒక్కటి తళక్కున మెరుస్తూ ప్రకాశించుచున్నది. అది ఒక బంగారు మందిరము వలె కనబడుచున్నది. అవును. కాని అది తుదకు దేవుని మందిరము. పరిశుద్ధ స్థలములో పది బంగారు దీప స్తంభాలు ఉన్నాయి. అక్కడ సన్నిధి రొట్టెకు పది బంగారు బల్లలు కూడ ఉన్నాయి. తెరకు సమీపముగా బంగారు ధూప పీఠము నిలబడి ఉన్నది. మందసము అతి పరిశుద్ధ స్థలములో మాత్రమే ఉంటుంది. అది రెండు బంగారు దూతల యొక్క పెద్ద రెక్కల క్రింద నిలబడి ఉంటుంది. మందిర ప్రవేశము వద్ద రెండు ఎత్తైన స్తంభాలు ఉన్నాయి. అవి ఇత్తడితో చేయబడ్డాయి. మందిరానికి రెండు ఆవరణాలు ఉన్నాయి. అవి మందిరము ముందున్న పెద్ద ఆవరణాలు. లోపలి ఆవరణము యాజకుల కొరకు చేయబడింది. బయటి ఆవరణము ప్రజల కొరకు చేయబడింది. చూడండి, దహన బలుల కొరకు మనము





ఒక పెద్ద బలి పీఠమును చూచుచున్నాము. అది ఇత్తడితో చేయబడింది. అక్కడ కడుక్కొన్నే పెద్ద పాత్ర కూడ ఉన్నది. అది పన్నెండు ఎద్దులకు పైన నిలబడియున్న ఇత్తడి పాత్ర. వాటి తలలు ప్రతి వైపున మూడు చొప్పున బయటకు ఉన్నాయి. అది చాలా పెద్దదిగా ఉన్నది గనుక అది ఇత్తడి సముద్రముగా పిలువబడింది. చివరికి మందిరము ముగించబడింది. నిర్మాణానికి ఏడు సంవత్సరాలు పట్టింది! ఇక్కడ ప్రభువు తన ప్రజలకు సమీపముగా జీవించాలని ఆశపడుతున్నాడు. ఇక్కడ ఆయన తన ప్రజలతో మాట్లాడుచున్నాడు.

మనకు మందిరము లేదు. కాని ప్రభువు మాటను మనము ఇంకా వింటాము. ప్రతి ఆదివారము నాడు ఆయన వాక్యం చదవబడి, ప్రకటించబడుతుంది గనుక ఆయన మనతో మాట్లాడుతాడు. అలాగే ప్రభువు మనకు సమీపముగా జీవించాలని ఆశపడుచున్నాడు. మనము భయభక్తులతో ఆయన స్వరాన్ని విందాము! ఆయన వచ్చి మన హృదయాలలో నివసించేలా ప్రార్థిద్దాము. అది జరిగినప్పుడు మన హృదయము కూడ మందిరముగా మారుతుంది!

23. దేవుని మందిరమైన ఆలయము

మందిరము సిద్ధముగా ఉన్నది. ఇప్పుడు ప్రతి చోట నుండి ప్రజలు రావడాన్ని మనము చూడగలము. వారు నూతన మందిరానికి వెళ్ళుచున్నారు. ప్రతి ఒక్కరూ సంతోషముగా కనబడుచున్నారు. అవును, మందిరము ప్రతిష్టించబడింది. అనగా మందిరములో మొదటి కార్యము ఆరంభమగునని దాని అర్థము. అక్కడ యాజకులు రావడాన్ని మనము చూచుచున్నాము. వారు మందసాన్ని మోయుచున్నారు. ఇంతవరకు మందసము గుడారములో నిలిచియున్నది. ఇప్పుడు అది మందిరములోనికి వెళ్ళుచున్నది. వారు జాగ్రత్తగా మందసాన్ని మందిరములోకి మోసుకొని వెళ్ళుచున్నారు. వారు మందముగా ఉన్న తెరను ప్రక్కను జరిపారు. ఇప్పుడు వారు అతి పరిశుద్ధ స్థలములో ఉన్నారు. భయభక్తులతో వారు మందసాన్ని బంగారు దూతల యొక్క పెద్ద రెక్కల క్రింద ఉంచారు. తరువాత వారు బయటకు వచ్చారు.

అనుకోకుండా ఒక గొప్ప మేఘము మందిరములో కనబడుచున్నది. అది మందిరము మొత్తాన్ని నింపింది. ప్రభువు మందిరములో నివసించడానికి వచ్చాడనటానికి అది సూచనయై యున్నది. మహిమకరుడైన పరిశుద్ధ దేవుడు! చూడండి. సొలొమోను రాజు ఎత్తైన వేదిక మీదికి ఎక్కుచున్నాడు. ఆ విధముగా ప్రతి ఒక్కరూ అతనిని చూడగలరు, వినగలరు. అతడు తన చేతులను పరలోకానికి ఎత్తుచున్నాడు. అతడు ప్రార్థించడము మొదలుపెట్టాడు. ప్రజలు మౌనముగా వినుచున్నారు. భయభక్తులతో వారు ప్రార్థనలో ఏకీభవిస్తున్నారు. మందిరములో నివసించమని సొలొమోను ప్రభువును అడుగుచున్నాడు. ప్రార్థించడానికి మందిరము వద్దకు వచ్చిన ప్రజల ప్రార్థనలను వినమని అతడు ప్రభువును అడుగుచున్నాడు. వారు పాపము చేసినా కూడ తమ పాపములను గురించి నిజాయితీగా వచ్చినప్పుడు కూడ. ఈ విధముగా సొలొమోను ప్రజలందరి కొరకు ప్రార్థన చేశాడు.

అప్పుడు ఒక బలి తేబడినది. ఆ పెద్ద దహన బలి పీఠము మీద మంటను వెలిగించడానికి చెక్క సిద్ధముగా ఉన్నది. మొదటి జంతువు వధించబడి చెక్క మీద ఉంచబడింది. చూడండి! అనుకోకుండా పరలోకము నుండి అగ్ని జ్వాల వచ్చింది. బలి మండుచున్నది! ప్రభువే స్వయముగా బలిని వెలిగించాడు. ఇక్కడ ప్రభువు సేవించబడాలని ఆశించబడుతున్నట్లుగా, అంతేగాక ఆయన సొలొమోను ప్రార్థనను విన్నాడనటానికి అది సూచనయై యున్నది. అగ్ని మండుచూనే ఉంది. అనేక జంతువులు చంపబడి వధించబడ్డాయి. వేలాది ఎద్దులు, వేలాది గొర్రెలు. ఇప్పుడు మందిరము ప్రతిష్టించబడింది. ప్రతిష్టిత పండుగ రెండు వారాల పాటు కొనసాగింది. ఆ తరువాత ప్రజలంతా ఇంటికి తిరిగి వెళ్ళారు.

మందిరములో ప్రతి ఒక్కటి రాబోవుచున్న యేసు ప్రభువును, ఆయన చేయు కార్యమును కూడ సూచిస్తున్నది. దహన బలుల బలిపీఠాన్ని చూడండి. యేసే స్వయముగా బలిగా మారునని ఆ బలులు మనకు చెబుతున్నాయి. బలి పీఠము మీద జంతువులు చనిపోయినట్లు ఆయన సిలువ మీద మరణించును. అది పాపమునకు విధించబడే శిక్ష. ఆయన తన ప్రజల కొరకు ఆ శిక్షను భరించును. వారు ఏమాత్రము శిక్షించబడరు. ఆయన వారికి రక్షకుడై యున్నాడు.


కడుగుకొనుటకు పెద్ద ఇత్తడి గంగాళము (పాత్ర) - ఇత్తడి సముద్రమువలె - ఎల్లప్పుడు నీటితో నిండియుండును. తమను తాము కడుక్కోవడానికి యాజకులు, లేవీయులు దానిని వాడుతారు. పాపము వలన వారి హృదయాలు అపవిత్రముగా ఉన్నాయని అది వారికి గుర్తు చేయును. అది మన హృదయాల విషయములో కూడ వాస్తవమై యున్నది. మనమంతా కడుగబడవలెను. అది సాధారణమైన నీళ్ళతో చేయబడదు కాని అది యేసు ప్రభువు రక్తముతో చేయబడుతుంది. ఆయన తన రక్తాన్ని ఇచ్చాడు. అనగా ఆయన తన ప్రాణాన్ని అర్పించాడని అర్థము.


బంగారు దీపస్తంభము వెలుగును వ్యాపింపజేస్తుంది. అది పాపము మూలముగా మన హృదయాల్లో చాలా అంధకారమౌతుంది. ప్రభువు మరల వెలుగును ఇవ్వగలడు. ఆయన ప్రజలను రక్షించినప్పుడది చేస్తాడు. అదే విషయాన్ని బంగారు దీప స్తంభము మనకు చెబుతున్నది.

సన్నిధి రొట్టె బల్లల మీద రొట్టెలు ఉన్నాయి. మనము తినే ప్రతి ఒక్కటి రొట్టెకు సాదృశ్యము. మనము ఆహారము లేకుండా జీవించలేము. 'నేను జీవాహారము' అని ప్రభువు చెబుతున్నాడు. అనగా 'నీ హృదయము మరల బ్రతికేలా నేను చేయగలను. నేను నీకు నిత్య జీవాన్ని ఇవ్వగలను' అని దాని అర్థము.

ప్రతి ఉదయాన, ప్రతి సాయంత్రాన యాజకుడు ధూపార్తిని అర్పించే బలి పీఠము దగ్గర ప్రార్థించుచున్నాడు. ఈ విధముగా యేసు ప్రభువు కూడ తన ప్రజల కొరకు ఎల్లప్పుడూ ప్రార్థించుచున్నాడు. ఏలయనగా ఆయన గొప్ప ప్రధాన యాజకుడై యున్నాడు.


మందసము అనేది మందిరములో ప్రభువు నివసించే చోటు. మందసము మందిరములోని అతి పరిశుద్ధ స్థలములో ఉన్నది. సమస్తము పరిశుద్ధంగా ఉన్న పరలోకములో దేవుని సింహాసనం ఉన్నట్లే అది ఉంటుంది. అదే విషయాన్ని మందసము మనకు చెబుతున్నది. మన గురించేమిటి? దేవుని మందిరమైన సంఘములో మనము వినుచున్న ప్రతి ఒక్కటి ప్రభువును గురించి మనకు చెబుతున్నది. కాబట్టి మనము భయభక్తులతో ఎల్లప్పుడు వినవలెను.














24. సొలొమోను పాపము: రెండు రాజ్యాలు

సొలొమోను రాజు జ్ఞానవంతుడైన రాజు. తన సలహా కొరకు అడిగిన ప్రతి ఒక్కరికి అతడు సహాయము చేయుటకు సమర్థుడై యున్నాడు. దానికి కారణము ప్రభువు అతనిని ఎంతో జ్ఞానిగా చేసియున్నాడు. చిట్ట చివరికి మనకున్న ప్రతి ఒక్కటి ప్రభువు నుండి వచ్చినది కాదా? సొలొమోను ప్రభువును నిజముగా సేవించాడు. అవును, ప్రభువు అతనికి నూతన హృదయానిచ్చాడు. అప్పుడు నీవు ప్రభువును నిజముగా సేవించాలని ఆశపడుతావు.

కాని దేవుని బిడ్డల హృదయాలలో ఇంకా అనేక చెడు సంగతులు మిగిలి యున్నాయి. వారు వాటికి విరోధముగా పోరాడవలసి యుంటుంది. వారు ఎప్పుడు పోరాడరు? వినండి.

సొలొమోనుకు అనేక భార్యలు ఉన్నారు. పూర్వపు దినములలో ధనవంతుడైన ప్రముఖ రాజుకు ఇది సరియైనదని ప్రజలు భావించారు. కాని అది మంచి విషయము కాదు. ఒక పురుషునికి ఒకే ఒక భార్య మాత్రమే ఉండవలెను. ఆ విధముగా ప్రభువు ఉండాలని కోరుతున్నాడు.

ఈ భార్యలలో అనేక మంది ఇతర దేశాల నుండి వచ్చారు. ఆ దేశాలలో విగ్రహాలను పూజించేవారు. ఈ భార్యలు ఏమి చేస్తారు? వారు యెరూషలేముకు వచ్చినప్పుడు తమతో పాటు విగ్రహాలను తెచ్చుకొన్నారు. 'నీవు ఈ విగ్రహాలను వదిలేయాలి' అని సొలొమోను వారికి చెప్పవలసి యుండేది. కాని అతడు అది చెప్పలేదు. వారు విగ్రహాలను ఉంచుకొనేలా అతడు



అనుమతించాడు. అది సరియైనది కాదు. ఈ భార్యలు యెరూషలేములోని చక్కని దేవాలయాన్ని చూచుచున్నారు. 'మా దేవతలకు కూడ మందిరాలు ఉండాలని మేము కూడ ఆశపడుతున్నాము. అప్పుడు మేము ఈ మందిరాల్లో వాటిని ఆరాధించగలము' అని వారు చెప్పారు. సొలొమోను వారిని అనుమతించాడు. ఈ దేవతలకు మందిరాలు నిర్మించబడేలా చూశాడు. వాటిని యెరూషలేమునకు బయట ఎత్తైన కొండల మీద నిర్మించాడు. అక్కడ భార్యలు వారి విగ్రహాలను ఆరాధించి బలులను అర్పించగలరు. అవును, సొలొమోను తన భార్యలను సంతోషపరచాలని భావించాడు. ఇలా సొలొమోను చేయడం ఎంతగా భయానకము!

కొంత కాలము తరువాత అది మరి దారుణముగా మారింది. సొలొమోను తన భార్యలతో పాటు వెళ్ళడాన్ని మనము చూచుచున్నాము. వారు ఎక్కడికి వెళ్ళుచున్నారు? వారు విగ్రహాలకు బలులు అర్పించడానికి వెళ్ళుచున్నారు. సొలొమోను వారితో పాటు వెళ్తున్నాడు. అతడు రాజుగా మారిన తరువాత, ప్రభువు అతనిని ఎంతో గట్టిగా హెచ్చరించిన తరువాత కూడ ఇలా చేయడం భయంకరమైన పాపము! అలాగే అతని తండ్రియైన దావీదు కూడ అతనిని హెచ్చరించాడు. సొలొమోను ఈ పాపమునకు విరోధముగా పోరాడటము లేదు. అందుకే అది తప్పుగా మారింది. అవును, అతడు ఇంకా అలాగే మందిరానికి కూడ వెళ్ళుచున్నాడు. కాని అతడు ప్రభువును తన పూర్ణ హృదయముతో సేవించడము లేదు. అది సాధ్యము కాదు. ఒకే సమయములో నీవు నిజముగా ప్రభువును, విగ్రహాలను సేవించలేవు. ఒకే సమయములో నీవు ప్రభువును, పాపమును ప్రేమించలేవు. అదే విషయాన్ని ప్రభువు మనతో చెబుతున్నాడు. మనము ఆయనను మాత్రమే ప్రేమించాలని, అదే సమయములో సకల పాపములను ద్వేషించాలని ఆయన చెబుతున్నాడు. అది ప్రభువు మనకు ప్రతి దినము నేర్పించాలని మనము ప్రార్థించవలెను. సొలొమోను భార్యల వలె తప్పుడు పనులు చేయడానికి మనలను శోధించే బాలలు, బాలికల విషయములో మనము జాగ్రత్తగా ఉండవలెను.

ప్రభువు సొలొమోనును శిక్షించుచున్నాడు. ఒక ప్రవక్త అతని వద్దకొచ్చి ఇలా చెప్పాడు, 'రాజా, నీ తరువాత, నీ కుమారుడు రాజుగా ఉండును. ఇదే ప్రభువు దావీదుకు వాగ్దానము చేసియున్నాడు. కాని నీ కుమారునికి చిన్న రాజ్యము మాత్రమే ఉంటుంది. నీ రాజ్యము ప్రస్తుతము పన్నెండు గోత్రాలను కలిగియున్నది. వాటిని యాకోబు కుమారుల పేర్లతో పిలుస్తున్నారు: రూబేను, సీమోను, లేవీ, యూదా మొదలైనవి. కాని నీ కుమారుడు యూదా, బెన్యామీను అను రెండు తెగల మీద మాత్రమే రాజుగా ఉంటాడు.

ఇదే సంభవించింది. సొలొమోను కుమారుడు రెహబాముగా పిలువబడ్డాడు. తరువాత అతడు యూదా, బెన్యామీను తెగలకు రాజైనాడు. అప్పటి నుండి ఆ రాజ్యానికి యూదా రాజ్యమనే పేరు ఇవ్వబడింది. ఏలయనగా యూదా అత్యంత ప్రాముఖ్యమైన తెగ. తరువాత యేసు ప్రభువు యూదా తెగ నుండి జన్మించును. కాబట్టి యూదా సింహాసనము మీద దావీదు కుటుంబము నుండి ఎల్లప్పుడు రాజు ఉండునట్లు ప్రభువు చూచుకొనును. అదే విషయాన్ని ప్రభువు దావీదుకు వాగ్దానము చేశాడు. మందిరము నిలిచియున్న యెరుషలేము పట్టణము ఈ రాజ్యానికి చెందును.

గనుక మరో రాజ్యానికి పది తెగలు ఉన్నాయి. అప్పటి నుండి ఈ రాజ్యము ఇశ్రాయేలుగా పిలువబడింది. యెరోబాము ఈ రాజ్యానికి రాజుగా ఉన్నాడు. యెరొబాము దావీదు కుటుంభానికి సంబంధించిన వాడు కాదు. తరువాత ఈ రెండు రాజ్యాలు ఒకదానితో మరొకటి యుద్ధాలు చేసుకొన్నాయి. అవి నిజముగా ఒకదానికొకటి చెందినవి గనుక అది భయానకమైనది. అవి సహోదర దేశాలు. అవి అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు కుటుంబములో భాగము. దీనిని బాగా గుర్తుంచుకోండి: తరువాత సొలొమోను మరణించాడు. రెండు రాజ్యాలు ఉన్నాయి: అవే ఇశ్రాయేలు, యూదా రాజ్యాలు.

25. నాబోతు ద్రాక్షా తోట

సొలొమోను తరువాత రెండు రాజ్యాలు ఉండెనని మీకు నిశ్చయముగా గుర్తు ఉండవచ్చును. మొదటిది ఇశ్రాయేలుగా పిలువబడింది. దానిలో పది తెగలు ఉన్నాయి. రెండవ రాజ్యము యూదాగా పిలువబడింది. దానిలో రెండు తెగలు ఉన్నాయి.

ఉత్తర రాజ్యమైనా ఇశ్రాయేలుకు మొదటి రాజు యెరొబాము. ప్రభువును సేవించడం అతనికి ఇష్టము లేదు. దేవునికి విరోధముగా పాపము చేయమని యెరొబాము ప్రజలకు నేర్పించుచున్నాడు. అతడు భక్తిహీనుడైన రాజు. తరువాత మరో రాజు పాలించుచున్నాడు. అతని పేరు ఆహాబు. అతని భార్య యెజెబెలుగా పిలువబడింది. వారు యెరొబాము కంటే మరింత దుష్టులు. ఏలయనగా వారు బయలు దేవత విగ్రహాన్ని ఆరాధించారు. ప్రజలందరూ ఈ దేవతను ఆరాధించాలని వారు ఆశించారు. వారు బయలు దేవత కొరకు ఒక మందిరాన్ని నిర్మించారు. మందిరములో బలిపీఠము ఉన్నది. బయలుకు ఆ బలిపీఠము మీద బలులు ఇవ్వబడ్డాయి. ఇశ్రాయేలులో విషయాలు ఎంత దారుణంగా ఉన్నాయి!


ప్రభువు ఒక ప్రవక్తను పంపుచున్నాడు. మనకు అతడు ఇదివరకే తెలిసియున్నాడు. అతని పేరు ఏలీయా. అతడు ఆహాబును హెచ్చరిస్తున్నాడు కాని వినడము రాజుకు ఇష్టము లేదు. ఆహాబు, యెజెబెలులు ఎంత నీచముగా ఉన్నారో వినండి. ఆహాబు ఒక సుందరమైన రాజ భవనములో నివసించుచున్నాడు. అతని రాజ భవనానికి ప్రక్కనే ఒక ద్రాక్షా తోట కలదు. ఆ ద్రాక్షా తోట నాబోతుకు చెందినది.

ఒక దినమున ఆహాబు నాబోతుతో ఇలా చెప్పాడు, 'నీ ద్రాక్షా తోటను కలిగియుండాలని నేను కోరుకొంటున్నాను. నేను దానిని ఒక చక్కని తోటగా చేస్తాను. దీని కంటే మరింత శ్రేష్ఠమైన మరో ద్రాక్షా తోటను నేను నీకు ఇస్తాను. కాని ఒకవేళ నీకు డబ్బును చెల్లించాలని కోరుకొంటే అది కూడ పర్వాలేదు. నీ ద్రాక్షా తోట నా రాజ భవనానికి సమీపముగా ఉన్నది గనుక నేను దానిని నిజముగా కలిగియుండాలని ఆశపడుతున్నాను.'

నాబోతు ఎక్కువ సేపు ఆలోచించనక్కర లేదు. అతడు తన తలను కదిలించి 'లేదు, రాజా, అది సాధ్యము కాదు. నా తండ్రి చనిపోయినప్పుడు ద్రాక్షా తోట నాకు ఇవ్వబడింది. నేను దానిని స్వతంత్రించుకొన్నాను. ఈ ద్రాక్షా తోట ఎల్లప్పుడూ మా కుటుంభానికి చెందినది. అది ఆ విధముగానే ఉండవలెను. ఇదే ప్రభువు కోరుచున్నాడు' అని చెప్పాడు. అవును, నాబోతు ప్రభువుకు లోబడాలని ఆశపడుచున్నాడు.

ఆహాబు తన రాజ భవనానికి తిరిగి వెళ్ళాడు. అతడు కోపముగా ఉన్నాడు. అతడు తన ముఖాన్ని గోడ వైపు ఉంచి మంచం మీద పండుకొన్నాడు. ఆహారము తినడము అతనికి ఇష్టము లేదు. అంతగా అతడు కోపముతో ఉన్నాడు!

యెజెబెలు నడుచుకొంటూ లోనికి వస్తుంది. 'విషయమేమిటి?' అని ఆమె అడుగుచున్నది. ఆహాబు ఆమెకు చెప్పాడు. అప్పుడు 'నీవు ఇశ్రాయేలుకు రాజువేనా? రా, లేచి ఏదైనా తినండి. నీకు ఆ ద్రాక్షా తోట వచ్చేలా నేను చూసుకొంటాను' అని యెజెబెలు చెప్పింది. యెజెబెలు ఏమి చేయబోతున్నది? ఆమె చాలా నీచమైన పథకం గురించి ఆలోచిస్తున్నది. ఆమె ఉత్తరాలను వ్రాయబోవుచున్నది. పట్టణములో అత్యంత ప్రాముఖ్యులైన ప్రజలకు ఆమె ఈ ఉత్తరాలను పంపుతున్నది. ఈ మనుష్యులు న్యాయాధిపతులుగా కూడ ఉన్నారు. ఎవరైనా ఏదైనా తప్పు చేస్తే ఆ వ్యక్తి శిక్షించబడేలా వారు చూసుకొంటారు. వారు ఈ ఉత్తరాల్లోని యెజెబెలు దుష్ట ప్రణాళికను చదువగలరు.




యెజెబెలు కోరుకొన్నట్లే వారు చేస్తారు. ఏదో భయానకమైనది జరిగింది గనుక వారు పట్టణములోని ప్రజలను పిలుస్తారు. నాబోతు కూడ అలాగే రావలెను. అతడు ముందు నిలబడవలసి వచ్చింది. అప్పుడు నీచులైన ఇద్దరు మోసగాండ్రు ముందుకొచ్చారు. 'నాబోతు శపించడము మేము విన్నాము. అతడు దేవున్ని, రాజుని శపించాడు' అని వారు చెప్పారు. వారు అలాంటి అబద్ధికులు!

నాబోతుకు ఏ శిక్ష విధించబడును? అవును అతడు చనిపోవలసి యున్నది. వారు నాబోతును పట్టుకొని పట్టణము బయటకు ఈడ్చుకొని వెళ్ళారు. యెజెబెలు కోరుకొన్నట్లే నాబోతు చనిపోయేంత వరకు వారంతా పెద్ద రాళ్ళను తీసుకొని అతని వైపు విసిరారు. నాబోతు మరణించాడని ఆహాబు విన్నప్పుడు అతడు ద్రాక్షా తోటకు వెళ్తాడు. ఇది ఇప్పుడు నాది అని అతడు భావించుచున్నాడు. ఏమిటి? అతని వైపుగా నడుచుకొంటూ వస్తున్నదెవరు? ఏలీయా ప్రవక్త! ఏలీయా అతనిని సమీపించినప్పుడు 'నా శత్రువా, నన్ను కనుక్కొన్నావా?' అని ఆహాబు రాజు చెప్పాడు. అతడు అంతగా ఏలీయాను ద్వేషించాడు!

ఏలీయా చెప్పాడు, 'అవును, ప్రభువు వద్ద నుండి నీకు ఒక సందేశాన్ని తెచ్చాను. నీవు ఒక హంతకునివి, దొంగవు. నీవు కూడ మరణించెదవు. అప్పుడు కుక్కలు నాబోతు రక్తాన్ని నాకినట్లే అవి నీ రక్తాన్ని నాకును. నీ కుటుంబము పూర్తిగా తుడిచిపెట్టుకొని పోవును. వారంతా చంపబడుతారు. వారి శవాలు కుక్కలు, పక్షుల చేత తినివేయబడుతాయి. అది కూడ యెజెబెలుకు సంభవించును. మీరంతా దేవునికి విరోధముగా పాపము చేయాలని కోరుచున్నారు.'

ఆహాబు విభ్రాంతి చెందాడు. అతడు భయపడ్డాడు. శిక్షకు భయపడ్డాడు. అతడు తన రాజ వస్త్రాను తీసివేసి దు:ఖపు వస్త్రాలను ధరించాడు. అతడు తనను తాను తగ్గించుకొన్నాడు. అతడు దానిని తన పూర్ణ హృదయముతో చేయడం లేదు. అతడు నిజముగా తన పాపముల విషయములో పశ్చాత్తాపపడలేదు. అయినా కూడ 'అతడు నా ముందు తగ్గించుకొన్నాడు గనుక అతడు మరణించేంత వరకు నేను శిక్షను ఆలస్యము చేస్తానని ఆహాబుకు చెప్పుము' అని ప్రభువు ఏలీయాతో చెప్పాడు.

అలాంటి గొప్ప పాపికి కూడ ప్రభువు ఇంకా మేలు చేయాలని కోరుతున్నాడని మీరు చూడగలరా? ప్రభువు ఇంకా మేలు చేయాలని ఆశపడుచున్నాడు. తన పూర్ణ హృదయముతో నిజముగా తన్ను తాను తగ్గించుకొని తన పాపముల విషయములో నిజముగా పశ్చాత్తాపపడుచున్న పాపికి మరి ప్రత్యేకంగా మేలు చేయాలని కోరుతున్నాడు. అవును, ఆయన అలాంటి పాపిని కూడ రక్షించాలని ఆశపడుచున్నాడు. అంతగా ప్రభువు మంచివానిగా, కరుణామయునిగా ఉన్నాడు!



26. ఇశ్రాయేలులో దేవుడు లేడా?

ఆహాబు రాజు ఇంకా భక్తిహీనమైన జీవితాన్ని జీవించుచున్నాడని మనకు ఇంకా గుర్తున్నది. అతడు ఆ విధముగా ఉన్నాడు. ప్రభువు అతనిని అనేక సార్లు హెచ్చరించాడు. అనేక ఏండ్ల పాటు వర్షము లేదు గనుక దేశములో కరువు వచ్చింది. అది దేవుని శిక్ష. అది ఆహాబు పశ్చాత్తాపపడేలా చేయవచ్చును. కాని లేదు. అలా జరుగలేదు. ప్రభువు మళ్ళీ వర్షానిచ్చాడు. కరువు కాలము ముగిసింది. అది ఆహాబు, ప్రజలు పశ్చాత్తాపపడేలా చేయవచ్చును. కాని లేదు. అలా జరుగలేదు!

సకల శిక్షలతో, ఆశీర్వాదాలతో 'మారుమనస్సు పొంది నా వైపు తిరుగండి' అని దేవుడు మనతో చెబుతున్నాడు.

ఆహాబు యుద్ధములో చనిపోయాడు. ఆ విధముగా మరణించడము ఎంతగా భయానకము!

ఇప్పుడు అహజ్యా రాజుగా ఉన్నాడు. అతడు ఆహాబు కుమారుడు. అతడు ప్రభువును సేవించి ఆరాధిస్తుండవచ్చును. ఒక దినమున అహజ్యా రాజ భవనము యొక్క మేడ గది మీద నడుచుచున్నాడు. ఆ మేడగది కిటికికి కడ్డీలు ఉన్నాయి. ఆ కిటికి ద్వారా గదిలోకి వెలుతురు వచ్చుచున్నది. అనుకోకుండా ఒక భయానకమైన ప్రమాదము చోటు చేసుకొన్నది. తానెక్కడికి వెళ్ళుచున్నాడో అహజ్యా చూచుకొనలేదు. ఒక కడ్డీ విరిగిపోయి ఉండవచ్చు. అది ఏమైనప్పటికి అహజ్యా కిటికి ద్వారా కింద పడ్డాడు. అతడు చాలా దారుణంగా గాయపడ్డాడు. అతనిని జాగ్రత్తగా మంచం వద్దకు మోసుకెళ్ళారు. ఇప్పుడు అతనికి ఏమి జరుగును? అతడు కోలుకొనునా? అది తెలుసుకోవాలని అహజ్యా నిజముగా భావించాడు. మీకు తెలుసా? అతడు అడుగుతాడు. ఎవరిని? అతడు కోలుకొంటాడో లేదో ఎవరికి తెలుసు? అతడు తన సేవకులను ఏలీయా వద్దకు పంపాడా? ఏలీయా దేవుని సేవకుడు. నీవు ప్రభువును ఏదైనా అడుగవచ్చును. నీకు రోగం వస్తే ఆయన నిన్ను స్వస్థపరచగలడు. మనము దానిని కూడ గుర్తుంచుకోవలెను. లేదు. సేవకులు ఎక్రోను వద్దకు వెళ్ళవలసి వచ్చింది. అది ఫిలిష్తీయుల దేశములో ఉన్నది. అక్కడ బయెల్జెబూబు అనే పేరు గల విగ్రహము ఉన్నది. సేవకులు విగ్రహాన్ని అడగవలసి యున్నది. అహజ్యా ఎంతటి భయానకమైన పని చేయుచున్నాడు! అతడు ప్రభువును ఘనపరచడము లేదు. అతడు ప్రభువును అగౌరవపరచుచున్నాడు!

సేవకులు తమ ప్రయాణాన్ని ఆరంభించారు. వెంటనే ఒకరు వారిని కలుసుకొన్నారు. అతడు ఏలీయా. వారికి అతడెవరో తెలియదు. ఏలీయా ప్రభువు చేత పంపబడ్డాడు. అతడు సేవకులకు చెబుతున్నాడు, 'మీరు రాజు వద్దకు మరలి వెళ్ళండి. మీరు అతనికి చెప్పండి: ఇశ్రాయేలులో దేవుడు లేడా? ఎందుకు నీవు బయల్జెబూబు వద్దకు వెళ్ళుచున్నావు? నీవు అది చేశావు గనుక నీవు కోలుకోవు. నీవు చనిపోతావు.'

కొద్ది సేపటికే సేవకులు అహజ్యా మంచం వద్దకు వచ్చారు. అహజ్యా ఆశ్చర్యపోయాడు. 'ఎందుకు మీరు అంత త్వరగా వచ్చారు?' అని అతడు అడిగారు. వారు ఏలీయా గురించి, అతడు చెప్పిన దాని గురించి చెప్పారు.

'ఆ మనుష్యుడు ఎవరు? అతడు ఎలా ఉన్నాడు?' అని రాజు అడిగాడు.

'అతడు గొంగళి ధరించుకొని నడుముకు తోలు దట్టి కట్టుకొన్న వ్యక్తి' అని సేవకులు అతనితో చెప్పారు. వెంటనే అతడు తన సైనికాధిపతులను పిలిచాడు. 'ఏలీయాను పట్టుకోవడానికి మీరు యాభై మంది సైనికులతో వెళ్ళాలి' అని అతడు చెప్పాడు. దీనిని చేయడానికి అధిపతి వెంటనే వెళ్తాడు. యాభై మంది సైనికులతో అతడు కొండ వద్దకు వస్తాడు. ఏలీయా కొండ మీద కూర్చొన్నాడు. 'దైవజనుడా, నీవు కొండ మీద నుండి క్రిందికి దిగొచ్చి మాతో పాటు రావాలి. ఇది రాజు ఆజ్ఞ' అని అధిపతి చెబుతాడు. మీరు అది వింటున్నారా? 'దైవజనుడా' అని అధికారి చెబుతున్నాడు. అది నిజమే. ఏలీయా దైవజనుడే. కాని అధిపతి గర్వంతో


పరిహసిస్తూ చెబుతాడు. పరిహాసకులు ప్రభువు చేత శిక్షించబడుతారు. ఏలీయా ఏమి చేశాడు? 'అవును, నేను దైవజనున్నే. కాబట్టి నిన్ను, నీ మనుష్యులను దహించడానికి పరలోకము నుండి దేవుని అగ్ని దిగి వచ్చును' అని అతడు చెప్పాడు.

చూడండి, అది ఇదివరకే జరిగింది! అగ్ని పరలోకము నుండి దిగి వచ్చింది. అది అధిపతిని, సైనికులందరిని చంపింది. దాని గురించి అహజ్యా విన్నాడు. అది అతనిని విభ్రాంతికి గురి చేసిందా? లేదు. అతడు ఏలీయాను ద్వేషించుచున్నాడు. అతడు కూడ ప్రభువు శత్రువే. గనుక అతడు మరో యాబై మంది సైనికులతో మరో అధిపతిని పంపుచున్నాడు. కాని కొండ వద్ద అదే విషయం జరిగింది. వారంతా అగ్ని చేత చంపబడ్డారు.

ఇప్పుడు అహజ్యా ఏమి చేస్తాడు? అతడు ప్రభువుకు విరోధముగా పోరాడటాన్ని కొనసాగించునా? అవును. గనుక అతడు యాబై మంది సైనికులతో మరో అధిపతిని పంపుచున్నాడు. మూడవ అధిపతి ఏలీయాను పరిహాసమాడడు. అతడు ఏలీయా ముందు మోకాళ్ళ మీద మోకరించాడు. తాను, తన సైనికులు రక్షించబడాలని అతడు బతిమాలుకొన్నాడు. ఈసారి పరలోకము నుండి అగ్ని దిగి రాలేదు. ఏలీయా అతనితో పాటు రాజు వద్దకు వెళ్ళాడు. అతడు శత్రువుకు భయపడలేదు. 'రాజా, నీవు బయల్జెబూబు వద్దకు సైనికులను పంపియున్నావు. నీ జబ్బును గురించి అడుగడానికి ఇశ్రాయేలులో దేవుడు లేడా? కాబట్టి నీ మంచము నుండి నీవు లేవవు. నీవు మరణిస్తావు. ఇదియే ప్రభువు సెలవిచ్చాడు' అని అతడు చెప్పాడు.

అదే జరిగింది. దేవునికి విరోధముగా పోరాడుచున్న శత్రువుగా అతడు మరణించాడు. ఆ విధముగా మరణించడము ఎంతగా భయానకము!

ప్రభువుకు విరోధముగా జరిగే పోరాటము మన దుష్ట హృదయాల్లో కూడ కనుగొనబడుతుంది. ప్రభువు మాటను వినడం ఇష్టము లేనప్పుడు నీవు దానిని గమనించగలవు. కాని ప్రభువు దానిని మార్చగలడు. ఆయన శత్రువును మిత్రునిగా మార్చగలడు. మనము దాని కొరకే ప్రార్థించవలెను.




27. ఎలీషా, ప్రవక్తగా మారుట

ఏలీయా ప్రవక్త దేవుని సేవకుడు. అతడు ప్రభువు గురించి ప్రజలకు చెప్పాడు. ప్రభువును, ప్రభువును మాత్రమే సేవించమని అతడు ఇశ్రాయేలీయులకు చెప్పాడు. ఎత్తైన కొండ మీద ఏలీయా ఏ విధముగా బలి పీఠాన్ని కట్టాడో మీకు ఇంకా గుర్తున్నదా? పరలోకము నుండి దిగి వచ్చిన అగ్నితో ప్రభువు బలిని కాల్చి వేయడము గుర్తున్నదా?

చూడండి. అక్కడ ఏలీయా ఒంటరిగా ఉన్నాడు. అతడు వృద్ధుడైనాడు. అతడు ఎక్కువ కాలము జీవించడు. కాని ఏలీయా వెళ్ళిన తరువాత అక్కడ దేవుని సేవకుడు ఉండడు. అక్కడ మరో ప్రవక్త ఉండునట్లు ప్రభువు చూచుకొంటాడా? ఏలీయా వలె ప్రభువు గురించి ప్రజలకు చెప్పే వారు ఎవరైనా కావాలి? అవును, ఏమి జరిగిందో వినండి.

ఏలీయా ఒక త్రోవలో నడుచుచున్నాడు. ప్రతి చోటా అతడు చక్కని పచ్చిక బయళ్ళు, పొలాలను చూచుచున్నాడు. వెంటనే అతడు ఆగిపోయాడు. చూడండి. పొలములో మనుష్యుల్వుక లేకుండా పని చేయడాన్ని అతడు చూడగలడు. వారు దున్నుచున్నారు. బలమైన ఎద్దులు నేలలో బలంగా నాగలిని లాగుచున్నాయి.

ఏలీయా పొలము వద్దకు నడుచుకొంటూ వెళ్ళుచున్నాడు. అతడు మనుష్యులలో ఒకరి వద్దకు వెళ్ళుచున్నాడు. ఈ మనుష్యుడు రైతు కుమారుడు. అతని పేరు ఎలీషా. 'ఏలీయా ఏమి చేయడానికి వచ్చుచున్నాడు?' అని ఎలిషా అనుకొనుచున్నాడు. అవును ప్రభువు ప్రవక్తయైన ఏలీయా అతనికి తెలుసు. చూడండి! ఇప్పుడు ఏలీయా ఏమి చేస్తాడు? అతడు



తన ప్రవక్త వస్త్రాన్ని తీసివేశాడు. అతడు ఎలీషా వద్దకు వచ్చాడు. ఎలీయా ఏమి చెప్పలేదు కాని అతడు ఏదైనా చేస్తాడు. అతడు తన వస్త్రాన్ని ఎలీషా భుజాల మీద ఉంచాడు. ఎందుకు ఏలీయా అలా చేశాడు? దాని అర్థమేమిటి? ఎలీషా అర్థము చేసుకొన్నాడు. అతనికి ప్రవక్త వస్త్రము ఇవ్వబడింది. అతడు ఒక ప్రవక్తగా మారవలెనని దాని అర్థము. అది ఏలీయా భావన కాదు. ప్రభువు అలా చేయాలని ఆశించాడు. ప్రభువు ఏలీయాకు చెప్పాడు. అవును, ఎలీషా దేవుని సేవకునిగా మారుతాడు. ఎలీషా దానిని కోరుకొన్నాడా? అవును, ప్రభువు తనను అడిగిన దానిని చేయడానికి ఎలీషా ఇష్టపడుచున్నాడు. గనుక అతడు ప్రభువును ప్రేమించుచున్నాడని నీవు చూడగలవు.



వినండి. 'నేను నా తల్లి తండ్రికి వీడ్కోలు చెప్పవచ్చా?' అని ఎలీషా ఏలీయాను అడుగుచున్నాడు.

అలా చేసేలా ఏలీయా అతనిని అనుమతించాడు. ఏలీయా అతని కొరకు వేచియున్నాడు. ఎలీషా ఇంటికి త్వరగా వెళ్ళాడు.

అతడు తన తల్లి తండ్రికి వీడ్కోలు చెప్పాడు. అతడు మరల వచ్చినప్పుడు మరొకటి చేశాడు. అతడు రెండు ఎడ్లను చంపాడు. అతడు ఈ ఎద్దుల మాంసాన్ని కాల్చాడు. అప్పుడు మనుష్యులంతా అతని వద్దకు రాగలరు. వారంతా నేల మీద కూర్చొని ఎలీషా నుండి మాంసపు ముక్కలను తీసుకొన్నారు. దాని రుచి అద్భుతముగా ఉన్నది. తాము చివరిసారిగా ఎలీషాతో తింటున్నామని మనుష్యులు అర్థము చేసుకొన్నారు. అప్పుడు ఎలీషా ఈ మనుష్యులకు కూడ వీడ్కోలు చెప్పాడు. అతడు ఈ పొలములో మరల ఎన్నడూ పని చేయడు. అతడు ప్రవక్త పనియైన విభిన్నమైన కార్యాన్ని చేయబోవుచున్నాడు. అక్కడ ఎలీషా వెళ్ళుచున్నాడు. ఎలీయాతో పాటు అతడు త్రోవలో నడుచుచున్నాడు. వారు కలిసి ప్రభువును సేవిస్తారు.

ఈనాడు దేవుని సేవకులు మిగిలియున్నారా? అవును, ఒక కాపరి కూడ దేవుని సేవకుడే. అతడు కూడ ప్రభువును గురించి ప్రజలకు చెబుతాడు. ఇంకా మరెవరు ప్రభువు సేవకులో మీకు తెలుసా? నూతన హృదయము గల ప్రతి ఒక్కరూ. వారంతా ప్రభువును తమ నూతన హృదయముతో సేవించాలని ఆశపడుచున్నారు. ఏలీయా, ఎలీషా వలె చేయాలని ఆశపడుచున్నారు. కాబట్టి 'ప్రభువా, నేను కూడ నీ సేవ చేయవచ్చా? నేను కూడ విధేయునిగా ఉండటము నేర్చుకోవచ్చునా? ఏలీయా వలె?' అని మీరు కూడ ప్రతి దినము ప్రభువును అడుగవలెను.


28. ఏలీయా పరలోకానికి వెళ్ళుట


ఏలీయా, ఏలీషాలు కలిసి బేతేలుకు వెళ్ళు త్రోవలో నడుచుకొంటూ వెళ్ళుచున్నారు. వారు ఒకనినొకరు ఎంతగా ప్రేమించుకొనుచున్నారు! ఇద్దరు దైవ సేవకులు ఎల్లప్పుడు కలిసికట్టుగా ఉన్నారు. కాని అది అంత ఎక్కువ కాలము సాగదు. వారిద్దరికి అది తెలుసు. అనుకోకుండా ఏలీయా అడిగాడు. 'ఎలీషా, నేను బేతేలుకు వెళ్ళాలని ప్రభువు కోరుతున్నాడు. నీవు ఇక్కడే ఉండు' అని అతడు చెప్పాడు. కాని అలా చేయడము ఎలీషాకు ఇష్టము లేదు. అతడు ఎలీయాతోనే ఉంటాడు. వారు కలిసి బేతేలుకు చేరుకొన్నారు. అక్కడ కూడ దేవుని సేవకులు ఉన్నారు. వారు కూడ ప్రవక్తలు. 'ప్రభువు ఎలీయాను కొనిపోబోతున్నాడని మీకు తెలుసా?' అని వారు ఎలీషాతో చెబుతారు. అవును. ఎలీషాకు అది తెలుసు. కాని దాని గురించి మాట్లాడటము అతనికి ఇష్టము లేదు. అది అతనిని చాలా విచారస్థున్ని చేసింది.

ఏలీయా, ఎలీషాలు ముందుకు సాగుతున్నారు. మరల 'ఎలీషా, నేను యెరికోకు వెళ్ళాలని ప్రభువు కోరుచున్నాడు. నీవు ఇక్కడే ఉండు' అని ఎలీయా చెబుతాడు. కాని లేదు. ఎలీషా ఏలీయాతో ఉండాలని ఆశపడుచున్నాడు. వారిద్దరూ కలిసి యెరికోకు నడుచుకొంటూ వెళ్ళారు. దాని గురించి యెరికోలోని ప్రవక్తలకు కూడ ఇదివరకే తెలుసు. 'ఎలీషా, ప్రభువు ఏలీయాను కొనిపోబోతున్నాడు. నీకు అది తెలుసా?' అని వారు ఎలీషాను అడిగారు. అవును. ఎలీషాకు అది తెలుసు. కాని దాని గురించి ఏమాత్రము మాట్లాడటము అతనికి ఇష్టము లేదు. ఇది విచారకరమైన విషయము. వారు ముందుకు సాగుచున్నారు. అప్పుడు వారు నది వద్దకు వస్తారు. అది యొర్దాను నది. 'నీవు ఇక్కడే ఉండు ఎలీషా' అని మరల ఎలీయా చెబుతాడు. కాని లేదు. ఎలీషా ఏలీయాతో వెళ్ళాలని ఆశపడుచున్నాడు. నది తీరమున నిలబడుచున్న వారిని చూడండి. వారు ఈ నదిని ఎలా దాటబోవుచున్నారు? చూడండి. ఎలీయా తన వస్త్రాన్ని తీసివేశాడు. అతడు నీళ్ళను తాకడానికి దానిని వాడుకొన్నాడు. చూడండి. నీళ్ళు కుడి వైపుకు, ఎడమ వైపుకు వెళ్తాయి. నదిలో వెంటనే ఒక మార్గము ఏర్పడింది. వారు నడువగల పొడి మార్గము కలదు. వారు త్రోవ వెంబడి నదికి మరో వైపుకు నడుచుకొంటూ వెళ్తారు. అది ప్రభువు నుండి వచ్చిన అద్భుతము.

వినండి. 'ఎలీషా, ఇప్పుడు నేను నిన్ను విడిచి వెళ్ళుచున్నాను. ప్రభువు నన్ను కొనిపోవును. కాని మొదట నీవు నన్ను ఏదైనా అడుగుము. నిన్ను విడిచిపెట్టినప్పుడు నీవు ఏమి కలిగియుండవలెనని ఆశించుచున్నావు?' అని ఏలీయా అడిగాడు. దాని గురించి ఎలీషా ఆలోచించాడు. అవును, అతనికి ఏమి కావాలో తెలుసు. 'ఏలీయా, ప్రభువు నీకు ఎల్లప్పుడూ సహాయము చేసెను. ఇప్పుడు నేను ప్రవక్తగా ఉండబోవుచున్నాను. ప్రభువు నీకు సహాయము చేసినట్లే నాకు కూడ నిజముగా సహాయము చేయాలని కోరుచున్నాను.'

ఏలీయా చెబుతున్నాడు, 'నేను నీకు దానిని





ఇవ్వలేను. కాని ప్రభువు దానిని ఇవ్వగలడు. తరువాత నేను వెళ్ళిపోవడాన్ని చూచినప్పుడు ప్రభువు నీకు దానిని ఇచ్చును. దూరము నుండి నీవు ఉరుము శబ్దాన్ని వింటావు. ఉరుములతో కూడిన తుఫాను మొదలైతుంది. మెరుపులు ఆకాశమంతటా మెరుస్తున్నాయి. అనుకోకుండా, అదేమిటి? వారు అగ్ని రథాన్ని చూస్తున్నారు. రథము ముందు గుర్రాలు ఉన్నాయి. అవి అగ్నితో చేయబడ్డాయి. చూడండి. ఎలీయా రథములోకి ఎక్కుచున్నాడు. రథాలు కదలడము మొదలైతున్నది. గుర్రాలు రథాన్ని ఆకాశములోకి మరింత పైకి, మరెంతో ఎత్తుగా లాగుతున్నాయి.

ఎలీషా రథము వైపే చూచుచున్నాడు. అతని నుండి ఏలీయా ఉన్న రథము మరింత దూరముగా వెళ్ళుచున్నది. అతడు ఆకాశములో చిన్న దూళిని మాత్రమే చూడగలడు. కొంత సేపటి తరువాత చూడటానికి ఏమి లేదు. ఎలీయా ఎక్కడికి వెళ్ళుచున్నాడో ఎలీషాకు తెలుసు. ప్రభువుతో ఉండటానికి ఏలీయా పరలోకానికి వెళ్ళుచున్నాడు. ఏలీయా మరణించనక్కర లేదని ప్రభువు భావించాడు. ఇప్పుడు అతడు ప్రభువుతో సదాకాలము పాటు ఉంటాడు. ఏలీయా ఇప్పుడు ఎంతగా ధన్యుడు!

ప్రభువు బిడ్డలు మరణించినప్పుడు వారి ఆత్మలు నేరుగా పరలోకానికి వెళ్ళును. వారి శరీరాలను గురించేమిటి? వారి శరీరము సమాధి చేయబడును. కాని తరువాత వారి శరీరము సమాధి నుండి లేచునట్లు ప్రభువు చేయును. అప్పుడు ఏలీయా వలె వారి శరీరము కూడ పరలోకములో ఉండును. ఎందుకు దేవుని బిడ్డలు పరలోకానికి వెళ్ళాలని ఆశపడుచున్నారు? అక్కడే ప్రభువు నివసిస్తున్నాడు గనుక. వారు ప్రభువును ప్రేమించుచున్నారు. వారు ఆయనను సేవించి సదాకాలము ఆరాధించాలని కోరుచున్నారు.

ప్రతి ఒక్కరూ పరలోకానికి వెళ్ళాలని ఆశపడుచున్నారు కాని ప్రజలందరూ నిజముగా ప్రభువుతో ఉండాలని ఆశపడుచున్నారా? ఆయన్ని సేవించాలని ఆశపడుచున్నారా? లేదు. వారు ఆశించడము లేదు. వారు ఆశిస్తున్నారా? దానికి మనకు నూతన హృదయము అవసరము. నీవు ప్రభువును సేవించాలని ఆశపడుచున్నావు గనుక అప్పుడు నీవు ప్రభువును ప్రేమిస్తావు. తరువాత నీవు పరలోకములో ఆయన వద్దకు వస్తావు. ప్రతి దినము నీవు దాని గురించి అడుగవచ్చును.

29. దేవుని ఆశీర్వాదము

ఎలీషా చాలా సేపు పైకి చూచుచున్నాడు. కాని అక్కడ చూడటానికి ఏమి లేదు. అతడు వెళ్ళిపోతున్నప్పుడు అక్కడ నేల మీద ఏదో పడటాన్ని గమనించాడు. అది ఏలీయా వస్త్రము. అది ఏలీయా నుండి క్రింద పడింది. ఇప్పుడు ఈ వస్త్రము ఎలీషాకు చెందినది. 'ఎలీషా, ఇప్పుడు ఏలీయా స్థానములో నీవు నా సేవకుడవు. కాబట్టి నీవు ఏలీయా ప్రవక్త వస్త్రాన్ని కలిగియుండవచ్చును' అని ప్రభువు అతనితో చెప్పినట్లుగా ఉన్నది. ఎలీషా మరల వెనక్కి వస్తాడు. అతడు యొర్దాను నది వద్దకు వస్తాడు. అక్కడ నదిలో త్రోవ ఏమాత్రము లేదు. ఏలీయా పరలోకములో ఉన్నాడు గనుక అతడు ఏ మాత్రమును త్రోవను చేయలేడు. కాని ప్రభువు ఇక్కడ ఇంకా ఉన్నాడు! ఎలీషా ఏలీయా వస్త్రాన్ని తీసుకొన్నాడు. అతడు వస్త్రముతో నీళ్ళను కొట్టాడు. 'ఏలీయా దేవుడైన ప్రభువు ఎక్కడ?' అని అతడు చెప్పాడు.

చూడండి! మరల అనుకోకుండా యొర్దాను నదిలో త్రోవ కనబడుచున్నది. ఇప్పుడు ఎలీషా నదిని దాటగలడు. గనుక నీవు ఇంకా అక్కడ ప్రభువును చూడగలవు!

ఎలీషా మరల యెరికో పట్టణానికి వచ్చాడు. 'ఏలీయా స్థానములో ఎలీషా దేవుని సేవకుడు కావడాన్ని మీరు చూడగలరు' అని అక్కడ నివసిస్తున్న ప్రవక్తలు ఒకరితో మరొకరు చెప్పుకొంటున్నారు, కాని ఇప్పుడు ఏలీయా ఎక్కడ ఉన్నాడని వారు విస్తుపోతున్నారు. 'మేము ఏలీయా కోసము వెదకవచ్చా?' అని వారు ఎలీషాను అడిగారు. 'లేదు. మీరు వెదకవద్దు' అని ఎలీషా చెప్పాడు. కాని వారు ఇంకా అతని కొరకు వెదకుచున్నారు. వారు కొండల్లోను, లోయల్లోను వెదికారు. కాని వారికి అతడు కనబడలేదు.

యెరికో పట్టణము నుండి కొంత మంది మనుష్యులు ఎలీషా వద్దకు వెళ్ళుచున్నారు. వారు అతనికి చెబుతున్నారు, 'ఇక్కడ యెరికో పట్టణములో జీవించడము మాకు సంతోషమే. కాని ఒక విచారకరమైన విషయము ఉన్నది. మాకు అనుదినము నీళ్ళు కావాలి. మేము ఒక పెద్ద లోతైన బావి నుండి నీళ్ళను చేదుకొంటున్నాము. కాని నీళ్ళు అంతగా బాగాలేవు. మేము దానిని నిజముగా త్రాగలేకపోవుచున్నాము. నీళ్ళు మంచిగా లేవు గనుక పొలాల్లో ఏది పెరుగడము లేదు. చెడు నీళ్ళు నేలను ఫలహీనముగా చేయుచున్నాయి.' ఇప్పుడు ఎలీషా ఏమి చేస్తాడు? ప్రజలకు సహాయము చేయడానికి ఎలీషా ఒక అద్భుతము చేయునట్లు ప్రభువు అనుమతించాడు.

'ఒక కొత్త పాత్రను ఇచ్చి దానిలో కొంత ఉప్పును వేయండి' అని అతడు చెప్పాడు. వెంటనే వారు ఎలీషా చెప్పినది చేశారు. అప్పుడు ఎలీషా ఉప్పుతో ఉన్న పాత్రను బావి వద్దకు తీసుకెళ్ళాడు. ప్రజలు ఆయనతో పాటు నడుచుచున్నారు. ఇప్పుడు ఎలీషా ఏమి చేయబోవుచున్నాడు? నిశ్చయముగా అతడు ఉప్పును వాడి నీళ్ళను శుద్ధి చేయలేడు? ఉప్పు నీటిని మరి దారుణముగా చేయును.

వారు బావి వద్దకు వెళ్ళుచున్నారు. ఎలీషా ఉప్పును బావిలోకి విసిరివేశాడు. 'ప్రభువు సెలవిచ్చునదేమనగా నేను ఈ నీటిని శుద్ధి చేసియున్నాను' అని అతడు చెప్పాడు. ఇది జరిగింది. ప్రజలు నీళ్ళ రుచిని చూసినప్పుడు అది ప్రశస్తమైనదిగా ఉన్నది! ఇప్పుడు నీళ్ళు మంచివాయెను. పంటలను తడపడానికి కూడ వారు వాటిని కూడ వాడవచ్చును. ఇప్పుడు వారి పొలాల్లో ప్రతి ఒక్కటి సవ్యంగా ఎదుగుచున్నది. యెరికో ప్రజలు ఎంత సంతోషముగా ఉన్నారు! ఇది ప్రభువు నుండి వచ్చిన అద్భుతమని వారికి బాగా తెలుసు. 'చెడ్డ ప్రజలకు కూడ ప్రభువు ఎంతటి దయాళునిగా ఉన్నాడు' అని అద్భుతము నిజముగా చెబుతున్నది. ఈ అద్భుతము ద్వారా 'మారుమనసు పొంది నా వైపు తిరుగండి. అప్పుడు నేను మిమ్మును ఎల్లప్పుడూ పట్టించుకొంటాను' అని ప్రభువు చెబుతున్నాడు.




30. దేవుని నుండి శిక్ష

ఎలీషా ఇంకా ముందుకు ప్రయాణించుచున్నాడు. ఇప్పుడు అతడు మరో పట్టణానికి వెళ్ళుచున్నాడు. కాని అతడు బేతెలుకు చాలా సమీపముగా ఉన్నప్పుడు ఏదో భయానకమైనది చోటు చేసుకొన్నది. అతని వైపు చాలా మంది చిన్న బాలులు వచ్చుచున్నారు. వారు బేతెలు నుండి వచ్చియున్నారు. వారు త్రోవలో నడుచుచున్న ఎలీషాను చూచుచున్నారు. అతడు తమ పట్టణమైన బేతెలు వైపు వెళ్ళడాన్ని వారు చూడగలరు.

'ఎలీషా మా పట్టణానికి రావనక్కర లేదు. ప్రభువు గురించి అతడు మాకు చెప్పనక్కర లేదు' అని వారు అనుకొనుచున్నారు. ఎందుకు చెప్పకూడదు? బేతెలులో అనేక మంది ప్రజలు విగ్రహాలను సేవించుచున్నారు. వారికి ప్రభువును సేవించడము ఇష్టము లేదు. వారి పిల్లలకు కూడ ఇష్టము లేదు. కాబట్టి ఎలీషా తమ పట్టణానికి రాకూడదని వారు భావించారు. ఎంతటి విచారము! ఎలీషా దేవుని ప్రవక్త కూడ. వినండి! బాలులు అరవడము మొదలుపెట్టారు. వారు ఎలీషా మీద గట్టిగా అరుస్తూ 'వెళ్ళిపో, బట్టతల గలవాడా! వెళ్ళిపో, బట్టతల గలవాడా!' అని చెప్పారు గనుక వారు అతనికి పేర్లు పెట్టి అతనిని బట్టతల గలవాడా అని పిలిచారు. ఏలీయా వలె అతడు పరలోకానికి వెళ్ళాలని వారు చెప్పారు.

ఎవరినైనా పేర్లు పెట్టి పిలువడము చెడ్డ విషయము! నీవు అలా చేసినప్పుడు ఎదుటి వ్యక్తిని గాయపరచుచున్నావు. అది నీ హృదయము లోపల గాయము చేయును. ఇది ఒక భయంకరమైన పాపము అని ప్రభువు చెబుతున్నాడు. మన హృదయాలు ఎంతగా భయానకమైన దుష్ట హృదయాలుగా మారాయి! మన హృదయము ఇతరులను ద్వేషించాలని కోరుచున్నది. అది అంతగా చెడ్డది!

పేర్లు పెట్టి బాలులు పిలువడము ఎలీషాను అపహసించింది. ఎలీషా దేవుని సేవకుడు. గనుక వారు నిజముగా ప్రభువును ఎగతాళి చేయుచున్నారు. ఎంతటి






దారుణము! కాని ప్రభువు ఈ బాలులను శిక్షించును. అదే విషయాన్ని ప్రభువు నామములో ఎలీషా వారికి చెప్పాడు. త్రోవ ప్రక్కన పొదలు ఉన్నాయి. సమీపముగానే అడవి ఉన్నది. చూడండి. ఇప్పుడు ఏమి జరుగుచున్నది? అనుకోకుండా పొదలు క్రూరముగా కదులుచున్నాయి. అకస్మాత్తుగా రెండు క్రూర జంతువులు పొదల నుండి బయటకు వచ్చాయి. రెండు బలమైన ఎలుగుబంట్లు! అవి అరవడాన్ని చూడండి. బాలులు భయముతో కేకలు వేశారు. వారు త్వరగా పారిపోవాలని భావించారు కాని అప్పటికే చాలా ఆలస్యమైనది. ఎలుగుబంటులు బలమైన దవడలతో వారిని పట్టుకొన్నాయి. అవి పండ్లతో వారిని చీల్చివేశాయి.

నలుబై రెండు మంది బాలులు నేల మీద మృతులుగా పడియున్నారు. ఎంతటి భయానకమైన విషయము! వారు తన సేవకున్ని పరిహసించారు గనుక ఆ విధముగా ప్రభువు ఈ బాలులను శిక్షించాడు. పేర్లు పెట్టి వెక్కిరించడము ఎంత దారుణమో మీరు గమనిస్తున్నారా? భయభక్తులు గల హృదయము కొరకు మనము ప్రార్థించాలి. ప్రభువు, ఆయన సేవకుల పట్ల భయభక్తులతో ఉండవలెను. అవును, ప్రభువుకు సంబంధించిన ప్రతి దాని పట్ల భయభక్తులతో ఉండవలెను. తన గురించి మనము వినేలా ప్రభువు చేయును. సంఘములో కాపరి అదే చేయుచున్నాడు. కాని ఇంటి వద్ద తల్లిదండ్రులు, పాఠశాలలో టీచర్లు కూడ అదే చేయుచున్నారు. వారు చెప్పినప్పుడు మనము భయభక్తులతో వినవలెను. ఏలయనగా మనతో నిజముగా మాట్లాడుచున్నది ప్రభువే. పాపపూరితమైన చెడు హృదయాలు గల ప్రజలకు ప్రభువు ఇంకా నూతన హృదయాన్ని ఇవ్వాలని ఆశపడుచున్నాడు. దీని కొరకు ప్రార్థించండి.

31. ఎలీషా యుద్ధమునకు వెళ్ళుట

ఎంత పెద్ద సైన్యము! తమ శత్రువులైన మోయాబీయులతో పోరాడటానికి వేలాది మంది సైనికులు సిద్ధముగా ఉన్నారు. అది నిజముగా సైన్యము కాదు కాని అది ముగ్గురు రాజులతో కూడిన మూడు సైన్యాలు. వారిలో ఇద్దరు రాజులు యెహోరాము, యెహోషాపాతుగా పిలువబడ్డారు. యెహోషాపాతు యూదాకు రాజై యున్నాడు. మూడవ రాజు ఏదోము రాజు. ఈ మూడు బలమైన సైన్యాలు కలిసి మోయాబీయుల దేశానికి సుదీర్ఘ ప్రయాణము చేశారు. వారు అరణ్యము గుండా ఏడు దినములు నడువవలసి వచ్చింది. పగటి పూట చాలా వేడిగా ఉన్నది. దారుణమైన విషయము ఏమిటో మీకు తెలుసా? వారు తమతో పాటు చాలా నీళ్ళను తీసుకొని వెళ్ళారు కాని ఒక దినము నీళ్ళు అయిపోయాయి. సైనికులు ఎంతో దాహముతో ఉన్నారు! వారు నీళ్ళను ఎక్కడ కనుగొంటారు? వారు ఎక్కడ కూడ ఒక భావిని లేక నీళ్ళ రంధ్రాన్ని చూడలేదు. వారు చూడగలిగేదంతా ఇసుకే. ప్రతి చోటా ఇసుక ఉన్నది. సైనికులు ఎంతగా అలసిపోయారంటే వారు ఇక ఏమాత్రము నడువడలేకపోతున్నారు. యుద్ధము చేయడము వారికి పూర్తిగా అసాధ్యము. లేదు. అది ఏమాత్రము బలమైన సైన్యము కాదు. ముగ్గురు రాజులు మధనపడ్డారు. వారు ఏమి చేయగలరు? ఒకవేళ వారికి నీళ్ళు దొరక్కపోతే సైనికులందరూ దాహముతో చనిపోతారు. 'ఒకవేళ శత్రువైన మోయాబీయులు వస్తే వారు నిశ్చయముగా గెలుస్తారు. మన సైనికులు యుద్ధం చేయడానికి చాలా బలహీనులై యున్నారు. మనము ఓడిపోవాలని ప్రభువు నిశ్చయముగా కోరుచున్నాడు' అని యెహోరాము రాజు చెప్పాడు.

కాని 'సైన్యములో దేవుని సేవకుడైన ప్రవక్త లేడా?' అని యెహోషాపాతు రాజు అడుగుచున్నాడు. ఎందుకు యెహోషాపాతు అలా అడుగుచున్నాడు? యెహోషాపాతు దేవుని బిడ్డ. ప్రభువు మాత్రమే సహాయము చేయగలడని అతనికి తెలుసు. అందుకే అతడు దేవుని సేవకుని



కొరకు అడుగుచున్నాడు. అవును, దేవుని సేవకుడు ఉన్నాడు. సైన్యముతో పాటు ఎలీషా ప్రవక్త వచ్చి యున్నాడు. వెంటనే ఈ ముగ్గురు రాజులు అతని వద్దకు వెళ్తారు. కాని ఎలీషా యెహోరాముతో అంతగా స్నేహపూర్వకముగా లేడు. ఎందుకలా? ప్రభువు మాటను వినడము యెహోరాము రాజుకు ఎన్నడు ఇష్టము లేదు గనుక. అతడు ఎల్లప్పుడు అబద్ద ప్రవక్త మాటలనే విన్నాడు. అందుకే 'ఈ అబద్ద ప్రవక్తల వద్దకు వెళ్ళండి. మీకు సహాయము చేయమని వారిని అడుగండి' అని ఎలీషా అతనితో చెప్పాడు. యెహోషాపాతు రాజును బట్టి మాత్రమే ఎలీషా సహాయము చేయాలని భావించాడు.



ఎలీషా చెప్పాడు, 'సైనికులు గొయ్యిలను తవ్వవలెను. వర్షము కురువదు. కాని గొయ్యిలు నీళ్ళతో నిండుతాయి. ప్రభువు దీనిని చూసుకొనును. శత్రువులకు విరోధముగా మీరు విజయాన్ని సాధించేలా కూడ ప్రభువు చూసుకొంటాడు.'

మంచిది, వారు ప్రభువు చెప్పినట్లుగా చేశారు. వారు అనేక గొయ్యిలను త్రవ్వారు. కాని అవి ఎండిన గొయ్యిలు. వాటిలో ఒక్క నీటి చుక్క కూడ కనబడలేదు. సాయంత్రము అవుతుంది. వారంతా నిద్రపోయారు. మరునాడు తెల్లారి ఏమి జరిగింది? చూడండి. గొయ్యిలన్ని నీళ్ళతో నిండాయి! వారంతా ప్రశస్తమైన నీళ్ళను త్రాగారు! వారంతా మళ్ళీ బలవంతులైనారు. వారిని ప్రభువు ఎంత చక్కగా పట్టించుకొన్నాడు. అది దేవుని నుండి వచ్చిన అద్భుతము. వారంతా దానిని అర్థము చేసుకొన్నారు.

అక్కడ దూరములో శత్రువులు ఉన్నారు. వారు కూడ నీళ్ళను చూస్తున్నారు. సూర్యుడు నీళ్ళ మీద చక్కగా ప్రకాశిస్తున్నాడు. సూర్య కిరణము నీళ్ళకు చక్కని ఎర్రని రంగును ఆపాదించింది. అది రక్తమని శత్రువులు అనుకొనుచున్నారు. వారు నిశ్చయముగా జగడమాడి ఒకరినొకరు చంపుకొని యుండొచ్చు. మనము వెళ్ళి చూద్దామా? కాని వారు సమీపముగా వచ్చినప్పుడు వారు నిజముగా విభ్రాంతి చెందారు. అది రక్తము కాదు. ఒకరినొకరు చంపుకొన్నది సైనికులు కాదు. అక్కడ ఇంకా ముగ్గురు బలమైన సైన్యాలు ఉన్నాయి. ముగ్గురు రాజుల సైన్యాల చేత శత్రువులంతా పట్టబడి చంపబడ్డారు.

ఈ విధముగా ప్రతి ఒక్కటి చక్కగా ముగిసింది. ఒకవేళ ప్రభువు వారికి సహాయము చేయకపోతే ఏమి జరిగి యుండేది? మీకు తెలుసు. తెలియదా? మనకు సహాయము చేయమని కూడ ప్రభువును మనము ఎల్లప్పుడూ అడుగవలెను. ఒకవేళ పరిస్థితి కష్టతరముగా ఉన్నా ప్రభువు సహాయము చేయడానికి ఎల్లప్పుడు సమర్థుడై యున్నాడు. ఇతరులు మనకు ఏమాత్రము సహాయము చేయలేనప్పుడు కూడ.

32. బీద విధవరాలు

ఆ స్త్రీని చూడండి. అమె ఎంత బీదరాలిగా కనబడుచున్నది! ఆమె ఎంత విచారముగా కనబడుచున్నది! ఏమి జరిగింది? ఆమెకు భర్త లేడు. ఆమె ఒక విధవరాలు. ఆమె ఒంటరిగానే జీవించుచున్నదా? లేదు, అమెకు ఇద్దరు కుమారులైన బాలలు ఉన్నారు. కాని నిజముగా విచారకరమైనది ఏమిటో మీకు తెలుసా? ఆమె ఏది కూడ కొనలేకపోయింది. ఆమె వద్ద డబ్బు లేదు. ఆమె ఆహారాన్ని కూడ కొనలేకపోయింది! ఆమెను చూడటానికి ఒక మనుష్యుడు రావడము మరింత దారుణమైన విషయము. 'నీవు ధనాన్ని చెల్లించవలెను. నీవు ఇంకా నాకు ధనము ఋణ పడియున్నావు' అని ఆ మనుష్యుడు చెప్పాడు. కాని ఆమె ఏమి చెల్లించలేకపోయింది. అప్పుడు 'అయితే నేను నీ ఇద్దరు బాలులను తీసుకెళ్తాను. వారు నాకు సేవకులవుతారు' అని అతడు చెప్పాడు.

అయ్యో, ఎంతటి భయానకమైన పరిస్థితి! ఆమె కొంత కాలానికే ఇంటిలో ఒంటరిగా ఉండవలసి వస్తుంది. అక్కడ ఆమె ఉన్నది. ఆమె తన ఇంటిని విడిచిపెట్టింది. ఆమె ఎక్కడికి వెళ్ళుచున్నది? చూడండి. ఆమె ఎలీషా ఇంటికి వెళ్ళుచున్నది. ఆమె లోనికి వెళ్ళింది. ఎలీషా ఆమె పట్ల దయను చూపాడు. ఆమె చాలా విచారముగా ఉందని అతడు చూశాడు. తన సకల విచారమును గురించి ఆమె ఎలీషాతో చెప్పింది. అలా చెప్పడములో ఆమె తన దు:ఖాన్ని గురించి నిజముగా ప్రభువుతో చెబుతున్నట్లు. ఏలయనగా ఎలీషా ప్రభువు సేవకుడు. అది నిజమే. మనము ఎల్లప్పుడు



మన దు:ఖాన్ని ప్రభువుకు చెప్పాలి. ఎలీషా జాగ్రత్తగా వినుచున్నాడు. కాని నిశ్చయముగా ఎలీషా ఆమెకు సహాయము చేయలేడు. ఎలీషా ధనవంతుడేమి కాదు. అతడు ఆమెకు అధిక ధనాన్ని ఇవ్వలేడు. కాని దేవుడు ఆమెకు సహాయము చేయగలడు!

'నీ ఇంటిలో ఏమున్నది?' అని ఎలీషా స్త్రీని అడిగాడు. 'నాకు చిన్న పాత్రలో నూనె మాత్రమే ఉన్నది. ఇంకా ఏమి లేదు' అని చెప్పింది. 'నీవు ఏమి చేయవలెనో నీకు తెలుసా?' అని ఎలీషా అడిగాడు. 'నీ పొరుగువారి నుండి చిన్న, పెద్ద పాత్రలను ప్రోగు చేసుకొనుము. నీ వద్ద అనేక పాత్రలు ఉండేలా చూసుకొనుము. నీవు వాటిని నూనెతో నింపవలెను.'

చూడండి. ఆమె చాలా త్వరగా తన ఇంటికి నడుచుకొంటూ వెళ్ళుచున్నది. ఎలీషా చెప్పినట్లే ఆమె వెంటనే చేసింది. నిశ్చయముగా అది సాధ్యము కాదు? ఆ చిన్న, పెద్ద పాత్రలను నింపబడటానికి తగిన నూనె ఆమె వద్ద నిశ్చయముగా లేదు? లేదు. ఆమెకు అది కూడ అర్థము కావడము లేదు. కాని ఏలీషా చెప్పినది ఆమె చేస్తుంది. ఏలయనగా ఆమెతో నిజముగా ప్రభువే మాట్లాడుచున్నాడు. నీవు ఎల్లప్పుడు ప్రభువుకు లోబడవలెను.


కొంత సేపటి తరువాత ఇల్లంతా చిన్న, పెద్ద పాత్రలతో నిండిపోయింది. ఆమె తలుపును మూసింది. అప్పుడు ఆమె నూనె గల పాత్రను తీసుకొన్నది. ఆమె మొదటి పాత్రను నింపడము మొదలుపెట్టింది. తరువాత మరో పాత్ర. తరువాత మరో పాత్ర, మరో పాత్ర. ఆమె కుమ్మరిస్తూ, కుమ్మరిస్తూనే ఉన్నది. బాలులు ఆమెకు ఖాళీ పాత్రలను ఇస్తూనే ఉన్నారు. అయినా చిన్న పాత్ర ఖాళీ కాలేదు! ఇది ప్రభువు నుండి వచ్చిన అద్భుతము.

'పిల్లలారా, మరో పాత్రను నాకు దయచేసి అందజేయండి' అని తల్లి చెప్పింది. 'అమ్మా, చిన్న, పెద్ద పాత్రలన్ని నిండిపోయాయి' అని పిల్లలు చెప్పారు. ఇప్పుడు వారి వద్ద ఎంత నూనె ఉన్నది! అది చాలా ధనమంతా విలువైనది! ఆ ముగ్గురూ చాలా సంతోషముగా ఉన్నారు. వారి ఇంటిలో ప్రభువు ఎంతటి గొప్ప అద్భుతాన్ని చేసియున్నాడు! ఇప్పుడు ఆ తల్లి ఏమి చేయబోతున్నది? ఆమె బయటకు వెళ్ళి మార్గములో పరుగెత్తుకొంటూ వెళ్ళుచున్నది. అమె ఎక్కడికి వెళ్ళుచున్నది? ఆమె ఎలీషా వద్దకు వెళ్ళుచున్నది. గొప్ప అద్భుతాన్ని గురించి ఆమె ఎలీషాకు చెబుతుంది. ఇప్పుడు ఆ నూనె అంతటితో ఆమె ఏమి చేయవలెను?

'నీవు నూనెను మొత్తాన్ని అమ్మివేయవలెను. అప్పుడు నీకు చాలా డబ్బు వస్తుంది. దానితో నీవు భాకిపడిన వ్యక్తికి చెల్లించవలెను. మిగిలిన డబ్బును నీవు ఉంచుకోవచ్చు. నీవు దానిని అవసరమైన వస్తువులను, ఆహారాన్ని కొనుక్కోవడానికి వాడుకోవచ్చు' అని ఎలీషా చెప్పాడు. ఆ స్త్రీతో పాటు ఇద్దరు బాలలు కూడ ఎంతో సంతోషముగా ఉన్నారు. ఇప్పుడు వారు ఏ మాత్రము బీదవారు కాదు. వారి గురించి ప్రభువు ఎంత చక్కగా చూచుకొన్నాడు! వారు భయభక్తులతో ప్రభువుకు వందనాలు చెల్లించారు.

ఈ కథ నుండి మనము ఏమి నేర్చుకోగలమో మీకు తెలుసా? ప్రభువు నిజముగా అవసరమైన ప్రజలకు సహాయము చేయును. అవసరత ఎంత గొప్పదైనా సహాయము చేయడానికి ప్రభువు సమర్థుడై యున్నాడు!

'ఒకవేళ నీవు వేడుకొంటే నేను నీ ప్రతి అవసరతను తీరుస్తాను.' దానిని మీరు ఏ కీర్తనలో కనుగొంటారు?



33. షూనేములో ఎలీషా

ఎలీషా అనేక సుదీర్ఘమైన ప్రయాణాలు చేయుచున్నాడు. ప్రభువు గురించి అతడు దేశమంతటా ప్రజలకు చెబుతున్నాడు. ఆ సమయములో వారికి రైళ్ళు లేక కార్లు లేవు. ఎలీషా ప్రతి చోట నడుచుచున్నాడు.

ఒకసారి అతడు మరో సుదర్ఘమైన ప్రయాణము చేశాడు. ఈ ప్రయాణములో అతడు ఒక గ్రామం గుండా వెళ్ళుచున్నాడు. ఆ గ్రామము షూనేముగా పిలువబడినది. చూడండి. అనుకోకుండా ఒక ఇంటి తలుపులు తెరచుకొన్నాయి. ఒక స్త్రీ బయటకు వస్తుంది. 'అయ్యా, ఒకవేళ మీకు ఇష్టమైతే మీరు వచ్చి మాతో పాటు తినవచ్చు' అని ఆమె ఎలీషాతో చెప్పింది. ఈ స్త్రీ ఎంతగా దయను చూపింది! ఎలీషా ఆమెతో పాటు లోనికి వెళ్ళాడు. అలాగే ఆమె భర్త కూడ దయను చూపాడు. వారు కలిసి భోజనము చేశారు. భోజనము తరువాత ఎలీషా తన ప్రయాణములో ముందుకు సాగాడు. కాని మొదట అతడు వారికి కృతజ్ఞతను తెలియజేశాడు. 'మీరు షూనేములో ఉన్నప్పుడెల్లా వచ్చి మాతో ఎల్లప్పుడు భుజించవచ్చును' అని ఆ స్త్రీ ఎలీషాతో చెప్పింది. దాని విషయములో ఎలీషా ఎంతో సంతోషించాడు. అవును, షూనేము గుండా వెళ్ళుచున్న ప్రతిసారి ఎలీషా ఆగి వారితో భోజనము చేసేవాడు.

ఒక దినమున స్త్రీ తన భర్తను అడిగింది, 'ఎలీషా కొరకు పైన చిన్న గదిని చేద్దామా? ఏలీషా దేవుని సేవకుడని నేను గమనించాను. ఆ గదిలో ఒక బల్లను, కుర్చీని, దీపాన్ని, అలాగే మంచాన్ని ఉంచుదాము. అప్పుడు ఒకవేళ కావాలంటే ఎలీషా తన గదిలో విశ్రాంతి తీసుకొని నిద్రపోవచ్చు.'



ఆమె భర్త అంగీకరించాడు. ఇదే జరిగింది. పై మేడగదిలో చిన్న గది చేయబడింది. వారు బల్లను, కుర్చీని, దీపాన్ని, మంచాన్ని గదిలో ఉంచారు. ఒక దినమున వారిని దర్శించడానికి ఎలీషా మరల వచ్చాడు. ఆ స్త్రీ అతనికి చిన్న గదిని చూపింది. 'ఇది మీ గది. ఇక్కడ మీరు చక్కగా విశ్రాంతి తీసుకోవచ్చును. మీరు ఇక్కడ నిద్రపోవచ్చు' అని ఆమె చెప్పింది. ఎలీషా ఆశ్చర్యపోయాడు. ఎంత చక్కటి గది! అతడు ఎంతగానో సంతోషించాడు! అక్కడ అతడు తన చిన్న గదిలో ఉన్నాడు. అతడు ఒక్కడే అక్కడ కూర్చోలేదు. ఎలీషాకు ఒక సేవకుడు ఉన్నాడు. అతని పేరు గేహజీ. అతనికి సహాయము చేయడానికి గేహజీ అతనితో ఎల్లప్పుడు ఉండేవాడు.

గేహజీ, ఆ స్త్రీ వద్దకు వెళ్ళుము. ఆమెకు నేను ఏదైనా ఇవ్వాలని, లేక చేయాలని ఆశపడుచున్నాడు. ఆమె నా గురించి బాగా పట్టించుకొంటుంది. ఆమెకు ఏమి కావాలో నీవు వెళ్ళి అడుగవలెను. ఆమె పక్షముగా నేను రాజును ఏదైనా అడుగగలను' అని ఎలీషా చెప్పాడు.

ఆమెను అడుగడానికి గేహజీ వెళ్ళాడు. కాని ఆమెకు ఏది అక్కర లేదు. గేహజీ, ఆమెకు ఇవ్వడానికి నీవు ఏదైనా ఆలోచించగలవా?' అని ఎలీషా అడిగాడు.

గేహజీకి ఒకటి తెలుసు. 'వారికి పిల్లలు లేరు' అని అతడు చెప్పాడు.

గేహజీ, వెళ్ళి, ఆమెను వెంటనే పిలువుము' అని ఎలీషా చెప్పాడు. వెంటనే ఆ స్త్రీ చిన్న గదిలో నిలబడింది. 'స్త్రీ, ఒక సంవత్సరము లోపల నీకు కుమారుడు పుట్టును' అని ఎలీషా చెప్పాడు.

స్త్రీ తన తలను ఆడించింది. 'లేదు, అయ్యా, అది సాధ్యము కాదు. మేము ఇప్పటికే వృద్ధులమైనాము' అని ఆమె చెబుతుంది.

కాని ఒక సంవత్సరము తరువాత ఏమి జరిగింది? ఎలీషా ఆమెకు చెప్పినట్లుగానే ఖచ్చితముగా ఇంట్లో ఒక బాలుడు జన్మించాడు. దాని గురించి ఎవరు పట్టించుకొన్నారు? ప్రభువే. అది జరుగాలని ఎలీషా ప్రార్థించాడు. ఆ మనుష్యుడు, అతని భార్య ఎంతో సంతోషముగా ఉన్నారు! ప్రభువు వారికి ఎంత దయా మయునిగా ఉన్నాడు! అవును, స్త్రీ ఎలీషాను చక్కగా





చూచుకొన్నది. కాబట్టి ప్రభువు ఆమెను చూచుకొన్నాడు. నీవు ప్రభువును ప్రేమించునట్లు అడుగండి. అప్పుడు నీవు కూడ దేవుని బిడ్డలను, ఆయన సేవకులను ప్రేమించెదవు. ఆ స్త్రీ వలె నీవు కూడ వారిని గురించి పట్టించుకోవాలని ఆశపడుతావు.

34. మరణించిన బాలుడు తిరిగి జీవించుట

షూనేము స్త్రీ మీకు గుర్తున్నదా మరియు ఆమె ఎలీషాను ఎంత బాగా చూచుకొన్నదో గుర్తున్నదా? ప్రభువు ఆమెకు ఒక కుమారున్ని ఇవ్వడము గుర్తున్నదా? పిల్లవాడు పెరిగి పెద్దవాడైతుండగా అతనికి తండ్రి పొలములో ఆడుకోవడము ఇష్టము. తండ్రితో వెళ్ళవచ్చునా అని ఒక దినమున అతడు తల్లిని అడిగాడు. పొలములో తండ్రి సేవకులతో పని చేయుచున్నాడు. వారు గోధుమలను కోయుచున్నారు. అతడు వెళ్లవచ్చునని తల్లి చెప్పింది. బాలుడు తండ్రి పొలానికి వెళ్ళుచున్నాడు. తండ్రి, అతని సేవకులు అతనితో అక్కడ ఆనందించేవారు.

పొలములో వాతావరణము చాలా వేడిగా ఉన్నది. మనుష్యుల తలల మీద, అలాగే బాలుని తల మీద సుర్యుని కిరణాలు పడుతున్నాయి. అనుకోకుండా బాలుడు 'నా తల, నా తల!' అని దు:ఖకరమైన స్వరముతో అరుస్తున్నాడు. వెంటనే తండ్రి అతనికి వద్దకు వెళ్ళాడు. 'ఓ తండ్రి, నా తల ఎంతగానో బాధించుచున్నది.'

'అతనిని వెంటనే ఇంటికి తీసుకొని వెళ్ళండి' అని తండ్రి సేవకులలో ఒకనికి చెప్పాడు. ఆ సేవకుడు అతనిని మోసుకొని ఇంట్లో అతని తల్లి వద్దకు తీసుకొని వస్తాడు. అతడు బాధతో మూల్గడాన్ని విన్నప్పుడు తల్లి విభ్రాంతి చెందింది. అమె అతనిని తన ఒడిలోకి తీసుకొన్నది. ఆ నొప్పి మరింత దారుణముగా మారింది. అప్పుడు కొంత సేపటి తరువాత ఆ బాలుడు ఇక ఏమాత్రం ఊపిరి పీల్చుకోలేకపోయాడు. అతడు మరణించాడు! అది ఎంత భయానకము! తల్లి ఎంత దు:ఖముతో ఉన్నది! ఇప్పుడు ఆమె ఏమి చేయుచున్నది? ఆమె మరణించిన కుమారున్ని మేడ గదిలోని ఎలీషా గదికి మోసుకొని వచ్చింది. ఆమె అతనిని ఎలీషా మంచం మీద పండబెట్టింది. అప్పుడు ఆమె భర్తకు సందేశాన్ని పంపింది. 'వెంటనే ఒక గాడిదతో సేవకున్ని పంపండి. నేను ప్రవక్తయైన ఎలీషా వద్దకు వెళ్ళుచున్నాను' అని ఆమె చెప్పింది.

వెంటనే ఆమె ఎలీషా వద్దకు వెళ్ళడానికి త్రోవలో ఉన్నది. కొంత సేపటి తరువాత ఆమె దూరము నుండి ఎలీషాను చూచుచున్నది. ఆమె రావడాన్ని ఎలీషా చూచుచున్నాడు. 'చూడు, షూనేము నుండి మిత్రురాలైన స్త్రీ ఇక్కడికి వచ్చుచున్నది. వెళ్ళి సమస్తము ఆమెకు సవ్యముగా ఉన్నదా అని అడుగుము' అని అతడు తన సేవకుడైన గేహజీకి చెప్పాడు. తనకు చెప్పబడినట్లుగా గేహజీ చేశాడు. కాని భయంకరమైన వార్తను ఆమె అతనికి చెప్పదలచుకోలేదు.

కొద్ది సేపటికే ఆమె ఎలీషా వద్దకు వచ్చింది. ఆమె అతని ముందు వంగి మోకరించింది. ఆమెను అవతలికి నెట్టివేయాలని గేహజీ భావించాడు కాని 'లేదు. అలా చేయవద్దు. ఆమె చాలా దు:ఖముతో ఉందని నేను చూడగలను. ఏమి సంభవించినదో నాకు తెలియదు. ప్రభువు నాకు చెప్పలేదు' అని ఎలీషా చెప్పాడు. దు:ఖకరమైన స్వరముతో ఆ స్త్రీ జరిగిన కథను అతనికి వివరించడము మొదలుపెట్టింది. ఆమె కుమారుడు చనిపోయాడని ఎలీషా వింటున్నాడు. ఆమె ఎందుకు దు:ఖముతో ఉందో ఇప్పుడు అతనికి అర్థమైనది. గేహజీ, వెంటనే నా దండముతో ఇంటికి వెళ్ళుము. ఆ బాలుని ముఖము మీద నా దండమును ఉంచవలెను' అని ఎలీషా చెప్పాడు. వెంటనే గేహజీ వెళ్ళాడు కాని గేహజీతో ఆ స్త్రీ వెళ్ళలేదు. లేదు, ఆమె ఎలీషాతోనే ఉండాలని భావించినది. వారు గేహజీని వెంబడించారు. ఎలీషా తనకు చెప్పినట్లుగానే గేహజీ చేశాడు. అతడు బాలుని ముఖము మీద ఎలీషా దండాన్ని ఉంచాడు కాని ఏమి జరుగలేదు. గేహజీ ఎలీషా వద్దకు వెళ్ళి 'బాలుడు మరల తిరిగి బ్రదుకలేదు' అని చెప్పాడు.


వెంటనే వారు ఇంటికి వెళ్ళారు. వారు ఇంటిలోనికి వచ్చినప్పుడు ఎలీషా తన గదిలోకి వెళ్ళాడు. మృతుడైన బాలుడు మంచము మీద పండుకొని యున్నాడు. ఎలీషా తన మంచము ముందు చాలా భయభక్తులతో మోకరించాడు. అతడు దేవునికి ప్రార్థించాడు. ప్రభువు మాత్రమే సహాయము చేయగలడని అతనికి తెలుసు. ఆయన మృతులను కూడ తిరిగి బ్రతికింపజేయగలడు. అదే చేయమని ఎలీషా ప్రభువును అడుగుచున్నాడు. ఇప్పుడు ఎలీషా ఏమి చేయుచున్నాడు? అతడు బాలుని మీద పండుకొని తన నోటిని బాలుని నోటి మీద, తన



చేతులను బాలుని చేతుల మీద ఉంచాడు. ఆ తరువాత అతడు తన గదిలో పైకి కిందికి నడుస్తాడు. అప్పుడు అతడు అదే పని మరల చేస్తాడు. మరల అతడు బాలుని మీద పండుకొంటాడు. అప్పుడు బాలుడు తుమ్మడం మొదలుపెట్టాడు. అతడు ఏడుసార్లు తుమ్మాడు! అతడు నేత్రాలను తెరిచాడు. అతడు మరల బ్రతికాడు!

'అతని తల్లిని పిలువుము' అని ఎలీషా గేహజీతో చెప్పాడు. అక్కడ ఆమె ఉన్నది. ఆమె ఎలీషాను చూచుచున్నది. అది మరణించిన ఆమె కుమారుడేనా? అవును, అది నిజమే. అతడు బ్రతికాడు! ఎంత గొప్ప అద్భుతము!

'నీ బాలున్ని తీసుకో' అని ఎలీషా చెప్పాడు. ఆమె బాలున్ని తీసుకొంటుంది కాని ఎలీషా దేవుని సేవకుడు గనుక గౌరవముతో ఆమె అతని ముందు మొదట మోకరించింది. ఈ అద్భుతాన్ని చేసింది ప్రభువేనని ఆమెకు తెలుసు. అవును, ప్రభువు అంతటి శక్తుమంతుడు. ఆయన మృతులను కూడ మరల బ్రతికింపజేయగలడు. మనము ఇంకా బ్రతికి ఉన్నాము కాని ... మన హృదయము మరణించినదని బైబిలులో చెప్పబడింది. అనగా మన హృదయము పాపపూరితమని దాని అర్థము. అది ప్రభువును ప్రేమించదు. ఎవరు మన మృత హృదయాలను తిరిగి బ్రతికింపజేయగలరు? మీకు జవాబు తెలుసని నాకు తెలుసు! నీ హృదయాన్ని సజీవముగా చేయమని ప్రతి దినము ప్రభువును అడుగండి!



35. ఇంకా మరిన్ని ఆశీర్వాదములు

ఎలీషా మరల ప్రయాణము చేశాడు. అతడు ఒక పాఠశాల గల గిల్గాలును చేరుకొన్నాడు. లేదు, అది ఒక సాధారణమైన పాఠశాల కాదు. అది ప్రభువు సేవకుడైన ప్రవక్త కావాలని ఆశించే యవ్వనస్థులంతా ఈ పాఠశాలకు వెళుతారు. కాబట్టి వారు బైబిలును గురించి చాలా ఎక్కువగా నేర్చుకొనవలసి యున్నది.

కొంత సేపటి తరువాత భోజన సమయము వచ్చింది. కాని తినడానికి వారి వద్ద ఏమి లేదు. ఎందుకో మీకు తెలుసా? దేశములో కరువు ఉన్నది. తినడానికి ప్రజల వద్ద ఏమి లేదు. ఎలీషా, మనుష్యులు ఏమి తినబోతారు? ఆహారము కొరకు వారిలో ఒకడు పోలానికి వెళ్ళాడు. అవును, ఒక పొద నుండి వేలాడుచున్న కొన్ని పండ్లను అతడు చూశాడు. అవి అడవి పొట్లకాయలు. అవి చిన్న దోసకాయల వలె కనబడుచున్నాయి. మనము వాటిని తినవచ్చని అతడు భావించుచున్నాడు. అతడు కొన్నిటిని తీసుకొని పాఠశాలకు తిరిగి వెళ్ళుచున్నాడు. వారు ఫలాలను ముక్కలుగా చేసి వాటిని పెద్ద కుండలో ఉంచారు. వారు కుండను మంట మీద ఉంచారు. వెంటనే అది ఉడకడం ఆరంభమైనది. ఫలము మొత్తం మెత్తగా మారింది. కొంత సేపటి తరువాత వారు దానిని కుండలో నుండి బయటికి తీస్తారు. ప్రతి ఒక్కరికి పల్లెములో నుండి వెచ్చని మెత్తని ఫలము ఇవ్వబడింది. వారు తినడము ఆరంభించారు కాని దాని రుచి భయంకరముగా ఉన్నది! 'దైవజనుడా, కుండలో మరణము ఉన్నది!' అని వారు ఎలీషాతో చెప్పారు. ఎలీషా, ఈ ఆహారము విషపూరితమని దాని అర్థము. ఒకవేళ మనము దానిని తింటే మనకు జబ్బు వస్తుంది. అవును, మనము మరణించనూ వచ్చు. లేదు! మనము ఈ ఆహారాన్ని రుచించకూడదు.

'కొంత గోదుమ పిండిని ఇవ్వండి' అని ఎలీషా వారితో చెప్పాడు. వారు అతనికి కొంత గోధుమ పిండిని ఇచ్చారు. దానితో అతడు ఏమి చేయబోవుచున్నాడు? చూడండి, అతడు గోధుమ పిండిని కుండలో ఉంచాడు. అప్పుడు 'వెళ్ళి ఇప్పుడు ఆహారాన్ని పంచి పెట్టండి' అని చెప్పాడు. ఎలీషా చెప్పినట్లే వారు చేశారు. జాగ్రత్తగా వారు ఆహారపు రుచిని చూశారు. అది ఇక ఏమాత్రము భయంకరమైన రుచిగా లేదు. అది ఇక ఏమాత్రము విషపూరితముగా లేదు. అది ప్రశస్తమైన రుచిని కలిగియున్నది! వారు కడుపు నిండే వరకు తిన్నారు. ఇది ప్రభువు అద్భుతాలలో ఒక అద్భుతమని మీరు అర్థము చేసుకొనుచున్నారు.

ఒక దినమున ఒక మనుష్యుడు ఎలీషా వద్దకు వచ్చుచున్నాడు. చూడండి! అతని వద్ద ఆహారము ఉన్నది. అతని వద్ద బాపతు యవల పిండితో చేయబడిన యిరువది రొట్టెలు, క్రొత్త గోధుమ వెన్నులు ఉన్నాయి. ఆ యవల రొట్టెలు చిన్న రొట్టె ముక్కలుగా ఉన్నాయి. మనుష్యులంతా వాటిని తినవచ్చని ఎలీషా చెప్పాడు. కాని అక్కడ వంద మంది మనుష్యులు ఉన్నారు గనుక అది సాధ్యము కాదు. లేదు! అంత మంది మనుష్యులకు సరిపడిన రొట్టె అక్కడ లేదు. కాని 'అయినా ప్రతి ఒక్కరూ రొట్టెను తినవచ్చును. ప్రతి ఒక్కరూ తగినంత ఆహారాన్ని పొందుకొంటారని ప్రభువు చెప్పాడు. అక్కడ మిగిలిన రొట్టె కూడ ఉంటుంది' అని ఎలీషా చెప్పాడు.

వెంటనే మనుష్యులంతా తినడానికి కూర్చొన్నారు. వారు కావలసినంత తిన్నారు. అక్కడ మిగిలిపోయిన రొట్టె ఉన్నది! ప్రభువు శక్తిమంతుడు కాడా? కొంత సేపటి తరువాత ఎలీషా మరో ప్రవక్తల పాఠశాలలో ఉన్నాడు. అది ఏమిటో మీకు నిశ్చయముగా గుర్తుంటుంది. 'ఎలీషా, మేము నివసించుచున్న ఇల్లు చాలా చిన్నదిగా ఉన్నది. కలపను తేవడానికి మేము యొర్దానుకు వెళ్ళితే పర్వాలేదా? అప్పుడు మనకు పెద్ద ఇల్లును కట్టగలము' అని ఆ పాఠశాల మనుష్యులు ఎలీషాతో చెప్పారు. మీరు వెళ్ళవచ్చని ఎలీషా చెప్పాడు. 'మీరు మాతో కూడ వస్తారా?' అని వారు అడిగారు. 'అవును, నేను మీతో పాటు వస్తాను' అని ఎలీషా చెప్పాడు. వారు కలిసికట్టుగా యొర్దాను నది వద్దకు వెళ్ళారు. నది ప్రక్కనే అనేక చెట్లు, పొదలు పెరిగి యున్నాయి. గొడ్డళ్ళతో మనుష్యులు వాటిని నరకడం మొదలుపెట్టారు. చెట్లు నరికివేయబడ్డాయి. కొమ్మలు తొలగించబడ్డాయి. ఆ విధముగా వారు చక్కని కలుపను పొందారు. వారు వాటిని పెద్ద కుప్పగా చేశారు. వారు వాటితో కొన్ని ఇండ్లను చక్కగా నిర్మించగలరు!




కాని ఏమి జరిగింది? ఆ మనుష్యులలో ఒకడు నరుకుతూ, నరుకుతూ ఉన్నాడు కాని అనుకోకుండా ఆ గొడ్డలి తల భాగము చేతిలో నుండి ఊడిపడింది. అది నీళ్ళను ఎగచిమ్ముతూ యొర్ధాను నదిలో పడింది. ఆ పెద్ద ఇనుప భాగము నీళ్ళల్లోకి నేరుగా దిగిపోతుంది. ఇప్పుడు ఈ మనుష్యుని వద్ద గొడ్డలి ఏమాత్రము లేదు. ఎంతటి సిగ్గు! నిజానికి అతడు ఈ గొడ్డలిని మరో వ్యక్తి నుండి బదులు తీసుకొన్నాడు! ఏమి జరిగిందో అతడు ఎలీషాకు చెప్పాడు. 'అయ్యా, గొడ్డలి నా స్వంతము కాదు గనుక అది భయానకమని నేను భావించుచున్నాను. నేను దానిని మరొకరి నుండి బదులు తీసుకొన్నాను' అని అతడు చెప్పాడు.

'గొడ్డలి తల భాగము నీళ్ళల్లో ఎక్కడ పడింది? నాకు స్థలాన్ని చూపండి' అని ఎలీషా అతనిని అడిగాడు.

ఎక్కడ గొడ్డలి తల భాగము నీళ్ళల్లో పడిందో ఆ స్థలాన్ని మనుష్యుడు సూచించాడు. ఇప్పుడు ఎలీషా ఏమి చేయబోవుచున్నాడు? అతడు ఒక కొమ్మ నుండి చిన్న చెక్క ముక్కను నరికి దానిని నీళ్ళల్లోని ఆ స్థలము వైపు విసిరివేశాడు. చూడండి! గొడ్డలి తల భాగము పైకి వచ్చి నీళ్ళ మీద తేలియాడుతున్నది. అదొక అద్భుతము. ఏలయనగా ఇనుముతో చేయబడిన వస్తులు ఎన్నడూ నీళ్ళ మీద తేలియాడవు.

'నీవు దానిని పట్టుకో' అని ఎలీషా చెప్పాడు. వెంటనే గొడ్డలి తల భాగము పిడిలోనికి వచ్చింది. ఏ విధముగా ప్రభువు సహాయము చేయునో మీరు చూడగలరా? ఆయన ఎంతో శక్తిమంతుడు గనుక ఆయన సహాయము చేయగలడు. ఆయన ఎంతో దయాళుడు గనుక ఆయన సహాయము చేయాలని ఆశపడుచున్నాడు. లేదు, అది ఎలీషా చేసిన కార్యము కాదు. అది ప్రభువు చేసిన కార్యము! అవి అన్నియు ప్రభువు నుండి వచ్చిన ఆశీర్వాదాలు.

మనకు కూడ ప్రభువు నుండి అనేక ఆశీర్వాదాలు ఇవ్వబడ్డాయి. ఎందుకు ప్రభువు అది చేయునో మీకు తెలుసా? 'చూడండి, నేను మీ పట్ల ఎంతటి దయాళునిగా ఉన్నాను. నేను మిమ్మును ప్రతి దినము మరల పట్టించుకొనుచున్నాను. కాబట్టి నా మాట వినండి. మారుమనస్సు పొంది నా వైపు తిరుగండి' అని ప్రభువు మనతో చెబుతున్నట్లుగా ఉన్నది.



36. ప్రభువు తన సేవకుడిని సురక్షితముగా ఉంచుట

ఒక పరాయి దేశములో బలమైన రాజు జీవించుచున్నాడు. అతని పేరు బెన్హదదు. అతడు దుష్టుడైన రాజు. ఏమి చేయాలని అతని సేవకులకు ఆజ్ఞ ఇవ్వబడిందో మీకు తెలుసా? వారు ఎలీషా దేశమైన ఇశ్రాయేలుకు వెళ్ళవలెను. వారు ప్రతి ఒక్కటి అపహరించి ప్రజలను చంపవలెను. ఎంతటి భయానకము!

చూడండి! వారు అక్కడికి వెళ్ళుచున్నారు. వారు ఇశ్రాయేలును చేరుకొన్నారు కాని అది ఏమిటి? వారు ఇశ్రాయేలు దేశానికి చెందిన చాలా మంది సైనికులను చూస్తున్నారు. వారు బెన్హదదు సైనికులకు విరోధముగా పోరాడారు. వారు గెలిచారు. బెన్హదదు సైనికులు పారిపోవలసి వచ్చింది. శత్రువు యుద్ధములో ఓడిపోయాడు. వారు దాని గురించి బెన్హదదు రాజుకు చెప్పారు. 'మరల వెళ్ళండి. కాని మరో చోటుకు వెళ్ళండి' అని బెన్హదదు చెప్పాడు. వారికి చెప్పబడినట్లే చేశారు కాని వారు అక్కడికి చేరుకొన్నప్పుడు మరల అక్కడ పెద్ద సైన్యాన్ని కనుగొన్నారు! అది ఎలా సాధ్యమైతున్నది? ఆ స్థలానికి రాబోతున్నట్లుగా వారికి నిశ్చయముగా తెలియదు గదా? లేక వారికి తెలుసా? వారు ఇశ్రాయేలులో మరో చోటుపై దాడి చేయడానికి మరల ప్రయత్నించారు. బెన్హదదు సైనికులు మరల వెళ్ళుచున్నారు. మరల వారి కొరకు ఇశ్రాయేలు సైనికులు వేచియున్నారు! ఎక్కడ బెన్హదదు సైనికులు దాడి చేయుచున్నారో వారికెలా తెలియును? ఎవరైనా సైన్యపు ప్రణాళికలను వారికి చెబుతున్నారా? బెన్హదదు రాజుకు చాలా కోపమేసింది. అతడు సైన్యాధిపతులను పిలిచాడు. 'ప్రతిసారి మీలో ఎవరు రహస్య పథకాలను లీకు చేయుచున్నారు? మనము ఏ స్థలానికి వెళ్ళి దాడి చేయుచున్నామో ఇశ్రాయేలు సైన్యానికి ఎవరు చెబుతూ వస్తున్నారు?' అని అతడు అడిగాడు.

కాని సైన్యాధిపతులు బెన్హదదుకు మంచి సేవకులైయున్నారు. లేదు! వారు ద్రోహులు కాదు. అనుకోకుండా ఆ సైన్యాధిపతులలో ఒకరు ఇలా చెప్పాడు, 'అది ఎవరు చేయుచున్నారో నాకు తెలుసు రాజా! ఇశ్రాయేలు దేశములో ఒక ప్రవక్త నివసించుచున్నాడు. అతని పేరు ఎలీషా. అతనికి మన పథకాలన్ని తెలుసు. మనము సైన్యాన్ని ఎక్కడికి పంపుచున్నామో ప్రతిసారి అతనికి తెలుస్తుంది. అప్పుడు అతడు ఇశ్రాయేలు సైన్యానికి చెబుతాడు. ఆ సైనికులు ఆ స్థలానికి వెళుతున్నారు.' అది నిజమేనా? అవును, ప్రతిసారి ప్రభువు ఎలీషాకు చెబుతున్నాడు. ఆ విధముగా దాని గురించి ఎలీషాకు తెలుసు. 'మనము ఎలీషాను పట్టుకొందాము. అతడు ఎక్కడ నివసించుచున్నాడు?' అని బెన్హదదు అడిగాడు. వెంటనే వారు కొనుగొన్నారు. ఎలీషా దోతాను అని పిలువబడే చిన్న పట్టణములో నివసించుచున్నాడు. అక్కడికి చాలా మంది బలమైన సైనికులు గుర్రాలు లాగే రథాలతో వెళ్ళారు. అంత పెద్ద సైన్యము! వారు దోతానును చేరుకొన్నప్పుడు రాత్రి వేళాయెను. ప్రతి ఒక్కరూ నిద్రించుచున్నారు. అలాగే ఎలీషా కూడ నిద్రించుచున్నాడు. అనగా సైనికులు చేరుకొన్నప్పుడు అతడు తప్పించుకోలేడని దాని అర్థము.

సైనికులు రథాలను, గుర్రాలను వాడి దోతాను చుట్టూ వలయము వలె చుట్టుముట్టారు. పట్టణము నుండి ఎవరూ తప్పించుకోలేరు. ఎప్పుడు తెల్లావారును? అప్పుడు వారు ఎలీషాను పట్టుకొంటారు. అతడు వలలో చిక్కుకొన్నాడు. తెల్లవారుచున్నది. ఎలీషా మేల్కొన్నాడు. అలాగే అతని సేవకుడు కూడ మేల్కొన్నాడు. సేవకుడు ఇంటి నుండి బయటకొచ్చాడు. అతడు చూస్తూ, చూస్తూ ఉన్నాడు. అయ్యో ఎంతటి భయానకం! పట్టణము చుట్టున్న సైనికులను, రథాలను, గుర్రాలను అతడు చూచుచున్నాడు. ఎంతటి విభ్రాంతి! వెంటనే అతడు ఎలీషా వద్దకు వెళ్ళాడు. తానేమి చూశాడో అతడు ఎలీషాకు చెప్పాడు. 'అయ్యో, ఎలీషా, ఇప్పుడు మనమేమి చేయాలి?' అని అతడు చెప్పాడు. అతడు చాలా భయపడ్డాడు.

మరి ఎలీషా? అతడు కూడ భయపడ్డాడా? లేదు! ఎంత మాత్రము భయపడలేదు. 'భయపడవద్దు. ఏలయనగా శత్రువు కంటే బలవంతులైన మన మిత్రులు గొప్ప సంఖ్యలో ఉన్నారు' అని ఎలీషా తన సేవకునితో చెప్పాడు. ఈ యవ్వనస్థునికి అతని మాట నిజముగా అర్థము కాలేదు. తమకు సహాయము చేయగల మిత్రులెవరిని అతడు చూడలేదు. అతడు శత్రువును మాత్రమే చూడగలడు.

ఎలీషా ప్రభువుకు ప్రార్థించుచున్నాడు. 'ప్రభువా,



ఈ యవ్వనస్థుని నేత్రాలను తెరువరా?' అని అతడు భయభక్తులతో ప్రార్థించుచున్నాడు. అప్పుడు... చూడండి! అతడు ఈ పెద్ద సైన్యాన్ని చూడగలడు. అనేక అగ్ని రథములు మరియు గుఱ్ఱములతో నున్న మరొక సైన్యము. మరియు ఈ సైనికులు ఎవరు? ఈ సైనికులు పరలోకము నుండి పంపబడిన దేవునిదూతలు! అవును. అది ప్రభువు చేత పంపబడిన పరలోకపు సైన్యము. ఆ సైన్యము కూడ ఎలీషా చుట్టూ ఎలీషాకు, శత్రువులకు మధ్యలో ఉన్నది. ఇప్పుడు శత్రువులు అతనికి హాని చేయలేరు. ఆ విధముగా ప్రభువు తన సేవకులను కాపాడుతాడు! ఎలీషా సేవకుడు ఏమాత్రము భయపడటము లేదు. ఇప్పుడు తమ బలమైన మిత్రులు ఎవరో అతనికి తెలిసింది.

దేవుని బిడ్డలు ఎంతటి ధన్యులు! ప్రభువు వారిని అన్ని వేళలా చూచుకొనును. అవును, నీవు దేవుని బిడ్డవైనప్పుడు సమస్తమును చక్కగా ఎల్లప్పుడు ఉండును. నీవు చనిపోయినప్పుడు కూడ. కాబట్టి 'ప్రభువా, నేను కూడ నీ బిడ్డగా ఉండవచ్చునా?' అని ప్రతి దినము అడుగండి.


37. చిట్టచివరికి రక్షించబడెను

ఏ విధముగా ప్రభువు ఎలీషాను భద్రముగా ఉంచాడో మీకు గుర్తున్నదా? శత్రువు సైన్యము పెద్దదిగాను, బలముగాను ఉండెను కాని దూతల సైన్యము మరింత బలముగా ఉండెను. శత్రువు దూతలను చూడలేడు. ఎలీషా, అతని సేవకుడు మాత్రమే వారిని చూడగలరు.

చూడండి! ఇక్కడ శత్రువు వచ్చుచున్నాడు. వారు ఎలీషా కొరకు చూచుచున్నారు. వారు అతన్ని బంధించి తమతో పాటు తీసుకెళ్ళాలని భావించారు. ఇప్పుడు ఎలీషా ఏమి చేయుచున్నాడు? అతడు నేరుగా వారి వద్దకు నడుచుకొంటూ వెళ్ళుచున్నాడు! అతడు సైనికులతో ఇలా చెప్పాడు, 'మీరు తప్పుడు త్రోవలో వెళ్ళుచున్నారు. మీరు తప్పుడు పట్టణానికి వచ్చియున్నారు. మీరు మరో పట్టణానికి వెళ్ళాలి. మీరు ఎదురుచూచుచున్న ఆ మనుష్యుడు ఆ పట్టణములో ఉండును. నేను మీకు మార్గమును చూపనా? నాతో రండి. నేను మీకు ముందుగా నడుస్తాను.'

సైనికులు ఎలీషా మాటలను నమ్మారు. కాని వారు నిశ్చయముగా సరియైన పట్టణములో లేరా? ఇక్కడే ఎలీషా నివసించుచున్నాడు. వారికి అది తెలుసు. వారికి తెలియదా? అవును, వారికి తెలుసు కాని ఇప్పుడు ఎంత మాత్రము కాదు. ఎలీషా తమతో మాట్లాడటాన్ని వారు చూడటము లేదు. వారు అతనిని ఇక ఏమాత్రమును గుర్తించడము లేదు. అతడు ఎలీషా అని వారికి తెలియదు. అది ఎలా సాధ్యమైనది? ప్రభువు దానిని సాధ్యము చేశాడు. దాని కొరకే ఎలీషా ప్రార్థించాడు. వారు ఎక్కడ ఉన్నారో కూడ వారికి ఎంత మాత్రము తెలియడము లేదు. ఎలీషా వారిని ఎక్కడికి తీసుకొని వెళ్ళుచున్నాడో వారికి తెలియదు. వారు అతనిని వెంబడిస్తున్నారు. ఎలీషా శత్రువులతో ఎక్కడికి వెళ్ళుచున్నాడు? చూడండి. అతడు సమరయకు వెళ్ళుచున్నాడు. అది ఆ దేశానికి ప్రధాన రాజధాని. అక్కడే రాజు, అతని సైనికులంతా నివసించుచున్నారు. ఇప్పుడు సైనికులు శత్రువులందరిని పట్టుకొని చంపగలరు. శత్రువు వలలోకి చిక్కుకొన్నాడు. ఎలీషా అది జరిగేలా చూసుకొన్నాడు.


వినండి, ఎలీషా దేవునికి మరల ప్రార్థించుచున్నాడు. 'ప్రభువా, ఇప్పుడు ఈ శత్రువులు ఎక్కడ ఉన్నారో



చూచునట్లు మీరు చేయరా?' అని అతడు ప్రార్థించాడు. శత్రువుకు చూపు రావడము ఎంతటి విభ్రాంతి! తాము చిక్కులోకి నడుచుకొంటూ వచ్చామని వారు తెలుసుకొన్నారు. వారు సమరయ పట్టణములో పట్టుబడ్డారు. మీరు అర్థము చేసుకొన్నట్లుగా రాజు ఇప్పుడు చాలా సంతోషముగా ఉన్నాడు. అతని శత్రువులంతా పట్టుబడ్డారు! 'నేను వారినందరిని చంపనా?' అని రాజు ఎలీషాను అడుగుచున్నాడు. ఎలీషా తలను ఊపాడు. 'లేదు, రాజా! వారిలో ఎవరూ చంపబడకూడదు. మీరు ఏమి చేయాలో మీకు తెలుసా? వారికి రొట్టెను, నీళ్ళను ఇవ్వండి. వారు తిని, త్రాగెదరు. తరువాత వారు తిరిగి ఇంటికి వెళ్ళేలా వారిని అనుమతించాలి' అని ఎలీషా చెప్పాడు.

రాజు దానిని ఆశించలేదు కాని ఎలీషా దేవుని సేవకుడు గనుక అతడు ఎలీషా చెప్పినది చేశాడు. చిట్టచివరికి శత్రువును పట్టుకొన్నది రాజు లేక అతని సైనికులు కాదు. ఎలీషా పట్టుకొన్నాడు. ప్రభువు దానిని చేసియున్నాడు. ప్రభువు శత్రువుకు ఎంతటి దయామయునిగా ఉన్నాడు. వారు చంపబడలేదు. వారు సజీవముగా ఉండగలరు. వారంతా తిని, త్రాగవచ్చును. వారు తగినంత తిన్న తరువాత వెళ్ళిపోవచ్చును. వారు తమ స్వంత దేశానికి, తమ స్వంత ఇంటికి తిరిగి వెళ్ళిపోవచ్చును. వారు ఎన్నడూ దానిని ఆశించలేదు!

చెడు ప్రజలకు కూడ ప్రభువు ఎంతటి దయామయునిగా ఉన్నాడు. మీరు అది భావించడము లేదా? అవును. ప్రభువు మనకు కూడ అలాగే దయామయునిగా ఉన్నాడు. మనము నిశ్చయముగా ఈ శత్రువుల కంటే ఉత్తములమేమి కాదు. మనకు కూడ పాప హృదయము ఉన్నది. మనము కూడ దేవుని శత్రువులం. కాని ప్రభువు మనలను సజీవులనుగా ఉంచాడు. తినడానికి, త్రాగడానికి ఆయన మనకు ఆహారాన్ని ఇచ్చుచున్నాడు. అవును, ఆయన శత్రువులను మిత్రులనుగా మార్చడానికి సమర్థుడు. దేవుని శత్రువులు దేవుని మిత్రులుగా మారగలరు. దేవుని బిడ్డలుగా కూడ మారగలరు. ఆ విధముగా ప్రభువు దయామయుడై యున్నాడు. అలాగే మీకు ప్రతి దినము అలా చేయునట్లు ఆయనను అడగండి.



38. గొప్ప అవసరతలో

సమరయ పట్టణములో చాలా గొప్ప అవసరత ఉన్నది. చాలా చాలా గొప్ప అవనరత ఉన్నది. ప్రజలందరూ ఆకలితో ఉన్నారు. ఎవరి ఇంట్లోనూ ఆహారము లేదు. అలా చాలా కాలము పాటు సాగింది. అనేక మంది ప్రజలు చనిపోయారు.

ఎందుకలా? శత్రువు తిరిగి వచ్చాడు. పట్టణము చుట్టూ ప్రతి చోట మీరు సైనికులను చూడగలరు. వారు పట్టణాన్ని చుట్టిముట్టారు. ఇప్పుడు ప్రజలు పట్టణము బయటికి లేక లోపలికి వెళ్ళలేరు. గనుక వారు ఆహారాన్ని పొందుకోలేరు. పట్టణములో ఉన్న ఆహారమంతా అయిపోయింది. ఏ విధముగా చెడు విషయాలు జరిగాయో మీకు తెలుసా? నేను మీకు చెప్పడానికి సాహసిస్తున్నాను. ఇద్దరు స్త్రీలలో ప్రతి ఒక్కరికి బాలుడైన శిశువు ఉన్నాడు. 'ఈనాడు నా బిడ్డను చంపి తిందామా? రేపటి నాడు మనము నీ బిడ్డను తిందాము' అని ఒక స్త్రీ మరో స్త్రీతో చెబుతున్నది. అదే జరిగింది. ఒక స్త్రీ కుమారుడు చంపబడి తినబడ్డాడు. అది చాలా భయానకము కాదా? మరునాడు? 'ఇప్పుడు మనము నీ బిడ్డను చంపి తిందాము' అని ఆమె మరో స్త్రీతో చెబుతున్నది. కాని ఆ స్త్రీకి అలా చేయడము ఇష్టము లేదు. ఆమె తన కుమారున్ని దాచిపెడుతుంది. ఆ మొదటి స్త్రీకి ఎంతగా కోపమేసింది! ఆమె రాజు వద్దకు వెళ్ళి చెప్పింది. దాని గురించి రాజు విన్నప్పుడు అతడు చాలా విభ్రాంతి చెందాడు. అతనికి కూడ చాలా కోపమేసింది. ఎవరి పట్ల కోపమేసింది? ప్రభువు పట్ల!

'ప్రభువు మనకు సహాయము చేయదలచుకోలేదు' అని అతడు చెబుతున్నాడు. అతడేమి మరచిపోయాడో మీకు గుర్తున్నదా? ప్రజలు ఎంతో భయానకముగా పాపము చేసియున్నారు గనుక కరువు దేవుని శిక్షయై యున్నది. అలాగే భయానకమైనది ఏమిటో మీకు తెలుసా? రాజు భయభక్తులతో దేవునికి ప్రార్థించడము లేదు. తాను, ప్రజలందరము దేవుని శిక్షకు పాత్రులమని అతడు నిజముగా ప్రభువుకు చెప్పవలెను. తమకు సహాయము చేయమని అతడు భయభక్తులతో దీనముగా ప్రభువును అడుగవలెను. అప్పుడు ప్రభువు నిశ్చయముగా వారికి సహాయము చేయును. కాని రాజు అలా చేయలేదు. అతడు అలా చేయదలచుకోలేదు. అతడు ఏమి చెబుతున్నాడో మీకు తెలుసా? 'నేను ఎలీషాను చంపదలచుకొన్నాను.' అతడు అలా ఎందుకు చేయాలని భావించాడు? ఎలీషా ఏమి చేశాడు? ఏలీషా ఏమి చేయలేదు. ప్రభువునకు విరోధముగా వారు పాపము చేయకూడదని మాత్రమే అతడు ప్రజలకు చెప్పాడు. ఏలీషా దేవుని సేవకుడు గనుక అలా చెప్పమని ప్రభువు అతనికి చెప్పియున్నాడు. లేకపోతే ప్రభువు వారిని శిక్షించునని కూడ అతడు చెప్పవలసి వచ్చింది. ప్రజలు వినదలచుకోలేదు గనుక ఇప్పుడు వారి వద్దకు కరువు అనే శిక్ష వచ్చింది.

ఎలీషా ఇంటి వద్దనే ఉన్నాడు. అతనితో పాటు కొంత మంది ఇతర మనుష్యులు కూడ ఉన్నారు. 'నన్ను చంపడానికి రాజు సైనికున్ని పంపియున్నాడు. అలాగే రాజే స్వయముగా వచ్చుచున్నాడు' అని అనుకోకుండా ఎలీషా చెప్పాడు. అది ఎలీషాకు ఎలా తెలుసు? ప్రభువు అతనికి చెప్పాడు. 'సైనికుడు వచ్చినప్పుడు అతనిని లోనికి రానివ్వవద్దు' అని ఎలీషా చెప్పాడు. ద్వారము తెరిచే యున్నది. అవును, సైనికుడు చేరుకొన్నాడు. అతడు లోనికి రాకుండునట్లు మనుష్యులు చూచుకొన్నారు. అతడు ఎలీషాకు ఏమి చేయలేడు. చూడండి, ఇక్కడ రాజే స్వయముగా కొంత మంది సైనికులతో వచ్చాడు. 'ఎంతటి భయానకమైన కరువును ప్రభువు మాకు పంపియున్నాడు! ప్రభువు మాకు సహాయము చేయదలచుకోలేదు' అని అతడు కోపముతో ఎలీషాకు చెప్పాడు. కాని 'అవును, రాజా, ప్రభువు సహాయము చేయాలని ఆశపడుచున్నాడు. రేపటి దినమున పట్టణములో ప్రజలందరికి సమృద్ధియైన ఆహారము ఉంటుంది. ప్రభువు దానిని చూచుకొనును' అని ఎలీషా చెప్పాడు.

అనుకోకుండా ఒకడు పరిహాసమాడే విధానములో నవ్వడము మొదలుపెట్టాడు. అతడు ఎవరు? అతడు

రాజుకు చాలా ప్రాముఖ్యుడైన సైన్యాధిపతి. రేపటి దినమున ప్రతి ఒక్కరికి ఆహారము ఉండునా? అయితే ప్రభువు పరలోకములో కొన్ని కిటికీలను చేయడము మంచిది. అప్పుడు ఆహారము నేరుగా క్రింద పడుతుంది' అని అతడు పరిహాసమాడుతూ చెప్పాడు.

ఎలీషా అతని పరిహాసపు మాటలను విన్నాడు. 'నీవు దానిని రేపటి దినము చూచెదవు. కాని నీవు దానిని తినవు' అని అతడు సైన్యాధిపతితో చెప్పాడు. పాపము ఎంతగా భయంకరమైనదో మీరు ఈ కథ నుండి గ్రహించగలరు. పాపము మూలంగా లోకములో కరువు, బాధ, జబ్బు, దు:ఖము ఉన్నది. దీని విషయములో మనము ఎన్నడూ ప్రభువును నిందించవద్దు. మన పాపములను నిజాయితీగా ప్రభువుకు చెప్పి 'ప్రభువా, నీవు నా సకల పాపములను క్షమిస్తావా?' అని అడుగవలెను.



39. ప్రభువు సహాయము చేయును

అది సాయంకాలము. సూర్యుడు అస్తమించుచున్నాడు. చీకటి కావడము మొదలైనది. కాని నీవు నిశితముగా పరిశీలించితే పట్టణమునకు బయట కదలికను చూడగలవు. అవును, కొంత మంది ప్రజలు ఉన్నారు. నలుగురు మనుష్యులు. వారేమి చేయుచున్నారు? వారు పట్టణములోని తమ ఇంటికి ఎందుకు వెళ్ళడము లేదు? వారు పట్టణములోనికి అనుమతించబడుట లేదు. వారు కుష్టురోగులు. కుష్ట రోగము భయంకరమైన రోగమని మీకు నిశ్చయముగా గుర్తుండవచ్చును. శరీరము ఘోరమైన పుండ్లతో కప్పబడి ఉంటుంది. అది మరింత దారుణముగా మారును. కొంత కాలము తరువాత కుష్ట రోగి మరణిస్తాడు. లేదు, వారు పట్టణములోనికి రావడానికి అనుమతించబడలేదు. ఏలయనగా ఇతరులకు కూడ ఆ రోగము సోకవచ్చును.

ఈ కుష్ట రోగులు కూడ ఆకలితో అలమటించుచున్నారు. త్వరలోనే వారు ఆకలితో మరణించెదరు. కాబట్టి 'మనము శత్రువుల శిబిరానికి వెళ్ళెదమా? వారు మనకు కొంత ఆహారాన్ని ఇవ్వవచ్చును. లేక వారు మనలను చంపవచ్చును. కాని ఒకవేళ మనము ప్రయత్నించకపోతే



మనము ఆకలితో కూడ చనిపోయెదము' అని వారు ఒకరితో మరొకరు చెప్పుకొనుచున్నారు.

అక్కడ వారు శత్రువుల శిబిరానికి వెళ్ళుచున్నారు. సైనికులు నిద్రించే గుడారాలకు వచ్చారు. ఎంత విచిత్రము! గుడారాల చుట్టూ చాలా ప్రశాంతముగా ఉన్నది! వారికి ఎవరూ కనబడలేదు. వారు మరింత దగ్గరిగా వచ్చారు. జాగ్రత్తగా వారు గుడారములలోకి తొంగి చూశారు. ఎవరూ కనిపించడము లేదు. సైనికులంతా వెళ్ళిపోయారు. వారు సమస్తాన్ని వెనుకే వదిలేశారు. ఏమి జరిగింది? ఆ నలుగురు కుష్ట రోగులకు అర్థము కాలేదు!


ఏమి జరిగినదో మీకు తెలుసా? అనుకోకుండా సైనికులు చాలా భయపడ్డారు. దూరము నుండి వారు పెద్ద శబ్ధాన్ని విన్నారు. పెద్ద సైన్యము త్రోవలో వస్తున్నట్లుగా అనేక గుర్రాలు, రథాల శబ్ధము. సైన్యము రావడము లేదు కాని వారు అలాంటి శబ్ధాన్ని వినేలా ప్రభువు చేశాడు. అప్పుడు ఏమైనది? వారంతా పారిపోయారు. వారు ప్రతి ఒక్కటి వెనుకే వదిలేశారు. గుర్రాలు, గాడిదలను కూడ వెనుకే వదిలేశారు. వారు వాటిని కూడ తీసుకొని పోలేదు. వారు అంతగా భయపడిపోయారు. అంత త్వరగా వారు పారిపోయారు.

ఈ కుష్ట రోగులు ఏమి చేయుచున్నారో చూడండి. వారు గుడారాలలో రుచికరమైన ఆహారాన్ని కనుగొన్నారు. వారి కడుపు నిండే వరకు తినుచూనే ఉన్నారు. ఎంత ప్రశస్తమైన ఆహారము! కాని అప్పుడు? 'మన గురించి మాత్రమే మనము ఆలోచించుకోవద్దు. పట్టణములోని ప్రజలు చాలా ఆకలితో ఉన్నారు. మనము వెళ్ళి ఇక్కడ చాలా ఆహారము ఉందని వారికి చెబుదాము' అని వారు ఒకరితో మరొకరు చెప్పుకొన్నారు. వారు తిరిగి పట్టణానికి వచ్చారు. వారు ప్రజలకు ప్రతి ఒక్కటి చెప్పారు. దాని గురించి రాజు కూడ విన్నాడు. 'నేను దానిని నమ్మలేకపోతున్నాను. శత్రువు ఏదో చోట తనకు తాను దాగి యుండవచ్చు. మనము వారి గుడారాలకు వెళ్ళినప్పుడు వారు మనలను పట్టుకొని చంపుతారు. నిశ్చయముగా వారు మనలను చిక్కించుకోవడానికి ప్రయత్నించుచున్నారు' అని అతడు చెప్పాడు.


'రాజా, ఒకవేళ అది నిజంగా వాస్తవమో కాదో తెలుసుకోవడానికి మొదట కొంత మంది మనుష్యులను వెళ్ళనివ్వండి' అని సేవకులలో ఒకడు చెప్పాడు. అదే జరిగింది. అవును, అది నిజముగా వాస్తవమై యున్నది. శత్రువులంతా వెళ్ళిపోయారు! చూడండి, ఇప్పుడు ప్రజలు పట్టణ గుమ్మాల నుండి బయటకు పరుగెత్తడం ఆరంభించారు. ఆహారాన్ని పొందడానికి వారు శత్రువు గుడారాలకు వెళ్ళాలని భావించారు. ప్రజలు ఒకరినొకరు ఏ విధముగా నెట్టుకొనుచున్నారు! వారంతా చాలా ఆకలితో ఉన్నారు. వారంతా ఒకే సమయములో గుమ్మము ద్వారా వెళ్ళాలని భావించారు. వారు ఎంత గట్టిగా నెట్టుకొన్నారంటే ఎవరో పడిపోయారు. అతడు ఏమాత్రం లేవలేకపోయాడు. ప్రజలంతా అతని మీద నుండి నడుచుకొంటూ వెళ్ళారు. అతడు చనిపోయేంతగా త్రొక్కబడ్డాడు! ఎంతటి భయానకము! ఆ మనుష్యుడు ఎవరు? అతడు నిన్నటి దినమున ప్రభువును పరిహసించిన సైన్యాధిపతి. ఇప్పుడు శిక్ష వచ్చి యున్నది. ఇది ప్రభువు శిక్ష. 'నీవు దానిని చూచెదవు కాని నీవు దానిని తినకుండెదవు' అని ఎలీషా అతనితో చెప్పి యున్నాడు.

అవును, ప్రభువు చెప్పేది ప్రతి ఒక్కటి జరుగును. మనము దానిని గుర్తించుకోవలెను. ప్రభువు ఈ పాపులైన ప్రజల పట్ల ఎంత దయాళునిగా ఉన్నాడు. వారు ఆకలితో మరణించనక్కర లేదు. మీకు తెలుసా ఎందుకో? వారు మారుమనసు పొంది తన వైపు తిరుగడానికి ప్రభువు వారికి సమయానివ్వాలని భావించాడు. అలాగే ప్రభువు మనకు కూడ సమయాన్ని ఇచ్చుచున్నాడు. ప్రభువును వెదకడానికి మనము ఆ సమయాన్ని వాడుదాము.

40. ఎలీషా మరణించుట



ఎలీషా బాగా వృద్ధుడైనాడు. అతడు బాగా అనారోగ్యముతో ఉన్నాడు. అతడు ఎక్కువ కాలము జీవించడు. ఎలీషా కొద్ది కాలానికే మరణించును. ఎవరో అతనిని దర్శించడానికి వచ్చుచున్నారు. అతడు ఎలీషా ఇంటిలోనికి వెళ్ళుచున్నాడు. అతడు యెహోయాషు రాజు. మంచము మీద పండుకొన్న ఎలీషాను చూచినప్పుడు రాజు కండ్ల వెంట కన్నీళ్ళు వచ్చాయి. అతడు ఎలీషా లేకుండా ఏది చేయలేడు. 'నా తండ్రి, నా తండ్రీ, ఇశ్రాయేలు వారికి రథమును



రౌతులును నీవే' అని అతడు చెప్పాడు. అనగా ఎలీషా, నీవు ఒక బలమైన గ్రురాల, రథముల సైన్యము కంటే ఎక్కువ విలువైన వాడవని దాని అర్థము. యుద్ధము జరిగినప్పుడు ఎలీషా వారితో ఉన్నప్పుడెల్లా ప్రభువు వారికి ఎల్లప్పుడూ సహాయము చేశాడని మీకు గుర్తున్నదని నేను నమ్ముచున్నాను. ఏలయనగా ఎలీషా దేవుని సేవకుడు.

ఎలీషా రాజు వైపు అలసిపోయిన వృద్ధ కండ్లతో చూసి 'కిటికిని తెరువుము' అని చెప్పాడు. రాజు కిటికిని తెరిచాడు. 'తెరువబడిన కిటికి ద్వారా నీవు భాణాన్ని వేయాలి' అని ఎలీషా చెప్పాడు. యెహోయాషు తన భాణాన్ని, విల్లును తీసుకొన్నాడు. రాజు చేతుల మీద ఎలీషా తన చేతులను ఉంచాడు. అనగా ప్రభువు మాత్రమే అతనికి సహాయము చేయునని దాని అర్థము. రాజు భాణాన్ని వేశాడు. ఆ భాణము వారి శ్రుతువులున్న దిశకు బయట ఎగురుతుంది. ఏలయనగా ఇశ్రాయేలుపై యుద్ధం చేయాలని ఆశిస్తున్న శత్రువు చాలా దూరములో ఉన్నాడు. 'శత్రువుకు విరోధముగా యుద్ధం చేయడానికి వెళ్ళినప్పుడు ప్రభువు నిన్ను రక్షించును' అని ఎలీషా చెప్పాడు.

తరువాత మిగిలిన భాణాలతో యెహోయాషు నేలను కొట్టవలెను. అతడు మూడుసార్లు నేలను కొట్టాడు. ఎలీషా చాలా కోపగించాడు. 'నీవు నేలను ఐదు లేక ఆరు సార్లు కొట్టవలసి యుండెను. ఇప్పుడు నీవు శత్రువులను మూడు సార్లు మాత్రమే ఓడించెదవు. కాని ఒకవేళ నీవు నేలను ఐదు లేక ఆరు సార్లు కొట్టియుంటే నీవు ఐదు లేక ఆరు సార్లు గెలిచి యుండేవానివి' అని ఎలీషా చెప్పాడు. యెహోయాషు రాజు అతనిని వదిలిపెట్టిన కొద్ది సేపటికే ఎలీషా మరణిస్తాడు. అతని ఆత్మ పరలోకానికి వెళ్ళింది. అతడు ప్రభువుతో పాటు సదాకాలము ఉంటాడు. ఎలీషా ధన్యుడు. ఎలీషాను సమాధి చేయడానికి కొంత మంది మనుష్యులు వచ్చారు. అతని శరీరము ఒక సమాధిలో ఉంచబడింది. అది భూమిలో తవ్వబడిన గుహ.

కొంత సేపటి తరువాత అక్కడ మరో శవం సమాధి చేయబడింది. కొంత మంది మనుష్యులు మరణించిన వ్యక్తిని సమాధి వద్దకు తీసుకొని వచ్చుచున్నారు. అనుకోకుండా దొంగలు వారిపై దాడి చేశారు. మనుష్యులు చాలా భయపడ్డారు. వారు పారిపోవాలనుకొన్నారు. అప్పుడే వారు ఎలీషా సమాధి వద్దకు చేరుకొన్నారు. వారేమి చేశారు? వారు మృతుని శవాన్ని ఎలీషా సమాధిలో పడేసి వెంటనే పారిపోయారు. మృతుని శరీరము ఎలీషా మృత శరీరాన్ని ముట్టింది. చూడండి! ఆ మృతుడైన మనుష్యుడు మరల కదలడము మొదలుపెట్టాడు. అతడు మరల బ్రతికాడు! అతడు లేచి తన స్వంత ఇంటికి తిరిగి వచ్చాడు. ఇది ఎంతటి ఆశ్చర్యకరమైన అద్భుతము! ఆ విధముగా ఎలీషా నిజమైన సేవకుడని ప్రభువు చూపాడు.


ఎలీషా వలె మనమందరము మరణించవలసి యుంటుంది. కాని ఒకవేళ ఎలీషా వలె నీవు దేవుని బిడ్డవైతే మరణించడము చెడ్డ విషయమేమి కాదు. ప్రతి దినము దేని కొరకు ప్రార్థించవలెనో ఇప్పుడు నీకు నిశ్చయముగా తెలియును.

41. ఇమ్మానుయేలు గూర్చి యెషయా ప్రవక్త పలుకుట

ఆహాబు, అహాజులు ఇశ్రాయేలుకు రాజులుగా ఉన్నారు. వారు దుష్టులైన రాజులు. ఇశ్రాయేలును అనేక రాజులు పాలించిన తరువాత వారిలో ఏ ఒక్క రాజు ప్రభువును సేవించాలని కోరుకోలేదు. ప్రజలు కూడ పాపపూరిత జీవితాలను జీవించడానికే నడిపించబడ్డారు. ప్రభువు వారిని అనేక సార్లు హెచ్చరించాడు! ఆయన వారి వద్దకు ప్రవక్తలను పంపాడు. ఒకవేళ వారు మారుమనసు పొందకపోతే వారి మీదకు వచ్చే శిక్షను గురించి వారు ప్రజలకు చెప్పారు కాని వారు వినదలచుకోలేదు. ప్రభువు వారి పట్ల ఎంతో అత్యధికమైన ఓర్పును కలిగియున్నాడు కాని తుదకు అది అంతరించింది. అప్పుడు శిక్ష మొదలైనది. ఒక బలమైన పెద్ద సైన్యము ఇశ్రాయేలుకు వచ్చింది. ఈ శత్రువులు అష్షూరులుగా పిలువబడ్డారు. వారు పట్టణాలను చెరపట్టారు. వారు ప్రజలందరిని సుదూరమైన పరాయి దేశాలకు కొనిపోయారు. ప్రజలు ఎన్నడూ తిరిగి రాలేదు. మనము దేవుని మాటను వినదలచుకోనప్పుడు ఇదే సంభవించును.

గనుక ఇప్పుడు ఒకే ఒక రాజ్యము అనగా యూదా రాజ్యము మిగిలియున్నది. అదృష్టవశాత్తు దేవుని మాటను వినాలని ఆశపడే రాజులను యూదా కలిగియుంది. కాని వారిలో అందరూ కాదు. ప్రజలలో అనేక మందికి ప్రభువు మాటకు లోబడటము ఇష్టము లేదు కాని ప్రజలను హెచ్చరించడానికి దేవుడు ప్రవక్తలను పంపడము అనేది మంచి విషయమై యున్నది. ఆ ప్రవక్తలో యెషయా ఒక ప్రవక్త. అతడు చాలా పేరు గాంచిన ప్రవక్త. ఎందుకో మీకు తెలుసా? అతడు తరువాత రాబోయే యేసు క్రీస్తు గురించి ఎక్కువగా చెప్పాడు. అతనికి అది ఎలా తెలుసు? ప్రభువు అతనికి చెప్పాడు. వినండి.

యూదాలో ఎవరు రాజుగా ఉన్నారు? ఆహాజు రాజు. అతడు దావీదు వంశానికి సంబంధించిన వాడు కాని అతడు దావీదు వలె ప్రవర్తించలేదు. అతనికి



ప్రభువు మాటను వినడం ఇష్టము లేదు. అతడు విగ్రహాలను సేవించాడు. యెరూషలేములో, దేవుని మందిరమైన ఆలయములో కూడ అనేక విగ్రహాలు, విగ్రహాలకు బలిపీఠాలు కట్టబడ్డాయి. అవును, ఆహాజు చెడ్డ రాజు. కాని ఇప్పుడు అతడు భయపడ్డాడు. శత్రువుకు సంబంధించిన రెండు బలమైన సైన్యాలు వచ్చుచున్నాయని అతడు విన్నాడు. అలాగే ప్రజలు కూడ భయపడ్డారు. రాజు, ప్రజలు భయముతో వణుకుచున్నారు. ఏమి చేయవలెనో వారికి తెలియదు. అది ఏ విధముగా అంతమగును? అదేమిటో మీకు తెలుసా? మరో దేశానికి చెందిన బలమైన రాజును సహాయము చేయమని ఆహాజు అడిగాడు.

కాని అప్పుడు యెషయా రాజును సందర్శించాడు. అతడు ప్రభువు నుండి ఒక సందేశాన్ని తెచ్చాడు. 'రాజా, భయపడవద్దు. ఈ రెండు బలమైన శత్రువులు గెలువవు. వారు ఓడిపోయేలా ప్రభువు చూచుకొనును. నీకు సహాయము చేయమని మరో రాజును అడుగనక్కర లేదు. ప్రభువునందు మాత్రమే నమ్మకం ఉంచండి. ఏలయనగా ఆయన చేసిన వాగ్దానము ఏదైనా ఆయన దానిని చేయును. నీవు దానిని పరిగణించవచ్చును' అని అతడు చెప్పాడు.

పాపియైన రాజుకు, ఈ పాపిష్టి దేశానికి ప్రభువు ఎంతగా దయాళునిగా ఉన్నాడు. యెషయా ఇంకా కొన్ని విషయాలను చెప్పాడు. ఆహాజు ప్రభువు నుండి ఒక సూచనను కూడ అడుగవచ్చును. ప్రభువు ఒక అద్భుతాన్ని జరిగించును. ఆహాజు స్వయముగా అద్భుతాన్ని ఎన్నుకోవచ్చును. ఆ అద్భుత సూచన కనబడినప్పుడు ప్రభువు సహాయము చేయునని అతనికి ఖచ్చితముగా తెలియును. ఈ విషయాన్ని బట్టి ఆహాజు నిశ్చయముగా సంతోషించునా? లేదు, ప్రభువుతో ఎలాంటి సంబంధము కలిగియుండటం అతనికి ఇష్టము లేదు. ప్రభువు అతనికి సహాయము చేయాలనేమి లేదు. ఒక అద్భుత సూచన కూడ అతనికి ఇష్టము లేదు. మరో దేశానికి చెందిన బలమైన రాజు సహాయాన్ని అడుగడానికి అతడు ఇష్టపడుచున్నాడు. ఎంతో ఘనముగా దీవించాలని ఆశపడుచున్న ప్రభువుకు విరోధంగా ఈ విధముగా పాపము చేయడము ఎంతగా భయానకము! యెషయా కూడ దానిని భయంకరమైనదిగా కనుగొన్నాడు కాని ప్రభువు అతనికి ఒక అద్భుత సూచనను ఇంకా ఇచ్చునని అతడు చెప్పాడు. అదే సమయములో అది ప్రభువు నుండి ప్రజలకు ఇవ్వబడిన వాగ్దానము. రాజుగా మరొకరు వచ్చునని ప్రభువు వాగ్దానము చేశాడు. అతడు కూడ ఆహాజు వలె దావీదు వంశానికి చెందినవాడై యుంటాడు. కాని అతడు పాపియైన ఆహాజు వలె కాకుండా ఎన్నడూ పాపము చేయని రాజుగా ఉండును. తన ప్రజలను వారి పాపముల నుండి రక్షించే రాజుగా వచ్చును. ఆయన తన ప్రజలకు రక్షణ తెచ్చును. ఆయన ప్రభువైన యేసు క్రీస్తు అని మీరు అర్థము చేసుకొంటారని నేను నమ్ముచున్నాను. యెషయా ఏమి చెప్పుచున్నాడో వినండి, 'కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును.' అనగా పెండ్లి చేసుకొనని స్త్రీకి జన్మించిన శిశువుగా అతడు ఉంటాడని దాని అర్థము. అది ఒక అద్భుతము! అయితే తండ్రి ఎవరు? దేవుడే స్వయముగా తండ్రిగా ఉంటాడు! కాబట్టి అతడు దేవుని కుమారుడు. యేసు ప్రభువు ఇమ్మానియేలుగా కూడ పిలువబడును. దాని అర్థము: దేవుడు మనకు తోడు. ప్రభువే స్వయముగా అద్భుతమైన సూచనగా ఉండును. అది జరుగును!

ఇమ్మానుయేలు ('దేవుడు మనకు తోడు') అనగా ప్రభువు ఇంకా పాపులైన మన గురించి ఆలోచిస్తున్నాడని దాని అర్థము. ఆయన పాపులైన ప్రజలను తన బిడ్డలుగా చేసుకోవాలని ఆయన ఇంకా ఇష్టపడుచున్నాడు. ఆయన అది ఇంకా ఈనాడు కూడ చేయాలని ఆశపడుచున్నాడు. ప్రతి దినము మన ప్రార్థనలలో దీని కొరకు మనము అడుగవలెను.

ఆహాజ్యా దేవుని నుండి వచ్చిన ఈ వాగ్దానము విషయములో, ఈ సూచన విషయములో సంతోషముగా లేడు. కాని యూదాలో మిగిలియున్న దేవుని బిడ్డలు సంతోషముగా ఉన్నారు. వారు దేశము యొక్క పాపము గురించి చాలా విచారముగా ఉన్నారు. వారు ప్రభువుకు లోబడాలని ఇష్టపడుచున్నారు. ఈ ప్రజలు దేవుని వాగ్దానాల విషయములో చాలా సంతోషముగా ఉన్నారు. వారు వాగ్దానము చేయబడిన ఈ రాజు కొరకు ఆపేక్షించుచున్నారు. ఏలయనగా ఆయన వారికి రక్షకునిగా, ఇమ్మానుయేలుగా ఉన్నాడు!



42. ద్రాక్షాతోటను గురించిన యెషయా పాట

యెషయా ఒక పాటను వ్రాశాడు. ఆ పాట ద్రాక్షా తోటను గురించిన పాట. కాని అది ఒక ఉపమానము కూడ. అది ప్రభువు ఏదైనా నేర్పడానికి వాడుకొనిన కథ.


ద్రాక్షా తోట ప్రభువుకు చెందినది. అది చాలా చక్కని ద్రాక్షాతోట. అది కొండ మీద ఉన్నది. దానికి చక్కని నేల ఉండునట్లు ప్రభువు చూచుకొన్నాడు. నేలలోని రాళ్ళన్ని తీసివేయబడ్డాయి. ఆయన ద్రాక్షా తోటలో ద్రాక్షలను ఉంచాడు. ఆయన శ్రేష్ఠమైన ద్రాక్షావల్లిని ఎంచుకొన్నాడు.

ఆయన ద్రాక్షా తోట చుట్టూ గోడను నిర్మించాడు. లోనికి దొంగలు లేక క్రూర జంతువులు రాకుండా అది ఆపుతుంది. ద్రాక్షా తోట మధ్యలో గోపురము నిర్మించబడింది. ఒకవేళ శత్రువులు దూరము నుండి వచ్చుచున్నారో ఈ గోపురము నుండి కావలివాడు చూచును. ద్రాక్షా తోటలో పెద్ద నీటి తొట్టె నిర్మించబడింది. అది ద్రాక్షా తొట్టి. ఈ తొట్టిలో ద్రాక్షలు త్రొక్కబడును గనుక దాని నుండి రసము బయటకు వచ్చును. ఈ రసము చక్కని ద్రాక్షారసముగా మారును.

కొంత సేపటి తరువాత మనము నిశ్చయముగా కొన్ని అందమైన ద్రాక్షా గుత్తిలను చూస్తాము. అవి ద్రాక్షావల్లి కొమ్మల నుండి పెరుగుతాయి. అవును, అవి కొమ్మల నుండి వేలాడుతున్న ద్రాక్షా గుత్తిలు. కాని ద్రాక్షలు మంచిగా లేవు. అవి చెడ్డవిగా ఉన్నాయి. అవి కంపుకొట్టే ద్రాక్షలుగా ఉన్నాయి. నీవు ఈ రసము నుండి చక్కని ద్రాక్షారసాన్ని నిజముగా చేయలేవు. ఈ ద్రాక్షలను బయట పారవేయవలసినదే.

ఈ కథ భావము ఏమిటి? యెషయా ఈ కథను ప్రజలకు చెబుతున్నాడు. యూదా ప్రజలు ఈ ద్రాక్షాతోటగా ఉన్నారు. ఎంత చక్కగా ప్రభువు వారిని పట్టించుకొన్నాడు. ఆ ద్రాక్షా తోటకు చక్కని నేల ఇవ్వబడింది. అదే విధముగా జీవించడానికి ప్రజలకు చక్కని దేశము ఇవ్వబడింది. బయట నుండి శత్రువులను దూరముగా ఉంచడానికి ద్రాక్షా తోట చుట్టూ బలమైన గోడ ఉన్నది. ఆ విధముగానే బయట నుండి వచ్చే శత్రువుల నుండి కూడ ప్రభువు ప్రజలను కాపాడినాడు. ద్రాక్షాతోటలోని గోపురమందలి కావలివాడు బయటకు చూచును. ఆ విధముగానే ప్రభువు రాత్రింబగళ్ళు తన ప్రజలను చూచుకొన్నాడు. ఆయన సేవకులు ద్రాక్షా తోటలో పని చేశారు. ఆ విధముగానే ప్రజలను హెచ్చరించడానికి ప్రభువు నిరంతరము తన సేవకులైన ప్రవక్తలను పంపాడు.

కాని కొమ్మలు కంపుకొట్టే చెడు ద్రాక్షలను కాశాయి. అనగా యూదా ప్రజలు చెడు పనులు ఇంకా




చేయుచూనే ఉన్నారని దాని అర్థము. వారు దేవునికి విరోధముగా పాపము చేశారు. వారికి ప్రభువు మాట వినడము ఇష్టము లేదు. వారికి మారుమనసు పొందడం ఇష్టము లేదు.

ఇప్పుడు ప్రభువు ఒక ప్రశ్నను అడుగుచున్నాడు. 'నా ద్రాక్షతోటకు నేను ఇంకా ఏమి చేయగలను?' అని ఆయన అడుగుచున్నాడు. నా ద్రాక్షాతోట మంచి ద్రాక్షలను కాకుండా చెడ్డ ద్రాక్షలను ఎందుకు ఉత్పత్తి చేసింది? నిశ్చయముగా, నేను ప్రతి ఒక్కదానిని ఆవశ్యకముగా పట్టించుకొని యున్నాను. ఆ విధముగా నేను యూదా ప్రజలను గురించి పట్టించుకొన్నాను. అప్పుడు వారు ఎందుకు నన్ను సేవించడము లేదు? ఎందుకు వారు పాపమును నిరంతరము ప్రేమించుచున్నారు?

ఇప్పుడు ద్రాక్షా తోటకు ఏమి సంభవించును? గోడ, గోపురము కుప్ప కూలును. శత్రువులు వచ్చి ప్రతి ఒక్కదానిని అపహరించి నాశనము చేయుదురు. ద్రాక్షా పండ్లకు బదులు ద్రాక్షా తోటలో ముండు, గచ్చ పొదలు పెరుగును. 'ఇదే యూదాకు జరుగును. ప్రజలు ఒక సుదూరమైన పరాయి దేశమునకు కొనిపోబడుదురు. అది భయంకరమైనది కాని అది వారి స్వంత తప్పిదమే' అని ప్రభువు సెలవిచ్చుచున్నాడు. యెషయా ఈ కథను మనకు కూడ చెబుతున్నాడు. ఏలయనగా అది బైబిలులో వ్రాయబడింది గనుక. ఈ ద్రాక్షా తోట చూసుకొనబడిన విధముగానే ఎంత చక్కగా ప్రభువు మనలను పట్టించుకొన్నాడు. ప్రభువు మన ఆత్మలను కూడ పట్టించుకోవాలని కోరుతున్నాడు. మనము బైబిలును కలిగియుండేలా ఆయన చేసియున్నాడు. 'నా వద్దకు తిరిగి రండి, అప్పుడు నీవు నిజముగా సంతోషముగా ఉంటావు. నన్ను అడుగుతూనే ఉండండి. నేను దానిని చేయుటకు సమర్థుడను' అని అందులో ఆయన చెబుతున్నాడు.

ఒకవేళ మనము మారుమనసు పొందకుండా ఉంటే అది ఎంత భయంకరముగా ఉండును. యూదాలోని ప్రజల అంతము వలె మన అంతము చెడ్డదిగా ఉండును. కాని అది మన స్వంత తప్పిదము. 'నా ద్రాక్షాతోటకు వీలైన ప్రతి ఒక్కటి నేను చేసియున్నాను. నేను ఇంకా దానికి ఏమి చేయగలను?' అని ప్రభువు అడుగుచున్నాడు.



43. హిజ్కియా రాజు మరియు విడిపించబడిన యెరూషలేము

ఇప్పుడు హిజ్కియా యూదాకు రాజుగా ఉన్నాడు. దుష్టుడైన అతని తండ్రి మరణించాడు. హిజ్కియా తన తండ్రి మార్గాన్ని చేపట్టకపోవడము సంతోషదాయకము. అతడు ప్రభువుకు భయపడుచున్నాడు గనుక అతడు దావీదు రాజు మార్గమును చేపట్టాడు. అతడు ఆయనను తన పూర్ణ హృదయముతో సేవించుచున్నాడు. కాబట్టి తన తండ్రి నిర్మించిన సకల విగ్రహాలను, బలి పీఠాలను అతడు తీసివేశాడు. ప్రభువే స్వయముగా చెప్పిన విధముగా మందిరములో ప్రభువు మాత్రమే సేవించబడవలెను.

చూడండి, యెరూషలేము వైపుగా వచ్చుచున్నది ఎవరు? వేలాది మంది సైనికులు ఖడ్గాలతో, బళ్ళెములతో వచ్చుచున్నారు. వారు ఇశ్రాయేలు శత్రువులైన అష్షూరులు. వారు అప్పటికే ఇతర యూదా పట్టణాలను జయించి యున్నారు. ఇప్పుడు యెరూషలేము వంతు వచ్చింది. యెరూషలేము చుట్టూ గమ్మాలతో కూడిన ప్రాకారము ఉన్నది. గుమ్మాలు మూసివేయబడ్డాయి కాని శత్రువులు పట్టణము చుట్టూ పెద్దగా ఆవరించియున్నారు. నీవు ప్రాకారము మీద నిలబడినప్పుడు ప్రతి చోట సైనికులను చూడగలవు. పట్టణము ముట్టడి చేయబడింది. సైనికులు పట్టణాన్ని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని ప్రతి ఒక్కరికి అర్థమైనది. ప్రజలు ఎంతగా భయపడుచున్నారు!


శత్రువుల సైన్యాధిపతి సమీపించుచున్నాడు. అతని పేరు రబ్షాకే. అతడు ప్రాకారము వద్దకు నడుచుకొంటూ వచ్చాడు. అతడు సమీపముగా వచ్చినప్పుడు పెద్ద స్వరముతో గట్టిగా అరవడము మొదలుపెట్టాడు. అతడు చెప్పే మాటలను ప్రాకారము మీద ఉన్న ప్రజలు వినగలరు. అతడు ఇలా చెప్పాడు, 'నా రాజైన సన్హెరీబు నుండి వచ్చిన వర్తమానము కలదు. హిజ్కియా రాజు మిమ్ములను రక్షించలేడు గనుక అతడు మీకు ఏది చెప్పనివ్వకుడి. ప్రభువు నిన్ను విడిపించునని అతడు చెప్పును కాని అతడు అబద్ధము చెబుతున్నాడు. మీరు ఏమి చేయవలెనో మీకు తెలుసా? మీరు సన్హెరీబు రాజుకు లోబడవలెను. అప్పుడు ఈ దేశము వలె చక్కగా ఉన్న దేశమునకు అతడు నిన్ను తీసుకొని పోవును. అప్పుడు మీరు జీవించడానికి అనుమతించబడుతారు. లేకుంటే మీరంతా చంపబడుతారు. మేము అనేక ఇతర దేశాలను జయించాము. అవును! వారందరికి కూడ అలాగే దేవుడు ఉన్నాడు కాని ఆ దేవుళ్ళలో ఎవరూ వారిని రక్షించలేకపోయారు. మీ దేవుడు మిమ్ములను రక్షించగలడని మీరు అనుకోవద్దు. లేదు! మేము అంతకంటే బలవంతులమై యున్నాము!'

ఆ విధముగా రబ్షాకే ప్రభువును అపహసించడాన్ని ప్రజలు విన్నారు. రబ్షాకే చెప్పిన మాటలను హిజ్కియా రాజు విన్నాడు. ఇప్పుడు అతడు ఏమి చేయబోవుచున్నాడు? అతడు కొంత మంది ప్రవక్తలను యెషయా ప్రవక్త వద్దకు పంపుతున్నాడు. ఏ విధముగా రబ్షాకే ప్రభువును పరిహసించాడో వారు యెషయాకు చెప్పాలి. దేవునికి ప్రార్థించమని వారు అతనిని అడిగారు. అవును, అవసరతలో ఉన్నప్పుడు నీవు చేయవలసిన శ్రేష్టమైన పని అదే. రాజుకు అందించడానికి సేవకులు మంచి సందేశాన్ని పొందుకొన్నారు. ప్రభువు పరిహాసాన్ని వినియున్నాడు. శత్రువులంతా వెళ్ళిపోయేలా ప్రభువు చూచుకొనును.

కొంత సేపటి తరువాత సన్హెరీబు రాజు నుండి హిజ్కియాకు కొన్ని ఉత్తరాలు వచ్చాయి. ఈ ఉత్తరాలలో కూడ దేవుడు పరిహసించబడ్డాడు. అవును, ప్రభువు హిజ్కియాను వెనగించుచున్నాడని కూడ ఈ ఉత్తరాలలో వ్రాయబడింది. ఈ ఉత్తరాలతో హిజ్కియా ఏమి చేయును? చూడండి, అతడు ఈ ఉత్తరాలను మందిరానికి తీసుకెళ్ళాడు. అక్కడ అతడు వాటిని ప్రభువు ముందు ఉంచాడు. అతడు భయభక్తులతో ప్రార్థించాడు, 'ప్రభువా, నీవు ఒక్కనివే భూమి, ఆకాశాలకు నిజమైన దేవుడవు. నీవు మమ్ములను రక్షించవా ప్రభువా? అప్పుడు నీవు మాత్రమే దేవుడవని ప్రతి ఒక్కరూ తెలుసుకొందురు.'



రాత్రి నమీపించింది. నన్హెరీబు సైనికులు గుడారాలలో నిద్రించుచున్నారు. ఆకాశములు తెరువబడ్డాయి. ఒక దూత భూమి మీదికి వచ్చాడు. అతడు నాశనము చేసే దూత. అతడు సన్హెరీబు పెద్ద సైన్యము వద్దకు వెళ్ళుచున్నాడు. అతడు ఒక గుడారము నుండి మరో గుడారానికి వెళ్ళుచున్నాడు. అతడు వెళ్ళిన ప్రతి చోట సైనికులు మరణించారు. వందల్లో కాదు వేలాదిగా మరణించారు! తెల్లవారినప్పుడు 1,85,00 మృత సైనికులు నేల మీద పడియున్నారు. మరణించని సైనికుల పరిస్థితి ఏమిటి? వారు ఎంతగా భయపడ్డారంటే వారు తమ స్వదేశానికి వెంటనే మరలిపోయారు. ప్రభువు పరిహాసింపబడడు. యెరూషలేము ప్రభువు చేత విడిపించబడింది. ప్రభువు నందు పూర్ణ హృదయముతో నమ్మిక యుంచువాడు కష్ట కాలములో ఆయన చేత రక్షించబడును. మన దుష్ట హృదయాలు అలా చేయవు. అలా చేయడము ఇష్టము లేదు. కాని ప్రభువు దీనిని ఇవ్వగలడు. 'ప్రభువా, హిజ్కియా చేసినట్లుగా ప్రార్థించి నీయందు విశ్వసముంచడం నాకు నేర్పించుము' అని మనము అడుగవలెను.



44. హిజ్కియాను యెషయా మూడుసార్లు సందర్శించుట

యెషయా ప్రవక్త హిజ్కియా రాజు యొక్క రాజ భవనములోకి ప్రవేశించుచున్నాడు. రాజు చాలా అనారోగ్యముతో ఉన్నాడు. అతనిని సందర్శించడానికి యెషయా వచ్చాడు కాని అతడు కూడ ప్రభువు నుండి సందేశముతో వచ్చాడు. అతడు రాజు మంచము వద్దకు వచ్చినప్పుడు 'రాజా, నీవు మరణిస్తావని ప్రభువు చెబుతున్నాడు. కాబట్టి నీవు వీడ్కోలులు చెప్పవలసి ఉంటుంది. నీవు ఆవశ్యకమైన విషయాలను చేయవలసి యుంటుంది' అని అతడు చెప్పాడు. యెషయా వెళ్ళిపోయాడు. హిజ్కియా ఒక్కడే ఒంటరిగా ఉన్నాడు. అతడు ఇలా చెబుతున్నాడు, 'ప్రభువా, నా జీవిత కాలములో నా పూర్ణ హృదయముతో నిన్ను సేవించడానికి నేను అనుమతించబడ్డాను. ఇప్పుడు నేను మరణించబోవుచున్నాను. ప్రభువా, నేను కూడ వేదన చెందియున్నాను. నా బలమైన కోటగా, నా సహాయకునిగా ఉండుము.' అప్పుడు రాజు ఏడ్వడము మొదలుపెట్టాడు. కాని అతడు ప్రార్థించుచూనే



ఉన్నాడు. నీవు అవసరతలో ఉన్నప్పుడు అది ఎల్లప్పుడూ చేయవలసిన శ్రేష్ఠమైన విషయము. కొన్నిసార్లు హిజ్కియా కూసే పావురము వలె లేక కబళించబడే పిచ్చుక వలె ఉన్నాడు. ఆ విధముగా హిజ్కియా భయపడుచున్నాడు. అవును, తాను, ఇతరులు చేసే పాపము వలన జబ్బులు, శ్రమలు వచ్చాయని అతనికి తెలుసు. అందుకే ప్రజలందరూ మరణించుచున్నారు.

కాని హిజ్కియా దేవుని బిడ్డ కాదా? అయితే మరణించినప్పుడు అతడు నిశ్చయముగా పరలోకానికి వెళ్ళును. అయినను దేవుని బిడ్డకైనా మరణము తీవ్రమైన విషయమే. అలాగే అతడు దేని గురించి ఆలోచిస్తున్నాడో మీకు తెలుసా? హిజ్కియా తన ప్రజలను ఎంతో అత్యధికముగా ప్రేమించుచున్నాడు. తన మరణము తరువాత ప్రజలు విగ్రహాలను మరల సేవిస్తారని అతడు భయపడుచున్నాడు. అందుకే ప్రభువును మాత్రమే సేవించాలని ప్రజలకు బోధించడానికి ఎక్కువ కాలం జీవించాలని అతడు ఆశపడుచున్నాడు. అక్కడ మరో విషయము ఉన్నది. హిజ్కియా మరణించిన తరువాత ఎవరు రాజుగా ఉంటారు? హిజ్కియాకు ఇంకా కుమారుడు పుట్టలేదు. దావీదు కుటుంబము నుండి సింహాసనము మీద కూర్చోవడానికి రాజు ఎల్లప్పుడు ఉంటాడని ప్రభువు వాగ్దానము చేశాడు. అంతే గాక యేసు ప్రభువు దావీదు కుటుంబములో జన్మించును. ఒకవేళ హిజ్కియా మరణిస్తే అదెలా జరుగును?

తెల్లారి యెషయా మరల రాజ భవనములోకి ప్రవేశించుచున్నాడు. 'రాజా, ప్రభువు నీ ప్రార్థనలకు జవాబు ఇచ్చియున్నాడు. ఆయన నీ కన్నీళ్ళను చూచియున్నాడు. నీవు మరో పదిహేను ఏండ్ల పాటు జీవించెదవు. నీవు మూడు రోజుల్లో స్వస్థపడెదవు. నీవు మరల మందిరమునకు వెళ్ళగలవు' అని అతడు చెప్పాడు.

హిజ్కియా ఎంతగా సంతోషించాడు! 'ప్రభువు నాకు సూచనను ఇవ్వడానికి కూడ ఇష్టపడుచున్నాడా?' అని అతడు యెషయాను అడిగాడు. అతడు ప్రభువు మాటలను నమ్ముచున్నాడు కాని అప్పుడు అతడు మరింతగా నమ్మగలడు. హిజ్కియా ప్రభువు నుండి

అద్భుతమైన సూచనను పొందుకొన్నాడు. గడియారపు ముల్లు ఎల్లప్పుడూ ముందుకు కదులుతున్నట్లుగానే ఆకాశములో సూర్యుడు ఒకే దిశలో ఎల్లప్పుడు కదలడాన్ని మనము చూచుచున్నాము. గడియారపు ముల్లు వలె సూర్యుడు ఎల్లప్పుడు ఒకే వేగముతో ప్రయాణించును. నీడలు దీనికి రుజువు. ఇప్పుడు హిజ్కియా రెండు సూచనల మధ్య ఎంచుకోవచ్చును. సూర్యుడు సాధారణము కంటే కొంచెము వేగముగా కదలడమా? లేక కొద్ది సేపు సూర్యుడు అనుకోకుండా వెనక్కి ప్రయాణము చేయడమా? హిజ్కియా చివరి దానిని ఎంచుకొన్నాడు. అద్భుతము జరిగింది. హిజ్కియా సూర్యుని నీడతో దానిని చూడగలడు. గతములో ఇంకా గడియారాలు లేవు గనుక సూర్యుని నీడలు సమయాన్ని చూపుతాయి. నీడ కొంచెము వెనక్కి జరుగడాన్ని హిజ్కియా చూశాడు. గనుక సూర్యుడు కొద్ది సేపటి మట్టుకు మరో దిశలో కదిలాడు. అది గతములో ఎన్నడూ అలా జరుగలేదు. ఎంతటి గొప్ప అద్భుతము! తాను కోలుకొంటానని ఇప్పుడు హిజ్కియాకు బాగా తెలుసు. అదే జరిగింది. మూడు దినముల తరువాత మరల అతడు మందిరానికి వెళ్ళడాన్ని మనము చూడగలము. అక్కడే అతడు ప్రభువుకు వందనాలు చెల్లించుచున్నాడు. అతడు ప్రభువును స్తుతించుచున్నాడు. 'ప్రభువా, నీవు నా పట్ల ఎంతటి దయాళునిగా ఉన్నావు. నీవు నన్ను ప్రేమించుచున్నావు. నీవు నా ప్రార్థనలకు జవాబిచ్చావు. నీవు నా పాపములను కూడ క్షమించావు' అని అతడు చెప్పాడు. కొంత సేపటి తరువాత హిజ్కియాను దర్శించడానికి మెషయా మరల వచ్చుచున్నాడు. అతడు ప్రభువు నుండి సందేశాన్ని తెచ్చాడు. మరో దేశము నుండి వచ్చిన కొంత మంది ప్రముఖ సందర్శకులు రాజు వద్ద ఉన్నారు. అతడు జబ్బు బారిన పడ్డాడని వారు విన్నారు. తాను ఎంతటి ధనవంతునిగా యున్నానో అని కూడ హిజ్కియా వారికి చూపాడు. అతడు తన సంపదనంతటిని, తన బంగారాన్ని, వెండిని, సమస్తాన్ని చూపాడు. అతడు ఎందుకు అలా చేశాడు? అతని హృదయములో గర్వము ఉన్నది గనుక. అందుకే తాను ఎవరి నుండి ఇంత సంపదను పొందుకొన్నానో అతడు వారికి చెప్పలేదు. అతడు గర్విష్టుడై యున్నాడు.

యెషయా దేవుని సందేశముతో వచ్చాడు. 'రాజా,



నిన్ను సందర్శించడానికి వచ్చిన మనుష్యులు బాబేలు నుండి వచ్చారు. ఒక దినమున బాబేలు నుండి సైనికులు వచ్చి నీ సకల సంపదను తీసుకొని పోతారు. అది జరుగడానికి ముందు చాలా కాలం గతించును. నీవు ఏ మాత్రము అప్పుడు సజీవునిగా ఉండవు కాని అది జరుగును' అని అతడు చెప్పాడు.

హిజ్కియా కోపపడలేదు. లేదు, తాను గర్విష్టిగా ఉన్నానని అతడు చూడగలిగాడు. అది దేవునికి విరోధముగా చేసిన భయానకమైన పాపము. అతడు చాలా విచారముగా ఉన్నాడు. అందుకే 'దేవుడు చేయునది సరైనదియే' అని అతడు చెబుతున్నాడు.

మన పాపిష్టి హృదయాలలో పాపము నివసించుచున్నది. మనకు ఇవ్వబడిన సమస్తము ప్రభువు చేత ఇవ్వబడినదని మనము నిరంతరము గుర్తుంచుకొనవలెను. 'నీవు నాకు ఒక దీన హృదయమును ఇచ్చెదవా?' అని మనము ప్రభువును అడుగవలెను. ఎందుకంటే అలాంటి హృదయములో ప్రభువు నివసించడానికి ఇష్టపడుచున్నాడు.

45. దేవుని చేత మనష్షే రాజు మార్చబడెను

హిజ్కియా మరణించాడు. అతని కుమారుడైన మనష్షే ఇప్పుడు యూదాకు రాజుగా ఉన్నాడు. రాజైనప్పుడు అతనికి పన్నెండు ఏండ్ల వయసు మాత్రమే. తండ్రి వలె ఇతడు కూడ బాగానే పాలించునా? అతడు కూడ ప్రభువును సేవించునా? లేదు, మనష్షే దుష్ట రాజు. చాలా దుష్ట రాజై యున్నాడు. దేవుని గురించి తెలుసుకోవడము అతనికి అసలు ఇష్టము లేదు.

అనేక కొండల మీద బయలు దేవతకు బలులను అర్పించడానికి వాడిన బలి పీఠాలను మనము చూడగలము. హిజ్కియా రాజు ఈ బలి పీఠాలన్నిటిని కూలద్రోశాడు కాని అతని కుమారుడు మరల వాటిని నిర్మించడానికి అనుమతించాడు. అతడు సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలకు కూడ బలి పీఠాలను నిర్మించాడు. అతడు వాటిని ఆరాధించాలనుకొన్నాడు. అతడు ఈ బలి పీఠాలను మందిరపు బయటి ఆవరణములో కూడ ఉంచాడు. మందిరములో విగ్రహము కూడ ఉంచబడింది. మనష్షే సొదె చెప్పు వారిని కూడ పిలిచాడు. భవిష్యత్తులో ఏమి జరుగబోతుందో తమకు తెలుసని వారు భావించుచున్నారు. అక్కడ అద్భుతమైన కార్యాలు చేసే మాంత్రికులు ఉన్నారు. వారంతా అపవాది సేవకులు. అవును, సాధ్యమైనంత ఎక్కువగా పాపము చేయాలని మనష్షే నిర్ధారించుకొన్నాడు. యూదాలో అనేక మంది ప్రజలు కూడ అదే చేయుచున్నారు. వారు అవే చెడు క్రియలను చేయుచున్నారు. అవును, వారు తమ చుట్టున్న అన్యుల కంటే మరింత దారుణముగా ఉన్నారు.

ప్రభువు ప్రవక్తలను పంపుచున్నాడు. ఈ పాపములన్నిటి వలన ప్రభువు చాలా కోపముగా ఉన్నాడని వారు ప్రజలకు చెప్పవలసి యున్నది. వారు రాజును, ప్రజలను హెచ్చరించుచున్నారు. ఒకవేళ వారు ఈ విధముగా దేవునికి విరోధముగా పాపము చేస్తూ ఉంటే భయంకరమైన శిక్షలు వస్తాయి. కాని వారు వినదలచుకోలేదు. మనష్షే అనేక మంది అమాయక ప్రజలను కూడ చంపుచున్నాడు. వారు ప్రభువును సేవించాలని ఆశించిన దేవుని బిడ్డలు. వారి రక్తము యెరూషలేము వీధుల్లో ప్రవహించినదని బైబిలులో చెప్పబడింది. ఆ విధముగా మనష్షే ఒక సింహము వలె ప్రభువునకు విరోధముగా పోరాడుచున్నాడు. అతడు ప్రభువుకు, ఆయన ప్రజలకు ఎంతటి భయానకమైన శత్రువుగా ఉన్నాడు. భయంకరమైనది!

ఒక దినమున పరాయి సైనికులు యెరూషలేముకు వచ్చారు. వారు బబులోను అనే సుదర దేశము నుండి వచ్చారు. ప్రభువు వారిని శిక్షగా పంపాడు. వారు పట్టణము వద్దకు వచ్చి మనష్షే రాజును ఖైదీగా తీసుకొని పోతారు. అతడు రెండు ఇత్తడి గొలుసులతో బంధించబడ్డాడు. అతడు ఆ విధముగానే బబులోనుకు కోనిపోబడ్డాడు. త్వరలోనే మనష్షే చెరసాలలో కూర్చొన్నాడు. అతడు ఎంత ఆవేదనగా భయపడుచున్నాడు. చూడండి. ఇప్పుడు అతడు ఏమి చేయుచున్నాడు? అతడు ప్రార్థించుచున్నాడు. లేదు, అతని విగ్రహాలకు కాదు. అతడు దేవునికి ప్రార్థించుచున్నాడు! తన తండ్రియైన హిజ్కియా దేవుడైన ప్రభువు మాత్రమే అతనికి సహాయము చేయగలడు. కాని అతడు ప్రభువుకు విరోధముగా ఎంతో దారుణంగా పాపము చేసియున్నాడు. దాని గురించి అతడు చాలా దు:ఖించాడు. తన సకల పాపములను గురించి అతడు ప్రభువుకు చెబుతున్నాడు. తాను చేసిన సకల దుష్టత్వాలను క్షమించమని అతడు వేడుకొనుచున్నాడు. ప్రభువు మాత్రమే దేవుడు అని మనష్షే ఒప్పుకొనుచున్నాడు!


ఇప్పుడు దేవుని గొప్ప శత్రువు ఇతడేనా? దేవునికి విరోధముగా అతి క్రూరంగా పోరాడిన సింహము ఇతడేనా? అతడు అంత అత్యధికంగా ఎలా మారియున్నాడు? ఆ విధముగా మారేలా అతనిని చేసినదెవరు? అలా ప్రభువు చేసియున్నాడు. అది అతని హృదయములో జరిగిన పరిశుద్ధాత్మ కార్యము. ఆయన సింహాన్ని గొర్రెపిల్లగా మార్చగలడు. దేవుడు ఎంతగా శక్తిమంతుడు! మనష్షే తీక్షణంగా ప్రార్థించుచూనే ఉన్నాడు... ప్రభువు



అతని ప్రార్థనకు జవాబిచ్చాడు. ప్రభువు అతని సకల పాపములను క్షమించాడు. తరువాత కాలములో యేసు ప్రభువు వస్తాడు గనుక క్షమించడం సాధ్యమైనది. అప్పుడు ఆయన మనష్షే పాపముల కొరకు కూడ ప్రార్థిస్తాడు. ఆయన ఆ పాపముల కొరకు కూడ మరణిస్తాడు. ఆయన అంత అత్యధికముగా మనష్షేను ప్రేమించుచున్నాడు. నిజముగా సాతాను బిడ్డయైన మనష్షే ఇప్పుడు దేవుని బిడ్డగా మారాడు.

అలాగే మనష్షే చెరసాల నుండి బయటకొస్తాడు. ప్రభువు దానిని సాధ్యము చేశాడు. అతడు మరల యెరూషలేములో ఉన్నాడు. ఇప్పుడు అతడు ఏమి చేయును? ఇప్పటి నుండి అతడు ప్రభువును మాత్రమే సేవించును. అది మరో విధముగా ఉండదు. ఏలయనగా అతనికి ప్రభువు నుండి నూతన హృదయము ఇవ్వబడింది. అప్పుడు నీవు ఆయనను సేవించాలని ఇష్టపడుతావు. చూడండి! అతడు మందిరము నుండి బయలు విగ్రహాలను, ప్రతిమలను తొలగించాడు. యెరూషలేము నుండి ఇతర విగ్రహాలు, బలపీఠాలన్ని కూడ తొలగించబడ్డాయి. ప్రతి ఒక్కటి పట్టణము నుండి బయటకు త్రోసివేయబడింది. అప్పుడు అతడు ప్రభువు బలి పీఠాన్ని మరల వెనక్కి తెస్తాడు. అతడు మరల ప్రభువుకు బలులను అర్పిస్తాడు.

నీవు ప్రభువునకు విరోధముగా ఎంతగానో పాపము చేశావని కొన్నిసార్లు భావిస్తుండవచ్చును. నేను నిశ్చయముగా ఏమాత్రమే రక్షించబడలేను. అప్పుడు మనష్షే గురించి ఆలోచించండి. ప్రభువు ఎవరినైనా రక్షించగలడు. ఆయన అంతటి శక్తిమంతుడై యున్నాడు. మనము ప్రార్థనలో పట్టుదలతో కొనసాగాలని ఆయన ఆశిస్తున్నాడు.




46. ప్రవక్తగా ఉండటానికి ప్రభువు యిర్మీయాను పిలుచుట

యెషయా ప్రవక్త మరణించాడు కాని ప్రభువు ఒక నూతన ప్రవక్తను ఇచ్చుచున్నాడు. ప్రభువు ఒక ప్రవక్తను పిలుచుచున్నాడు. తన ప్రజలు భయంకరముగా పాపము చేసినా కూడ ప్రభువు వారిని విడిచిపెట్టలేదు. అయినను ప్రజలను హెచ్చరించడానికి, ప్రభువును సేవించాలని వారికి చెప్పడానికి ప్రభువు మరల మరో మనిషిని తన సేవకునిగా, తన ప్రవక్తగా ఉండటానికి పిలుచుచున్నాడు. లేకుంటే ప్రభువు తన ప్రజలను శిక్షించును.

ఎవరిని ప్రభువు ప్రవక్తగా పిలుచుచున్నాడు? ఆయన యిర్మీయాను పిలుచుచున్నాడు. ప్రభువు అతనితో చెబుతున్నాడు, 'యిర్మీయా, నీవు నా ప్రవక్తగా ఉండాలని కోరుకొన్నాను. నీవు నా సందేశాన్ని దేశానికి చెప్పవలెను. నీవు పుట్టక మునుపే నీవు ఇది చేయాలని కోరుకొన్నాను. ఇప్పుడు నేను నిన్ను ఈ పనికి పిలుచుచున్నాను.' యిర్మీయా ఏమి చెప్పబోవుచున్నాడు? యిర్మీయాకు ప్రభువు పట్ల భయభక్తులు ఉన్నాయి. ప్రభువుకు లోబడి సేవించాలని అతడు ఆశిస్తున్నాడు. అందుకు అతడు దేవుని సేవకునిగా ఉండటానికి ఇష్టపడుచున్నాడు. కాని పని చాలా కష్టతరముగా ఉంటుంది. 'నేను ఇది చేయలేను. నేను ప్రభువుకు మంచి సేవకునిగా ఉండలేను' అని అతడు భావించుచున్నాడు. గనుక 'ఓ ప్రభువా, నేను ఇంకా బాలుడినే. నేను బాగా మాట్లాడలేను' అని అతడు చెబుతున్నాడు.

కాని ప్రభువు అతనితో చెబుతున్నాడు, 'యిర్మీయా, నేను నీకు సహాయము చేసెదను. నీవు సరియైన మాటను పలికేలా నేను చూసుకొంటాను. ప్రజలకు భయపడవద్దు. ఏలయనగా నేను నీకు తోడుగా ఉన్నాను. నేను నిన్ను కాపాడెదను.'



ఒకవేళ ప్రభువు తనకు సహాయము చేస్తే తాను ప్రభువు సేవకునిగా ఉండగలనని యిర్మీయాకు తెలుసు. అప్పటి నుండి అతడు దేవుని సందేశాన్ని ప్రజలకు తెచ్చే ప్రవక్తగా ఉన్నాడు, మరి ప్రత్యేకముగా యూదా రాజ్యములో జీవిస్తున్న ప్రజలకు ప్రవక్తగా ఉన్నాడు. మొదట అక్కడ దైవభక్తిగల రాజు ఉన్నాడు. అతని పేరు యెషీయా. విగ్రహాలు తొలగించబడేలా ఈ రాజు చూసుకొన్నాడు. వాటిని తగులబెట్టవలెను. ప్రభువు మాత్రమే ఆరాధించబడవలెను. కాని ఇది చేయడము అనేక మందికి ఇష్టము లేదు. యెషీయా మరణించినప్పుడు వారు మరల విగ్రహారాధన వైపు మళ్ళారు. నూతన రాజుకు ప్రభువును సేవించడం ఇష్టము లేదు గనుక వారు మరల పాప జీవితాలను జీవించుచున్నారు. అతని పేరు యెహోయాకీము. యెహోయాకీము దుష్టుడైన రాజు. యెరూషలేములో నడుచుచున్న యిర్మీయాను మనము చూడగలము. అతడు దేవుని మందిరమైన ఆలయములోకి వెళ్ళుచున్నాడు. అక్కడ మందిర ద్వారము చుట్టు చాలా మంది ఉన్నారు. ప్రజలతో మాట్లాడటానికి ప్రభువు యిర్మీయాను పంపాడు. 'వారు వింటారేమో. వారు మారుమనసు పొందుతారేమో' అని ప్రభువు చెప్పాడు. పాపులైన ప్రజల పట్ల, మన పట్ల కూడ ప్రభువు ఎంతో ఓపికతో ఉంటున్నాడు. 'నావైపు తిరుగండి' అని ప్రభువు మనకు కూడ చెబుతున్నాడు.

ఇదే విషయాన్ని యిర్మీయా మందిరము వద్ద చెబుతున్నాడు, 'ఓ యూదా ప్రజలారా, మీరు ప్రభువుకు ప్రార్థన చేయడానికి ఇక్కడికి వస్తారు కాని మీరు లోబడాలని ప్రభువు కోరుచున్నాడు. ఆయన చెప్పేది మీరు చేయాలని ఆయన కోరుచున్నాడు. మీరు ఇక ఏమాత్రమును పాపమును ప్రేమించి దుష్ట కార్యములను చేయకూడదు. ఒకవేళ మీరు ప్రభువుకు లోబడితే మీరు ఇక్కడ జీవించడానికి ఎల్లప్పుడు అనుమతించబడుతారు. కాని ఒకవేళ మీరు దేవుని మాటను వినకపోతే ఈ మందిరము శత్రువుల చేత నాశనము చేయబడుతుంది. అవును, యావత యెరూషలేముతో పాటు అనేక ఇతర పట్టణాలు నాశనము చేయబడుతాయి. అనేక మంది ప్రజలు చంపబడుతారు. శత్రువుల చేత సుదూరమైన పరాయి దేశానికి కొనిపోబడుతారు. ఇది ప్రభువు నుండి వచ్చిన సందేశము. ప్రభువే స్వయముగా నాకు చెప్పాడు.'

ప్రజలు యిర్మీయా మాటలను వినుచున్నారు. అలాగే మందిరములో పని చేయుచున్న యాజకులు కూడ వింటున్నారు. వారు ఏమి చెబుతారు? ఇప్పుడు వారేమి చేస్తారు? చూడండి, వారు చాలా కోపించిన ముఖాలతో యిర్మీయా వద్దకు నడుచుకొంటూ వచ్చుచున్నారు. వారు అతనిని పట్టుకొని 'అతడు మరణించవలసినదే. అతడు చంపబడవలసినదే' అని గట్టిగా అరవడము మొదలుపెట్టారు.

కొంత మంది ప్రముఖులు అక్కడికి చేరుకొన్నారు. వారు ఎల్లప్పుడు రాజ భవనములో రాజుతో పాటు ఉంటారు. వారు న్యాయాధిపతులు. 'విషయము ఏమిటి?' అని వారు అడుగుచున్నారు. అప్పుడు యాజకులు, ప్రజలంతా ఇలా చెప్పారు, 'ఈ మనుష్యుడు మరణించవలసినదే. ఏలయనగా అతడు మందిరము మరియు యెరూషలేము గురించి చెడ్డ విషయాలను చెబుతున్నాడు.' కాని అప్పుడు మాట్లాడటానికి యిర్మీయాకు కూడ అవకాశము ఇవ్వబడినది. 'ప్రభువు నన్ను పంపాడు. నేను చెప్పిన ప్రతి ఒక్కటి దేవుని నుండి వచ్చిన సందేశము. ఒకవేళ మీరు ప్రభువుకు మాత్రమే లోబడితే ఈ భయంకరమైన శిక్ష రాదు' అని అతడు చెప్పాడు. యిర్మీయా కోపించిన వారి ముఖాలను చూడగలడు. అందుకే 'ఒకవేళ మీరు నన్ను చంపితే నేను అమాయకున్ని గనుక ప్రభువు మిమ్ములను శిక్షిస్తాడు. నేను దేవుని సందేశాన్ని మాత్రమే తెచ్చాను' అని అతడు చెప్పాడు. 'యిర్మీయా చంపబడటానికి పాత్రుడు కాదు. లేదు! మనము అతనిని చంపలేము. అతడు మనతో ప్రభువు నామములో మాట్లాడాడు గనుక అది భయంకరమైన పాపమైతుంది' అని ఈ ప్రముఖ వ్యక్తులు చెప్పారు.


ఆ విధముగా యిర్మీయా చంపబడకుండునట్లు ప్రభువు చూసుకొన్నాడు. ఆ విధముగా ప్రభువు నమ్మకమైన తన సేవకులను కాపాడుతాడు. ప్రభువు నిన్ను కాపాడినప్పుడు నీవు నిజముగా సురక్షితముగా ఉంటావు. అప్పుడు ఎవరూ నీకు హాని చేయలేరు.

47. యిర్మీయా మరియు గ్రంథము

యూదాలో పరిస్థితి మరింతగా విషమించింది. ప్రజలు దేవునికి విరోధముగా పాపము చేయుచున్నారు. యెహోయాకీము ఇంకా దుష్టుడైన రాజుగా యున్నాడు. ఇప్పుడు ప్రభువు ఏమి చేయును? ఇప్పుడు ఆ భయానకమైన శిక్షలు వస్తాయా? లేదు! ఇంకా కాదు. ప్రభువు యిర్మీయాతో చెబుతున్నాడు, 'యిర్మీయా, ఒక గ్రంథాన్ని, పెద్ద కాగితాల చుట్టను తీసుకో. ఆ గ్రంథము మీద నేను నిన్ను ప్రవక్తగా పిలిచిన క్షణము నుండి నీవు ప్రజలకు చెప్పిన ప్రతి ఒక్కటి వ్రాయవలెను. ఒకవేళ ప్రజలు గనుక శిక్షలను, హెచ్చరికలను మరల వింటే వారు నా వైపు తిరుగుతారేమో. అప్పుడు నేను వారి పాపములను క్షమిస్తాను.'

యిర్మీయాకు ఒక మిత్రుడు ఉన్నాడు. అతని పేరు బారూకు. అది వ్రాయడం ముగించిన తరువాత అతడు బారూకుతో చెప్పాడు, 'ఇప్పుడు నీవు అనేక ప్రజలు ఉండే మందిరమునకు పగటి దినమున వెళ్ళవలెను. అప్పుడు ఈ గ్రంథము మీద వ్రాయబడిన ప్రతి ఒక్కటి అక్కడ ప్రజలకు నీవు చదువవలెను.'

యిర్మీయా చెప్పినట్లే బారూకు చేశాడు. అతడు మందిరాన్ని చేరుకొని గ్రంథము నుండి ప్రజలకు చదివి వినిపిస్తాడు. ఒక మనుష్యుడు వినుచున్నాడు కాని అనుకోకుండా అతడు పారిపోయాడు. అతడు రాజ భవనము వద్దకు త్వరగా వెళ్ళాడు. అతడు రాజు యొక్క ముఖ్య సేవకుల వద్దకు వెళ్ళాడు. అతడు బారూకు మరియు గ్రంథాన్ని గురించి వారికి చెప్పాడు. వెంటనే వారు బారూకును పిలువడానికి సేవకున్ని పంపారు.



వారు కూడ ఈ మాటలను వినదలచుకొన్నారు గనుక బారూకు రాజ భవనమునకు వెళ్ళవలసి వచ్చింది.

కొద్ది సేపటికి బారూకు రాజ భవనములో ప్రముఖులైన సేవకులకు గ్రంథము నుండి చదివి వినిపిస్తున్నాడు. రాబోయే భయంకరమైన శిక్షలను గురించి వారు విన్నప్పుడు ఎంతగా విభ్రాంతి చెందారు. 'మేము రాజుకు చెబుతాము. అతడు చాలా మట్టుకు కోపపడవచ్చును. కాబట్టి నీవు, యిర్మీయాలు దాక్కొనవలెను. మీరు ఎక్కడ ఉన్నారో ఎవరికి తెలియకూడదు' అని వారు బారూకుతో చెప్పారు.

గ్రంథాన్ని గురించి యెహోయాకీము రాజు విన్నప్పుడు అ గ్రంథాన్ని తనకు కూడ వినిపించాలని భావించాడు. ఒక సేవకుడు వెళ్ళి గ్రంథాన్ని తెచ్చి దాని నుండి రాజుకు చదివి వినిపిస్తాడు. వినడానికి రాజు కుర్చీలో కుర్చొన్నాడు. అతని చుట్టు సైనికులంతా నిలబడి యున్నారు. వారు కూడ వింటున్నారు. అది శీతాకాలము గనుక వారికి బహిరంగముగా మంట ఉన్నది. మూడు లేక నాలుగు భాగాలు అప్పటికే చదువబడ్డాయి. రాబోయే శిక్షలను గురించి రాజు వింటాడు. శత్రువులు వచ్చి ప్రతి ఒక్కటి నాశనము చేస్తారు. వారి సకల పాపములను క్షమించడానికి ప్రభువు ఇష్టపడుచున్నాడని కూడ అతడు వింటాడు కాని అప్పుడు రాజు, ప్రజలు దేవుని వైపు తిరుగవలసి ఉంటుంది. ప్రభువు చెప్పిన దానిని వారు చేయవలసి ఉంటుంది.



రాజు మరింతగా కోపగించుకొంటున్నాడని అతని ముఖము చూపుతుంది. అనుకోకుండా 'గ్రంథాన్ని నాకు ఇవ్వండి' అని అతడు చెప్పాడు. అతడు కత్తిని తీసుకొని గ్రంథాన్ని ముక్కలు ముక్కలుగా కోశాడు. అతడు కాగితపు ముక్కలను మంటలో కాల్చివేశాడు. సేవకులు భయపడ్డారు. 'రాజా, దయచేసి అలా చేయవద్దు!' అని ముగ్గురు సేవకులు చెప్పారు. కాని రాజు వారి మాటను వినలేదు. గ్రంథం మొత్తం కాల్చివేయబడింది. ఎంతటి భయానకము! ఇప్పుడు రాజు దేవుని వాక్యాన్ని కాల్చి వేశాడు! ప్రభువుతో ఎలాంటి సంబంధము కలిగియుండటం అతనికి ఇష్టము లేదు. మనము తరచు దేవుని వాక్యమైనా బైబిలును వింటాము, చదవుతాము లేక ప్రసంగాలను వింటాము. ప్రభువు ప్రజలను రక్షించడానికి తన వాక్కును వాడుకోవాలని ఆశించుచున్నాడు గనుక మనము నిదానముగా, భయభక్తులతో, ప్రార్థనా హృదయముతో విందాము.

యిర్మీయాను, బారూకును పట్టుకొమ్మని రాజు సేవకులకు ఆజ్ఞాపించాడు కాని వారిని కనుక్కోలేకపోయారు. వారు పట్టుకోలేరు. ప్రభువే స్వయముగా పట్టుబడకుండా చూచుకొంటాడు. ఒక నూతన గ్రంథాన్ని చేయమని దేవుడు యిర్మీయాకు చెప్పాడు. మొదటి గ్రంథము మీద వ్రాయబడిన అవే విషయాలను బారూకు వ్రాశాడు. కాని ఈ గ్రంథము మీద మరింత ఎక్కువగా వ్రాయబడింది. రాజు, ప్రజలు హెచ్చరికలను వినడం లేదు గనుక ప్రభువు మరిన్ని శిక్షలను పంపుచున్నాడు.

48. యిర్మీయా నడికట్టు మరియు మట్టి పాత్ర

ప్రభువు ప్రజలను హెచ్చరించడం కొనసాగించాడు. కాబట్టి యిర్మీయా ప్రజలతో మాట్లాడుచూనే ఉన్నాడు. కాని అలాగే ప్రభువు ప్రజలకు ఏదైనా చూపాలని ఆశపడుచున్నాడు. అది వారికి మరింతగా అర్థము చేసుకొనేలా సహాయపడును.

యిర్మీయా నారతో చేయబడిన నడికట్టును కొన్నాడు. అది చాలా బలమైన నారతో కూడిన దట్టి. అతడు తన నడుము చుట్టు దట్టిని కట్టుకొన్నాడు. ఇలా చేయమని ప్రభువు అతనికి చెప్పాడని మీరు అర్థము చేసుకొంటారు. అప్పుడు 'యిర్మీయా నీవు యూఫ్రటీసు నది వద్దకు వెళ్ళవలెను. నది దగ్గర అనేక బండలు ఉన్నాయి. నీవు బండలలోని లోతైనా పగుళ్ళ మధ్య దట్టిని దాచవలసి యుంటుంది' అని ప్రభువు చెప్పాడు. చాలా కాలము తరువాత యిర్మీయా వెళ్ళి దట్టిని సేకరించవలసి యుంటుంది. కాని చూడండి, దట్టి పూర్తిగా చెడిపోయింది. అది కుళ్ళిపోయింది. అది ఏమాత్రము బలమైన దట్టిగా లేదు. నీవు దానిని ఏమాత్రము ఇక వాడలేవు. ఇప్పుడు ప్రజలు దట్టిని చూచినప్పుడు వారు దేవుని సందేశాన్ని మరింత శ్రేష్ఠముగా అర్థము చేసుకొంటారు.




ఈ ఉదాహరణ విషయములో ప్రభువు భావము ఏమిటి? నీ నడుము చుట్టు దట్టిని ధరించియున్నావు. అది నిజానికి నీకు అంటిపెట్టబడి యున్నది. అది నీకు చాలా సమీపముగా ఉన్నది. ఇప్పుడు ప్రభువు చెబుతున్నాడు, 'ఆ విధముగా నేను యూదాతో నివసించాలని ఆశపడ్డాను. నేను దట్టి వలె వారికి సహాయపడి, వారిని కాపాడి, వారికి సమీపముగా ఎల్లప్పుడు ఉన్నాను. కాని వారి పాపముల వలన యూదా నాశనమైనది. వారు ఇప్పుడు పనికిరాని దట్టి వలె మాత్రమే ఉన్నారు. పాడైన దట్టితో మీరు ఏమి చేయగలరు? నిశ్చయముగా మీరు దానిని పడవేస్తారు. ఈ విధముగా నా ప్రజలైన యూదా వారిని ప్రక్కనబెడుతాను. వారు శత్రువుల చేత తమ దేశము నుండి తరిమి వేయబడుదురు.' పాపము ఎంతగా భయంకరమైనదో దట్టి ప్రతి ఒక్కరికి చూపుతుంది. మనము ప్రభువుకు విరోధముగా ప్రతి దినము పాపము చేయుచున్నాము గనుక మనము దానిని గుర్తుంచుకొనవలెను. మనకు కూడ దుష్ట హృదయము ఉన్నది. నూతన హృదయము ఎంతగా తప్పనిసరి!

కొంత సేపటి తరువాత మట్టి పాత్రను కలిగియున్న యిర్మీయాను మనము చూడగలము. ఒక మట్టి పాత్రను కుమ్మరివాని ఇంటిలో కొనమని ప్రభువు చెప్పాడు. కొంత మంది ప్రముఖులైన మనుష్యులు, యాజకులు యిర్మీయాతో పాటు వెళ్ళుచున్నారు. అతడు ఎక్కడికి వెళ్ళుచున్నాడు? ఈ మట్టి పాత్రతో అతడు ఏమి చేయబోవుచున్నాడు? అతడు బెన్‌హిన్నోము లోయ వద్దకు వెళ్ళుచున్నాడు. ఈ లోయలో వారు బయలు దేవతకు బలులను అర్పించుచున్నారు. అవును, బయలుకు పిల్లలు కూడ బలిగా అర్పించబడుతున్నారు!

భయంకరము! కాబట్టి ఈ లోయ హత్య లోయగా పిలువబడునని యిర్మీయా చెబుతున్నాడు. యిర్మీయా ఆగిపోయాడు. అప్పుడు అతడు పాత్రను ఎత్తి పట్టుకొని నేల మీద ముక్కలయ్యేలా పగులగొట్టాడు. ముక్కలు ప్రతి చోట ఎగిరి పడ్డాయి. మట్టి పాత్ర ఏమాత్రము బాగు చేయబడదు. 'ఈ విధముగానే ప్రభువు యెరూషలేముకు చేయును' అని యిర్మీయా చెబుతున్నాడు. మట్టి పాత్రకు జరిగిన విధముగానే శత్రువులు ప్రతి ఒక్కటి నాశనము చేయుదురు.

యిర్మీయా మరల వెళ్ళిపోవుచున్నాడు. అతడు మందిరానికి వెళ్ళి 'ప్రభువు యెరూషలేమును శిక్షించును' అని ప్రజలకు చెబుతున్నాడు. కాని అది యూదాలోని ఇతర పట్టణాలకు కూడ అలాగే సంభవించును. ఏలయనగా ఇతర పట్టణాలలోని ప్రజలు కూడ ప్రభువు మాటను వినడము లేదు. ఒక యాజకుడు యిర్మీయా వద్దకు వస్తాడు. అతని పేరు షషూరు. అతడు ఎంతో కోపముగా చూచుచున్నాడు! అతడు యిర్మీయా వద్దకు వచ్చినప్పుడు అతడు యిర్మీయాను కొట్టాడు. తరువాత యిర్మీయా మందిరానికి దగ్గరలోనున్న చిన్న గదిలో బంధించబడ్డాడు. మరునాడు యిర్మీయా విడిపించబడ్డాడు. కాని అతడు షషూరుకు ఏమి చెప్పాడు? వినండి! 'ప్రభువు నీకు ఒక నూతన నామమును ఇచ్చుచున్నాడు. ప్రభువు నిన్ను మాగోర్‌మిస్సాబీబ్ అని పిలుచును. అనగా 'నలుదిక్కుల భయము' అని దాని అర్థము. ఏలయనగా నీకు గొప్ప విభ్రాంతి, చాలా భయము కలుగును. అవును, ప్రతిచోటా యూదాలో ప్రజలు విభ్రాంతి చెంది ఆవేదన చెందుతున్నారు. ఏలయనగా బబులోను రాజు యూదా మొత్తాన్ని ఆక్రమించుకొనును. చాలా మంది ప్రజలు మరణానికి గురవుదురు. ఇతరులు బబులోనికి కొనిపోబడుదురు. షషూరు, నీకు, నీ కుటుంభానికి, స్నేహితులకు ఇదే సంభవించును. మీరందరూ మరణించి బబులోనులో సమాధి చేయబడుదురు.'

అవును, షషూరు చేసినదానిని ప్రభువు చూశాడు. దీనికి అతడు శిక్షించబడును. 'నా ప్రజలను ముట్టువాడు నా కంటి పాపను ముట్టినవాడు' అని ప్రభువు చెప్పియున్నాడు. దాని అర్థమేమిటో ఇప్పుడు మీరు గ్రహిస్తారని నేను నమ్ముచున్నాను.



49. యిర్మీయా మరియు చెక్క కాడి


శత్రువులు త్రోవలో ఉన్నారు. వేలాది మంది సైనికులతో బబులోను రాజైన నెబుకద్నెజరు యూదా వైపు దూసుకొని వచ్చుచున్నాడు. అతడు యెరూషలేముకు వచ్చుచున్నాడు. పట్టణము ముట్టడి చేయబడింది. పట్టణ ప్రాకారముల చుట్టు మీరు సైనికులను చూడగలరు. ప్రజలు చాలా భయపడుచున్నారు. సిద్కియా కూడ చాలా భయపడ్డాడు. ఇప్పుడు సిద్కియా యూదాకు రాజుగా ఉన్నాడు.

కొంత కాలము క్రితము శత్రువులు యెరూషలేముకు కూడ వచ్చారు. వారు ఆ సమయములో వేలాది మంది ప్రజలను బబులోనికి కొనిపోయారు. వారితో పాటు ఎవరు కొనిపోబడ్డారో మీకు తెలుసా? దానియేలు, అతని ముగ్గురు మిత్రులు. గనుక వారు అప్పటికే బబులోనులో ఉన్నారు. అదృష్టవశాత్తు సైనికులు ఇంకా యెరూషలేమును నాశనము చేయలేదు. కాని వారు అనేక సంపదలను అనగా మందిరము నుండి వెండి, బంగారాలను తీసుకొని పోయారు. ఇతరులు దేశములో ఉండేలా నెబుకద్నెజరు అనుమతించాడు కాని వారు తనకు లోబడాలని అతడు ఆశించాడు. ఆ సమయములో లోబడుతామని సిద్కియా రాజు వాగ్దానము చేసియున్నాడు గనుక నెబుకద్నెజరు తన సైనికులతో పాటు వెళ్ళిపోయాడు.

కాని ఎందుకు నెబుకద్నెజరు మరల తన సైనికులతో పాటు యెరూషలేమునకు తిరిగి వచ్చాడు? అతనిని సేవించడము రాజుకు, ప్రజలకు ఎంత మాత్రము ఇష్టము లేదు గనుక అతడు వచ్చాడు. సహాయము చేయమని సిద్కియా మరో బలవైన దేశవైన ఐగుప్తును అడిగాడు. అతనికి సహాయము చేయడానికి ఐగుప్తీయులు వచ్చుచున్నారు. వారు కలిసి నెబుకద్నెజరు సైనికుల మీద యుద్ధము చేసెదరు. తాము గెలుస్తామని యెరూషలేము ప్రజలు ఆశిస్తున్నారు. అప్పుడు వారు మరల స్వతంత్రులగుదురు.

చూడండి, అక్కడ యిర్మీయా యెరూషలేము వీధుల్లో నడుచుచున్నాడు. అతడు ఎంత వింతగా కనబడుచున్నాడు. అతని భుజాల మీద కాడి ఉన్నది. అది పొడగాటి చెక్క దూలము. కాడికి త్రాళ్ళు లేక గొలుసులు కట్టబడి యున్నాయి. వీటి మీద మీరు పెద్ద బరువులను ఉంచగలరు. అప్పుడు మీరు నిజముగా మీ భుజాల మీద ఈ బరువును మోయగలరు. యిర్మీయా భుజముల మీదున్న కాడి యొక్క భావము ఏమిటి? 'మీరు మరల నెబుకద్నెజరుకు సేవ చేయవలెను. మీరు అలా చేయాలని ప్రభువు కోరుతున్నాడు. అప్పుడు మీరు ఇక్కడ ఉండటానికి అనుమతించబడుతారు కాని ఒకవేళ మీరు నెబుకద్నెజరుకు తిరుగబడితే శిక్ష వస్తుంది' అని యిర్మీయా చెప్పాడు.

యిర్మీయా చెక్క కాడిని మోయుచున్నట్లే ప్రజలు, రాజు కూడ నెబుకద్నెజరు కాడిని మోయవలసి యుంటుంది. వారు అతనికి లోబడవలసి యుంటుంది.




అనుకోకుండా ఒకరు యిర్మీయా వద్దకు నడుచుకొంటూ వచ్చుచున్నారు. అతడు కూడ ప్రవక్తయే. అతని పేరు హనన్యా. హనన్యా చెబుతున్నాడు, 'నా వద్ద కూడ ప్రభువు నుండి వచ్చిన సందేశము కలదు. నెబుకద్నెజరు బబులోనుకు తిరిగి వెళ్ళేలా నేను చేయుదును. అతడు యెరూషలేముకు రాడు. ఇదివరకే బబులోనులో ఉన్న ప్రజలు తిరిగి వస్తారు. మందిరపు సంపద కూడ అలాగే తిరిగి వస్తుంది.'

ఇప్పుడు హనన్యా ఏమి చేయును? అతడు యిర్మీయా భుజముల నుండి కాడిని లాగి వేశాడు. అతడు దానిని ముక్కలుగా విరగొట్టాడు. 'ఈ విధముగా నెబుకద్నెజరు కాడి విరిగిపోతుంది. మనము అతనిని సేవించము' అని అతడు చెప్పాడు. హనన్యా సందేశము యిర్మీయా సందేశానికి చాలా విభిన్నముగా ఉన్నది. యిర్మీయా కోపముగా ఉన్నాడా? లేదు, 'హనన్యా సందేశము ప్రభువు నుండి నిజముగా వచ్చిందో లేదో మనము తరువాత చూసెదము' అని మాత్రమే అతడు చెప్పాడు.

యిర్మీయా వెళ్ళిపోతాడు కాని కొద్ది సేపటికే అతడు మరల వచ్చాడు. అతడు హనన్యాతో చెప్పాడు, 'నీవు చెక్క కాడిని విరుగగొట్టి యున్నావు కాని నెబుకద్నెజరు కాడి ఇనుముతో చేయబడునట్లు ప్రభువు చూసుకొనును. నీవు ఇనుప కాడిని విరుగగొట్టలేవు. హనన్యా, నెబుకద్నెజరును సేవించేలా ప్రభువు చూసుకొనును.' యిర్మీయా ఇంకా కొనసాగించాడు, 'ప్రభువు నన్ను పంపియున్నాడు. నీవు అబద్దికునివి. నీ అబద్ధాలను నమ్మేలా ప్రజలను చేయుచున్నావు. కాబట్టి నీవు ఈ సంవత్సరం మరణిస్తావు. ఇది నీకు శిక్ష.' అది జరిగింది. కొన్ని నెలల తరువాత హనన్యా మరణించాడు. ఇప్పుడు హనన్యా అబద్ద ప్రవక్త అని, తప్పుడు ప్రవక్త అని ప్రజలందరు తెలుసుకొన్నారు. అతడు నిజమైన దేవుని సేవకుడు కాదు. అతడు తెచ్చిన సందేశము ప్రభువు నుండి వచ్చినది కాదు.

అబద్దము భయంకరమైన పాపము. మరి ప్రత్యేకముగా హనన్యా వలె ప్రభువు నామమును వాడితే. ఆ పాపము మన హృదయాలలో కూడ ఉన్నది. కాబట్టి ప్రభువు మనలను అబద్దము నుండి కాపాడునట్లు మనము ప్రతి దినము ప్రార్థించవలెను. మనము ఏదైనా తప్పుడు చేసినా కూడ సత్యాన్ని నిజాయితీగా మాట్లాడేలా ప్రభువు మనకు ధైర్యాన్ని ఇచ్చునట్లు ప్రార్థించవలెను.



50. చెరసాలలో యిర్మీయా




రాజు, యెరూషలేము ప్రజలు ఎంతగా భయపడినారు! బబులోను రాజు నుండి వచ్చిన నెబుకద్నెజరు సైన్యము ఎంతో బలముగా ఉన్నది. ప్రాకారము చుట్టూ సైనికులు ఉన్నారు. పట్టణములోనికి లేక బయటికి ఎవరు సురక్షితముగా వెళ్ళలేకున్నారు. ఎవరు వారిని విడిపించగలరు? అవును, సిద్కియా రాజుకు తెలుసు. ప్రభువు మాత్రము వారికి సహాయము చేయును గనుక అతడు ఒక సందేశముతో కొంత మంది సేవకులను యిర్మీయా వద్దకు పంపాడు. వారిని విడిపించేలా దేవునికి ప్రార్థించమని వారు ప్రవక్తను అడిగారు. భయానకమైన పరిస్థితిలో సిద్కియా సహాయమును ఆశించుచున్నాడు. అతడు దానిని అడుగుచున్నాడు కాని ప్రభువు కోరుకొన్నది ఏమిటో అని అతడు అడుగడము లేదు లేక ప్రభువును ఎలా సేవించాలని అడుగడము లేదు. అతడు తన పాపముల క్షమాపణ కొరకు ప్రార్థన చేయడము లేదు. లేదు! దేవుని వైపు తిరుగడము రాజుకు ఇష్టము లేదు.

అనేక మంది ప్రజలు ఆ విధముగానే ఉన్నారు. వారు సహాయము కొరకు ప్రార్థించెదరు. వారు జబ్బు బారిన పడినప్పుడు కోలుకోవాలని ప్రార్థించవచ్చును. అవును, నీవు దాని కొరకు ప్రార్థించవచ్చును. కాని ఒకవేళ మనము నిజముగా ప్రభువుకు భయపడి సేవించాలని కోరుకొంటే మనము నిజముగా ఆయనకు లోబడుతున్నామో లేదో అని ఆయన మన హృదయాలను చూచును.

ప్రభువు నుండి వచ్చిన సందేశముతో యిర్మీయా సేవకులను తిరిగి పంపాడు. వారు చెప్పారు, 'రాజా, ఆకలి వలన పట్టణములో అనేక మంది ప్రజలు చనిపోతారని ప్రభువు చెబుతున్నాడు. అలాగే ఒక భయంకరమైన తెగులు జబ్బుగా వచ్చును. దాని వలన కూడ అనేక మంది ప్రజలు మరణిస్తారు. మిగతా ప్రజలు శత్రువుల ఖడ్గము చేత మరణిస్తారు. పట్టణము అగ్నితో కాల్చివేయబడుతుంది.' ఎంతటి భయానకమైన సందేశము! అవును, నీవు మారుమనసు పొంది దేవుని వైపు తిరుగనప్పుడు నీ పాపములను ప్రేమిస్తూ ఉంటే అదే జరుగును.

ఐగుప్తీయుల సైన్యము వచ్చుచున్నది గనుక కొంత సేపు అంతా చక్కగా సాగుతున్నట్లుగా కనబడును. నెబుకద్నెజరు సైన్యాన్ని తరిమి వేయడానికి ఆ సైన్యము వచ్చుచున్నది. ఐగుప్తును సహాయము చేయమని సిద్కియా రాజు ఎలా అడిగాడో మీకు గుర్తున్నది కదా? ఇప్పుడు నెబుకద్నెజరు ఏమి చేయును? అతడు త్వరగా పారిపోవునా? లేదు, అతడు ఐగుప్తీయులను కలుసుకోవడానికి తన సైనికులందరితో వెళ్ళాడు. ఏమి జరిగింది? ఐగుప్తీయులు చితగగొట్టబడారు గనుక వారు తమ స్వదేశానికి తిరిగి వెళ్ళారు. నెబుకద్నెజరు సకల సైన్యము తిరిగి యెరూషలేమునకు వచ్చింది. ఇప్పుడు ప్రజలు ఎంతగా భయపడుచున్నారు! ఇప్పుడు నిరీక్షణ లేనే లేదు. కాని సైనికులు యెరూషలేముకు చేరుకొనే ముందు ఏదో ఒకటి జరిగింది. యిర్మీయా యెరూషలేమును విడిచిపెట్టాలనుకొన్నాడు. అతడు అనాతోతు అనే చిన్న పట్టణములో జీవించాలని ఆశపడ్డాడు. అది అతడు పుట్టిన జన్మ స్థలము. కాని గుమ్మము గుండా వెళ్ళడానికి ప్రయత్నించినప్పుడు గుమ్మము వద్దనున్న కావలివాని చేతికి అతడు చిక్కాడు. 'నీవు కూడ శత్రువులతో నిశ్చయముగా చేరాలనుకొనుచున్నావా? నీవు ద్రోహివి' అని కోపించిన ముఖముతో కాపలాదారుడు చెప్పాడు.

'లేదు, అది తప్పుడు అపనింద' అని యిర్మీయా చెప్పాడు. కాని యిర్మీయా వానితో రావలసి వచ్చింది. కాపలాదారుడు అతనిని పట్టణములోని ప్రధాన న్యాయాధిపతుల వద్దకు తెచ్చాడు. వారు చాలా చాలా కోపముగా ఉన్నారు. అతడు నేరుగా చెరసాలకు వెళ్ళాలని వారు చెప్పారు. మొదట యిర్మీయాను భయంకరముగా కొట్టారు. తరువాత అతడు చెరసాలకు తేబడ్డాడు. అతడు చీకటిమయమైన మురికి గదిలో ఉండవలసి వచ్చింది. అక్కడ ఎంత హీనముగా ఉన్నది! ఈ గదిలో నీచమైన నేరస్థులు మాత్రమే బంధించబడుతారు. ఒకవేళ అతడు అక్కడ ఎక్కువ కాలము పాటు ఉంటే దురావస్థకు మరణించవచ్చును.



కొంత కాలానికి అతడు విడిపించబడ్డాడు. అతడు రాజు ముందుకు రావలసి వచ్చింది. ప్రభువు వద్ద నుండి ఏదైనా సందేశము ఉన్నదా అని రాజు అతనిని అడిగాడు.

'అవును, రాజా, ప్రభువు నిన్ను నెబుకద్నెజరు హస్తాలకు అప్పగించును' అని యిర్మీయా చెప్పాడు. ఆ భయానకమైన చెరసాలకు వెళ్ళవలసి వచ్చినప్పటికి అతడు ఇంకా సత్యాన్నే పలుకుతున్నాడు. కాని 'రాజా, నేను ఎందుకు ఆ చెరసాలలో ఉండవలెను? నేను ఏమి తప్పు చేశాను? నేను అక్కడ చనిపోవచ్చును గనుక నన్ను అక్కడికి పంపించవదని రాజా నేను నిన్ను బతిమాలుకొనుచున్నాను' అని యిర్మీయా చెప్పాడు. మంచిది, రాజు అతనిని రాజ భవనానికి దగ్గరలో ఉన్న మరో చెరసాలకు పంపాడు. ఇది అంతగా దారుణమైనది కాదు. అతడు అటు ఇటు నడుస్తూ ఇతరులతో మాట్లాడవచ్చును. అనుదినము అతనికి తాజా ఆహారము అందేలా కూడ రాజు చూసుకొన్నాడు.

51. గొయ్యిలో యిర్మీయా

యిర్మీయా చెరసాలలో ఉన్నాడు. అతడు చుట్టు నడువడానికి చెరసాల వద్ద ఆవరణము ఉన్నది. అతడు పారిపోకుండునట్లు సైనికులు కాస్తున్నారు. ఆ ఆవరణములో యిర్మీయా సైనికులతో, ఇతర ప్రజలతో మాట్లాడుచున్నాడు. అతడు వారితో చెబుతున్నాడు, 'బబులోను రాజైన నెబుకద్నెజరు యెరూషలేమును ఆక్రమించుకొనును. అది చాలా భయానకమైన కాలముగా ఉండును. ఒకవేళ మీరు ఇప్పుడు పట్టణాన్ని విడిచి శత్రువులకు అప్పగించుకొంటే మీరు రక్షించబడుతారు. కాని ఒకవేళ మీరు యెరూషలేములోనే ఉంటే మరణిస్తారు. పట్టణములో తగినంత ఆహారము ఉండదు గనుక కరువు ఉంటుంది. అంతే గాక తెగులుగా పిలువబడే భయంకరమైన రోగము కూడ పట్టణములోకి వచ్చును. అనేక మంది ప్రజలు మరణిస్తారు. శత్రువులు పట్టణములోకి వచ్చినప్పుడు మరింత మంది కూడ మరణిస్తారు.'

ప్రజలకు యిర్మీయా చెప్పే మాటలను ముఖ్యులైన రాజు సేవకులు వింటారు. వారు ఎంతో కోపముగా ఉన్నారు! వారు దాని గురించి రాజుకు చెబుతారు. వారు రాజుతో చెప్పారు, 'సైనికులు ఏవిధముగానైనా ఓడిపోతారని యిర్మీయా వారికి చెబుతున్నాడు గనుక మన సైనికులు శత్రువులతో పొరాడటాన్ని వెంటనే తిరస్కరించవచ్చును. ప్రతి ఒక్కరూ ధైర్యాన్ని కోల్పోయేలా అతడు చేయుచున్నాడు. యిర్మీయా చంపబడవలసినదే.' వారు ఏమి మరచిపోయారో మీకు తెలుసా? యిర్మీయా దేవుని సందేశాన్ని మాత్రమే అందజేయుచున్నాడని వారు మరచిపోయారు. ఈ సేవకులు యిర్మీయాకు శత్రువులు కాని వారు దేవునికి కూడ శత్రువులే. 'సరే, మీరు అతనికి ఏమి చేయాలనుకొనుచున్నారో అదే చేయండి' అని రాజు చెప్పాడు. ఎందుకు రాజు అలా చెప్పాడు? యిర్మీయా ఏవిధమైన తప్పిదము చేయలేదని అతనికి నిశ్చయముగా తెలియదా? కాని రాజు తన సేవకులకు భయపడ్డాడు గనుక అతడు వారికి లొంగాడు. సిద్కియా నమ్మదగిన మంచి రాజు కాదు.

యిర్మీయా చెరసాల నుండి బయటకు తేబడ్డాడు. దగ్గరలో ఒక రంధ్రము అనగా లోతైన గొయ్యి ఉంది. అందులో బురద తప్ప నీళ్ళు లేవు. చూడండి! వారు యిర్మీయాను గొయ్యిలోకి దింపారు. అప్పుడు మనుష్యులు వెళ్ళిపోతారు. 'మంచిది, అతడు అక్కడి నుండి బయటికి రాలేడు. అతడు గొయ్యిలో మరణిస్తాడు' అని వారు చెప్పారు. ఆ తాను బురదలో ఇంకా మరింత లోతుకు మునిగిపోవుచున్నట్లుగా యిర్మీయా అనుభూతి చెందుతున్నాడు. కొద్ది సేపటికే అతడు బురదలో ఊపిరి ఆడకుండా ఉంటాడు. అవును, శత్రువులకు కావలసినది అదే. కాని ... దేవుడు కోరుకొన్నది అది కాదు! ప్రభువు నమ్మకమైన తన సేవకున్ని విడిపించాడు. ఏలయనగా ప్రభువు అతనిని ప్రవక్తగా ఉండటానికి పిలిచినప్పుడు కాపాడుతానని యిర్మీయాకు వాగ్దానము చేసియున్నాడు.

ఒక మనుష్యుడు రాజును చూడటానికి వెళ్ళుచున్నాడు. అతడు నలుపుగా ఉండే మనుష్యుడు. అతడు రాజు సేవకులలో ఒకడు. అతని పేరు ఎబెద్మెలెకు. 'రాజా, వారు యిర్మీయాకు భయంకరమైన హానిని కలుగజేసి యున్నారు. వారు అతనిని బురదతో నిండిన గొయ్యిలో పడేశారు' అని అతడు చెప్పాడు. రాజు విభ్రాంతి చెందాడు. 'ఎబెద్మెలెకు, త్వరగా గొయ్యి వద్దకు వెళ్ళు. యిర్మీయా చనిపోక ముందే నీవు అతనిని అక్కడి నుండి బయటకు తేవాలి. నీకు సహాయము చేయడానికి ముప్పై మందిని తీసుకొని వెళ్ళు' అని రాజు చెప్పాడు.

ఎబెద్మెలెకు కొన్ని త్రాళ్ళను, చినిగిన పాత బట్టలను తీసుకొన్నాడు. అతడు ఇతర మనుష్యులతో పాటు త్వరగా గొయ్యి వద్దకు వెళ్ళాడు. అతడు త్రాళ్ళను, బట్టలను దింపాడు. 'యిర్మీయా, నిన్ను గొయ్యి నుండి బయటికి లాగడానికి మేము త్రాళ్ళను వాడుతున్నాము. కాని మొదట బట్టలను నీ చేతుల క్రింద ఉంచుము. లేకుంటే త్రాళ్లు నిన్ను గాయపరుస్తాయి' అని అతడు గట్టిగా చెప్పాడు.

అలా యిర్మీయా చేసినప్పుడు వారంతా బయటకు లాగడము మొదలుపెట్టారు. అవును, అది పని చేసింది. మెల్లగా యిర్మీయా బురదలో నుండి బయటకు లాగివేయబడ్డాడు. వెంటనే అతడు గొయ్యికి ప్రక్కనే నిలబడ్డాడు. యిర్మీయా తిరిగి చెరసాలకు తేబడ్డాడు.



ఎబెద్మెలెకు అలాంటి పని చేస్తాడని ఎవరు అనుకొన్నారు? అతడు మరో దేశానికి సంబంధించిన నల్లటి మనిషి! అతనికి ప్రభువే స్వయముగా ప్రతిఫలమిచ్చును. అనేక మంది ప్రజలు యెరూషలేములో మరణించినప్పుడు అతడు సజీవముగా ఉన్నాడు. శత్రువులు అతనిని చంపరు. ప్రభువు దానిని చూసుకొన్నాడు.

ప్రాకారముల చుట్టున్న శత్రువులకు సిద్కియా రాజు మరింతగా భయపడుచున్నాడు. అతడు ఏమి చేస్తాడు? అతడు మరల యిర్మీయాను పిలుచుచున్నాడు. అతడు నిశ్చయముగా ఒక మంచి సలహాను ఇస్తాడు. అతనికి తెలుసు. 'రాజా, నీవు నెబుకద్నెజరుకు లొంగిపో. అప్పుడు నీవు సజీవముగా ఉంటావు. కాని ఒకవేళ నీవు లొంగకపోతే పట్టణము అగ్ని చేత కాల్చబడుతుంది. నీవు ఖైదిగా కొనిపోబడుతావు. రాజా, దయచేసి ప్రభువు మాటను వినండి. అప్పుడు సమస్తము సవ్యముగా ఉండును' అని యిర్మీయా చెప్పాడు.

సిద్కియా ప్రభువు సందేశాన్ని విన్నాడా? లేదు, అతడు వినలేదు. అతనికి ఎంతటి దుష్ట హృదయము ఉన్నది! అనేక సార్లు సిద్కియా హెచ్చరించబడ్డాడు కాని అతడు అవిధేయునిగానే నిలిచియున్నాడు. పరిస్థితులు భయంకరమైన రీతిలో మారితే అది ఎవరి తప్పిదము?

'నా మాట వినండి. అప్పుడు సమస్తము సవ్యముగా ఉండును' అని ప్రభువు మనకు కూడ చెబుతున్నాడు. సిద్కియా వలె నీ హృదయము కూడ చెడ్డదని భావించినప్పుడు నిన్ను విధేయునిగా చేయమని ప్రభువును అడుగండి. ప్రభువు అది చేయగలడు. ఆయన మన దుష్ట హృదయము కంటే బలవంతుడై యున్నాడు.

52. యెరూషలేము నాశనమైనది

సుదీర్ఘమైన రెండు ఏండ్లు గతించాయి. యెరూషలేములోని పరిస్థితి మరింత భయానకముగా మారింది. ఆహారము లేదు. ఆహార కొరత వలన అనేక మంది ప్రజలు మరణిస్తున్నారు. అలాగే పట్టణములోకి తెగులు కూడ వచ్చింది. ఈ భయంకరమైన తెగులు వలన అనేక మంది ప్రజలు మరణించుచున్నారు. శత్రువులైన నెబుకద్నెజరు సైనికులు ఇంకా పట్టణాన్ని చుట్టి యున్నారు. వారు పట్టణాన్ని చేజిక్కించుకోవాలని ఆశించుచున్నారు. వారు ఎలా పట్టణములోనికి ప్రవేశించెదరు? చూడండి, వారు బలమైన పట్టణ ప్రాకారములో ఒక పెద్ద రంధ్రాన్ని చేయుచున్నారు! ఇప్పుడు సైనికులు పట్టణములోకి వెళ్ళగలరు. యూదా సైనికులు వారిని ఇక ఏమాత్రము ఆపలేరు. ఇప్పుడు ఎంతటి భయానకముగా మారింది! వేలాది మంది బబులోను సైనికులు పట్టణములోకి తుఫానువలె వచ్చుచున్నారు. ఎదురుపడిన స్త్రీపురుషులను, చిన్న పిల్లలను కూడ వారు చంపుచున్నారు. కొద్ది సేపటికే వేలాది మంది నేల మీద మృతులుగా పడియున్నారు. అక్కడ అత్యధికమైన ఏడుపులు, అరుపులు ఉన్నాయి కాని అది సహాయము చేయడం లేదు. శత్రువులు ఇండ్లను కూల్చివేస్తున్నారు. రాజ భవనము కూడ నాశనము చేయబడింది. పట్టణ ప్రాకారాలన్ని కూల్చి వేయబడ్డాయి. వారు మందిరానికి కూడ వెళ్ళుచున్నారు. వారు సకల సంపదలను, నగలను తీసుకొనిపోవుచున్నారు. సకల బంగారము, వెండి తీసుకోబడినది. ఏమి మిగల్చబడలేదు. అప్పుడు సొలొమోను రాజు చేత నిర్మించబడిన దేవుని మందిరము అనగా ప్రభువు నివసించిన ఆలయము నాశనమైనది. ఎంతటి భయానకము!

అకస్మాత్తుగా ప్రతి చోట జ్వాలలు కనబడుచున్నాయి. శత్రువులు ప్రతి ఒక్క దానిని కాల్చివేయుచున్నారు. ఎంతగా దారుణము! ఇంకా బ్రతికియున్న ప్రజలకు ఏమి జరుగును? వారందరూ కొనిపోబడ్డారు. ఒక సుదీర్ఘమైన ఊరేగింపుగా ఏడుస్తూ పట్టణము నుండి మరింత సుదూరము వెళ్ళుచున్న ప్రజలను మీరు చూడగలరు. వారు సుదూర దేశమైన బబులోనుకు కొనిపోబడ్డారు. వారు పరుగెత్తలేరు. ఏలయనగా సైనికులు వారి మీద కన్ను వేసియుంచారు. కొంత మంది ప్రజలు దేశములోనే వదిలేయబడ్డారు. వారు చాలా బీదలైన ప్రజలు. వారు పొలాలు, ద్రాక్షా తోటలను చూసుకోగలరు. అదే నెబుకద్నెజరు ఆశించాడు. ఆ ప్రజలు అతనికి లోబడవలసి యుంటుంది. తన పక్షముగా వారిని పాలించే అధిపతిని అతడు నియమించాడు. అతని పేరు గెదల్యా.

సిద్కియా రాజుకు ఏమి సంభవించింది? తన స్వంత కుటుంబముతో, తన ప్రముఖ సేవకులతో తప్పించుకోవడానికి సిద్కియా ప్రయత్నించాడు. చీకట్లోనే వారు పారిపోవడానికి ప్రయత్నించారు కాని శత్రువులు వారిని గుర్తించారు. శత్రువులు వారందరి



కంటే ముందుగా పరుగెత్తి వారిని నెబుకద్నెజరు రాజు వద్దకు తెచ్చారు. అతడు వారికి ఏమి చేయును? ఎంతటి భయానకము! సిద్కియాకున్న ముగ్గురు కుమారులు చంపబడ్డారు. అలాగే సేవకులంతా చంపబడ్డారు. సిద్కియాకు ఏమి జరిగినది? వారు అతని కండ్లను పెరికివేసి అతనిని బబులోనుకు తెచ్చారు.

యిర్మీయాకు ఏమి సంభవించినది? సైనికులు పట్టణములోకి వచ్చినప్పుడు యిర్మీయా చెరసాల నుండి బయటకు తేబడ్డాడు. మొదట అతడు మిగతా ప్రజలందరితో పాటు కొనిపోబడ్డాడు కాని నెబుకద్నెజరు నుండి ఒక సందేశకుడు వచ్చాడు. అతడు చెప్పాడు, 'యిర్మీయాను స్వతంత్రునిగా చేయవచ్చును. అతనికి ఏమి కాకుండా చూసుకోండి. అతడు వెళ్ళాలనుకొంటే వెళ్ళడానికి అనుమతించబడ్డాడు. ఒకవేళ అతడు బబులోనుకు రావాలంటే నెబుకద్నెజరు రాజు అతనిని చూసుకొంటారు. కాని ఒకవేళ కావాలంటే అతడు యూదాలో ఉండవచ్చును.'

యిర్మీయా సిద్కియాను, ప్రజలను ఎంతగా హెచ్చరించాడో నెబుకద్నెజరు విన్నాడు. నెబుకద్నెజరుకు లోబడమని అతడు వారికి ఎలా చెప్పాడో విన్నాడు. యిర్మీయా ఏమి చేస్తాడు? అతడు యూదాలోనే ఉంటాడు. జీవించడానికి వదిలేయబడిన బీద ప్రజలతో నివసించడానికి వెళుతాడు. గనుక చిట్ట చివరికి దేవుని శిక్ష వచ్చింది. శిక్ష భయంకరమైనది. దానికి కారణము దేవునికి విరోధముగా చేసిన పాపము భయంకరమైనదై యున్నది.


దేవునికి విరోధముగా చేసే మన పాపము ఎంతగా భయంకరమో, ఎవరికి తెలియని మన పాపపూరిత ఆలోచనలు కూడ ఎంతగా భయంకరమో మనము గుర్తుంచుకొనవలెను. కాని మన సకల పాపములు క్షమించబడును. దానికి కారణము యేసు ప్రభువు సిలువ మీద మరణించాడు. మనము ఎల్లప్పుడూ క్షమాపణ కొరకు అడుగవచ్చును.



53. యిర్మీయా మరియు చెరలు

చూడండి! యిర్మీయా క్రింద కూర్చొని యున్నాడు. అతడు ఎంతో దు:ఖముతో ఉన్నాడు! యిర్మీయా చాలా బిగ్గరగా ఏడ్చుచున్నాడు. యెరూషలేమునకు సంభవించినది చాలా దు:ఖకరమైనది. ప్రజలకు సంభవించినది కూడ చాలా దు:ఖకరమైనది. బబులోను అనే సుదూరమైన పరాయి దేశానికి చెరగా కొనిపోబడుతున్న ప్రజల పొడగాటి వరుసను అతడు చూచియున్నాడు. అక్కడే వారు పెద్ద నదులకు సమీపముగా జీవించవలెను. ప్రజల పట్ల ప్రభువు చాలా ఓపికతో ఉన్నాడు. ఆయన వారిని తరుచు హెచ్చరించాడు. కాని ప్రజలు ఇంకా తిరస్కరించినప్పుడు శిక్ష వచ్చింది. ఏలయనగా ప్రభువు న్యాయవంతుడు, నీతిమంతుడై యున్నాడు. యిర్మీయా ప్రభువును అసలు నిందించడము లేదు. బబులోనుకు కొనిపోబడిన ప్రజల స్పందనేమిటి? ఇది తమ స్వంత తప్పిదమని కొందరు ఒప్పుకొనుచున్నారు. తాము చేసిన పాపములను గురించి యిర్మీయా వలె ప్రజలు నిజముగా విచారించుచున్నారు.

విచారిస్తున్న ఈ యిర్మీయా ఇంకా ఏమి చెప్పాడో మీకు తెలుసా? ప్రభువు దయామయుడు, దీర్ఘశాంతము గలవాడు గనుక అది అతనికి కొంత సంతోషాన్నిస్తుంది. అయితే ప్రభువు చేసిన వాగ్దానము ఏమిటి? ప్రజలు బబులోను నుండి తిరిగి వస్తారని ఆయన వాగ్దానము చేసియున్నాడు. ఆయన వారిని తిరిగి కనానుకు, యెరుషలేముకు తెస్తానని వాగ్దానము చేశాడు. అది డబ్బై ఏండ్ల తరువాత సంభవించును. ఆ సమయానికల్లా అనేక మంది ప్రజలు బబులోనులోనే చనిపోయి యుంటారు. కాని వారి పిల్లలు, మనువలు తిరిగి వస్తారు. బబులోనులో గడిపిన ఆ డెబై ఏండ్లను మనము చెరగా పిలుచుచున్నాము. ఎందుకగా యూదులు అక్కడ చెరగా ఉన్నారు గనుక. చెరలో జీవించేవాడు తన స్వదేశములో కాకుండా పరాయి దేశములో జీవించును. ఆ సందేశాన్ని ప్రజలకు ఇవ్వమని ప్రభువు యిర్మీయాకు చెప్పాడు. దాని గురించి ఇతర ప్రవక్తలు కూడ చెప్పారు. గనుక ప్రభువు ఇంకా దయామయునిగాను, దీర్ఘ శాంతునిగాను ఉన్నాడని యిర్మీయా చెప్పాడు. వారు ఘోరముగా పాపము చేసినప్పటికి వారింకా దేవుని ప్రజలై యున్నారు. ప్రభువు తన ప్రజలను జ్ఞాపకము చేసుకొనును. వారు అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు



పిల్లలు. ప్రభువు వారికి వాగ్ధానము కూడ చేసియున్నాడు. అందుకే ప్రభువు వారిని తిరిగి కనానుకు తీసుకొని వస్తాడు. లేదు! వారు పూర్తిగా నాశనము చేయబడరు. అలాగే యిర్మీయా ఇతర సందేశాలు కూడ చెప్పాడు. ఇతర ప్రవక్తల వలె యిర్మీయా కూడ రాబోయే యేసు ప్రభువును గురించిన దేవుని సందేశాన్ని కూడ తెచ్చాడు. ఆయన యూదా ప్రజల నుండి జన్మించును. యిర్మీయా ఆయనను చిగురు అని పిలిచాడు. అనగా అదేమిటి? కొన్నిసార్లు చనిపోయినట్లుగా ఉండే ఎండిన పాదను లేక చెట్టును మీరు చూడగలరు. కాని వసంత కాలము వచ్చినప్పుడు నీవు చిన్న పచ్చని చిరుగును, చిన్న కొమ్మను గుర్తించగలవు. అది మొదట చాలా చిన్నదిగాను, మృదువుగాను ఉంటుంది. కొత్త పచ్చని ఆకులు కనిపిస్తాయి. అది ఒక చిగురు. ప్రజల వద్ద ఏది మిగిలియుండలేదన్నట్లుగా కనబడుచున్నది. వారందరూ మృతముగా కనిపించే ఎండిన పాద వలె బబులోనులో మరణించినట్లుగా కనబడుచున్నారు. కాని లేదు, ఎండిన చెట్టు నుండి కనబడుతూ బ్రతికిన చిగురు లేక కొమ్మ వలె ఆ దేశము నుండి తన కుమారుడైన యేసు ప్రభువు వచ్చునట్లుగా ప్రభువు చూచుకొనును. ఆయన దావీదు రాజ కుటుంబము నుండి జన్మించును. ఏలయనగా ఆయన రాజుగా ఉండును.

తమ పాపములను గురించి చాలా దు:ఖిస్తూ బబులోనులో ఉన్న ఆ ప్రజలు రాజుగా వచ్చువాడు తమకు రక్షకునిగా యుండును గనుక వారు కొన్నిసార్లు చాలా సంతోషముగా ఉన్నారు. అది ఏ విధమైన విడుదలగా ఉండును? అది పాపముల నుండి కలిగే విడుదలగా ఉండును. ఆ రక్షణ బబులోను నుండి రక్షించబడిన దాని కంటే ఎంతో విలువైనది. ఆ రక్షణలో పాప క్షమాపణ, దేవునితో సమాధానపడుట ఉంటుందని కూడ దాని అర్థము. ఆ విధముగా విడిపించబడినవాడు ప్రభువుతో పాటు నదాకాలము పరలోకములో జీవించును. అది రక్షకుడైన యేసు ప్రభువు యొక్క అత్యంత ప్రాముఖ్యమైన పని. ప్రజలు తమ స్వదేశములో ఉండాలని ఎంతగానో ఆపేక్షించుచున్నారు కాని వారు మరి ప్రత్యేకముగా రాబోయే రక్షకుడైన విమోచకుని గురించి ఆపేక్షించుచున్నారు. దేవుడు తన మంచితనము



వలన అలాంటి అద్భుతమైన వాగ్దానాలను ఇవ్వడము వారిని ఆశ్చర్యపరిచింది. ఏలయనగా వాటికి యోగ్యులైన ప్రజలు ఎవరు? ఎవరూ లేరు! కాని ఒకవేళ వారు బబులోనును విడిచిపెట్టక ముందే చనిపోతే ఎలా? నిశ్చయముగా అప్పుడు వారు మరల కనానుకు రాలేరు కదా? రాలేరు కాని వారు పరలోక కనానుకు వెళ్ళెదరు. వారి రాజుయైన విమోచకుడు దానిని చూసుకొనును!

మనము కూడ బబులోను నుండి కాదు గాని మన పాపముల నుండి రక్షించబడవలెను. ఎందుకంటే మనము అనుదినము ప్రభువుకు విరోధముగా పాపము చేయుచున్నాము. మనము కూడ రక్షించబడగలము! మనలను రక్షించడానికి యేసు ప్రభువు ఇష్టపడుచున్నాడు. దీని కొరకు మనము ఎల్లప్పుడు అడుగుదాము.

54. యిర్మీయా ఐగుప్తుకు వెళ్ళుట

తన జీవిత కాలములో యిర్మీయా చాలా దు:ఖమును అనుభవించాడు. తన ప్రజలకు మేలు జరుగాలని అతడు ఆశించాడు కాని వారు అతనిని చూసి నవ్వారు. వారు అతనిని ఎగతాళి చేశారు. ఒకసారి అతడు ఎంతగా విచారము చెంది నిరాశపడ్డాడంటే 'నేను ఎన్నడూ పుట్టి యుండకుండా ఉంటే బాగుండును' అని చెప్పాడు. అలా చెప్పడము సరియైనది కాదు కాని అతడు అనుభవించిన భయానక విషయాలన్నిటి వలన అలా చెప్పాడు. ఇప్పుడు నెబుకద్నెజరు రాజు చేత దేశములో వదిలేయబడిన ఇతర యూదుల మధ్యలో యిర్మీయా జీవించుచున్నాడు. గెదల్యా అధిపతిగా ఉన్నాడు. అతడు యూదులను పాలించుచున్నాడు. అది నెబుకద్నెజరు చేశాడు.

ఒక దినమున భయానకమైన విషయము చోటు చేసుకొన్నది. గెదల్యా చంపబడ్డాడు. హంతకుడు ఇష్మాయేలుగా పిలువబడ్డాడు. దాని గురించి విన్నప్పుడు నెబుకద్నెజరు ఎంతగా కోపగించును? ఇష్మాయేలును శిక్షించడానికి అతడు నిశ్చయముగా తన సైనికులతో పాటు వచ్చును. కాని అతడు ఇతర యూదులను కూడ శిక్షించవచ్చును. ఇష్మాయేలు దుష్ట ప్రణాళికను నిర్వర్తించడములో వారంతా సహకరించారని అతడు భావించవచ్చును. ఇప్పుడు ఇతర యూదులు ఏమి చేసెదరు? వారంతా త్వరగా మరో దేశమైనా ఐగుప్తుకు పారిపోవాలని భావించుచున్నారు. నెబుకద్నెజరు వారిని అక్కడ పట్టుకోలేడు. కాని ప్రభువు దీనికి అంగీకరించునా? వారు యిర్మీయా వద్దకు వెళ్ళుచున్నారు. 'మేము ఏమి చేయవలెనో మీరు ప్రభువును అడుగుతారా?' అని వారు అతనిని అడిగారు. యిర్మీయా ప్రభువును అడిగాడు. 'ప్రభువు చేయమని కోరినది మేము చేస్తాము. ఏలయనగా అప్పుడు మాత్రమే మేము ఆశీర్వదించబడుతాము' అని యూదులు అతనికి ప్రమాణము చేశారు. కొద్ది సేపటికే దేవుని సందేశముతో యిర్మీయా వారి వద్దకు తిరిగి వస్తాడు. 'మీరు ఐగుప్తునకు వెళ్ళవద్దు. మీరు ఇక్కడే ఉండవలెను. ప్రభువు మిమ్మును పట్టించుకొంటాడు. నెబుకద్నెజరుకు భయపడవద్దు. ఏలయనగా ప్రభువు మిమ్మలను కాపాడును. కాని ఒకవేళ మీరు ఐగుప్తునకు వెళితే పరిస్థితులు దారితప్పుతాయి. అప్పుడు కరువు లేక తెగులు లేక ఖడ్గము వలన మీరు మరణించెదరు. అది దేవుని సందేశము.' ఇప్పుడు యూదులు ఏమి చేస్తారు? ప్రభువు చేయమని చెప్పినది ఏదైనా తాము చేస్తామని వారు చెప్పారు. కాని చూడండి, వారు ఇప్పుడు యిర్మీయా పట్ల ఎంత కోపముగా ఉన్నారో! 'నీవు అబద్ధికునివి. ప్రభువు అది అసలే చెప్పలేదు. మేము ఐగుప్తుకు వెళుతాము. మేము నిన్ను మాతో పాటే తీసుకొని వెళుతాము' అని వారు అతనితో చెప్పారు.


వారు సుదూర దేశమైన ఐగుప్తు పరాయి దేశానికి వెళుతారు. వారు తమతో పాటు యిర్మీయాను బలవంతముగా తీసుకెళుతారు. అది సుదీర్ఘ ప్రయాణము. చివరికి వారు ఐగుప్తుకు చేరుకొన్నారు. వారు పట్టణాలలో, గ్రామాలలో జీవించడానికి వెళుతారు. కాని అత్యంత దారుణమైన విషయము ఏమిటో మీకు తెలుసా? వారు ఐగుప్తులో మరల విగ్రహాలను సేవించడము ఆరంభించారు. ప్రభువు మాటను వినడము వారికి అసలు ఇష్టము లేదు. వారికి ప్రభువు నుండి యిర్మీయా మరో సందేశాన్ని కలిగియున్నాడు. అతడు చెప్పాడు, 'ప్రభువు మీ పట్ల ఎంతో కోపముగా, ఆగ్రహముగా ఉన్నాడు. కనానులోని ఇతర యూదులకు ఏమి జరిగిందో మీకు తెలుసు. వారు విగ్రహాలను సేవించారు గనుక ఆ భయానకమైన విషయాలన్ని జరిగాయి. ఇప్పుడు మీరు మరల అదే చేయుచున్నారు. ప్రభువు నిన్ను అలాగే శిక్షించును. నెబుకద్నెజరు మీకు ఏమాత్రము హాని చేయడని మీరు అనుకొనుచున్నారు కాని అతడు తన సైనికులతో పాటు ఐగుప్తుకు వచ్చును. ప్రభువు అది జరిగేలా చూసుకొనును. ఇక్కడ అతడు పట్టణాలను, గ్రామాలను కూడ నాశనము చేయును. మీరంతా చంపబడుతారు.'

ఇప్పుడు యూదులు నిశ్చయముగా భయపడెదరు? వారు నిశ్చయముగా విగ్రహాలను విసర్జించెదరు? లేదు,




'మాకు నచ్చినది ఏదైనా మేము చేస్తాము. మేము ఇక్కడే ఉండి విగ్రహాలను సేవిస్తాము' అని వారు క్రూరముగా యిర్మీయాతో మాట్లాడారు. ఎంతటి దారుణము! 'మేము ఏమి చేయాలని ప్రభువు కోరుచున్నాడు?' అని వారు మొదట అడిగారు. ఆయనకు లోబడుతామని ప్రమాణము చేశారు. ఇప్పుడు 'మాకు నచ్చినది ఏదైనా మేము చేస్తాము' అని వారు చెబుతున్నారు. వారి హృదయాలలోని దుష్టత్వము ఎంత గొప్పది! వారి హృదయాలలో మాత్రమే కాదు సకల మానవ హృదయాలు ఎంతో పాపపూరితముగా, ఎంతో అవిధేయముగా ఉన్నాయి. అందుకే మనము రెండు విషయముల కొరకు ప్రార్థన చేయవలెను. 'ప్రభువా, నీవు నన్ను ఏమి చేయాలని కోరుచున్నావు?' అని మనము అడుగవలెను. కాని 'ప్రభువా, నీ చిత్తము చేయుటను నాకు నేర్పుము. నీ చిత్త ప్రకారము ప్రవర్తించేలా నాకు నేర్పుము' అని కూడ మనము అడుగవలెను.

ఏ విధముగా యిర్మీయా జీవితము ముగిసింది? అది చక్కగానే ముగిసింది. ఏలయనగా సకల దేవుని ప్రజల జీవితాలు చక్కగానే ముగుస్తాయి. అతడు ఎక్కడ, ఎప్పుడు చనిపోయాడు? మనకు తెలియదు. దాని గురించి మనకు బైబిలు చెప్పడము లేదు. కాని అతడు పరలోకానికి వెళ్ళాడని మనకు తెలుసు. అక్కడ దు:ఖము ఉండదు. ఏలయనగా పరలోకములో పాపము ఉండదు. దేవుని బిడ్డలు ఆయనతో పాటు సదాకాలము ఉంటారు గనుక అక్కడ శాశ్వత ఆనందము ఉంటుంది.



55. దానియేలు మరియు నెబుకద్నెజరు

బబులోను అని పిలువబడే సుదూర దేశములో అనేక మంది యూదులు జీవించుచున్నారు. వారు తమ స్వదేశము నుండి తరిమి వేయబడి అక్కడ చెరలో జీవించుచున్నారు. కాని ప్రభువు వారిని మరచిపోలేదు. బబులోనులో కూడ దేవుని సేవకులైన ప్రవక్తలు ఉన్నారు. వారు ప్రజలకు దేవుని సందేశాన్ని తెస్తారు. వారిలో ఇంకా ఒక ప్రవక్త మీకు గుర్తుండవచ్చును. అతని పేరు దానియేలు. అతడు తెలివైన మనుష్యుడు. అందుకే అతడు నెబుకద్నెజరుకు అత్యంత ప్రాముఖ్యమైన సేవకులలో ఒకనిగా మారాడు. రాజు మరచిపోయిన కలను గురించి ఒకసారి అతడు రాజుకు చెప్పాడు. అతడు కల భావాన్ని కూడ చెప్పాడు. ప్రభువు అతనికి ఆ జ్ఞానాన్ని ప్రసాదించాడు.



నెబుకద్నెజరు ఒక శక్తివంతుడైన రాజు. అతని చేత అనేక దేశాలు జయించబడ్డాయి. అతని ముందు ప్రతి ఒక్కరూ మోకరించవలసినదే. ప్రతి ఒక్కరూ అతనిని ఘనపరచవలసినదే. అతడు చాలా ధనవంతుడు కూడ. మీరు బబులోను పట్టణాన్ని చూచి చెప్పగలరు. అతడు అందమైన రాజ భవనాలను మరియు తాను సేవించే విగ్రహాలకు చక్కని ఆలయాలను నిర్మించాడు. అతడు దానినంతా చేసియున్నాడు. ఆ సకల ఐశ్వర్యాలను

ఇచ్చిన వాని గురించి అతడు ఆలోచించడం లేదు. అతడు గర్విష్టియైన రాజు. అతని జీవితం పాపిష్టి జీవితం.

ఒక రాత్రి నెబుకద్నెజరుకు మరో కల వచ్చింది. ఆ కల వలన అతడు చాలా కలవరపడ్డాడు. అది ఒక వింతైన కల. ఆ కల భావము ఏమిటి? అతడు తన తెలివైన సేవకులను, మాంత్రికులను, శకునగాండ్రను, గారడీ విద్యగలవారిని పిలిచాడు. కాని వారు కల భావాన్ని రాజుతో చెప్పలేకపోయారు. దానియేలు రాజ భవనానికి వచ్చుచున్నాడు. నిశ్చయముగా ఆ కల భావము ఏమిటో అతడు చెప్పగలడు. రాజు అతనికి కలను చెప్పాడు. 'నేను ఒక బలమైన పెద్ద చెట్టును చూశాను. భూమి మీద ఉన్న ప్రతి ఒక్కరూ ఆ చెట్టును చూడగలరు. ఆ విధముగా ఆ చెట్టు ఎంతో ఎత్తులో ఉన్నది. ఆ చెట్టుకు అనేక కొమ్మలు ఉన్నాయి. ఆ చెట్టు మీద అనేక ఫలాలు పెరిగాయి. ప్రతి ఒక్కరూ ఫలాన్ని ఆనందించగలరు. అనుకోకుండా, పరలోకము నుండి ఒక దూత రావడాన్ని నేను చూశాను. అతడు చాలా బిగ్గరగా అరిచాడు, "ఆ చెట్టును నరికివేసి దాని కొమ్మలన్ని తెంచివేయండి. ఆకులను లాగివేయండి. ఫలాన్ని విసిరివేయండి. కాని మొద్దును వదిలేయండి. ఆ మొద్దు పొలాల్లోని క్రూర మృగము వలె ఉండును. అది ఇతర జంతువులతో కలిసి గడ్డిని తినును. ఏడు ఏండ్ల పాటు అతనికి జంతువు హృదయము ఉండును.'

దానియేలు కలను విన్నప్పుడు ఒక గంట పాటు అతడు ఏమి చెప్పలేదు. అతడు ఎంతగానో కలవరపడ్డాడు. కాని ఆ కల భావమేమిటో అతడు చెబుతాడు. అతడు చెప్పాడు, 'రాజా, ఆ చెట్టువు నీవే. ఆ చెట్టు వలె నీవు ఒక బలమైన గొప్ప రాజువు. కాని నీవు ఒక జంతువు వలె మారెదవు. నీవు ఎద్దు వలె గడ్డిని తింటావు. ఏడు ఏండ్ల పాటు నీవు ప్రజల మధ్యలో జీవించవు. అప్పుడు సర్వోన్నతుడైన ప్రభువే సమస్త భూమికి రాజు అని నీవు ఒప్పుకొంటావు. అప్పుడు నీవు మరల రాజుగా మారెదవు. ఏలయనగా మొద్దు అలా వదిలేయబడుతుంది.' దానియేలు రాజును హెచ్చరించాడు. 'రాజా, అలాంటి పాపిష్టి జీవితాన్ని ఇక ఏమాత్రము జీవించకండి. మీరు నీతిమంతుడవైన రాజుగా ఉండి బీదలను పట్టించుకొనవలెను' అని అతడు చెప్పాడు.

గర్వము ఎంతగా భయంకరమైన పాపం! అది మన హృదయాలలో కూడ నివసించును. మనము ఎంతో బలముగా, తెలివైనవారిగా ఉన్నాము గనుక మనము ఏదైనా చేయగలమని తరచు భావించుచున్నాము. కాని ప్రభువు ఒక గర్విష్టి హృదయములో నివసించడు. ఒక నూతన హృదయము దీనత్వముతో కూడిన హృదయము గనుక అందుకే మనకు ఒక నూతన హృదయము అవసరమై యున్నది. అక్కడే ప్రభువు నివసించాలని కోరుచున్నాడు.

ఒక సంవత్సరము తరువాత రాజు తన రాజ భవనపు పైమేడ గది మీద నడుచుచున్నాడు. అతడు బబులోను సౌందర్యాన్ని చూచాడు. 'బబులోను ఎంత సుందరమైన పట్టణము. ఆ కట్టడాలన్ని చూడు. ఇత్తడి గుమ్మాలతో చేయబడిన బలమైన పెద్ద ప్రాకారాలను చూడు. చదునైన పైకప్పుల మీదనున్న అందమైన తోటలను చూడు. ఇదంతా నిర్మించబడేలా నేను కలుగజేసియున్నాను. ఇదంతా నా జ్ఞానము, శక్తి వలననే' అని అతడు చెప్పాడు.

అనుకోకుండా పరలోకము నుండి ఒక స్వరము వినబడింది. 'రాజా, ఇక ఏమాత్రము నీవు రాజుగా ఉండవు. నీవు ఒక జంతువు వలె ఉండెదవు. నీవు చాలా గర్విష్టిగా ఉన్నావు గనుక నీవు తగ్గించబడుతావు.'

వెనువెంటనే అది జరిగింది. అక్కడ ఒక జంతువు వలె నెబుకద్నెజరు గడ్డిని తినుచున్నాడు. అతని మతి చలించిపోయింది. అతని వెంట్రుకలు మరియు గోళ్ళు పెరుగుతాయి. అతనిని ఎవరూ పట్టించుకోవాలనుకోలేదు. ఇది ఏడు ఏండ్ల పాటు సాగింది. తరువాత అతనికి బుద్ధి వచ్చింది. అతడు చక్కగా మళ్ళీ మాట్లాడగలడు. 'ఇప్పుడు నేను సర్వోన్నతుడైన ప్రభువును స్తుతించుచున్నాను. ఏలయనగా ఆయన సదాకాలము పాటు రాజై యున్నాడు. భూమి మీదున్న సమస్త ప్రజల మీద ఆయనకు అధికారము కలదు' అని అతడు చెప్పాడు. మరల నెబుకద్నెజరు రాజైనాడు. అతని సేవకులు మరల అతనికి సేవ చేశారు.

56. దానియేలు మరియు బెల్షజరు

బబులోనులోను రాజైన బెల్షజరు రాజ భవనంలో ఒక పెద్ద విందు ఏర్పాటు చేయబడినది. బెల్షజరు ఎవరు? అతడు నెబుకద్నెజరుకు మనువడు. అతని తాత మరణించినప్పుడు బెల్షజరు రాజైనాడు. విందు వద్ద కనీసము ఒక వేయి మంది ప్రధాన సేవకులు ఉన్నారు. వారు మంచి ద్రాక్షారసాన్ని త్రాగుతూ ఆనందిస్తున్నప్పుడు రాజు కొంత మంది సేవకులను పిలిచాడు. 'యెరూషలేము మందిరము నుండి తెచ్చిన బంగారు, వెండి పాత్రలను వెళ్ళి తీసుకొని రావలెను' అని అతడు చెప్పాడు. నెబుకద్నెజరు పట్టణాన్ని ఆక్రమించినప్పుడు అతడు మందిరము నుండి వాటిని తీసుకొని వచ్చాడు.

విందు జరిగే హాలులోని బల్లల మీద కొద్ది సేపటికే బంగారు, వెండి పాత్రలు నిలబడియున్నాయి. చూడండి, బెల్షజరు పాత్రలను ద్రాక్షా రసముతో నింపాడు. తరువాత బెల్షజరు, అతని సేవకులు, అతని భార్యలు పాత్రల నుండి త్రాగారు. వారు చెప్పేది వినండి. 'మన దేవతలు యూదుల దేవుని కంటే బలవంతులు. ఏలయనగా ఆయన మందిరము నాశనము చేయబడింది. ఇప్పుడు మనము ఆ మందిరము నుండి తేబడిన పాత్రల నుండి త్రాగుచున్నాము. మన దేవతలు గెలిచియున్నారు.' వారు తమ దేవతలైన విగ్రహాలను స్తుతించారు! వారు ప్రభువును ఎగతాళి చేశారు.

అనుకోకుండా అక్కడ విపరీతమైన నిశబ్ధము ఉన్నది! ఆ తెల్లని గోడ మీద ఉన్నది ఏమిటి? చూడండి. ఏదో కదులుచున్నది. ఒక చేతిలోని కొన్ని వేళ్ళు గోడ మీద ఏదో వ్రాయుచున్నాయి. ప్రతి ఒక్కరూ దానిని చూడగలరు. బెల్షజరు ముఖము మరణించేంతగా పాలిపోయింది. భయపడుచూ అతడు ఆ పదాలను చూచుచున్నాడు. అతని మోకాలు వణుకుతున్నాయి. అతడు అతి కష్టం మీద నిలబడగలుగుచున్నాడు. అంతగా అతడు భయపడుచున్నాడు. 'వెంటనే, వెంటనే జ్ఞానులను, మంత్రగాండ్లను, శకునగాండ్రను పిలుచుకొని రండి' అని అతడు చెప్పాడు.


వెంటనే వారు చేరుకొన్నారు.

'ఈ మాటల భావము ఏమిటి? దాని భావాన్ని చెప్పినవానికి గొప్ప బహుమానము ఇవ్వబడుతుంది' అని రాజు అడుగుచున్నాడు. వారు మౌనముగా ఉన్నారు. జ్ఞానులలో ఎవరికి దాని జవాబు తెలియదు. ఇప్పుడు ఏమి చేయాలో రాజుకు తెలియదు. అతడు భయముతో వణుకుచున్నాడు. రాణి ఆవరణములోకి ప్రవేశించుచున్నది. ఆమె చెప్పింది, 'ఖచ్చితముగా సహాయము చేయగల ఒక వ్యక్తి నాకు తెలుసు. అతని పేరు దానియేలు. అతడు చాలా తెలివైన మనుష్యుడు. గతములో నెబుకద్నెజరు కలల భావాన్ని అతడు చెప్పియున్నాడు. అంతగా అతడు జ్ఞానియై యున్నాడు.'

దానియేలు నేరుగా లోనికి వచ్చాడు. 'దానియేలు, గోడ మీద ఉన్న ఈ మాటల భావాన్ని నీవు నాకు చెప్పగలవా? ఒకవేళ నీవు చెబితే నేను నీకు గొప్ప బహుమానాలను ఇస్తాను' అని రాజు చెప్పాడు.

దానియేలు చెప్పాడు, 'రాజా, నీవు మరొకరికి నీ బహుమానాలను ఇవ్వండి. కాని అయినను నేను ఈ మాటల భావాన్ని మీకు చెబుతాను. నెబుకద్నెజరుకు ఏమి సంభవించెనో మీకు నిశ్చయముగా గుర్తున్నదా? అతడు చాలా పాపిష్టి గర్వముతో ఉండెను. ప్రభువు అతనిని శిక్షించాడు. అతడు ఒక ఎద్దు వలె గడ్డిని తినవలసి వచ్చింది. అది నీకు వచ్చిన హెచ్చరిక. కాని నీవు హెచ్చరికను వినలేదు. నీవు కూడ పాపిష్టి జీవితాన్ని జీవించుచున్నావు. నీవు కూడా చాలా గర్విష్టివి. అవును, పరలోకములో నివసించే ప్రభువును నీవు ఎగతాళి చేయుచున్నావు. ఏలయనగా నీవు మందిరపు పాత్రల నుండి త్రాగుచున్నావు. ఇప్పుడు గోడ మీదున్న ఆ మాటల భావాన్ని నేను మీకు చెబుతాను. 'మెనే మెనే టెకేల్ ఉఫార్సీన్' అని వ్రాయబడింది.

'మెనే మెనే' అనగా లెక్కించబడినదని అర్థము. ప్రభువు నీ దినములను లెక్కించి యున్నాడు. నీవు జీవితపు ముగింపులోకి వచ్చియున్నావు. 'టెకేల్' అనగా తూచగా తక్కువగా కనబడితివని అర్థము. నీవు చేసిన ప్రతి ఒక్కదానిని ప్రభువు చూచియున్నాడు. ప్రతి ఒక్కటి పాపపూరితమైనది. 'ఉఫార్సీన్' అనగా ముక్కలుగా



చేయబడినదని అర్థము. నీ రాజ్యము మాదీయులు, పారసీయుల అనే ఇతర దేశాలకు ఇవ్వబడుతుంది.

అదే రాత్రి ఏమి సంభవించింది? పారసీయ రాజు సైనికులు బబులోను పట్టణాన్ని ఆక్రమించుకొన్నారు. బెల్షజరు రాజు చంపబడ్డాడు. మన గురించి ప్రతి ఒక్కటి, మనము చేసేది ఏదైనా, మనము చెప్పేది ఏదైనా, మనము ఆలోచించేది ఏదైనా ప్రతి ఒక్కటి ప్రభువుకు తెలుసు. దాని గురించి ప్రభువు ఏమి చెబుతాడు? మనము చేయు ప్రతి ఒక్కటి కలుషితమైనది గనుక 'మంచిది కాదు' అని చెబుతాడు. గనుక మనము కూడ తూచబడగా బెల్షజరు వలె తక్కువగా కనబడ్డాము. ఎంతగా భయానకము! అందుకే మనమందరము శిక్షకు పాత్రులము.

భూమి మీద యేసు ప్రభువు చేసిన పని మాత్రమే మంచిది. ఆయన తక్కువ వానిగా కనబడలేదు. ఆయన చేసిన ప్రతి ఒక్కటి పాపము లేకుండా ఉన్నది. ఆయన చేసిన ప్రతి ఒక్కటి తన ప్రజల కొరకు చేశాడు. అందుకే దేవుని బిడ్డలు చివరికి తక్కువవారిగా కనబడరు. వారు మరణించినప్పుడు శిక్షించబడరు.

ప్రభువు బిడ్డలముగా మారడము ఎంతగా ఆవశ్యకము! మనము ఇంకా బ్రతికి యున్నాము గనుక అది సాధ్యమే. మనము ఎల్లప్పుడు దాని కొరకు ప్రార్థన చేద్దాము. మన పూర్ణ హృదయాలతో దానిని వెదుకుదాము. ఏలయనగా అప్పుడు మాత్రమే మనము నిజమైన సంతోషముతో ఉంటాము.

57. అవిధేయురాలైన రాణి

అనేక మంది యూదులు తమ స్వదేశానికి దూరముగా బబులోను దేశపు చెరలో జీవించుచున్నారని మీకు గుర్తున్నదా? ఇప్పుడు అది పారసీకుల దేశముగా మారింది. ఏలయనగా పారసీక సైనికులు బబులోను సామ్రాజ్యాన్ని చేజిక్కించుకొన్నారు. ఇప్పుడు అహష్వేరోషు ఈ విశాలమైన దేశానికి బలమైన రాజుగా ఉన్నాడు. అహష్వేరోషు రాజైన తరువాత ఏమి జరిగింది? మనము దానిని బైబిలులో ఎస్తేరుగా పిలువబడిన పుస్తకములో చదువగలము.

అహష్వేరోషు రాజ భవనములో పెద్ద విందు ఇవ్వబడింది. రాజు తన ప్రధాన సేవకులకు, సైనికాధిపతులకు విందు ఇచ్చుచున్నాడు. మొదట అతడు వారితో ఒక సుదీర్ఘ సభను అనగా ఆరు మాసాల పాటు సాగిన సభను కలిగియున్నాడు. వారు దేనిని గురించి మాట్లాడుకొన్నారు? రాజు ప్రాముఖ్యమైన, శక్తివంతమైన రాజుగా ఉన్నాడు. అనేక వేర్వేరు దేశాలలోని ప్రజలు అతని మాటను వినవలసి యున్నది. అహష్వేరోషు 127 దేశాల మీద రాజై యున్నాడు! కాని రాజు ఇంకా మరింత శక్తిమంతునిగా, మరింత ప్రాముఖ్యునిగా మారాలని ఆశపడుచున్నాడు! చాలా సుదూరముగా ఉన్న దేశాలలోని అనేక మంది ప్రజలు అతనికి లోబడవలసి యున్నది. ఇది వారు మాట్లాడుకొన్న విషయాలలో నిశ్చయముగా ఒక విషయము. అనేక దేశాలను చేపట్టడానికి అతని సైనికాధిపతులు సైన్యాన్ని వాడుతారు. వారి రాజు యావత్తు ప్రపంచములోనే అత్యంత ప్రాముఖ్యుడైన, అత్యంత శక్తిమంతుడైన రాజు కావాలి!



రాజు చాలా సంతోషముగా ఉన్నాడు. అతడు చాలా గర్విష్టి. అందుకే అతడు సేవకులకు తన సకల సంపదలను చూపుచున్నాడు. రాజు ఎంతగా ధనవంతుడై యున్నాడు! అందుకే అతడు ఈ విందును ఇచ్చుచున్నాడు! విందు ఏడు రోజుల పాటు అనగా వారం మొత్తం సాగింది. అది ఒక గొప్ప అద్భుతమైన విందు. విందు భోజన ఆవరణాన్ని చూడండి. నేల ఎర్రని పాలరాయితో, ఖరీదైన రాళ్ళతో చేయబడింది. అది ఎలా తళతళ మెరియుచున్నది! అందమైన గుడ్డలు గోడలను కప్పియున్నాయి. చక్కని ఖరీదైన బట్టలు బల్లల మీద కప్పబడియున్నాయి. బట్టలు వేర్వేరు రంగులతో చేయబడ్డాయి: తెలుపు, పచ్చ, ఆకాశపు నీలం రంగు. వారు త్రాగడానికి వాడే పాత్రలు బంగారముతో చేయబడ్డాయి! అతిథులకు ఇవ్వబడిన ద్రాక్షారసము శ్రేష్ఠమైన ద్రాక్షారసము. అది రాజే స్వయముగా త్రాగే ద్రాక్షారసము. ప్రతి ఒక్కరూ కావలసినంతగా త్రాగవచ్చును. ఆ విధముగా రాజు తన సేవకులకు విందును ఇచ్చాడు.

రాణి? వష్తి రాణి అక్కడ లేదా? లేదు, ఆమె మరో రాజ భవనములో ఉన్నది. ఆమె దేశములోనే అత్యంత ప్రధానమైన స్త్రీలతో పాటు ఇతర స్త్రీలకు విందు ఇచ్చుచున్నది. ఆ విధముగా వారు ఆ దినములలో చేసేవారు.

అది విందులో చివరి దినమైన ఏడవ దినము. అనుకోకుండా ఇతర స్త్రీలతో వష్తి రాణి ఉన్న ద్వారము తెరచుకొన్నది. రాజు సేవకులలో ఒకడు అక్కడికి వచ్చాడు. వష్తి రాణికి రాజు పంపిన వర్తమానము అతని వద్ద ఉన్నది. 'రాణి, నీవు రాజు వద్దకు రావలెను. ఏలయనగా నీవు ఎంత అందమైన స్త్రీవో అతడు ఇతర పురుషులందిరికి చూపాలని ఆశించుచున్నాడు' అని అతడు చెప్పాడు. ఎందుకు రాజు అలా చేయాలని అనుకొన్నాడు? రాజు మత్తులో ఉన్నాడు. ఏలయనగా అతడు అత్యధికముగా ద్రాక్షారసమును త్రాగియున్నాడు. అలాగే ఇతర పురుషులు కూడ త్రాగియున్నారు.



దాని గురించి వష్తి ఆలోచిస్తుంది. ఈ పురుషులందరూ తనను చూచేలా వెళ్ళవలెనా? నిశ్చయముగా పురుషులందరూ త్రాగియున్నారు. ఏలయనగా వారు ఏడు దినముల నుండి విందు చేయుచున్నారు. వారు ఆమెను చూచి నవ్వి వంగ్యమైన మాటలను పలకవచ్చును. లేదు, ఆమె మర్యాధగల స్త్రీ. అందుకే ఆమె ఈ త్రాగుబోతులైన పురుషుల వద్దకు వెళ్ళదలచుకోలేదు. అది సరియైనది కాదు. రాజు చెప్పిన దానిని ఆమె చేయడము లేదు. రాజుకు చెప్పడానికి సేవకుడు తిరిగి వెళ్ళిపోయాడు.

ఇప్పుడు రాజు ఎంతో కోపముగా ఉన్నాడు! అతనికి అవిధేయురాలగుటకు వష్తి సాహసించునా? భయంకరము! అతడు తన ప్రధాన సేవకులను పిలిచాడు. వారు చాలా తెలివైన మనుష్యులు. ఇప్పుడు ఏమి జరుగవలెనని అతడు అడిగాడు. ఏలయనగా వష్తి చేసిన పని భయంకరమైన పని. రాజుకు అవిధేయులగుటకు ఎవరు సాహసించెదరు? నిశ్చయముగా అది భయానకమైనది! సేవకులు అతనితో చెప్పారు, 'రాజా, నీవు రాణిని బయటకు పంపివేయవలెను. ఆమె ఇక ఏమాత్రము రాణిగా ఉండకూడదు. వష్తి ఏమి చేసినదో మరియు ఆమెకు ఇవ్వబడిన శిక్ష ఏమిటో దేశాలలోని ప్రజలు తెలుసుకొనవలెను. అప్పుడు స్త్రీలందరూ విభ్రాంతి చెందుతారు. అప్పుడు వారు తమ భర్తలకు ఇక ఏమాత్రము అవిధేయులగుటకు సాహసించరు.' అదే జరిగింది. రాజు వష్తిని రాజ భవనము నుండి బయటకు పంపివేశాడు. ఆమె ఏమాత్రము రాణిగా కొనసాగదు. ఆమె బయటకు పంపివేయబడింది. ఇది వష్తికి ఎంతగా దారుణమైనది!

ఇది వష్తికి దారుణమైనదా? లేదు, వష్తి చేసినది సరియైనదే. నీవు అలాంటి విందుకు వెళ్ళకూడదు. మనము ఎల్లప్పుడు దానిని గుర్తుంచుకొనవలెను. నీవు విందుకు వెళ్ళవచ్చును కాని ప్రజలు మత్తులై యున్న పాపిష్టుల విందుకు వెళ్ళకూడదు. పాపిష్టి సంగీతము, లోక పాటలు, నాట్యాలు, ప్రమాణాలు, దేవున్ని ఎగతాళి చేసే తప్పుడు ప్రదేశాలకు వెళ్ళకూడదు. నీవు అలాంటి విందుకు వెళ్ళకూడదు. నీవు అక్కడికి వెళ్ళడము ప్రభువుకు ఇష్టము లేదు. అందుకు ఆయన తన వాక్యములో చెప్పియున్నాడు.

58. ఒక కొత్త రాణి

కొన్ని ఏండ్లు గతించాయి. అహష్వేరోషు రాజు తన రాజ భవనములో కూర్చొని ఆలోచిస్తున్నాడు. అతడు ఎవరి గురించి ఆలోచిస్తున్నాడు? అతడు వష్తి రాణి గురించి ఆలోచిస్తున్నాడు. అతడు కోపములో ఆమెను పంపి వేశాడు. అతడు ఆమెను తరిమి వేశాడు. అది సరియైనది కాదు. అది సరియైనది కాదని అతని మనసాక్షి చెబుతున్నది. మన మనసాక్షి మన అంతరంగములో చిన్న స్వరము. మనము ఏదైనా తప్పు చేసినప్పుడు ఆ చిన్న స్వరము మనకు చెబుతుంది. ఏదైనా తప్పు చేయబోవుచున్నప్పుడు ఆ చిన్న స్వరము మనలను కూడ హెచ్చరించును. ప్రభువు మనకు మనసాక్షి అనే ఎంతటి ఆశీర్వాదమును ఇచ్చియున్నాడు!

ఇప్పుడు రాజుకు ఏమాత్రము రాణి లేదు. అది అతనిని విచారస్థున్ని చేసింది. కాబట్టి అతని సేవకులు రాజుతో చెప్పారు, 'రాజా, మీరు ఏమి చేయవలెనో మీకు తెలుసా? సకల సామ్రాజ్యము నుండి అనేక అందమైన అమ్మాయిలను పిలువండి. అప్పుడు ఆ అమ్మాయిలలో నుండి ఒక అమ్మాయిని మీరు ఎంచుకోవచ్చు. ఆమె కొత్త రాణిగా ఉండును.' ఇది ఒక మంచి ఆలోచన అని రాజు భావించుచున్నాడు. అమ్మాయిలను కనుక్కోవడానికి అతడు తన సేవకులను ప్రతి చోటికి పంపుచున్నాడు. అమ్మాయిలందరూ షూషనుకు తేబడ్డారు. ఇది రాజు తన రాజ భవనములో నివసించుచున్న పట్టణము. చూడండి. ఇక్కడ మరో అమ్మాయి వచ్చుచున్నది. అనేక మంది ఇతర అమ్మాయిలు కూడ ఉన్న పెద్ద ఇంటిలోకి ఆమె కూడ ప్రవేశించుచున్నది. ఎవరు ఆమె? ఆమె పేరు ఎస్తేరు అనగా 'నక్షత్రము' అని అర్థము. నక్షత్రము రాత్రి ఆకాశములో ప్రకాశించును. అవును, ఎస్తేరు చాలా అందమైన చక్కని అమ్మాయి. ఎస్తేరు ఒక యూదురాలైన అమ్మాయి గనుక ఆమె దేవుని ప్రజలైన ఇశ్రాయేలు ప్రజలకు చెందినది. అనేక మంది యూదులు విశాలమైన అహష్వేరోషు సామ్రాజ్యములో జీవించుచున్నారు. తన చిన్నపాటి జీవితములో ఎస్తేరు చాలా దు:ఖాన్ని అనుభవించింది. ఆమె తల్లిదండ్రులిద్దరూ మరణించారు. అది ఎంతటి దు:ఖము! ఆమెను పట్టించుకోవడానికి ఒకరు ఉండటము అదృష్టము. అతని పేరు మొర్దెకై. అతడు ఆమెకు మామ. ఎస్తేరు పెద్ద ఇంటిలోకి ప్రవేశించినప్పుడు మొర్దెకై ఆమెను మరచిపోలేదు. ఆమె ఎలా ఉందా అని అతడు ప్రతి దినము తెలుసుకోవాలని ఆశపడ్డాడు. 'నీవు ఒక యూదురాలివి అని ఎవరికి చెప్పకపోవడము మంచిది' అని కూడ అతడు ఎస్తేరుకు చెప్పాడు.


ఆ పెద్ద ఇంటిలో అనేక మంది అమ్మాయిలు ఉన్నారు. ఎవరు రాణిగా మారెదరు? రాజు కొత్త రాణిని ఎంచుకొనక ముందు అమ్మాయిలు చాలా వీలైనంత అందముగా కనిపించవలెను. పని అమ్మాయిలతో అలా జరిగేలా రాజు సేవకులు చూసుకొనుచున్నారు. ఇది చేయడానికి వారు ఒక ఏడాది మొత్తాన్ని తీసుకొన్నారు. అమ్మాయిలు అందమైన నగలను ధరించుకోవడానికి కూడ అనుమతించబడ్డారు. వారందరూ ఎంత చక్కగా కనబడుచున్నారు! రాజు ఒక అందమైన రాణిని కలిగియుండాలని కోరుచున్నాడు గనుక వారు అలా కనబడవలెను.

వారిలో ఎవరూ కూడ దేనిని గురించి ఆలోచించడం లేదు? మరి దేని కంటే నిన్ను మరింత అందంగా చేసే దాని గురించి ఆలోచించడం లేదు. అది ఏమిటి? అది ప్రభువుకు భయపడుట. నీవు ఆయనను పూర్ణ హృదయముతో ప్రేమించినప్పుడు అది అత్యంత అందమైన నగగా ఉండును. అది నీ హృదయములో ఉండును. పాపపూరితమైన దుష్ట హృదయాన్ని కలిగియున్న ప్రజలకు ప్రభువు దానిని ఇచ్చును. అదే విషయాన్ని బైబిలు చెబుతున్నది. ఎంతటి అద్భుతము, కాదంటారా!

రాజును కలుసుకోవడానికి అమ్మాయిలందరూ వెళ్ళుచున్నారు. వారు సాయంకాలమున రాజు వద్దకు వెళ్ళి మరునాడు ఉదయానే తిరిగి వచ్చుచున్నారు. ఎస్తేరు వంతు కూడ వచ్చింది. ఆమె ఎంత అందముగా కనబడుచున్నది. ఆమె గుండె ఎంతగా కొట్టుకొని యుండవచ్చు! రాజు ఎంతో ప్రాముఖ్యుడైన, ధనవంతుడైన మనుష్యుడు. ఆమె ఒక సాధారణమైన యూదురాలు. ఇప్పుడు రాజు కొత్త రాణిని

ఎంచుకొనవలసి యున్నది....ఎస్తేరు ఎన్నుకోబడింది! మిగతా అందరి అమ్మాయిల కంటే ఎక్కువగా రాజు ఎస్తేరును ప్రేమించుచున్నాడు. ఎస్తేరు తల మీద అందమైన కిరీటము ఉంచబడింది. ఆమె కొత్త రాణి అని ఇప్పుడు ప్రతి ఒక్కరూ చూడగలరు.


రాజు ఎంతో సంతోషముగా ఉన్నాడు! అతడు పెద్ద విందును ఇవ్వాలని ఆశపడుచున్నాడు. ప్రాముఖ్యులైన అతని సేవకులందరూ ఆహ్వానించబడ్డారు. అది ఒక పెండ్లి విందు. ఎస్తేరు కొత్త రాణిగా మారింది. ఎస్తేరు రాణి అయ్యేలా ఎవరు చూసుకొన్నారు? రాజుయేనా? అవును, అతడు ఆమెను ఎన్నుకొన్నాడు. అది నిజమే. కాని ఇది జరిగేలా నిశ్చయించింది ప్రభువే. ప్రభువు ఈ లోకములోని సమస్తమును పాలించుచున్నాడు. ఆయన మన జీవితాల్లో ప్రతి దానిని కూడ నడిపించుచున్నాడు. ప్రతి ఒక్క దానికి జ్ఞానయుక్తమైన ఉద్దేశము కలదు. ఎస్తేరును రాణిగా చేయడములోని దేవుని ఉద్దేశము ఏమిటి? దాని గురించి మనము తరువాత వింటాము.



59. కోపగించిన శత్రువు

అవును, అహష్వేరోషు రాజుకు రాజ భవనములో అనేక మంది సేవకులు ఉన్నారు. అనేక మంది ప్రధాన సేవకులు కూడ ఉన్నారు. ఎవరు అత్యంత ప్రాముఖ్యుడు? అతని పేరు హామాను. హామాను అమాలేకీయుడు. అనగా అతడు అమాలేకు తెగకు చెందినవాడని దాని అర్థము. మీకు ఈ దేశము గుర్తున్నదని నేను నమ్ముచున్నాను. చాలా కాలము క్రితము ఇశ్రాయేలీయులు అరణ్యములో ప్రయాణించుచున్నప్పుడు అమాలేకీయులు ఇశ్రాయేలీయులను దోచుకోవాలని ఆశించారు గనుక వారు అమాలేకీయులతో పోరాడవలసి వచ్చింది. అవును, వారు నిజమైన దొంగలు. వారు ఎల్లప్పుడూ ఇశ్రాయేలీయులకు శత్రువులై యున్నారు. హామాను కూడా అలాంటి శత్రువేనా?


చూడండి, అక్కడ హామాను రాజ భవనము నుండి బయటకు వచ్చుచున్నాడు. కాని అదేమిటి? హామానును చూచుచున్న రాజు సేవకులందరూ అతనికి మోకాళ్లుని నమస్కారము చేయుచున్నారు. అతడు వెళ్ళి పోయిన తరువాత మాత్రమే వారు మరల నిటారుగా నిలబడుచున్నారు. అవును! ప్రతి ఒక్కరూ హామాను ముందు మోకరించవలసి యున్నది. అది రాజు ఆజ్ఞ. ఆ విధముగా హామాను అంతగా ప్రాముఖ్యుడు. ఆ విధానము హామానుకు బాగా నచ్చింది. తన ముందు ప్రతి ఒక్కరూ మోకరిళ్ళడాన్ని చూచినప్పుడు అంత ఎంతగా గర్వించుచున్నాడు? ప్రతి ఒక్కరూ అతనికి మోకరిల్లుతున్నారా? లేదు, ఒక వ్యక్తి మోకరించడము లేదు. అతడే మొర్దెకై. అతడు రాజ భవనపు గుమ్మము వద్ద కూర్చొన్నాడు. హామాను వెళ్ళుచున్నప్పుడు అతడు మోకరించడు. ఒక్కసారి కూడ మోకరించలేదు. అతడు మోకరించడము లేదని



ఇతర సేవకులు చూచుచున్నారు. ఎందుకు మొర్దెకై మోకరించడము లేదు? హామాను ముందు ప్రతి ఒక్కరూ మోకరించవలసినదే అని రాజే స్వయముగా చెప్పలేదా? వారు అతనిని అడుగుచున్నారు.

'మొర్దెకై, ఎందుకు నీవు హామాను ముందు మోకరించడము లేదు? నిశ్చయముగా ఇది రాజు ఆజ్ఞ?' అని వారు చెబుతున్నారు? తాను ఒక యూదుడినని మొర్దెకై వారికి చెబుతున్నాడు. 'ఇతర ప్రజల మందు మేము మోకరించడము యూదుల దేవునికి ఇష్టము లేదు. మేము ప్రభువు ముందు మాత్రమే మోకరిస్తాము. అందుకే నేను హామాను ముందు మోకరించడము లేదు' అని మొర్దెకై వారికి చెబుతున్నాడు. ఇది విన్నప్పుడు సేవకులు ఏమి చేయుదురు? 'ఒకవేళ హామాను కనుగొంటే అతడు మొర్దెకై విషయములో చాలా కోపముగా ఉండును. అది నిశ్చయముగా మొర్దెకైను బెదిరించును. అప్పుడు అతడు హామాను ముందు మోకరిల్లుతాడో లేదో మనము చూచెదము' అని వారు ఒకరితో మరొకరు చెప్పుకొనుచున్నారు. గనుక వారు హామానుకు చెప్పారు.

అవును, ఇప్పుడు హామాను దానిని కూడ చూస్తున్నాడు. తన ముందు మొర్దెకై మోకరించడము లేదు. అవిధేయుడగుటకు అతడు ఎలా సాహసించుచున్నాడు? అతనికి ఎంత ధైర్యము! హామాను చాలా కోపముగా ఉన్నాడు. కాని అతడు మరల అతన్ని పట్టుకొనును. కొంచెము వేచియుండండి! మొర్దెకై యూదుడని హామాను ఇతర సేవకుల నుండి తెలుసుకొన్నాడు. అప్పుడు అతనికి మరింతగా కోపమేసింది! అదేమిటో మీకు తెలుసా? మొర్దెకై మాత్రమే కాదు యూదులందరూ శిక్షించబడాలి. అవును, ఇశ్రాయేలీయులందరూ, యూదులందరూ మరణించవలసినదే.



హామాను ఎంతగా యూదులను ద్వేషించుచున్నాడు! గనుక మీరు అతన్ని నిజమైన అమాలేకీయునిగా చూడగలరు. అతడు యూదులకు నిజమైన శత్రువు. హామాను రాజు వద్దకు వెళ్ళుచున్నాడు. 'రాజా, విశాలమైన నీ సామ్రాజ్యములో నీకు లోబడటం ఇష్టము లేని ప్రజలు జీవించుచున్నారు. మీరు చేసే చట్టాలను పాటించడం వారికి ఇష్టము లేదు. వారు వేర్వేరు నియమాలతో జీవించుచున్న ప్రజలు' అని అతడు చెప్పాడు. నీవు దానిని వింటున్నావా? యూదులందరూ తిరుగుబాటుదారులని అతడు నటించుచున్నాడు. హామాను అబద్దాలు చెబుతున్నాడు. యూదులు దేవుని ధర్మశాస్త్ర ప్రకారము ఇంకా జీవించినంత కాలము వారు రాజుకు లోబడవలెనని కోరుచున్నారు.

'రాజా, జీవించడానికి ఆ ప్రజలను ఏమాత్రము అనుమతించకూడదు. వారందరూ చావడము అవశ్యము. నేను దానిని చేయవలెనా?' అని హామాను అడిగాడు. రాజు వెంటనే అంగీకరించాడు. 'హామాను, నీవు అలాంటి ప్రజలు చంపబడాలని చెప్పే చట్టాన్ని చేయవలెను. ఆ చట్టము క్రింద నా సంతకాన్ని ఉంచడానికి ఈ రింగును నీవు వాడవచ్చును. అప్పుడు ఈ చట్టము నా ఆజ్ఞ క్రింద ఉందని ప్రతి ఒక్కరూ తెలుసుకొంటారు.'

హామాను ఎంతగా సంతోషించుచున్నాడు! అతడు ప్రతి చోటికి ఉత్తరాలను పంపుచున్నాడు. యూదులందరూ చంపబడే దినము ఉందని ఆ ఉత్తరాలలో చెప్పబడింది. ఇది రాజు చట్టము. యూదులను చంపడానికి ప్రతి ఒక్కరూ సహాయము చేయవలెను. యూదులకు సంబంధించిన ప్రతి ఒక్కటి వారు ఉంచుకొనవచ్చును. ఆ దినము ఎప్పుడై యుండును? దానిని కనుగొనుటకు వారు చీట్లు వేశారు. అదారు అనే మాసములో పదమూడవ దినము మీద చీట్లు పడ్డాయి. యూదులందరూ చంపబడవలసిన దినము అదియే. ఎంతటి భయానకము!

అది యూదులకు తెలిసినప్పుడు వారు ఎంతగానో భయపడ్డారు. ఏమి చేయాలో వారికి తెలియదు. ఎవరు వారికి సహాయము చేయగలరు? ఎవరు వారిని రక్షించెదరు? ఎవరూ లేరు! ఎవరూ లేరా? సహాయము చేయడానికి ప్రభువు సమర్థుడు కాదా? మనుష్యునికి అసాధ్యమైనది దేవునికి సాధ్యమే. మనము దానిని ఎన్నడూ మరచిపోకూడదు.

60. గొప్ప ఆపదలో


మొర్దెకైను చూడండి. అతడు ఎంత దు:ఖముతో ఉన్నాడు! అతడు తన బట్టలను చింపుకొన్నాడు. అతడు గోనె పట్టను ధరించి తన శిరస్సు మీద బూడిదను పోసుకొన్నాడు. అతడు షూషను వీధుల్లో ఆ విధముగా ధరించి నడుచుచున్నాడు. ఆ విధముగా అతడు విలపించుచున్నాడని ప్రతి ఒక్కరూ చెప్పగలరు. అతడు గట్టిగా ఏడ్చుటను ప్రజలు వినగలరు. అతడు అంతగా దు:ఖించుచున్నాడు! మొర్దెకై రాజ భవనపు గుమ్మము వద్ద కూర్చొన్నాడు. గుమ్మములోకి ప్రవేశించడానికి అతనికి అనుమతి లేదు. విలపించుచున్న ప్రజలు దాని గుండా వెళ్ళడానికి నిషేధించబడ్డారు.



భయానకమైన వార్తను విన్నప్పుడు యూదులందరూ విలాపన వస్త్రాలను ధరించారు. వారందరూ ఎంతగా దు:ఖములో ఉన్నారు. వారి బట్టల వలన మీరు చెప్పగలరు. వారి ఏడుపు వలన మీరు చెప్పగలరు. మొదట ఎస్తేరు రాణికి దీని గురించి తెలియదు. కాని రాజ భవనపు గుమ్మము వద్ద మొర్దెకై విలాపన వస్త్రాలను ధరించి యున్నాడని పని అమ్మాయి ఆమెకు చెప్పింది. ధరించడానికి సేవకురాలు మొర్దెకైకు చక్కని వస్త్రాలనిచ్చింది. కాని దుస్తులను ధరించడము అతనికి ఇష్టము లేదు. అతడు ఎంతో దు:ఖముతో ఉన్నాడు!

అప్పుడు ఎస్తేరు మొర్దెకై వద్దకు ఒక సేవకున్ని పంపినది. విషయమేమిటో అతడు కనుక్కొనవలెను. ప్రతి ఒక్క విషయాన్ని మొర్దెకై సేవకునికి చెప్పాడు. అతడు ఎస్తేరుకు ఒక ఉత్తరాన్ని కూడ ఇచ్చాడు. అందులో భయానకమైన చట్టాలను గురించి అతడు వ్రాశాడు. అది హామాను చేసిన చట్టము. దాని గురించి ఎస్తేరు ఆ విధముగా తెలుసుకొంటుంది. ఆమె చాలా విభ్రాంతి చెందింది కాని ఆమెను బాగా విభ్రాంతి చేసే విషయము ఏమిటో మీకు తెలుసా? ఎస్తేరు వెళ్ళి రాజును చూడాలని మొర్దెకై సేవకునికి చెప్పాడు. యూదులైన ప్రజలు చంపబడటాన్ని ఆపమని ఆమె అతనిని బతిమాలుకోవలసి యుంటుంది. అప్పుడు ఎస్తేరు రాణి మనవిని రాజు వినవచ్చును.

దాని గురించి ఎస్తేరు ఎందుకు అంతగా విస్తుపోయింది? రాజు వద్దకు వెళ్ళడానికి ఆమె సాహసించడము లేదా? లేదు, రాజు వద్దకు వెళ్ళి కలుసుకోవడానికి నీవు అనుమతించబడే ఏకైక సమయము మీకు తెలుసా? రాజు నిన్ను పిలిచినప్పుడు మాత్రమే. పిలువబడకుండా రాజును చూడటానికి వెళితే? అప్పుడు నీవు మరణానికి గురి కావచ్చు. రాజు అంత కఠినముగా ఉన్నాడు. కాని .... ఒకవేళ నీవు రాజు వద్దకు వెళితే, ఆయన తన రాజ దండాన్ని నీ వైపు చాపితే నీవు మరణించనక్కర లేదు. అప్పుడు నీవు జీవించవచ్చును. అప్పుడు రాజు నీ మాటను వింటాడు. రాజ దండము అనేది అందమైన బంగారు కర్ర. అది బలమైన రాజుకు చెందినది.



ఎస్తేరు రాజును చూసి ముప్పై రోజులైనాయి. అప్పుడు ఆ విధముగా రాజు వద్దకు వెళ్ళవచ్చా? లేదు, ఆమె వెళ్ళడానికి సాహసించడము లేదు. అది ఆమె ప్రాణాన్ని ఫణంగా పెట్టవచ్చును. ఆమె సేవకున్ని మొర్దెకై వద్దకు పంపుతుంది. రాజు వద్దకు వెళ్ళడానికి ఎస్తేరు సాహసించడము లేదని అతడు చెప్పవలెను. సేవకుడు చెప్పింది మొర్దెకై వింటాడు. అప్పుడు అతడు సేవకునితో చెప్పాడు, 'యూదులందరూ చంపబడినప్పుడు నీవు కూడ చంపబడుతావని రాణికి చెప్పవలెను. ఏలయనగా నీవు కూడ యూదురాలివే! ఎస్తేరు, ఒకవేళ నీవు వెళ్ళకపోతే ప్రభువు తన ప్రజలను గురించి ఏ విధముగానైనా ఆలోచిస్తాడు. ఆయన వారిని మరో విధానములో రక్షించగలడు కాని నీవు, నీ కుటుంబం నశించును. ఎస్తేరు, నీవు రాణిగా ఎందుకు చేయబడ్డావని అనుకొనుచున్నావు? ప్రభువు అలా ఎందుకు చేసియున్నాడు? నిశ్చయముగా ఈ ఆపద నుండి యూదులను రక్షించడానికే నీవు రాణిగా చేయబడ్డావు.' సేవకుడు ఈ సందేశాన్ని ఎస్తేరు వద్దకు తీసుకెళ్ళాడు.

ఆ తరువాత ఎస్తేరు ఏమి చేసింది? ఆమె సేవకునికి చెప్పింది, 'నీవు మొర్దెకై వద్దకు మరల వెళ్ళుము. నా కొరకు ప్రార్థన, ఉపవాసములో సమయాన్ని గడుపమని అతనితో చెప్పుము. నా సేవకురాలైన అమ్మాయిలతో కలిసి నేను కూడు ఉపవాసము చేస్తాను. తరువాత నేను రాజు వద్దకు వెళుతాను. రాజు నన్ను పిలువలేదు గనుక అది అనుమతించబడదు. కాని ఎలాగైనా నేను వెళుతాను.'


సేవకుడు ఈ సందేశాన్ని మొర్దెకైకు పంపాడు. అలాగే ఎస్తేరు ఇంకో విషయాన్ని కూడ చెప్పింది. 'ఒకవేళ నేను నశిస్తే నేను నశించెదను' అని ఆమె చెప్పింది. ఎస్తేరు మాటల భావము ఏమిటి? ఆమె భావము ఏమనగా 'నేను చేయబోయేది చాలా ప్రమాధకరమైనది. అది నా ప్రాణాన్ని మూల్యంగా కోరవచ్చును. కాని నేను దానిని చేయవలసినదే. లేకుంటే యూదులందరూ చంపబడుతారు. నేను ఎందుకు చేయుచున్నానో ప్రభువుకు తెలుసు. ఒకవేళ నేను మరణించాలని ప్రభువు కోరుకొంటే సమస్తము సవ్యముగా ఉండును. ప్రభువు చిత్తము ఎల్లప్పుడు సరిగానే ఉండును.'

యూదులు ఉపవాస ప్రార్థనలో మూడు దినములు గడుపుచున్నారు. ఉపవాసము అనగా ఏదైనా తినకపోవడం లేక త్రాగకపోవడం. వారంతా దేవునికి మొరపెడుచున్నారు. అవును, ఆపదలో ఉన్నప్పుడు చేయవలసిన అత్యంత శ్రేష్టమైన పని అదియే.

61. రాజు వద్దకు

మూడు దినములు గతించాయి. ఎస్తేరు ఈ దినము రాజు వద్దకు వెళ్ళే దినము. రాజు ఆమెను ఇంకా పిలువలేదు. అతడు పిలుచునని ఆమె నిరీక్షించుచున్నది కాని అలా జరుగలేదు. ఎస్తేరు వాగ్దానము చేసిన విధముగానే చేసింది. ఆమె రాజ భవనానికి వెళ్ళింది. ఆమె హృదయము చాలా వేగముగా కొట్టుకొంటున్నట్లుగా అనిపిస్తుంది. కాని అది ప్రార్థించే హృదయము కూడ. ఆమెకు సహాయము చేయగలవాడు ప్రభువు ఒక్కడు మాత్రమే.


రాజు ఉన్న అందమైన గది ద్వారము వద్దకు ఆమె వచ్చింది. ద్వారాన్ని తెరిచింది. రాజు మహోన్నతమైన సింహాసనము మీద కూర్చొని యున్నాడు. ఎస్తేరు ద్వారపు మార్గములో నిలబడి యున్నది. రాజు చెప్పే వరకు ఇప్పుడు ఆమె వేచి యుండవలసి యుంటుంది.... రాజు ఏమి చెబుతాడు? ఎస్తేరు ద్వారపు మార్గములో నిలబడి యుండటాన్ని రాజు గమనించాడు.... అతడు అందమైన బంగారు రాజదండాన్ని చాపాడు! అనగా రాజు కోపముగా లేడని దాని అర్థము. ఎస్తేరు తన వద్దకు రావడము అతనికి సంతోషముగా ఉన్నది. అతడు ఆమె పట్ల దయను చూపాడు. ఎందుకు? ప్రభువు అలా జరిగేలా చేశాడు. ప్రభువు, రాజుల మరియు పాలకుల హృదయాలను కూడ పాలించుచున్నాడు. ఎస్తేరుపై అహష్వేరోషు హృదయము దయకలిగేలా ఆయన చేశాడు. దేవుడు అంతగా బలమైన దేవుడు. రాజు ఎస్తేరుతో చెప్పాడు, 'రాణియైన ఎస్తేరు, నీవు నన్ను ఏమి అడుగాలని కోరుచున్నావు? నా నుండి నీవు ఏమి ఆశించుచున్నావు? నేను నీకు అది ఇచ్చెదను, అది నా



రాజ్యములో సగ భాగమైనా సరే. నాకున్న మొత్తములో సగమైనా సరే నీకిచ్చెదను.' రాజు ఎంతో దయతో, ఉదారముతో ఉన్నాడు. ఎస్తేరు ఇలా జరుగుతుందని ఊహించలేదు. 'రాజా, ఈ దినము నీవు, హామాను కలిసి నాతో భుజిస్తారా?' అని ఎస్తేరు రాజుతో చెప్పింది, రాజు అర్థము చేసుకొన్నాడు. ఎస్తేరు ఏదో అడుగాలని ఆశించుచున్నది. కాని అప్పుడు అడుగడానికి ఆ క్షణమందు ఆమె ఎంతగానో వణుకుచున్నది. రాజు, హామానులు విందుకు వచ్చినప్పుడు ఆమె తరువాత నిశ్చయముగా అడుగును.

సాయంకాలమున రాజు, హామాను, ఎస్తేరులు కలిసి భోజనము చేయుచున్నారు. భోజన సమయములో 'ఎస్తేరు, నీవు నన్ను ఏమి అడుగకోరుచున్నావు? నీవు నా నుండి ఏమి ఆశించుచున్నావు? ఒకవేళ అది నా రాజ్యములో సగ భాగమైనా నేను నీకు అది ఇచ్చెదను' అని రాజు అడుగుచున్నాడు. రాజుకు చెప్పడానికి ఎస్తేరు మరల సాహసించడం లేదు. గనుక 'రాజా, నీవు మరియు హామాను మరల రేపటి దినమున వచ్చి నాతో భోజనము చేసెదరా? అప్పుడు నేను ఏమి కోరుచున్నానో నీకు తెలియజేసెదను' అని ఆమె చెప్పింది.

భోజనము ముగిసిన తరువాత రాజు రాజ భవనానికి తిరిగొస్తాడు. హామాను తన ఇంటికి వెళ్తాడు. హామను ముఖాన్ని చూడండి. అతడు చాలా సంతోషముగా ఉన్నాడు. అతడు ఎంత గర్విష్టిగా కనబడుచున్నాడు! రాణి ఇచ్చిన విందులో రాజుతో పాటు కలిసి భోజనము చేయడము ఎంత ఘనత! హామాను గర్వముగా ఉన్నాడు. గర్వము ఘోరమైన పాపము. గర్వము అంటే ఏమిటి? నీవు అత్యంత ప్రాముఖ్యమైన వ్యక్తిగా ఉండాలని ఆశించడము. అప్పుడు నీవు ఘనపరచబడి, స్తుతించబడాలని కోరుతావు. ఆ పాపము సకల ప్రజల



హృదయాలలో నివసించుచున్నది. ఎంతటి విచారము!

హామాను గుమ్మము వద్దకు వచ్చుచున్నాడు. అప్పుడు అతడు గుమ్మము వద్ద కూర్చొన్న యూదుడైన మొర్దెకైను చూశాడు. అతడు హామానుకు మోకరించడానికి తిరస్కరించిన యూదుడు. హామాను ముఖము చిన్నబోయింది. అనుకోకుండా అతడు కోపముతో చూచుచున్నాడు. అతడు మొర్దెకైను అంతము చేస్తే బావుంటుందని భావించాడు. హామాను ఇంటికి వెళ్తున్నాడు. అతడు స్నేహితులందరిని పిలిచాడు. రాణితో భుజించడానికి రాజుతో పాటు తాను వెళ్ళానని అతడు తన భార్యకు, మిగతా వారందరికి గర్వముగా చెప్పకొన్నాడు. అవును, అతడు రాజుకున్న సకల సేవకులలో అత్యంత ప్రధాన సేవకుడు. 'రేపటి దినమున కూడ నేను, రాజు కలిసి రాణితో మరల భుజించబోవుచున్నాము' అని హామాను చెప్పాడు. రాణియే స్వయముగా మమ్ములను అడిగింది. కాని ప్రతి ఒక్కటిని చెడగొట్టే వ్యక్తి ఉన్నాడు. ఆ వ్యక్తియే మొర్దెకై. విసిగించే ఆ వ్యక్తి నా ముందు మోకరిళ్ళడానికి తిరస్కరించుచున్నాడు.

కాని దాని గురించి ఏమి చేయాలో అతని భార్యకు, ఇతరులకు తెలుసు. 'మొర్దెకై, నీవు ఏమి చేయవలెనో నీకు తెలుసా?' అని వారు అడిగారు. 'ఇరవై-ఐదు మీటర్ల ఎత్తులో ఉన్న ఉరిని తయారు చేయుము. ఈ ఉరి కంభముపై ఆ మొర్దెకైను ఊరి తీయాలని నీవు రేపటి దినమున రాజుకు చెప్పగలవు. అతడు నిశ్చయముగా అంగీకరించును. మొర్దెకై చనిపోతాడు గనుక ఆ తరువాత నీవు వెళ్ళి రాణి ఇంట్లో సంతోషముగా భోజనము చేయవచ్చును.'

హామాను ఈ పదకానికి అంగీకరించాడు. వారు చెప్పినది అతడు చేస్తాడు. చూడండి, ఇరవై-ఐదు మీటర్ల ఎత్తులో ఉన్న ఉరి కొయ్యను మీరు చూడగలరు. హామాను చాలా సంతోషముగా నిద్రపోగలడు. వల ఏర్పాటు చేయబడింది. అది రేపటి దినమున జరుగును. రేపటి దినమున మొర్దెకై ఉరి కొయ్య మీద చనిపోవును. అవును, ఆ విధముగా జరుగునని హామాను భావించుచున్నాడు. కాని హామాను కాదు గాని దేవుడు పాలించుచున్నాడు. దేవుడు కావాలని కోరుకొన్నది మాత్రమే జరుగును.


62. మొర్దెకై ఘనపరచబడెను

అది రాత్రి వేళ సమయము. రాజు తప్ప ప్రతి ఒక్కరూ నిద్రపోవుచున్నారు. అతడు గంటల పాటు మేల్కొనే యున్నాడు. అతడు నిద్రపోలేకపోవుచున్నాడు. నూతన దినము ఇంకా కొన్ని గంటల దూరములో ఉన్నది. ఎవరినైనా పిలువాలని రాజు నిర్ణయించుకొన్నాడు. అతనికి సేవకుడు చదువవలసి యున్నది. అది సమయము త్వరగా గతించేలా చేయును. వెంటనే సేవకుడు రాజుకు చదివి వినిపించుచున్నాడు. గతములో సంభవించిన ప్రతి ఒక్కటి ఈ గ్రంథములో వ్రాయబడియుంది. రాజు మౌనముగా వినుచున్నాడు.

ఇప్పటి గురించి ఏమిటి? అవును, అతడు దానిని సరిచేశాడు. కొంత కాలము క్రితము రాజు సేవకులలో ఇద్దరు సేవకులు ఒక దుష్ట ప్రణాళికను రచించారు. వారు రాజును చంపాలని ఆశించారు కాని రాజు ఆ సమయములోగా దాని గురించి తెలుసుకొన్నాడు. ఎలా? మొర్దెకైకు వందనాలు. దుష్ట ప్రణాళికను గురించి అతడు విన్నాడు. ఆ మనుష్యులు మాట్లాడుకోవడం అతడు వినియుండవచ్చు. మొర్దెకై రాజుకు చెప్పాడు. ఆ విధముగా రాజు ప్రాణము రక్షించబడింది.


'దీనికి మొర్దెకైను ఘనపరచమా?' అని రాజు అడిగాడు గనుక సేవకుడు చదవడం ఆపివేశాడు. లేదు, అది జరుగలేదు. అతడు మరచిపోయి యుండొచ్చు. కాని అది సరియైనది కాదని రాజు అనుకొనుచున్నాడు. అది ఇప్పుడు జరుగును. మొర్దెకైను ఘనపరచడానికి తానేమి చేయవలెను? అతడు తన ప్రముఖ సేవకులలో ఒకరిని అడుగుతాడు. అది ప్రా:త కాలమే అయినప్పటికి రాజ భవనములో ఎవరో ఒకరు ఉంటారు. అవును, హామాను చేరుకొన్నాడు. సాధ్యమైనంత త్వరగా మొర్దెకై గురించి రాజుతో మాట్లాడాలని అతడు ఆశించాడు గనుక అతడు ప్రొద్దున్నే వచ్చాడు. వెంటనే మొర్దెకైను త్వరగా ఉరి కొయ్య మీద వేలాడ దీయవచ్చును. హామాను రాజు ముందుకు వస్తాడు. 'హామాను, ఘనతకు పాత్రుడైన ఒకరిని నేను ఘనపరచాలని ఆశపడుచున్నాను. అది చాలా ప్రత్యేకముగా ఉండవలెను. దయచేసి నాకు సలహానివ్వు. నేను ఆ వ్యక్తికి ఏమి చేయవలెను?' అని రాజు అడిగాడు.

నేను రాజు సేవకులలో అత్యంత ప్రధాన సేవకున్ని గనుక రాజు నిశ్చయముగా నా గురించే అనుకొంటున్నాడని హామాను భావించాడు. రాజు నన్ను ఘనపరచాలని ఆశపడుచున్నాడా? సరే, అది ఎలా జరుగవలెనో నాకు తెలుసు. అతడు చెప్పాడు, 'రాజా, నీ రాజ వస్త్రాలను ఆ మనుష్యునికి ధరింపజేయండి. నీ కిరీటాన్ని అతని శిరస్సు మీద పెట్టండి. అతనిని నీ గుర్రము మీద కూర్చొబెట్టి యావత్తు పట్టణమంతా స్వారీ చేయనివ్వండి. ఒక ప్రధాన సేవకుడు గుర్రం ముందు నిలబడి నడుచుచూ 'రాజు ఘనపరచాలని ఆనందించుచున్న వ్యక్తికి ఈ విధముగా జరుగును' అని గట్టిగా చెప్పవలెను. రాజు చెప్పాడు, 'అవును, హామాను అదొక మంచి ఆలోచన. నీవు చెప్పినదంతా మొర్దెకైకు చేయవలెను. హామాను, నీవు ఆ గుర్రం ముందు నిలబడి నడిచేవానిగా ఉండవలెను.' హామాను కాగితము వలె తెల్లబోయాడు. అతడు ఇది సరిగానే విన్నాడా? ఉరి కొయ్యను ఎవరి కోసమైతే సిద్ధపరిచాడో ఆ మొర్దెకైకు అతడు ఇది చేయవలెనా? అవును, రాజు అది చేయమని అతనికి చెప్పాడు. రాజు చెప్పింది అతడు చేయవలసినదే. భయానకము! ఇది నిజానికి ఈ విధముగా ఉన్నది: ప్రభువు కావాలనుకొన్నప్పుడు జరుగును. ప్రభువు పాలించుచున్నాడు! అప్పుడు మరియు ఇప్పుడు! మొర్దెకై కొరకు ప్రభువు నిలబడ్డాడు.



చూడండి, త్రోవలో వెళ్ళుచున్న ప్రజలందరూ నడువడం ఆపివేశారు. వారు ఏమి చూచుచున్నారు? వారు ఏమి వినుచున్నారు? రాజు గుర్రము మీద మొర్దెకై కూర్చొన్నాడు. రాజ వస్త్రాలను ధరించి శిరస్సు మీద కిరీటాన్ని ధరించిన అతడు ఎంత చక్కగా కనబడుచున్నాడు. ఆ గుర్రానికి ముందు హామాను నడుచుచున్నాడు. 'రాజు ఘనపరచాలని ఆనందించుచున్న వ్యక్తి ఈ విధముగా జరుగును' అని అతడు గట్టిగా అరువడాన్ని వారు వినుచున్నారు. అదంతా ముగిసిన తరువాత మొర్దెకై యథావిధిగా గుమ్మము వద్ద కూర్చోవడానికి వెళ్ళాడు. మరి హామాను? హామాను ఇంటికి వెళ్ళాడు. అతని తల కిందికి వంగియున్నది. అతని ముఖము విచారముగా కనబడుచున్నది. ఏమి జరిగిందో అతడు ఇంట్లో తన భార్యకు, తన కుమారులకు, తన స్నేహితులందరికి చెప్పవలసి వచ్చింది. దాని గురించి వారు ఏమి చెప్పారు? వారు తమ తలలను కదిలించి 'హామాను, నీవు దుర్భరమైన అంతానికి వచ్చావు. మొర్దెకై గురించిన నీ ప్రణాళిక తప్పిపోయింది. అతడు యూదులైన ప్రజలకు చెందినవాడు గనుక ఇది నిశ్చయముగా జరిగింది. లేదు, నీవు దుర్భరమైన ముగింపుకు రాబోవుచున్నావు.'

వెంటనే రాజు సేవకులు ద్వారము వద్ద నిలబడి యున్నారు. వారు హామానును తీసుకెళ్ళడానికి వచ్చారు. అది రాణితో భుజించే సమయము.



63. హామాను అంతము

రెండవసారి ఎస్తేరు రాణి వద్దకు రాజు మరియు హామాను వచ్చారు. భోజనాన్ని ఆరంభించారు. ద్రాక్షారసాన్ని పోసిన తరువాత 'ఎస్తేరు నీవు నా వద్ద నుండి ఏమి ఆశించుచున్నావు? అది ఏదైనా సరే, నేను నీకిస్తాను. అది నా రాజ్యములో సగ భాగమైనా సరే' అని రాజు మరల అడుగుచున్నాడు. గనుక రాజు ఆమె పట్ల ఇంకా దయతో వ్యవహరించుచున్నాడు. ఇప్పుడు ఎస్తేరు దానిని చెప్పవలసి యున్నది. ఇప్పుడు ఆమె దానిని బయలుపరచవలసి యున్నది. అవును, ఆమెకు ధైర్యము కూడ ఉంది.

ఆమె చెప్పింది, 'రాజా, నేను జీవించాలని ఆశపడుచున్నాను. అలాగే నా ప్రజలు జీవించాలని ఆశపడుచున్నారు. నీవు మమ్ములను దయచేసి బ్రదుకనిచ్చెదరా? నేను, నా ప్రజలు అమ్మబడ్డారు. ప్రజలు మమ్ములను చంపాలని కోరుకొంటున్నారు. వారు మమ్ములనందరిని నాశనము చేయాలనుకొంటున్నారు. ఒకవేళ మేము భానిసలుగా అమ్మబడితే నేను ఏది అడిగేదానిని కాదు. కాని ఇప్పుడు వారు మమ్ములను చంపాలనుకొంటున్నారు గనుక మమ్ములను బ్రతుకనివ్వండని నేను మిమ్ములను బ్రతిమాలుచున్నాను.' అహష్వేరోషు రాజు ఎంతగానో ఆశ్చర్యపోయాడు. అతడు అది ఊహించనేలేదు. రాణిని, ఆమె ప్రజలను చంపాలని సాహసించిన శత్రువు ఎవరైనా ఉన్నారా? అది ఎవరై యుండవచ్చు? అతడు దానిని అప్పుడే తెలుసుకోవాలని ఆశించాడు. 'ఆ శత్రువు ఎవరు మరియు అతడు ఎక్కడ ఉన్నాడు. అలాంటి దుష్ట ప్రణాళికను వేయడానికి సాహసించింది ఎవరు?' అని రాజు ఎస్తేరును అడిగాడు. ఎస్తేరు హామానును




చూపించి 'ఆ శత్రువు ఈ దుష్టుడైన హామానే' అని చెప్పింది. హామాను భయానకముగా విభ్రాంతి చెందాడు. భయము వలన అతడు చనిపోయేంతగా పాలిపోయాడు. ఇప్పుడు రాజు ఏమి చేస్తాడు? కోపముతో రాజు లేచి రాజ భవనపు తోటలోకి వెళుతాడు. అతడు చాలా కోపముగా ఉన్నాడు. ఎవరు నన్ను రక్షించగలరు? బహుశా ఎస్తేరు? ఎస్తేరు పండుకొనియున్న మంచము ముందు అతడు మోకరించాడు. తన ప్రాణాన్ని కాపాడమని రాజుకు చెప్పమని అతడు ఆమెను బతిమాలుచున్నాడు. రాజు ఎస్తేరు మాటలను వినవచ్చును. రాజు తోట నుండి మరల వచ్చాడు. అతడు చూచినది ఏమిటి? హామాను రాణి ముందు మోకాళ్ళ మీద ఉన్నాడు. రాజు ఇదివరకటి కంటే ఇప్పుడు మరింతగా కోపగించాడు. 'ఇప్పుడు దుష్టుడైన హామాను రాణికి హాని చేయాలనుకొంటున్నాడు. అది నా రాజ భవనములోనే' అని అతడు చెప్పాడు. అతడు కోపంగా ఉన్నాడు. హామాను ముఖాన్ని బట్టతో కప్పివేయమని అతడు సేవకులను వెంటనే ఆజ్ఞాపించాడు. అతనిని ఇక ఏమాత్రము చూడటము రాజుకు ఇష్టము లేదని దాని అర్థము. అతడు చంపబడాలని కూడా దాని అర్థము. వారు అతనిని పట్టుకొని బయటకు తీసుకొని వెళుతారు.

సేవకులలో ఒకరు చెప్పాడు, 'రాజా, హామాను ఇంటిలో ఉరి కొయ్యలు ఉన్నాయి. అతడు వాటిని మొర్దెకై కొరకు చేశాడు. మొర్దెకై రాజుకు ఎంతో మేలు చేసిన వ్యక్తియని మీకు తెలుసు. అతడు రాజు ప్రాణాన్ని కాపాడాడు.' రాజు అది విన్నప్పుడు 'ఆ ఉరి కొయ్యల మీద మీరు హామానును ఉరి తీయవలెను' అని రాజు చెప్పాడు.

తన ఇంటికి హామాను ఖైదీగా తేబడ్డాడు. అవును, అక్కడ ఇరవై-ఐదు మీటర్ల ఎత్తులో ఉన్న ఉరి కొయ్యలు ఉన్నాయి. మొర్దెకై కొరకు అతడు చేసిన ఉరి కొయ్యల మీద సేవకులు అతనిని ఉరి తీశారు. ఇది దేవుని ప్రజలైన యూదుల శత్రువు అంతము. ఆ విధముగానే దేవుని శత్రువులందరి అంతము ఉండును. 'నా ప్రజలను ముట్టువాడు నా కంటి పాపను ముట్టువాడు' అని ప్రభువు చెప్పాడు. నా ప్రజలను గాయపరచువాడు నిజానికి నన్ను గాయపరచుచున్నాడని దాని అర్థము. ప్రభువుకు విరోధముగా పోరాడువాడు నశించును. హామానును చూడండి. కాని తన ముందు తగ్గించుకొన్నవారి పట్ల ప్రభువు కృపామయునిగా ఉండును.





64. ప్రభువు సహాయము చేయును


హామాను మరణించాడు. అతడు ఏమాత్రము యూదులకు హాని చేయలేదు. రాజు హామాను యొక్క సకల సంపదలను ఎస్తేరు రాణికి ఇచ్చాడు. మొర్దెకై రాజు వద్దకు పిలువబడ్డాడు. అతడు తన మామయని రాజుతో ఎస్తేరు చెప్పింది. మొర్దెకై తనను ఎల్లప్పుడూ సంరక్షించాడని కూడ ఆమె రాజుతో చెప్పింది. అతడు నిజముగా ఆమెకు తండ్రిగా ఉన్నాడు.

రాజు యెదుట మొర్దెకై నిలబడుచున్నాడు. రాజు తన చేతి వేలు మీదున్న ఉంగరాన్ని తీసి మొర్దెకైకు ఇచ్చాడు. అతడు హామాను నుండి ఉంగరాన్ని తీసివేశాడు.

కాని హామాను చేత నియమించబడిన భయానక దినమైన అదారు మాసములోని పదమూడవ దినమున ఏమి జరుగును? ఆ దినము యూదులను చంపి వారికి సంబంధించిన సమస్తాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవడానికి అనుమతించబడిన దినము. ఇదే విషయాన్ని చట్టము చెబుతున్నది. హామాను చట్టాన్ని చేశాడు. కాని నిజముగా అది రాజు చట్టము. ఈ చట్టము క్రింద రాజు పేరు వ్రాయబడి యున్నది. హామాను దానిని రాజు ఉంగరముతో చేశాడు. ఆ చట్టము ఉపసంహరించబడదు. ఆ చట్టములో వ్రాయబడినది ఏదైనా అది జరుగవలసినదే అని దాని అర్థము. ఇప్పుడు ఏమి జరుగును?

ఒక దినమున ఎస్తేరు రాజు వద్దకు మరల వెళ్ళింది. ఆమె ఇంకా ఏదో మరల అడుగాలని ఆశించుచున్నదని రాజు భావించాడు. అడుగడానికి రాజు ఆమెను అనుమతించాడు. అతడు బంగారు రాజ దండాన్ని చాపాడు. భయంకరమైన హామాను పధకం జరుగకుండా చూసుకోవాలని ఎస్తేరు రాజును బతిమాలింది. 'ఒకవేళ ప్రజలు యూదులందరిని చంపితే ఎంత భయంకరమో! మీరు ఆ చట్టాన్ని ఉపసంహరించగలరు' అని ఆమె చెప్పింది. తన ప్రజల ప్రాణాల కొరకు ఆమె అంతగా అతనిని బ్రతిమిలాడింది.

ఇప్పుడు రాజు ఏమి చేయును? లేదు, అతడు చట్టాన్ని ఉపసంహరించలేడు కాని అతడు మొర్దెకైను పిలిచాడు. మొర్దెకై రాజు ముందు నిలబడినప్పుడు 'మొర్దెకై, నీవు




ప్రతి చోటకి ఉత్తరాలను పంపవలెను. నీవు ఆ ఉత్తరాల మీద నా సంతకాన్ని ఉంచవలెను. నేను నీకిచ్చిన ఉంగరాన్ని నీవు వాడవలెను. ఆ ఉత్తరాలలో అదారు మాసములో పదమూడవ దినమున జరుగవలసిన దాని గురించి నీవు వ్రాయవలెను' అని అతడు చెప్పాడు. అది జరిగింది. రాజు సంతకముతో మొర్దెకై ఉత్తరాలను పంపాడు. యూదులు తమను తాము రక్షించుకోవచ్చని ఆ ఉత్తరాలలో వ్రాయబడింది. తమకు హాని చేసే ప్రజలకు విరోధముగా వారు పోరాడవచ్చు. అవును, వారు ఆ ప్రజలను చంపడానికి అనుమతించబడ్డారు. వారు శత్రువులకు సంబంధించినది ఏదైనా తమ మట్టుకు ఉంచుకోగలరు. ఈ ఉత్తరాలతో సేవకులు వేగంగా వెళ్ళే గుర్రాల మీద సామ్రాజ్యములోని నలు దిశల వైపు వెళ్ళారు. విశాలమైన సామ్రాజ్యములో ప్రతి ఒక్కరూ దీనిని వినవలసి ఉన్నది. అదే మొర్దెకై కోరుకొన్నాడు. రాజు అంగీకరించాడు.

చూడండి, మొర్దెకై రాజ భవనాన్ని విడిచి బయటకొచ్చాడు. అతడు ఎంత ప్రాముఖ్యునిగా కనబడుచున్నాడు! అతడు అందమైన నీలపు వస్త్రాన్ని ధరించి యున్నాడు. దానికి పైనా అతడు ఊదారంగు వస్త్రమును (కోటును) ధరించాడు. ఎంతటి మహత్యము! ఆ విధముగా అతడు షూషను వీధుల్లో నడుచుచున్నాడు. అవును, అతడు నిజముగా రాజుకు అత్యంత ప్రాముఖ్యమైన సేవకుడు.

ప్రతి ఒక్కరి చేత రాజు ఉత్తరాలు సిద్ధము చేయబడినప్పుడు యూదులు బాగా సంతోషించారు. అదారు మాసములో పదమూడవ దినమున జరిగే దానిని తలంచుకొన్నప్పుడు వారు ఎంతగానో భయపడ్డారు. కాని ఇప్పుడు గొప్ప సంతోషము, ఆనందము కలదు. ఇతరులు మరల యూదుల పట్ల గౌరవాన్ని చూపారు. అనేకులు యూదులతో కూడ చేరారు. వారు కూడ ఆ దేశానికి చేరినవారు కావాలని ఆశించారు. ఎంతటి అద్భుతము! ఆ విధముగా ప్రభువు తన ప్రజలను సంరక్షించును. ఆ విధముగా ఆయన వారిని సకల సమస్యల నుండి రక్షించాడు. అతి దారుణ పరిస్థితులలో కూడ ఆయన ఇంకా సహాయము చేయగలడు. మనము ఎన్నడూ దానిని మరచిపోకూడదు!





65. ఒక ప్రత్యేకమైన దినము


అదారు మాసములోని పదమూడవ దినము ఒక ప్రత్యేకమైన దినము. ఆ దినము శత్రువుల చేత నాశనము చేయబడబోయే దినము. అది హామాను ప్రణాళిక కాని అది హామాను ఆశించిన విధముగా సాగలేదు. ఆ దినమున యూదులు తమ శత్రువుల కంటే బలవంతులుగా ఉన్నారు. శత్రువులందరూ యూదులకు భయపడ్డారు. వారిపై దాడి చేయడానికి సాహసించలేదు. మొర్దెకై పట్ల కూడ వారికి అత్యధికమైన గౌరవము ఉంది. ఏలయనగా అతడు రాజుకు అత్యంత ప్రధాన సేవకునిగా మారాడు. తమకు హాని చేయాలని ఇంకా ఆశించే శత్రువులను ఆ దినములయందు యూదులు చంపుదురు. షూషనులో ఐదు వందల మంది శత్రువులు మరణించారు. హామాను పది కుమారులు వారిలో ఉన్నారు.

ఆ దినము గతించిన తరువాత రాజు ఎస్తేరును పిలిచాడు. ఆమె కావలసినది ఏదైనా మరల రాజును అడుగవచ్చును. యూదులు తమ శత్రవులను సంహరించే మరో దినము కొరకు ఆమె రాజును అడిగింది. రాజు అంగీకరించాడు. మరునాడు యూదులు తమ శత్రువులకు విరోధముగా మరల పోరాడుచున్నారు. షూషనులో మూడు వందల మంది శత్రవులు చంపబడ్డారు. ఆ విధముగా ప్రభువు తన ప్రజలను సంరక్షించాడు. రెండు దినములు ముగిసిన తరువాత దేవుడు తమకు అనుగ్రహించిన విజయాన్ని యూదులు ఉత్సహించారు. తమ కొరకు ప్రభువు చేసిన కార్యాన్ని వారు ఎన్నడూ మరచిపోకూడదు. అందుకే ప్రతి యేటా జ్ఞాపకార్థ దినమును కలిగియుండాలని మొర్దెకై చెప్పాడు. ఈ దినము ప్రతి యేటా ఒక పండుగగా ఉండును.

ఈ పండుగ పేరు ఏమై యుండవచ్చు? అది పూరీముగా పిలువబడింది. పూరీము అనగా అర్థము ఏమిటి? గతి లేక చీట్లు అని అర్థంగల 'పూర్' పదాన్ని యూదులు ఆలోచించేలా పూరీము చేయును. ఏలయనగా హామాను చీట్లు వేశాడు. చీట్లు వేయడం ద్వారా అతడు అదారు మాసములోని పదమూడవ దినమును ఎన్నుకొన్నాడు. హామాను దుష్ట ప్రణాళికను గురించి పూరీము పండుగ యూదులకు గుర్తు చేయడము మాత్రమే కాకుండా అది వారి అద్భుతమైన విడుదలను కూడ గుర్తు చేయును. హామాను దుష్టపూరిత హత్య ప్రణాళిక ఆగిపోయి తన ప్రజలు నశించకుండా ఉండేలా ప్రభువు చూసుకొన్నాడు. అందుకే ఎస్తేరు రాణిగా మారింది. అందుకే మొర్దెకై రాజుకు అత్యంత ప్రముఖ సేవకునిగా మారాడు.

తన ప్రజలు నాశనము కావడం ఎందుకు ప్రభువుకు ఇష్టము ఉండదు? ఎందుకనగా యేసు ప్రభువు యూదులైన ప్రజల ద్వారా పుట్టవలసి యున్నది. ఇదే విషయాన్ని ప్రభువు వాగ్దానము చేసియున్నాడు. దీనిని నివారించడానికి సాతాను ప్రయత్నిస్తూనే ఉన్నాడు. అది జరుగడం వానికి ఇష్టము లేదు. యేసు క్రీస్తు రావడము అతనికి ఇష్టము లేదు. ఏలయనగా అపవాది శక్తి నుండి పాపులను విడిపించడానికి యేసు ప్రభువు వచ్చును. ఆయన అపవాది పిల్లలను దేవుని పిల్లలుగా మార్చును. దీనికి విరోధముగా అపవాది పోరాడుచున్నాడు. అందుకు వాడు యూదులైన ప్రజలను నాశనము చేయాలని భావించాడు. ఒకవేళ యూదులు నాశనము చేయబడితే యేసు పుట్టడు.


గనుక హామాను ప్రణాళిక నిజముగా సాతాను ప్రణాళిక. హామాను అపవాదికి మంచి సేవకుడై యున్నాడు. కాని దేవుని కోరికలు మరియు వాగ్దానాలు



జరుగును. ఎవరూ దానిని ఆపలేరు. హామాను గాని, అపవాది గాని ఆపలేరు. ఎవరూ ఆపలేరు! ఒకవేళ భయంకరమైన ప్రణాళికలు వేసినా కూడ. చిట్టచివరికి యేసు ప్రభువు వచ్చాడు. క్రిస్మస్ సమయములో మనము దాని గురించే ఆలోచిస్తాము. గనుక ఒక విధముగా చెప్పాలంటే క్రిస్మస్ అనేది పూరీము పండుగ వంటిది. పూరీము పండుగ అనేది ప్రభువు చేత కార్యము చేయబడిన రక్షణ, విడుదలను గురించిన ఉత్సవం. క్రిస్మస్ సమయములో మనము కూడ రక్షణ, విడుదల గురించి ఆలోచిస్తాము. ఏలయనగా తన బిడ్డలను సాతాను శక్తి నుండి విడిపించి, వారిని పాపముల నుండి రక్షించడానికి యేసు ప్రభువు వచ్చాడు. ఆయన మాత్రమే సాతాను కంటే బలవంతుడు గనుక ఆయన ఒక్కడు మాత్రమే దానిని చేయగలడు.

అందుకే ప్రభువు మనతో చెబుతున్నాడు, 'పాపము మరియు సాతాను శక్తి నుండి విడిపించి, రక్షించడానికి నేను నా కుమారున్ని ఈ లోకములోకి పంపాను. తమ స్వంత తప్పిదము వలన అపవాది పిల్లలుగా మారిన పాపులను నేను రక్షించగలను. నేను వారిని దేవుని బిడ్డలనుగా మార్చెదను.'

ఆ అద్భుతమైన కార్యము ఈనాడు ఇంకా జరుగుచున్నది. ప్రభువు ఇంకా కార్యము చేయుచున్నాడు. అందుకే 'ప్రభువా, నీ ముందు మోకరించేలా తప్పిపోయిన పాపినైనా నన్ను తీసుకొని రండి. నన్ను పాపము మరియు సాతాను శక్తి నుండి విడిపించండి. నన్ను మీ బిడ్డగా చేసుకోండి' అని మనము ఎల్లప్పుడు అడుగవలెను.



66. కనానుకు తిరిగి వచ్చుట

వేలాది మంది యూదులు బబులోను దేశములో జీవించుచున్నారు. చాలా కాలము క్రితము నెబుకద్నెజరు వారిని ఖైదీలనుగా చేసి స్వదేశమైన కనాను నుండి తీసుకొని వచ్చాడు. వారు బబులోనులో ఉండవలసి వచ్చింది. వారు చెరలో జీవించుచున్నారు. అనేక మంది యూదులు బబులోనులోనే మరణించారు కాని అనేక మంది పిల్లలు కూడ అక్కడే పుట్టారు. ఇప్పుడు వారు పెరిగి పెద్దవారైనారు. చెర డెబ్భై ఏండ్ల పాటు సాగింది కాని ఇప్పుడు అది ముగింపుకు వచ్చుచున్నది. అవును, ప్రభువు దానిని వాగ్దానము చేసియున్నాడు. అదే విషయాన్ని ప్రవక్తలు ఇదివరకు ముందుగానే ప్రవచించారు.

బబులోనులో పారసీయులు పాలించుచున్నారు. వారి రాజు పేరు కోరేషు. ఒక దినమున రాజైన కోరేషు సేవకులు వెళ్ళి ఒక సందేశాన్ని అందించవలెను. వారు యూదులు జీవించుచున్న స్థలాలన్నిటికి వెళ్ళుచున్నారు. వారు అదే సందేశముతో కూడిన ఉత్తరాలను కూడ తెచ్చుచున్నారు. అది చాలా సంతోషకరమైన సందేశము. 'కనాను దేశానికి తిరిగి వెళ్ళాలని ఆశించుచున్న వారెవరైనా వెళ్ళవచ్చును. యెరూషలేములో మీ దేవుని మందిరమైన ఆలయమును తిరిగి నిర్మించుకోవచ్చును' అని సేవకులు చెప్పారు.

వారు తమతో తీసుకెళ్ళడానికి కోరేషు రాజు వారికి అనేక సంపదలను కూడ ఇచ్చాడు. ఇవన్ని చాలా కాలము క్రితము మందిరములో నుండి నెబుకద్నెజరు తెచ్చిన వస్తువులు. వేలాదిగా పాత్రలు, పరికరాలు బంగారం, వెండితో చేయబడ్డాయి. ఎందుకు కోరేషు రాజు యూదుల పట్ల అంత దయను చూపాడు? ప్రభువు దానిని నిశ్చయించాడు. సకల ప్రజల హృదయాలను, కోరేషు రాజు హృదయాన్ని కూడ ప్రభువు పాలించుచున్నాడు.

అది ఎంతటి పొడగాటి ఊరేగింపు! 42,000 మంది కంటే ఎక్కువ యూదులు ప్రయాణము చేయుచున్నారు. అక్కడ అనేక గుర్రాలు, ఒంటెలు, గాడిదలు కూడ ఉన్నాయి. అవి యూదుల సకల సంపదలను మోయుచున్నాయి. యూదులందరూ బబులోనును విడిచిపెట్టారా? లేదు, బుబలోనులోనే నివసించడానికి నిలిచిపోయిన యూదులు కూడ ఉన్నారు. వారు బబులోనులో తృప్తి చెందారు. నూతన మందిరములో ప్రభువును సేవించే ఆసక్తి వారికి లేదు. ఎంతటి అవమానము! కాని తిరిగి వెళ్ళుచున్న ప్రజలకు ఏదైనా ఇచ్చేలా రాజు చేశాడు. ఏలయనగా వారు సుదీర్ఘ ప్రయాణము కొరకు మరియు నూతన మందిర నిర్మాణానికి కూడ అనేక వస్తువులను తీసుకొనవలసి యుంటుంది.


వారు వెళ్ళుచున్నారు. ఇద్దరు నాయకులు ఉన్నారు. వారిలో ఒకరు జెరుబ్బాబెలుగా పిలువబడ్డాడు. అతడు దావీదు రాజు వంశానికి చెందినవాడు. మరొక నాయకుడు యెహోషువాగా పిలువబడ్డాడు. అతడు ప్రధాన యాజకుడు. అది చాలా సుదీర్ఘమైన ప్రయాణము. వారు నెలల పాటు ప్రయాణము చేయవలసి యుంటుంది. కాని ప్రభువు వారిని సంరక్షించాడు. ఆయన వారిని ప్రయాణములో కాపాడాడు. వారు సురక్షితముగా తిరిగి కనానుకు చేరుకొన్నారు. వారు గ్రామాల్లో జీవించడము మొదలుపెట్టారు. అనేకుల ఇండ్లు కుప్ప కూలాయి. వారు ప్రయాసముతో వాటిని బాగు చేయడానికి పని చేశారు.



కొంత కాలానికి వారంతా యెరూషలేముకు వచ్చుచున్నారు. వారు ఇది చేయాలని ఏకీభవించారు. ఇండ్లన్ని కూలిపోయాయి. గోడలు కూడ కూలిపోయాయి. మందిరము ఇదివరకు ఉండే కొండ వద్దకు కూడ వారు వెళ్ళారు. మందిరము కూడ నాశనము చేయబడి కాల్చి వేయబడింది. మొదట వారు ఏమి చేస్తారు? వారు ఒక బలి పీఠాన్ని నిర్మించడంతో ప్రారంభిస్తారు. గతములో బలి పీఠము ఉన్న స్థలములోనే వారు దానిని నిర్మించారు. అది సిద్ధము చేయబడినప్పుడు యాజకులు నూతన బలి పీఠము మీద జంతువులను బలిగా అర్పించారు. గతములో ప్రభువు చెప్పిన విధముగానే వారు చేయుచున్నారు. ఇప్పటి నుండి అనుదినము ప్రభువుకు అక్కడ బలులు ఉంటాయి. అవును, ఇప్పుడు అక్కడ బలి పీఠము ఉన్నది. కాని మందిరాన్ని కూడ మరల నిర్మించవలెను. వారు తదుపరి కార్యముగా దానిని ఆరంభిస్తారు. అది ఒక పెద్ద పని. వారు నేలలోకి పెద్ద రాళ్ళను దింపారు. అది పునాదిగా ఉండెను. దాని మీద మందిరము నిర్మించబడును గనుక అది చాలా బలముగా ఉండవలెను. బాగా ప్రయాసపడిన తరువాత పునాది పూర్తి చేయబడింది. చూడండి, పాడగాటి తెల్లని వస్త్రాలను ధరించుకొన్న యాజకులను, లేవీయులను మీరు చూడగలరు. వారు బూరలతో, సంగీత వాయిద్యాలతో వచ్చుచున్నారు. అనేక మంది ప్రజలు గ్రామాల నుండి కూడ వచ్చుచున్నారు. పునాది సంపూర్తి చేయబడింది గనుక అది పండుగ దినముగా మారింది. ప్రతి దినము దానికి హాజరు కావాలని ప్రతి ఒక్కరూ ఆశించుచున్నారు. అదొక ప్రత్యేకమైన దినము. సంగీతము మొదలైనది. ప్రజలందరూ కలిసి పాడుచున్నారు. వారు స్తుతి గీతాలను పాడుచున్నారు. ప్రభువు మంచితనాన్ని బట్టి ఆయనను స్తుతించి ఘనపరచారు. ఏలయనగా తమస్వదేశములో మరల మందిరమును నిర్మించేలా ఆయన సాధ్యము చేసియున్నాడు.

ప్రతి ఒక్కరూ సంతోషించుచున్నారు. ప్రతి ఒక్కరా? లేదు, కొంత మంది ప్రజలు ఏడ్చుచున్నారు. వారు యెరూషలేములో ఇదిరవకు జీవించిన వృద్ధులు. అప్పుడు వారు యవ్వనస్థులుగా ఉండిరి. సొలొమోను మందిరము ఎంత గొప్పగా, అందముగా ఉండెనో వారు గుర్తు చేసుకొన్నారు. ప్రభువు నివసించిన మందిరములో ఏది మిగిలి యుండలేదు. అందుకే వారు ఏడ్చుచున్నారు. కాని బబులోనులో జన్మించిన ఇతరులు సంతోషిస్తూ దేవున్ని స్తుతించుచున్నారు.

ప్రభువు మనందరికి దయాళునిగా ఉన్నాడు గనుక ప్రతి ఒక్కరి చేత ప్రభువు ఆరాధించబడవలెను. దానికి నీకు ఏమి అవసరమో తెలుసా? ఒక నూతన హృదయము. ఏలయనగా ఒకవేళ నీవు దానిని సరియైన విధానములో చేయలేకపోయినా కూడ నీవు నిజంగా దేవున్ని స్తుతించాలని ఆశపడుతావు.




67. మందిర నిర్మాణము

పునాది సంపూర్తి చేయబడింది. ఇప్పుడు ఆ పునాది మీద మందిరాన్ని నిర్మించడానికి వారు చాలా కష్టపడి పని చేయుచున్నారు. చూడండి, అక్కడ కొంత మంది వింత మనుష్యులు ఉన్నారు. వారు సమరయులు. 'మేము మందిర నిర్మాణములో మీకు సహాయము చేయడానికి వచ్చాము. ఏలయనగా మేము మీతో పాటు మందిరములో ప్రభువును సేవించాలని ఆశపడుచున్నాము' అని వారు యెహోషువా, జెరుబ్బాబెలుతో చెప్పారు. కాని జెరుబ్బాబెలు, యెహోషువాలు తమ శిరస్సులను ఊపారు. 'లేదు, మాకు మీ సహాయము అక్కర లేదు. మాకు మేము స్వయంగా దానిని చేయాలనుకొనుచున్నాము. అదే కోరేషు రాజు మాకు చెప్పియున్నాడు' అని వారు చెప్పారు.

ఎందుకు వారు సహాయము కోరలేదు? ఎందుకంటే సమరయులు ఇంకా విగ్రహాలను ఆరాధించుచున్నారు గనుక వారు ప్రభువును సేవించాలని ఇష్టపడుచున్నారు కాని సరియైన విధానములో కాదు. వారు మందిర ములోకి వచ్చినప్పుడు విగ్రహాలను కూడ తెస్తారు. లేదు, సహాయము చేయడానికి సమరయులు అనుమతించబడలేదు.


సమరయులు ఎంతగా కోపగించుకొన్నారు! కొంచెం వేచియుండండి. వారు తిరిగి యూదుల వద్దకు వస్తారు! మందిరాన్ని నిర్మించడంల్వోక లేకుండా ఉంటున్న యూదులను వారు ఆటంకపరచడం మొదలుపెట్టారు. వారికి విరోధముగా పని చేయుచున్నారు. దాని వలన యూదులు గతములో చేసినంత వేగముగా పనిని కొనసాగించలేకపోవుచున్నారు. సమరయులు ఇంకా ఎక్కువగా ఆటంకపరచుచున్నారు. పారసీయుల రాజు దేశానికి నాయకుడు గనుక వారు అతనికి ఉత్తరాన్ని వ్రాశారు. కోరేషు రాజు ఇంకా సజీవునిగా లేడు. ఇప్పుడు మరో రాజు ఉన్నాడు. యూదులు ఎల్లప్పుడు తిరుగుబాటుదారులుగా ఉన్నారని వారు పేర్కొన్నారు. అందుకే వారు నిర్మాణాన్ని సంపూర్తి చేసినప్పుడు నిశ్చయముగా పారసీయుల రాజుకు ఏమాత్రము లోబడరు. దీనిని చదువగానే నిర్మాణాన్ని వెంటనే ఆపివేయాలని రాజు ఆజ్ఞలు జారి చేశాడు. చూడండి, యూదులందరూ తమ ఇండ్లకు తిరిగి వెళ్ళారు. వారు నిర్మాణములో కొనసాగడము లేదు. వారు ఏమాత్రము సాహసించలేకపోవుచున్నారు. వారికి ఏమాత్రము ధైర్యము లేదు. ఎంతటి విచారము!

కొంత కాలము తరువాత ప్రభువు ఇద్దరు ప్రవక్తలను పంపాడు. వారి పేర్లు హగ్గయి, జెకర్యా. వారు మరల మందిర నిర్మాణాన్ని ఆరంభించాలని ప్రజలకు చెప్పారు. అది దేవుని నుండి వచ్చిన ఆజ్ఞ. ప్రభువు వారికి సహాయము చేయును. ఆయన వారితో ఉండును. అప్పుడు యూదులు మరల పని చేయడానికి వెళ్ళారు కాని వారు మరల మందిరాన్ని నిర్మించుచున్నారని పారసీయుల రాజుకు తెలుస్తుంది. నిశ్చయముగా



దాని గురించి సమరయులు చెప్పి యుండొచ్చు. కాని దానిని గతములో కోరేషు రాజు ఎలా ఆమోదించాడో కూడ అతడు విన్నాడు. అదేమిటో మీకు తెలుసా? అది నిజామా అని చూడటానికి రాజు విషయాన్ని పరీక్షించుచున్నాడు. అవును, అది నిజముగా వాస్తవమే. గతములో కోరేషు రాజు దానిని ఆమోదించాడు. ఆయన వారికి చాలా వస్తువులను కూడ ఇచ్చాడు. ఇప్పుడు దాని గురించి రాజుకు తెలిసింది గనుక యూదులు నిర్మాణాన్ని కొనసాగించవచ్చును. వారిని ఆటంకపరచడానికి ఎవరూ అనుమతించబడలేదు. వారికి అవసరమైనది ఇవ్వబడేలా రాజు చూసుకొన్నాడు. చెక్కను, రాళ్ళను కొనుక్కోవడానికి వారు ధనాన్ని పొందుకొన్నారు. బలి పీఠము మీద బలి అర్పణకు జంతువులను కొనడానికి కూడ ధనాన్ని పొందుకొన్నారు. యూదులు ఎంతగా సంతోషించారు! మరల వారిని ప్రభువు ఎంత చక్కగా చూసుకొన్నాడు!

వారు చాలా కష్టపడి పని చేయుచున్నారు. తుదకు మందిరము సంపూర్తి చేయబడింది. అప్పుడు నూతన మందిరము ప్రతిష్ఠించబడింది. ప్రభువుకు కృతజ్ఞతలు తెలుపడానికి అనేక బలులు తేబడ్డాయి. అది యూదులకు గొప్ప సంతోషాన్నిచ్చే దినము. ఈ మందిరము సొలొమోను మందిరము వలె అందమైనదిగా ఉన్నదా? లేదు, కాని అయినా .. హగ్గయి ప్రవక్త ప్రజలకు ఏమి చెప్పాడో మీకు తెలుసా? 'ఈ మందిరము యొక్క మహిమ మొదటి మందిరము యొక్క మహిమ కంటే గొప్పదిగా ఉండును.' అతని మాటల భావము ఏమిటి? మహిమకరమైన పరలోకములో నివసించేవాడు ఈ రెండవ మందిరములోకి వచ్చును. దేవుని పరిశుద్ధ కుమారుడైన ప్రభువే స్వయముగా మనిషిగా వచ్చును. ఆయన శిశువుగా ఉన్నప్పుడు, పన్నెండు ఏండ్ల ప్రాయంలో ఉన్నప్పుడు, ఆయన మనిషిగా ఉన్నప్పుడు ఆయన ఈ మందిరములోకి వచ్చును. ఏలయనగా మందిరము పరలోకములో ఉన్న తన తండ్రి ఇల్లు. ఎందుకు ఆయన మనిషిగా మారును? పాపము యొక్క భయంకరమైన శిక్షను తీసివేయడానికి, నశించిన పాపులను రక్షించడానికి, వారికి నూతన హృదయాన్ని ఇవ్వడానికి. అది ఆయన చిత్తము. అది ఆయన ఇంకా చేయాలని ఆశపడుచున్నాడు!



68. ఎజ్రాతో పాటు కనానుకు తిరిగి వచ్చుట

బబులోను నుండి ఎంత మంది యూదులు కనానుకు తిరిగి వచ్చారో మీకు నిశ్చయముగా జ్ఞాపకము ఉండొచ్చు. జెరుబ్బాబెలు, యెహోషువాలు వారికి నాయకులుగా ఉండిరి. ఇప్పుడు యాభై ఏండ్లు గతించాయి. మరల బబులోను నుండి అనేక మంది యూదులు ప్రయాణించడానికి సిద్ధమవుచున్నారు. గతములో కోరేషు రాజు చెప్పిన విధముగానే తిరిగి వెళ్ళాలనుకొన్న వారు వెళ్ళవచ్చని అర్తహషస్త రాజు చెప్పాడు. వారికి అవసరమైనది కొనుక్కోవడానికి కూడ అతడు అత్యధికమైన వెండి, బంగారాలను ఇచ్చాడు. వారి పట్ల రాజు ఎంతటి దయాళునిగా ఉన్నాడు! ప్రభువు అది జరిగేలా నిశ్చయించాడు. ఎవరు నాయకునిగా ఉన్నారు? ఎజ్రా. అతడు ఒక యాజకుడు, శాస్త్రి. దేవున్ని ఎలా సేవించవలెనో అతడు ప్రజలకు బోధించుచున్నాడు. ఎజ్రా నమ్మకమైన దేవుని సేవకుడు. ప్రయాణాన్ని ఆరంభించడానికి ప్రతి ఒక్కరూ సిద్ధముగా ఉన్నారు కాని వారు ఇంకా వెళ్లలేదు. అదొక ప్రమాధకరమైన సుదీర్ఘ ప్రయాణము గనుక ప్రభువు తమను కాపాడవలెనని మొదట ఆయనను అడుగుదామని ఎజ్రా చెప్పాడు. దొంగలు వారిపై దాడి చేయగలరు! నది తీరమున వారు మొదట దేవునికి ప్రార్థించారు. మొదట వారు ఒక ప్రార్థన దినమును కలిగియున్నారు.

తమను కాపాడటానికి గుర్రాలను, సైనికులను పంపమని ఎజ్రా రాజును అడుగవచ్చును. రాజు నిశ్చయముగా ఇది చేసి యుండేవాడు. కాని అతడు అడుగడానికి సిగ్గుపడ్డాడు గనుక అతడు రాజును అడుగదలచుకోలేదు. ఎందుకంటే ప్రభువు తమను కాపాడుతాడని అతడు రాజుకు చెప్పాడు. లేకుంటే అతడు ప్రభువును పూర్తిగా నమ్మనట్లుగా కనబడును.

వారు కనానుకు వెళ్ళే దారిలో ప్రయాణించుచున్నారు. ప్రయాణము నాలుగు మాసాల పాటు ఉంటుంది. వారు ఒక్కసారి కూడ దొంగల వలన, శత్రువుల వలన ఇబ్బంది పడలేదు. అవును, ప్రభువు వారి ప్రార్థనలకు జవాబిచ్చాడు. ఆయన వారిని కాపాడాడు. వారు సురక్షితముగా యెరూషలేముకు వచ్చారు. వారు మొదట ఏమి చేయబోవుచున్నారు? మొదట వారు ప్రభువుకు బలి అర్పించడానికి మందిరానికి వెళ్ళుచున్నారు. ఆ విధముగా ప్రయాణ కాలములోని ఆయన కాపుదలకు వారు ప్రభువుకు వందనాలు చెల్లించారు.

ఎజ్రా గురించి, బబులోను నుండి వచ్చిన ఇతరులను గురించి యెరూషలేములో నివసించుచున్న యూదులు విన్నారు. ఎజ్రా ఒక దైవ సేవకుడని, శాస్త్రియని వారికి తెలుసు. కాబట్టి కొంత మంది ప్రముఖులైన యూదులు ఎజ్రా వద్దకు వెళ్ళారు. వారు అతనికి విచారకరమైన విషయాన్ని చెప్పారు. 'ఎజ్రా, అనేక మంది యూదులైన పురుషులు అన్య స్త్రీలను పెండ్లి చేసుకొన్నారు. కొంత మంది యాజకులు కూడ అలా చేసియున్నారు. అంతే గాక కొంత మంది యూదులైన అమ్మాయిలు అన్య పురుషులను పెండ్లి చేసుకొన్నారు' అని వారు చెప్పారు.

అది ఒక గొప్ప పాపము గనుక ఎజ్రా బాగా విచారించాడు. ప్రభువు దీనిని గట్టిగా నిషేధించాడు. ఎజ్రా మందిరములోకి వెళ్ళుచున్నాడు. అతడు ఏమి చేస్తాడో అని యూదులు ఆశ్చర్యపోవుచున్నారు. చూడండి, అతడు తన బట్టలను చింపుకొన్నాడు. అతడు కొన్ని వెంట్రుకలను బయటికి పెరికివేశాడు. ఇది గొప్ప దు:ఖానికి సూచన. కూర్చొన్ని దు:ఖముతో విలాపించుచున్న ఎజ్రాను చూడండి.




అనేక మంది ప్రజలు చూడటానికి వచ్చుచున్నారు. ఇప్పుడు తాము ఎంత దారుణంగా పాపము చేసియున్నామో చూడగలుగుతున్నారు గనుక వారు భయముతో వణుకుచున్నారు. సాయంత్రమైనప్పుడు ఎజ్రా భయభక్తులతో మోకరించాడు. అతడు చేతులను పరలోకము వైపు చాచాడు. 'ఓ దేవా' అని అతడు ప్రార్థించాడు. 'నీకు విరోధముగా మేము పాపము చేసియున్నాము. నీవు మా పట్ల ఎంత దయాళునిగా ఉన్నావు. ఏలయనగా నీవు మమ్ములను మా దేశానికి తిరిగి తెచ్చావు. ఓ ప్రభువా, మేము నీ ఉగ్రతకు, శిక్షకు

పాత్రులమే. నీవు న్యాయవంతుడవు. మేము దోషులమే.'

అనేక మంది ప్రజలు అనగా పురుషులు, స్త్రీలు మరియు పిల్లలు, ఎజ్రా ప్రార్థనను వినుచున్నారు. వారు ఎంతగానో దు:ఖించారు గనుక వారంతా ఏడ్వడము మొదలుపెట్టారు. ఎజ్రా ప్రార్థించడం ముగించిన తరువాత ఒకరు అతని వద్దకు వచ్చారు. 'ఎజ్రా, ఇది నిజము. మేము దేవునికి విరోధముగా గొప్పగా పాపము చేసియున్నాము. కాని మనము మరల విధేయులమౌతాము. అన్య స్త్రీలందరిని పంపి వేయుదుమని మనము ప్రభువుకు ప్రమాణము చేయుదము' అని అతడు చెప్పాడు.

ఎజ్రా అంగీకరించాడు. అతడు ప్రతి చోటుకు సందేశకులను పంపాడు. ప్రజలందరూ యెరూషలేముకు రావలెను. ఇదే జరిగింది. మూడు దినముల తరువాత మందిర ఆవరణము వేలాది మంది ప్రజలతో నిండి యున్నది. వర్షము కురియుచున్నది. అయినప్పటికి వారు వచ్చారు. ఎజ్రా వారి పాపములను గురించి వారితో మాట్లాడినప్పుడు తాము దేవునికి విరోధముగా పాపము చేసియున్నామని వారు బహిరంగముగా ఒప్పుకొన్నారు. కాని అన్య భార్యలను పంపివేస్తామని కూడ వారు ప్రమాణం చేశారు. అప్పుడు వారంతా తిరిగి ఇంటికి వెళ్ళారు.

అదే జరిగింది. అన్య భార్యలను పెండ్లి చేసుకొన్న పురుషులు వారిని పంపివేశారు. ఈ వివాహాల్లో పుట్టిన పిల్లలు కూడ వారి తల్లులతో వెళ్ళవలెను. అవును, వారందరూ తమ పాపములను ఒప్పుకోవాలని ప్రభువు కోరుచున్నాడు. మనము చేసిన సకల తప్పుడు పనులను కూడ ఒప్పుకొనవలెను. కాని మనము తప్పుడు పనులు చేయకుండా ఆయనకు లోబడవలెనని ప్రభువు కోరుచున్నాడు. దానికి మనకు నూతన హృదయము అవసరం. ఏలయనగా నూతన హృదయము విధేయత చూపే హృదయమై యున్నది.



69. నెహెమ్యా యెరూషలేముకు వెళ్ళుట

బబులోనులో పారసీకుల రాజు పాలించుచున్నాడు. అతని పేరు అర్తహషస్త రాజు. అతడు బలవంతుడైన ప్రముఖ రాజు. అతని రాజ భవనములో అనేక మంది సేవకులు ఉన్నారు. వారిలో అత్యంత ప్రధాన సేవకునిగా నెహెమ్యా ఉన్నాడు. నెహెమ్యా ప్రభువు నందు భయభక్తులు గల యూదుడు. రాజ భవనములో అతడు చేయు పని చాలా ప్రాముఖ్యమైనది. రాజుకు మంచి ద్రాక్షా రసము త్రాగడానికి అందేలా అతడు చూసుకొనవలెను. అతడు రాజుకు గిన్నెను అందించువానిగా ఉన్నాడు.


అర్తహషస్త నెహెమ్యాను నమ్ముచున్నాడు. గతములో ఎవరో రాజును చంపాలని భావించడం జరిగింది. రాజు ద్రాక్షారసములో రహస్యముగా విషాన్ని పెట్టాలని వారు భవించారు. అందుకే తాను నమ్మగల గిన్నె అందించువాడు కావాలని రాజు ఆశించాడు. అతడు అలాంటి నీచమైన కార్యము చేయనివాడై యుండాలి. అందుకే నెహమ్యా అతనికి గిన్నె అందించువానిగా ఉండటానికి అనుమతించబడ్డాడు.

ఒక దినమున నెహెమ్యా వద్దకు సందర్శకులు వచ్చారు. అతనిని సందర్శించడానికి యెరూషలేము నుండి అతని సోదరులలో ఒకడు, ఇంకా కొంత మంది మనుష్యులు వచ్చారు. వారిని చూసినందుకు నెహెమ్యా సంతోషపడ్డాడు. కాని యెరూషలేము పట్టణము గురించి వారు చెప్పినప్పుడు అతడు మరింత విచారముగా కనబడ్డాడు. యెరూషలేములో మందిరము నిర్మించబడినది కాని పట్టణము చుట్టున్న ప్రాకారాలు, గుమ్మాలు ఇంకా పునరుద్ధరించబడలేదు. ప్రాకారాలు ఇంకా చెత్త కుప్పల వలె ఉన్నాయి. గుమ్మాలు కాలిపోయాయి. ఇది ఒక భయంకరమైన విషయమే. ఏలయనగా ఇప్పుడు శత్రువులు, దొంగలు పట్టణములోకి చొరబడగలరు. క్రూర జంతువులు కూడ రాగలవు. యెరూషలేములో పరిస్థితులు మారడం లేదు. నెహెమ్యా దు:ఖముతో విలాపించుచున్నాడు. అతనికి తినాలని అనిపించలేదు. తన ప్రజల కొరకు అతడు ప్రభువుకు ప్రార్థించుచున్నాడు. 'ప్రభువా, మేమందరము మీకు విరోధముగా పాపము చేసియున్నాము కాని మీరు దయచేసి మా గురించి ఆలోచించరా? నిశ్చయముగా యూదులైన ప్రజలు నీ ప్రజలు కారా?' అని అతడు చెబుతున్నాడు.

'ప్రభువా, నేను రాజును ఒకటి అడుగాలని అనుకొంటున్నాను. రాజు అంగీకరించేలా నీవు చేసెదవా?' అని కూడ నెహమ్యా అడుగుచున్నాడు. రాజ భవనములో పని చేయుచున్న నెహెమ్యాను మనము చూడగలము. చూడండి, రాజుకు ద్రాక్షా రసాన్ని ఇవ్వడానికి, రాజు ప్రక్కనే కూర్చొన్న రాణికి కూడ ఇవ్వడానికి అతడు వెళ్ళుచున్నాడు. రాజు నెహెమ్యా వైపు చూసి 'నెహెమ్యా, నీవు చాలా విచారముగా కనబడుచున్నావు. నీకు అనారోగ్యము లేదు కదా?' అని అడిగాడు. నెహెమ్యా చాలా విభ్రాంతి చెందాడు. ఏలయనగా రాజు చుట్టూ విచారముగా కనబడేలా సేవకులు ఎన్నడూ అనుమతించబడరు. 'రాజా, యెరూషలేములో పరిస్థితులు మారడం లేదు గనుక నేను విచారముగా ఉన్నాను. ప్రాకారములు నాశనము చేయబడ్డాయి. గుమ్మాలు కాల్చివేయబడ్డాయి' అని నెహెమ్యా చెప్పాడు. 'నెహెమ్యా, నీవు ఏమి చేయాలనుకొనుచున్నావు?' అని రాజు అడిగాడు.

తానేమి చేయాలని ఆశపడుచున్నాడో ఇప్పుడు నెహెమ్యా రాజుకు చెప్పవచ్చును కాని రాజు కోపపడుతాడా? దాని గురించి ఎవరూ పట్టించుకోగలరు? ప్రభువు మాత్రమే పట్టించుకోగలడు! అప్పుడు నెహెమ్యా ప్రభువుకు ప్రార్థించాడు. ఈ సమయములో అతడు మౌకరించి భయభక్తులతో దేవునితో మాట్లాడలేడు. కాని అతని హృదయము చాలా భయభక్తులతో నిండి యున్నది. అతని హృదయము దేవునితో మాట్లాడగలదు! ప్రజలు దానిని వినలేరు కాని ప్రభువు వినగలడు. ఏలయనగా ఆయన మన హృదయాలలోకి చూచుచున్నాడు. అది చాలా చిన్న ప్రార్థన. ఎందుకంటే రాజు జవాబు కొరకు ఎదురుచూచుచున్నాడు.

'ఒకవేళ మీరు నన్ను అనుమతిస్తే నేను యెరూషలేముకు వెళ్ళాలని ఆశపడుచున్నాను. నేను ప్రాకారాలను తిరిగి కట్టాలనుకొనుచున్నాను' అని నెహెమ్యా అడిగాడు. రాజు అంగీకరించాడు. కాని



చేరుకొన్నాడు. అతడు పట్టణములోకి ప్రవేశించినప్పుడు ప్రాకారాలలో ఎక్కువ భాగము మిగిలి యుండలేదని వెంటనే గమనించాడు. ప్రతి ఒక్కరూ సులువుగా పట్టణములోకి ప్రవేశించగలరు. కొన్ని దినముల పాటు నెహెమ్యా చూట్టు ప్రక్కల నిశితముగా పరిశీలించాడు. అప్పుడు చేయవలసి వాటన్నిటి గురించిన చక్కని ఆలోచన అతనికి కలుగుతుంది.

నెహెమ్యా ఎప్పుడు తిరిగి రావాలో కూడ అతడు నిర్ణయించాడు. ఆ విధముగా ప్రభువు నెహెమ్యా ప్రార్థనకు జవాబిచ్చాడు. అవును, ఒకవేళ ప్రార్థన చాలా చిన్నపాటి ప్రార్థన అయినప్పటికి కూడ తమ పూర్ణ హృదయముతో మొరపెట్టువారి ప్రార్థనను ప్రభువు వినుచున్నాడు. నీవు సరియైన పదాలను కనుగొనలేకపోయినా కూడ ప్రభువు ఇంకా నీ భావాన్ని తెలుసుకోగలడు.

రాజు నుండి నెహెమ్యా ఎంతో ఎక్కువగా పొందుకొన్నాడు. కూలిపోయినా లేక కాలిపోయిన ప్రతి దానిని పునరుద్ధరించడానికి యెరూషలేములో ఉన్నప్పుడు అతనికి చాలా చెక్క అవసరమై యుంటుంది. కాబట్టి కనానులోని సేవకులకు ఇవ్వడానికి రాజు అతనికి ఉత్తరాన్ని ఇచ్చాడు. నెహెమ్యాకు అవసరమైన ప్రతి ఒక్కటి వారు ఇవ్వాలని ఆ ఉత్తరములో చెప్పబడింది. నెహెమ్యా బయలుదేరాడు. ప్రయాణములో అతనిని కాపాడటానికి సైనికులను, గుర్రాలను నడిపే మనుష్యులను తోడుగా రాజు పంపాడు. ఒక సుదీర్ఘ ప్రయాణము తరువాత నెహెమ్యా యెరూషలేముకు

70. నెహెమ్యా యెరూషలేము ప్రాకారములను నిర్మించుట

అది రాత్రి వేళ. నెహెమ్యా తప్ప ప్రతి ఒక్కరూ నిద్రించుచున్నారు. అతడు కొంత మంది మనుష్యులతో కలిసి పట్టణము అవతలకు వచ్చాడు. అతడు యెరూషలేముకు ఎందుకు వచ్చాడో ఇంకా ఎవరికి తెలియకూడదు. అందుకే చీకటి పడే వరకు నెహమ్యా వేచియున్నాడు. అతడు పట్టణము చుట్టున్న ప్రాకారాలు, గుమ్మాలన్ని చూశాడు. కొన్ని భాగాలు మిగతా భాగాల కంటే దారుణంగా ఉన్నాయి. ప్రాకారాలు, గుమ్మాల చుట్టూ ఒక్కసారి తిరిగి చూడగానే అవి ఎంత దారుణంగా ఉన్నాయో ఇప్పుడు అతనికి ఖచ్చితముగా తెలుసు. అయినా, వాటన్నిటిని పునరుద్ధరించడం పెద్ద పనియే.

మరునాడు అతడు పట్టణములోని అత్యంత ప్రముఖులైన మనుష్యులతో మాట్లాడుచున్నాడు. రాజు తనకు చెప్పిన దాని గురించి అతడు వారికి చెప్పాడు కాని ప్రభువు ఎంతగా దయాళుడో కూడ అతడు వారికి చెప్పాడు. అతడు చెప్పాలనుకొన్న ప్రతి ఒక్క దాని గురించి వారు విన్నప్పుడు 'మేమందరము కూడ ప్రాకారాలను, గుమ్మాలను నిర్మించడానికి సహాయము చేస్తాము' అని వారు చెప్పారు. కాని ఈ ప్రణాళికలను గురించి ఇంకెవరు విన్నారో మీకు తెలుసా? యూదుల శత్రువులు. వారు సమరయులు, సన్బల్లటు, టోబీయా మరియు వారి మిత్రులు. వారు సమీపముగానే నివసించుచున్నారు. వారు నెహెమ్యాను చూసి నవ్వుచున్నారు. 'ఈసారి నీవు ఏమి చేయబోవుచున్నావు? నీవు రాజుకు విరోధముగా మరల తిరుగబడాలని అనుకొనుచున్నావా?' అని వారు అతనిని ఎగతాళి చేశారు. నెహెమ్యా వారి మాటలను పట్టించుకోలేదు. 'ఆకాశమందున్న దేవుడు మమ్ములను అభివృద్ధి చేయును. ఆయన మాకు సహాయము చేయును. మేము ఆయన సేవకులము. మేము నిర్మాణాన్ని ఆరంభించుచున్నాము' అని అతడు చెప్పాడు. పని మొదలైనది. ఒక్క స్థలములో కాదు గాని ఒకేసారి అనేక స్థలాలలో మనుష్యులు కట్టడాన్ని మొదలుపెట్టారు. వారు కూలిపోయిన ప్రాకారముల వెంట ప్రతి చోటా పని చేయుచున్నారు. వారంతా బాగా కష్టపడి పని చేయుచున్నాడు. యెరూషలేము మరల ఒక సురక్షితమైన స్థలంగా ఉండాలని ప్రతి ఒక్కరూ ఆశించుచున్నారు. సన్బల్లటు, టోబీయా మరియు వారి మిత్రులు ఎంతగా కోపగించుకొనుచున్నారు! ప్రాకారాలు, గుమ్మాలు పునరుద్ధరించబడటం వారికి ఇష్టము లేదు. 'యెరూషలేము మరల బలమైన పట్టణముగా మారవద్దు' అని వారు చెబుతున్నారు.

వారు యూదులను చూసి నవ్వుచున్నారు. 'ఈ మూర్ఖులైన యూదులు ఎంతగా కష్టపడి పని చేయుచున్నారు. వారు దేనిని గురించి ఆలోచిస్తున్నారు? వారు ఒక దినములో ముగించగలమని భావించుచున్నారా?' అని వారు ఒకరితో మరొకరు చెప్పుకొనుచున్నారు. 'ప్రాకారము సిద్ధము చేయబడిన తరువాత ప్రాకారము మీద నక్క నడిస్తే అది మరల కూలిపోవును' అని టోబీయా పరిహాసమాడుతూ చెప్పాడు.

పరిహాసాన్ని, పేర్లు పెట్టి పిలువడాన్ని నెహమ్యా, ఇతర యూదులు వినగలరు కాని వారు తిరిగి మాట్లాడలేదు. దాని గురించి నెహెమ్యా ప్రభువుకు చెబుతాడు. అవును, నిన్ను చూసి ఎవరైనా నవ్వినప్పుడు నీవు చేయవలసిన శ్రేష్ఠమైన పని అదే. మనము దానిని కూడ గుర్తుంచుకొనవలెను.

వారు చాలా కష్టపడి పని చేయుచున్నారు. ప్రాకారాలలోని పెద్ద రంధ్రాలు అప్పటికే మూసివేయబడ్డాయి. శత్రువులు దానిని గమనించినప్పుడు వారు మరింతగా కోపగించారు. యెరూషలేముపై పోరాడటానికి వారు సైన్యాన్ని సిద్ధము చేయుచున్నారు. అది నిశ్చయంగా యూదులు నిర్మాణాన్ని ఆపివేసేలా చేయును. మీకు తెలుసా? వారు రాత్రి పూట రహస్యముగా ప్రవేశించి నిర్మాణకులను చంపుచున్నారు. కాని వారి ప్రణాళికను గురించి నెహెమ్యా కనుగొన్నాడు. పట్టణానికి అవతల నివసించుచున్న యూదులు దాని గురించి అతనికి చెబుతారు. ఇప్పుడు అతడు ఏమి చేయును? ఖడ్గాలతో, బళ్ళాలతో కావలివారు, మనుషులు తమ స్థానాల్లో ఉండేలా అతడు చూసుకొన్నాడు. ఒకవేళ శత్రువులు వస్తే



వారు పోరాడెదరు. 'భయపడవద్దు. ప్రభువును గురించి ఆలోచించండి. ఆయన శత్రువు కంటే బలవంతుడు' అని నెహెమ్యా నిర్మాణకులందరికి చెప్పాడు.

ఒక విధముగా నెహమ్యా మనతో కూడ చెబుతున్నాడు. 'ఒకవేళ మీరు సమస్యలో ఉంటే మొదట ప్రభువును గురించి ఆలోచించండి. మన సమస్యలన్నిటిలో ఆయన సహాయము చేయగలడు.' తమ దుష్ట ప్రణాళిక గురించి యూదులకు తెలిసిందని శత్రువులు చెప్పగలరు. అవును, దేవుడు దానిని బయలుపరిచాడు. నిర్మాణకులందరూ తమతో పాటు ఖడ్గాన్ని, బళ్ళాన్ని కూడ తీసుకొని పోయేలా నెహెమ్యా జాగ్రత్తపడ్డాడు. అప్పుడు ఒకవేళ తప్పనిసరియైతే వారు శత్రువుతో కూడ పోరాడగలరు. నెహమ్యా పని వైపు చూస్తూనే ఉన్నాడు. ప్రతిసారి అతని వద్దకు కొద్ది మంది వచ్చేవారు. ఆ మనుష్యులలో ఒకడు పొట్టెలు కొమ్మును మోయుచున్నాడు. ఒకవేళ శత్రువు ఎక్కడైనా దాడి చేస్తే అతడు కొమ్మును ఊదుతాడు. అప్పుడు పొట్టెలు కొమ్ము శబ్దాన్ని విన్న ప్రతి ఒక్కరూ వెంటనే రాగలరు. అప్పుడు వారు శత్రువుతో కలిసికట్టుగా పోరాడుతారు.

రాత్రివేళ నెహెమ్యా, అతని సేవకులు నిద్రపోయినప్పుడు వారు ఒంటి మీద వస్త్రాలను ఉంచుకొని పక్కనే నేల మీద ఆయుధాలను ఉంచేవారు. రాత్రివేళ శత్రువు పట్టణములోకి రహస్యముగా చొరబడవచ్చును. అప్పుడు యూదులను హెచ్చరించి పోరాడటానికి నెహమ్యా, అతని మనుష్యులు వెంటనే సిద్ధమైతారు. ప్రాత:కాలమున సూర్యుడు కనబడినప్పటి నుండి సాయంకాలాన నక్షత్రాలు కనబడే వరకు వారు ఆ విధముగా పనిని కొనసాగించారు.

71. నెహెమ్యా మరియు అతని శత్రువులు

ప్రాకారాలు నిర్మించబడ్డాయి కాని గుమ్మాలు నిర్మించబడలేదు. పని ఎంత వేగముగా అభివృద్ధి చెందుచున్నదో సన్బల్లటు, టోబీయాలు విన్నారు. అందుకే వారు మరో ప్రణాళికతో వచ్చారు. వారు నెహెమ్యా వద్దకు ఒక సందేశకున్ని పంపారు. 'సన్బల్లటు, టోబీయా మీతో మాట్లాడాలనుకొంటున్నారు. ఇక్కడ నుండి సుదూరములో లేని చిన్న గ్రామానికి మీరు రాగలరా? వారు కూడ ఈ గ్రామానికి వస్తారు' అని సందేశకుడు చెప్పాడు. వారు తనను నిర్భంధించాలని భావిస్తున్నట్లుగా నెహెమ్యా వెంటనే అర్థము చేసుకొన్నాడు. వారు అతన్ని ఖైదీగా చేయాలని భావించుచున్నారు. వారు అతన్ని చంపేయ వచ్చును. లేదు! అతడు అక్కడికి వెళ్ళడము లేదు. 'నాకు సమయము లేదని సన్బల్లటు, టోబీయాలకు చెప్పండి. ఇంకా పని పూర్తి కాలేదు గనుక నేను రాలేను' అని అతడు చెప్పాడు. సన్బల్లటు, టోబీయాలు మరల ప్రయత్నించారు. అవును, వారు నాలుగుసార్లు కూడ ప్రయత్నించారు కాని నెహెమ్యా వెళ్ళలేదు. సందేశకుడు ఐదవసారి వచ్చాడు. శత్రువుల నుండి వచ్చిన మరో ఉత్తరం అతని వద్ద ఉన్నది. యూదులు తిరుగుబాటు చేయుచున్నారని ప్రతి చోట ప్రజలు చెప్పుకొనుచున్నట్లుగా ఆ ఉత్తరములో వ్రాయబడి ఉంది. 'ఈ దేశము మీద అధికారము గల అర్తహషస్త రాజుకు విరోధముగా వీరు తిరుగుబాటు చేయాలనుకొనుచున్నారు. అందుకే ప్రాకారము నిర్మించబడింది. నెహెమ్యా రాజుగా ఉండాలని ఆశించుచున్నాడు. దీని గురించి మేము అర్తహషస్త రాజుకు చెబుతాము. కాని మేము అది చెప్పక ముందు, నెహెమ్యా నీతో మేము మాట్లాడాలని అనుకొంటున్నాము గనుక నీవు త్వరగా మా వద్దకు రావలెను!' ఇప్పుడు నెహెమ్యా నిశ్చయముగా భయపడునని, అతడు వారిని చూడటానికి వస్తాడని వారు భావిస్తున్నారు. కాని లేదు! 'ఇదంతా మీరు పుట్టించారు. ఇదంతా అబద్దమే' అని నెహెమ్యా సన్బల్లటు, టోబీయాలకు మరల సందేశాన్ని పంపాడు. నెహెమ్యా దేవునికి ప్రార్థించడాన్ని మీరు వినగలరు. 'ప్రభువా, నాకు దయచేసి శక్తినివ్వండి!' అని అతడు చెప్పాడు. కొంత సేపటి తరువాత షెమయా ఇంటికి నెహెమ్యా వచ్చాడు. యాజకుడైన షెమయా ఇల్లు మందిరానికి చాలా సమీపముగా ఉంది. 'నెహెమ్యా, దేవుడు నాకు ఒక సందేశాన్ని పంపాడు. నిన్ను చంపడానికి శత్రువులు ఈ రాత్రి వచ్చెదరు. నీవు చేయవలసినది ఏమిటో తెలుసా? నీవు మందిరములో దాక్కొనవలెను. వారు నీ కొరకు అక్కడ చూడరు' అని షెమయా చెప్పాడు. ఈ ప్రణాళికను గురించి విన్నందుకు నెహెమ్యా నిశ్చయముగా సంతోషించును. లేదు, అతడు తలను ఊపాడు. 'లేదు, షెమయా, నేను మందిరములోకి వెళ్ళను. మందిరములోకి ప్రవేశించడానికి ప్రభువు యాజకులను మాత్రమే అనుమతించును. ఒకవేళ అలా చేస్తే నేను దేవునికి విరోధముగా పాపము చేసినవాడనైతాను' అని అతడు చెప్పాడు. ఏమి జరిగిందో అతడు అర్థము చేసుకొన్నాడు. సన్బల్లటు, టోబీయాలు షెమయాకు చెప్పి యున్నారు, 'నెహెమ్యా మందిరములోనికి వెళ్ళేలా నీవు చూసుకోగలవా? అప్పుడు అతడు పాపము చేశాడని ప్రజలందరూ తెలుసుకొంటారు. అప్పుడు అతడు ప్రభువుకు చాలా మంచి సేవకుడు కాదని వారు తెలుసుకొంటారు. వారు అతని మాటను ఏమాత్రము



వినరు. ఒకవేళ నీవు అలా చేస్తే, షెమయా, నీకు మేము చాలా ధనాన్ని ఇస్తాము.' ధనాన్ని పొందడానికి షెమయా అలాంటి దుష్ట ప్రణాళికను ఆలోచించాడు. అందుకే అతడు పాపము చేసేలా నెహెమ్యాను శోధించాలని అనుకొన్నాడు. 'ఓ ప్రభువా, నా దేవా, నన్ను బెదిరించడానికి, నేను పాపము చేసేలా చేయడానికి వేసిన దుష్ట ప్రణాళికలను నీవు మరచిపోయెదవా?' అని నెహెమ్యా మరల ప్రార్థించాడు. అవును, అది ఈనాడు కూడ ఇంకా జరుగుచున్నది. నీవు చెడు పనులు చేసేలా ప్రయత్నించే బాలురు, బాలికలు కొన్నిసార్లు ఉంటారు. అప్పుడు నీవు నెహెమ్యా వలె పాపము నుండి కాపాడమని ప్రభువును అడుగవలెను. ప్రతిసారి నెహెమ్యా వాడే ఆయుధము ఏమిటి? ప్రార్థన! అంత కంటే ఉత్తమమైన ఆయుధము లేదు.

ప్రాకారములు, గుమ్మాలు సంపూర్తి చేయబడ్డాయి. దానికి 52 దినములు పట్టింది. సమరయులు, అన్య దేశస్థులందరూ భయపడ్డారు. శత్రువులందరి కంటే మరింత బలవంతుడైన దేవుడు యూదులకు ఉన్నాడని వారు చెప్పగలరు. ఇప్పుడు వారు ఉత్సహించే దినమును కలిగియున్నారు. చూడండి, అనేక మంది యాజకులు, లేవీయులు బూరలతో, పిల్లన గ్రోవులతో, ఇతర సంగీత వాయిద్యాలతో ప్రాకారము మీద నిలబడి యున్నారు. రెండు ఊరేగింపులు ఉన్నాయి. వారు పట్టణము చుట్టూ ప్రాకారము మీద నడిచారు. ప్రాకారము చాలా విశాలముగా ఉన్నది గనుక అది సాధ్యమే. ఒక బృందము ఎడమవైపు తిరిగితే మరో బృందము కుడి వైపు తిరిగింది. చూడండి, బూరలు ఊదబడ్డాయి. సంగీతము మొదలౌతున్నది. రెండు ఊరేగింపులు వెళ్ళుచున్నాయి. ప్రజలందరూ పాడటం ఆరంభించారు. వారు దేవున్ని స్తుతించి ఘనపరచడానికి పాటలు పాడుచున్నారు. రెండు ఊరేగింపులు ప్రాకారము మీద కలుసుకొంటాయి. అప్పుడు వారంతా ప్రాకారము నుండి దిగుతారు. వారు మందిరములోకి వెళుతారు. మందిరములో ప్రభువుకు అనేక బలులు తేబడ్డాయి. ఏలయనగా ప్రాకారములతో, గుమ్మాలతో యెరూషలేము పట్టణము మరోసారి సురక్షితమైన పట్టణమయ్యేలా ఆయన చూసుకొన్నాడు. ఇది ప్రతి ఒక్కరూ, చిన్న పిల్లలు కూడ ఆనందించే దినము. నీవు దానిని దూరము నుండి వినగలవు.




72. ఎజ్రా, ప్రజలకు బోధించుట

యెరూషలేము గుమ్మాలలోని ఒక గుమ్మము వద్ద పెద్ద ఆవరణము ఉన్నది. ఒక ఉదయాన అనేక మంది యూదులు అనగా పురుషులు, స్త్రీలు, పిల్లలతో సహా ఆ ఆవరణములో కూడుకొన్నారు. నిశ్చయముగా నీకు ఎజ్రా గుర్తుండవచ్చును. అతడు యాజకుడు మరియు శాస్త్రి. అనగా బైబిలు గురించి బాగా తెలిసి, బైబిలు గురించి ప్రజలకు బోధించగల సమర్థత అతనికి ఉన్నదని దాని అర్థము.

మోషే ధర్మశాస్త్రము నుండి తమకు చదివి వినిపించమని యూదులు ఎజ్రాను అడిగారు. మోషే చేత వ్రాయబడిన బైబిలు పుస్తకాలని వారి భావము. అవి ఆది కాండము, నిర్గమ కాండము, లేవీయకాండము, సంఖ్యా కాండము, మరియు ద్వితియోపదేశ కాండములుగా పిలువబడ్డాయి. ఈ గ్రంథాలలో అనేక శాసనాలు వ్రాయబడ్డాయి గనుక అవి ధర్మశాస్త్ర గ్రంథాలుగా పిలువబడ్డాయి.

ఎజ్రా, గ్రంథాల వద్దకు వెళ్ళుచున్నాడు. అప్పుడు అతడు చెక్కతో చేయబడిన ఎత్తైన వేదిక మీద నిలబడ్డాడు. ఇప్పుడు ప్రతి ఒక్కరూ అతన్ని చూడగలరు, మరియు మాటలను వినగలరు. వారు భయభక్తులతో నిలబడి ఎజ్రా చదివే వాటిని వినుచున్నారు. ఏలయనగా అతడు దేవుని వాక్యము నుండి చదువుచున్నాడని వారందరికి తెలుసు. అవును, మనము కూడ దేవుని వాక్యాన్ని వినుచున్నప్పుడు భయభక్తులతో ఉండవలెను.





ఎజ్రాకు సహాయము చేయడానికి పదమూడు మంది మనుష్యులు అతనికి సమీపముగా నిలబడ్డారు. అర్థము చేసుకోవడము కష్టమైనప్పుడు వారు వెళ్ళి మాటలను ప్రజలకు వివరిస్తారు. అక్కడ అదే పని చేయుచున్న కొంత మంది లేవీయులు కూడ ఉన్నారు. అప్పుడు ప్రజలు దానిని అర్థము చేసుకోగలుగుతారు.

చూడండి, అనేక మంది ప్రజలు ఎడ్వడము మొదలుపెట్టారు. అవును, వారు ఎజ్రా పఠనాన్ని వింటున్నప్పుడు తాము ప్రభువుకు విరోధముగా పాపము చేసియున్నామని గ్రహించారు. వారు తమ పాపములను గురించి దు:ఖించుచున్నారు. కాని తమ పాపములను గురించి దు:ఖించి మారుమనసు పొందే ప్రజలకు ప్రభువు దయాళునిగా ఉంటాడని కూడ బైబిలు చెప్పడము మంచి విషయమై యున్నది. అందుకే ఎజ్రా, మరియు ఇతరులు చెప్పారు, 'మీరు విలాపించనక్కర లేదు. ఏలయనగా ఈ దినము పరిశుద్ధ దినము. ఈ దినము సంతోషించే దినము గనుక మీరు వెళ్ళి తిని త్రాగవచ్చును.'

మరునాడు కొంత మంది యాజకులు, మరియు లేవీయులు మరల ఎజ్రా వద్దకు వచ్చారు. దేవుని వాక్యాన్ని గురించి ఎక్కువగా తెలుసుకోవాలని వారు మరియు ఇతర ప్రజలు ఆశించుచున్నారు. ఈసారి వారు వినే మాట ఏమిటి? ఏడవ మాసములో పండుగ జరుగవలెనని ప్రభువు చెప్పిన మాటను విన్నారు. ఈ పండుగ గుడారాల పండుగగా పిలువబడింది. ఈ పండుగ సమయములో వారంతా గుడిసెలను లేక గుడారాలను కట్టుకోవడానికి చెట్టును వదిలేసి కొమ్మలను తేవలెను. అప్పుడు వారు వారము పాటు ఈ గుడారాలలో జీవించెదరు. ఎందుకు వారు అది చేయవలెను? నలుబై ఏండ్ల పాటు ఎలా ప్రజలు గుడారాలలో జీవించారో గుర్తుంచుకోవడానికి. వారు ఐగుప్తు నుండి కనానుకు ప్రయాణమైనప్పుడు జరిగింది.

ఇప్పుడు అది ఏడవ మాసములో జరుగుచున్నది. ఇది ఖచ్చితముగా అప్పుడే జరుగవలెను! ప్రజలు అనేక చెట్లు ఉన్న కొండలకు వెళుతారు. వారు కొమ్మలను తీసుకొని చెట్లను వదిలేస్తారు. కొద్ది సేపటికే ఇండ్లల్లోని నేల ఆవరణము మీద, మందిరపు ఆవరణములో, వీధుల్లో ప్రతి చోటా కొమ్మలు, ఆకులతో చేయబడిన గుడారాలు ఉన్నాయి. ఏడు దినముల పాటు ప్రజలు గుడారములో నివసించెదరు. ఈ పండుగ మరల జరుపబడుతున్నందుకు ప్రతి ఒక్కరూ ఆనందించుచున్నారు. ప్రతి దినము మోషే గ్రంధాల నుండి కూడ పఠనము చేయబడుచున్నది.

ఆ తరువాత ప్రజలు మరల కూడుకొంటారు. ఇప్పుడు వారికి ప్రార్థన దినము ఉన్నది. మరల వారు బైబిలు నుండి చదువుచున్నారు కాని వారు కూడ కలిసి ప్రార్థిస్తారు. ఆ ప్రార్థనలు బైబిలులో కూడ వ్రాయబడ్డాయి. ఆ ప్రార్థనల్లో తమ పాపములను గురించి, తమ దేశము చేత గతములో చేయబడిన పాపములను గురించి కూడ వారు నిజాయితీగా, బహిరంగముగా ప్రభువుకు చెప్పారు. ఎవరూ దానికి అర్హులు కారు గనుక ఎంతటి అద్భుతము. ప్రభువు తమతో ఉండి తమను ఆశీర్వదించాలని వారు అడిగారు.

ఇప్పుడే విన్న దేవుని శాసనాలను తాము పాటిస్తామని, ప్రభువు కోరిన దానిని చేస్తామని వారు దేవునికి ప్రమాణము చేశారు. అవును, దేవుడు ఆదేశించిన విధానములో ఆరాధించబడాలని కోరుచున్నాడని వారికి తెలుసు. అదే విషయాన్ని ప్రభువు మనకు కూడ చెబుతున్నాడు. మనము తరచు అదే పాడవలెను: 'నీ చిత్తము చేయడానికి నాకు సహాయము చేయుము. నీ సత్యాన్నే నేను వెంబడిస్తాను.'

అలాగే వారు ప్రభువుకు చేసిన ప్రమాణము ఏమిటో మీకు తెలుసా? వారి అమ్మాయిలు, అబ్బాయిలు అన్య అమ్మాయిలను, అబ్బాయిలను పెండ్లి చేసుకోరని ప్రమాణము చేశారు. విశ్రాంతి దినము నాడు పని చేయకూడదని కూడ వారు ప్రమాణము చేశారు. మనకు అది ఆదివారము. యాజకులు, లేవీయులు ఎల్లప్పుడు మందిరములో పని చేయుచున్నారు గనుక వారు మందిరములో జరిగే పనికి ధనాన్ని ఇస్తారు. అనేక బలులు ప్రభువు వద్దకు తేబడ్డాయి. దీనంతటికి ధనము అవసరమని వారు అర్థము చేసుకొన్నారు. అప్పుడు తమ ఇండ్లకు తిరిగి వెళ్ళే సమయము వచ్చింది.

73. రెండవసారి నెహెమ్యా యెరూషలేముకు వచ్చుట

నెహెమ్యా యెరూషలేములో అలాగే ఉండిపోలేదు. అతడు బబులోనుకు వెళ్లవలసి వచ్చింది. అతడు అర్తహషస్త రాజుకు గిన్నెను అందించువాడు. తాను తిరిగి వస్తానని అతడు రాజుకు వాగ్దానము చేసియున్నాడు. కాని కొంత కాలము తరువాత అతడు తిరిగి మరల యెరూషలేముకు వస్తాడు. అలా రావడానికి రాజు అతనిని అనుమతించాడు. నెహెమ్యా తన ప్రజలను ప్రేమించుచున్నాడు. అందుకే అతడు ఎంతగానో పట్టింపును కలిగియున్నాడు. అందుకే యెరూషలేములో పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకోవాలని అతడు ఆశించాడు.

అతడు యెరూషలేముకు తిరిగి వచ్చినప్పుడు వెంటనే అతడు కొంత దుర్వార్తను విన్నాడు. యూదులకు ఎల్లప్పుడు శత్రువైన టోబీయా ఇప్పుడు మందిరానికి సమీపముగా ఉన్న గదిలో నివసించుచున్నాడు. ఆ గది యాజకులకు, లేవీయులకు అవసరమైన వాటిని ఉంచడానికి వాడే గది. కాని ఇప్పుడు టోబీయా అక్కడ నివసించుచున్నాడు. అది ఎలా సంభవించింది? ఎల్యాషీబు అనే పేరుగల యాజకుడు దాని గురించి పట్టించుకొన్నాడు. ఏలయనగా ఇప్పుడు టోబీయా అతని బంధువులలో ఒకడు.

నెహెమ్యా ఎంతగానో కోపించాడు! టోబీయా యూదులైన ప్రజలకు చెందినవాడు కాదు. ప్రాకారములను నిర్మించుచున్నప్పుడు సన్బల్లటు, సమరయుల వలె అతడు యూదులను ఎగతాళి చేశాడు. ఇప్పుడు అతడు మందిరములో నివసించుచున్నాడు? లేదు, అది సరియైనది కాదు. నెహెమ్యా గదిలోకి వెళ్ళి టోబీయాకు సంబంధించిన వస్తువులన్నిటిని బయట పారవేశాడు. తరువాత ఆ గది పరిశుద్ధపరచబడేలా చేశాడు. ఆ గదికి సంబంధించిన ప్రతి ఒక్కటి తీసివేయబడ్డాయి.


మందిరము చుట్టు ఎంత ప్రశాంతముగా ఉన్నది. అక్కడ పని చేయవలసిన లేవీయులు ఎక్కడ ఉన్నారు? లేవీయులు జీవించడానికి కావలసినంతగా ప్రజలు ఇవ్వలేదు గనుక వారు వెళ్ళిపోయారు. వారు తమ స్వంత పొలాల్లో పని చేయడానికి ఇండ్లకు తిరిగి వెళ్ళారు. నెహెమ్యాకు అది తెలిసినప్పుడు వారంతా మందిరములో పని చేయడానికి తిరిగి వచ్చేలా చేశాడు. ప్రజలు లేవీయులకు మరల తగినంత ఇచ్చేలా చేశాడు.

అది విశ్రాంతి దినము. అది ఎవరూ కూడ ఏ పని చేయకుండా ఉండే విశ్రాంతి దినము. మనకు అది ఆదివారమై యున్నది. కాని నెహెమ్యా ఏమి చూచుచున్నాడు? వర్తకులు గుమ్మాల ద్వారా పట్టణములోకి ప్రవేశించుచున్నారు. వారు ప్రజలకు గోధుమలను, ద్రాక్షారసాన్ని, చేపలను అమ్ముచున్నారు. నెహెమ్యా పట్టణములోని ప్రముఖులైన మనుష్యులను పిలిచాడు. 'ప్రభువు నిశ్చయముగా దీనిని అనుమతించడని మీకు తెలుసు గదా? గతములో అదే సంభవించింది. దానిని బట్టి ప్రభువు ప్రజలను కఠినముగా శిక్షించాడు. మీకు మరల అలాంటి పెద్ద శిక్ష కావలెనా?' అని అతడు చెప్పాడు.

నెహెమ్యా దీనికి ముగింపు తేబోవుతున్నాడు. విశ్రాంతి దినము ఆరంభము కాక మునుపే అతడు సాయంకాలానే పట్టణ గుమ్మాలన్ని మూసివేశాడు. మరునాడు తెరువడానికి మాత్రమే అవి అనుమతించబడేవి. కొంత మంది సేవకులు గుమ్మాల వద్ద నిలబడి కాయవలసి యున్నది. ఇప్పుడు వర్తకులు పట్టణములోనికి ప్రవేశించలేరు. వారు ఆ రాత్రి పట్టణానికి బయట నిద్రపోవలసి ఉంటుంది. కాని మరో విశ్రాంతి దినము వచ్చినప్పుడు వర్తకులు గుమ్మాల వద్ద మరల ఉన్నారు. అప్పుడు నెహెమ్యా వారి వద్దకు వెళ్ళి 'ఒకవేళ మీరు మరో విశ్రాంతి దినము నాడు వస్తే నేను మిమ్ములను బంధిస్తాను' అని చెప్పాడు.

అలాగే నెహెమ్యా మరికొన్ని పాపములను కూడ గమనించాడు. మరల పురుషులు అన్య స్త్రీలను పెండ్లి చేసుకొన్నారు. వారికి పిల్లలు పుట్టారు. వారు యూదుల భాషను కూడ మాట్లాడలేకపోవుచున్నారు. వారు పరాయి భాషయైన తల్లి భాషలో మాట్లాడుచున్నారు. నెహెమ్యాను ఎంతో అత్యధికముగా నిరుత్సాహపరిచేది ఏమిటో మీకు తెలుసా? గతసారి అతడు యెరూషలేములో ఉన్నప్పుడు ఈ భయంకరమైన పాపములను చేయమని మరల వాగ్దానము చేశారు. ఇప్పుడు వారు దానిని





నిర్వర్తించలేదు. దాని మూలముగా వారు దేవుని శాపానికి పాత్రులే. అనగా వారు ఏమాత్రమును దేవుని ప్రజలకు చెందినవారిగా ఉండటానికి యోగ్యులు కారు. వారు బహిష్కరించబడటానికే పాత్రులు. ఇదే విషయాన్ని నెహెమ్యా వారికి చెబుతున్నాడు. అన్యులైన భార్యలను, పిల్లలను బయటకు పంపివేయవలసినదే. ఆ భయంకరమైన పాపమును మరల చేయమని పురుషులు ప్రమాణము చేయవలసి యున్నది. అవును, వారు ఒక ప్రమాణముతో ఒట్టు పెట్టుకొనవలెను. దానికి ప్రభువే స్వయముగా సాక్షిగా ఉన్నట్లు. వారు ప్రమాణము చేయునది ఆయన వింటాడు. ప్రజలందరి హృదయాలు ఎంత చెడ్డవిగా మారాయో ఇది చూపుచున్నది. మన హృదయము అన్ని వేళలా చెడ్డ పనులు చేయాలని కోరుచున్నది. అందుకే 'ప్రభువా, నన్ను పాపము నుండి కాపాడుము. నాకు నూతన హృదయమును ఇవ్వండి. అప్పుడు నేను నిన్ను ప్రేమించి పాపాన్ని ద్వేషిస్తాను' అని అనుదినము మనము అడుగవలెను. తన ప్రజలకు శ్రేష్ఠమైన దానినే నెహెమ్యా ఎల్లప్పుడూ వెదుకుచున్నాడని మీరు గమనించుచున్నారా? అందుకే ఆ పాపములను విసర్జించవలెనని అతడు కోరుచున్నాడు. దాని వలన అతడు ఏమి చేశాడో మీరు చూచుచున్నారా? అతడు దేవునికి ప్రార్థించాడు. ప్రభువు లేకుంటే అతడు ఏమి చేయలేడు. అవును, అతడు నిజమైన సేవకుడు మరియు దేవుని బిడ్డ.

ఇప్పుడు మనము పాత నిబంధన ముగింపుకు చేరుకొన్నాము. ప్రభువు మరొక ప్రవక్తను పంపుచున్నాడు. అతని పేరు మలాకీ. యేసు ప్రభువు వచ్చుచున్నాడని అతడు ఇతర ప్రవక్తల వలె చెప్పియున్నాడు. అది మరో నాలుగు వందల ఏండ్ల తరువాత జరుగుతుంది. కాని అది జరుగును. ప్రభువు వాగ్దానము చేసినది ఎల్లప్పుడూ జరుగును. యావత్తు క్రొత్త నిబంధన దీని గురించే పేర్కొంటుంది.

క్రొత్త నిబంధన

ఉచిత పంపిణి మాత్రమే
FOR FREE DISTRIBUTION ONLY


1. యోసేపు... అతడు ఆయనకు యేసు అని పేరు పెట్టాడు

నజరేతు గ్రామము చాలా చిన్నది. అక్కడ ప్రముఖులైన వ్యక్తులు ఎవరూ నివసించడము లేదు. యోసేపు ప్రముఖుడైన వ్యక్తియేమి కాదు. అతడు వడ్రంగి మాత్రమే. అయినను యోసేపు దావీదు, మరియు సొలొమోను రాజుల వంశానికి సంబంధించిన వాడు గనుక అతని కుటుంబము ప్రాముఖ్యమైనదిగా ఉండెను.

నజరేతులో మరొకరు కూడ నివసించుచున్నారు. ఆమె కూడ అదే రాజరికపు కుటుంభానికి సంబంధించినది. ఆమె పేరు మరియ. యోసేపు, మరియలు ఒకరినొకరు ఎంతో అత్యధికముగా ప్రేమించుకొనుచున్నారు. త్వరలోనే వారు పెండ్లి చేసుకోవాలని నిరీక్షించుచున్నారు. ఇదే ఒకరిఒకరు వాగ్ధానము చేసుకొన్నారు.

యోసేపు, మరియలిద్దరూ ప్రభువును ప్రేమించు చున్నారు. వారు ప్రభువు బిడ్డలు. అయితే వారిద్దరూ నిజముగా సంతోషముగల వ్యక్తులే. నీవు దేవుని బిడ్డగా ఉన్నప్పుడు మాత్రమే నిజముగా సంతోషముగా ఉండగలవు. నీవు బ్రతికి యున్నప్పుడు మాత్రమే కాదు గాని మరణించినప్పుడు కూడ సంతోషముగా ఉంటావు.

నజరేతులో ప్రత్యేకమైన విషయాలు సంభవించవు. అయినను, ఏదో ప్రత్యేకమైనది నిజముగా సంభవించెను: మరియ నివసించుచున్న ఇంటిలో ఈ మధ్యనే పరలోకము నుండి దూత వచ్చి ఆమెను నజరేతులో సందర్శించెను. మరియ, యేసు ప్రభువుకు తల్లిగా ఉండునని అతడు(దూత) చెప్పాడు. కాని యేసుకు తండ్రిగా ఎవరు ఉంటారు? పుట్టిన పిల్లలందరికి భూలోకపు తండ్రి ఉన్నాడు. అందుకే పిల్లలందరూ పాపులైన పిల్లలుగా ఉంటున్నారు. అయినను యేసు





ప్రభువుకు భూలోక సంబంధమైన తండ్రి లేడు. కాని అయితే ఆయన తండ్రి ఎవరు? పరలోకమందున్న దేవుడే ఆయన తండ్రి. అందుకే యేసు దేవుని కుమారునిగా పిలువబడ్డాడు. కాబట్టి ఆయన పరిశుద్ధుడైన శిశువుగా మాత్రమే జన్మించాడు. అది పరిశుద్ధాత్మ కార్యము. మరియ నజరేతులో ఎవరికి చెప్పదు. లేదు, ఎందుకంటే ఎవరు ఆమె మాటలను నమ్ముతారు? ఆమె యోసేపుకు కూడ చెప్పలేదు. అది అలాంటి అద్భుతము. ఎవరూ దానిని అర్థము చేసుకొనలేరు. స్వయంగా మరియ గాని, యోసేపు గాని అర్థము చేసుకొనలేరు. కాని మరియ శిశువును కనబోవుచున్నదని ప్రజలు గమనించారు. వారు అది చూడగలుగుతున్నారు: ఆమె తల్లి కాబోవుచున్నది.

యోసేపు ఒక వడ్రంగి. అతడు పని చేయుచున్నాడు కాని చాలా విచారముగా ఉన్నాడు! ఎందుకు? ఏమి జరిగింది? యోసేపు దు:ఖముతో నిండియున్నాడు. మరియ శిశువును కనబోవుచున్నదని అతడు కూడ గమనించాడు.

ఎప్పుడు శిశువు పుట్టును? భర్త, మరియు అతని భార్య కలిసి జీవించినప్పుడు. వారు ఒకరినొకరు బాగా ప్రేమించుకొని కలిసి నిద్రించినప్పుడు తరచు ఏమి జరుగునంటే శిశువు పుట్టును. యోసేపు, మరియలు పెండ్లి చేసుకొనలేదు గనుక వారు ఇంకా కలిసి జీవించడం లేదు. యోసేపు ఇలా ఆలోచిస్తున్నాడు, 'మరియ మరో పురుషున్ని ప్రేమించి యుండవలెను. ఎవరికి తెలియకుండా ఆ మరో పురుషుడు ఆమెతో ఉండొచ్చు. కాని మరియ నన్ను మోసగించినదని దాని అర్థము. ఆమె నా కంటే మరో పురుషున్ని ఎక్కువగా ప్రేమించుచున్నది. నిజానికి ఆమెకు అతనితో ఇప్పటికే పెండ్లి జరిగినట్లే. కాబట్టి ఆ పురుషుడు శిశువుకు తండ్రిగా ఉండును. కాని అది నిజముగా సాధ్యము కాదు. అవునా? ఏలయనగా నన్ను పెండ్లి చేసుకొనునని మరియ వాగ్దానము చేసింది. ఆమె వాగ్దానము చేయలేదా?'

ప్రతి దినము యోసేపు మరింతగా విచారించాడు. ఏమి చేయాలో అతనికి తెలియలేదు. మరియ తనను మోసగించినదని నమ్మలేకపోవుచున్నాడు. అయినను అది నిజమై యుండవలెను. మరో వివరణ లేదు.

'కాని నేను ఏమి చేయవలెను?' అని అతడు ఆలోచిస్తూనే ఉన్నాడు. మరియకు ఒక ఉత్తరము వ్రాయడమే మంచిది. ఆ ఉత్తరములో మనము పెండ్లి చేసుకోలేమని నేను చెబుతాను. నేను ఆమెను విడిచిపెడుతాను కాని నేను ఎవరికి చెప్పను. లేకుంటే మరియ పాపిష్టిదైన చెడ్డ స్త్రీ అని ప్రజలు చెప్పడం ఆరంభిస్తారు.

అది రాత్రివేళ. యోసేపు తన హృదయములో గొప్ప దు:ఖముతో బాగా నిద్రించుచున్నాడు. ఎవరూ అతనికి సహాయము చేయలేరు. ఎవరూ లేరా? అవసరతలో ఉన్నప్పుడు ప్రభువు తన బిడ్డలను విడిచిపెట్టునా? విడిచిపెట్టడు.

యోసేపు కలగనుచున్నాడు. అనుకోకుండా అతని కలలో ఒక దూతను చూచుచున్నాడు. 'యోసేపు' అని దూత పిలిచాడు. 'మరియను పెండ్లి చేసుకోవడానికి సంశయించవద్దు. ఏలయనగా మరియ నిన్ను మోసగించలేదు. మరో పురుషుడు ఆమెతో ఉండలేదు. ఆమె శిశువును ఎలా కనబోవుచున్నదో నీకు తెలుసా? ప్రభువు, పరిశుద్ధాత్ముడు ఆ కార్యాన్ని చేశారు. పుట్టబోయే శిశువుకు నీవు యేసు అని పేరు పెట్టవలెను. అనగా రక్షకుడు అని అర్థము. ఏలయనగా ఆయన ప్రజలను వారి పాపముల నుండి రక్షించును.'

యోసేపు మేల్కొన్నప్పుడు చాలా సంతోషముగా ఉన్నాడు! సకల దు:ఖము వెడలిపోయింది. అతని దు:ఖము చాలా గొప్పదిగా యుండెను కాని ఇప్పుడు అతని సంతోషము మరింత గొప్పదై యున్నది. ప్రభువు కార్యము చేశాడు.

అతడు వెంటనే మరియ వద్దకు వెళ్ళాడు. అతడు ఆమెకు ప్రతి ఒక్కటి చెప్పాడు. మరియ ఎంతో సంతోషించి యుండొచ్చు. ఇప్పుడు యోసేపు ఆమెతో జీవించడానికి వెళ్ళుచున్నాడు. అతడు ఆమెను, ఆమెకు పుట్టుబోయే శిశువును కూడ సంరక్షించుచున్నాడు. ఆయన, యోసేపు శిశువు కాదు కాని ఆయన(యేసు) అతని రక్షకుడు!

అవును, అది ఆయన పని: పాపులను రక్షించడము. ఇప్పుడు ఆయన ఇంకా ప్రజలను రక్షించుచున్నాడు! నిరుపేదలైన పాపులుగా ఆయన వద్దకు వచ్చే ప్రజలు ఆయన చేత రక్షించబడుతారు!

'ప్రభువా, మమ్మును ఆ విధముగా మీ వద్దకు తోడుకొని రండి!'

2. యేసు అరణ్యములో శోధింపబడుట


యేసు ప్రభువు బెత్లహేములో జన్మించాడు. ఆయనను ఆరాధించడానికి బీదలైన గొర్రెల కాపరులు వచ్చారు. అలా ఆరాధించడానికి తూర్పు దేశము నుండి జ్ఞానులు కూడ వచ్చారు. యేసు పుట్టిన తరువాత నలుబై రోజులకు యోసేపు, మరియలు అతనితో పాటు యెరూషలేము మందిరానికి వచ్చారు. అక్కడ వారు గువ్వల జతను బలిగా అర్పించారు. అదే వారు చేయాలని ప్రభువు కోరాడు. ఆ సమయములో సుమెయోను యేసు ప్రభువును తన చేతుల్లోకి తీసుకొని సంతోషముతో పాడెను. వృద్ధురాలైన అన్న కండ్ల నిండా సంతోషముతో ప్రక్కనే నిలబడి యున్నది. ఆ తరువాత యోసేపు, మరియలు బెత్లహేముకు తిరిగి వచ్చారు. తరువాత హేరోదు రాజు అతనిని చంపాలని భావించాడు గనుక వారు యేసును తీసుకొని ఐగుప్తుకు పారిపోయారు. హేరోదు మరణించిన తరువాత వారు నజరేతులో నివసించడానికి వెళ్ళారు.

యేసుకు ముప్పై ఏండ్లు వచ్చినప్పుడు అతడు ఏమాత్రము నజరేతులో నివసించలేదు. ఇప్పుడు ఆయన యావత్తు దేశమంతటా ప్రయాణిస్తాడు. కాని అది చేయక ముందు ఆయన బాప్తీస్మమిచ్చే యోహాను చేత బాప్తీస్మము తీసుకోవడానికి మొదట యొర్దాను నదికి వెళ్ళుచున్నాడు.

ఆ తరువాత ఆయన అరణ్యములోకి వెళ్ళుచున్నాడు. అక్కడ ఆయన నలుబై రోజులు గడిపాడు. అక్కడ ఏ ప్రజలు నివసించరు కాని క్రూర మృగాలు మాత్రమే నివసిస్తున్నాయి. అయినా ఆయనను సందర్శించడానికి ఒకడు వచ్చుచున్నాడు. వాడే అపవాది. అపవాది దేవునికి అత్యంత గొప్ప శత్రువు. వాడు ప్రజలందరూ తన శక్తి క్రిందికి వచ్చేలా చేయుచున్నాడు. ప్రజలందరూ అపవాది పిల్లలుగా మారడానికి తోటలో ఏమి జరిగిందో ఒకసారి ఆలోచించండి. మనము వానికి లోబడుచున్నాము. మనము తప్పు చేసిన ప్రతిసారి వానికి లోబడుచున్నాము. యేసు ప్రభువు ఒక్కడు మాత్రమే ఎన్నడూ అపవాది మాటను వినలేదు. ఆయన ఎన్నడూ పాపము చేయలేదు.

అయితే పాపము చేసేలా ఆయనను చేయాలని అపవాది కోరుచున్నాడు. మనము దానిని 'శోధన' అని పిలుచుచున్నాము. ఒకవేళ యేసు పాపము చేసినట్లయితే ఆయన పాపులకు రక్షకునిగా ఉండలేడు. అప్పుడు ఆయన కూడ పాపియే. పాపులు రక్షించబడటం అపవాదికి ఇష్టము లేదు గనుక అపవాది గెలిచినవాడైతాడు. వాడు దానికి విరోధముగా పోరాడుచున్నాడు.


యేసు ప్రభువు ఆకలితో ఉన్నాడు. అందులో ఆశ్చర్యము లేదు. ఆయన నలుబై దినముల పాటు ఏమి



తినలేదు. చూడండి! నేల మీద రాళ్ళు ఉన్నాయి. 'నీవు రాళ్ళను రొట్టెలుగా చేయగలవు. నీవు చేయలేవా? నీవు దేవుని కుమారుడవని చెప్పుకొనుచున్నావు గదా?' అని అపవాది చెబుతున్నాడు.

అవును, యేసు అది చేయగలడు కాని ఆయన చేయడు. ఎందుకలా? అపవాది నిజముగా అడుగుచున్నాడు, 'పరలోకమందున్న దేవుడు నిజముగా నీ తండ్రియేనా? ఆయన నిన్ను సరిగా పట్టించుకొనడము లేదు. నీవు చాలా ఆకలితో ఉన్నప్పటికి ఆయన నీకు రొట్టెను ఇవ్వడము లేదు. నీవు ఆయనను ఏమాత్రము నమ్మకూడదు. నీ స్వంత రొట్టెను నీవు సంపాదించుకోవడము ఉత్తమం. నీవు అది నిశ్చయముగా చేయగలవు. నీవు చేయలేవా?' యేసు అపవాది మాటలను వినడము లేదు. ఆయన తన తండ్రిని ఇంకా నమ్ముచూనే ఉన్నాడు. ఒకవేళ ఆయన నమ్మకపోతే అది గొప్ప పాపమై యుండును. తాను దేవుని మాటను, తన తండ్రి మాటను వినుచూనే ఉంటానని యేసు అపవాదికి చెప్పాడు. అది రొట్టె కంటే అధికముగా ప్రాముఖ్యమైనది.

అప్పుడు అపవాది యేసును యెరూషలేము మందిరము యొక్క ఎత్తైన శిఖరము మీదికి తీసుకొని పోయెను. వాడు యేసుతో చెబుతున్నాడు, 'నీవు నీ తండ్రిని నమ్ముచున్నావని చెబుతున్నావు. అయితే దానిని కనబరచు. శిఖరము నుండి క్రిందికి దుముకు. నిశ్చయముగా నీవు మరణించకుండునట్లు నీ తండ్రి నిన్ను సంరక్షించును. నిన్ను కాపాడటానికి ఆయన తన దూతలను పంపునని బైబిలులో చెప్పియున్నాడు.'



కాని 'లేదు, మనము దేవున్ని శోధించకూడదని కూడ బైబిలులో చెప్పబడింది గనుక నేను అలా చేయను' అని యేసు ప్రభువు చెప్పాడు. ఒకవేళ అవసరము లేకపోతే మనలను మనము ప్రమాధములో ఉంచుకోవద్దని దాని అర్థము.

ఆ తరువాత అపవాది యేసును చాలా ఎత్తైన పర్వతము మీదికి తీసుకొని పోయెను. సకల బలమైన రాజ్యాలతో, సకల ఐశ్వర్యాలతో కూడిన యావత్తు లోకాన్ని వాడు ఆయనకు చూపాడు. 'ఒకవేళ నీవు నా ముందు మోకరించి నన్ను ఆరాధిస్తే నేను నీకు వాటన్నిటిని ఇస్తాను' అని వాడు యేసుతో చెప్పాడు.

ఇది ఎంతటి భయానకమైన శోధన! ఏలయనగా ఒకవేళ యేసు ప్రభువు శ్రమపడి, మరణిస్తే ... ఆయన రాజుగా ఉండును. కాని ఇప్పుడు... ఆయన వెంటనే రాజుగా మారగలడు! ఆయన చేయవలసినదల్లా అపవాది ముందు మోకరించడమే.

అయితే 'నీ దేవుడైన యెహోవాను మాత్రమే, ఆయనను మాత్రమే సేవించవలెనని బైబిలులో చెప్పబడింది' అని యేసు బదులిచ్చాడు. యేసు అపవాది ముందు మోకరిల్లలేదు. ఆయన అపవాదిని పంపివేశాడు!

అపవాది మనకు కూడ అందమైన అనేక లోక విషయాలను చూపుతాడు. అప్పుడు 'నీవు వీటిని పొందడానికి ప్రయత్నించవలెను. నీవు వీటిని గురించి మాత్రమే ఆలోచించవలెను. నీవు లోకాన్ని మరింతగా కలిగియున్న కొద్ది నీ జీవితము మరింత సంతోషముగా ఉండును' అని వాడు చెబుతాడు.

అపవాది అబద్ధికుడు. ఈ జీవితములో మరియు నీవు మరణానికి సమీపముగా ఉన్నప్పుడు కూడ నిన్ను నిజముగా సంతోషముగా ఉంచే ఏకైక విషయము ఏమిటి? నీవు నూతన హృదయాన్ని పొందుకొన్నప్పుడు మాత్రమే సంతోషముగా ఉండగలవు. నీవు దేవుని బిడ్డగా మారినప్పుడు మాత్రమే. దాని గురించి మనము చాలా తరచుగా ఆలోచించవలెను. దాని కొరకే మనము వెదుకవలెను.

3. యేసు ప్రభువు మందిరాన్ని శుద్ధీకరించుట

యేసు ప్రభువు ఏమాత్రము ఒంటరిగా లేడు. ఇప్పటి నుండి తనతో పాటు తరచు ఉండటానికి ఆయన కొంత మంది మనుష్యులను పిలిచాడు. ఆయన తన తండ్రి గురించి,మరియు తన గురించి వారికి చెప్పాడు. ఆయన వారికి బోధించుచున్నాడు. అందుకే ఈ మనుష్యులు శిష్యులుగా పిలువబడ్డారు. యోహాను, అంద్రెయ, సీమోను పేతురు, ఫిలిప్ప మరియు నతానియేలు మొదటి శిష్యులుగా ఉన్నారు. యేసు దేవుని కుమారుడని వారు నమ్ముచున్నారు. ఆయన రానైయున్న రక్షకుడు. అందుకే ఆయన తరచు మెస్సయ్యగా పిలువబడ్డాడు. ఇది క్రీస్తు పేరు ఒక్కటే. శిష్యులు ఆయనను ప్రేమించుచూ ఆయనతో ఉండటానికి ఆనందించుచున్నారు.

కానా అని పిలువబడే గ్రామానికి యేసు తన శిష్యులతో పాటు వెళ్ళాడు. అక్కడే ఆయన తన మొదటి అద్భుతాన్ని చేశాడు. అక్కడ పెండ్లి విందులో ఉన్నప్పుడు ఆయన సాధారణ నీళ్ళను రుచికరమైన ద్రాక్షారసముగా మార్చాడు.

కొంత కాలము తరువాత పస్కా పండుగ సమయము వచ్చింది గనుక ఆయన యెరూషలేముకు వెళ్ళుచున్నాడు. ఆ సమయములో యెరూషలేము మందిరానికి వేలాది ప్రజలు వస్తారు. వారు ప్రతి చోట నుండి, వేరే దేశాల నుండి కూడ వస్తారు. వారు సుదీర్ఘ ప్రయాణాన్ని కూడ లెక్కించరు. చాలా కాలము క్రితము తాము ఐగుప్తులో భానిసలుగా ఉన్నాము కాని ప్రభువు తమను రక్షించి కనాను దేశానికి తీసుకొచ్చాడని పస్కా పండుగ ఉత్సవములో వారు జ్ఞాపకము చేసుకొంటారు.

దారులన్ని పజలతో నిండి యున్నాయి. అనేక మంది ప్రజలు తమతో పాటు గొర్రెను లేక గొర్రె పిల్లలను కలిగియున్నారు. అది వారి పస్కా గొర్రెపిల్ల. అది మందిరములో బలిగా అర్పించబడును. తమతో పాటు గొర్రె పిల్ల లేని ప్రజలు కూడ ఉన్నారు కాని వారు గొర్రె పిల్లను త్వరలో కొంటారు. అక్కడ అమ్మకానికి అనేక గొర్రె పిల్లలు ఉన్నాయి. చూడండి, అక్కడ అనేకమైన గొర్రెలు, మరియు ఎద్దులు అరుస్తూ నిలబడి యున్నాయి. ఎక్కడ? మందిరపు బయటి ఆవరణములో. అది మందిరానికి ప్రక్కనే ఎంత అల్లరిగా ఉన్నది! ప్రజలు వచ్చి తమ వద్ద కొనుక్కొవాలని వర్తకులు అక్కడ నిలబడి గట్టిగా అరచుచున్నారు.

ఎంతటి భయానకము! బయటి ఆవరణము కూడ మందిరములో భాగమే. మందిరము దేవుని ఇల్లు. కాని ఇప్పుడు అది పశువుల సంత వలె కనబడుచున్నది! అక్కడ ధనమును మార్చుకొనే బల్లలు కూడ ఉన్నాయి. వేరే దేశాల నుండి విదేశీ ధనముతో వచ్చిన ప్రజలు కూడ ఉన్నారు కాని ఈ బల్లల వద్ద వారు యూదుల ధనమును కొనుక్కొవచ్చును. ధనాన్ని అమ్మి లేక మార్పిడి చేసే మనుష్యులు రూకలు మార్చువారుగా పిలువబడ్డారు. వారు కూడ గట్టిగా అరచుచున్నారు.

యేసు ప్రభువు అక్కడికి చేరుకొన్నాడు. ఆయన అదంతా కండ్లారా చూశాడు, మరియు విన్నాడు. ఇది భయానకముగా ఉందని భావించాడు! మందిరము ఆయన తండ్రి ఇల్లు. అక్కడ ప్రజలు దేవునికి భయభక్తులతో ప్రార్థించి తన తండ్రిని ఘనపరచి ఆరాధించవలెను. కాని దాని గురించి ఇంకెవ్వరు ఆలోచించుచున్నారు? ఎవరు భయభక్తులతో ఉన్నారు? అవును. ఇక్కడ జరుగుచున్నది భయంకరమైన విషయము!

మనకు మందిరము లేదు. మనము సంఘానికి వెళ్ళుచున్నాము. అది మనకు దేవుని మందిరము. అక్కడ మనము వాక్యాన్ని భక్తి శ్రద్ధలతో వినాలని ఆయన కోరుచున్నాడు. మనము సంఘములో ఉన్నప్పుడు ఇతర పనులను గురించి కొన్నిసార్లు ఆలోచిస్తాము కాని మన హృదయాలలో భయభక్తులు లేవు.

ఇప్పుడు ప్రభువు ఏమి చేయబోవుచున్నాడు? ఆయన కొన్ని త్రాళ్ళ ముక్కలను తీసుకొని వాటిని ఒకదానితో మరొకటి ముడి పెట్టాడు. చూడండి, ఇప్పుడు అమ్మేవారిని, కొనేవారిని మందిరము నుండి బయటికి తరుమడానికి ఆయన ఈ త్రాళ్ళను కొరడగా వాడాడు. జతువులు కూడ మందిరము నుండి బయటకు తరిమేయబడ్డాయి. అక్కడ కొంత మంది మనుష్యులు పావురాలను అమ్ముచున్నారు. పావురాలతో బయటకు వెళ్ళమని యేసు వారికి కూడ చెప్పాడు. 'మీరు నా తండ్రి



యిల్లును వ్యాపారపు ఇల్లుగా మార్చారు' అని ఆయన చెప్పాడు. అప్పుడు ఆయన రూకలు మార్చబడే బల్లలను పడద్రోశాడు. ధనమంతా నేల మీద పడింది. ఎవరూ ఏది చేయడానికి సాహసించడము లేదు. ఎవరూ కూడ ఏది చెప్పడానికి సాహసించడము లేదు. దీనంతటిలో యేసు ప్రభువు యొక్క దైవిక శక్తిని మీరు చూడగలరు. అవును, ఆయన సర్వ శక్తిమంతుడైన దేవుని కుమారుడు.

కొంత సేపటి తరువాత ప్రతి ఒక్కటి వెళ్ళిపోయింది. బయటి ఆవరణము శుభ్రము చేయబడింది. మందిరము శుద్ధీకరించబడింది.

మరి కొంత సేపయిన తరువాత ప్రముఖులైన కొందరు యూదులు యేసు ప్రభువును సమీపించుచున్నారు. 'నీవు ఎందుకు అలా చేయుచున్నావు? అది చేయడానికి నిన్ను ఎవరు అనుమతించారు? ఒక ప్రత్యేకమైన సూచనను, అద్భుతాన్ని మాకు చూపుము' అని వారు ఆయనతో అన్నారు.

'ఈ దేవాలయాన్ని పడగొట్టండి. నేను దానిని మరల మూడు దినములలో నిర్మించెదను' అని యేసు ప్రభువు అప్పుడు వారితో చెప్పాడు.

యూదులు దానిని నమ్మడము లేదు. 'ఈ దేవాలయాన్ని నిర్మించడానికి 46 ఏండ్లు పట్టింది. నీవు దానిని పడగొట్టి మూడు దినములలో నిర్మించెదవా? లేదు, అది అసాధ్యము' అని వారు చెప్పారు.

అయితే యేసు ప్రభువు భావన విభిన్నమైనది. ఆయన దేహము కూడ దేవుడు నివసించు దేవాలయము. ఏలయనగా ఆయన దేవుని కుమారుడు. ఆయన దేవుని కుమారుడు కాదా? ఆయన మరణించి, సమాధి చేయబడును గనుక ఆయన దేహమనే ఆలయము పడగొట్టబడును. కాని మూడు దినముల తరువాత యేసు ప్రభువు మృతులలో నుండి లేచి సమాధి నుండి బయటకు వచ్చును. అప్పుడు ఆయన మరల సజీవునిగా ఉండును. అందుకే మూడు దినముల తరువాత ఆలయాన్ని (అనగా తన దేహాన్ని) లేపుతానని ఆయన చెప్పాడు.

ఇది అద్భుతమైన సూచన గనుక ఆయన నిజముగా దేవుని కుమారునిగాను, మెస్సయ్యగాను ఉన్నాడని వారు చూడగలరు. అది తన స్వంత తండ్రియైన దేవుని ఇల్లు గనుక మందిరాన్ని శుద్ధీకరించడానికి ఆయన అనుమతించబడ్డాడని ఆ సూచన చూపుచున్నది.

యేసు చెప్పిన మాటను శిష్యులు వినుచున్నారు. మూడు దినముల తరువాత యేసు మృతులలో నుండి లేచినప్పుడు వారు ఆ మాటను గుర్తు చేసుకొన్నారు. అప్పుడు యేసు మెస్సయ్య, రక్షకుడని వారు నిశ్చయముగా మరోసారి తెలుసుకొన్నారు.

4. యేసు ప్రభువు మరియు నికోదేము

అది యెరూషలేములో రాత్రి వేళ. వీధులు ప్రశాంతముగా ఉన్నాయి. ప్రజలందరూ ఇండ్లలో నిద్రించుచున్నారు. ఒక్కరూ కూడ బయట లేరు. అప్పుడు ఒక వ్యక్తి తన ఇంటి నుండి బయటకు రావడాన్ని మనము చూచుచున్నాము. త్వరగా అతడు చీకటి వీధులలో నడుచుచున్నాడు. అది ఒక ప్రముఖ పరిసయ్యుడైన నికోదేము. అతడు బైబిలు గురించి ప్రజలకు బోధించే తెలివైన బోధకుడు.

అతడు ఎక్కడికి వెళ్ళుచున్నాడు? అతడు యేసు ప్రభువు ఉన్న ఇంటికి వెళ్ళుచున్నాడు. అతడు ఆయనతో మాట్లాడాలని ఆశపడుచున్నాడు. కాని అతడు రాత్రి వేళనే ఎందుకు చేయాలనుకొనుచున్నాడు? తాను యేసు ప్రభువు వద్దకు వెళ్ళుచున్నానని ప్రజలు తెలుసుకోవడము నికోదేముకు ఇష్టము లేదు. పరిసయ్యులకు యేసుతో ఎలాంటి సంబంధము లేదు గనుక దాని గురించి ఇతర పరిసయ్యులకు కూడ తెలియాలని అతడు కోరుకోవడము లేదు. ఎందుకలా? స్వయముగా పరలోకానికి తమ మార్గాన్ని సంపాదించుకోగలమని వారు భావించుచున్నారు కాని అది సాధ్యము కాదని యేసు వారితో చెబుతున్నాడు. వారు చెడ్డవారని, పాపులైన ప్రజలని కూడా ఆయన వారికి చెబుతున్నాడు. వారికి కూడ రక్షణ అవశ్యకమే. అందుకే వారు యేసు ప్రభువును ద్వేషించుచున్నారు. ఆయన దేవుని కుమారుడైన మెస్సయ్య అని వారు ఖచ్చితముగా నమ్మడము లేదు. కాబట్టి ఒకవేళ నికోదేము యేసు వద్దకు వెళ్ళాడని వింటే వారు అతని పట్ల చాలా కోపముగా ఉంటారు లేక వారు అతనిని ఎగతాళి చేస్తారు. అందుకే నికోదేము రాత్రి వేళ యేసు వద్దకు వెళ్ళుచున్నాడు. అతడు కొంచెం ఇబ్బందిపడుతున్నాడు.

యేసు ఉన్న ఇంటికి నికోదేము వచ్చాడు. కాని యేసు నిద్రించడము లేదా? రాత్రి వేళ ఆయన నికోదేమును లోనికి రానివ్వడా? లేదు, ప్రభువు నిద్రించడము లేదు. ఆయన నికోదేము కొరకు వేచియున్నాడు. అతడు వస్తాడని ప్రభువుకు తెలియును. ఆయన సమస్తమును-ఎరిగిన దేవుని కుమారుడు. ఆయన ప్రతి ఒక్క దానిని చూచును, ఎరుగును. ప్రభువు ఎంతటి దయాళుడు. రాత్రి వేళ కూడ ప్రజలు ఆయన వద్దకు రాగలరు. కొద్ది సేపటికే యేసు, నికోదేములు కలిసి కూర్చొన్నారు. 'రబ్బీ (అనగా బోధకుడా అని అర్థము), నీవు కూడ ఒక బోధకుడవు. నీవు దేవుని నుండి పంపబడ్డావు. నీవు చేసిన అద్భుతాల వలన అది మేము చూడగలము' అని నికోదేము చెబుతున్నాడు.

యేసు నికోదేము వైపు చూశాడు. నికోదేముకు అవసరమైనది ఏమిటో, ఏది లేకుండా అతడు జీవించలేడో ఆయనకు తెలుసు. కాని ప్రజలందరికి ఏమి అవసరమో, ఏది లేకుండా జీవించలేరో ఆయనకు కూడ తెలుసు. కాబట్టి 'ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను' అని ఆయన చెప్పాడు.

వినండి, 'నిశ్చయముగా' అని ప్రభువు చెబుతున్నాడు. 'నేను చెబుతున్నది నిజముగా నత్యము. దానిని మరచిపోకండి!' అని ఆయన మాటల భావము. అవును, నికోదేము దానిని అర్థము చేసుకొన్నాడు.

కాని దేవుని రాజ్యాన్ని చూడటాన్ని గురించి కూడ యేసు ఒకటి చెప్పాడు. దాని అర్థమేమిటి? నీవు మరణించినప్పుడు పరలోకానికి వెళ్ళడము సాధ్యమని దాని అర్థము. అయితే ప్రభువు నీ హృదయానికి రాజుగా ఉండాలని కూడ దాని అర్థము. అప్పుడు మాత్రమే నీవు ఆయన రాజ్యానికి చెందినవానిగా ఉంటావు. మరో మార్గము లేదు.

ఏ ప్రజలు నిజముగా దీవించబడ్డారు? 'క్రొత్తగా జన్మించే ప్రజలు' అని యేసు చెబుతున్నాడు. వీటిలో ఏది కూడ నికోదేముకు అర్థము కాలేదు. 'క్రొత్తగా జన్మించడము: అది అసాధ్యము. కాదా?' అని అతడు చెబుతున్నాడు. నీ తల్లి గర్భంలో శిశువు వలె మరల ఎలా జన్మించగలవు? లేదు, అతడు దానిని అర్థము చేసుకోలేదు.

'నికోదేము, నీకు ఇది అర్థము కాలేదా? నీవు బైబిలు నుండి ఇతరులకు బోధించే బోధకునివి కావా?' అని యేసు అడిగాడు. నికోదేము తిరిగి ఏమి చెప్పలేదు.

అప్పుడు తిరిగి జన్మించడము అంటే ఏమిటో ప్రభువు అతనికి చెప్పాడు.

నీవు పరిశుద్ధాత్మ ద్వారా మాత్రమే తిరిగి జన్మించగలవు. ఏలయనగా ఆయన కూడ దేవుడే. పాపము వలన, నీ పాప హృదయము వలన విచారముతో నీవు ప్రభువును కోల్పోతున్నావు గనుక నివు దు:ఖపడేలా పరిశుద్ధాత్ముడు మాత్రమే చేయగలడు. ఆయన మాత్రమే నిన్ను ప్రభువును ప్రేమించేలా, వెదికేలా చేయగలడు. అప్పుడు తనకు లోబడి సేవించాలనే ఆశను కూడ ఆయన నీ హృదయములో ఉంచుతాడు.

ఇవన్ని విషయాలు మన దుష్ట హృదయాలలో నివసించవు. అందుకే అది తరచు 'నూతన హృదయాన్ని పొందుకోవడముగా' పిలువబడుచున్నది. అది నీవు మరో వ్యక్తిగా మారినట్లుగా, నీవు తిరిగి జన్మించినట్లుగా, నూతన వ్యక్తి జన్మించినట్లుగా ఉంటుంది! అందుకే అది 'కొత్త జన్మగా' పిలువబడుచున్నది.

ప్రభువు చెబుతున్నాడు, 'అవును, నికోదేము, పరిశుద్ధాత్ముడు గాలి వలె బలవంతుడు. ఎవరూ గాలిని ఆపలేరు. అలాగే నీవు పరిశుద్ధాత్మను కూడ ఆపలేవు. ఒకవేళ ఎవరైనా తిరిగి జన్మించాలని ఆయన ఆశపడితే ఆ వ్యక్తి మొదట ఖచ్చితంగా అది జరుగాలని కోరుకోకపోయినా కూడ అది జరుగును!'

అవును, ఇప్పుడు నికోదేము అర్థము చేసుకోవడం మొదలుపెట్టాడు. అతడు మరల ఇంటికి తిరిగి వెళ్ళుచున్నాడు. పరిశుద్ధాత్ముడు నికోదేము హృదయములోకి వచ్చాడు. అతడు కూడ తిరిగి జన్మించాడు. అప్పుడు అతడు దానిని మరింత శ్రేష్ఠంగా కూడ అర్థము చేసుకొన్నాడు. అతడు దానిని తన హృదయములో కూడ అనుభవించాడు!

తరువాత అతడు యేసు ప్రభువును సమాధి చేయడానికి సహాయము చేశాడు. అంత అత్యధికముగా అతడు ప్రభువును ప్రేమించే స్థాయికి వచ్చాడు. ఆయన చనిపోయినప్పుడు కూడ ఆయనకు సేవ చేయాలని అతడు ఆశపడ్డాడు. అవును, నికోదేము నిజముగా తిరిగి జన్మించిన వ్యక్తి!

తిరిగి జన్మించవలసిన అవసరత మనకు కూడ ఉన్నది. పరిశుద్ధాత్ముడు ఇంకా కార్యము చేయుచున్నాడు! కాబట్టి 'ప్రభువా, నా పాప హృదయము నిజముగా మారాలని కోరుకోకపోయినా కూడ నీ పరిశుద్ధాత్మను నా హృదయములోకి కూడ పంపండి. ప్రభువా, నీవు ఎలాగైనా అది చేస్తావు' అని మనము అనుదినము ప్రార్థించవలెను.



5. యేసు మరియు సమరయ స్త్రీ

అప్పటికే యేసు ప్రభువు తన శిష్యులతో కలిసి గంటల పాటు ప్రయాణము చేయుచున్నాడు. చివరికి వారు సమరయులు నివసించే సమరయ దేశానికి వచ్చారు. యూదులు ఎన్నడూ ఆ దేశము గుండా ప్రయాణించరు. వారు చుట్టు తిరిగి పోవడానికే ఇష్టపడుతారు. యూదులు, సమరయులు శత్రువులు. వారు ఒకరితో మరొకరు ఎలాంటి సంబంధమును కలిగియుండరు.

కాని చూడండి, యేసు ప్రభువు సమరయ గుండా వెళ్ళుచున్నాడు. ఆయన ఎందుకు అలా చేయుచున్నాడు? వినండి, అప్పుడు ఆయన ఎందుకు అలా చేయుచున్నాడో మీరు అర్థము చేసుకొనెదరు.

కొంత సేపటి తరువాత వారు ఒక నీళ్ళ భావి వద్దకు వచ్చారు. అక్కడ విశ్రాంతి తీసుకోవడానికి ప్రభువు కూర్చొన్నాడు. ఆయన అలసిపోయాడు. ఆహారాన్ని కొనడానికి శిష్యులు దగ్గరలోని సుఖారను ఊరికి వెళ్ళారు.

కొంత సేపయిన తరువాత ఒక స్త్రీ భావి వద్దకు వచ్చుచున్నది. ఆమె సుఖారను ఊరికి చెందిన సమరయ స్త్రీ. ఆమె భుజము మీద కుండ ఉన్నది. ఆమె దానిని నీళ్ళతో నింపుకోవడానికి అక్కడికి వచ్చింది.

ప్రభువు భావి వద్ద కూర్చోవడాన్ని ఆమె చూచింది. కాని ఆమె ఆయనతో ఏమి మాట్లాడదు. ఆమె ఆయన వైపు కూడ చూడదు. ఆయన యూదుడని ఆమె అప్పటికే గమనించింది గనుక ఆయన ఒక శత్రువు అని ఆమె భావించుచున్నది.


యేసు ప్రభువు ఏమి చేయును? ఆయన ఆమెతో మాట్లాడటం ఆరంభించాడు. త్రాగడానికి కొన్ని నీళ్లను ఇమ్మని ఆయన అడిగాడు.

ఆ స్త్రీ ఆశ్చర్యపోయింది. 'నీవు ఒక యూదుడవు. కాదా? నేను సమరయ స్త్రీని. నీవు నన్ను ఎందుకు నీళ్ళను అడుగుచున్నావు?' అని ఆమె ఆయనతో చెప్పింది. లేదు, యూదునిగా ఎలా అడిగాడని ఆమె నిజానికి అర్థము చేసుకోలేదు.

అప్పుడు యేసు ఆమెతో చెప్పాడు, 'దేవుడు ఏమి ఇవ్వగలడో నీకు తెలియదు. నేను ఎవరినో నీకు తెలియదు. ఒకవేళ నీకు తెలిస్తే నీళ్ళు ఇమ్మని నీవు నన్ను అడుగుతావు. అప్పుడు నేను నీకు జీవ జలమును ఇత్తును.'

సమరయ స్త్రీకి అర్థము కాలేదు. 'నీ వద్ద చేదుకోవడానికి ఏది లేదు. భావి చాలా లోతుగా ఉన్నది. ఎక్కడ ఈ జీవ జలము దొరుకును' అని ఆమె అడిగింది.

'ఈ భావిలోని నీళ్లు త్రాగువాడు మరల దప్పిగొనును. కాని నేనిచ్చు నీళ్ళు త్రాగు వాడెప్పుడు దప్పిగొనడు. ఏలయనగా వాడు నిత్య జీవమును పొందుకొనును' అని ప్రభువు ఆమెతో చెప్పాడు.



'ప్రభువా, నాకు ఆ నీళ్ళు ఇవ్వండి. నేను నీళ్ళను చేదుకోవడానికి ఈ భావి వద్దకు రానక్కర లేదు' అని ఆ స్త్రీ చెప్పింది.

కాని అయితే 'నీవు వెళ్ళి నీ భర్తను తీసుకొని రా' అని యేసు ఆమెతో చెప్పాడు.

ఆ స్త్రీ విభ్రాంతి చెందింది. 'నాకు భర్త లేడు' అని ఆమె చెప్పింది.

'అది నిజమే. నీకు ఐదుగురు భర్తలు ఉండేవారు. ఇప్పుడు నీకు పెండ్లి అయినట్లుగా ఒక మనుష్యునితో జీవించుచున్నావు. కాని నీకు పెండ్లి కాలేదు' అని యేసు చెప్పాడు.

'ఓ, ఈ మనుష్యునికి నా గురించి సమస్తము తెలుసు. నేను ఎల్లప్పుడు ఎలాంటి పాప జీవితాన్ని జీవించానో అతనికి తెలుసు. నేను ఎల్లప్పుడు చేసినది గొప్ప పాపమే' అని స్త్రీ ఆలోచిస్తుంది. అవును, ఇప్పుడు ఆమె దానిని చూచుచున్నది. పాపిష్టి జీవితం ఎల్లప్పుడు సంతోషమైన జీవితమని ఆమె భావించేది. కాదు, పాపము నిజానికి నిన్ను చాలా అసంతోషం గలవానిగా చేయును. ఇప్పుడు అది ఆమె అనుభవిస్తుంది. ఆమె ఎంతగా అసంతోషముగా ఉన్నది! అది ఆమె స్వంత తప్పిదమే.

ప్రభువా, నీవు ప్రవక్తవని నేను నమ్ముచున్నాను. నేను దేవున్ని ఎక్కడ ఆరాధించాలో నీవు నాకు చెప్పగలవా? మేము ఎల్లప్పుడు ఇక్కడ కొండ మీద ప్రార్థించుచున్నాము. కాని యెరూషలేము ఆరాధన స్థలమని యూదులు చెబుతున్నారు' అని ఆమె చెప్పింది.

'అమ్మా, మనము ఎక్కడ ప్రార్థించుచున్నామన్నది విషయము కాదు. మన హృదయముతో ప్రార్థించవలెను. మన ప్రార్థన నిజమైన ప్రార్థనయై యుండవలెను. అది అత్యంత ప్రాముఖ్యమైన విషయము' అని యేసు చెప్పాడు.

'మెస్సయ, అనగా క్రీస్తు వస్తాడని నాకు తెలుసు. ఆయన దేవుని గురించి మాకు ప్రతి ఒక్కటి చెప్పును' అని అకస్మాత్తుగా స్త్రీ చెప్పింది. అవును, ఇప్పుడు ఆమె దానిని తెలుసుకొంది: మెస్సయ మాత్రమే తనను రక్షించగలడు. తన భయంకరమైన పాప జీవితము నుండి ఆయన మాత్రమే తనను స్వతంత్రురాలిగా చేయును. ఆయన మాత్రమే ఆమెను నిజమైన సంతోషము గలదానిగా చేయును.

'నీతో మాటలాడుచున్న నేను ఆయననే' అని అప్పుడు యేసు ఆమెతో చెప్పాడు.

ఓ, ఇక్కడ రక్షకుడు ఆమెతో కూర్చొని యున్నాడు! ఆయన ఇదివరకే వచ్చియున్నాడు. ఆమె కొరకు ఆయన సమరయ రావాలని ఆశించాడు. ఏలయనగా ఆమె ఎంతో చెడ్డదైన పాపి. ఆమెను పాపముల నుండి విడిపించడానికి, ఆమెను సంతోషము గలదానిగా చేయడానికి, ఆమెను రక్షించడానికి ఆయన వచ్చియున్నాడు. ఆమె దానిని పూర్ణ హృదయముతో నమ్ముచున్నది. అది ఎంత అద్భుతమైన విషయము!

ఒకవేళ నీకు ఇంకా నిజమైన సంతోషము లేకపోతే ఇప్పుడు నిజమైన సంతోషము అంటే ఏమిటో, నీవు దానిని ఎక్కడ పొందగలవో గ్రహించగలవు. మనము ప్రతిదినము భయభక్తులతో దానిని అడుగడానికి యేసు ప్రభువును సమీపించవలెను.

శిష్యులు తిరిగి వచ్చుచున్నారు కాని ఇప్పుడు వారు ఏమి చూచుచున్నారు? యేసు ప్రభువు సమరయకు చెందిన స్త్రీతో మాట్లాడుచున్నాడు! అది నిజముగా అనుమతించబడలేదు. కాదా? కాని వారు ఏమియు చెప్పలేదు.

ఆ స్త్రీ త్వరగా సుఖారను ఊరికి నడుచుకొంటూ వెళ్ళింది. సుఖారులో జీవించుచున్న ఇతరులందరికి ఆమె ప్రతి ఒక్కటి చెప్పాలనుకొన్నది. ఆమె తనతో కుండను తీసుకోవడం పూర్తిగా మరచిపోయింది. దానికి కారణము ఆమె హృదయములోకి జీవ జలము వచ్చింది గనుక! దాని గురించి ఆమె ఎంతగానో సంతోషించుచున్నది!

కొంత సేపయిన తరువాత ఆ పట్టణము నుండి అనేక మంది ప్రజలు భావి వద్దకు వచ్చారు. వారు యేసు వద్దకు వచ్చినప్పుడు కొన్ని దినముల పాటు సుఖారులో ఉండాలని ఆయనను కోరారు. యేసు ప్రభువు అలాగే చేశాడు. ఆయన రెండు దినముల పాటు అక్కడ ఉన్నాడు. ఈ రెండు దినములలో సమరయ స్త్రీ వలె అనేక మంది ప్రజలు రక్షించబడ్డారు.

ఎందుకు యేసు సమరయ గుండా వెళ్ళవలసి వచ్చిందో ఇప్పుడు మనము అర్థము చేసుకొనుచున్నాము!

6. యేసు ప్రధాని కుమారున్ని స్వస్థపరచుట

యేసు ప్రభువు, మరియు ఆయన శిష్యులు మరల కానాకు తిరిగి వచ్చారు. ఇక్కడే ఆయన కొద్ది కాలము క్రితమే నీళ్ళను ప్రశస్తమైన ద్రాక్షారసముగా మార్చిన మొదటి అద్భుతాన్ని చేశాడు.

అక్కడ నుండి ఎవరో వచ్చుచున్నారు. అతడు యేసు ప్రభువు వద్దకు వెళ్ళుచున్నాడు. అతడు హేరోదు రాజ భవనములో ఎల్లప్పుడు ఉండే ప్రముఖ మనుష్యుడు. అందుకే అతడు ప్రధానిగా లేక రాజ ఆస్థానికుగా పిలువబడుచున్నాడు. ఈ ప్రధాని కపెర్నహూము పట్టణము నుండి వచ్చాడు. యేసు వద్దకు రావడానికి అతడు సుదీర్ఘ ప్రయాణము చేశాడు. అతడు ఐదు గంటల పాటు నడిచాడు. అతడు ఎంతో విచారముగా కనబడుచున్నాడు. ఏదైనా తీవ్రమైన సమస్య యుండవచ్చును. అవును, అది నిజమే. అతని కుమారుడు చాలా అనారోగ్యముగా ఉన్నాడు. అతడు ఏమాత్రము కోలుకోలేకపోవుచున్నాడు. అతడు చనిపోవుచున్నాడు. ఎంతటి దు:ఖము! అవును, నీవు చిన్నతనములో కూడ మరణించగలవు.

యేసు కానాలో ఉన్నాడని ప్రధాని విన్నాడు. యేసు చేసిన అద్భుతాలను గురించి కూడ అతడు విన్నాడు. 'ఒకవేళ యేసు ప్రభువు ఇక్కడ ఉండి యుంటే, నిశ్చయముగా ఆయన నా కుమారున్ని బాగు చేయును. అయితే నేను యేసు ప్రభువు వద్దకు కూడ వెళ్ళి నాతో కపెర్నహూముకు రమ్మని ఆయనను అడుగగలను. అవును, నేను వెళ్ళి ఆయనను అడుగుతాను' అని ప్రధాని భావించాడు. అప్పుడు దు:ఖిస్తున్న తండ్రి సుదీర్ఘ ప్రయాణము చేశాడు.

మంచిది, అతడు యేసును కనుగొన్నాడు. వినండి, తన కుమారున్ని బాగు చేయడానికి ప్రభువును తనతో పాటు రమ్మని అతడు అడుగుచున్నాడు. లేకుంటే అతడు నిశ్చయముగా మరణించును.

అతని తండ్రి సకల అవసరతలో యేసు ప్రభువు వైపు మళ్ళాడు. అతడు సకల దు:ఖాన్ని గురించి ఆయనకు కూడ చెప్పాడు. మనము కూడ అదే చేయవచ్చును. యేసు ప్రభువు భూమి మీద లేడు. ఇప్పుడు ఆయన పరలోకములో ఉన్నాడు కాని ఆయన ఇంకా మనకు సహాయము చేయును. అందుకే మనము ప్రధాని వలె ప్రతి ఒక్కటి తనను అడుగవలెనని ఆయన కోరుచున్నాడు.

'నేను అద్భుతము చేసినప్పుడు మాత్రమే నీవు నన్ను నమ్ముతావు' అని యేసు ప్రభువు ప్రధానితో చెప్పాడు. ఆయన అక్కడ నిలబడియున్న ప్రజలతో కూడ చెప్పాడు. అవును, అద్భుతాలను చూడాలని ప్రజలు ఆశపడుచున్నారు. లేకుంటే యేసు మెస్సయ్య అని, దేవుని కుమారుడని వారు నమ్మడము లేదు. ఇప్పుడు యేసు ఒక అద్భుతాన్ని చేయాలని కోరుకోవడము లేదా లేక ఆయన ఈసారి సహాయము చేయడా? ఇప్పుడు ప్రధాని ఏమి చేయవలెను? ఆయన బయటకు వెళుతాడా? లేదు, అతడు అడుగుచూనే ఉన్నాడు. 'ప్రభువా, నా కుమారుడు చనిపోక ముందే, చాలా ఆలస్యము కాకముందే నాతో దయచేసి రండి' అని అతడు బ్రతిమాలుచున్నాడు.

అవును, ప్రభువు మనకు సహాయము చేయడం లేదన్నట్లుగా మనకు అనిపించినా కూడ మనము అడుగుచూనే ఉండాలని ఆయన కోరుచున్నాడు.

తండ్రి ఏమి ఆలోచిస్తున్నాడో మీకు తెలుసా? ఒకవేళ ప్రభువు తనతో వచ్చి రోగియైన కుమారుని పక్కనే నిలబడినప్పుడు మాత్రమే ఆయన తన కుమారున్ని స్వస్థపరచగలడని అతడు భావించుచున్నాడు. అవును, ఆ విధముగానే వైధ్యుడు ఎల్లప్పుడు చేయును. ఎవరైనా బాగా అనారోగ్యంతో ఉంటే వైద్యుడు రోగి వద్దకు వెళుతాడు. కాని యేసు అలా చేయనక్కర లేదు. ఏలయనగా ఆయన సర్వశక్తిమంతుడైన దేవుని కుమారుడు.

యేసు ప్రభువు అతనితో పాటు వెళ్ళడు. కాని అయినా ఆయన సహాయము చేస్తాడు. తండ్రితో ఆయన ఏమి చెప్పాడో వినండి. 'నీవు ఇంటికి వెళ్ళుము. నీ కుమారుడు స్వస్థపడ్డాడు.'


ప్రధాని యేసును నమ్మాడు. అది అతనికి అర్థము కాకపోయినప్పటికి ప్రభువు చెప్పేది నిజమని నమ్మే దృఢమైన విశ్వాసము అతని హృదయములో ఇంకా ఉన్నది. అతడు మొదట భావించిన విధముగా

యేసు అతనితో రానక్కరలేదు. అతని కుమారుడు కోలుకొన్నాడు.

నిజమైన విశ్వాసము అతని హృదయములోకి వచ్చిందని మీరు గమనించుచున్నారా? ప్రభువు దానిని అతనికి ఇచ్చియున్నాడు. అందుకే అతడు ప్రభువును తన గొప్ప అవసరతలో నమ్మగలుగుతున్నాడు. అందుకే అతడు ప్రభువు చెప్పిన దానిని చేయుచున్నాడు.

అయినను సత్యముతో ప్రభువును నమ్మి లోబడటానికి మనకు నిజమైన విశ్వాసము అవసరము. మనము దీని కొరకు ప్రభువును అడుగవచ్చును. ప్రధాని ఇంటికి వెళ్ళుచున్నాడు. చూడండి, అతనిని కలుసుకోవడానికి సేవకులు వచ్చుచున్నారు. 'నీ కుమారుడు పూర్తిగా స్వస్థపడ్డాడు' అని వారు గట్టిగా చెప్పారు. 'అది ఎప్పుడు ఖచ్చితముగా సంభవించింది?' అని ప్రధాని వారిని అడిగాడు.

'నిన్న ఒంటి గంటకు' అని వారు అతనికి చెప్పారు. 'అనుకోకుండా జ్వరము అతన్ని విడిచిపెట్టింది. అనుకోకుండా అతడు పూర్తిగా కోలుకొన్నాడు.' ఇప్పుడు ప్రభువునందున్న అతని విశ్వాసము మరింతగా బలపడినది. యేసు ప్రభువు పట్ల అతని హృదయములో ఎంత అత్యధికమైన ప్రేమ, మరియు గౌరము కలదు! అవును, అక్కడ అతడు కుమారున్ని చూచుచున్నాడు. అతడు పూర్తిగా కోలుకొన్నాడు! తండ్రికి, ఇతరులకు ఎంతగా సంతోషమేసింది. తండ్రి వారికి ప్రతి ఒక్కటి చెప్పాడు. మరి ప్రత్యేకముగా యేసు ప్రభువును గురించి, తన హృదయములో పొందుకొన్న విశ్వాసాన్ని గురించి వారికి చెప్పాడు. ఆ విశ్వాసము ద్వారా అతడు ప్రభువును నమ్మగలుగుచున్నాడు. తన విశ్వాసాన్ని గురించి అతడు వారికి చెప్పినప్పుడు మరిన్ని ఎక్కువ అద్భుతాలు జరుగును. ఏలయనగా ఇతరులు కూడ అదే విశ్వాసాన్ని తమ హృదయాలలో పొందుకొన్నారు. ఆ విశ్వాసముతో మాత్రమే నీవు నిజమైన ధనవంతునిగా, సంతోషము గలవానిగా ఉండగలవు.



7. సుంకరియైన లేవిని యేసు ప్రభువు పిలుచుట

రోమీయులు యూదులను పాలించుచున్నారు. అందుకే యూదులు రోమీయులకు పన్ను చెల్లించవలసి యున్నది. వారు సుంకరికి ధనమును ఇవ్వవలసి యుంది. అప్పుడు సుంకరి రోమీయులు ధనాన్ని పొందుకొనేలా చూసుకొంటారు. సుంకరి రోమీయుల కొరకు పని చేయుచున్నాడు. అతడు వారికి సేవకుడు. అందుకే యూదులు సుంకరులను అసహ్యించుకొంటారు. తరచు సుంకరులు నిజాయితీపరులైన మనుష్యులు కాదు. ప్రజలు ఎక్కువ చెల్లించేలా చేస్తారు. వారు అదనపు ధనాన్ని తమ మట్టుకే ఉంచుకొంటారు. అది నిజముగా దొంగతనమే. సుంకరులతో యూదులు ఎలాంటి సంబంధాన్ని కలిగియుండరు. వారిని ద్వేషిస్తారు.

చూడండి, అక్కడ సుంకపు మెట్టు వద్ద సుంకరియైన లేవీయుడు కూర్చొని యున్నాడు. సుంకపు మెట్టు అనేది ప్రజలు ధనాన్ని కట్టే సుంకరి కార్యాలయము. ప్రజలు నిరంతరము సుంకపు మెట్టును దాటి పోవుచుంటారు కాని ఎవరూ లేవిని పలకరించరు. ఎవరూ అతని పట్ల దయగా వ్యవహరించరు.

మరి లేవి? తనను ప్రతి ఒక్కరూ ద్వేషించుచున్నారని లేవీకి తెలుసు. కాని దానిని ధనము భర్తి చేస్తుందని అతడు భావించుచున్నాడు. అతడు దినదినము మరింత ధనవంతుడైతున్నాడు. అవును, లేవీ ధనమును ప్రేమించుచున్నాడు. అతడు తన సమస్త ధనము విషయములో నిజముగా సంతోషించుచున్నాడు.

ఒకవేళ మన వద్ద చాలా డబ్బు ఉంటే నిజముగా సంతోషిస్తామా? లేదు, మరణించినప్పుడు మన ధనము మనకు ఏమి చేయదు. ఒకవేళ మనము భూమి మీద అత్యంత ధనవంతునిగా ఉన్నా, ఒకవేళ మనము రక్షించబడకుండా మరణిస్తే మనమ బీదలముగా, అసంతోషస్థులముగా ఉంటాము.

లేవితో సంబంధాన్ని కలిగియుండేవారు ఎవరైనా లేరా? ఎవరూ లేరా? అయితే లేవీ సుంకపు మెట్టు వద్ద నిలబడియున్న వ్యక్తి ఎవరు? ఎవరు లేవీ వైపు చూచుచున్నారు? అతడు ప్రభువైన యేసు. కాని సుంకపు మెట్టు వద్ద కూర్చొన్న వ్యక్తి ఎవరో యేసుకు తెలియదా? ఆయనకు నిశ్చయముగా తెలుసు. సుంకపు మెట్టు వద్దకు రాక ముందు చాలా కాలము క్రితమే లేవి పాపియైన సుంకరి అని ఆయనకు తెలుసు. కాని ప్రభువు లేవిని ప్రేమించుచున్నాడు. ఆయన భూమి మీదకు రాక ముందే అతనిని ఇదివరకే ప్రేమించాడు. అందుకే ఆయన అతన్ని చూడటానికి వచ్చాడు. అతన్ని విడిపించి, రక్షించడానికి ఆయన వచ్చియున్నాడు. ఏలయనగా లేవి తన సకల ధనముతో బీదవానిగా, అసంతోషస్థునిగా ఉన్నాడు.

యేసు లేవి వైపు చూచుచున్నాడు. యేసు ప్రభువు కండ్లలో లేవి ఏమి చూచుచున్నాడు? ద్వేషము కాదు గాని ప్రేమను చూచుచున్నాడు! అది ఎలా సాధ్యము? అతనిని నిజముగా ప్రేమించేవారు ఎవరైనా ఉన్నారా? లేదు, అతడు దీనిని అర్థము చేసుకోలేకపోవుచున్నాడు.


వినండి! యేసు ప్రభువు లేవికి రెండు మాటలను చెబుతున్నాడు: 'నన్ను వెంబడించుము!" ఆయన మరేది చెప్పడము లేదు కాని అది చాలును. అనుకోకుండా సకల ధనము ఉన్నా కూడ తాను ఎంత అసంతోషముగా ఉన్నాడో లేవి గుర్తించాడు. అతడు భయంకరమైన పాపి, నశించుచున్న మనుష్యుడు. అది అతని స్వంత తప్పిదము. కాని ఇప్పుడు అతన్ని నిజమైన సంతోషము గలవానిగా చేసి రక్షించగల సమర్థుడు మరొకరు ఉన్నారు. అతడు దానిని ఆయన కండ్లల్లో చూడగలడు. అవును, అతడు సరిగానే వినియున్నాడు. 'నన్ను వెంబడించుము!' అని పాపియైన సుంకరికి యేసు చెప్పాడు. అది ఎంతటి అద్భుతము! అదే సమయములో ఒక బలమైన హస్తము లేవిని పట్టుకొన్నట్లుగా ఉంది. ఇది అతన్ని ఆకర్షించే శక్తివంతమైన యేసు ప్రేమ. ఇప్పుడు లేవి ఏమాత్రము అక్కడే కూర్చొనలేదు. అతని హృదయములోని సకల దుష్టత్వాలన్నిటి కంటే యేసు ప్రేమ మరింత శక్తివంతమైనది. అతడు ఇష్టపూర్వకముగానే లేస్తాడు. అతడు ప్రతి ఒక్కటి విడిచిపెట్టాడు. అతని ధనము పనికిరానిదిగా మారెను. అతడు యేసును వెంబడించవచ్చును. అతడు సకల హృదయముతో కోరుకొనేది ఇదే. పాపము యొక్క శక్తి నుండి అతన్ని విడిపించిన యేసు ప్రభువు అతనికి

రక్షకుడై యున్నాడు. ఇప్పుడు తాను సేవించాలని ఆశపడుచున్న యేసు తన యజమానియైనాడు. ఏలయనగా అతడు ఆయనను పూర్ణ హృదయముతో ప్రేమించుచున్నాడు. అవును, లేవి యేసు శిష్యునిగా మారాడు.

తరచు అతడు మత్తయిగా పిలువబడ్డాడు. తరువాత అతడు మత్తయి సువార్తను వ్రాశాడు.

యేసు ప్రభువు ఈ భూమి మీద ఏమాత్రము లేడు గనుక మనము ఆయనను వెంబడించలేము. అయినను ఆయను ప్రేమించి, సేవించి, లోబడే ప్రజలు ఆయనను వెంబడించుచున్నారు గనుక అది సాధ్యమే.

ప్రతి ఒక్కరూ తనను వెంబడించాలని ప్రభువు చెబుతున్నాడు కాని నిజానికి అలా చేయడానికి ఎవరికి ఇష్టము లేదు. అది ఎంతటి భయానకము! కాని లేవికి ప్రభువు ఏమి చేశాడో ఆయన ఈనాడు ఇంకా చేయుచున్నాడు. తనను వెంబడించడానికి ఇష్టపడేవారిగా ఆయన మనలను చేయగలడు. ఆయన అంతగా శక్తిమంతుడు. అప్పుడే మనము లేవి వలె నిజమైన సంతోషము గలవారిగా, ధనవంతులముగా ఉండెదము.




8. బేతెస్డ వద్ద యేసు

యేసు ప్రభువు యెరూషలేములో ఉన్నాడు. ఏలయనగా త్వరలోనే మరల పస్కా పండుగ వచ్చుచున్నది.

యెరూషలేములో ఆస్పత్రి వలె ఉన్న ఒక కట్టడము కలదు. అది బేతెస్డగా పిలువబడింది. అది వైద్యులు, నర్సులు ఉండే మనలాంటి ఆస్పత్రి కాదు. మీరు లోనికి ప్రవేశించినప్పుడు అక్కడ చుట్టూ ఐదు గదులతో కూడిన ఒక పెద్ద సరుస్సును మొదట చూచెదరు. మీరు ఆ గదుల నుండి నీళ్ళలోకి తేలికగా వెళ్ళగలరు. ఈ గదులలో చాపల మీద కూర్చొన్న రోగులు ఉన్నారు. ఒకరు కుంటివాడు, మరొకడు గుడ్డివాడు. అయిన మరొకడు చేతులను కదపలేడు. అక్కడ వేర్వేరు సమస్యలతో పడియున్న అనేక మంది రోగులు వేచియున్నారు. వారు దేని కొరకు వేచియున్నారు? అనుకోకుండా సరస్సులోని నీళ్ళు కదులుతాయి. అప్పుడు నీళ్ళ ఉపరితలం మీద చిన్న తరంగాలు కనబడుతాయి. అది ఎందుకు అలా జరుగుతుంది? అలా చేయడానికి పరలోకము నుండి దేవుని చేత దూత పంపబడ్డాడు. నీవు దూతను చూడలేవు. అతడు ఎప్పుడు వచ్చునో కూడ నీకు తెలియదు. కాని అది జరిగినప్పుడు రోగులందరూ వీలైనంత త్వరగా నీళ్ళ వద్దకు వెళ్ళడానికి ప్రయత్నించెదరు. ఒకవేళ నీవు నీళ్ళలో మొదటి వ్యక్తిగా ఉంటే నీవు స్వస్థపరచబడుతావు. మిగతావారు మరో సమయము కొరకు వేచియుండవలసి యుంటుంది.

కొంత మంది ప్రజలు ఇక్కడ సుదీర్ఘ కాలము నుండి ఉంటున్నారు. వారు మొదటివారిగా ఉండాలని ఎంతో తరచు ప్రయత్నించారు కాని వారు విజయాన్ని సాధించలేకపోయారు. అక్కడ 38 ఏండ్ల పాటు ఒక వ్యక్తి ఉన్నాడు. అతడు చాలా జబ్బున పడియున్నాడు. అతడు పక్షవాయువు రోగి కావచ్చు కాని పూర్తిగా కాదు. ఏలయనగా అతడు నీళ్ల వద్దకు వెళ్ళగలుగుచున్నాడు. అయితే అతడు చాలా త్వరగా కదలలేకపోవుచున్నాడు. ఎంతటి విచారము!

యేసు ప్రభువు ఆస్పత్రిలోకి వెళ్ళుచున్నాడు. ఆ మనుష్యుడు ఉన్న గదికి ఆయన వెళ్ళుచున్నాడు. ఆయన అతని ప్రక్కనే నిలబడియున్నాడు. చాలా కాలము నుండి ఆ మనుష్యుడు అక్కడ పడియున్నాడని ప్రభువుకు తెలుసు. ఏలయనగా ఆయన సమస్తమును-ఎరిగిన దేవుని కుమారుడు. ఆయన అతని వైపు జాలిగా చూసి చూసి 'నీవు స్వస్థపడాలని కోరుచున్నావా?' అని అడిగాడు.




రోగియైన మనుష్యుడు యేసు వైపు చూచుచున్నాడు. కాని ఎవరు తనను అడుగుచున్నారో అతనికి తెలియదు. అయినా, ఆయన తన మీద జాలి గల వ్యక్తి. ఆయన తన గురించి ఆలోచించే వ్యక్తి. ఒకవేళ తాను స్వస్థపడాలనుకొంటున్నాడా అని అపరిచయస్థుడు అడుగుచున్నాడు. అతడు దాని గురించి ఏమాత్రము ఆలోచించడు. ఏలయనగా అతడు అప్పటికే 38 ఏండ్ల పాటు అక్కడ పడియున్నాడు. ఏ విధముగానైనా అతడు మొదటివానిగా ఎన్నడూ ఉండలేకపోవుచున్నాడు. నీళ్ళ వద్దకు త్వరగా వెళ్ళడానికి అతనికి సహాయము చేసేవారు ఎవరూ లేరు.

అయినా దాని గురించి అతడు ఆలోచించాలని యేసు కోరుచున్నాడు. ఎవరూ అతనికి సహాయము చేయడము లేదనేది నిజమే. కాని అతనికి సహాయము చేయాలని ఆశించే వ్యక్తి, అతనికి సహాయపడటానికి సమర్థుడైన వ్యక్తి ఇప్పుడు ఇక్కడ ఉన్నాడు.

అప్పుడు తానింకా ఎందుకు స్వస్థపడలేదో మనుష్యుడు వివరించుచున్నాడు. నీళ్ళు కదలడం ఆరంభించినప్పుడు తనను నీళ్ళ వద్దకు తేవడానికి ఇష్టపడేవారు ఎవరూ లేరని అతడు చెబుతున్నాడు. అది ఎంతటి విచారము! అసంతోషముగల ఈ మనుష్యుడు ప్రతి ఒక్కరి చేత విస్మరించబడ్డాడు. అతడు ఒంటరిగా ఉన్నాడు.

ఈనాడు అది ఇంకా జరుగుచున్నది. చాలా ఒంటరిగా ఉన్న అనేక మంది రోగులు ఉన్నారు. తమను గురించి ఇతరులు ఆలోచించినప్పుడు వారు దానిని ఇష్టపడుతారు. మనము ఇలాంటి ప్రజలను మరచిపోకూడదు. వారికి ఇదివరకే తగినంత దు:ఖం ఉన్నది.

అప్పుడు 'నిలబడుము, లేచి నీ పరుపును ఎత్తుకొని నడువుము' అని ప్రభువు అతనితో చెప్పాడు.



చూడండి, అద్భుతము జరుగుచున్నది! ఆ మనుష్యుడు నిలబడుచున్నాడు! అతడు చాపను చుట్టుతున్నాడు. అతడు పూర్తిగా స్వస్థపడ్డాడు. అతడు ఆస్పత్రి నుండి బయటకు నడుచుకొంటూ వచ్చుచున్నాడు. యేసు ప్రభువు ఎంతగా శక్తివంతుడు! అసంతోముగల ఈ మనుష్యుని పట్ల ఆయన ఎంత కరుణామయునిగా ఉన్నాడు.

బేతస్డ అనగా దాని అర్థము ఏమిటో మీకు తెలుసా? 'కరుణా మందిరము' అని అర్థము. ఇప్పుడు యేసు ప్రభువు అక్కడ ఉన్నాడు గనుక అది నిజమే.

స్వస్థతనొందిన మనుష్యుడు మందిరములో నడువడాన్ని మనము చూడగలము. నిశ్చయముగా తనను స్వస్థపరిచినందుకు అతడు ప్రభువుకు వందనాలు చెల్లించబోవుచున్నాడు.

అనుకోకుండా అతడు మందిరములో మరల యేసు ప్రభువును చూచుచున్నాడు. అవును, అతనిని మరల కనుగొనడానికి ప్రభువు వచ్చి యున్నాడు. యేసు అతని వద్దకు వెళ్ళి 'నీవు బాగు చేయబడ్డావు. కాని మరల పాపము చేయకుము. లేకుంటే మరి యెక్కువ కీడు నీకు కలుగును' అని ఆయన చెప్పాడు.

పాపము నిజముగా ఎంత దారుణమైనదో ప్రభువు అతనికి చెప్పాడు. ప్రభువు మనకు కూడ అలాగే చెబుతున్నాడు. మనము కూడ పాపము నుండి విడిపించబడవలసి యున్నది. ఏలయనగా పాపము మన హృదయములో రోగము వంటిది. మన హృదయానికి పాప-రోగము కలదు. ఇది జబ్బుగల శరీరము కంటే మరింత దారుణమైనది. మనము ఆ రోగము నుండి స్వస్థపడవలెను. లేకుంటే ఏదైనా దారుణమైనది జరుగును. అదే విషయాన్ని యేసు ప్రభువు ఆ మనుష్యునికి, మనకు చెబుతున్నాడు. అది మన పాపముల వలన పాత్రులమైన నిత్య శిక్ష.

ఆ పాప-రోగము నుండి ఎవరు మనలను స్వస్థపరచగలరు? యేసు ప్రభువే. అందుకే ఆయన యేసు అని పిలువబడ్డాడు. అనగా రక్షకుడని అర్థము. ఆ భయంకరమైన పాప-రోగము నుండి పాపులైన ప్రజలను విడిపించడానికి ఆయన సమర్థునిగా ఇష్టపడుచున్నాడు. మనము దీని కొరకు నిరంతరము ఆయనను అడుగదాము!

9. మరణించిన బాలుడు మరల బ్రతికింపబడుట

నాయీనను పేరుగల చిన్న పట్టణానికి యేసు తన శిష్యులతో కలిసి వెళ్ళుచున్నాడు. అనేక మంది ప్రజలు వారిని వెంబడించుచున్నారు. అది ఒక పెద్ద ఊరేగింపు. అక్కడ మీరు నయీనను గుమ్మాలను చూడగలరు. చూడండి, గుమ్మాల ద్వారా పట్టణము నుండి బయటకు వచ్చుచున్న మరో ఊరేగింపు ఉన్నది. కొద్ది సేపటికే వారు ఒకరినొకరు కలుసుకొనుచున్నారు. అది ఎలాంటి ఊరేగింపు? ప్రజలు ముఖాల మీదున్న దు:ఖాన్ని బట్టి అది సమాధి ఊరేగింపు అని మీరు చెప్పగలరు.

కొందరు పాడెను మోయుచున్నారు. ఆ పాడె మీద ఒక మృతుడైన బాలుడు పండుకొని యున్నాడు. అతనిని సమాధి చేయడానికి వారు వెళ్ళుచున్నారు. ఆ పాడె వెనుక బాలుని తల్లి నడుచుచున్నది. ఆమె చాలా దు:ఖముతో ఉన్నది గనుక ఆమె గట్టిగా ఏడ్చుచున్నది. ఆ బాలుని తండ్రి ఎక్కడ? అతడు కొంత కాలము క్రితమే మరణించాడు. అది జరిగినప్పుడు తల్లి ఈ బాలునితో ఒంటరిగా మిగిలిపోయింది. ఏలయనగా ఈ తల్లి, తండ్రికి ఒకే ఒక కుమారుడు ఉన్నాడు. అతన్ని కలిగియున్నందుకు అప్పుడు తల్లి ఎంతో సంతోషించింది కాని ఇప్పుడు అతడు ఇక ఏమాత్రము దక్కలేదు.

బాలున్ని సమాధి చేయడానికి నయీను ఊరి నుండి అనేక మంది ప్రజలు వచ్చియుండగా సమాధి ఊరేగింపు చాలా పెద్దగా ఉన్నది. వారు తల్లిని చూసి బాధపడుచున్నారు. ఆమె కుమారుడు చనిపోవడము ఆమెకు ఎంతగా భీతికరమైన విషయము. ఎవరూ మరణాన్ని ఆపలేరు. ఎవరూ కూడ మరణము కంటే బలమైన వారు కాదు. లేక మరణము కంటే మరింత బలవంతునిగా ఎవరైనా యున్నారా?

చూడండి, రెండు ఊరేగింపులు ఒకదానికొకటి సమీపముగా వచ్చియున్నాయి. మొదటి ఊరేగింపును విడిచిపెట్టి రెండవ ఊరేగింపుకు వెళ్ళుచున్న యేసు ప్రభువును మనము చూడగలము. ఆయన పాడె వద్దకు వెళ్ళి దానిని ముట్టాడు. మనుష్యులు అలా నిలబడి ఏడ్చుచున్నారు. అలాగే ప్రతి ఒక్కరూ నడువడం ఆపివేశారు. మొదట యేసు ఏడ్చుచున్న తల్లిని చూశాడు. ఆమె పట్ల ఆయన హృదయము కనికరంతో నిండి యున్నది. 'ఏడ్వవద్దు!" అని ఆయన చెప్పాడు. కాని ఆమె ఎందుకు దు:ఖముతో ఉందో ప్రభువుకు తెలియదా? ఇప్పుడు ఆమె ఒంటరిగా ఉందని ఆయనకు తెలియదా? అవును, ఆయనకు తెలుసు.



కాని 'నేను ఇక్కడ ఉన్నప్పుడు మీరు ఏడ్వనక్కర లేదు. మీ సకల దు:ఖము ఎంత గొప్పదైనా సరే, నేను దానిని తీసివేయగలను. నేను గొప్ప ఆనందాన్ని ఇవ్వగలను!' అని యేసు ప్రభువు భావము.

ఇప్పుడు ప్రభువు వెళ్ళి పాడె మీదున్న మృతుడైన బాలునితో మాట్లాడుచున్నాడు. కాని అది సహాయము చేయునా? చేయదు కదా? మృతుడైన వ్యక్తి వినలేడు. వినగలడా? లేదు, ఒకవేళ మనము మృతుడైన మనుష్యునితో మాట్లాడితే అతడు మన మాటను వినలేడు. అందుకే మనము అది చేయకూడదు. కాని ఇప్పుడు సర్వశక్తిమంతుడైన దేవుని కుమారుడు మాట్లాడుచున్నాడు. ఆయన మృతుడైన వ్యక్తితో మాట్లాడినప్పుడు అతడు వినేలా కూడ ఆయన చేయగలడు. అదే సమయములో ఆయన మృతుడైన బాలున్ని జీవించేలా చేయగలడు.

వినండి, 'యవ్వనస్థుడా, లే!' అని ప్రభువు చెబుతున్నాడు. అప్పుడు గొప్ప అద్భుతము చోటు చేసుకొన్నది. బాలుడు కదులుచున్నాడు. అతడు లేచి కూర్చొన్నాడు. దీనిని అర్థము చేసుకోవడం అసాధ్యము. అది నిజమేనా? అవును, వినండి. యవ్వనస్థుడు మాట్లాడటం కూడ మొదలుపెట్టాడు. అతడు మరల బ్రతికాడు! యేసు మరణము కంటే మరింత శక్తిమంతుడు. అందుకే బైబిలు ఆయనను 'బలమైన దేవుడు' అని పిలుచుచున్నది.

యేసు, బాలుని చేతిని పట్టుకొన్నాడు. ఆయన అతన్ని తిరిగి తల్లికి అప్పగించాడు. తల్లి బ్రతికిన కుమారునితో తిరిగి ఇంటికి వెళ్ళింది. వారి సంతోషము ఎంత గొప్పదో!

పూర్తి ఆశ్చర్యముతో నిండి ప్రజలు అది జరుగడాన్ని కండ్లారా చూశారు, విన్నారు. వారు దేవున్ని స్తుతించి ఆరాధించి 'దేవుడు మనకు బలమైన ప్రవక్తను పంపియున్నాడు' అని చెప్పారు. వారు వెళ్ళిన ప్రతి చోటల్లా యేసు చేసిన గొప్ప అద్భుతాన్ని గురించి చెబుతున్నారు.

మనమందరము ఇంకా సజీవులంగా ఉన్నాము. అవును కాని ప్రభువు తన వాక్యములో మనందరికి ఏమి చెప్పాడో మీకు తెలుసా? పాపము వలన మనము మృతులమై యున్నాము. దాని అర్థమేమిటి? మృతుడైన



వ్యక్తి ఏమి చేయలేడు. మనము ఏమి చేయలేమని మీకు తెలుసా? మనము ప్రభువును ఏమాత్రము ప్రేమించలేము, సేవించలేము, లోబడలేము. మన హృదయము మరణించిన బాలుని వలె ఉన్నది. అందుకే మనము ఆత్మీయంగా మృతులముగా పిలువబడుచున్నాము. పాపము వలన మనము ఆత్మీయముగా మృతులమై యున్నాము. కాని ఇప్పుడు మనలను తిరిగి ఎవరు బ్రతికింపగలరో కూడ మనకు తెలుసు. యేసు ప్రభువే! ఈ బాలునికి చేసినదే మనకు కూడ చేయడానికి ఆయన సమర్థుడు. 'యేసు ప్రభువా, నీవు మరణము కంటే బలవంతుడవు గనుక మృతమైన నా హృదయాన్ని బ్రతికింపజేస్తావా?' అని మనము ఆయనను ఎల్లప్పుడు అడుగవచ్చును.

10. రెండు ఇండ్లు

యేసు ప్రభువు ఒక ఉపమానాన్ని చెప్పాడు. అది మనకు ఏదైనా నేర్పించడానికి యేసు ప్రభువు చెప్పిన కథ. దానికి లోతైన భావము కలదు.

ఇద్దరు మనుష్యులు ఇల్లును కట్టుకోవాలని ఆశించారు. వారిద్దరూ బాగా కష్టపడుచున్నారు. కొద్ది కాలానికి మనుష్యులు నివసించేలా రెండు చక్కని ఇండ్లు నిర్మించబడ్డాయి.

మనము మొదట ఇద్దరు మనుష్యులలో ఒకరిని చూద్దాము. అతడు మొదట నేలను చదును చేశాడు. తరువాత అతడు ఇసుక మీద రాళ్ల మొదటి వరుసను ఉంచాడు. తరువాత రెండవ వరుసను దాని మీద ఉంచాడు. అతడు ఆ విధముగా రాళ్ళను పేర్చుచున్నాడు. అతడు చాలా కష్టపడుచున్నాడు. గోడలు మరింత పెద్దవిగా అవుచున్నవి.

ఇప్పుడు మనము రెండవ మనుష్యున్ని చూద్దాము. అతడు కూడ చాలా కష్టపడుచున్నాడు. కాని అయినా.. గోడలు కనబడుటం లేదు! ఎందుకలా? అతడు మొదట ఇంకో పని చేశాడు. అతడు ఇసుకలో త్రవ్వాడు. చూడండి, నీవు లోతైన రంధ్రాన్ని చూడగలవు. అతని చేతి పార ఏదో రాయిని తాకింది గనుక అతడు ఇంకా త్రవ్వలేనంత వరకు మరింత త్రవ్వాడు. నేల క్రింద బలమైన రాయి ఉన్నది. అవును, అతడు దాని కొరకే చూచుచున్నాడు. వెంటనే అతడు బండ మీదున్న ఇసుకనంతా త్రవ్వాడు. చూడండి, ఇప్పుడు అతడు మొదటి రాళ్ల వరుసను పెట్టుచున్నాడు. దాని మీద రెండవ వరస ఉంచబడింది. అలా అతడు పేర్చుచున్నాడు. వెంటనే నేల పైన గోడలు కనబడటాన్ని మీరు చూడగలరు. అతడు మొదట ఎందుకు అంత లోతుగా త్రవ్వాడు?

ఎందుకు అతడు దృఢమైన ఆ గట్టి రాయి మీద గోడలను కట్టుచున్నాడు? తరువాత ఏమి జరిగిందో విన్నప్పుడు మీకు తెలుస్తుంది.

రెండు ఇండ్ల నిర్మాణం పూర్తయినది. అవి ఎంత చక్కగా కనబడుచున్నాయి!

ఒక దినము బలమైన సుడిగాలి వీచడం మొదలైనది. అది మరింత గట్టిగా వీచుచున్నది. అది భయంకరమైన తుఫానుగా మారింది. వర్షము జల ప్రవాహాలుగా వచ్చుచున్నది. రెండు ఇండ్ల గోడలను గాలి, వర్షము బలముగా డీకొట్టాయి.

మొదటి ఇంటిని చూడండి! గోడలు బలహీనమౌతున్నాయి. వాటి క్రింద ఉన్న ఇసుక కడిగివేయబడినది. మరో బలమైన గాలి వచ్చింది. గోడలు కూలిపోయాయి. పైకప్పు కూలిపోయింది. కొద్ది సేపటికే ఆ అందమైన ఇంటిలో మిగిలినదంతా చెత్త కుప్పనే. ఎంతగా భయానకము!

మరో ఇంటికి ఏమి జరిగింది? అవును, ఆ ఇంటిని కూడ గాలి, నీళ్ళు నాశనము చేయడానికి ప్రయత్నించాయి. కాని అది నిలబడుతూనే ఉంది. ఏలయనగా అది బండ మీద కట్టబడింది. బండ బలమైనది, దృఢమైనది. బండ కడుగవేయబడదు!

ఈ కథలో ప్రభువు భావము ఏమిటి? ఈ మొదటి మనుష్యుని వలె ఎవరు ఉన్నారు? వారు సంఘానికి హాజరై, రోజూ ప్రార్థించి, బైబిలును చదివే ప్రజలు. అది



చక్కని విషయము కాదా? అవును, నిజమే. మనము వాటిని చేయాలని ప్రభువు కోరుచున్నాడు కాని అవి తమను రక్షిస్తాయని వారు భావించుచున్నారు. ఆ విధముగా వారు రక్షణను సంపాదించుకోగలమని భావించుచున్నారు. వారికి నిజముగా యేసు ప్రభువు అవసరము లేదు. వారు నిజముగా ఆయన యందు విశ్వాసం ఉంచడము లేదు. వారు పూర్ణ హృదయముతో ఆయనను నిజముగా నమ్మడము లేదు. తమ హృదయము ఎంతో పాపపూరితమని, తమకు నూతన హృదయము అవసరమని వారు ఆలోచించడము లేదు.

రెండవ మనుష్యుని వలె ఎవరు ఉన్నారు? వారు చేసే ప్రతి ఒక్కటి పాపముతో మలినము చేయబడింది గనుక తమకు తామే రక్షణను సంపాదించుకోలేమని వారికి తెలుసు. వారి హృదయము ఎంతో పాపిష్టిది. ప్రభువు పరిశుద్ధుడు, న్యాయవంతుడైన దేవుడు. వారిని రక్షించగలవాడు ఒకే ఒక్కడు ఉన్నాడు. అతడు యేసు ప్రభువు మాత్రమే. ఆయన రక్షణను సంపాదించి పెట్టాడు. వారు పూర్ణ హృదయముతో ఆయన్ని నమ్ముతారు. వారు ఆయన్ని మాత్రమే నమ్ముతారు.

ఎందుకు యేసు ప్రభువు బండగా పిలువబడ్డాడో ఇప్పుడు మీకు తెలిసింది. ఎందుకంటే ఈ రక్షణ బండ లేకుంటే మనము రక్షించబడము. మరల మొదటి ఇల్లును గురించి ఆలోచించండి. అది బండ మీద కట్టబడలేదు. అయితే ఏమి జరిగినా యేసు ప్రభువు నందు నిజముగా విశ్వాసముంచిన ప్రజలు రక్షించబడుతారు! రెండవ ఇల్లును గురించి ఆలోచించండి. అది బండ మీద కట్టబడింది.

ఒకసారి లెడెబోర్ అనే దైవ సేవకుడు చిన్న పిల్లలకు చిన్న పాటను నేర్పాడు:

యేసును తరచు వెదకండి
యేసును ముందుగానే వెదకండి
ఒకవేళ మీరు యేసును కనుగొంటే
నీకు చాలినంత ఉన్నట్లే!



11. యేసు శతాధిపతి సేవకున్ని స్వస్థపరచుట

యేసు ప్రభువు కపెర్నహూము పట్టణములోకి వచ్చుచున్నాడు. యూదులను రోమీయులు పాలించుచున్నారు. రోమా సైనికులు తరచు పట్టణ వీధుల్లో నడిచెదరు. యూదులు విధేయులుగా ఉండాలని రోమా చక్రవర్తి కోరుకొంటున్నాడు. అందుకే అతడు సైనికులతో పాటు శతాధిపతిని పంపాడు. చక్రవర్తి చెప్పేది ఏదైనా సరే యూదులు చేసేలా వారు చూసుకొనవలెను.

యూదులు రోమీయులను ద్వేషించుచున్నారు. వారు శత్రువులు. తరచు రోమా సైనికులు యూదుల పట్ల చాలా విరోధముగా ప్రవర్తించుచున్నారు. కాని ఈ శతాధిపతి యూదుల పట్ల దయను చూపుచున్నాడు. అతడు ఏమి చేశాడో మీకు తెలుసా? అతడు యూదులకు కొత్త సమాజ మందిరాన్ని నిర్మించాడు. సమాజ మందిరము అనేది విశ్రాంతి దినము నాడు యూదులు వెళ్ళే సంఘము. యెరూషలేము చాలా దూరములో ఉన్నది గనుక వారు ప్రతి వారము యెరూషలేము మందిరానికి వెళ్ళలేరు. గత సమాజ మందిరము పాతది కావచ్చు లేక చాలా చిన్నదిగా ఉండవచ్చు. గనుక యూదుల కొరకు శతాధిపతి ఒక నూతన మందిరాన్ని నిర్మించాడు.

ఎందుకు అతడు యూదుల పట్ల అంత స్నేహపూర్వకంగా దయతో వ్యవహరించుచున్నాడు? ప్రభువును గురించి శతాధిపతి కపెర్నహూములో విన్నాడు. మొదట ఆయనను గురించి అతనికి ఏమి తెలియదు. ఏలయనగా అతడు అన్యుడు. అతడు విగ్రహాలను ఆరాధించాడు. కాని ఇప్పుడు ప్రభువు మాత్రమే భూమికి, పరలోకానికి ఏకైక దేవుడని విన్నాడు గనుక ఆయనను గురించి నేర్చుకోవాలని అతడు ఆశించాడు. అతడు ప్రభువు పట్ల మరింత భయభక్తులను పొందుకొన్నాడు. అతడు ఆయనను ప్రేమించడము మొదలుపెట్టాడు. అతడు ఈ దేవున్ని ఆరాధించాలని ఆశపడ్డాడు. ఎంతటి అద్భుతము! అంతగా ప్రభువు శక్తిమంతుడు! యూదులు దేవుని ప్రజలు గనుక అప్పటి నుండి శతాధిపతి యూదుల పట్ల స్నేహపూర్వకముగా దయతో వ్యవహరించాడు.

అయితే ఇప్పుడు ఏదో భయానకమైన విషయము జరిగింది. ఎవరో శతాధిపతి ఇంటిలో జబ్బుకు గురైనారు. అతడు అతని సేవకులలో ఒకడు. అతడు చాలా నొప్పిని అనుభవించుచున్నాడు. అతడు ఎంతగా అనారోగ్యముగా ఉన్నాడంటే అతడు మరణించవచ్చు. శతాధిపతి తన సేవకున్ని ప్రేమించుచున్నాడు గనుక అతడు చాలా బాధపడ్డాడు.

అప్పుడు యేసు ప్రభువు పట్టణములోకి వచ్చాడని అతడు విన్నాడు. అతడు ఆయన వద్దకు వెళ్ళునా? తన సేవకున్ని స్వస్థపరచమని అతడు ఆయనని అడుగునా? లేదు, 'నేను అన్యుడిని' అని అతడు భావించుచున్నాడు గనుక అతడు అలా అడుగడానికి సాహసించడు.

అతడు ఏమి చేయునో మీకు తెలుసా? తన కొరకు యేసు వద్దకు వెళ్ళమని అతడు కొంత మంది ప్రముఖులైన యూదులను అడిగాడు. వారు సమాజ మందిరపు పెద్దలు. అవును, వారు ఈ శతాధిపతి కొరకు ఇది చేయడానికి ఎంతగానో సంసిద్ధులై యున్నారు.

వారు యేసు వద్దకు వచ్చినప్పుడు అడిగారు, 'ప్రభువా, మీరు మాతో పాటు శతాధిపతి ఇంటికి వస్తారా? మీరు అతని సేవకున్ని స్వస్థపరుస్తారా? శతాధిపతి మా పట్ల చాలా దయాళునిగా ఉంటున్నాడు. అతడు మా కొరకు కొత్త సమాజ మందిరాన్ని నిర్మించాడు. అతడు నీ సహాయానికి నిజముగా పాత్రుడే. అతడు నిజముగా మన ప్రజలను ప్రేమించుచున్నాడు గనుక అతడు దానికి పాత్రుడే.'

యేసు ప్రభువు వారితో వెళ్ళుచున్నాడు. కొంత మంది శతాధిపతి సేవకులు వారి వద్దకు వచ్చినప్పుడు వారు అప్పటికే శతాధిపతి ఇంటికి సమీపముగా వచ్చియున్నారు. వారు శతాధిపతి నుండి సందేశాన్ని తెచ్చారు. ఆ సందేశము ఏమిటి?

'ప్రభువా, నీవు నా ఇంటిలోకి రావద్దు. నీవు లోనికి రావడానికి నేను యోగ్యుడను కాను' అని శతాధిపతి చెప్పాడు. ఆ మాటల్లో అతని భావము ఏమిటి? అతడు ఎంతో పాపిగాను, ఎంతో అప్రాముఖ్యునిగాను, చిన్నవానిగాను వున్నాడనె విషయాన్ని భావించుచున్నాడు.



అతడు అన్యుడు. యేసు ప్రభువు ఎంతో పరిశుద్ధుడు మరియు ఎంతో గొప్పవాడు. శతాధిపతి ఎంతగా తగ్గించుకొన్నాడు!

అవును, మనము ఎంత పాపులమో, ప్రభువు ఎంత పరిశుద్ధుడో మనము చూచినప్పుడు నిజముగా ధీనులమైతాము. అప్పుడు మనము గర్విష్టులముగా, గొప్ప-భావన గలవారిగా ఉండము. కాని అనారోగ్యముతోవున్న సేవకుని గురించి ఏమిటి? ఒకవేళ యేసు ప్రభువు రాకపోతే ఏమి జరుగును?

శతాధిపతి చెప్పాడు, 'నీవు ఒక్క మాట సెలవిస్తే చాలు. అప్పుడు నా సేవకుడు స్వస్థపరచబడుతాడు. నేను ఏదైనా సైనికులకు చెబితే వారు వెంటనే లోబడుతారు. ప్రభువా, నీవు పలికినప్పుడు కూడ అది వెంటనే అలాగే జరుగును.'

యేసు ప్రభువు ఎంతగానో ఆశ్చర్యపోయాడు. ఈ శతాధిపతి విశ్వాసము ఎంతో గొప్పది. అతడు అన్యుడు!

'నేను యూదుల మధ్యలో ఇంత గొప్ప విశ్వాసము గలవానిని కనుగొనలేదు' అని ప్రభువు చెప్పాడు. 'శతాధిపతి వద్దకు వెళ్ళండి. అతని సేవకుడు స్వస్థపడ్డాడు' అని ఆయన సేవకులతో చెప్పాడు. వారు శతాధిపతి ఇంటికి తిరిగొచ్చినప్పుడు అనారోగ్యముగా ఉన్న సేవకుడు ఇప్పుడు పూర్తిగా స్వస్థపడటాన్ని చూశారు.

వింటున్న ప్రజలందరితో ప్రభువు ఇంకా ఏమని చెప్పాడో మీకు తెలుసా? అనేక మంది అన్యులు పరలోకానికి వెళ్ళెదరని ఆయన చెప్పాడు. అనేక మంది మతస్థులైన ప్రజలు పరలోకములో కనబడరని కూడా ఆయన చెప్పాడు. ఈ ప్రజలు తరచు బైబిలు నుండి ప్రభువు బోధను ఎక్కువగా విని యుండొచ్చు. అయినా వారు మారుమనసు పొందాలనుకోవడం లేదు. కాని అనేక మంది అన్యులు మారుమనసు పొందుచున్నారు.

బైబిలు నుండి ప్రభువు బోధను కూడ మనము చాలా ఎక్కువనే వింటాము. ఒకవేళ మనము రక్షించబడకుండా ఉంటే అది ఎంతగా భయానకము. అందుకే 'నా వైపు తిరుగండి! అది ఇంకా సాధ్యమే' అని ప్రభువు మనతో చెబుతున్నాడు.

12. యేసు మరియు పాపియైన స్త్రీ


పరిసయ్యుడైన సీమోను ఇంటిలో చాలా హడావుడి ఉన్నది. ఈ దినమున అనేక మంది ప్రజలు దర్శించడానికి వస్తారు. తనతో కలిసి భోజనము చేయడానికి సీమోను ఇతర పరిసయ్యులను, మిత్రులను ఆహ్వానించి యున్నాడు.

అతిథులు అప్పటికే చేరుకొన్నారు. ద్వారము వద్ద సీమోను ప్రతి అతిథిని ముద్దుతో ఆహ్వానించుచున్నాడు. ఇది ఆ సమయములో యూదుల ఆచారము. అలాగే ప్రతి ఒక్కరి పాదాలు కూడ కడుగబడ్డాయి. ఏలయనగా ఆ సమయములో వట్టి పాదాలకు చెప్పులు మాత్రమే ఉండేవి. ఆ విధముగా పాదాలకు మురికి అంటును. ఆ తరువాత వారి పాదాలు చక్కనైన సుతిమెత్తని నూనెతో అభిషేకించబడ్డాయి. ఇదంతా జరిగిన తరువాత అతిథులకు బల్ల వద్ద చోటు ఇవ్వబడింది. వారు మన వలె కుర్చీలో కూర్చొనరు. వారు బల్ల చుట్టున్న ప్రత్యేకమైన బెంచీలు లేక పానుపుల మీద పండుకొనేవారు.

అలాగే యేసు ప్రభువు ఇంటిలోనికి ప్రవేశించు చున్నాడు. అవును, సీమోను ఆయనను కూడ భోజనానికి ఆహ్వానించాడు. కాని చూడండి. ప్రభువు సీమోను నుండి ముద్దును పొందుకోలేదు. ఆయన పాదాలు కూడ కడుగబడలేదు. ఆయన పాదాలు అభిషేకించబడలేదు. ప్రభువు పట్ల ఎంత దారుణంగా వ్యవహరించడం! లేదు, సీమోను ప్రభువును ప్రేమించడము లేదు.

అతిథులందరూ బల్ల చుట్టున్న పానుపుల మీద పండుకొనియున్నారు.

అప్పుడు మరో వ్యక్తి ఇంటిలోకి ప్రవేశించుచున్నారు. ఆమె ఒక స్త్రీ కాని ఆమె ఎవరో సీమోనుకు తెలుసు గనుక అతడు ఆమెను ఆహ్వానించలేదు. ఆమె చాలా చెడ్డది. పాపిష్టియైన స్త్రీ. ఆమెకు అతని బల్ల వద్ద చోటు లేదు. అయితే ఆమె తినడానికి రాలేదు. ఆమె మరొకటి చేయడానికి వచ్చింది. చూడండి, ఆమె నేరుగా పానుపు మీద ఆనుకొనియున్న యేసు వద్దకు నడుచుకొంటూ వచ్చింది. భయభక్తులతో ఆమె ఆయన వెనుక నిలబడి పాదాలను ముద్దాడింది. అప్పుడు ఆమె ఏడువడం



మొదలుపెట్టింది. ఆమె ఎంత గట్టిగా ఏడుస్తుందంటే ఆమె చెంపల నుండి కన్నీళ్ళు దొర్లి యేసు ప్రభువు పాదాల మీద పడుతున్నాయి. ఆమె ఆయన పాదాలను తుడువాలనుకొన్నది కాని ఆమె వద్ద తువాల లేదు గనుక దానికి బదులు ఆమె తన వెంట్రుకలను వాడింది. అలా చేసి ఆమె యేసు పాదాలను ఒక ప్రత్యేకమైన నూనె సీసాతో అభిషేకించుచున్నది. మరల ఆమె భయభక్తులతో ఆయన పాదాలను ముద్దాడింది.

ఎందుకు ఆ స్త్రీ అలా చేయుచున్నది? ఆమె తన పాపములను గురించి ఎంతగానో దు:ఖించుచున్నది. ఆమె ఎంత దారుణముగా, ఎంత కాలము నుండి పాపము చేసినదో తనకు తెలుసు. కాని ఇప్పుడు ఆమె దాని గురించి పూర్తిగా దు:ఖించుచున్నది. ఆమె చాలా అత్యధికముగా ఏడ్చుచున్నది గనుక దాని గురించి ఆమె యేసు ప్రభువుతో చెప్పలేకపోయింది కాని యేసుకు తెలుసు. ఆయన ఆమె హృదయములోకి చూడగలడు.

అలాగే ఆమె హృదయములో మరొకటి ఉన్నది. అసహ్యమైన తన పాపముల నుండి యేసు ప్రభువు మాత్రమే రక్షించగలడని, ఆయన తనను క్షమించడానికి ఇష్టపడుచున్నాడని ఆమె నమ్మింది. ఆయన మంచితనము అంత గొప్పది. ఆయన ఆమె కొరకు, ఆమెను రక్షించడానికి కూడ వచ్చియున్నాడు. ఆమె పట్టున్న ఆయన ప్రేమ అంత గొప్పది. అందుకే ఆమె తన పూర్ణ హృదయముతో ఆయనను ప్రేమించుచున్నది. అందుకే ఆమె యేసుకు ఈ విధముగా చేసింది.

సరే, సీమోను ప్రతి ఒక్కటి చూచియున్నాడు. అతడు అసలు స్నేహపూర్వకంగా చూడటము లేదు. 'నిశ్చయముగా యేసు ప్రవక్త కాదు. లేకుంటే ఆమె ఎలాంటి పాపియో ఆయనకు తెలిసి యుండును. అప్పుడు ఆయన ఆమెను బయటకు పంపివేసేవాడు' అని సీమోను తనకు తాను అనుకొనుచున్నాడు. సహజముగానే సీమోను ఏమి ఆలోచిస్తున్నాడో ప్రభువుకు తెలుసు. 'సీమోను, నేను నిన్ను ఒకటి అడుగాలనుకొనుచున్నాను' అని ఆయన చెప్పాడు.

'ప్రభువా, అడుగండి' అని సీమోను చెప్పాడు.

అప్పుడు యేసు ప్రభువు ఒక చిన్న కథను చెప్పాడు.

'ఒకసారి ఇద్దరు మనుష్యులు ఉన్నారు. వారిద్దరూ ఒక ధనవంతుని వద్ద నుండి ధనాన్ని అప్పుగా తెచ్చుకొన్నారు. ఒకడు ఐదు వందల నాణెములు, మరియొకడు యాభై నాణెముల ఋణము తీసుకొన్నాడు. వారు మరల దానిని చెల్లించవలసి యున్నది. కాని వారు చెల్లించలేకపోయారు. చెల్లించడానికి వారి వద్ద ఏమి లేదు. 'మీరు ధనమును తిరిగి ఏమాత్రము చెల్లించనక్కరలేదు' అని ఒక దినమున ధనవంతుడైన మనుష్యుడు వారిద్దరితో చెప్పాడు. ఇప్పుడు ఏ మనుష్యుడు ధనవంతున్ని అధికముగా ప్రేమించును? 'అత్యధిక ధనమును ఋణముగా తీసుకొన్న మనుష్యుడే అని నేను అనుకొనుచున్నాను' అని సీమోను చెప్పాడు.

'అది నిజమే' అని యేసు చెప్పాడు. అప్పుడు యేసు ఆ స్త్రీ వైపు చూశాడు. ఆయన సీమోనుతో చెప్పాడు, 'నీవు ఈ స్త్రీని చూచుచున్నావా? నేను నీ ఇంటిలోనికి ప్రవేశించినప్పుడు నీవు నా పాదములను కడుగలేదు. కాని ఆమె తన కన్నీళ్ళతో నా పాదములను కడిగింది. ఆమె నా పాదాలను తన వెంట్రుకలతో తుడిచింది. నీవు నన్ను ముద్దు పెట్టుకోలేదు. కాని ఆమె నా పాదములను ముద్ద పెట్టుకోవడం ఆపలేదు. ఆమె వాటిని కూడ అభిషేకించింది. నీవు అది చేయలేదు. అందుకే సీమోను, నేను నీతో చెప్పునదేమనగా ఆమె చాలా అధికముగా పాపము చేసింది కాని ఆమె సకల పాపములు క్షమించబడ్డాయి. అందుకే ఆమె నన్ను అంత అత్యధికముగా ప్రేమించుచున్నది. అత్యధికముగా క్షమించబడిన వ్యక్తి అత్యధికముగా కూడ ప్రేమించును. తన ఐదు వందల నాణెములను తిరిగి చెల్లించనక్కరలేని మనుష్యుని గురించి ఆలోచించండి.'

అప్పుడు 'నీ పాపములు క్షమించబడియున్నవి. నీవు సమాధానముతో ఇంటికి వెళ్ళుము' అని యేసు ఆ స్త్రీతో చెబుతున్నాడు. ఇప్పుడు తన పాపములు సదాకాలము క్షమించబడ్డాయని ఆమెకు స్పష్టముగా తెలియును. ఆమె అపవాది బిడ్డగా ఉండెను కాని ఇప్పుడు ఆమె దేవుని బిడ్డగా మారింది. యేసు ఆ కార్యం చేశాడు. ఆయన ఆమెకు రక్షకుడు! ఇప్పుడు ఆమె హృదయములో ఎంత గొప్ప ఆనందం ఉన్నది!

అలాగే ఎవరూ ఆనందించుచున్నారో మీకు తెలుసా? యేసు ప్రభువు! ఆ పాపియైన స్త్రీ చేసినట్లుగా ప్రజలు తమ పాపములతో తన వద్దకు రావలెనని ఆయన కోరుచున్నాడు. క్షమాపణ కొరకు వారు తనను వేడుకోవాలని ఆయన కోరుచున్నాడు. అప్పుడు ఆయన వారి సకల పాపములను క్షమిస్తాడు. ఆయన ఇంకా అది ఈనాడు కూడ చేయాలని భావించుచున్నాడు!

13. యేసు మరియు పేతురు నీళ్ళ మీద నడుచుట

అది సాయంకాలము. సూర్యుడు అస్తమించాడు. ఇంకా మరింతగా చీకటి అవుతున్నది. కాని సముద్రం మీద ఒక పడవ ఇంకా మిగిలియున్నది. యేసు ప్రభువు శిష్యులు ఆ పడవలో ఉన్నారు. సముద్రానికి మరో వైపు ఓడలో వెళ్ళమని ప్రభువు వారికి చెప్పియున్నాడు. యేసు వారితో వెళ్ళడం లేదు. ఆయన ఎక్కడికి వెళ్ళుచున్నాడు? ఆయన కొండను ఎక్కుచున్నాడు. కొండ మీద చాలా నిశబ్ధముగా, ప్రశాంతముగా ఉన్నది. అక్కడ ఎవరూ లేరు. అక్కడ యేసు ఏమి చేయబోవుచున్నాడు? ఆయన తన పరలోకపు తండ్రికి ప్రార్థన చేయబోవుచున్నాడు. అందుకే ఆయన ఒంటరిగా ఉండాలని కోరుకొన్నాడు.

అవును, మనము ప్రార్థించినప్పుడు ఒక ప్రశాంతమైన స్థలాన్ని కనుక్కోవడం ఉత్తమము.

శిష్యులు సముద్రపు మధ్యలో ఉన్నారు. ఇప్పుడు పూర్తిగా చీకటి పడింది. అనుకోకుండా గాలి గట్టిగా వీచడం మొదలైనది. రాత్రి దాదాపుగా గతించిపోయింది. వారు ఇంకా సముద్రానికి మరో వైపున లేరు.

అనుకోకుండా శిష్యులలో ఒకడు గట్టిగా మొరపెడుతున్నాడు. అతడు చాలా భయపడినవానిగా ఉన్నాడు. ఆ చీకటి తరంగాలలో అతడు చూచుచున్నదేమిటి? ఇప్పుడు ఇతరులు కూడ దానిని చూడగలుగుచున్నారు. ఎవరో ఒకరు నీళ్ళ మీద నడుచుచున్నారు! కాని నిశ్చయముగా అది సాధ్యము కాదు? 'ఒక ఆత్మ! ఒక ఆత్మ' అని వారు అరుస్తున్నారు. వారు భయముతో మొరపెట్టుచున్నారు.

తరంగాల మీద నడుచుచున్నది యేసు ప్రభువు.

అయితే సర్వశక్తిమంతుడైన దేవుని కుమారుడైన యేసు నీళ్ళ మీద నడువగలడనే దాని గురించి శిష్యులు ఆలోచించడం లేదు. ఎవరూ నీళ్ళ మీద నడువలేరని వారు అనుకొనుచున్నారు. అందుకే వారు అంతగా భయపడుచున్నారు.


కాని ప్రభువు వారి భయాలను తీసివేశాడు. అందుకే ఆయన 'భయపడకుడి, నేనే' అని ఆయన చెప్పాడు.

ఇప్పుడు వారు ఆయన మాటను వినగలరు. అతడు ప్రభువే! అవును, వారికి ఆయన స్వరము తెలుసు!

ఆయనకు సమీపముగా ఉండాలని పేతురు ఆపేక్షించుచున్నాడు. అతడు యేసు ప్రభువును ప్రేమించుచున్నాడు. అందుకే 'ప్రభువా, ఒకవేళ అది నీవే అయితే నేను నీ వద్దకు రావచ్చునా?' అని అతడు మొరపెట్టాడు.

అది ఎలా సాధ్యమవును? దానికి కారణం అతడు ప్రభువును పూర్తిగా నమ్ముచున్నాడు. ఏలయనగా అతని హృదయములో నిజమైన విశ్వాసము కలదు. ఆ నిజమైన విశ్వాసము ద్వారా ప్రభువు చేయమని చెప్పిన దానిని అతడు చేయగలుగుతున్నాడు. అందుకే అతడు నీళ్ల మీద యేసు వైపు నడుచుకొంటూ వెళ్ళుచున్నాడు.

కాని పేతురు ప్రభువు వద్దకు రాక ముందు ఏదో సంభవించింది. అతడు క్రింద ఉన్న చీకటిని, ఉప్పొంగే తరంగాలను చూశాడు. ఒకవేళ నేను దిగిపోతే ఎలా? నేను మునిగిపోతానని అతడు ఆలోచిస్తున్నాడు. అనుకోకుండా పేతురు భయపడుచున్నాడు. కాని పేతురు, నీవు ప్రభువును ఏమాత్రము నమ్మడము లేదా? ఆయన నిశ్చయముగా తరంగాలు, గాలి కంటే బలవంతుడు కాదా? పేతురు దాని గురించి ఆలోచించడము లేదు. అతడు తరంగాలను మాత్రమే చూచుచున్నాడు. అతడు గర్జించే గాలి శబ్ధాన్ని మాత్రమే వింటున్నాడు. కాని అప్పుడు సవ్యంగా సాగదు. సాగునా? లేదు, అది సవ్యంగా సాగదు. అనుకోకుండా పేతురు నీళ్లలోకి మునిగిపోతున్నట్లుగా అనుభవించాడు. ఇప్పుడు అతడు మునిగిపోవలెనా? వినండి, 'ప్రభువా, నన్ను రక్షించు!' అని అతడు భయపడిన స్వరముతో మొరపెట్టుచున్నాడు. అవును, ప్రభువు మాత్రమే తనను రక్షించునని అతనికి తెలుసు.




యేసు అప్పటికే అతని వద్దకు వచ్చాడు. తన శిష్యుడు మునిగిపోవాలని ప్రభువు కోరుకోలేదు. ఆయన తన బిడ్డలకు సహాయము చేయడానికి ఎల్లప్పుడు సిద్ధముగా ఉన్నాడు. ఆయన అంతగా వారిని ప్రేమించుచున్నాడు. ఆయన తన చేతిని చాపి పేతురును తరంగాలలో నుండి పైకి లాగుతాడు. మరల పేతురు తరంగాల మీద నిలబడుచున్నాడు. 'అల్పవిశ్వాసి, ఎందుకు నీవు తడబడుచున్నావు?' అని ప్రభువు అతనితో చెప్పాడు. ప్రభువు మాటల అర్థమేమిటి? చాలా దృఢముగా కాకుండా అలా నడుస్తూ, త్వరగా, తరచు పడిపోయే సంవత్సరపు చిన్న పిల్లవాని వలె పేతురు ఉన్నాడు. పిల్లవాడు పెరిగినప్పుడు బాగా నడువగలడు. పేతురు విశ్వాసము కూడ అలాగే ఉంది. అది ఇంకా ఎంతో చిన్నదిగా ఉన్నది. అందుకే అతడు తరంగాల వైపు చాలా భయపడుతూ చూచుచున్నాడు. కాని అతని విశ్వాసము గొప్పదైన తరువాత అతడు ప్రభువును మరింతగా నమ్మును.

యేసు, పేతురులు కలిసి తిరిగి ఓడలోకి వస్తారు. వారు ఓడను ఎక్కుతారు. అదే సమయములో తుఫాను ఆగిపోయింది. ప్రభువు దానిని ఆపాడు. ప్రశాంతముగా వారు సముద్రపు మరో వైపుకు ప్రయాణించారు.

శిష్యుల హృదయాలలో అలాంటి భయభక్తులు ఉన్నాయి. వారు యేసు ప్రభువు ముందు మోకరించి ఆయనను ఆరాధించారు. 'నీవు దేవుని కుమారునివే' అని వారు ఆయనకు చెప్పారు. అవును, వారికి అది ఇదివరకే తెలుసు కాని ఇప్పుడు వారికి అది మరింతగా తెలుసు.

నిజమైన విశ్వాసము అంటే ఏమిటో మీకు తెలుసా? ఒకవేళ మనకు అది ఉంటే, ఒకవేళ మన విశ్వాసము చాలా చిన్నదైనా కూడ మనము ధనవంతులంగా, సంతోషస్థులంగా ఉంటాము. ఒకవేళ మనకు ఈ విశ్వాసము లేకపోతే మనము బీదలముగా, అసంతోషస్థులముగా ఉంటాము. కాని ... మనము దానిని ఇంకా పొందుకోగలము. ఎవరు మాత్రమే దానిని మనకివ్వగలరు? ప్రభువే!




14. యేసు ప్రభువు మరియు కనానీయ స్త్రీ

యేసు ప్రభువు, ఆయన శిష్యులు మరో దేశానికి వెళ్ళుచున్నారు. ఆ దేశములో తూరు, సీదోనులు అనే రెండు పెద్ద పట్టణములు కలవు. అన్యులు ఆ దేశములో నివసించుచున్నారు. వారు యూదుల దేశానికి చెందినవారు కాదు. అయినా వారు యేసు ప్రభువును గురించి, ఆయన చేసిన అద్భుతాలను గురించి విన్నారు.

యేసు ప్రభువు, ఆయన శిష్యులు నడుచుచుండగా అనుకోకుండా వారి వెనుక ఒక స్త్రీ నడుచుచున్నది. ఆమె అన్యురాలైన స్త్రీ. ఆమె కనానులో నివసించే ప్రజలకు చెందినది. అందుకే ఆమె కనానీయ స్త్రీగా పిలువబడింది.

వినండి, కనానీయ స్త్రీ యేసుకు మొరపెట్టుచున్నది. 'ప్రభువా, నీవు దావీదు కుమారుడవు. నన్ను కరుణించుము. నా కుమార్తె అపవాది చేత తీవ్రముగా బాధించబడుచున్నది' అని ఆమె మొరపెట్టుచున్నది.

ఈ తల్లికి అలాంటి దు:ఖకరమైన కష్ట జీవితము ఉన్నది. ఆమె కుమార్తె పరిస్థితి చాలా భయంకరముగా



ఉన్నది. ఆమె కుమార్తె దయ్యము చేత పట్టబడింది. అనగా ఆమె మనసు తరచు సరిగా ఉండటం లేదని దాని అర్థము. అప్పుడు ఆమె చాలా గట్టిగా అరిచి చేతులతో, కాళ్ళతో కొడుతుంది. తానేమి చేయుచున్నదో ఆమెకు తెలియదు. ఆ క్షణములో ఆమె అపవాది ఆదీనములో ఉంటుంది. అవును, అపవాది నిజానికి దురాత్మ. ఈ తల్లి, ఆమె కుమార్తెకు సహాయము చేయగలవారు ఎవరూ లేరు. ఏ ఒక్క వ్యక్తి కూడ అపవాది కంటే బలవంతుడు కాదు. కాని యేసు ప్రభువును గురించి తల్లి విన్నది. ఇప్పుడు ఆయన ఆమె నివసించుచున్న పట్టణములోకి వచ్చాడు. అందుకే ఆమె వెంటనే ఆయన వద్దకు వెళ్ళింది. ఏలయనగా ఆయన ఒక్కడు మాత్రమే ఆమెకు సహాయము చేయగలడు. ఆమె దీనిని తన పూర్ణ హృదయముతో నమ్ముచున్నది. ప్రభువు దేవుని కుమారుడు గనుక ఆయన అపవాది కంటే బలవంతుడు. అందుకే ఆమె ఆయనను పిలుచుచున్నది. ఆమె పిలువడము లేదా? అనగా ఆయన దావీదు కుటుంబములో పుట్టిన మెస్సయ్య అని దాని అర్థము. ఆయన సర్వ శక్తిమంతుడైన దేవుని కుమారుడు! అందుకే ఈ తల్లి యేసును వెంబడించుచున్నది. ఆమె తన కుమార్తెను స్వస్థపరచమని ఆయనను బతిమాలుకొనుచున్నది. కాని ఆమె మాటలను విననట్లుగా యేసు స్పందిస్తున్నాడు. ఆయన ఆమెతో ఏది చెప్పడం లేదు. అది ఎంతో వింతగా ఉన్నది! ఆమె నిరంతరము వారిని వెంబడించుచూ మొరపెట్టుచున్నది గనుక శిష్యులకు కొంచెం కోపమేసింది. అందుకే 'ప్రభువా, ఈ స్త్రీని ఎలాగైన బయటకు పంపండి' అని వారు యేసుకు చెప్పారు.

ఇప్పుడు ప్రభువు ఇంకా నిలబడి యున్నాడు. ఇప్పుడు ఆయన ఆమెకు సహాయము చేయునా? లేదు. 'స్త్రీ, నేను యూదుల కొరకు వచ్చియున్నాను. నేను వారికి మాత్రమే సహాయము చేస్తాను. నేను అన్యుల కొరకు రాలేదు' అని ఆయన చెప్పాడు.


అది వింతగా ఉన్నదా! ఆమెకు సహాయము చేయాలని ప్రభువు నిజముగా కోరుకోవడం లేదా? అవును, అది ఆ విధముగా కనబడుచున్నది. ఆయన

ఆమెను తన చేతితో బయటకు త్రోసివేసినట్లుగా ఉన్నది. అతడు ఎందుకు అలా చేయుచున్నాడు? ఆమెను పరీక్షించాలని యేసు కోరుచున్నాడు. ఆమె పట్టుదలతో అడుగుతూనే ఉంటుందా అని ఆయన చూస్తున్నాడని దాని అర్థము. ఆ విధముగా ఆమె విశ్వాసము నిజమైనదని కూడ ప్రభువు ఆమెకు చూపును. యేసు నిజముగా ఆమెకు సహాయము చేయాలని కోరుతున్నాడు. ఆమె పట్ల ఆయన హృదయము నిజముగా ప్రేమతో నిండియున్నది. ఆయన ఆమెను తరిమి వేయుచున్నట్లుగా కనబడుచున్నప్పటికి ఆయన ఈ బలమైన ప్రేమతో ఆమెను తన వైపు నిజానికి లాగుచున్నాడు. అందుకే ఆమె ప్రార్థిస్తూనే ఉన్నది.

ఆయన ఆమెను మరింతగా పరీక్షించబోవుచున్నాడు. జాగ్రత్తగా గమనించండి.

ఇప్పుడు స్త్రీ బయటకు వెళ్ళిపోతే ఆమె ఇక అన్య స్త్రీ మాత్రమే అని, యేసు యూదులకు సహాయము చేయడానికి వచ్చాడనేది నిజము కాదా? లేదు, ఆమె బయటకు వెళ్ళిపోలేదు. ఆమె యేసు ప్రభువు ముందు మోకరించింది. ఆమె ఆయనను ఆరాధిస్తూ 'ప్రభువా, నాకు సహాయము చేయుము!' అని బ్రతిమిలాడుతుంది.

కాని యేసు ప్రభువు ఏమని చెబుతున్నాడు? 'ఓ స్త్రీ, పిల్లల రొట్టెను కుక్కలకు వేయడము మంచిది కాదు.' ఈ మాటల్లో ఆయన భావము ఏమిటి? తినే సమయము వచ్చినప్పుడు తల్లి రొట్టెను బిడ్డలందరికి ఇస్తుంది కాని కుక్కలకు కాదు. ఇప్పుడు పిల్లలు అనగా తమకు అవసరమైన దానిని పొందిన యూదులని యేసు భావము. అన్యులు కుక్కలుగా పిలువబడ్డారు. వారేమి పొందుకోరు. ఆమె కుక్క కంటే ఎక్కువేమి కాదని యేసు నిజముగా చెప్పిన మాటకు తల్లి ఇప్పుడు బయటకు నిశ్చయముగా వెళ్ళిపోవును. కాని ఆమె చెప్పిన మాటను వినండి. 'అవును ప్రభువా, నీవు నిజమే చెప్పావు కాని కొన్నిసార్లు పిల్లలు తింటున్నప్పుడు బల్ల మీద నుండి పడిన రొట్టె ముక్కలను తినడానికి కుక్కలు అనుమతించబడును.' ఆమె మాటల భావము ఏమనగా 'ప్రభువా, నీవు చాలా అత్యధికముగానే చేసియున్నావు. నీ ప్రజలకు అత్యధికముగానే ఇచ్చుచున్నావు. కాని కుక్కకు కొంచెం రొట్టె ముక్క దొరికినట్లుగా నాకు మాత్రము కొంచెము మాత్రమే ఇవ్వండి. అది నాకు నిశ్చయముగా సరిపోతుంది.'



ఇప్పుడు ప్రభువు తన్ను తాను ఏమాత్రము ఆపుకోలేకపోయాడు. 'ఓ స్త్రీ, నీ విశ్వాసము గొప్పది! నీవు ఇప్పుడు ఇంటికి వెళ్ళుము. అపవాది నీ కుమార్తెను విడిచి పెట్టియున్నది' అని ఆయన చెప్పాడు. ఆ మరుక్షణమే కుమార్తె బాగు చేయబడింది.

'నీవు ప్రార్థించడం మానివేయుము. ప్రభువు నీ ప్రార్థనను ఎలాగైన వినడు' అని చెప్పే స్వరము కొన్ని సమయాలలో మన హృదయములో వినబడుతుంది. ఇది అపవాది స్వరము కాని వాడు అబద్ధికుడు. మనము ప్రార్థిస్తూనే ఉండాలి. మనము తరచు కనానీయ స్త్రీని గురించి ఆలోచించవలెను. ప్రభువు అలాంటి బిచ్చగాళ్ళ మనవిని వింటాడు!

15. మూర్ఛ రోగముగల బాలున్ని యేసు స్వస్థపరచుట

యేసు ప్రభువుతో పాటు ఆయన ముగ్గురు శిష్యులు ఒక ఎత్తైన కొండ మీద ఉన్నారు. ఇప్పుడు వారు కొండ మీద నుండి కిందికి దిగుచున్నారు. వారు తిరిగి వెళ్ళుచున్నప్పుడు అక్కడ కూడియున్న అనేక మంది ప్రజలను చూశారు. అలాగే ఇతర శిష్యులు యేసు కోసము ఎదురుచూచుచున్నారు. అనుకోకుండా ఒక మనుష్యుడు యేసు వద్దకు వచ్చాడు. అతడు యేసు ముందు మోకరించాడు. అతడు చాలా కలవరములో ఉన్నాడని మీరు చూడగలరు. అతడు ఎలా బతిమిలాడుచున్నాడో వినండి. 'ప్రభువా, నా కుమారున్ని కరుణించుము. అతనికి భయంకరమైన రోగము కలదు. అతడు తరచు కింద పడుచున్నాడు. ఏలయనగా అతనిలోకి దురాత్మ ప్రవేశించాడు. అతడు గట్టిగా పండ్లను బిగబట్టి నోటి నుండి నురుగును కక్కుచున్నాడు. అతడు మూగవాడు, చెవిటివాడు గనుక అతడు ఏమాత్రము మాటలాడలేకపోవుచున్నాడు. కొన్నిసార్లు అతడు అగ్నిలో పడుచున్నాడు లేక నీళ్ళలో పడుచున్నాడు' అని అతడు చెప్పాడు.

అవును, అది ఒక భయంకరమైన జబ్బు. పడిపోయినప్పుడు బాలుడు కూడ దానిని గమనించడం లేదు. అది ఎంతగా ప్రమాదకరమైనది! అందుకే అతని



తండ్రి ఎల్లప్పుడు ఆందోళనతో ఉన్నాడు. అతనికి తల్లి కూడ ఉండవచ్చును. బాలుడు పలుమార్లు అప్పటికే నీళ్లల్లో, మంటలో పడ్డాడు గనుక వారిద్దరూ ఎల్లప్పుడు చింతిస్తున్నారు. అదృష్టవశాత్తు వారు ఇంత వరకు అతన్ని కాపాడగలిగారు కాని ఒకవేళ ఎవరూ చుట్టు లేకపోతే?

పాపము వలన మనమందరం సాతాను శక్తి కిందికి వచ్చియున్నాము. అది ఆ బాలుని విషయములో ఉన్నంతగా మన విషయంలో ఉండకపోవచ్చు. మన మనసులు బాగానే పని చేయుచున్నాయి. ప్రభువు దానిని సంరక్షించుచున్నాడు. అయితే అపవాది మన హృదయాలలో కూడ నివసించుచున్నాడు. అందు వలన మనము మరింత దారుణమైన ప్రజలముగా మారాము.

తండ్రి ఇంకా మరిన్ని విషయాలు యేసు ప్రభువుతో చెప్పాడు. 'ప్రభువా, నా బాలున్ని స్వస్థపరచగలరా అని నీ శిష్యులను అడిగాను కాని వారు స్వస్థపరచలేకపోయారు' అని చెప్పాడు.

అవును, యేసు ప్రభువు కొండ మీద ఉన్నాడు గనుక తండ్రి వారిని అడిగియున్నాడు. కాని శిష్యులు అది చేయలేకపోయారు. వారి హృదయాలలో ఇంకా అధికమైన అవిశ్వాసము ఉన్నది. కాని ఇప్పుడు ప్రభువు మరల వారితో ఉన్నాడు.

అందుకే తండ్రి తన కుమారున్ని ప్రభువు వద్దకు తీసుకొచ్చాడు. కాని బాధించబడిన బాలున్ని చూడండి. అతడు గట్టిగా అరుచుచూ నేల మీద దొర్లుచున్నాడు. నోటి నుండి నురుగును కక్కుచున్నాడు. అతని చేతులు దారుణముగా వంకరపోవుచున్నాయి.

'ఎంత కాలము నుండి నీ కుమారునికి ఈ జబ్బు ఉన్నది?' అని ప్రభువు తండ్రిని అడిగాడు.

'చిన్నతనం నుండి ఇది ఉన్నది' అని తండ్రి చెప్పాడు. గనుక అది అతనికి ఈ విధముగానే ఎల్లప్పుడు ఉన్నది. బాలుడు ఎంతటి దౌర్భాగ్యుడు! వినండి, 'ప్రభువా, ఒకవేళ మీరు ఏదైనా చేయగలిగితే దయచేసి మాకు సహాయము చేయండి' అని తండ్రి మరల బ్రతిమాలుచున్నాడు. అవును, శిష్యులు దానిని చేయలేకపోయారు కాని ప్రభువు దానిని

చేయగలడా అని తండ్రి ఆలోచిస్తున్నాడు. అతని హృదయములో ఇంకా సందేహము ఉన్నది. తన బాలుడు ఎంతో అనారోగ్యంగా ఉన్నాడు గనుక యేసు ప్రభువు సహాయము చేయడానికి సమర్థుడని అతనికి ఖచ్చితముగా తెలియదు.

కాని 'ఒకవేళ నీవు నమ్మిన యెడల సమస్తమును సాధ్యమే. అప్పుడు అది ఎంత దారుణంగా ఉన్నా సమస్తము సాధ్యమవుతుంది' అని యేసు ప్రభువు అతనితో చెప్పాడు.

తన హృదయములో ఎంతో అత్యధికమైన అవిశ్వాసము ఉన్నది గనుక తండ్రి మొరపెట్టాడు. దాని గురించి అతడు ఎంతగానో విచారిస్తున్నాడు.

ఆ అవిశ్వాసము మన హృదయాలలో కూడ ఉన్నది. అవిశ్వాసము మూలంగా ప్రభువు మనకు సహాయము చేయలేడని, ఆయన మనలను మార్చలేడని, ఆయన మనలను మార్చడానికి ఇష్టపడటం లేదని మనము తరచు భావించుచున్నాము. అవును, మేలునుచేయు దేవుని గురించి అలాంటి తప్పుడు ఆలోచనలు భావించడము గొప్ప పాపమే.

కాని అప్పుడు తండ్రికి విశ్వాసము లేదా? అవును, అది చాలా చిన్నగా, బలహీనంగా ఉన్నది. అతని అవిశ్వాసము ఎంతో బలంగా ఉన్నది. అందుకే తండ్రి చాలా విచారముగా ఉన్నాడు.

తన కండ్లల్లో కన్నీళ్ళతో 'ప్రభువా, నేను నమ్ముచున్నాను. నా అవిశ్వాసములో సహాయము చేయండి' అని అతడు చెప్పాడు. అనగా ప్రభువా నేను నమ్ముచున్నాను కాని నా హృదయములో అవిశ్వాసము చాలా బలముగా ఉన్నది గనుక నాకు దయచేసి సహాయము చేయము. నీవు మాత్రమే దానిని తీసివేయగలవని దాని అర్థము.

అతని విశ్వాసము చిన్నదిగా ఉన్నప్పటికి ప్రభువు అతనికి సహాయము చేశాడు.

'ఓ మూగ, చెవిటి ఆత్మ బయటకు వెళ్ళు. ఆ బాలుని నుండి బయటకు వెళ్ళి మరల అతని వద్దకు తిరిగి రావద్దని నేను నిన్ను ఆజ్ఞాపించుచున్నాను' అని యేసు దురాత్మయైన అపవాదితో చెప్పాడు.

ఇప్పుడు అపవాది విడిచిపెట్టవలసి యుంటుంది. ఏలయనగా యేసు అపవాది కంటే బలవంతుడు.

అనుకోకుండా బాలుడు మరోసారి అరవడం, కాళ్ళు, చేతులను తిప్పడం చేశాడు. అపవాది విడిచి పెట్టక ముందు వాడు అలా చేస్తాడు. అప్పుడు బాలుడు నేల మీద ప్రశాంతముగా ఉన్నాడు. 'అయ్యో, అతడు ఏమాత్రము కదలడము లేదు. అతడు చనిపోయాడు' అని ప్రజలు చెబుతున్నారు. కాని యేసు బాలుని చేతిని పట్టుకొన్నాడు. ఆయన అతన్ని నిలబడేలా లాగాడు. బాలుడు పూర్తిగా స్వస్థపడ్డాడు! అతడు తండ్రితో పాటు ఇంటికి తిరిగి వెళ్ళగలడు.

అవును, యేసు అపవాది శక్తి నుండి విడిపించడగలడు. ఆయన అవిశ్వాసమనే పాపముకంటే కూడ బలవంతుడు. అవును, ఆయనను ఏమి అడుగాలో మనకు తెలుసు.



16. పది మంది స్వస్థపడ్డారు - తొమ్మిది మంది ఎక్కడ?

పది మంది దౌర్భాగ్యులు ప్రతి దినము కూడు కొనుచున్నారు. అవును, వారు కుష్ట రోగులు గనుక వారు నిజముగా దౌర్భాగ్యులే. వారికి శరీరమంతటా భయానకమైన పుండ్లు ఉన్నాయి. వారి కుష్ట రోగము మరింత దారుణంగా మారుచున్నది. కుష్ట రోగము నయముకాని రోగము గనుక వారు ఎన్నడూ కోలుకోలేరు. వారు ఆ రోగముతో మరణించవలసినదే.

ఆరోగ్యవంతులైన ప్రజలకు సమీపముగా మీరు ఎన్నడూ కుష్టురోగులను చూడరు. వారు ఇతరులకు దూరముగా నివసించవలసి ఉంటుంది. లేకుంటే ఈ ఆరోగ్యవంతులకు కూడ ఈ రోగము సోకవచ్చును. కుష్ట రోగము గొప్ప అంటు వ్యాధి. వారు ఎంతటి దయనీయమైన ప్రజలు!

లోకములో అత్యధికమైన దు:ఖము కలదు. ఎందుకలా? అది పాపము వలన. ఒకవేళ పాపము లేకుంటే ఎవరూ ఎన్నడూ రోగులు కాలేరు. యేసు యెరూషలేముకు వెళ్ళే దారిలో ఉన్నాడు. అందుకే ఆయన ఈ కుష్టురోగుల దగ్గరికి వచ్చాడు. ఆయన వద్దకు రావడానికి వారు అనుమతించబడలేదు కాని ఒకవేళ వారు గట్టిగా మొరపెడితే యేసు నిశ్చయముగా వారి మొరను వింటాడు. 'యేసూ, ప్రభువా, మమ్ములను కరుణించుము' అని వారు మొరపెట్టారు. ప్రభువు ఇతరులను స్వస్థపరిచాడని వారు విని యుండొచ్చు. ఇప్పుడు తమ మీద అలాగే కనికరాన్ని చూపమని వారు ఆయనను అడుగుచున్నారు. యేసు ప్రభువు వారి మొరను వినుచున్నాడు. వారు ఎంత దయనీయంగా, ఎంత ధైర్భాగ్యులుగా అక్కడ నిలబడి యుండటాన్ని ఆయన చూచుచున్నాడు. అయితే ఆయన నయం చేయడానికి ఏ జబ్బు కష్టమైనదేమి కాదు. ఆయన హృదయము పూర్తి కరుణతో, పూర్తి కనికరముతో నిండియున్నది.

ఆయన ఈ ధైర్భాగ్యులైన దయనీయులను స్వస్థపరుస్తాడు. అది ప్రభువు ఎలా చేయును? తమను తాము యాజకులకు కనబరచుకొమ్మని ఆయన వారికి చెప్పాడు. ఆయన భావము ఏమిటి? ఇతర ప్రజలకు సమీపముగా రావడానికి వారు నిశ్చయముగా అనుమతించబడలేదు కదా?

యాజకులలో ఒక యాజకుని పని ఏమిటో మీకు తెలుసా? ఎవరికైనా కుష్ట రోగము ఉన్నదా, లేదా అని చూడటానికి యాజకుడు ఎల్లప్పుడు జాగ్రత్తగా గమనిస్తాడు. నీవు స్వస్థపడలేదని యాజకుడు చెబితే అప్పుడు ఇతర ప్రజల మధ్య మరల జీవించడానికి నీవు అనుమతించబడవు. గనుక 'నిన్ను నీవు యాజకునికి కనపరచుకోవలెను. నీవు సంపూర్ణముగా నయమైనావని



వారు నీకు చెబుతారు' అని యేసు ప్రభువు నిజానికి చెబుతున్నట్లు.

మనుష్యులు ఏమి చేశారు? వారు యాజకుల వద్దకు వెళుతారా? కాని వారు ఇంకా పూర్తిగా కుష్టురోగులే. వారు కుష్టు రోగులు కాదా? అయితే వారు వెళ్ళుచున్నారు. యేసు తమను స్వస్థపరచునని వారు నమ్ముచున్నారు గనుక ప్రభువు చెప్పింది వారు చేయుచున్నారు. అవును, వారు మందిరానికి నడుచుకొంటూ వెళ్ళుచుండగా వారి పుండ్ల మటుమాయమైనావని గమనించారు. వారు సంపూర్ణముగా స్వస్థపడ్డారు. యాజకులు ఎలాంటి కుష్టు రోగాన్ని చూడరు. వారు ఎంతగా ఆనందించుచున్నారు!

వీలైనంత వేగంగా వారు మందిరములోని యాజకుల వద్దకు వెళ్ళుచున్నారు. వారందరా? లేదు, వారందరూ కాదు. అనుకోకుండా ఒకడు ఇంకా నిలబడుచున్నాడు. అతడు వెనక్కి తిరిగాడు.... అతడు యేసు ప్రభువు వద్దకు నడుచుకొంటూ వచ్చాడు. అతడు యేసు దగ్గరికి వచ్చుచున్నాడు. వినండి, అతడు ప్రభువును ఎంత గట్టిగా స్తుతించి, ఆరాధిస్తున్నాడంటే ప్రతి ఒక్కరూ అతని మాటలను వినగలుగుతున్నారు. అతడు యేసు వద్దకు వచ్చి తన ముఖాన్ని నేలకు ఆనించి ఆయన ముందు భయభక్తులతో మోకరించాడు. అతడు ఆయనను పూర్ణ హృదయముతో ఆరాధించి వందనాలు చెల్లించాడు. అతడు యూదులైన ప్రజలకు చెందినవాడు కాదు గనుక ప్రభువు చేత స్వస్థపడటం ఒక ఆశ్చర్యకరమైన అద్భుతంగా అతడు చూశాడు. అతడు ఒక సమరయుడు! ఈ మనుష్యుడు సంతోషముగా ఉండటం మాత్రమే కాకుండా అతడు కృతజ్ఞునిగా యున్నాడు. అతని హృదయము యేసు ప్రభువు పట్ల పూర్ణమైన కృతజ్ఞతతో, ప్రేమతో నిండియున్నది. అందుకే అతడు మొదట ఆయన వద్దకు వెళ్ళాడు.

వినండి. 'పది మంది స్వస్థపడలేదా? మిగతా తొమ్మిది మంది ఎక్కడ? దేవున్ని స్తుతించి, ఆరాధించడానికి ఈ మనుష్యుడు మాత్రమే తిరిగి వచ్చాడా? అతడు పరదేశియైన సమరయుడు' అని ప్రభువు చెప్పాడు.

అలాగే ఇతర మనుష్యులు కూడ సంతోషముగా ఉన్నారు కాని నిజంగా కృతజ్ఞులుగా లేరు. వారు శరీరాల స్వస్థత విషయములో సంతృప్తి చెంది ప్రభువును అప్పటికే మరచిపోయారు. వారికి నిజమైన విశ్వాసము లేదు గనుక వారు యేసును నిజముగా ప్రేమించలేదు.



అది ఇంకా జరుగుచున్నది. అనేక మంది రోగులు స్వస్థత కొరకు ప్రార్థించుచున్నారు. నిజమే, ప్రభువు వారిని స్వస్థపరచినప్పుడు వారు సంతోషముగా ఉంటున్నారు. కాని వారు ప్రభువుకు వందనాలు చెల్లించడం మరచిపోవుచున్నారు. వారి హృదయాలలో దేవుని ప్రేమ లేదు గనుక వారు ప్రభువు లేకుండా ఉండగలరు. అది ఎంతటి విచారము!

'లేచి నిలబడి వెళ్ళుము. నీ విశ్వాసము నిన్ను బాగు చేసెను' అని ప్రభువు సమరయునితో చెప్పాడు.

మీరు అది విన్నారా? ఈ మనుష్యునికి అతని హృదయములో నిజమైన విశ్వాసము కలదు. అనగా అతనికి నూతన హృదయము ఉందని దాని అర్థము. అవును, అతడు యేసుకు కృతజ్ఞత చెల్లించి ప్రేమించిన దాన్ని బట్టి, అతడు దేవున్ని స్తుతించిన విధానాన్ని బట్టి మీరు చెప్పగలరు. అతడు దేవుని బిడ్డ. అది ఆరోగ్యకరమైన శరీరము కంటే అత్యధికముగా యోగ్యమైనది. మనము ఎన్నడూ దానిని మరచిపోకూడదు.

17. ఐదుగురు బుద్ధిగల కన్యకలు మరియు ఐదుగురు బుద్ధిలేని కన్యకలు

ఉపమానము అనగా ఒక భావంతో యేసు ప్రభువు చెప్పిన కథ అని మనకు నిశ్చయముగా గుర్తున్నది. ప్రభువు మనకు ఒకటి బోధించాలని, ఆయన మనలను హెచ్చరించాలని ఆశపడుచున్నాడు! ఇది ఐదుగురు బుద్ధిగల కన్యకలు మరియు ఐదుగురు బుద్ధిలేని కన్యకల ఉపమానము. ఇది ఐదుగురు బుద్ధిగల అమ్మాయిలు మరియు ఐదుగురు బుద్ధిలేని అమ్మాయిలను గురించిన కథ అని కూడ మీరు చెప్పవచ్చును.

సాయంత్రమైనది. సూర్యుడు అస్తమించి యున్నాడు. మరింత చీకటిగా, ప్రశాంతంగా మారుతున్నది. అయినను ఒక ప్రశాంతమైన దారిలో నడుచుచున్న పది మంది అమ్మాయిలను మనము చూచుచున్నాము. ప్రతి ఒక్కరూ ఒక నూనె దీపమును మోయుచున్నారు. ఆ దీపాలు మండుచున్నవి. అవి చక్కగా తళతళమెరిసే వెలుగును ఇస్తున్నాయి! నిజమే, దీపములో నూనె ఉన్నప్పుడు మాత్రమే అది సాధ్యము.

ఈ అమ్మాయిలు ఏమి చేయుచున్నారు? వారు ఒకరిని కలుసుకోవడానికి వెళ్ళియున్నారు. పెండ్లి కుమారుడు, అతని మిత్రులు ఈ సాయంకాలాన వస్తారు. వారు పెండ్లి కుమార్తె ఇంటికి వెళ్తారు. అక్కడే వివాహ పందిరి ఉన్నది. అక్కడ పెండ్లి కుమార్తె, ఆమె మిత్రులు పెండ్లి కుమారుడు, అతని మిత్రుల కొరకు ఎదురుచూచుచున్నారు. పెండ్లి కుమార్తె, పెండ్లి కుమారుడు ఒకరినొకరు పెండ్లి చేసుకొంటారు గనుక వారు చేరుకొన్నప్పుడు కలిసికట్టుగా పెండ్లి పందిరిలో ఉత్సహించెదరు.

ఇప్పుడు పెండ్లి కుమార్తె తన పది మంది మిత్రురాళ్ళకు ఇలా చెప్పింది, 'మీరు వెళ్ళి పెండ్లి కుమారున్ని కలుసుకోండి. అప్పుడు మీరు పెండ్లి కుమారుని



గుంపులో చేరి పెండ్లి పందిరి వరకు వారిని వెంబడించండి. కాని ఊరేగింపులో పాల్గొనే ప్రతి ఒక్కరికి మండుచున్న దీపాలు ఉండాలి గనుక మీ దీపాలను తీసుకొనిపోవడం మరచిపోవద్దు.' గనుక ఇప్పుడు ఈ అమ్మాయిలు ఎవరో మనకు తెలుసు. వారు ఎవరి కొరకు ఎదురుచూచుచున్నారో మనకు తెలుసు.

ప్రతి అమ్మాయికి మండుచున్న దీపము ఉన్నది కాని ఐదు మంది అమ్మాయిలకు చిన్న పాత్రలో అదనంగా నూనె కూడ ఉన్నది. వారు బుద్ధిగల అమ్మాయిలు. మిగతా ఐదు మందికి అదనపు నూనె లేదు. వారు బుద్ధిలేని అమ్మాయిలు.

అది మధ్యరాత్రి సమయము. 'పెండ్లి కుమారుడు వచ్చుచున్నాడు. వెళ్ళి అతన్ని కలుసుకొనండి' అనే కేకను వారు విన్నారు గనుక అనుకోకుండా వారు భయంతో మేలుకొన్నారు. వెంటనే అమ్మాయిలు దీపాలను పట్టుకొంటారు. దీపాలు కొంచెము వెలుగును మాత్రమే ఇచ్చుచున్నాయి. దీపాల్లో నూనె దాదాపుగా అయిపోయింది. వెంటనే ఐదుగురు బుద్ధిగల అమ్మాయిలు నూనెగల పాత్రను తీసుకొని దీపాలను నూనెతో నింపుకొంటారు. ఇప్పుడు అవి మరల బాగా ప్రకాశించుచున్నాయి. మరో ఐదుగురి అమ్మాయిల దీపాలు కొంచెం మాత్రమే వెలుగుతున్నాయి. తరువాత ఆ ఐదు దీపాలు ఆరిపోతాయి. దీపాలలోని నూనె పూర్తిగా అయిపోయింది. అయ్యో, ఈ విధముగా వారు పెండ్లి ఊరేగింపులో పాల్గొనలేరు!

'దయచేసి మాకు కొంచెం నూనెను ఇవ్వండి' అని వారు బుద్ధిగల అమ్మాయిలను అడిగారు.

'లేదు, మా దీపాలు కూడ ఆరిపోతాయి. మీరు వీలైనంత వేగంగా పట్టణములోకి వెళ్ళండి. మీరు ఇంకా కొంత నూనెను కొనుక్కోవచ్చును' అని వారు బదులిచ్చారు. వారు పరుగెత్తుచున్నారు. ఆలస్యము కాకుండునట్లు వారు పరుగెత్తుచున్నారు!

ఊరేగింపు మరింత సమీపముగా వచ్చియున్నది. బుద్ధిగల అమ్మాయిలు గుంపులో చేరి పెండ్లి పందిరిలోకి ప్రవేశించారు. వారంతా లోనికి వెళ్ళుచున్నారు. అప్పుడు పెండ్లి కుమారుడు ద్వారమునకు తాళము వేశాడు. ఇప్పుడు పెండ్లి విందు ఆరంభము కాగలదు.

కొంత సేపటి తరువాత బుద్ధిలేని అమ్మాయిలు తలుపును తట్టుచున్నారు. 'ద్వారము తెరువండి. మమ్ములను లోనికి రానివ్వండి' అని వారు మొరపెట్టుచున్నారు.

'మీరు ఎవరో నేను ఎరుగను' అని పెండ్లి కుమారుడు చెబుతాడు. వారు లోనికి అనుమతించబడలేదు.

ఈ కథ భావము ఏమిటి? పెండ్లి కుమారుడు యేసు ప్రభువును సూచించుచున్నది. పెండ్లి పందిరి పరలోకాన్ని సూచించుచున్నది. కాని ఈ పది అమ్మాయిలు ఎవరు? సంఘానికి వెళ్ళుచున్న ప్రజలందరి గురించి మనము ఆలోచిస్తాము. సంఘములో దేవుని బిడ్డలై నూతన హృదయాన్ని కలిగియున్న ప్రజలు ఉన్నారు. వారు బుద్ధిగల ఐదుగురు అమ్మాయిల వలె ఉన్నారు. అదనపు నూనె పాత్రను కలిగియున్న బుద్ధిగల ఐదుగురు అమ్మాయిల వలె ఈ ప్రజలు హృదయాలలో ప్రభువు నివాసాన్ని కలిగియున్నారు. కాని మారుమనసు పొందని ప్రజలు కూడ సంఘములో ఉన్నారు. వారి హృదయములో ప్రభువు నివసించడం లేదు. వారు తమతో పాటు అదనపు నూనెను కలిగియుండని బుద్ధిలేని ఐదుగురు అమ్మాయిల వలె ఉన్నారు.

అనుకోకుండా పెండ్లి కుమారుడు చేరుకొన్నాడు! ఆ విధముగానే యేసు ప్రభువు పరలోకము నుండి వచ్చును. బుద్ధిలేని అమ్మాయిలు త్వరగా అదనపు నూనెను కొనుక్కోవాలనుకొన్నారు. ఆ విధముగా తాము పరలోకములోకి వెళ్ళునట్లు మారుమనసు పొందని ప్రజలు వెంటనే ప్రభువు వైపు తిరిగి మారుమనసు పొందాలనుకొంటారు. కాని అప్పటికి చాలా ఆలస్యమైనది. వారు దు:ఖం, బాధ సదాకాలము పాటు ఉండే నరకానికి వెళ్ళవలసి యుంటుంది. తలుపును తట్టుచున్న ఆ అమ్మాయిలను గురించి ఆలోచించండి. అప్పటికే ద్వారాలు మూసివేయబడ్డాయి. వారు చాలా ఆలస్యం చేశారు! ప్రభువు వచ్చినప్పుడు ఆ విధముగానే ఉండును. మనము మరణించినప్పుడు చాలా ఆలస్యమగును గనుక మనము మారుమనసు పొందవలెను. ఇప్పుడు ఇది ఇంకా సాధ్యమే. అది చాలా ఆలస్యం కాకమునుపే మనము యేసు ప్రభువుకు మొరపెట్టవలెను.

18. యేసు సిలువ వద్ద మరియ

అది శుక్రవారము. అది పస్కా పండుగ గనుక యెరూషలేములో చాలా సందడిగా ఉన్నది.

కాని అలాగే యెరూషలేము బయట సందడిగా ఉన్నది. గొల్గొతా అని పిలువబడిన కొండ వద్ద అనేక మంది ప్రజలు ఉన్నారు. అక్కడ వారు దేనిని చూస్తున్నారు? ఆ కొండ మీద మూడు సిలువలు ఉన్నాయి. ముగ్గురు వ్యక్తులు ఈ సిలువల మీద చనిపోవలెను. ఒక హంతకుడు ఎడమ వైపున్న సిలువ మీద వేలాడుచున్నాడు. మరో హంతకుడు కుడి వైపున్న సిలువ మీద వేలాడుచున్నాడు. వారు చావడానికి పాత్రులే.

కాని మధ్యలో ఉన్న సిలువ మీదున్న మనుష్యుడు ఏమి చేశాడు? ఆయన ఏ తప్పు చేయలేదు. ఆయన ఎన్నడూ ఎలాంటి తప్పు చేయకుండా లోకంలో నిజముగా నిర్దోషియైన ఏకైక మానవునిగా ఉన్నాడు. అయనే దేవుని కుమారుడైన యేసు ప్రభువు!

కాని ఆయన మరణించవలసి వచ్చింది. తాను దేవుని కుమారుడినని ఆయన చెప్పియున్నాడు గనుక అలా జరుగాలని ఆయన శత్రువులు కోరుకొన్నారు. అందుకే వారు ఆయనను ఖైదీగా బంధించారు. వారు గెత్సమనె తోటలో ఆయన్ని చీకటిలో బంధించారు. ఆయన చెడ్డవాడు అయినట్లుగా వారు ఆయనను బంధించి తీసుకొనిపోయారు. యేసు ఏమి చేయలేదని తెలిసిన రోమా ప్రముఖ న్యాయాధిపతియైన పిలాతు వద్దకు ఆయనను తెచ్చారు. కాని అయినా యేసు సిలువ వేయబడాలని ఆయన చెప్పాడు. ఏలయనగా 'ఆయనను సిలువవేయుడి, ఆయనను సిలువవేయుడి' అని కేకలు వేయుచున్న సకల యూదులకు అతడు భయపడ్డాడు.

అనేక మంది ప్రజలు సిలువకు దగ్గరగా నిలబడి యున్నారు. కాని అక్కడ శిష్యులు లేరు. యేసు బంధీగా కొనిపోబడినప్పుడు వారందరూ పారిపోయారు. వారిలో ఏ ఒక్కరూ గొల్గొతా కొండకు రాలేదు. అయితే ఒక శిష్యుడు దారిలో ఉన్నాడు. దూరముగా అక్కడ యోహాను ఉన్నాడు. అతనికి ప్రక్కనే నడుచుచున్నది ఎవరు? ఆమె యేసు తల్లియైన మరియ! తాను చాలా అత్యధికముగా ప్రేమించిన తన బిడ్డను చూడాలని మరియ ఆశించింది. అవును, యేసు నిశ్చయముగా ఆమె బిడ్డనే! అతడు బెత్లహేము పశువుల పాకలో ఆమెకు జన్మించాడు. ఆమె దానిని చాలా బాగా ఇంకా గుర్తుంచుకొని యున్నది. పశువుల తొట్టి వద్ద కాపరులు మోకరించారు. ఆయన యూదులకు రాజుగా పుట్టి యున్నాడు గనుక తూర్పు దేశపు జ్ఞానులు భయభక్తులతో ఆయనను ఆరాధించారు! మందిరములో సుమెయోను ఆయనను తన చేతుల్లోకి తీసుకొన్నాడు. వారందరూ ఎంతో సంతోషించారు. చెప్పబడిన విషయాలన్నిటిని మరియ గుర్తు చేసుకొన్నది. ఏలయనగా ఆమె తన హృదయములో ఆ మాటలను భద్రపరచుకొన్నది.

ఆ సమయములో ఆమె హృదయములో ఎంత అత్యధికమైన ఆనందము ఉన్నది. ఇప్పుడు? ఇప్పుడు తన బిడ్డ సిలువ మీద చనిపోవడాన్ని చూచుచున్నది. ఇప్పుడు దు:ఖించినంతగా ఆమె ఎన్నడూ దు:ఖించలేదు. తన హృదయాన్ని ఖడ్గం చేధించునని గతంలో సుమెయోను చెప్పాడు. అనగా ఒక దినమున ఆమె చాలా దు:ఖంతో, చాలా దు:ఖముతో ఉండునని దాని అర్థము. అది నిజము. ఇప్పుడు ఆమె యేసును సిలువ మీద చూచుచున్నది. ఎవరూ ఆమెను ఓదార్చలేరు. ఆమె దు:ఖం ఎంత గొప్పదో ఎవరికి తెలియదు. ఎవరికి తెలియదా? ఆమె బాధ తెలిసిన వ్యక్తి ఉన్నాడు. ఆమె దు:ఖాన్ని చూచుచున్న వ్యక్తి ఉన్నాడు. ఆయన యేసు. ఆయనే స్వయముగా గొప్ప బాధను అనుభవించుచున్నాడు. కాని ఆయన తల్లిని గురించి ఇంకా పట్టించుకొనుచున్నాడు. ఆయన ఆమెను ప్రేమించుచున్నాడు గనుక ఆయన ఆమెను మరచిపోలేదు.

ఆయన ఆమెతో ఏమి చెప్పాడో వినండి. 'అమ్మా, ఇదిగో నీ కుమారుడు.' 'కుమారుడా, ఇదిగో నీ తల్లి' అని ఆయన యోహానుతో చెప్పాడు.


ప్రభువు అర్థము ఏమిటి? మరియను సంరక్షించమని ఆయన యోహానును అడుగుచున్నాడు. యోహాను ఆమెను తన స్వంత తల్లి వలె భావించవలెను. మరియ యోహానును తన స్వంత కుమారుని వలె భావించవలెను. ఒకరికొకరు ఆ విధముగా సహాయము చేసుకోవాలని యేసు ఆశించాడు. అదే జరిగింది. ఏలయనగా యోహాను మరియను తన

ఇంటికి తోడుకొని పోయాడు. ఆమె తన ఇంటిలో నివసించడానికి అనుమతించబడింది. అప్పుడు ఆమె ఏమాత్రము ఒంటరిగా లేదు. అప్పుడు వారు ఒకరినొకరు ఆదరించుకోగలరు.

వారు సిలువ నుండి వెనుదిరిగారు. మరియ తన బిడ్డకు వీడ్కోలు పలికింది కాని సదాకాలము కాదు! యేసు సిలువ మీద మరణించును కాని ఆయన మరల బ్రతుకును. ఆయన మృతులలో నుండి లేచును! ఆ తరువాత ఆయన పరలోకానికి తిరిగి వెళ్ళును. మరియ మరణించినప్పుడు ఆమె కూడ అక్కడికి వెళ్ళును. అప్పుడు ఆమె ఆయనను మహిమకరమైన సింహాసనము మీద చూచును. ఏలయనగా ఆయన రాజై యున్నాడు! అప్పుడు ఆమె ఎన్నడూ మరల దు:ఖించదు. ఆమె ఆయనను సదాకాలము పాటు స్తుతించి మహిమపరచును. ఎందుకో తెలుసా? ఎందుకంటే అతడు తన కుమారుడు మాత్రమే కాదు గాని తనకు రక్షకుడు కూడ. ఆమెను రక్షించడానికి ఆయన సిలువ మీద మరణించవలసి వచ్చింది. ఆయన ఆమె సకల పాపములకు చెల్లించాలని కోరుకొని అలా చేయవలసి వచ్చింది.

అవును, యేసు ప్రభువు తన ప్రజల సకల పాపములన్నిటి కొరకు మూల్యం చెల్లించాడు. వారికి యోగ్యమైన శిక్షను ఆయన భరించాడు. ఆయన వారికి విమోచకుడు. ఆ విధముగా వారు ఆయన చేత రక్షించబడ్డారు. ఆయన కార్యము ద్వారా వారు ఎల్లప్పుడు పరలోకములో ఉండవచ్చును. ఎందుకంటే అంతగా ఆయన వారిని ప్రేమించాడు.

ఒకవేళ మనకు మనమే మన పాపముల శిక్షను భరించవలసి వస్తే అది ఎంతగా భయానకముగా ఉండును. ఒకవేళ మనము మారుమనసు పొందకుండా మరణిస్తే అదే జరుగును కాని మారుమనసు పొందని ప్రజలను రక్షించడానికి యేసు ప్రభువు సమర్థుడు. ఆయన ఇష్టపడుచున్నాడు. అప్పుడు వారు నశించరు కాని వారు రక్షించబడుతారు. మనము బైబిలులో ఆయన స్వరమును వింటాము, 'నావైపు చూడుడి... మీరు రక్షించబడుతారు.'




19. పునరుత్థాన మరియు ఆరోహణ దినమునకు మధ్య

యేసు ప్రభువు సమాధిలో నిలిచి యుండలేదు. కాని ఆయన మరణము నుండి మరల లేచాడు. ఆయన దేవుడు గనుక ఆయన అలా చేయగలిగాడు. ఆయన తన ప్రజల యొక్క సకల పాపముల కొరకు పూర్తిగా మూల్యం చెల్లించాడు గనుక అదే జరుగాలని పరలోకమందున్న ఆయన తండ్రి కోరుకొన్నాడు. ఆయన వారి సకల శిక్షను భరించాడు.

తమ రక్షకుడు మరణించాడని వారు చాలా దు:ఖముతో ఉన్నారు గనుక తన పునరుత్థానము తరువాత యేసు స్వయముగా తనను ప్రేమించిన వారందరికి కనబరచుకొన్నాడు.

మొదటగా, కొంత మంది స్త్రీలు ఆదివారం ప్రొద్దున్నే సమాధి వద్దకు వచ్చినప్పుడు వారు ఆయనను చూశారు. సాయంత్రాన ప్రభువు శిష్యులకు కనబడ్డాడు. కాని అంతకంటే ముందు ఒంటరిగా ఉన్న శిష్యులలో ఒకరిని ఆయన వెదికాడు. అతడు ప్రభువును మూడుసార్లు ఉపేక్షించిన పేతురు. 'ఆయన ఎవరో నేను ఎరుగను' అని అతడు మూడుసార్లు చెప్పాడు. అప్పుడు పేతురు ఎంతటి దు:ఖాన్ని, విచారాన్ని అనుభవించాడు! అందుకే యేసు అతన్ని వెదికాడు. ఏలయనగా ఆయన పేతురును ప్రేమించాడు! అది పేతురుకు ఎంత అద్భుతమైనదిగా ఉండవచ్చును!

కాని యేసు ప్రభువును ప్రేమించిన ఇతర అనేక ప్రజలు దేశములో ఉన్నారు. పరలోకానికి తిరిగి వెళ్ళకముందు కూడ ప్రభువు తన్ను తాను ఈ ప్రజలకు కనబరచుకోవాలని ఆశపడ్డాడు. వారందరూ కొండకు



వచ్చియున్నారు. అలాగే యేసు కూడ కొండకు వచ్చాడు. దీని గురించి శిష్యులు ప్రజలకు చెప్పవలసి యున్నది.

అనేక మంది ప్రజలు కొండకు వెళ్ళడాన్ని మనము చూచుచున్నాము. వారందరూ యేసు ప్రభువును ప్రేమించుచున్నారు. నిశ్చయముగా వారిలో కొందరు గతంలో రోగులుగా ఉండిరి. వారు గుడ్డివారిగా లేక కుష్టు రోగులుగా ఉండి యుండొచ్చు కాని ప్రభువు వారినందరిని స్వస్థపరిచాడు. అందుకే వారు ఇప్పుడు కొండకు కూడ రాగలుగుతున్నారు.

అక్కడికి వందల కొద్ది ప్రజలు వచ్చియున్నారు! కొంత సేపటికి కొండ మీద ఐదు వందల కంటే ఎక్కువ మంది ప్రజలే ఉన్నారు! అలాగే శిష్యులు కూడ ఉన్నారు.

తమ కొరకు తన ప్రాణాన్ని అర్పించిన తమ రక్షకుడు మరియు తమ కొరకు కూడ తిరిగి లేచిన తమ రాజుయైన యేసు ప్రభువును వారందరూ సమీపించుచున్నారు.


వారు ఆయనను చూచినప్పుడు భయభక్తులతో మోకరించారు. ఆయన కేవలం మానవుడు మాత్రమే కాదు గాని దేవుడని కూడ తెలిసి వారు ఆయనను ఆరాధించుచున్నారు. అయినా కొంత మంది ఇంకా సందేహించారు. అది నిజముగా యేసుయేనా అని వారు విస్తుపోవుచున్నారు. ఆయన నిజముగా సమాధి నుండి సజీవముగా బయటకు వచ్చియున్నాడా? వారు దానిని అతి కష్టం మీద నమ్ముచున్నారు. యేసు వారికి మరింత సమీపంగా కూడ వచ్చుచున్నాడు. ఆయన నిజముగా దేవుని కుమారుడైన యేసు ప్రభువు అని తమ మట్టుకు స్పష్టముగా చూడగలుగుతున్నారు. ఆ విధముగా ప్రభువు వారి హృదయాల నుండి సకల సందేహాలను తొలగించి వారి విశ్వాసాన్ని మరింతగా బలపరిచాడు. అలాగే ప్రాముఖ్యమైన మరో విషయాన్ని యేసు ప్రభువు శిష్యులకు చెప్పాడు. వారు సకల దేశాలకు సువార్తను వ్యాపింపజేయవలెను. కాబట్టి అప్పటి నుండి శిష్యులు అపోస్తలులుగా పిలువబడ్డారు. నశించిన పాపులైన ప్రజలకు వారు చెప్పవలెను. కాని వారు యేసు ప్రభువు ద్వారా మాత్రమే రక్షించబడగలరని కూడ వారు చెప్పవలసి యుంటుంది. ఈ సందేశము ప్రపంచమంతటా ప్రకటించబడవలెను. ప్రతి ఒక్కరూ దానిని తెలుసుకొనవలెను.

కాని ఇది చేయడానికి వారు సమర్థులేనా? ఇది చేయడానికి వారు సాహసించెదరా? అనేక మంది శత్రువులు ఉండరా? అపవాది ఎంతో బలవంతుడు! ప్రజలు మారుమనసు పొంది ప్రభువు వైపు తిరుగుతారా?

యేసు చెప్పిన మాటను వినండి, 'పరలోకమందును, భూమియందును నాకు సర్వాధికారము ఇవ్వబడియున్నది. నేను మీతో ఉంటాను!' అనగా ఆయన వారికి సహాయము చేసే సర్వశక్తిమంతుడైన రాజు అని దాని అర్థము. అప్పుడు ఆయన శిష్యులు ఎవరికి భయపడనక్కర లేదు! ప్రజలు రక్షించబడేలా కూడ యేసు చూచుకొనును. ఆయన దానిని పరిశుద్ధాత్మ ద్వారా చేయును.

అపోస్తలులు మరణించిన తరువాత కూడ ఆ కార్యము కొనసాగించబడవలెను. ఇతర సువార్తీకులు, మిషనరీలు సువార్త సందేశాన్ని వ్యాప్తి చేస్తారు.

అందుకే మనము ఇంకా దేవుని సందేశాన్ని వింటున్నాము. కాబట్టి మనము దానిని భయభక్తులతో వినవలెను. ఏలయనగా ప్రభువు నశించుచున్న పాపులను ఈ సందేశములో తన వద్దకు పిలుచుచున్నాడు. ఆయన మనలను కూడ పిలుచుచున్నాడు!



20. మరియొక్క పన్నెండవ అపోస్తలుడు

యేసు ప్రభువు పరలోకానికి తిరిగి వెళ్ళాడు. మనము దాని గురించి అరోహణ దినమున ఆలోచిస్తాము. యెరూషలేముకు సమీపముగా ఉన్న ఒలీవ కొండ మీద అది జరిగినప్పుడు ప్రభువు శిష్యులు అక్కడ ఉన్నారు. ఆ తరువాత శిష్యులు యెరూషలేముకు తిరిగి వచ్చారు. చూడండి, వారందరూ కలిసి కూర్చొన్నారు. అక్కడ ఎంత మంది శిష్యులు ఉన్నారు? పన్నెండు మందియా? లేదు, పదకొండు మంది మాత్రమే. ఒక శిష్యుడు ఏమాత్రము సజీవంగా లేడు. అతడు యేసు ప్రభువును అప్పగించిన యూదా. నిశ్చయముగా అది నీకు గుర్తున్నది. యేసు ఖైదిగా కొనిపోబడినాడు. ఆయనకు మరణ శిక్ష విధించబడింది. 'అది నా తప్పిదము' అని యూదా భావించాడు. అతడు ఎంతగా భయపడ్డాడు. అతడు చాలా గొప్ప పాపము చేసియున్నాడని గమనించాడు గనుక అతడు ఎక్కువగా కలవరం చెందాడు. యూదా ఏమాత్రము జీవించాలని కోరుకోలేదు. అప్పుడు? అప్పుడు అతడు తన్ను తాను చంపుకొన్నాడు. ఎంతటి భయానకము! గనుక ఇప్పుడు పదకొండు మంది శిష్యులు మాత్రమే ఉన్నారు. వారు యేసు ప్రభువు సేవకులు. వారందరూ కూడుకొనియున్నారు. వారితో పాటు యేసు ప్రభువును ప్రేమించిన అనేక మంది ఇతర మనుష్యులు కూడ ఉన్నారు.

పేతరు ఈ మనుష్యులందరికి చెబుతున్నాడు, 'మాలో పన్నెండు మంది అనగా పన్నెండుగురు అపోస్తలులు ఉండేవారు. మీకు అది తెలుసు కాని యేసు ఏ మాత్రం ఇక్కడ లేడు. మరల పన్నెండు మంది ఉండేలా ఒకరు చేర్చబడవలెను. మనము ఏమి చేస్తామో మీకు తెలుసా? మనమందరమూ కలిసి మరొకరిని ఎన్నుకొందాము.'

ఇద్దరు మనుష్యుల పేర్లు ముందు ఉంచబడ్డాయి. వారి పేర్లు యోసేపు, మత్తీయ. 'ఈ ఇద్దరు మనుష్యులలో ఒకరు అపోస్తలునిగా ఉండవలెను. మనమందరూ ఒకరిని ఎన్నుకొందాము కాని మొదట మనము కలిసి ప్రార్థించెదము' అని పేతురు చెప్పాడు. అదే జరిగింది. వారిలో ఒకరిని నియమించమని వారు ప్రభువును అడిగారు. ఈ ఇద్దరు మనుష్యులలో ఎవరు అపోస్తలునిగా ఉండాలో ప్రభువుకు తెలుసు. అప్పుడు వారు చీట్లు వేశారు. ఎవరు ఎన్నుకోబడ్డారు? మత్తీయ. గనుక ఇప్పుడు అతడు యూదాకు బదులు అపోస్తలునిగా ఉంటాడు. మనుష్యులందరూ అంగీకరించారు. ఇప్పుడు




మరల పన్నెండు మంది శిష్యులు ఉన్నారు.

అలాగే మన సంఘములో అపోస్తలులుగా కాకుండా ఇతర దేవుని సేవకులుగా ఉండటానికి మనుష్యులు తరచు ఎన్నుకోబడుతారు. సంఘానికి కాపరి లేక సేవకుడు లేకుంటే మరో సంఘములో ఇదిరవకే కాపరిగా ఉన్న మరొకరిని మనుష్యులు ఎన్నుకోవడం తరచు జరుగుతుంది. ఈ కాపరి అప్పుడు పిలువబడ్డాడు. అనగా అతన్ని రమ్మని పిలువడానికి అతని వద్దకు ఉత్తరం పంపబడుతుంది. అప్పుడు ఒకవేళ ప్రభువు ఈ కాపరిని పంపునేమో అని మనము ప్రార్థించవలెను. కాపరి దేవుని సేవకుడు. అతడు ప్రతి ఆదివారము నాడు బైబిలులో నుండి ప్రజలకు ప్రసంగిస్తాడు.

అలాగే తరచు పెద్దలు కూడ ఎన్నుకోబడుతారు. వారు సంఘ కాపరికి సహాయపడే పెద్దలు. కాపరి ఒక్కడు మాత్రమే ప్రసంగిస్తాడు కాని ఒకవేళ కాపరి లేకుంటే పెద్దలు తరచు ప్రసంగాన్ని సంఘములో చదువుతారు.

కాపరి, పెద్దలు కూడ ప్రజలను సందర్శిస్తారు. వారు బైబిలులో ప్రభువు చెప్పిన దాని గురించి వారితో మాట్లాడుతారు. వారు ప్రత్యేకముగా రోగులను లేక బాధలో ఉన్నవారిని సందర్శిస్తారు. వారి కొరకు తరచు ప్రార్థిస్తారు. ప్రభువు వారి ప్రార్థనలకు జవాబిచ్చును. రోగులు మరల ఆరోగ్యవంతులుగా చేయబడుతారు. బాధపడుచున్న ప్రజలు ఓదార్చబడుతారు. కాపరి, పెద్దలు చేయునది అదేనా? లేదు, అది ప్రభువు చేస్తాడు కాని కాపరి, పెద్దలు దేవుని సేవకులుగా అనుగ్రహించబడ్డారు. అందుకే వారు కార్య-నిర్వాహకులుగా పిలువబడ్డారు. మిగతా ప్రతి ఒక్కరి వలె వారు పాపులైన వ్యక్తులే. కాని సంఘములోని ప్రజలను సంరక్షించడానికి ప్రభువు వారిని ఇంకా వాడుకోవాలని కోరుచున్నాడు.

కాపరి ప్రసంగించినప్పుడు లేక పెద్ద ప్రసంగాన్ని చదివినప్పుడు అప్పుడు ప్రభువు ప్రజలను మారుస్తాడు, పిల్లలను కూడ మారుస్తాడు! కాబట్టి ప్రార్థనాపూర్వకమైన హృదయముతో మనము సంఘములో భక్తి శ్రద్ధలతో వినవలసి యుంటుంది. అనగా మన హృదయములో నిదానముగా ప్రార్థించి 'ప్రభువా, నన్ను కూడ రక్షించండి. నేను మీ బిడ్డలలో ఒకరిని కావచ్చా?' అని అడుగాలని కూడ దాని అర్థము.



21. కుంటివాడు స్వస్థపరచబడుట

పెంతుకోస్తు పండుగ దినము వచ్చింది. పరిశుద్ధాత్ముడు వస్తాడని యేసు ప్రభువు వాగ్దానము చేసియున్నాడు గనుక పెంతుకోస్తు నాడు పరిశుద్ధాత్ముడు వచ్చాడని మీకు నిశ్చయముగా గుర్తున్నది. అది జరుగాలని శిష్యులు కనిపెడుతూ కలిసికట్టుగా ప్రార్థించుచున్నారు. ఆ తరువాత యేసు ప్రభువును గురించి ప్రజలందరికి చెప్పడం శిష్యులు మొదలుపెట్టారు. ఇది చేయడానికి పరిశుద్ధాత్ముడు వారిని సమర్థులనుగా చేశాడు. శిష్యులు ప్రభువు సేవకులు. చాలా మంది ప్రజలు మారుమనసు పొందారు. అది పరిశుద్ధాత్మ కార్యము.

చూడండి, అక్కడ చాలా మంది ప్రజలు నడుచుచున్నారు. వారందరూ ఒకే దారిలో వెళ్ళుచున్నారు. వారు ఎక్కడికి వెళ్ళుచున్నారు? వారందరూ దేవుని ఇల్లయిన మందిరానికి వెళ్ళుచున్నారు. వారు ప్రభువుకు ప్రార్థించడానికి, మరియు బలులను తేవడానికి వెళ్ళుచున్నారు.

మందిరానికి వెళ్ళే దారిలో ఎవరు కూడ ఉన్నారో మీకు తెలుసా? ఇద్దరు అపోస్తలులైన పేతురు, యోహానులు. వారు మందిరములో దేవునికి ప్రార్థించాలనుకొన్నారు కాని ప్రభువు గురించి కూడ ప్రజలకు చెప్పాలని ఆశించారు. వారు అలా చేసినప్పుడు పరిశుద్ధాత్ముడు నిశ్చయముగా అనేక మందిని మార్చి వారికి నూతన హృదయాన్ని ఇస్తాడు. అప్పుడు వారు ప్రభువును ప్రేమించి ఆయనను సేవించాలని ఆశిస్తారు. దారికి ఒక వైపు చూడండి! ఎవరు అక్కడ కూర్చొన్నారు? అతడేమి చేయుచున్నాడు? ప్రజలు దాటి వెళ్ళుచున్నప్పుడు ఒక మనుష్యుడు తన చేతిని చాచాడు. 'నీవు నాకు ఏదైనా ఇస్తావా?' అని దాని అర్థము. ఎందుకు అతడు అలా చేయుచున్నాడు? ఇతరులందరి వలె ఎందుకు అతడు నడువడం లేదు? అతడు కుంటివాడు గనుక నడువలేడు. అతడు ఎన్నడూ నడువలేకపోయాడు. అతడు చిన్నతనములో ఇతర బాలులతో పాటు పరుగెత్తలేకపోయాడు. ఎందుకంటే అతడు పుట్టినప్పుడే కుంటివానిగా యున్నాడు. ఎంతటి విచారము! అతడు నడువలేడు గనుక అతడు డబ్బును సంపాదించలేడని కూడ దాని అర్థము. అందుకే అతడు చాలా బీదవానిగా ఉన్నాడు. అతడు బిచ్చగాడైనాడు. ఒకవేళ ప్రజలు ఏమైనా డబ్బును ఇస్తేనే అప్పుడు అతడు ఆహారాన్ని కొనుక్కోగలడు. గనుక అతడు తన చేతిని బయటికి చాచి 'నాకు ఎవరైనా కొంత డబ్బు ఇస్తారా?' అని అడుగుతూ ఉన్నాడు.

కొంత మంది ప్రజలు అతనికి కొంత డబ్బును ఇచ్చుచున్నారు. అప్పుడు అతడు చాలా సంతోషముగా కనబడుచున్నాడు. ఇతరులు అతనిని చూడకుండానే దాటుకొంటూ వెళ్ళుచున్నారు. ఎంతటి విచారము! అక్కడికి పేతురు, యోహానులు వచ్చుచున్నారు. వారు రావడాన్ని బిచ్చగాడు చూచుచున్నాడు. అతడు తన చేతిని చాచి 'నాకు ఏమైనా ఇస్తారా?' అని అడిగాడు.

పేతురు, యోహానులు అలాగే నిలబడ్డారు. 'మావైపు చూడు' అని పేతురు చెప్పాడు.

'ఇప్పుడు నేను ఖచ్చితముగా ఏదైనా పొందుకొంటాను' అని బిచ్చగాడు అనుకొంటున్నాడు.

'మా వద్ద బంగారము, వెండి లేదు' అని అప్పుడు పేతురు అతనితో చెప్పాడు. అనగా 'మా వద్ద ధనము లేదు' అని దాని అర్థము.

'కాని నీవు ఇంకా ఒకటి పొందుకొంటావు. డబ్బును కాదు మరొకటి' అని పేతురు చెప్పాడు.

అయితే పేతురు వద్ద ఉన్నదేమిటి? పేతురు వద్ద ఏమి లేదు కాని యేసు ప్రభువు వద్ద చాలా అత్యధికంగా ఉన్నది. ఆయన వద్ద ప్రతి ఒక్కటి ఉన్నది. ప్రజలు కలిగియుండగలిగే దాని కంటే ఎక్కువగానే ఆయన ఇవ్వగలడు. పేతురు ప్రభువు సేవకుడు గనుక ఇప్పుడు ప్రభువు నుండి ఏదైనా ఈ మనుష్యునికివ్వడానికి పేతురు అనుమతించబడ్డాడు.

'నాకు కలిగినదే నేను నీకు ఇచ్చుచున్నాను. యేసు ప్రభువు నామములో లేచి నిలబడి నడువు!' అని పేతురు చెప్పాడు. అదే సమయములో పేతురు తన కుడి చేతితో అతడు పాదాల మీద నిలబడేలా పైకి లేపాడు. కుంటివాడు దానిని అనుభూతి చెందుచున్నాడు. అతని కాళ్ళలో బలము పెరిగింది. చూడండి. అతడు నిలబడగలుగుచున్నాడు. అతడు నడువగలుగుచున్నాడు! అది బంగారము కంటే మరింత విలువైనది. ఇప్పుడు అతడు ఎన్నడూ అడుగని దాని


కంటే మించిన దానిని పొందుకొన్నాడు! అతడు ఎంత సంతోషముగా ఉన్నాడు! యేసు ప్రభువు ఈ కార్యం చేసియున్నాడు.

ఇప్పుడు అతడు ఏమి చేయబోవుచున్నాడు? అతడు ఇంటికి వెళ్ళునా? లేదు, అతడు మందిరానికి వెళ్ళుచున్న అపొస్తలులతో చేరాడు. ఎందుకు? అతడు దేవునికి వందనాలు చెల్లించాలనుకొన్నాడు. వినండి, అతడు ప్రభువును స్తుతిస్తూ మహిమపరిచాడు. అతడు సంతోషముతో గెంతులు వేయుచున్నాడు!

నడుచుచూ, గెంతులు వేయుచున్న అతన్ని ప్రజలందరూ చూచుచున్నారు. వారు ఆశ్చర్యముతో చూచుచున్నారు. 'ఎంత గొప్ప అద్భుతము జరిగింది. అపొస్తలులు దానిని చేసియున్నారు' అని వారు చెప్పారు.

కాని పేతురు చెప్పాడు, 'లేదు, మేము ఈ అద్భుతము చేయలేదు కాని యేసు ప్రభువే దానిని చేసియున్నాడు. అవును, మీరు సిలువ మీద యేసు ప్రభువును చంపివేశారు. అది భయంకరమైన పాపము కాని ఆయన మరల బ్రతికాడు. ఇప్పుడు ఆయన పరలోకములో ఉన్నాడు. ఆయన ఈ కుంటివాన్ని స్వస్థపరిచాడు. కాని ఇంకా యేసు ప్రభువు ఏమి చేయాలనుకొన్నాడో మీకు తెలుసా? ఆయన మీ భయంకరమైన పాపములను క్షమించడానికి ఇష్టపడుచున్నాడు. మేము ఆయన సేవకులము గనుక మేము దీనిని మీకు చెప్పవలసి యున్నది. 'నా వైపు తిరుగుడి. అప్పుడు నేను మీ పాపములను క్షమింతును. నేను రక్షకున్ని గనుక నేను మరల మిమ్ములను సంతోషస్థులనుగా చేయుదును' అని ప్రభువు ఆయన మీ అందరితో చెబుతున్నాడు.

అలాగే పెద్దవారికి, చిన్నపిల్లలమైన మనకు ప్రభువు అదే చెబుతున్నాడు. ఆయన మన పాపములను కూడ క్షమించాలని కోరుచున్నాడు. ఆయన మనలను కూడ రక్షించాలనుకొనుచున్నాడు. అంతేగాక, 'నా వైపు తిరుగండి' అని ఆయన చెబుతున్నాడు.



22. చెరసాలలో అపోస్తలులు

సాయంకాలమైనది. కాని పేతరు, యోహానులు ప్రసంగాన్ని కొనసాగించుచూనే యున్నారు. వారు యేసు ప్రభువు గురించి చెబుతూనే ఉన్నారు.

ఇది ప్రజలందరికి నచ్చిందా? లేదు, ఆ ముఖాలను చూడండి! అక్కడ కొంత మంది ప్రముఖులు నిలబడియున్నారు. వారి ముఖాలు కోపంగా ఉన్నాయి. వారు యాజకులు, ఇతర జ్ఞానులు. సైన్యాధిపతి నడుస్తుండగా వెనక సైనికులు అక్కడికి చేరుకొన్నారు. వారందరూ అపోస్తలులకు, యేసు ప్రభువుకు శత్రువులు. వారు మరింతగా కోపగించుకొనుచున్నారు. అప్పుడు అనుకోకుండా సైనికులు అపోస్తలులను అదుపులోకి తీసుకొని చెరసాలకు తెచ్చారు! వారు రాత్రంతా అక్కడ ఉండవలసి వచ్చింది. మరునాడు వారికి శిక్ష విధించబడును! మరునాడు పొద్దున్నే పేతురు, యోహానులు చెరసాల నుండి బయటకు కొనిపోబడ్డారు. కొంత సేపటి తరువాత వారు ప్రధాన యాజకుడు, అనేక ఇతర ప్రముఖుల ముందు నిలబడ్డారు. వారు నిజానికి కోర్టు ఆవరణలో ఉన్నారు. ఆ కోపిష్టి మనుష్యులు వారికి న్యాయాధిపతులు. అపోస్తలులు చేసిన తప్పును గురించి వారు విచారణ చేపట్టారు. అప్పుడు వారు నిశ్చయముగా శిక్షించబడుతారు.



వినండి, 'ఈ కుంటివాన్ని మీరు ఎలా స్వస్థపరిచారు?' అని వారు పేతురు, యోహానులను అడిగారు.

దాని గురించి వివరించడానికి అపోస్తలులు ఇబ్బంది పడలేదు. పేతురు చెప్పాడు, 'యేసు ప్రభువు అది చేశాడు. అవును, మీరు ఆయనను సిలువ వేశారు. కాని ఆయన మరల లేచియున్నాడు. ఇప్పుడు ఆయన పరలోకములో ఉన్నాడు. ఆయన ఈ గొప్ప అద్భుతాన్ని చేశాడు. ఆయన రక్షకుడు కూడ. ఆయన మాత్రమే చేశాడు కాని మరెవరూ కాదు.'

పేతురు ఏమాత్రము భయపడటం లేదని మీరు చూచుచున్నారా?

చూడండి, అపోస్తలులతో పాటు నిలబడియున్నది ఎవరు? కుంటివాడైన మనుష్యుడు. అతడు అపోస్తలులకు మిత్రుడైనాడు గనుక అతడు వారికి సమీపముగా ఉండాలని భావించాడు.

పేతురు మాటలను విన్న ప్రముఖులు ఆశ్చర్యపోయారు. అతడు అంత చక్కగా ఎలా మాట్లాడుచున్నాడో వారికి అర్థము కాలేదు. అతడు ఎక్కడ నేర్చుకొన్నాడు? యేసు ప్రభువు దీనిని పరిశుద్ధాత్మ ద్వారా సాధ్యము చేయగలడని వారికి అర్థము కాలేదు.

కొన్ని నిమిషాల పాటు అపోస్తలులు కోర్టు గది బయటకు వెళ్ళవలసి వచ్చింది. అప్పుడు న్యాయాధిపతులు త్వరగా కలిసి చర్చించుకోవచ్చు. 'అవును, ఒక గొప్ప అద్భుతము జరిగింది. వారు ఏ విధమైన తప్పు చేయలేదు గనుక వారు శిక్షకు పాత్రులు కారు. మనము వారికి ఏమి చెబుదామో మీకు తెలుసా? యేసు ప్రభువు గురించి ప్రజలు ఇక ఏమాత్రము మాట్లాడకూడదు' అని ఈ ప్రముఖ మనుష్యులు ఒకరితో మరొకరు చెబుతున్నారు.

పేతురు, యోహానులు గది ఆవరణములోకి వచ్చియున్నారు. 'మీరు వెళ్ళిపోవచ్చు కాని యేసు ప్రభువును గురించి ప్రజలతో మాట్లాడటానికి మీరు ఏమాత్రమును అనుమతించబడరు' అని న్యాయాధిపతులు వారితో చెప్పారు.

కాని మేము ఏవిధముగానైనా మాట్లాడెదము. ఎందుకంటే ప్రభువు అదే కోరుచున్నాడు. మేము ప్రభువుకు లోబడవలెను' అని పేతురు చెప్పాడు.


ఇప్పుడు న్యాయాధిపతులు ఎంతగా కోపగించుకొంటున్నారు! అయినను అద్భుతాన్ని గురించి ప్రజలందరికి తెలుసు గనుక వారు అపొస్తలులను శిక్షించడానికి సాహసించలేదు. వారు నిజానికి శిక్షకు పాత్రులు కారని ప్రజలకు కూడ తెలుసు. వారు మరింత కోపముతో 'ఇప్పటి నుండి మీ నోళ్ళను మూసుకొని యుండవలెను. దానిని మనసులో ఉంచుకొనుడి' అని వారు మరల గట్టిగా చెప్పారు.

వెళ్ళిపోవడానికి పేతురు, యోహానులు అనుమతించబడ్డారు. వారు ఇతర అపొస్తలుల వద్దకు వచ్చారు. అలాగే యేసు ప్రభువును ప్రేమించే ప్రజలతో పాటు అనేక మంది మిత్రులు ఉన్నారు. ఇప్పుడు ఈ అపొస్తలులు, మిత్రులు ఏమి చేయబోవుచున్నారు? వినండి, వారు కలిసికట్టుగా ప్రార్థించడం మొదలుపెట్టారు. వారు చెప్పారు, 'ప్రభువా, యేసు ప్రభువునకు మాత్రమే గాక మాకు కూడ అనేక మంది శత్రువులు ఉన్నారు. కాని మీరు సకల శత్రువులందరి కంటే బలవంతుడవు గనుక నీవు మమ్ములను నిరంతరం సంరక్షించుతావా? ప్రభువా, నీ గురించి అపొస్తలులు నిరంతరం ప్రకటించేలా నీవు చూసుకొంటావా? నీవు అద్భుతాలను చేస్తూనే ఉంటావా? నీవు అనేక మంది ప్రజలను నీ వైపుకు తిప్పుకొంటావా?'

ఆ విధముగా వారు ప్రార్థించారు. ప్రభువు వారి ప్రార్థనకు జవాబిచ్చాడు. అనుకోకుండా వారు ఉంటున్న ఇల్లు వణకడం మొదలైనది గనుక వారు దానిని గమనించారు. అంతగా దేవుడు బలవంతుడు! ఇప్పుడు ప్రభువు తమతో ఉన్నాడని వారికి నిశ్చయముగా తెలుసు. ఆయన వారికి సహాయము చేయును. ఆయన వారిని శత్రువుల నుండి కాపాడును.

దేవుడు సకల శత్రువుల కంటే బలవంతుడనే విషయము చక్కని విషయము. ప్రభువు దానిని మరింతగా చూచుకొనుచున్నాడు గనుక అనేక మంది ప్రజలు మారుమనసు పొందుచున్నారు.

ప్రభువు దానిని ఇంకా చేయుచున్నాడు. 'ప్రభువా, నీవు మమ్ములను కూడ మార్చుతావా?' అని మనము తరచు ఆయనను అడుగవలెను.



23. అననీయామరియు సప్పీరా ప్రభువుతో అబద్ధమాడుట

అప్పటికే అనేక మంది ప్రజలు ప్రభువునందు విశ్వాసము ఉంచియున్నారు. కనీసం ఐదు వేల మంది ప్రభువును ప్రేమించుచున్నారు. వారు ఒకరినొకరు ప్రేమించుకొనుచున్నారు. అది కనిపించుచున్నది. చూడండి! ధనవంతులైన ప్రజలు అపొస్తలుల వద్దకు ధనాన్ని తెచ్చుచున్నారు. 'ఇది బీద ప్రజలకు' అని వారు చెబుతున్నారు.



ఆ ధనవంతులైన ప్రజలలో బర్నబా ఒకడు. అతని వద్ద పెద్ద మొత్తంలో పొలము ఉంది. అతడు ఈ పొలాన్ని అమ్మి ధనాన్ని అపొస్తలులు పాదముల వద్ద ఉంచాడు. అవును, అతడు ప్రభువును ప్రేమించుచున్నాడు. అతడు బీద ప్రజలను కూడ ప్రేమించుచున్నాడు. అందుకే అతడు వారికి సహాయము చేయాలని అనుకొన్నాడు.

అలాగే అననీయా, అతని భార్యయైన సప్పీరాల వద్ద పొలము ఉంది. 'మన పొలాన్ని కూడ అమ్మివేద్దామా?' అని వారు ఒకరితో మరొకరు చెప్పుకొన్నారు. పొలాన్ని అమ్మివేసి 'మనము కూడ ధనాన్ని మొత్తం అపొస్తలుల వద్దకు తెద్దామా?' అని వారు చెప్పుకొన్నారు. లేదు, అలా చేయడం వారికి ఇష్టము లేదు. కొంత ధనాన్ని తమ మట్టుకే ఉంచుకోవాలని వారు ఆశించారు. 'మనము ధనాన్ని మొత్తం ఇస్తున్నట్లుగా నటిద్దాము. అప్పుడు బర్నబా వలె మనము కూడ మంచి వ్యక్తులమని ప్రజలు భావిస్తారు' అని వారు ఒకరితో మరొకరు చెప్పుకొన్నారు.

వారు నిజముగా బీద ప్రజలను ప్రేమించడం లేదని మీరు చెప్పగలరు. వారు సకల ఘనతను పొందాలని ఆశించారు. వారు తమను తామే ప్రేమించుకొన్నారు. వారికి గర్విష్టియైన దుష్ట హృదయము కలదు. వారు దేవుని బిడ్డల వలె కనబడుచున్నారు కాని నిజానికి వారు దేవుని బిడ్డలు కాదు.

మనందరికి గర్విష్టియైన దుష్ట హృదయము ఉన్నది. బర్నాబా వలె నూతన హృదయాన్ని పొందడం ఎంతగా ఆవశ్యకమైనది!

అపొస్తలులు ఉన్న ఇంటికి అననీయ వెళ్ళుచున్నాడు. అతడు ఒక పెద్ద డబ్బు సంచిని మోసుకెళ్ళుచున్నాడు. చాలా మంది ప్రజలు అతని వైపు చూచుచున్నారు. 'బర్నబా వలె అననీయ కూడ తన భూమిని అమ్మివేశాడు. ఇప్పుడు అతడు కూడ సమస్త ధనాన్ని అపొస్తలుల వద్దకు తెచ్చుచున్నాడు' అని ప్రజలు భావించుచున్నారు. అవును, ఇదే వారు ఆలోచిస్తున్నారు. కాని అది నిజము కాదు.

అననీయ పేతురుకు పెద్ద ధనపు సంచిని ఇచ్చాడు. కాని పేతురుకు అసలు సంతోషమే లేదు. అతడు



చెప్పాడు, 'అననీయా, నీవు ప్రజలను మోసగించగలవు కాని నీవు ప్రభువును మోసగించలేవు. ఇది సమస్తమైన ధనము కాదని నీవు నిజాయితీగా చెప్పవలసి యుండెను. నీవు ప్రతి ఒక్కటి ఇవ్వనక్కర లేదు గనుక అది అంగీకరించబడి యుండేది. కాని ఇప్పుడు నీవు ప్రజలకు మాత్రమే గాక దేవుడైన పరిశుద్ధాత్మకు అబద్ధమాడుచున్నావు. ఇప్పుడు నీ హృదయములో అపవాది నివసించుచున్నాడని నేను చూచుచున్నాను. నీవు దేవుని బిడ్డవు కాదు గాని అపవాది బిడ్డవు.' ఇప్పుడు ఏమి జరుగుచున్నది? అననీయ నేల మీద పడిపోయాడు. కొంత మంది మనుష్యులు త్వరగా అతని వద్దకు పరిగెత్తుకొని వచ్చారు కాని అప్పటికే ఆలస్యమైనది. అతడు మరణించాడు! ఎంతటి భయానకము! అది దేవుని శిక్ష. అననీయాను వెంటనే మోసుకొని వెళ్ళి పాతి పెట్టారు.

కొన్ని గంటలు గతించాయి. అననీయా రావడం ఇంకా ఎందుకు ఆలస్యమైతున్నదని ఇంటి వద్ద ఉన్న సప్పీరా విస్తుపోవుచున్నది. ఏమి జరిగింది? ఆమె వెళ్ళి చూసింది. ఆమె అపోస్తలుల ఇంటికి వచ్చింది. ధనము సంచి ఇంకా అక్కడే ఉన్నది. పేతురు సప్పీరాను చూసి 'సప్పీరా, భూమిని అమ్మగా మీరు పొందుకొన్న సమస్తమైన ధనము ఇదేనా?' అని అడిగాడు.

'అవును, ఇదే సమస్తమైన ధనము' అని ఆమె చెప్పింది. ఇప్పుడు ఆమె కూడ అదే అబద్ధాన్ని చెబుతున్నది.

'మీరిద్దరూ పరిశుద్ధాత్మకు అబద్ధమాడటం ఎంతగా భయానకము. నీ భర్త చనిపోయాడు. అతడు పాతిపెట్టబడ్డాడు. ఇప్పుడు నీవు కూడ మరణించెదవు. అది దేవుని శిక్ష' అని పేతురు గట్టిగా చెప్పాడు.

చూడండి, సప్పీరా కూడ నేల మీద పడి వెంటనే మరణించింది. మనుష్యులు ఆమెను మోసుకొనిపోయి ఆమె భర్త ప్రక్కనే ఆమెను పాతిపెట్టారు. జరిగిన దానిని గురించి అనేక మంది ప్రజలు వినుచున్నారు. వారు ఎంతగా విభ్రాంతి చెందారు! ఇప్పుడు దేవుడు నిజమైనవాడు, సత్యవంతుడు గనుక పాపము ఎంతగా భయంకరమైనదో, దేవుడు పాపులను ఎంతగా శిక్షించునో వారు ఇప్పుడు గ్రహించుచున్నారు.

అవును, మనము ప్రజలకు అబద్ధము చెప్పగలము కాని ప్రభువు మన హృదయాన్ని చూస్తాడు. మనము అబద్ధమాడుచున్నామో లేదో ఆయనకు తెలుసు.


మనము ప్రభువుకు ఏమి చెప్పాలో మీకు తెలుసా? 'ప్రభువా, నాకు దుష్ట హృదయము ఉన్నది. అందుకే నేను కొన్నిసార్లు అననీయా, సప్పీరాల వలె అబద్ధాలు చెబుతున్నాను. అందుకే నాకు నూతన హృదయము అవసరము. ప్రభువా, నీవు నాకు అది ఇస్తావా? ఆ భయంకరమైన పాపముతో పోరాడటాన్ని నీవు నాకు నేర్పిస్తావా?'

24. మరల చెరసాలలో

అపోస్తలులు నిరంతరం ప్రసంగిస్తున్నారు. అద్భుతాలను చేసేలా కూడ ప్రభువు వారిని అనుమతించుచున్నాడు. వారు రోగులను సందర్శించినప్పుడు ప్రభువు వారిని స్వస్థపరుస్తున్నాడు. నడువలేని ప్రజలు అపోస్తలుల వద్దకు మోయబడి తేబడ్డారు. ఇతర పట్టణాలు, గ్రామాల నుండి కూడ రోగులు వారిని చూడటానికి వచ్చారు. వారందరూ స్వస్థపడ్డారు కాని అత్యంత ప్రాముఖ్యమైన విషయం ఏమిటో మీకు తెలుసా? ప్రభువు అనేక మందిని మార్చుచున్నాడు. అనేక మంది దేవుని బిడ్డలుగా మారుతున్నారు. అప్పుడు మాత్రమే నీవు నిజముగా సంతోషించగలవు!

ఇప్పుడు ఏమి సంభవించుచున్నది? మరల అక్కడికి సైనికులు వచ్చుచున్నారు. వారు అపోస్తలులందరిని నిర్బంధించారు. వారు మరల చెరసాలకు వెళ్లవలసి వచ్చింది. అదే జరుగాలని శత్రువులైన ప్రధాన యాజకుడు, ఇతర ప్రముఖ వ్యక్తులు కోరుచున్నారు. వారు న్యాయధిపతులు. మీకు నిశ్చయముగా అది గుర్తుండవచ్చును. ఆ రాత్రంతయు అపోస్తలులు చెరసాలలో ఉండవలెను. మరునాడు తెల్లారి న్యాయాధిపతుల చేత వారికి శిక్ష విధించబడుతుంది.

చీకటిగా ఉన్నది. ప్రతి ఒక్కరూ నిద్రించుచున్నారు. కాని ప్రభువు నిద్రించడము లేదు. ఆయన పరలోకము నుండి చెరసాలకు దూతను పంపాడు. దూత ఏమి చేయును? అతడు చెరసాల ద్వారాలను తెరచుచున్నాడు. ఈ దూత ఎంతటి బలమైన దూత! అప్పుడు 'చెరసాల నుండి బయటికి రా. మీరు మరల మందిరానికి వెళ్ళి



ప్రజలకు బోధించవలెను. ఇదే చేయాలని ప్రభువు కోరుతున్నాడు' అని దూత అపొస్తలులతో చెప్పాడు.

అపొస్తలులు లోబడ్డారు. తెల్లారగానే వారు గత రోజు చేసిన విధముగానే రక్షకుడైన యేసు ప్రభువును గురించి ప్రజలకు మరల బోధించుచున్నారు.

ఆ ఉదయానే న్యాయాధిపతులు కూడుకొన్నారు. రాత్రివేళ ఏమి సంభవించిందో వారికి తెలియదు. 'వెళ్ళి చెరసాలల నుండి అపొస్తలులను మా వద్దకు తీసుకొని రండి' అని వారు సైనికులకు చెప్పారు.

కొంత సేపటి తరువాత సైనికులు మరల వచ్చారు. కాని అపొస్తలులు లేకుండా వచ్చారు. 'చెరసాల ద్వారాలు తాళం వేసియున్నాయి. కాని అక్కడ అపొస్తలులు లేరు. చెరసాల ఖాళీగా ఉంది' అని వారు చెప్పారు.

'అది ఎలా జరిగియుండవచ్చు?' అని న్యాయాధిపతులు ఒకరినొకరు అడుగుచున్నారు.

అనుకోకుండా మరొకరు గదిలోకి వచ్చాడు. 'అపొస్తలులు మందిరములో నిలబడి ప్రజలకు బోధించుచున్నారు' అని అతడు చెప్పాడు. ఇప్పుడు సైనికులు అపొస్తలులను తీసుకొని రావాలి. ప్రజలు వారి వైపు కోపముతో చూచుచున్నారు గనుక సైనికులు కొంచెం భయపడ్డారు. అపొస్తలులు ఎలాంటి తప్పిదము చేయలేదు గనుక వారు నిజానికి సైనికులను రాళ్ళతో చంపుతారు. వారు రోగులను స్వస్థపరచుచున్నారు! అయితే సైనికులతో అపొస్తలులు వెళ్ళడానికి సిద్ధపడ్డారు. వారు ఏమాత్రము భయపడుట లేదు. కొంత సేపటి తరువాత వారు ప్రముఖులైన న్యాయాధిపతుల ముందు నిలబడ్డారు.

'ఆ నామములో మరల బోధించవద్దని మేము మీకు చెప్పియుండలేదా?' అని ప్రధాన యాజకుడు గట్టిగా అడుగుచున్నాడు. మీరు అది వింటున్నారా? 'ఆ నామములో' అని అతడు చెప్పాడు. యేసు ప్రభువు నామములో అని అతని భావము. అతడు యేసును ఎంతగా ద్వేషించుచున్నాడంటే ఆయన పేరు ఉచ్చరించడానికి కూడ అతనికి ఇష్టము లేదు.

వినండి: అపొస్తలులు ఇచ్చిన జవాబు ఏమిటి?

'యేసు ప్రభువును గురించి ప్రజలందరికి చెప్పవలెనని ప్రభువు మమ్ములను కోరుచున్నాడు. మేము ప్రభువుకు లోబడవలెను. మీరు యేసును సిలువవేసి చంపివేశారు. కాని దేవుడు ఆయనను మరల సజీవునిగా చేశాడు. ఆయనే రక్షకుడు. ఆయన ప్రజలను రక్షించి వారి పాపాలను క్షమించాలని కోరుతున్నాడు. ఆ విషయాన్ని పరిశుద్ధాత్ముడు చూసుకొంటాడు.'

అప్పుడు ఆ ప్రాంతం చాలా నిశబ్ధముగా ఉన్నది. కాని ఇప్పుడు న్యాయాధిపతులు ఎంత కోపముగా ఉన్నారో చూడండి. 'మనము అపొస్తలులందరిని చంపివేద్దామా?' అని వారు ఒకరితో మరొకరు చెప్పుకొంటున్నారు.

న్యాయాధిపతులలో తెలివైన మనుష్యుడు ఒకడు ఉండటం సంతోషదాయకము. అతని పేరు గమాలీయేలు. అతడు ఏదో చెప్పాలని భావించాడు కాని మొదట అపొస్తలులు గది బయటకు వెళ్ళవలసి యున్నది. అప్పుడు అతడు చెబుతున్నాడు, 'ఒకవేళ వారు నిజమైన దేవుని సేవకులు కాకుంటే అప్పుడు పరిస్థితులు వెంటనే మారిపోతాయి. వారి మాటను ప్రజలు ఏమాత్రము వినరు. కాని ఒకవేళ వారు నిజమైన దేవుని సేవకులైతే మనము వారికి ఎలాంటి హాని చేయకూడదు. ఎందుకంటే మనము నిజానికి దేవునికి విరోధముగా పోరాడినవారమైతాము.'

'అవును, గమాలీయేలు చెప్పినది నిజమే' అని ఇతర న్యాయాధిపతులందరూ అంగీకరించారు.

అపొస్తలులను తిరిగి గదిలోకి పిలిచారు. 'గుర్తుంచుకోండి, మీరు యేసు నామము గురించి ఏమాత్రము మాట్లాడవద్దు' అని ప్రధాన యాజకుడు గట్టిగా చెప్పాడు. అప్పుడు వారు వెళ్ళిపోవచ్చు కాని మొదట వారిని కొట్టారు. వారు ఎంతో బాధను భరించారు. అయినా అపొస్తలులు నిజానికి సంతోషించుచున్నారు. 'మమ్ములను కొట్టడం దారుణమే కాని యేసు ప్రభువు కొరకు దానిని మేము సంతోషముగా అనుభవిస్తాము. ఎందుకంటే మేము ఆయనని ప్రేమించుచున్నాము మరియు మేము ఆయన సేవకులము' అని వారు చెప్పారు.


25. పరిచారకులు

ప్రతి ఆదివారము నాడు సంఘములో పరిచారకులు కూర్చోవడాన్ని మనము చూచుచున్నాము. పాడే సమయంలో వారు కానుకల సంచులతో చుట్టు వెళుతారు. మనము ఆ సంచుల్లో ధనాన్ని వేయవచ్చును. మొదటి సంచి బీద ప్రజలకు సంబంధించింది. అనేక మంది బీద ప్రజలు ఉన్నారు. వారిలో కొందరు మన సంఘానికి కూడ వస్తారు. ఆ విషయము పరిచారకులకు తెలుసు. వారు ధనాన్ని ఈ ప్రజలకు ఇస్తారు. మనతో పాటు సంఘానికి రాని అనేక మంది బీద ప్రజలు కూడ ఉన్నారు. కొంత మంది సుదూరమైన బీద దేశాలలో నివసించుచున్నారు. అప్పుడు ధనము వారికి పంపబడుతుంది. ఆహారము, బట్టలు కూడ పంపబడుతాయి. మనము బీద ప్రజలను మరచిపోకూడదు.

అపొస్తలులు ప్రసంగించడం ఆరంభించినప్పుడు ఇంకా పరిచారకులు లేరు. బీదలకు ధనాన్ని ఇచ్చేది స్వయంగా అపొస్తలులే. ధనవంతులైన ప్రజలు తమ ఇండ్లను, పొలాలను అమ్మి ధనాన్ని అపొస్తలుల వద్దకు తేవడము మీకు గుర్తున్నదా?

ఈ విషయములో అపొస్తలులు చాల్వాక లేకుండా ఉన్నారు. అప్పుడు ఏమి జరిగింది? కొంత మంది బీద ప్రజలు అనుకోకుండా ఏమి పొందుకోలేదు. వారు విధవరాళ్ళు. అనగా తమ భర్తలు చనిపోయిన స్త్రీలని అర్థము. వారి కొరకు ధనాన్ని సంపాదించేవారు ఎవరూ వారికి లేరు. వారిని అలా విస్మరించడం మంచిది కాదు. కాని అపొస్తలులు ప్రసంగించాలి కూడ గనుక వారు చాల్వాక లేకుండా ఉన్నారు.

అప్పుడు అపొస్తలులు చెప్పారు, 'మనము ఏమి చేయవలెనో మీకు తెలుసా? మేము బోధించడములో కొనసాగునట్లు ఈ బీద ప్రజలను పట్టించుకోవడానికి మనము ఏడుగురు మనుష్యులను ఎన్నుకోవాలి. వారు జ్ఞానవంతులైన మనుష్యులై ఉండవలెను. పరిశుద్ధాత్ముడు మాత్రమే వారు బాగా పనిచేసేలా చూసుకొంటాడు గనుక వారి హృదయాలలో పరిశుద్ధాత్ముడు నివసించాలి.'



ఇది చక్కని ప్రణాళిక అని ప్రతి ఒక్కరూ అంగీకరించారు. వారు వెంటనే ఏడుగురు మనుష్యులను ఎన్నుకొన్నారు. ఈ మనుష్యులు అపొస్తలుల ముందు నిలబడినప్పుడు వారు ఈ ఏడుగురు మనుష్యుల తలల మీద చేతులుంచి వారి కొరకు ప్రార్థించారు. ఈ కష్టతరమైన పనిలో ప్రభువు సహాయపడి వారిని ప్రభువుకు మంచి సేవకులుగా పనిచేయవలెనని వారు ప్రార్థించారు. ఈ ఏడుగురు మనుష్యులు మొదటి పరిచారకులు. ఇప్పుడు వారు బీద ప్రజలను గురించి పట్టించుకొంటారు. అపొస్తలుల కంటే వారికి ఎక్కువ సమయము కలదు. ఇప్పుడు బీదలైన విధవరాండ్రు ఏమాత్రము విస్మరించబడరు! అదే ప్రభువు కోరుచున్నాడు. ఆ విధముగా ప్రభువు ధనవంతులను, బీదలను పట్టించుకొనుచున్నాడు.

మన సంఘములో ఎందుకు పరిచారకులు ఉంటారో ఇప్పుడు మీరు అర్థము చేసుకొన్నారు. సంఘ కాపరులు, పెద్దల వలె పరిచారకులు కూడ ప్రభువు సేవకులే. అందుకే మనము వారిని కార్య-నిర్వాహకులంగా పిలుస్తాము. ప్రజలు అవసరతలో ఉన్నప్పుడు సహాయము కొరకు పరిచారకులను అడుగవలెను.

పరిచారకులు ఏమి చేయాలో కూడ మీకు తెలుసా? బీద ప్రజలు ధనముతో కాకుండా నూతన హృదయముతో మరింత ధనవంతులు కావచ్చని వారికి చెప్పవచ్చును! అవును, నీవు దేవుని బిడ్డవు గనుక అప్పుడు మాత్రమే నీవు నిజమైన ధనవంతునిగా ఉంటావు.



26. స్తెఫను

వినండి, అక్కడ నిలబడి ఎవరు ప్రసంగించుచున్నారు? రక్షకుడైన యేసు ప్రభువును గురించి ఎవరు ప్రజలకు చెబుతున్నారు? అతడు అపొస్తలుడు కాదు. అతడు ఏడుగురు పరిచారకులలో ఒకడు. అతని పేరు స్తెఫను. ప్రజలు అతని మాటలను నిశబ్ధముగా వినుచున్నారు. కాని చూడండి, వారిలో కొందరు స్తెఫను చెబుతున్న వాటిని నమ్మడం లేదు గనుక వారు కోపముగా ఉన్నారు. వారు అతనితో వాదించడం మొదలుపెట్టారు. అతని కంటే తమకు ఎక్కువ తెలుసని వారు భావించారు. కాని అపొస్తలుల హృదయాలలో నివసించినట్లే పరిశుద్ధాత్ముడు స్తెఫను హృదయములో నివసించుచున్నాడు గనుక అతడు వారి కంటే జ్ఞానవంతుడై యున్నాడు. కోపించిన వ్యక్తులు వాదనను గెలువలేకపోయారు. అందుకే వారు మరింతగా కోపగించుకొన్నారు. వారు అతనికి విరోధముగా ఇతరులను రెచ్చగొట్టారు. వెంటనే స్తెఫనును బంధించారు. ప్రధాన యాజకునితో పాటు విద్వాంసులు, ప్రముఖుల బృందము కూడుకొనే మహాసభకు అతడు వారితో పాటు వెళ్ళవలసి వచ్చింది. వారు న్యాయాధిపతులు. శత్రువులు వారికి చెప్పారు, 'స్తెఫను శిక్షకు పాత్రుడే. దేవుని ఇల్లయిన మందిరము గురించి అతడు చెడు విషయాలను చెప్పియున్నాడు. నజరేయుడైన యేసు మందిరాన్ని కూల్చివేస్తాడని అతడు చెప్పాడు. దేవుని ధర్మశాస్త్రము గురించి కూడ అతడు అగౌరవముగా మాట్లాడాడు. మనము ఇక ఏమాత్రము ధర్మశాస్త్రానికి లోబడనక్కరలేదని అతడు చెబుతున్నాడు.'

ఈ శత్రువులు అబద్ధాలు చెబుతున్నారని మీరు నిశ్చయముగా చెప్పగలరు.

'ఈ మనుష్యులు చెప్పేది నిజంగా వాస్తవమేనా?' అని ప్రధాన యాజకుడు స్తెఫనును అడిగాడు.

న్యాయాధిపతులందరూ స్తెఫను వైపు కోపంతో చూచుచున్నారు. ఇప్పుడు అతడు ఏమి చెప్పబోవుచున్నాడు? కాని స్తెఫను ముఖాన్ని చూడండి! అతని ముఖము దేవదూత ముఖము వలె ప్రకాశించుచున్నది. అవును, అతని ముఖము మీద పరలోకపు మహిమ ఉన్నది. ప్రభువు ఆ కార్యం చేశాడు.

అప్పుడు స్తెఫను మాట్లాడటం ఆరంభించాడు. గతములో ప్రభువు ఇశ్రాయేలు కొరకు చేసిన గొప్ప అద్భుతాలను గురించి అతడు వారికి చెప్పాడు. అతడు అబ్రాహాము, మోషే, దావీదుల గురించి చెప్పాడు. అలాగే ప్రభువు నివసించాలని కోరుకొన్న అందమైన మందిరాన్ని నిర్మించిన సొలొమోను గురించి కూడ చెప్పాడు. 'దేవుడు ఈ మందిరములో మాత్రమే నివసించుచున్నాడని మీరు భావించుచున్నారు. కాని తనను ప్రేమించి, తనకు లోబడే ప్రజలతో మాత్రమే



ఆయన నివసించాలని కోరుచున్నాడు. కాని ప్రభువును ప్రేమించడం మీకు ఇష్టము లేదు. మీరు యేసు ప్రభువును చంపివేశారు గనుక మీ హృదయము రాయి వలె గట్టిగా ఉంది' అని సైఫను చెప్పాడు.

ఇప్పుడు న్యాయాధిపతులు ఎంతో భయంకరంగా కోపగించుకొన్నారు గనుక సైఫను మాట్లాడటాన్ని కొనసాగించలేకపోయాడు. వారు ఆగ్రహించారు! వారు కోపముతో పండ్లను కొరుకుచున్నారు!

సైఫను గురించి ఏమిటి? మెరుస్తున్న ముఖముతో అతడు పైకి చూచుచున్నాడు. అతడు ఎంతో సంతోషముగా చూచుచున్నాడు! 'పరలోకము తెరువబడటం నేను చూచుచున్నాను. అక్కడ యేసు ప్రభువు నిలబడి యుండటాన్ని చూచుచున్నాను' అని అతడు చెప్పాడు. సైఫను ముఖము పరలోక సంతోషముతో ప్రకాశించుచున్నది.



న్యాయాధిపతుల గురించి ఏమిటి? వారందరూ దుమికి సైఫనును పట్టుకొన్నారు. వారు మందిరము నుండి బయటకు లాగి పట్టణం బయటకు ఈడ్చుకొని వెళ్ళారు. అప్పుడు వారు అతని చుట్టు వలయాకారములో నిలబడియున్నారు. వారందరూ పెద్ద రాళ్ళను తీసుకొని సైఫను మీద విసిరివేశారు. పది, ఇరవై, ఇంకా అనేక ఎక్కువ రాళ్ళు గాలిలో ఎగురుచున్నవి. రాళ్లను బాగా విసిరునట్లు న్యాయాధిపతులు చక్కనైన తమ పొడగాటి వస్త్రాలను తీసివేశారు. వారి వస్త్రాలను సౌలు అనే పేరుగల యవ్వనస్థుడు చూసుకొన్నాడు.

వినండి, సైఫను మరల ఏదో చెబుతున్నాడు. 'యేసు ప్రభువా, నా ఆత్మను చేర్చుకోండి' అని అతడు ప్రార్థించుచున్నాడు. అనగా 'ఇప్పుడు నేను చనిపోబోతున్నాను గనుక ప్రభువా నన్ను సంరక్షించండి. నేను పరలోకములో నీ వద్దకు రావచ్చా?' అని దాని అర్థము.

అన్ని వైపుల నుండి రాళ్ళు అతన్ని కొడుతున్నాయి. అతడు మోకాళ్ళ మీద ఉన్నాడు. అతడు మరోసారి ప్రార్థించుచున్నాడు. 'ప్రభువా, ఈ పాపమును వారి మీద మోపకండి' అని అతడు చెప్పాడు. అనగా 'ప్రభువా, ఈ పాపము విషయములో నీవు వారిని క్షమిస్తావా?' అని దాని అర్థము. సైఫను తన హంతకుల కొరకు ప్రార్థించుచున్నాడు. యేసు ప్రభువు చనిపోయినప్పుడు కూడ ఇదే చేశాడు. ఆయన తన శత్రువులను ప్రేమించుచున్నాడు.

ఇంకా అనేక పెద్ద రాళ్ళు గాలిలో ఎగురుతున్నాయి. అవి అతని ఛాతికి, తలకు తగిలాయి. అప్పుడు సైఫను మరణించాడు. అతని ఆత్మ పరలోకానికి వెళ్ళుచున్నది. ఇప్పుడు అతడు యేసు ప్రభువుతో పాటు సదాకాలము ఉంటాడు.

శత్రువులు ఇంటికి వెళ్ళిపోతారు. కొంత మంది మిత్రులు వచ్చి సైఫనును పాతిపెట్టారు.

ఇంకా బ్రతికియున్న శత్రువులు సంతోషముగా ఉన్నారా? లేక మరణించవలసి వచ్చిన సైఫను సంతోషముగా ఉన్నాడా? మనకు తెలుసు. తెలియదా? అవును, ఒకవేళ నీవు ప్రభువు బిడ్డవైతే నీవు సంతోషముగా ఉంటావు. ఒకవేళ నీవు ఆయన బిడ్డవు కాకపోతే? అప్పుడు నీవు ఇంకా దేవుని బిడ్డగా మారగలవు! దీనిని మనము అడుగవలెనని ప్రభువు కోరుచున్నాడు!

27. ప్రభువు కార్యము కొనసాగును


అపొస్తలులు ప్రసంగించడం కొనసాగించారు. ప్రభువును ప్రేమించి, ఆయన యందు విశ్వాసముంచి అనేక మంది మార్పు చెందేలా ప్రభువు కార్యం చేశాడు. ఈ ప్రజలందరిని మనము సమాజముగా పిలుచుచున్నాము. ఇప్పుడు యెరూషలేములో పెద్ద సమాజము ఉన్నది.

కాని తరువాత ఏమి జరిగినది? శత్రువులు సమాజాన్ని హింసించడం మొదలుపెట్టారు. అనగా వారు సమాజము నుండి ప్రజలను బంధించి చెరసాలలో వేయుచున్నారు. వారు స్త్రీపురుషులిద్దరిని బంధించడానికి ఇండ్లలోకి కూడ వెళ్ళుచున్నారు. ఈ శత్రువులకు నాయకుడు ఎవరో మీకు తెలుసా? సౌలు. సైఫనును రాళ్లతో చంపినప్పుడు అతడు మనుష్యుల వస్త్రాలను చూసుకొన్నాడని ఇంకా మీకు గుర్తున్నదా?

సమాజములోని అనేక మంది ప్రజలు తమ ఇండ్లల్లో నుండి పారిపోయి పట్టణానికి దూరముగా వెళ్ళారు. వారు మరో చోట నివసించడానికి వెళ్ళుచున్నారు కాని వారు వెళ్ళిన చోటల్లా యేసు ప్రభువు గురించి మాట్లాడుచున్నారు. ఆ విధముగా ఇతర ప్రాంతాలలోని ప్రజలు కూడ రక్షించబడ్డారు. దానిని పరిశుద్ధాత్ముడు చూసుకొన్నాడు.

ఈ విధముగా పరిచారకులలో ఒకడు మరో పట్టణమైన సమరయ పట్టణానికి వచ్చాడు. ఆ పరిచారకుని పేరు ఫిలిప్పు.

అక్కడ అతడు ప్రజలకు బోధించుచున్నాడు. అద్భుతాలు చేసేలా ప్రభువు అతనిని అనుమతించాడు.





కుంటివారు, అంగహీనులు స్వస్థపడ్డారు. సమరయ ప్రజలు ఎంతగానో ఆనందించుచున్నారు!

సమరయలో ఒక మాంత్రికుడు నివసించుచున్నాడు. అతని పేరు గారడీవాడైన సీమోను. అతడు అపవాది సేవకుడు. సీమోను మంత్ర తంత్రాలు చేయునట్లు అపవాది చూసుకొన్నాడు. వాటిని చూడటం ప్రజలకు ఇష్టం. 'సీమోను ఇవన్ని కార్యాలు చేయగలడని మీకు తెలుసా? సీమోనులో దేవుని శక్తి ఉంది' అని వారు ఒకరితో మరొకరు చెప్పుకొనుచున్నారు. అది దేవునికి అత్యంత గొప్ప శత్రువైన అపవాది శక్తియని వారు గుర్తించడము లేదు. సీమోను తన మంత్ర నైపుణ్యాలను బట్టి చాలా గర్వించాడు. 'నేను తప్ప మరెవరూ ఇలాంటి కార్యాలు చేయలేరు' అని అతడు చెప్పాడు.

ఎందుకు సకల ప్రజలు సీమోను వద్దకు వస్తున్నారో, ఎందుకు వారు అతని మాటలు వింటున్నారో మీకు తెలుసా? ఎందుకంటే సకల ప్రజలు కూడ అపవాది బిడ్డలే. వారి హృదయాలలో అపవాది రాజుగా ఉన్నాడు.

ఇప్పుడు ఫిలిప్పు సమరయకు వచ్చాడు. అతడు కూడ అలాగే అద్భుతాలు చేయుచున్నాడు. కాని అతడు యేసు ప్రభువు నామములో అద్భుతాలను చేయుచున్నాడు. ఫిలిప్పు ప్రభువు సేవకుడు. అతడు యేసు ప్రభువు గురించి ప్రజలకు చెబుతున్నాడు. యేసు ప్రభువు ప్రజల హృదయాలలో రాజుగా ఉండాలని ఆశపడుచున్నాడని అతడు చెప్పాడు. పాపులైన ప్రజలను యేసు రక్షించాలనుకొనుచున్నాడు.

అనేక మంది ప్రజలు ఫిలిప్పు మాటలను విన్నారు. వారు అతన్ని నమ్మారు. అనేక మంది ప్రజల హృదయాలలో యేసు ప్రభువు రాజుగా ఉండునట్లు పరిశుద్ధాత్ముడు కార్యం చేశాడు.

ఇప్పుడు ఈ ప్రజలు బాప్తిస్మము తీసుకోవచ్చును. ప్రభువు వారి సకల పాపములను క్షమించాడని, వారు దేవునిబిడ్డలుగా మారారని ప్రభువు బాప్తిస్మములో చెబుతున్నాడు. ఇప్పుడు ఈ ప్రజలు తమ పూర్ణ హృదయముతో ప్రభువును సేవించాలని ఆశపడుచున్నారు. వారు ఏమాత్రము గారడీవాడైన సీమోను వద్దకు పోవడం లేదు. వారు ఏమాత్రము అతని మంత్ర తంత్రాలను చూడాలనుకోవడము లేదు.

ప్రభువు అపవాది కంటే బలవంతుడని మీరు చూచుచున్నారా? అవును, పరిశుద్ధాత్ముడు అపవాది పిల్లలను దేవుని పిల్లలుగా చేయగలడు. ఆయన ఇంకా అది చేయడానికి సమర్థుడే. ఆయన ఈనాడు కూడ అది చేయుచున్నాడు!

మనమందరము అపవాది పిల్లలమైనాము. మనము చేయు పాపములలో మరియు మన హృదయాలలో నివసించే పాపములలో మనము దానిని గమనించగలము. నీ హృదయములో ప్రభువు రాజుగా ఉండాలని ఆయనను అడుగండి. అప్పుడు నీవు ఏమాత్రము అపవాది బిడ్డగా ఉండలేవు. అప్పుడు నీవు దేవుని బిడ్డగా ఉంటావు. నీవు ఎంతగా ధన్యుడవు!

28. గారడివాడైన సీమోను

సమరయలో అనేక మంది ప్రజలు ప్రభువు చేత రక్షించబడ్డారని, బాప్తిస్మము తీసుకొన్నారని మీకు గుర్తున్నదా? అలాగే ఇంకెవ్వరు బాప్తీస్మము తీసుకొన్నారని మీరు అనుకొనుచున్నారు? గారడివాడైన సీమోను! అప్పుడు అతడు కూడ దేవుని బిడ్డగా మారాడా? వినండి.

ఒక దినమున సమరయకు ఇద్దరు అపొస్తలులు వచ్చారు. వారి పేర్లు పేతురు, యోహానులు. సమరయ ప్రజలను కూడ ప్రభువు రక్షించాలని కోరుకొన్నాడని గమనించినందుకు వారు ఎంతగానో సంతోషించుచున్నారు. ఇప్పుడు సమరయలో ప్రభువు సమాజము కూడ ఉన్నది. యేసు ప్రభువును ప్రేమించడానికి వచ్చిన ప్రజల సమాజము ఉన్నది.

పేతురు, యోహానులు ప్రజలతో మాట్లాడుచున్నారు. 'మనము కలిసి ప్రభువుకు ప్రార్థిద్దాము. పరిశుద్ధాత్ముడు మీ మీదికి వచ్చేలా అడుగుదాము' అని వారు చెప్పారు.

అప్పుడు పరిశుద్ధాత్ముడు ఇంకా వారితో లేడా? ఆయన ఈ ప్రజలకు ఇంకా నూతన హృదయానివ్వలేదా? అవును, కాని పరిశుద్ధాత్ముడు ఇంకా ఎన్నో అత్యధికమైన వాటిని కూడ ఇవ్వగలడు. ఉదాహరణకు, రోగులను స్వస్థపరిచేలా అపొస్తలులను సమర్థులనుగా చేసినట్లే ఆయన రోగులు స్వస్థపడేలా కూడ చూసుకోగలడు.

భయభక్తులతో వారు కలిసి ప్రభువుకు ప్రార్థించారు. ప్రభువు వారి ప్రార్థనలకు జవాబిచ్చాడు. అప్పుడు అపొస్తలులు ఈ ప్రజల తలల మీద చేతులుంచారు. యెరూషలేములో జరిగినట్లే ఇప్పుడు పరిశుద్ధాత్ముడు ఇక్కడ కూడ జీవించడానికి వచ్చాడు.

గారడివాడైన సీమోను ప్రతి ఒక్కటి చూస్తున్నాడు. వింటున్నాడు. అతడు అపొస్తలుల వద్దకు వెళ్ళి 'మీరు ఎవరి తల మీదనైనా చేతులుంచినప్పుడు అతనిలోకి పరిశుద్ధాత్ముడు వచ్చుచున్నాడు. అలా చేసేలా మీరు నన్ను సమర్థుని చేస్తారా? అప్పుడు మీ వలె నేను కూడ ఒకరికి పరిశుద్ధాత్మను ఇవ్వగలను. దీనికి నేను ధనాన్ని మీకిస్తాను' అని చెప్పాడు.

మీరు అది విన్నారా? దీనిని ధనంతో కొనవచ్చని సీమోను భావించుచున్నాడు. దానిని కొనడానికి ఎందుకు అతడు అంతగా ఆరాటపడుచున్నాడు? ఎందుకంటే అతడు మరల ఒక ప్రముఖ వ్యక్తిగా మారగలడు. అతడు మంత్ర తంత్రాలను చేసినప్పుడు ప్రజలు మరల అతనిని చూడటానికి వస్తారు. సీమోను ప్రభువును నిజముగా ప్రేమించడం లేదని ఇప్పుడు పేతురు గ్రహించాడు. అతడు బాప్తిస్మము పొందినప్పటికి అతనికి ఇంకా పాత దుష్ట హృదయము ఉన్నది.

పేతురు అతనితో కఠినముగా చెప్పాడు, 'నీవు ప్రభువు నుండి ఏదైనా ధనముతో కొనుక్కోగలవని భావించుచున్నావా? సీమోను, నీవు ఇంకా మారుమనసు పొందలేదని నేను చూచుచున్నాను. నీకు నిజముగా ప్రభువుకు భయపడి, ఆయన్ని సేవించాలని లేదు. మారుమనసు పొంది, దేవుని వైపు తిరుగుము. నీ దుష్టత్వాన్ని ప్రభువు క్షమించేలా ఆయన్ని అడుగుము. లేకుంటే నీ సకల ధనముతో పాటు నీవు నశించెదవు.'

సీమోను చాలా భయపడ్డాడు. 'మీరు నా కొరకు ప్రార్థిస్తారా? నన్ను శిక్షించకూడదని మీరు ప్రభువును అడుగుతారా?' అని అతడు చెప్పాడు.

మీరు అది వినుచున్నారా? సీమోను శిక్షకు భయపడ్డాడు. అవును, పాపము పట్టున్న దేవుని శిక్ష చాలా భయంకరమైనది. కాని తన హృదయము ఎంతో పాపపూరితమైనందుకు కూడ సీమోను బాధపడవలెను. అది అన్నిటికంటే ఘోరమైనది. అతడు నూతన హృదయము కొరకు బాగా ప్రార్థించవలసి యుండేది.

శిక్ష భయంకరమైనది గనుక దాని నుండి విడిపించబడాలని ప్రజలందరూ ఆశించుచున్నారు. కాని పాపము నుండి విడిపించబడాలని ప్రజలందరూ కోరుకోవడం లేదు. దానికి కారణము మన దుష్ట హృదయముతో పాపమును ప్రేమించడం. పాపమును ద్వేషించేలా ప్రభువు మనకు బోధించునట్లు ప్రార్థించవలెను. అప్పుడు మనము పాపము నుండి కూడ విడిపించబడాలని ఆశిస్తాము. అప్పుడు మనము యోగ్యమైన శిక్ష నుండి విడిపించబడెదము.



29. ఫిలిప్పు మరియు నపుంసకుడు

పరిచారకుడైన ఫిలిప్పు వెళ్ళుచున్నాడు. అతడు సమరయ పట్టణాన్ని విడిచిపెట్టాడు. అతడు దారిలో వెళ్ళుచున్నాడు. అతనికి నిజంగా ఎక్కడికి వెళ్ళాలో తెలియదు. యెరూషలేము నుండి గాజాకు వెళ్లే మార్గములో ప్రయాణించమని పరలోకము నుండి వచ్చిన దూత అతనికి చెప్పాడు. అది కొండలు, అరణ్యాల గుండా వెళ్ళే ఒంటరి మార్గము. ఇక్కడ ప్రజలు నడువడం చాలా అరుదని నీవు గమనిస్తావు. ఈ మార్గంలో ఎందుకు తాను ప్రయాణించాలో ఫిలిప్పుకు అర్థము కాలేదు. కాని ప్రభువు కోరుకొన్నది అతడు చేశాడు. అతడు ప్రభువుకు మంచి సేవకునిగా ఉన్నాడు.

చూడండి, ఈ మార్గములో అతడు ఒక్కడు మాత్రమే లేడు. అతనికి ముందు బలమైన గుర్రాలతో లాగబడుచున్న చక్కని రథము పోవడాన్ని అతడు చూచుచున్నాడు. ఫిలిప్పు చాలా వేగంగా నడువడం ఆరంభించాడు. అతడు రథాన్ని చేరుకొని దానికి ప్రక్కనే నడిచాడు. అతడు ఎందుకు ఇలా చేయుచున్నాడు? రథము వద్దకు వెళ్ళమని అతని హృదయములో పరిశుద్ధాత్ముడు చెప్పాడు.

ఒక మనుష్యుడు రథములో కూర్చొనియున్నాడు. అతడు ప్రాముఖ్యుడైన మనుష్యుడని మీరు చూడగలరు. అతడు సుదూర దేశమైన ఐతియొపీయా నుండి వచ్చిన



నల్లని మనిషి. ధనవంతురాలైన రాణి ఆ సుదూర దేశములో నివసించుచున్నది. ఈ నపుంసకుడు ఆమెకు అత్యంత ప్రాముఖ్యుడైన సేవకుడు. అతడు రాణిగారి సకల సంపదలను, ధనాన్ని చూసుకొనవలసి యున్నది. అతడు ఆమెకు గృహనిర్వాధికారిగా ఉన్నాడు.

తన దేశములో ప్రజలు ప్రభువును గురించి మాట్లాడటం నపుంసకుడు విన్నాడు. అతని హృదయములో ప్రభువు పట్ల ఆపేక్ష మొలకెత్తింది. అతడు అసంతోషముగా ఉన్న అన్యుడు. కాని ప్రభువు అతనిని ధనవంతునిగా, సంతోషస్థునిగా చేయగలడు! అప్పుడు ప్రభువును ఆరాధించడానికి యెరూషలేములోని దేవుని ఇల్లయిన మందిరానికి వెళ్ళాలని అతడు నిజంగా ఆశించాడు. అది ప్రయాసముతో కూడిన సుదీర్ఘ ప్రయాణము. కాని అతడు వెళ్ళాడు! ఇప్పుడు అతడు తన స్వదేశానికి తిరిగి వెళ్ళుచున్నాడు.

ఫిలిప్ప రధానికి ప్రక్కనే నడుచుచున్నాడు. నపుంసకుడు గట్టిగా చదువడాన్ని అతడు వినగలడు. అవును, అతడు బైబిలు నుండి అనగా యెషయా ప్రవక్త గ్రంధాన్ని చదువుచున్నాడు. ఫిలిప్ప వింటున్నాడు. 'నీవు చదువుచున్నది అర్థమవుచున్నదా?' అని అతడు నపుంసకున్ని అడిగాడు.

నపుంసకుడు చదవడం ఆపివేశాడు. అతడు ఫిలిప్ప వైపు చూసి 'లేదు, నాకు భావాన్ని వివరించేవారు ఎవరూ లేరు. దీని అర్థము ఏమిటో నీవు నాకు చెప్పగలవా? రండి, నాతో పాటు రధములో కూర్చోండి' అని చెప్పాడు.

ఫిలిప్ప అతని ప్రక్కనే కూర్చొన్నాడు. ఈ ఒంటరి మార్గములో ఎందుకు ప్రయాణించాలని ప్రభువు ఆశించాడో ఇప్పుడు అతనికి అర్థమవుచున్నది!

వినండి, 'వధకు తేబడు గొఱ్ఱెపిల్లయు, బొచ్చు కత్తిరించువాని యెదుట గొఱ్ఱెయు మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరువలేదు' అని నపుంసకుడు మరల చదువుచున్నాడు.

ఇది ఎవరి గురించి చెబుతున్నది? గొర్రె, గొర్రెపిల్ల అనగా ఎవరు?' అని నపుంసకుడు అడిగాడు. యేసు ప్రభువు గురించి ఫిలిప్ప అతనికి చెప్పడం ఆరంభించాడు. యేసు ప్రభువు ఆ గొర్రె, ఆ గొర్రెపిల్లయై యున్నాడు! తన ప్రజలను రక్షించడానికి, తన ప్రజల కొరకు శిక్షను భరించి మరణించడానికి దేవుని కుమారుడైన ఆయన సంసిద్ధముగా ఉండెను.

నపుంసకుడు వినుచున్నాడు, వినుచున్నాడు! యేసు ప్రభువు అతని రక్షకునిగా ఉండాలని ఆశించుచున్నాడు. సకల పాపముల నుండి అతనిని రక్షించడానికి ఆయన సమర్థునిగా సంసిద్ధుడై యున్నాడు. అతడు దానిని పూర్ణ హృదయముతో నమ్ముచున్నాడు. అతడు యేసు ప్రభువును ప్రేమించడం మొదలుపెట్టాడు! అది అతని హృదయములో జరిగిన ప్రభువు అద్భుతం.

కొద్ది సేపటికే వారు నీళ్ళతో ప్రవహించుచున్న నీళ్ళ ప్రవాహం వద్దకు వచ్చారు. 'ఇప్పుడు నేను కూడ బాప్తిస్మము తీసుకోవచ్చా?' అని నపుంసకుడు ఫిలిప్పును అడిగాడు.

'అవును, ఒకవేళ నీ హృదయముతో నమ్మినప్పుడు మాత్రమే తీసుకోవాలి' అని ఫిలిప్ప చెప్పాడు.

'యేసు క్రీస్తు దేవుని కుమారుడని నేను నమ్ముచున్నాను' అని ఇప్పుడు నపుంసకుడు చెప్పిన మాటను వినండి. అవును, అతడు దానిని పూర్ణ హృదయముతో నమ్ముచున్నాడు. తన పూర్ణ హృదయముతో ఇప్పుడు అతడు యేసును మాత్రమే నమ్ముచున్నాడు!

రధము ఆగింది. ఫిలిప్ప, నల్లవాడైన ఐతియొపీయుడు కలిసి నీళ్ళలోకి దిగారు. ఫిలిప్ప అతనికి బాప్తిస్మమిచ్చాడు. ఇప్పుడు అన్య దేశము నుండి వచ్చిన ఐతియొపీయుడు దేవుని బిడ్డగా మారాడు!

ఇప్పుడు ఫిలిప్ప ఎక్కడ ఉన్నాడు? అతడు అకస్మాత్తుగా మాయమైనాడు! అలా ప్రభువు కార్యం చేశాడు. ఇప్పుడు నపుంసకుడు విచారముగా ఉన్నాడా? లేదు, ఫిలిప్ప నిజానికి వెళ్ళిపోయాడు కాని ప్రభువు నపుంసకునితో సదాకాలము పాటు ఉన్నాడు!

ఏ విధముగా నపుంసకుడు రక్షించబడ్డాడు! పరిశుద్ధాత్మ కార్యము ద్వారా. పరిశుద్ధాత్ముడు ఎలా చేశాడు? దేవుని వాక్యము ద్వారా. మనము కూడ ఎల్లప్పుడు దేవుని వాక్యాన్ని భయభక్తులతో విందామా? ఫిలిప్ప వలె ప్రభువు సేవకులు దాని గురించి చెప్పినప్పుడు కూడ మనము విందామా? నల్లవాడైన ఐతియొపీయుని విషయములో ప్రభువు కార్యం చేసినట్లు మనలను రక్షించడానికి ప్రభువు దానిని వాడుకోవాలని కూడ మనము ప్రార్థిద్దాము.

30. పేతురు ప్రయాణమై వెళ్ళుట

పేతురు అపోస్తలుడు దేశములోని ఇతర ప్రాంతాల్లో ప్రయాణించడానికి వెళ్ళియున్నాడు. అలాగే యేసు ప్రభువును ప్రేమించే ప్రజల సమాజము అక్కడ మొదలైనది.

అతడు లుద్ద అని పిలువబడే చిన్న పట్టణానికి వచ్చాడు. పేతురు దేవుని సేవకుడు గనుక అతడు వచ్చినందుకు అక్కడి ప్రజలు సంతోషముగా ఉన్నారు. అతడు ప్రభువు గురించి ప్రజలకు చెప్పాడు. అతని మాటలు వినడానికి వారందరూ వచ్చారు. ఒక మనుష్యుడు తనకు తానే రాలేకపోవుచున్నాడు. అతనిని మోయవలసి యున్నది. అతడు అప్పటికే ఎనిమిది ఏండ్ల నుండి కుంటివానిగా యున్నాడు గనుక అతడు నిలబడటం గాని, నడవడటం గాని చేయలేకపోవుచున్నాడు. అతని పేరు ఐనెయా, అతడు మంచము మీద పండుకోవడాన్ని పేతురు చూచుచున్నాడు. 'ఐనెయా, యేసు క్రీస్తు నిన్ను పూర్తిగా బాగు చేయుచున్నాడు. లేచి నీ పరుపును చుట్టివేయుము' అని పేతురు అతనితో చెప్పాడు.

చూడండి, వెంటనే ఐనెయా పైకి లేచి నిలబడుచున్నాడు! అతడు మరల నడువగలుగుచున్నాడు. అతని కాళ్ళు పూర్తిగా స్వస్థపరచబడ్డాయి.

ప్రతి ఒక్కరూ దానిని చూచుచున్నారు. సమాజానికి చెందని ప్రజలు కూడ చూచుచున్నారు. అవును, అక్కడ ప్రభువునందు విశ్వాసముంచిన అనేక మంది ప్రజలు కూడ ఉన్నారు. సమాజము మరింత పెద్దదిగా మారింది. యేసు ప్రభువు దానిని సంరక్షిస్తాడు!

యొప్పే అని పిలువబడిన మరో పట్టణము నుండి ఇద్దరు మనుష్యులు వచ్చారు. అక్కడ కూడ సమాజము ఉన్నది గనుక వారు చాలా దూరము ప్రయాణించనక్కర లేదు. 'పేతురు ఎక్కడ ఉన్నాడు?' అని వారు అడుగుచున్నారు. వారు అతన్ని అప్పటికే చూచియున్నారు! 'యొప్పేలోని ప్రజలు చాలా దు:ఖముతో నిండియున్నారు గనుక మీరు మాతో పాటు యొప్పేకు వస్తారా' అని వారు అతన్ని అడిగారు. వెంటనే పేతురు వారితో పాటు వెళ్తాడు.


వారు యొప్పేకు చేరుకొన్నారు. ప్రజలు ఎంతగా దు:ఖించుచున్నారు! ఏమి సంభవించింది? ఒక స్త్రీ మరణించింది. ఆమె పేరు దొర్కా. ఆమె తబితా అని కూడ పిలువబడింది. దొర్కా బాగా అనారోగ్యం పాలైనది. అది మరింతగా విషమించింది. తరువాత ఆమె మరణించింది. ప్రతి ఒక్కరూ దొర్కాను ప్రేమించారు. ఆమె బీద ప్రజలను, మరి ప్రత్యేకముగా విధవరాళ్ళకు భర్త లేడు గనుక వారిని ఎల్లప్పుడు పట్టించుకొన్నది. దొర్కా వారికి అనేక బట్టలను తయారు చేసింది. ఆమె ఈపనిలో తీ-రిక లేకుండా ఉండేది. ఆమె ఈ బట్టలన్నిటిని విధవరాండ్రకు, బీదలకు ఇచ్చేది. వారు ఆమెకు ఏమి చెల్లించనక్కర లేదు! ఈ కొత్త బట్టల వలన వారు ఎంతగానో సంతోషించిరి!

వారు తబితా ఉంచబడిన గదికి పేతురును తోడుకొని వచ్చారు. అవును, ఆమె నిజంగా చనిపోయింది. గది మొత్తం దు:ఖించుచున్న ప్రజలతో నిండియున్నది. దొర్కా చేసిన బట్టలను వారు పేతురుకు చూపారు. వారు ఆమెను ఎంతగా ప్రేమించుచున్నారో పేతురు చెప్పగలడు.

అప్పుడు 'ప్రతి ఒక్కరూ గది నుండి బయటకు వెళ్ళాలి' అని పేతురు చెప్పాడు. అదే జరుగుతుంది. గది చాలా నిశ్శబ్ధముగా ఉన్నది. అప్పుడు పేతురు మోకరించి చాలా భయభక్తులతో ప్రభువుకు ప్రార్థించాడు. కొద్ది సేపటికే అతడు మరల పైకి లేచాడు. అతడు తబితా మృత దేహం వద్దకు వెళ్ళి 'తబితా లెమ్ము' అని చెప్పాడు.

చూడండి! తబితా తన కండ్లను తెరిచి పేతురును చూసింది. అప్పుడు ఆమె లేచింది. పేతురు తన చేతితో ఆమెను లేపాడు. ఆమె పండుకొనియున్న మంచము మీద నుండి పైకి లేచింది. అవును, తబితా నిజంగా మరల సజీవురాలిగా చేయబడింది!

పేతురు ఇతరులను పిలిచాడు. వారు మరల గదిలోకి రావచ్చును. మరల దొర్కా సజీవురాలిగా, చక్కగా ఉండటాన్ని చూచారు. ఎంత గొప్ప అద్భుతము! యేసు ప్రభువు దీనిని చేసియున్నాడు. వారందరూ ఎంతగానో సంతోషించుచున్నారు!



యొప్పేలో ఉన్న ప్రజలందరూ దీని గురించి విన్నారు. ఏమి జరిగింది? ఇప్పుడు లుద్దలో వలె అనేక మంది ప్రజలు కూడ యేసు ప్రభువు నందు విశ్వాసముంచారు. తబితా విషయములో జరిగినట్లే వారి మృత హృదయాలు మరల నిజానికి సజీవం చేయబడ్డాయి. యేసు ప్రభువు గురించి మొదట తెలుసుకోవాలని కోరుకొని ప్రజలు ఇప్పుడు ఆయన తమ రక్షకునిగా ఉండాలని అడుగుచున్నారని దాని అర్థము. ఆయన లేకుండా వారు ఏమి చేయలేరు. వారు ఆయనను ప్రేమించడం మొదలుపెట్టారు. అది కూడ ఒక గొప్ప అద్భుతమే. యేసు ప్రభువు దానిని చేసియున్నాడు. ఆయన మాత్రమే చేయగలడు.

ప్రభువు మన మృత హృదయాలను కూడ బ్రతికింపజేయగలడా? అవును, ఆయన చేయగలడు. దాని కొరకు తరచు ప్రార్థించండి!

31. కొర్నేలీ

అనేక మంది సైనికులు కైసరయలో నివసించుచున్నారు. వారు రోమా సైనికులు. వారు ఇత్రాయేలును పాలించుచున్నారు. అత్యంత ప్రాముఖమైన సైనికులలో ఒకని పేరు కొర్నేలీ. అతడు ఒక శతాధిపతి లేక తనకు లోబడే వంద మంది సైనికుల మీద సైన్యాధిపతి. కొర్నేలీ, అతని సైనికులు అన్యులు. అన్యులు ప్రభువును ఎరుగని ప్రజలు కాని ఆయనెవరో కొర్నేలీకి తెలుసు. అతనికి, అతని ఇంటిలో నివసించుచున్న ఇతరులకు ప్రభువు పట్ల భయభక్తులు ఉన్నాయి. అవును, అలాగే ప్రభువు అన్యులను రక్షించగలడు.

కొర్నేలీ తరచు దేవునికి ప్రార్థించుచున్నాడు. అతడు బీదలకు అనేక ధర్మాలను చేయుచున్నాడు. అనగా ఆహారాన్ని, బట్టలను కొనుక్కోవడానికి వారికి డబ్బులు ఇస్తున్నాడని దాని అర్థము. కొర్నేలీకి యేసు ప్రభువు తెలియదు. యేసు ప్రభువు మాత్రమే రక్షకుడు! అయినా అతడు, అతని ఇంటివారు యేసు ప్రభువు గురించి వింటారు. దానిని జరిగేలా ప్రభువే స్వయముగా చూసుకొనును.

ఒక దినమున కొర్నేలీ ప్రార్థించుచున్నాడు. అనుకోకుండా ఒకరు తన ప్రక్కనే నిలబడి యుండటాన్ని గమనించాడు గనుక అతడు భయంతో నిండిపోయాడు. లేదు, అతడు సాధారణమైన మనుష్యుడు కాదు. ఈ మనుష్యుడు ప్రకాశించుచున్న వస్త్రాన్ని ధరించియున్నాడు. అతడు పరలోకము నుండి వచ్చిన దూత. అతడు ప్రభువు నుండి పంపబడిన సందేశకుడు.

'కొర్నేలీ' అని దూత చెప్పాడు.

వణుకుచున్న స్వరముతో 'ఏమిటి, ప్రభువా?' అని అతడు జవాబిచ్చాడు. అనగా నేను ఏమి చేయవలెను ప్రభువా అని అర్థము.

అప్పుడు దూత సెలవిచ్చాడు, 'పరలోకమందలి దేవుడు నీ ప్రార్థనలను వినియున్నాడు. నీవు బీదలకు అనేక ధాన ధర్మాలు చేయుచున్నావని కూడ ప్రభువుకు తెలియును. యొప్పేలో పేతురు అనే దేవుని సేవకుడు ఉన్నాడు గనుక ఇప్పుడు నీవు కొంత మంది సేవకులను అక్కడికి పంపవలెను. పేతురు చర్మకారుడైన సీమోను ఇంట్లో ఉన్నాడు. చర్మకారుడు అనగా జంతువుల చర్మము నుండి తోలును తీయువాడు. సీమోను ఇల్లు సముద్రానికి దగ్గర్లో ఉన్నది. తమతో కైసరయకు రమ్మని నీ సేవకులు సీమోనును అడుగవలెను. అతడు ఇక్కడ నీ ఇంటికి వచ్చినప్పుడు యేసు ప్రభువును గురించి పేతురు నీకు చెబుతాడు.'


దూత వెడలిపోయాడు. కొర్నేలీ ఎంతగానో ఆశ్చర్యపోయాడు! కాని తనకు దూత ఏమి చేయమని చెప్పాడో దానిని అతడు వెంటనే చేశాడు. అతడు ముగ్గురు సేవకులను పిలిచాడు. ఆ ముగ్గురు సేవకులలో ఒకడు కొర్నేలీ వలె ప్రభువుకు భయపడిన సైనికుడు కూడ ఉన్నాడు. దూత గురించిన సమస్తాన్ని కొర్నేలీ ముగ్గురు సేవకులకు చెప్పాడు. అప్పుడు పేతురును కనుక్కోవడానికి ఆ ముగ్గురు యొప్పేకు ప్రయాణమైనారు.

కొద్ది కాలానికే వారు సముద్రానికి దగ్గరలో ఉన్న సీమోను ఇంటికి చేరుకొన్నారు. వారితో వెళ్ళడానికి పేతురు ఇష్టపడ్డాడా? కొర్నేలు ఇంటివారు అన్యులు. యూదులు అన్యుల ఇంటిలోకి ఎన్నడూ ప్రవేశించరు గనుక అతడు కొర్నేలు ఇంటిలోకి వెళ్ళడానికి ఇష్టపడ్డాడా?

కాని ప్రభువే స్వయముగా దాని విషయములో కార్యము చేశాడు. వినండి.

పేతురు సీమోను ఇంటిలో ఉన్నాడు. అది మధ్యాహ్నం పన్నెండు గంటల సమయము. త్వరలోనే వారు తినబోవుచున్నారు. కాని మొదట పేతురు దేవునికి ప్రార్థించాలని ఆశపడ్డాడు. కాబట్టి అతడు ఇంటి పైకప్పు మీద చదునుగా ఉన్న చోటికి ఒంటరిగా ఎక్కి వెళ్ళాడు. పేతురు ఆకలితో ఉన్నాడు. క్రింద వారు ఆహారాన్ని సిద్ధపరుస్తున్నారు. కొద్ది సేపటికే అది సిద్ధమౌతుంది.

అప్పుడు ఏదో అద్భుతం జరిగినది. పేతురు ఒక దర్శనాన్ని చూచుచున్నాడు. అది అతడు కలను చూచున్నట్లుగా ఉన్నది గనుక అది నిజమైనది కాదు. అతడు ఏమి చూచుచున్నాడు? అతడు పరలోకము తెరువబడి ఏదో ఒకటి క్రిందికి రావడాన్ని చూశాడు. అది నాలుగు మూలల్లో బాగా గట్టిగా కట్టివేయబడిన పెద్ద దుప్పటి. ఆ దుప్పటి నేల మీదకి వచ్చినప్పుడు అందులో అతడు అనేక జంతువులను చూచుచున్నాడు: అందులో ఆవులు, గొర్రెలతో పాటు క్రూర జంతువులు వంటి బ్రతికియున్న జంతువులు ఉన్నాయి. అందులో పక్షులు కూడ ఉన్నాయి.



'పేతురు, లేచి, చంపి తినుము' అని చెప్పిన స్వరాన్ని అతడు అప్పుడు వినుచున్నాడు.

'లేదు, ప్రభువా, నేను ఎన్నడూ అపవిత్రమైన దానిని తిని యుండలేదు' అని పేతురు చెప్పాడు. ప్రతి విధమైన జంతువును తినడానికి ప్రభువు యూదులను అనుమతించలేదు కాని ఆవులు, గొర్రెలు వంటి పవిత్రమైన జంతువులను మాత్రమే తినవలెను. గుర్రాలు, పందులు వంటి అపవిత్రమైన జంతువులను తినడానికి వారు అనుమతించబడలేదు. పేతురు తినలేనని ఎందుకు ప్రభువుతో చెప్పాడో ఇప్పుడు మీకు తెలిసింది.

అప్పుడు ప్రభువు పేతురుతో ఏమి చెప్పాడు? వినండి, 'దేవుడు పవిత్రమని పిలిచిన వాటిని నీవు అపవిత్రమని పిలువకూడదు.' అప్పుడు పేతురు మరల స్వరాన్ని విన్నాడు. అతడు మరోసారి కూడ విన్నాడు! ప్రతిసారి ప్రభువు అవే మాటలు మాట్లాడుచున్నాడు. జంతువులను కలిగియున్న దుప్పటి మరల పరలోకానికి లాగివేయబడింది.

'ఇది దేనిని సూచిస్తున్నది?' అని పేతురు విస్తుపోయాడు. 'దీని విషయములో ప్రభువు భావము ఏమిటి?' అతడు దానిని అర్థము చేసుకొనలేదు. మన జీవితాల్లో తరచు అర్థము చేసుకొనలేని సంగతులు చోటు చేసుకొంటాయి. అప్పుడు మనము ప్రభువును అడుగవచ్చును. ఆయన మనకు సహాయము చేయగలడు.

32. కొర్నేలీ ఇంటిలో పేతురు

ఆ వింతైన దర్శనాన్ని గురించి పేతురు ఇంకా విస్తుపోవుచున్నాడు. మీకు ఇంకా గుర్తున్నదా? ఆ పెద్ద దుప్పటిలో ఉన్న సకల జంతువులను గురించి మీకు గుర్తు లేదా? అది అతనికి అర్థము కాలేదు.

అకస్మాత్తుగా క్రింద ఉన్న తలుపులను తట్టుచున్న శబ్దాన్ని అతడు వింటున్నాడు. తలుపును తెరువడానికి ఎవరో వెళ్ళుచుండగా 'నీ కొరకు ముగ్గురు మనుష్యులు వెదుకుచున్నారు. పేతురు, నీవు వారితో వెళ్ళాలి. ఎందుకంటే నేనే వారిని నీ వద్దకు పంపియున్నాను' అని పరిశుద్ధాత్ముడు పేతురుతో చెప్పాడు.

తలుపు తెరువబడింది. ముగ్గురు మనుష్యులు అక్కడ నిలబడి యున్నారు. వారు కొర్నేలీ చేత పంపబడిన మనుష్యులు. వారు పేతురు ఉన్నాడా అని అడిగారు. అవును, అతడు అక్కడే ఉన్నాడు.

'మీరు ఎందుకు వచ్చారు?' అని పేతురు అడిగాడు.

అప్పుడు కొర్నేలీ గురించి ముగ్గురు మనుష్యులు అతనికి చెప్పారు.

ఇప్పుడు దర్శన భావము ఏమిటో పేతురుకు తెలుసు! అపవిత్రమైన జంతువులను తినడానికి యూదులు అనుమతించబడరు. కాబట్టి ఆ జంతువుల వలె అన్యులు అపవిత్రులు గనుక వారు ఎన్నడూ అన్యుని ఇంటిలోనికి వెళ్ళరు. కాని ఇప్పటి నుండి దేవుడు వారిని అనుమతించుచున్నాడు. అలాగే అపవిత్రమైన జంతువులను కూడ తినడానికి పేతురు అనుమతించబడ్డాడు.

'రేపటి దినమున నేను మీతో పాటు వచ్చెదను' అని పేతురు చెప్పాడు.

ఆ రాత్రి మనుష్యులు చర్మకారుడైన సీమోను ఇంట్లో నిద్రించారు.

మరునాడు వారు పేతురుతో పాటు కైసరయకు ప్రయాణమైనారు. వారితో పాటు కొంత మంది మనుష్యులు యొప్పే నుండి కూడ వెంట వచ్చారు.

వారు కొర్నేలీ ఇంటికి చేరుకొన్నారు. వారు రావడాన్ని కొర్నేలీ చూశాడు. అతడు వారి వైపు త్వరగా నడుచుకొంటూ వెళ్ళాడు. అతడు పేతురు వద్దకొచ్చినప్పుడు మోకరించాడు. అతడు పేతురును ఆరాధించాలని భావించాడు కాని 'లేదు, కొర్నేలీ, అది సరియైనది కాదు. నేను కూడ నీలాగే మనిషిని. నీవు మానవున్ని ఆరాధించకూడదు' అని పేతురు చెప్పాడు.

వారు ఇంటిలోకి ప్రవేశించినప్పుడు అనేక మంది ప్రజలను చూశారు! అవును, కొర్నేలీ తన కుటుంభాన్ని, మిత్రులను పిలిచాడు. వారు వచ్చి వినడానికి కూడ ఆహ్వానించబడ్డారు.

నిశబ్ధంగా ఉన్నది. అప్పుడు పేతురు చెప్పాడు, 'నేను ఒక యూదున్ని, మీరు అన్యులు గనుక నేను నిజముగా ఈ ఇంటిలోనికి ప్రవేశించదలచుకోలేదు. కాని మీ వద్దకు ఎలాగైన వెళ్లమని దేవుడు నాకు చెప్పాడు. మీరు నన్ను ఎందుకు పిలిపించారు? నేను ఏమి చేయవలెను?'


ఇప్పుడు దూత గురించి, అతడు చెప్పిన దానిని గురించిన ప్రతి ఒక్కటి కొర్నేలీ చెప్పడం ఆరంభించాడు. 'ఇప్పుడు ఇక్కడ మనమందరం కలిసియున్నాము. ప్రభువు నుండి వచ్చిన సందేశాన్ని మీరు మాకు చెప్పాలని కోరుచున్నాము' అని కొర్నేలీ చెప్పాడు.

పేతురు ఆశ్చర్యపోయాడు. 'ప్రభువు అన్యుల హృదయాలలో కూడ నివసించాలని ఆశించుచున్నాడని ఇప్పుడు నాకు తెలిసింది' అని అతడు చెప్పాడు. యూదులు మాత్రమే కాదు గాని అనేక ఇతర దేశాలు కూడ దేవుని సందేశాన్ని వినవచ్చును. అప్పుడు యేసు ప్రభువు ఎవరో, ఆయన ఏమి చేశాడనే దాని గురించి వారికి చెప్పాడు. ఆయన శ్రమ, ఆయన మరణము, ఆయన పునరుత్థానము గురించి వారికి చెప్పాడు. 'ఆయనయందు విశ్వాసముంచు ప్రతివాడును పాప క్షమాపణను పొందుకొనును' అని కూడ అతడు చెప్పాడు.

వారంతా ఎంత జాగ్రత్తగా వినుచున్నారు!

కాని అకస్మాత్తుగా ఏమి జరిగింది? పేతురు ఇంకా మాట్లాడుచుండగానే పెంతుకోస్తు దినము నాడు వచ్చిన విధముగానే పరిశుద్ధాత్ముడు దిగివచ్చాడు. ప్రజలు దేవున్ని స్తుతించి మహిమపరచడం ఆరంభించారు గనుక మీరు అది చెప్పగలరు. అన్యులు దేవుని బిడ్డలుగా మారారు! ఎంతటి అద్భుతము!


‘ఇప్పుడు మీరు బాప్తిస్మము తీసుకోవచ్చును’ అని పేతురు చెప్పాడు. అదే జరిగింది. ఆ విధముగా వారి పాపములు నిజంగా క్షమించబడ్డాయని ప్రభువు తన బిడ్డలకు చూపుతాడు.



33. పౌలు, బర్నబాలు ప్రయాణమై వెళ్ళుట

సైఫను రాళ్ళతో కొట్టబడి చంపబడినప్పుడు సౌలు ప్రక్కనే నిలబడి యున్నాడని మీకు గుర్తున్నదా? సౌలు యేసు ప్రభువుకు మరియు దేవుని బిడ్డలకు శత్రువై యుండెను. అతడు దేవుని బిడ్డలను కనుక్కొన్ని బంధించి చెరసాలలో వేయడానికి వెళ్ళాడు. అయితే యేసు ప్రభువు ఒక గొప్ప అద్భుతాన్ని చేశాడు. అతడు సౌలును రక్షించాడు. అతడు ఒక శత్రవు కాని ఇప్పుడు అతడు మిత్రునిగా మారాడు. అతడు యేసు ప్రభువును, ఆయన ప్రజలను ప్రేమించుచున్నాడు. సౌలు తన సేవకునిగా ఉండాలని యేసు ప్రభువు ఆశించాడు. సౌలు కూడ అదే కోరుకొన్నాడు. ఎందుకంటే ఇప్పటి నుండి అతడు యేసు ప్రభువును సేవించాలని తీర్మానించుకొన్నాడు. సౌలు, యేసు అపోస్తలునిగా మారాడు. ఇప్పటి నుండి అతడు పౌలుగా పిలువబడ్డాడు. పౌలు తాను పుట్టిన సుదూర పట్టణమైన తార్సుకు మరల వెళ్ళాడు. అక్కడ అతడు గుడారాలను కుట్టేవానిగా పని చేయుచున్నాడు. అతడు తాను చేసే గుడారాలను అమ్మేవాడు. ఆ విధముగా అతడు డబ్బును సంపాదించేవాడు.

ఒక దినమున ఒక మనుష్యుడు అతనిని సందర్శించడానికి వచ్చాడు. అతని పేరు బర్నబా, యేసు



ప్రభువు యొక్క సేవకుడు. మొదట అతడు మిగతా ఇతర అపోస్తలుల వలె యెరూషలేములో జీవించాడు. తరువాత అతడు అంతియొక అని పిలువబడే మరో పట్టణానికి మారాడు. గనుక అతడు అక్కడ యేసు ప్రభువు గురించి ప్రజలకు చెప్పగలడు. అనేక మంది ప్రజలు రక్షింపబడ్డారు. అంతియొకయలో పెద్ద సమాజము మొదలైనది. కాని దాని వలన బర్నబా తీ-రిక లేకుండా ఉన్నాడు. అతనికి సహాయము చేయడానికి ఎవరైనా ఉన్నారా? అతనికి ఒక ఆలోచన వచ్చింది. తనతో పాటు అంతియొకయకు రమ్మని పౌలును అడుగడానికి అతడు తార్సుకు వెళ్ళాడు. అప్పుడు యేసు ప్రభువును గురించి ప్రజలకు చెప్పడానికి పౌలు అతనికి సహాయపడగలడు. ఎందుకు బర్నబా పౌలును దర్శించాడో ఇప్పుడు మీకు తెలిసింది.

అవును, పౌలు అతనితో పాటు అంతియొకయకు వెళ్ళాడు.

అతను అక్కడ కొంత సేపు ఉన్న తరువాత ఏదో జరిగింది. 'పౌలు, బర్నబాలు ప్రయాణించాలని నేను కోరుతున్నాను. వారు ప్రజలు ఉన్న ప్రతిచోటా ప్రకటించవలసి ఉంటుంది. వారు మిషనరీలుగా మారవలెను' అని పరిశుద్ధాత్ముడు చెప్పాడు.

ప్రభువు కోరినది తప్పనిసరిగా జరుగవలెను. పౌలు, బర్నబాలు ప్రయాణానికి బయలుదేరుతున్నారు కాని మొదట సమాజము వారి కొరకు ప్రార్థించింది. కష్టతరమైన పనిలో ప్రభువు ఈ ఇద్దరు మిషనరీలకు సహాయము చేయవలెనని వారు ప్రభువును అడిగారు.

పౌలు, బర్నబాలు కుప్ర అనే పేరుగల పెద్ద ద్వీపానికి ఓడలో వెళ్ళారు. అక్కడ యూదులు నివసించుచున్నారు. వారు సమాజ మందిరాన్ని నిర్మించారు. అది వారి సంఘము. సమాజ మందిరములో ప్రసంగించడానికి పౌలు, బర్నబాలు అనుమతించబడ్డారు. కొంత సేపటి తరువాత వారు ద్వీపములోని మరో పట్టణానికి బయలుదేరారు. ఆ పట్టణము పాపు అని పిలువబడింది. ఈ పట్టణములో ఒక మాంత్రికుడు నివసించుచున్నాడు. అతని పేరు బర్ యేసు. కాని అతడు ఎలుమ అని కూడ పిలువబడ్డాడు. ఎలుమ తరచు అధిపతిని సందర్శిస్తాడు. అతని పేరు సెర్గి పౌలు. అతడు ద్వీపాన్ని పాలించుచున్నాడు. అతడు చాలా ప్రముఖ వ్యక్తి. కాని అతడు కూడ తెలివైన మనుష్యుడు. ఆ మిషనరీలు ద్వీపానికి వచ్చి యున్నారని విన్న వెంటనే వారు వచ్చి తనను చూడాలని అతడు అడిగాడు. అతడు దేవుని వాక్యాన్ని వినాలని కూడ ఆశించాడు.

పౌలు, బర్నబాలు వెంటనే అతని వద్దకు వెళ్ళుచున్నారు. వారు అతనికి యేసు ప్రభువును గురించి చెబుతారు కాని ఇంకేవ్వరు వింటున్నారో మీకు తెలుసా? మాంత్రికుడైన ఎలుమ. అతడు చాలా కోపముగా చూచుచున్నాడు. అకస్మాత్తుగా అతడు పౌలును అడ్డగించాడు. పౌలు మాటలను అధిపతి వినడం అతనికి (ఎలుమ) ఇష్టము లేదు. ఈ మిషనరీలు వెళ్ళిపోవాలని అతడు బావించాడు. అతడు యేసు ప్రభువుకు శత్రువని మీరు చెప్పగలరు. పౌలు ఎలుమను చూచి 'ఎలుమ, నీవు అపవాది బిడ్డవు. నీవు ప్రభువుకు విరోధముగా పోరాడుచున్నావు. నీవు ఒక మోసగాడివి. నీవు ఆపివేయవలెను. ప్రభువు నిన్ను శిక్షిస్తాడు. కొంత కాలము పాటు నీవు గుడ్డివానిగా ఉంటావు' అని గట్టిగా చెప్పాడు.

అదే జరిగింది. అనుకోకుండా ఎలుమ పూర్తిగా గుడ్డివాడైనాడు. అతడు ఏదియు చూడలేకపోయాడు. అతడు వెళ్ళిపోవాలనుకొన్నాడు కాని తలుపును కనుక్కోలేకపోయాడు. అతడు చేతులతో తాకుచున్నాడు. ఇతరులు అతనికి సహాయము చేశారు.


అధిపతి ప్రతి ఒక్కటి చూశాడు, విన్నాడు. ఇప్పుడు ఎలుమ మోసగాడు, అబద్దికుడని అతనికి తెలిసింది. అధిపతి పౌలు ప్రకటించిన దేవుని వాక్యాన్ని నమ్మాడు.

అవును, పౌలు దేవుని సేవకుడు. ఎలుమ అపవాది సేవకుడు. కాని దేవుడు అపవాది కంటే మరింత శక్తిమంతుడు. అందుకే అధిపతి పౌలు సందేశాన్ని విన్నాడు.

మన హృదయాలలో కూడ అపవాది ఎంత శక్తిమంతునిగా ఉన్నాడు! దేవుని వాక్యాన్ని వినడం వానికి ఇష్టము లేదు. మనము రక్షించబడటం వానికి ఇష్టము లేదు కాని ప్రభువు మరింత శక్తిమంతుడు. అందుకే ఆయన అధిపతికి ఇచ్చినట్లుగానే మన హృదయాలలో నిజమైన విశ్వాసానివ్వడానికి సమర్థుడై యున్నాడు.

34. అంతియొకయ మరియు ఈకోనియాలో పౌలు

మిషనరీలైన పౌలు, బర్నబాలు కలిసి ప్రయాణములో కొనసాగుచున్నారు. వారు అంతియొకయ పట్టణానికి వచ్చారు కాని అది వారు ప్రయాణాన్ని ఆరంభించిన అంతియొకయ కాదు. ఆ పట్టణము కూడ అంతియొకయగా పిలువబడుచున్నది కాని ఇది అదే పేరుతో పిలువబడిన మరో పట్టణము. విశ్రాంతి దినము నాడు వారు సమాజ మందిరానికి వెళ్ళుచున్నారు. సమాజ మందిరము నిశ్చయముగా యూదుల సంఘమని మీకు గుర్తున్నది. అనేక మంది యూదులు సమాజ మందిరములోకి ప్రవేశించుచున్నారు. పౌలు, బర్నబాలు ఇదివరకే అక్కడే కూర్చొనియున్నారు. అప్పుడు అది ఆరాధన ఆరంభమయ్యే సమయము. మొదట బైబిలు పఠనము కలదు. తరువాత ఎవరో ఒకరు సందేశాన్ని ఇస్తారు. అది ఎవరు చేస్తారు? ఈసారి దానిని చేయమని పౌలును కోరారు. అతడు నిలబడి మౌనంగా ఉండమని చేతులతో సైగ చేశాడు. ప్రతి ఒక్కరూ వినుచున్నారు. పౌలు గతమును గురించి మరియు ఇశ్రాయేలు ప్రజలను ఎలా ప్రభువు చూసుకొన్నాడనే దానిని గురించి మాట్లాడటం మొదలుపెట్టాడు. ప్రభువు వారిని ఐగుప్తు నుండి విడిపించి అందమైన కనాను దేశములోనికి తీసుకొని వచ్చాడు. తరువాత అతడు వారికి మంచి రాజైన దావీదును ఇచ్చాడు. తరువాత దావీదు కుటుంబము నుండి యేసు ప్రభువు జన్మించాడు. ఆయన రక్షకుడైన దేవుని కుమారుడు. యూదులు ఆయనను సిలువ మీద చంపివేశారు కాని పరలోకమందున్న ఆయన తండ్రి మరల ఆయనను (యేసు ప్రభువును) మరణము నుండి లేపాడు. కొంత కాలము తరువాత యేసు ప్రభువు పరలోకానికి తిరిగి వెళ్ళాడు. జరిగిన ప్రతి ఒక్కటి బైబిలులో వ్రాయబడింది. యేసు ప్రభువు నిజమైన రక్షకుడని అది చూపుతున్నది. ఎందుకు ఈ సకల విషయాలన్ని యేసు ప్రభువుకు సంభవించవలెను? ఎందుకు ఆయన అంత భయంకరముగా శ్రమపడి, మరణించడానికి ఇష్టపడ్డాడు? ఎందుకు ఆయన మరణము నుండి లేచాడు? పాపులైన ప్రజల పాపములు క్షమించబడేలా



చూడటానికి. అది దేవుని సందేశము.

'ఆ సందేశాన్ని మేము మీకు ప్రకటించుచున్నాము' అని పౌలు చెప్పాడు.

పౌలు ప్రకటించడాన్ని ముగించాడు. ప్రజలు సమాజ మందిరాన్ని విడిచి వెళ్ళారు.

పౌలు చెప్పిన విషయాలను నమ్మిన యూదులు ఉండటం సంతోషదాయకము. అలాగే ప్రభువు ప్రజలు రక్షింపబడాలని కోరుచున్నాడు. కాని నమ్మడం ఇష్టము లేని యూదులు కూడ ఉన్నారు. ఎంత భ యంకరమో!

అన్యులైన కొందరు ప్రజలు పౌలు వద్దకు వచ్చారు. సమాజ మందిరములోకి రావడానికి వారు అనుమతించబడలేదు. కాని వారు పౌలు ప్రసంగాన్ని వినాలని ఆశపడ్డారు. 'పౌలు, మరో విశ్రాంతి దినము నాడు నీవు మాకు కూడ ప్రసంగిస్తావా?' అని వారు అడిగారు.

అది మరుసటి విశ్రాంతి దినము. ఎంత సందడిగా ఉన్నది! పట్టణములో దాదాపు ప్రతి ఒక్కరూ పౌలు ప్రసంగాన్ని వినడానికి వచ్చారు. అన్యులు భయభక్తులతో దేవుని సందేశాన్ని వినుచున్నారు. అన్యుల పాపములను కూడ క్షమించాలని ప్రభువు కోరుచున్నాడని పౌలు చెప్పాడు. ఎంతటి అద్భుతము! యూదుల గురించి ఏమిటి? అన్యులకు కూడ పౌలు ప్రకటించడం సరియైనదని అనేక మంది యూదులు భావించడం లేదు గనుక వారు కోపపడ్డారు. అన్యులు దేవుని బిడ్డలుగా చేయబడగలరని వారు నమ్మడం లేదు. ఈ కోపిష్టి యూదులకు పౌలు, బర్నబాలు భయపడలేదు. వారితో చెప్పారు, 'మొదట మేము మీకు ప్రకటించాము కాని మీరు వినదలచుకోలేదు. కాబట్టి మేము దేవుని సందేశాన్ని అన్యులకు ప్రకటిస్తున్నాము. అదే చేయమని దేవుడు మాకు చెప్పాడు.'

అన్యులు ఎంతో సంతోషముగా ఉన్నారు! చాలా మంది అన్యులు యేసు ప్రభువు తమ రక్షకునిగా కూడ ఉండాలని నమ్మడానికి వచ్చారు.

కాని ఈ కోపిష్టి యూదులు ఏమి చేయుచున్నారు? వారు పౌలు, బర్నబాలకు విరోధముగా ప్రజలను రెచ్చగొట్టారు. మిషనరీలను పట్టుకొని పట్టణం బయటకు ఈడ్చుకొని పారవేశాడు. మరల రావడానికి





వారు అనుమతించబడలేదు. పౌలు, బర్నబాలు మరో పట్టణమైన ఈకోనియకు వెళ్ళారు. అంతియొకయలో జరిగిన విధముగానే అక్కడ కూడ అవే విషయాలు జరిగాయి. అవును, వారు అపోస్తలులను రాళ్ళతో కూడ కొట్టారు గనుక వారు పట్టణము నుండి పారిపోయారు.

కాని ఇంకా.... ప్రభువు అంతియొకయ, ఈకోనియలోని ప్రజలను రక్షించాడు. ఆయన శత్రువుల కంటే బలవంతుడు.

ప్రభువు ఇంకా అదే కార్యాన్ని చేయుచున్నాడు. దేవుని సందేశము ప్రకటించబడిన చోటల్లా ప్రజలు రక్షించబడుచున్నారు. కాని అంతియొకయలోని అనేక మంది యూదుల వలె ప్రభువుకు శత్రువులుగా నిలిచియుండే ప్రజలు ఎల్లప్పుడూ ఉంటారు.

మనము కూడ ఇంకా దేవుని సందేశాన్ని వినుచున్నాము. అందులో 'నా వైపు తిరుగుడి' అని ప్రభువు చెబుతున్నాడు.

35. లుస్త్రలో పౌలు మరియు బర్నబా

ప్రయాణము మరింత ముందుకు సాగుచున్నది. మిషనరీలు లుస్త్ర అని పిలువబడిన పట్టణానికి వచ్చారు.

ఇక్కడికి కూడ వారు ప్రభువు సందేశాన్ని ప్రజలకు తెచ్చారు. ప్రభువు అక్కడ కూడ ప్రజలను రక్షించాలనుకొన్నాడు.

చూడండి, అపొస్తలుల మాటలను భక్తి శ్రద్ధలతో వినుచున్న మనుష్యుడు ఉన్నాడు. అతడు ఎందుకు నిలబడటం లేదు? అతడు పుట్టుక నుండి కుంటివానిగా ఉన్నాడు గనుక అతడు నిలబడలేడు. అతడు ఎన్నడూ నడవలేడు.

పౌలు అతని వైపు చూచుచున్నాడు. అవును, పౌలు చెప్పిన దానిని ఆ మనుష్యుడు నిజముగా నమ్ముచున్నాడు. అతడు పూర్ణ హృదయముతో నమ్ముచున్నాడు. 'నీ పాదాల మీద నేరుగా నిలబడు' అని ఒక్కసారిగా పౌలు అతనితో చెప్పాడు. ఏమి జరిగింది? కుంటివాడైన మనుష్యుడు అకస్మాత్తుగా గెంతులు వేస్తాడు!



ప్రజలు పౌలు, బర్నబాల వైపు ఆశ్చర్యంతో చూచుచున్నారు. వారు ఒకరితో మరొకరు ఏమి చెప్పుకొన్నారో మీకు తెలుసా? 'నిశ్చయముగా ఈ ఇద్దరు మనుష్యులు దేవతలు. ఈ దేవతలు వ్యక్తులుగా మారి పరలోకము నుండి దిగి వచ్చారు!' అందుకే పౌలు హెర్మేగాను, బర్నబా ద్యుపతిగాను పిలువబడ్డారు.

ప్రజలు మాట్లాడుకోవడాన్ని అపొస్తలులు వినగలరు కాని వారు మరో భాషలో మాట్లాడుచున్నారు గనుక వారికి అర్థము కాలేదు.

హట్టాత్తుగా ఒక మనిషి ప్రత్యక్షమాయెను. అతడు ద్యుపతి దేవుని యాజకుడని అతని దుస్తుల ద్వార నీవు చెప్పగలవు. అతని వద్ద ఎద్దులు ఉన్నాయి మరియు అందమైన దండలను కూడ తీసుకుని వస్తున్నాడు. అతను ఏమి చేయబోతున్నాడు? అతను అర్పణను తీసుకుని వస్తున్నాడు, ఎందుకంటే అది యాజకుని ధర్మమైయున్నది గనుక. ద్యుపతిదేవుని మహిమార్థం అతను ఈ ఎద్దులను బలి అర్పించబోవుచున్నాడు.

బర్నబా ద్యుపతి దేవుడు అని ప్రజలు భావించుచున్నారు గనుక వారు నిజముగా బర్నబాకు బలి అర్పించుచున్నారు.

ప్రజలు ఏమి ఆలోచిస్తున్నారో మరియు ఏమి చేయాలనుకొనుచున్నారో కూడ ఇప్పుడు వారికి అర్థమైనది. అది ఎంతగా భయానకమైనది! వారు చెప్పారు, 'మనుష్యులారా, మీరు ఎందుకు అలా చేయాలనుకొనుచున్నారు? ఎందుకు మీరు మాకు బలిని అర్పించాలనుకొనుచున్నారు? మేము దేవతలము కాదు! మేము మీ వలె సాధారణ ప్రజలము. మేము భూమ్యాకాశాలను, సముద్రాన్ని సృష్టించి, మన పట్ల పట్టింపు గల నిజమైన జీవంగల దేవుని సేవకులము. ఆయన ఆహారాన్ని, నీళ్ళను ఇచ్చి సమస్తము ఎదిగేలా

చేయుచున్నాడు. మీరందరూ తన వద్దకు తిరుగాలని దేవుడు కోరుచున్నాడు. ఆయన మిమ్ములను రక్షించాలని ఆశపడుచున్నాడు.' ప్రభువును గురించి వారు ఈ అన్యులకు చెప్పారు.

కాని అప్పుడే ఎవరు వచ్చియున్నారు? వారు ఈ మధ్యనే పౌలు, బర్నబాలు ప్రకటించిన అంతియొకయ, ఈకోనియ పట్టణాల నుండి వచ్చిన యూదులు. ఈ యూదులు ఏమి చేయడానికి వచ్చియున్నారు? వారి కోపిష్టి ముఖాలను చూడండి! వారు అపోస్తలులకు శత్రువులు. వారు అపోస్తలులకు విరోధముగా లుస్త్ర ప్రజలను రెచ్చగొట్టడం ఆరంభించారు. అంది ఎంతగా దారుణం!


వారు పౌలును నిర్భందించారు. వారు అతనికి ఏమి చేయబోవుచున్నారు? వారు అతన్ని రాళ్ళతో కొట్టబోవుచున్నారు! వారు పెద్ద రాళ్ళ కొరకు వెదికి వారి మీద విసిరేయడం ఆరంభించారు. పౌలు మీద రాళ్ళ వర్షం పడింది. అతడు నేల మీద పడిపోయాడు. వారు మరిన్ని రాళ్ళను కూడ విసిరారు! పౌలు ఏమాత్రం కదలడం లేదు గనుక అతడు చనిపోయాడని వారు భావించారు. వారు పౌలును రాళ్ల కుప్ప నుండి తీసి పట్టణము బయటకు ఈడ్చుకొంటూ వెళ్ళారు. అక్కడ వారు అతన్ని విడిచిపెట్టారు. అప్పుడు శత్రువులు పట్టణానికి తిరిగి వెళ్ళారు.

కొద్ది సేపటికి ఇతరులు పౌలు వద్దకు వచ్చారు. వారు అతని మిత్రులు. వారు బాగా దు:ఖించుచున్నారు. అవును, పౌలు చనిపోయాడని వారు భావించారు. కాని ఏమి జరిగిందో చూడండి. ఒక్కసారిగా పౌలు లేచి నిలబడ్డాడు! అతడు పూర్తిగా స్వస్థపడ్డాడు! అది ప్రభువు అద్భుతము. ఆ విధముగా ప్రభువు తన సేవకులను సంరక్షిస్తాడు.

పౌలు లుస్త్రకు తిరిగి వచ్చాడు కాని మరునాడు అతడు, బర్నబాలు పట్టణాన్ని విడిచి వెళుతారు. వారు దెర్బే అని పిలువబడిన మరో పట్టణానికి వచ్చారు. వారు అలాగే ప్రకటించారు. అప్పుడు వారు అంతియొకయకు తిరిగి వచ్చారు. వారి ప్రయాణము మొదలైనది ఈ పట్టణము నుండే.

వారిని మరల చూచినందుకు సమాజములోని ప్రజలు ఎంతో సంతోషించారు! జరిగిన ప్రతి ఒక్కటి పౌలు, బర్నబాలు వారికి చెప్పారు. వారు ప్రభువు చేసిన బలమైన అద్భుతాలను గురించి చెప్పారు. అద్భుతాలలో అత్యంత గొప్పది ఏమిటి? ప్రభువు అన్యులను రక్షించడమే. అపోస్తలులు తమ ప్రయాణాన్ని వృదా చేయలేదు!

ప్రభువు ఇంకా ప్రజలను రక్షించడానికి ఇష్టపడుచున్నాడు. అందుకే ఈనాడు కూడ మనము దేవుని వాక్య ప్రసంగాన్ని వినుచున్నాము. అందులో 'నీ హృదయాన్ని నాకివ్వండి' అని ప్రభువు మనతో చెబుతున్నాడు.




36. వచ్చి మాకు సహాయము చేయుము - లుదియా

పౌలు, బర్నబాలు ప్రయాణించారని మీకు ఇంకా గుర్తున్నది కదా? అది వారి మొదటి మిషనరీ ప్రయాణము. ఇప్పుడు వారు రెండవసారి ప్రయాణించడానికి బయలుదేరుచున్నారు. ఈసారి బర్నబా పౌలుతో పాటు వెళ్ళడు కాని మరో దైవ సేవకుడు అతనితో వెళ్ళుచున్నాడు. అతని పేరు సీలా.

వారు కలిసి మరల లుస్త్రకు చేరుకొన్నారు. అక్కడ ప్రజలు మిషనరీలకు ఏ విధముగా బలి అర్పించాలనుకొన్నారో మీకు ఇంకా గుర్తున్నదా?

లుస్త్రలో తిమోతి అనే పేరుగల యవ్వనస్థుడు ఉన్నాడు. అతడు యవ్వనస్థుడు కాని అతనికి అప్పటికే ప్రభువు నందు భయభక్తులు ఉన్నాయి. అవును, మీరు చిన్నగా, యవ్వనస్థులుగా ఉన్నా కూడ అది సాధ్యమే. నీవు యవ్వనస్థుగా ఉన్నప్పుడు ప్రభువుకు భయపడుట నేర్చుకొంటే అది ప్రభువు నుండి గొప్ప ఆశీర్వాదముగా ఉండును. తిమోతి తల్లి, అవ్వలు కూడ దేవుని బిడ్డలే.



తమ ప్రయాణములో తిమోతి చేరాలని పౌలు కోరుకొన్నాడు. అలా చేయడం తిమోతికి సంతోషము అనిపించింది. గనుక ముగ్గురు కలిసి ప్రయాణించారు. వారు ప్రయాణము చేసిన దేశము పేరు ఆసియా.

పౌలు అక్కడున్న పట్టణాలలో, గ్రామాలలో ప్రకటించాలని ఆశించాడు కాని అతడు అనుమతించబడలేదు. ఎవరు అతనిని అనుమతించలేదు? పరిశుద్ధాత్ముడు పౌలుకు చెబుతున్నాడు గనుక వారు సముద్రం వైపుకు వచ్చే వరకు ప్రయాణించారు. ఇప్పుడు వారు ఇంకా ముందుకు వెళ్ళలేరు. అప్పుడు సాయంత్రమైనది. వారు త్రోయ అని పిలువబడిన పట్టణములో నిద్రించబోవుచున్నారు. వారు ఎక్కడికి వెళ్ళవలెను?

రాత్రి వేళ అయినది. ఆ రాత్రి ఎక్కడికి వెళ్ళాలో ప్రభువు పౌలుకు చెప్పాడు.

పౌలు ప్రభువు నుండి దర్శనాన్ని పొందుకొన్నాడు. దర్శనము ఒక కల వంటిదని మీకు నిశ్చయముగా గుర్తుండవచ్చును. అతడు ఏమి చూచుచున్నాడు? అతడు సముద్రానికి మరో వైపునున్న మనుష్యున్ని చూచుచున్నాడు. 'వచ్చి మాకు సహాయము చేయుము' అని మనుష్యుడు అతనికి మొరపెట్టుచున్నాడు. ఇప్పుడు ప్రభువు ఏమి చేయాలని కోరుచున్నాడో పౌలుకు తెలుసు. వారు సముద్రాన్ని దాటి ఆ పెద్ద వింత దేశానికి వెళ్ళవలెను. అక్కడ వారు సువార్తను ప్రకటించాలని ప్రభువు కోరుచున్నాడు. వారు ప్రభువును గురించి ప్రజలకు చెప్పవలసి యున్నది.

ఆ దేశము పేరు ఏమిటో మీకు తెలుసా? అది యూరోప్. ఇది మొదటిసారి యూరోప్‌కు మిషనరీ వచ్చిన సమయము. నెదర్లాండు కూడ యూరోప్‌లోనే ఉన్నది. అవును, ప్రతి చోటా యూరోప్‌లోను, తరువాత నెదర్లాండులో కూడ ఆయన వాక్యం ప్రకటించబడెలా ప్రభువు కార్యం చేస్తున్నాడు. మన దేశములోని పాపులైన ప్రజలు కూడ రక్షించబడగలరు. మనము కూడ దేవుని వాక్యమును వినుచున్నాము. ప్రభువు దానిని కార్యము చేయును.



పౌలు, సీలా, తిమోతిలు కలిసి ఓడలో యూరోప్ అనే పెద్ద ఖండానికి సముద్రములో ప్రయాణిస్తున్నారు. వారు ఫిలిప్పు అనబడే పట్టణానికి చేరుకొన్నారు. వారు మరో విశ్రాంతి దినము వరకు అక్కడే కొన్ని రోజుల పాటు ఉన్నారు. అక్కడ సంఘము లేదు గనుక ఇప్పుడు వారు ఎక్కడ ప్రకటిస్తారు? వారు పట్టణము బయట నడుచుచూ నది వద్దకు వచ్చారు. నది తీరమున చాలా ప్రశాంతంగా, చక్కగా ఉన్నది. కొందరు స్త్రీలు తప్ప చుట్టు ప్రక్కల ఎవరూ లేరు. వారు ఇక్కడ ఏమి చేయుచున్నారు? వారు ప్రతి విశ్రాంతి దినమున చేయునట్లే కలిసి దేవునికి ప్రార్థించడానికి వచ్చియున్నారు. అక్కడ కూడుకొని ప్రార్థించడానికి సంఘము లేదు. కాని అది విషయమే కాదు. వారు నది వద్ద కూడుకొన్నప్పుడు ప్రభువు వారి ప్రార్థనను వినగలడు. ఆ విధముగా వారు దేవున్ని సేవించాలని కోరుకొన్నారు.

అపోస్తలులు వారితో చేరారు. పౌలు ప్రసంగించడం ఆరంభించాడు. అతడు యేసు ప్రభువును గురించి వారికి చెబుతున్నాడు. వారు నిశ్శబ్దముగా వింటున్నారు. మరి ప్రత్యేకము స్త్రీలలో ఒకరు శ్రద్ధగా వింటున్నారు. ఆమె పేరు లుదియా. ఆమె సుదూర దేశము నుండి ఇక్కడికి వచ్చింది. ఆమె అందమైన ఊదారంగు వస్త్రాలను అమ్మి ధనాన్ని సంపాదిస్తుంది.

పౌలు ప్రసంగించుచున్నప్పుడు ఏమి సంభవించినది? ప్రభువు లుదియా హృదయాన్ని తెరిచాడు. అవును, మన హృదయాలు ఎల్లప్పుడు ప్రభువుకు మూయబడి ఉన్నాయి గనుక అది అవశ్యకమైనది. దానికి కారణము మనము ప్రేమించే పాపం. అందుకే మన హృదయములో ప్రభువు నివసించడానికి మనము ఇష్టపడటం లేదు. ఎంతగా భయానకము! కాని ప్రభువు మన హృదయాన్ని తెరచుటకు సమర్థుడు. ఆయనను మరల ప్రేమించేలా, ఆయనను సేవించేలా, పాపాన్ని ద్వేషించేలా చేయగలడు. అది ఎంత గొప్ప అద్భుతము! అది దేవుడు మాత్రమే చేయడానికి సమర్థుడు. ఇప్పుడు ఇదే ప్రభువు లుదియాకు చేయుచున్నాడు.

వచ్చి తన ఇంటిలో ఉండాలని ఆమె పౌలును, ఇతర మనుష్యులను కోరింది. ఇప్పుడు ఆమె దేవుని బిడ్డలను, సేవకులను కూడ ప్రేమించుచున్నది గనుక ఆమె వారిని పట్టించుకోవాలని ఆశించింది. అపోస్తలులు వారి ఆహ్వానాన్ని అంగీకరించారు.

అవును, లుదియా తన హృదయములో నిజమైన విశ్వాసాన్ని పొందుకొన్నాడు. ఇప్పుడు ఆమె కూడ బాప్తిస్మము పొందవచ్చును. అలాగే ఆమె ఇంటిలోని ఇతర ప్రజలందరూ కూడ.

మనము ప్రభువును ఏమని అడుగాలో మీకు తెలుసా? 'ప్రభువా, నీవు నా హృదయాన్ని తెరువగలవా? నీవు లుదియా హృదయములో నివసించినట్లుగానే నా హృదయములో నివసిస్తావా?'



37. థెస్సలోనికయ మరియు బెరయలో

అపొస్తలులు తమ ప్రయాణంలో కొనసాగుచూ థెస్సలోనికయకు చేరుకొన్నారు. ఆ పట్టణములో నివసించుచున్న యూదులు ఉన్నారు. అక్కడ యూదులకు సంఘమైన సమాజ మందిరము ఉన్నది. ప్రతి విశ్రాంతి దినము నాడు పౌలు సమాజ మందిరములో బైబిలు నుండి ప్రసంగించుచున్నాడు. మరి ప్రత్యేకముగా అతడు యేసు ప్రభువు గురించి మరియు తన ప్రజల పాపముల కొరకు ఆయన ఎలా శ్రమపడవలసి వచ్చిందో మరియు ఆయన మరణం నుండి లేచాడని వారికి చెప్పాడు. అవును, యేసు ప్రభువు మాత్రమే రక్షకుడు. అదియే పౌలు ప్రజలకు ప్రసంగించుచున్నాడు.

విశ్వసించిన యూదులు కొద్ది మంది మాత్రమే ఉన్నారు. అనేక మంది అన్యులు కూడ సంతోషముగా నమ్మారు.

కాని ఏమి జరుగుచున్నది? నమ్మడ ఇష్టం లేని అనేక మంది యూదులు అపొస్తలుల పట్ల కోపంగా ఉన్నారు. వారికి విరోధముగా ప్రతి ఒక్కరిని రెచ్చగొట్టే కొంత మంది దుష్టుల కొరకు వారు చూచుచున్నారు. అప్పుడు వారు అపొస్తలులను ఖైదీలనుగా తీసుకొని పోవచ్చు. కాని వారు ఎక్కడ ఉన్నారు? వారు అపొస్తలులకు మిత్రుడైన యాసోను ఇంటి వద్ద ఉంటున్నారు. వారు ఎంత జాగ్రత్తగా అపొస్తలుల కొరకు వెదికినా కూడ వారిని ఎక్కడ కనుక్కోలేకపోయారు. వారు ఎంతగా కోపంతో ఉన్నారు! అప్పుడు వారు యాసోనును, కొంత మంది ఇతర మిత్రులను పట్టుకొన్నారు.



వారు పట్టణాన్ని పాలించే పెద్దల వద్దకు వారితో పాటు రావలసి వచ్చింది.

శత్రువులు చెబుతున్నారు, 'యాసోను తన ఇంట్లో అపోస్తలులను చేర్చుకొన్నాడు. అది అనుమతించబడదు. ఎందుకంటే అపోస్తలులు కైసరు చక్రవర్తికి లోబడుట లేదు. యేసు అని పిలువబడిన మరో రాజు ఉన్నాడని వారు చెబుతున్నారు.' అదే విషయాన్ని గురించి శత్రువులు కేకలు వేయుచున్నారు. కాని ఏమి జరిగిందో నిజాయితీగా వివరించిన తరువాత యాసోను, మిగతా మిత్రులు విడుదల చేయబడ్డారు. వారు మరల ఇంటికి వెళ్ళిపోవచ్చు. శత్రువులు అపోస్తలులను కనుక్కోకపోవడం మంచి విషయమే. అపోస్తలులు దాక్కొని యుండవచ్చు. వారు దొరకకుండునట్లు ప్రభువు చూసుకొన్నాడు. ఆ విధముగా ప్రభువు తన సేవకులను కాపాడును.

ఈ ప్రమాధకరమైన పట్టణాన్ని త్వరగా విడిచిపెట్టి వెళ్ళడం ఉత్తమం. అదే పని వారు చేశారు. చీకటి పడుతుండగా, ప్రతి ఒక్కరూ నిద్రిస్తుండగా వారు చీకటి వీధుల్లో నడుచుకొంటూ వెళ్ళి పట్టణం అవతలకు వెళ్ళిపోయారు.

మరునాడు వారు బెరయ అని పిలువబడే మరో పట్టణాన్ని చేరుకొన్నారు. ఇక్కడి ప్రజలు చాలా విభిన్నంగా ఉండటం హర్షించదగిన విషయము. వారు పౌలు చెబుతున్న మాటలను జాగ్రత్తగా వినుచున్నారు. వారేమి చేశారో మీకు తెలుసా? వారు బైబిళ్ళను చదువుచున్నారు. ఎందుకు? పౌలు సత్యాన్ని ప్రకటిస్తున్నాడో లేదో అని వారు తెలుసుకోవాలని ఆశించారు. అవును, పౌలు చెప్పిన మాటలు బైబిలులో వ్రాయబడ్డాయి. పౌలు అబద్ధాలు చెప్పడము లేదు. అతడు సత్యమే చెబుతున్నాడు. అతడు నిజమైన దేవుని సేవకుడు. అనేక మంది ప్రజలు ప్రభువు నందు నమ్మడానికి వచ్చారు.

చూడండి! కొంత మంది అపరిచితులు పట్టణములోకి ప్రవేశించుచున్నారు. ఎవరు వారు మరియు వారు ఎక్కడి నుండి వచ్చియున్నారు? వారు థెస్సలోనికయ నుండి వచ్చిన కోపిష్టి శత్రువులు. అపోస్తలులు బెరయకు వెళ్ళారని వారు వినియున్నారు. ఇప్పుడు ఇక్కడ కూడ అపోస్తలులకు విరోధముగా ప్రజలను రెచ్చగొట్టాలని



ఈ దుష్టులైన మనుష్యులు భావిస్తున్నారు. అది ఇక్కడ వారికి చాలా ప్రమాదకరమైన పరిస్థితిగా మారుతున్నది గనుక అపోస్తలులు త్వరగా పట్టణాన్ని విడిచి వెళ్ళాలని బెరయ మనుష్యులు వారికి చెప్పారు. అదే పని పౌలు చేశాడు. కాని మరికొంత కాలము పాటు మిగతా అపోస్తలులు బెరయలో ఉంటారు. పౌలు మరో పట్టణానికి బయలుదేరాడు. తరువాత సీలా, తిమోతిలు కూడ అక్కడికి వెళుతారు.

బెరయలో ఉన్న ప్రజలు ఏమి చేశారో మీకు గుర్తున్నదా? వారు తమ బైబిలును తరచు చదువుచున్నారు! అదే పని మనము కూడ చేయవలెను. ప్రభువు బెరయలోని ప్రజలకు చేసిన విధముగానే మన హృదయాలలో కూడ నిజమైన విశ్వాసానివ్వడానికి సమర్థుడై యున్నాడు.

38. ఏథెన్సులో పౌలు

ఒంటరిగానే పౌలు ఏథెన్సు పట్టణానికి ప్రయాణము చేయుచున్నాడు. పౌలు పట్టణములో నడుచుచున్నాడు కాని అతడు చూచునది అతన్ని చాలా దు:ఖానికి గురి చేసింది. అతడు ఏమి చూచుచున్నాడు? అతడు విగ్రహాలను మరియు విగ్రహాలకు బలులర్పించే బలిపీఠాలతో కూడిన అనేక అందమైన ఆలయాలను చూచుచున్నాడు. అవును, ఏథెన్సులో చాల మంది తెలివైన ప్రజలు ఉన్నారు. వారు అందమైన ఆలయాలను నిర్మించగలరు. వారికి చాలా తెలుసు కాని వారికి ప్రభువు గురించి తెలియదు. ఒకవేళ మీకు ప్రభువు గురించి తెలియకపోతే నీవు చాలా తెలివైన వాడివైనా చాలా బీదవాడివే. అనేక మంది ప్రజలు ఎల్లప్పుడు ఉండే సంతలో పౌలు ఈ తెలివైన ప్రజలతో మాట్లాడుచున్నాడు. కొంత మంది పౌలును పరిహసించి అతడు వదరుబోతని భావించారు. కాని 'మనము ఎన్నడూ గతములో వినని దేవుని గురించి ఈ పౌలు మనకు చెబుతున్నాడు. అతడు యేసును గురించి కూడ మాట్లాడుచున్నాడు. అది ఎవరై యుండవచ్చు?'అని మరికొందరు చెప్పుకొనుచున్నారు. 'పౌలు, నీవు మాతో పాటు అరేయొపగుకు అనగా అంగారకుని కొండగా పిలువబడిన చోటుకు రావలెను. అక్కడ నీవు యేసు గురించి మాకు చెప్పవచ్చును' అని వారు చెప్పారు. సరే, అది చేయడానికి పౌలు ఇష్టపడుచున్నాడు.

వారు పట్టణములో పెద్ద కొండయైన అరేయొపగు అనే చోటుకు వెళ్ళుచున్నారు. ఈ కొండ మీద అతడు మన పట్టణ హాలులను పోలిన అందమైన కట్టడములో నిలబడియున్నాడు. కష్టతరమైన విషయాలను చర్చించడానికి తెలివైన మనుష్యులు అక్కడ కలుసుకొంటారు.


పౌలు మాట్లాడటం ఆరంభించాడు. అనేక మంది వినడానికి ఆగారు. అతడు చెప్పాడు, 'ఏథెన్సు మనుష్యులారా, నేను మీ పట్టణములో అనేక అందమైన ఆలయాలను, విగ్రహాలను, బలిపీఠాలను చూశాను. వాటి మీద మీ దేవతల పేర్లను కూడ చూశాను. 'తెలియబడని దేవుడు' అని వ్రాయబడియున్న బలిపీఠాన్ని అనుకోకుండా చూశాను. మీకు తెలియని దేవుడు ఒకడు ఉన్నాడు. కాని మీరు ఆయనను సేవించుచున్నారు. నేను ఆ దేవున్ని ఎరుగుదును గనుక నేను ఆయన గురించి మీకు చెబుతాను. ఆయన లోకాన్ని, లోకములోని సమస్తాన్ని కూడ సృష్టించిన దేవుడు. ఆయన సమస్తాన్ని చాలా చక్కగా చేసియున్నాడు. ఆయన పరలోకానికి, భూలోకానికి ప్రభువు. పుట్టిన ప్రతి ఒక్కరిని ప్రభువు పట్టించుకొనుచున్నాడు. ఆయన ప్రతి ఒక్కరికి భూమి మీద నివసించడానికి స్థలాన్ని ఇచ్చుచున్నాడు. మనము ఆయనను విగ్రహాల వలె బంగారముతో, వెండితో చేయబడినవానిగా భావించకూడదు. హస్తాలతో



చేయబడిన మందిరములో ప్రభువు నివసించడు. కాని ఈ దేవుడు సకల ప్రజలకు ఏమి చెబుతున్నాడో మీకు తెలుసా? పాపము ఫలితముగా మనము ఆయనను ఏమాత్రము ఎరిగి యుండలేదు గనుక మనము తన వైపు తిరుగాలని ఆయన చెబుతున్నాడు. కాబట్టి మనము నిజముగా ఆయనను సేవించలేము. ఒకవేళ మనము రక్షించబడితే అప్పుడు మనము మరల ప్రభువును తెలుసుకొనెదము. అప్పుడు మనము ఆయనను మరల సేవించాలని ఆశపడుతాము. ప్రతి ఒక్కరూ ఒక దినమున దేవుని ముందు నిలబడవలెను గనుక రక్షించబడటం అవశ్యకం. అప్పుడు ప్రజలందరిని దేవుడు నీతిగా న్యాయము తీర్చును. అనగా ప్రజలను వారి పాపమును బట్టి దేవుడు శిక్షించునని దాని అర్థము. ఆ తీర్పరి ఎవరై యుంటారో మీకు తెలుసా? మరణించి దేవుని చేత తిరిగి లేపబడిన ఒక మనుష్యుడు.

యేసు ప్రభువు గురించి పౌలు అనేక విషయాలను చెప్పాలనుకొన్నాడు కాని మనుష్యులు ఏమాత్రము వినదలచుకోలేదు. 'మరణించిన వారెవరైనా తిరిగి మరల ఎలా బ్రతుకగలరు? అది అసాధ్యము!' అని వారు అపహాసముతో చెప్పారు.

పౌలును నమ్మడం వారికి ఇష్టం లేకపోవడం ఎంతగా దారుణము. అదృష్టవశాత్తు కొంత మంది నమ్మారు. ప్రభువే స్వయముగా ఆ విషయములో కార్యము చేశాడు. ప్రభువు అది ఈనాడు ఇంకా కార్యం చేయుచున్నాడు. ప్రభువును మరల తెలుసుకొని, ఆయనను మరల ప్రేమించి సేవించేలా ఆయన చూసుకొనును. దీని కొరకు అనుదినము ప్రార్థించండి.



39. కొరింథీలో పౌలు


పౌలు కొరింథీగా పిలువబడిన మరో పట్టణానికి ప్రయాణించుచున్నాడు. కొరింథీలో ఒక యూదుడైన మనుష్యుడు నివసించుచున్నాడు. అతని పేరు అకుల. అతని భార్య పేరు ప్రిస్కిల్ల. వారు గుడారాలను కుట్టువారు. పౌలు వారి ఇంటిలో నివసించాడు. గతములో గుడారాలను ఎలా చేయాలో పౌలు నేర్చుకొన్నాడు. గనుక, అతడు వారికి సహాయము చేయుచున్నాడు. ఆ ముగ్గురు అనుదినము గుడారాలను చేయుచున్నారు.

కాని విశ్రాంతి దినము నాడు వారు సంఘమైన సమాజ మందిరానికి వెళ్ళుచున్నారు. సీలా, తిమోతిలు కొరింథీకి వచ్చారు. సమాజ మందిరములోని యూదులకు యేసు ప్రభువును గురించి పౌలు ప్రసంగించుచున్నాడు కాని యూదులు వినదలచుకోలేదు. అప్పుడు పౌలు అన్యులకు ప్రకటించడం ఆరంభించాడు. అతడు యూస్తు అని పిలువబడిన అన్యుని ఇంటిలో ప్రకటిస్తాడు. యూస్తు సమాజ మందిరానికి చాలా సమీపంగా నివసించుచున్నాడు. అతడు ప్రభువును సేవించుచున్నాడు. పౌలు ప్రసంగిస్తున్నాడు కాని కొరింథీలోని ప్రజలు చాలా భక్తిహీనులు. వారు ప్రభువు వైపు తిరుగుతారా?

ఒక రాత్రి పూట 'పౌలు, భయపడవద్దు. కాని అలాగే ప్రకటిస్తూనే ఉండు. నేను నీతో ఉన్నాను. ఎవరూ నీకు హాని చేయరు. కొరింథీలోని అనేక మంది భక్తిహీనులైన అన్యులు రక్షించబడేలా నేను కార్యము చేస్తాను' అని ప్రభువు పౌలుతో చెప్పాడు.

అదే జరుగుచున్నది. చాలా మంది అన్యులు ప్రభువునందు విశ్వాసముంచి బాప్తిస్మము తీసుకొనుచున్నారు. ప్రభువును ప్రేమించే పెద్ద సమాజం రూపొందించబడింది. ప్రభువు ఎంతగా శక్తిమంతుడు! పౌలు, సీలా, తిమోతిలు ఎక్కువ కాలము పాటు కొరంథీలో గడిపారు. వారు ఒక సంవత్సరన్నర పాటు గడిపారు. కాని అప్పుడు ఏదో భయానకమైనది సంభవించింది. పౌలుకు వ్యతిరేకముగా తిరుగుబాటు మొదలైంది. పౌలుకు శత్రువులైన యూదులు అతన్ని ఖైదీగా బంధించారు. వారు అతన్ని అధిపతి వద్దకు తీసుకొని వచ్చారు. అధిపతి పేరు గల్లియోను. అతడు కొరింథీలో పాలించుచున్నాడు. అతడు పౌలును శిక్షించాలని యూదులు భావించుచున్నారు. కాని పౌలు చేసినదేమిటి? 'ధర్మశాస్త్రములో చెప్పబడిన దాని కంటే విభిన్నంగా మేము దేవున్ని సేవించాలని అతడు





చెబుతున్నాడు' అని యూదులు చెప్పారు. వారు ఎంతటి అబద్ధాలు చెబుతున్నారు! పౌలు ఏదో చెప్పాలనుకొన్నాడు కాని 'ఒకవేళ అతడు ఏదైనా తప్పిదము చేసిన యెడల అతడు శిక్షించబడవలెను. అయితే అది మీ దేవున్ని సేవించడం గురించిన విషయమైతే దాని గురించి నాకు ఏమి తెలియదు' అని గల్లియోను చెప్పాడు.

గల్లియోను పౌలును శిక్షించబోడు. అతడు ప్రజలందరిని పంపివేయుచున్నాడు. వారు ఇంటికి వెళుచున్నారు. చూడండి, యూదులు కాని మనుష్యుల గుంపును మీరు చూడగలరు. వారు అన్యులు. వారు యూదుల పట్ల కోపంగా ఉన్నారు. యూదులు అంతగా ఇబ్బందిపెట్టేవారు! అనుకోకుండా వారు సోస్తెనేసును పట్టుకొన్నారు. అతడు ప్రముఖుడైన యూదుడు మరియు సమాజ మందిరపు అధికారి. వారు అకస్మాత్తుగా సోస్తెనేసును కొట్టడం ఆరంభించాడు! గల్లియోను దానిని చూచుచున్నాడు కాని దాని గురించి అతడు ఏమి చేయడం లేదు. అతడు వారిని వదిలిపెట్టి వెళ్ళిపోయాడు కాని అలాచేయడం అది సరియైనది కాదు.


పౌలు ఎక్కువ కాలము పాటు కొరింథీలో గడిపాడు కాని తరువాత అతడు సమాజానికి వీడ్కోలు చెప్పాడు. అతడు తన ప్రయాణములో ముందుకు సాగాడు. ఇప్పుడు అతడు ఎఫెసీ అని పిలువబడే పట్టణానికి వచ్చుచున్నాడు. అతడు అక్కడ కొద్ది కాలము మాత్రము ఉంటాడు. ఎక్కువ కాలము ఉండమని యూదులు అతన్ని కోరారు కాని 'లేదు, పస్కా పండుగను జరుపుకోవడానికి నేను యెరూషలేములో ఉండాలనుకొంటున్నాను. అయితే ఒకవేళ దేవుని చిత్తమైతే నేను మీ వద్దకు మరల త్వరలోనే వస్తాను' అని పౌలు చెప్పాడు.

పౌలు వారిని వదిలిపెట్టి యెరూషలేముకు వెళ్ళుచున్నాడు. ఆ తరువాత అతడు తిరిగి అంతియొకయకు ప్రయాణమైనాడు. అతడు ప్రయాణాన్ని ఆరంభించింది అంతియొకయ నుండే అని మీకు గుర్తున్నది కదా. ఇది రెండవ మిషనరీ ప్రయాణపు ముగింపు.

పౌలు శత్రువులు అతనికి కష్ట కాలాన్నిచ్చారు. లేదంటారా? కాని ప్రతిసారి ప్రభువు పౌలుకు సహాయము చేశాడు. అవును, ఒకవేళ నీవు ప్రభువు బిడ్డవైతే ఆయన నీకు సహాయము చేయును. ఎల్లప్పుడూ!

40. ఎఫెసీలో పౌలు

మూడవసారి పౌలు సుదీర్ఘ ప్రయాణము చేయుచున్నాడు. అతడు ఎఫెసీ పట్టణానికి ప్రయాణించాడు. తన గత మిషనరీ ప్రయాణములో అతడు ఎలా అక్కడికి కొద్ది కాలం మట్టుకే వెళ్ళాడో మీకు గుర్తున్నదా? తాను తిరిగి వస్తానని అతడు ప్రమాణము చేశాడు. ఇప్పుడు అతడు తిరిగి ఎఫెసీకి వచ్చాడు. ఇతర పట్టణాలలో జరిగినట్లే అదే విషయం ఇక్కడ కూడ చోటు చేసుకొన్నది. పౌలు సమాజ మందిరములో యూదులకు ప్రకటించాడు. అక్కడ పౌలు చెప్పిన మాటలను నమ్మిన ప్రజలు ఉన్నారు. వారు బాప్తిస్మము పొందారు. వారిలో నివసించడానికి పరిశుద్ధాత్ముడు వచ్చాడు. కాని నమ్మడం ఇష్టములేని అనేక మంది యూదులు కూడ అక్కడ ఉన్నారు. పౌలు మోసగాడని వారు చెబుతున్నారు. వారు పౌలుకు విరోధముగా ఇతరులను రెచ్చగొట్టారు గనుక అతడు ఏమాత్రము సమాజ మందిరానికి రాదలచుకోలేదు. అప్పటి నుండి అతడు ఒక పాఠశాలలో అనుదినం ప్రజలకు బోధించుచున్నాడు. అతడు ఇలా రెండు ఏండ్ల పాటు చేశాడు. ప్రభువు పౌలు ప్రసంగాన్ని దీవించాడు. అన్యులు కూడ పాఠశాలలోకి అనుమతించబడ్డారు గనుక యూదులతో పాటు అన్యులలో కూడ అనేక మంది రక్షించబడ్డారు.



అలాగే అద్భుతాలను చేసేలా ప్రభువు పౌలును అనుమతించాడు. రోగులు స్వస్థపడ్డారు. అలాగే అపవాది చేత పట్టబడిన ప్రజలు స్వస్థపడ్డారు. ఈ ప్రజలకు తరచు కోపంతో కూడి భావనలు ఉండి అదుపుతప్పి క్రూరంగా ఉండేవారు. అది వారికి మతి చలించిపోయినట్లుగా ఉండేది. యేసు ప్రభువు నామములో అపవాది వెళ్ళిపోవాలని పౌలు చెప్పాడు. అపవాది దేవునికి లోబడవలసిందే.

ప్రజలు ఏ విధముగా కూడ స్వస్థపడారో మీకు తెలుసా? పౌలు గుడారాలను చేయుచున్నప్పుడు మనము కొన్నిసార్లు రుమాలును వాడినట్లే అతని ముఖం మీదున్న చెమటను తుడుచుకోవడానికి లేక అతడు ఒడిలో పెట్టుకోవడానికి వాడే గుడ్డను వాడాడు. ఇప్పుడు ఆ గుడ్డలను రోగులవద్దకు తీసుకెళ్ళు ప్రజలు ఉన్నారు. వారు ఈ గడ్డలను వారి మీద ఉంచారు... వారు స్వస్థపడ్డారు! దురాత్మ గల ప్రజల విషయములో కూడ అదే జరిగింది. ఈ అద్భుతాల ద్వారా పౌలును ఒక నిజమైన దేవుని సేవకునిగా ప్రజలు చూశారు. అతడు మోసగాడు కాదు. అతడు చెప్పేది నిజముగా వాస్తవమైనది. అది ప్రభువు వాక్యము.

కొంత మంది మనుష్యులు ఎఫెసీకి వచ్చారు. వారు కూడ పౌలు వలె అద్భుతాలను చేయడానికి ప్రయత్నించుచున్నారు. వారు అపవాది చేత పట్టబడిన మనుష్యుని వద్దకు వెళ్ళుచున్నారు. పౌలు చేసినట్లే యేసు నామములో బయటకు వెళ్ళిపొమ్మని వారు దురాత్మకు చెప్పారు. అయితే వారు నిజమైన యేసు ప్రభువు సేవకులు కాదు. కాబట్టి ప్రభువు వారికి సహాయము చేయలేదు. వారి మాటను అపవాది కూడ వినలేదు. ఏమి జరిగిందో చూడండి. దురాత్మగల మనుష్యుడు వారి మీద దుమికాడు. అతడు ఎంత కోపంగా, క్రూరంగా, బలంగా ఉన్నాడు! అతడు వారిని

ఎక్కడపడితే అక్కడ కొట్టాడు. అతడు వారి శరీరాల మీదున్న బట్టలను ఊడదీశాడు. అదృష్టవశాత్తు వారు ఇంటి నుండి పారిపోగలిగారు.

దీని గురించి ప్రతి ఒక్కరూ విన్నారు. ఇప్పుడు పౌలు మాత్రమే నిజమైన యేసు ప్రభువు సేవకుడని వారికి తెలిసింది. వారి పట్టణములో యేసు ప్రభువు ఎన్నో గొప్ప అద్భుతాలను చేసియున్నాడు! అత్యధిక మంది ప్రజలు రక్షింపబడ్డారు. వారు ప్రభువు నందు విశ్వాసముంచడానికి వచ్చారు. యేసు ప్రభువు నామము స్తుతించబడి ఆరాధించబడింది! అవును, యేసు అపవాది కంటే బలవంతుడు!

చూడండి, అక్కడ ఏమి జరుగుచున్నది? అక్కడ మంట ఉన్నది! అనేక మంది ప్రజలు మంటకు దగ్గరగా నిలబడియున్నారు. కాని వారు దానిని వట్టిగా చూడటం లేదు. ఆ మంటలోకి ఈ ప్రజలు పుస్తకాలను అలా విసురుతూనే ఉండటాన్ని మీరు చూడగలరు. అవును, వారే స్వయంగా మంటను ముట్టించారు. వారు దానిలోకి తమ స్వంత పుస్తకాలను విసిరివేస్తున్నారు. ఎందుకు వారు ఇది చేయుచున్నారు? నిశ్చయంగా విలువైన పుస్తకాలను వృధా చేయడం కాదంటారా? కాని వారు ఎలాంటి పుస్తకాలను కాల్చివేయుచున్నారో మీకు తెలుసా? పాపపూరితమైన విషయాలతో నిండిన చెడ్డ పుస్తకాలను. మంత్రాలు, అపవాది తంత్రాలకు సంబంధించిన పుస్తకాలను. వారు గతంలో ఈ చెడ్డ పుస్తకాలను ఆసక్తిగా చదివి ఆనందించారు కాని ఇప్పుడు ఏమాత్రము ఆనందించడం లేదు. ఇప్పుడు వారు నూతన హృదయాన్ని పొందుకొన్నారు గనుక వారికి ఏమాత్రము ఆ పాపపూరిత పుస్తకాలను చదువాలని లేదు. వాటిని తమ ఇండ్లల్లో కూడ కలిగియుండటం వారికి ఇష్టం లేదు. వారు ప్రభువును ప్రేమించుచున్నారు. ప్రభువును ప్రేమించినప్పుడు చెడు విషయాలను చేయాలని గాని లేక చెడ్డ పుస్తకాలను చదువాలని గాని నీకు అనిపించదు. వారు నిజముగా రక్షించబడ్డారని అది చూపుచున్నది.

ఈనాడు కూడ పాపపూరిత విషయాలతో నిండిన అనేక చెడు పుస్తకాలు ఉన్నాయి. మనము ఈ పుస్తకాలను చదవకూడదు. వాటిని రహస్యంగా



కూడ చదువకూడదు. ఎందుకో మీకు తెలుసా? మన హృదయం చాలా పాపిష్టిది. ఒకవేళ మనము ఈ పుస్తకాలను చదివేతే మన హృదయం మరింత పాపపూరితంగా మారుతుంది. అందుకే మనము వాటిని చదవడం ప్రభువుకు ఇష్టం లేదు. కాబట్టి అలాంటి పుస్తకాలను చదువవద్దు!

41. కంసాలివాడైన దేమేత్రియ

దేమేత్రియ ఎఫెసీలో నివసించుచున్నాడు. అతడు వెండితో చాలా విలువైన చక్కని వస్తువులను చేసే తెలివైన కంసాలి. వాటిలో అతడు అత్యధికంగా ఏమి చేయునో మీకు తెలుసా? చక్కని వెండితో చిన్న గుళ్లను చేస్తాడు. అవును, అర్తెమిదేవి విగ్రహానికొరకై నిర్మించబడిన పెద్ద చక్కని గుడి ఎఫెసీలో ఉన్నది. దేమేత్రియ ఈ గుడిని పోలి చిన్న గుళ్ళను చేయుచున్నాడు. దానికి అతడు చక్కని వెండిని వాడుచున్నాడు. అనేక మంది ప్రజలు అర్తెమి దేవిని పూజిస్తున్నారు గనుక వారు ఈ చిన్న వెండి గుళ్లను కొనుచున్నారు. అందుకే వారు తమ ఇండ్లల్లో ఆ చిన్న గుళ్లను కలిగియుండటానికి అంతగా ఆసక్తిని కనబరుస్తున్నారు.

ఇలా చేసి దేమేత్రియ చాలా డబ్బును సంపాదించుచున్నాడు. అలాగే పట్టణములో మిగతా కంసాలులు కూడ సంపాదించుచున్నారు.

అప్పుడు పౌలు పట్టణములోకి వచ్చాడు. అనేక మంది ప్రజలు దేవుని వైపు తిరిగారు. ఇప్పుడు ఈ ప్రజలు దేవున్ని మాత్రమే సేవించాలని ఆశించుచున్నారు గనుక వారు అర్తెమి దేవిని ఏమాత్రము సేవించి పూజించడం లేదు. వారు అర్తెమి దేవి చిన్న గుళ్లను ఏమాత్రము ఇష్టపడటం లేదు. గతంలో అమ్మినంతగా ఇప్పుడు అన్ని వెండి గుళ్లను దేమేత్రియ అమ్మలేకపోవుచున్నాడు. అతడు గతంలో సంపాదించినంతగా ఇప్పుడు అంత ధనాన్ని సంపాదించలేకపోవుచున్నాడు. అతనికి ఇది నచ్చలేదు గనుక అతడు ఇతర కంసాలులతో మాట్లాడటానికి వెళ్ళుచున్నాడు. అతడు వారికి చెప్పాడు, 'మనము గతంలో అమ్మినంతగా ఇప్పుడు అన్ని గుళ్లను ఎందుకు అమ్మలేకపోవుచున్నామో మీకు తెలుసా? దానికి కారణము పౌలు. అర్తెమి దేవి నిజమైన దేవత కాదని అతడు ప్రజలకు చెబుతున్నాడు. అనేక మంది ప్రజలు అతడు చెప్పే దానిని నమ్ముచున్నారు. కొంత కాలము తరువాత ఇక ఎవరూ అర్తెమి దేవికి ఏమాత్రము సేవించడానికి ఇష్టపడరు.'




ఇతర కంసాలులు తలలను ఊపారు. అవును, అవును, దేమేత్రియు చెప్పేది నిజమే. వారందరూ పౌలు పట్ల కోపంగా ఉన్నారు. వినండి, 'ఎఫెసీయుల అర్తెమిదేవి మహాదేవి' అని వారు గట్టిగా కేకలు వేయడం ఆరంభించారు. వారు ఇంకా మరింతగా గట్టిగా అరుస్తూనే ఉన్నారు. ఇతరులు వారితో చేరి 'ఎఫెసీయుల అర్తెమిదేవి మహాదేవి' అని అరుస్తూనే ఉన్నారు.

చూడండి, ఇద్దరు మనుష్యులు అక్కడ నిలబడియున్నారు. వారు పౌలు మిత్రులు. అకస్మాత్తుగా కొంత మంది మనుష్యులు వారిని పట్టుకొని బయటకు తీసుకొని పోయారు.

పౌలు కేకలను వింటున్నాడు. తన ఇద్దరు మిత్రులను ఎలా తీసుకొనిపోయారో కూడ అతడు వింటున్నాడు. అతడు కేకేలు వేసే ప్రజల గుంపుకు వెళ్ళాలనుకొన్నాడు కాని ' అలా చేయవద్దు. పౌలా, అక్కడి వెళ్ళవద్దు!' అని మిగతా మిత్రులు చెప్పారు. ఈ మిత్రులు చింతించారు. శత్రువులు పౌలును చూస్తే ఏమి జరుగునో ఎవరికి తెలుసు గనుక అతడు దూరముగా ఉన్నాడు.

అనేక మంది ప్రజలు కలిసికట్టుగా వచ్చారు. వారు ఇంకా అరుస్తూనే ఉన్నారు. అది నిజంగా జగడమే. అసలు దేని గురించి వారు ఇలా చేయుచున్నారో చాలా మంది ప్రజలకు కూడ తెలియదు. కాని వారు దారి వెంట కేకలు వేయుచున్నారు. అకస్మాత్తుగా కొంత మంది ప్రజలు మరొక వ్యక్తిని పట్టుకొన్నారు. అతని పేరు అలెక్సంద్రు. అతడు ఒక యూదుడు. ఏమి జరుగుచున్నదో అతడు వివరించవలెను. అతడు వివరించడానికి ఇష్టపడుచున్నాడు కాని మొదట ప్రజలు నిశబ్ధంగా ఉండాలి. మౌనంగా ఉండమని అతడు చేతులతో సైగలు చేయుచున్నాడు కాని వారు ఇంకా మరింత గట్టిగా కేకలు వేయుచున్నారు. 'ఎఫెసీయుల అర్తెమిదేవి మహాదేవి' అని వారు కేకలు వేయుచూనే ఉన్నారు. వారు రెండు గంటల పాటు కేకలు వేశారు!

అప్పుడు పట్టణ సభ నుండి ఒక ప్రముఖ వ్యక్తి వచ్చాడు. ప్రజలు కేకలు వేయడాన్ని ఆపాలని అతడు కోరాడు. అదృష్టవశాత్తు అది చివరికి ఆగిపోయింది. అప్పుడు అతడు చెప్పాడు, 'అర్తెమిదేవి మన గొప్ప దేవత



అని ప్రతి ఒక్కరికి తెలుసు. ఆమె మనకున్న అందమైన గుడిలో నివసించుచున్నది. పరలోకము నుండి దిగి వచ్చిన అర్తెమిదేవి విగ్రహాము కూడ ఉంది! కాబట్టి మీరు అలా కేకలు వేయనక్కర లేదు. ఈ మనుష్యులు ఏమి తప్పు చేసియున్నారు? వారు అర్తెమిదేవిని గాయపరచలేదు. గాయపరచారా? అలాగని దేమేత్రియు, ఇతర కంసాలులు భావించుచుండవచ్చును. కాని ఆ విషయములోనైతే వారు అధిపతి వద్దకు వెళ్ళవలసి ఉంటుంది. అతడు న్యాయాధిపతి. అతడు దీనిని పరిష్కరిస్తాడు. అవును, ఇంకా ఏమి జరుగునో మీకు తెలుసా? ఎక్కువ సేపటి నుండి మీరు కేకలు వేయుచున్నారని చక్రవర్తి వినవచ్చు. మీరు తిరుగుబాటును కలుగజేశారని అతడు భావించవచ్చు. అతడు మనలందరిని శిక్షించవచ్చు.'

ప్రజలు అతని మాటను విన్నారు. వారు నిశబ్ధంగా ఇంటికి వెళ్ళారు.

అర్తెమిదేవి వలన తాను విసుగు చెందినట్లుగా దేమేత్రియ నటించాడు కాని అతడు తక్కువ సంపాదన విషయంలో మాత్రమే విసుగు చెందియున్నాడు. ఆ విధముగా అతడు ప్రజలను మోసగించడానికి ప్రయత్నించాడు కాని ప్రభువు మోసగించబడడు. ఒకవేళ ప్రజలకు తెలియకపోయినా కూడ మన భావము ఏమిటో కూడ ప్రభువుకు తెలుసు. మన హృదయములో ఏమున్నదో ప్రభువుకు తెలుసు. మనము దానిని ఎల్లప్పుడు గుర్తుంచుకొనవలెను.

42. త్రోయలో పౌలు

ఎఫెసీలో వివాదము తరువాత పౌలు తన ప్రయాణాన్ని కొనసాగించుచున్నాడు. అతడు గతంలో వెళ్ళిన అనేక పట్టణాలను దర్శించుచున్నాడు. అలాగే ఆ ప్రజల సమాజాలను దర్శించుచున్నాడు. కొంత కాలానికి అతడు త్రోయకు చేరుకొన్నాడు. అతడు వారము పాటు అక్కడ ఉన్నాడు. పౌలు ఇదివరకు త్రోయలో ఉన్నాడు గనుక అక్కడ కూడ సమాజము ఉన్నది.

అది విశ్రాంతి దినము. ఇంటికి పైకప్పు మీదున్న పెద్ద గదిలో ప్రజలు కూడుకోవడానికి వచ్చారు. అది పైమేడ గదిగా పిలువబడింది. పౌలు వారికి దేవుని వాక్యమైన బైబిలు నుండి ప్రసంగిస్తున్నాడు గనుక వారు భయభక్తులతో నిశబ్ధంగా వినుచున్నారు.


చాలా ఆలస్యమైనది. 'అప్పటికే చీకటి పడింది. దీపాలు మండుచున్నాయి. పౌలు అలా ప్రసంగిస్తూనే ఉన్నాడు. ప్రజలు అలా వింటూనే ఉన్నారు. పౌలు తన ప్రయాణాన్ని మరునాడు కొనసాగించును. అప్పుడు వారు అతని మాటను ఏమాత్రము వినలేకపోతారు.

చూడండి, అక్కడ ఒక బాలుడు కిటికి వద్ద కూర్చొన్నాడు. గనుక అతడు పౌలును బాగా చూడగలుగుతున్నాడు. అతడు కూడ జాగ్రత్తగా వింటున్నాడు. కాని అకస్మాత్తుగా అతని కండ్లు మూసుకొన్నాయి. అతడు నిద్రలోకి జారుకొన్నాడు. అప్పటికే చాలా ఆలస్యమైనది. అది దాదాపు మధ్యరాత్రి పన్నెండు గంటల సమయము!

చూడండి ఏమి జరిగిందో! ఆ బాలుడు కిటికిని జాగ్రత్తగా పట్టుకోలేదు. ... అతడు కిటికి నుండి కింద పడ్డాడు. పడిన శబ్ధం గట్టిగా వినబడింది. అతడు నేల మీద పడ్డాడు. ప్రజలు ఎంతగా విభ్రాంతి చెందారు! పౌలు తన ప్రసంగాన్ని ఆపివేశాడు. కొంత మంది మనుష్యులు బాలుని వద్దకు పరుగెత్తుకొంటూ వెళ్ళారు కాని అతడు అసలు కదలడం లేదు. వారు అతన్ని ఎత్తుకొని వచ్చారు. అతడు చనిపోయాడని గుర్తించారు. ఎంతగా భయానకము!



పౌలు వారి వద్దకు వచ్చాడు. అతడు చనిపోయిన బాలున్ని చూశాడు. ఇప్పుడు అతడు ఏమి చేయబోవుచున్నాడు? చూడండి, అతడు బాలుని మీద పండుకొన్నాడు. అతడు తన చేతిని అతని చుట్టు ఉంచాడు. అప్పుడు 'తొందరపడకండి, అతని ప్రాణము అతనిలోనే ఉన్నది' అని అతడు విసుగు చెందిన ప్రజలతో చెప్పాడు. అనగా బాలుడు మరల బ్రతికాడని దాని అర్థము! అవును, బాలుడు కండ్లను తెరిచాడు. అతడు కదిలాడు. అతడు నిజంగా తిరిగి బ్రతికాడు! ప్రభువు ఎంత గొప్ప అద్భుతాన్ని చేశాడు!



ప్రభువు సమస్తాన్ని చక్కగా చేసియున్నాడు. పౌలు ప్రజలతో పాటు పైకి వెళ్ళినప్పుడు వారు కలిసి రొట్టెను తిన్నారు. రాత్రి గతించి పోయే వరకు చాలా సేపు మాట్లాడుకొన్నారు. నూతన దినము వచ్చింది.

అప్పుడు త్రోయలోని ప్రజలు పౌలుకు వీడ్కోలు చెప్పారు. తన మిత్రులతో పాటు అతడు మిలేతుకు ఓడలో ప్రయాణించాడు. వారు అక్కడికి చేరుకొన్నప్పుడు ఎఫెసీలోని సమాజ పెద్దలకు పౌలు సందేశాన్ని పంపాడు. మిలేతులో తన వద్దకు రావాలని అతడు వారిని కోరాడు. అతడు వారికి వీడ్కోలు చెప్పాలని ఆశించాడు కాని ఎఫెసీకి వెళ్ళే సమయం అతనికి లేదు.

అవును, ఎఫెసీ పెద్దలు మిలేతుకు వచ్చారు.

వారు చేరుకోగానే పౌలు చెప్పాడు, "నేను చాలా కాలము పాటు మీతో ఉన్నానని మీకు తెలుసు. నేను మూడు ఏండ్ల పాటు ప్రకటించాను. ప్రభువు అనేక మందిని రక్షించాడు. గొర్రెలను కాయు కాపరి వలె మీరు ఈ ప్రజలందరిని చూసుకొనవలెను. వారు యేసు ప్రభువు గొర్రెలు. ఆయన వారి కొరకు తన ప్రాణాన్ని, తన రక్తాన్ని ఇచ్చాడు. శత్రువులు వస్తారు. మందలోని గొర్రెలకు హాని చేయాలని తొడేళ్ళు భావించినట్లే ప్రభువు నుండి వారిని లాగడానికి వారు ప్రయత్నిస్తారు. కాబట్టి మీరు జాగ్రత్తగా వారిని కాయవలెను. నేను యెరూషలేముకు వెళ్ళుచున్నాను. అక్కడ నాకు చెడు విషయాలు జరుగుతాయని పరిశుద్ధాత్ముడు చెప్పాడు. కాని అది విషయమే కాదు. ఎందుకంటే ఒకవేళ నేను మరణించవలసి వచ్చినా కూడ ప్రభువును సేవించాలని ఆశపడుచున్నాను. ప్రభువు నన్ను సంరక్షిస్తాడు.' ఇది చెప్పి పౌలు మోకరించాడు. అలాగే అతనితో పాటున్న ఇతర మనుష్యులు కూడ మోకరించారు. అక్కడ సముద్ర తీరాన పౌలు ప్రార్థించుచున్నాడు. వినండి, యేసు ప్రభువు మంచి కాపరి గనుక వారినందరిని సంరక్షించమని అతడు ప్రభువును అడుగుచున్నాడు.

పౌలు ఆమేన్ చెప్పగానే వారంతా ఏడ్చుచున్నారు. పౌలే స్వయంగా చెప్పాడు గనుక వారు అతన్ని మరల చూడలేమని వారికి తెలుసు. అందుకు వారు చాలా దు:ఖముతో ఉన్నారు. వారు పౌలును హత్తుకొని ముద్దాడారు. వారు అతన్ని ఎంతగా ప్రేమించుచున్నారు! పౌలు ఓడ వద్దకు వెళ్ళుచున్నాడు. వారు అతనితో వస్తారు. అప్పుడు అతడు ఓడలోకి వెళ్ళి సముద్రయానం చేస్తాడు.


ఎందుకు ఈ ప్రజలు అంతగా పౌలును ప్రేమించుచున్నారు? దానికి కారణము అతడు వారికి దేవుని వాక్యాన్ని ప్రకటించాడు. దీని ద్వారా ప్రభువు వారిని రక్షించాడు. వారు ప్రభువును, అలాగే ఆయన సేవకుడైన పౌలును ప్రేమించారు. ప్రభువును ప్రేమించినప్పుడు నీవు ఎంత ధన్యునిగా ఉంటావు! అప్పుడు నీవు ఆయన బిడ్డలను, ఆయన సేవకులను కూడ ప్రేమిస్తావు.

43. యెరూషలేమునకు ప్రయాణము

పౌలు, ఇతర మిషనరీలు ఓడలో ఉన్నారు. ఒక దినపు ప్రయాణం తరువాత ఓడ పతర రేవుకు చేరింది. వారు ఈ ఓడలో ప్రయాణాన్ని కొనసాగించలేకపోయారు కాని అదృష్టవశాత్తు రేవులో తూరుకు వెళ్ళే మరో ఒడ ఉంది.

వారు తూరుకు వచ్చారు. అక్కడ నివసించుచున్న మిత్రులతో వారము పాటు గడిపారు. 'మీరు యెరూలేమునకు వెళ్ళవద్దు!' అని ఈ మిత్రులు పౌలుతో చెబుతున్నారు. ఎందుకు వారు అలా చెబుతున్నారు? యెరూషలేములో పౌలుకు సంభవించే చెడు విషయాలను గురించి కూడ పరిశుద్ధాత్ముడు వారికి కూడ చెప్పాడు. ఇది పౌలుకు భయంకరమైన విషయమని వారు భావించుచున్నారు. కాని ఎలాగైనా అతడు వెళుతాడు. అతడు మిత్రులకు వీడ్కోలు చెబుతున్నాడు. వారు పౌలును, ఇతరులను ఓడ వద్దకు తొలుకొని వస్తారు. వారి భార్యా, పిల్లలు కూడ అక్కడి వరకు వస్తారు. చూడండి, వారందరూ ఎఫెసీలోని పెద్దలు మోకరించిన విధముగానే మోకరించారు. వారు భయభక్తులతో కలిసి ప్రభువుకు ప్రార్థించారు. అప్పుడు వారు ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకొన్నారు. పౌలు, ఇతరులు ఓడ ఎక్కారు. తూరు ప్రజలు తిరిగి తమ ఇండ్లకు వెళ్ళిపోయారు.

మరునాడు వారు కైసరయకు చేరుకొన్నారు. ఇక్కడ సువార్తికుడైన ఫిలిప్పు నివసించుచున్నాడు. అతడు కూడ దేవుని సేవకుడే. అతడు దేవుని గురించి ప్రజలకు చెబుతున్నాడు. అనేక దినముల పాటు పౌలు, ఇతరులు ఫిలిప్పుతో ఉంటారు. అతనికి నూతన హృదయాన్ని పొందిన నలుగురు కుమార్తెలు ఉన్నారు. తమ తండ్రియైన ఫిలిప్పు వలె యేసు ప్రభువును గురించి ప్రజలకు చెప్పడం వారికి ఇష్టం.





ఒక దినమున ఒక మనుష్యుడు సందర్శించడానికి వచ్చాడు. అతని పేరు ఆగబు. అతడు కూడ ప్రవక్తయైన దేవుని సేవకుడు. చూడండి, అతడు ఏమి చేయుచున్నాడు? ఆగబు పౌలు నడికట్టును తీసుకొన్నాడు. అతడు తన చేతులను, కాళ్ళను గట్టిగా కట్టుకొన్నాడు. ప్రతి ఒక్కరూ నిశబ్ధంగా గమనించుచున్నారు. దీని భావము ఏమిటి? వినండి, ఇప్పుడు ఆగబు మాట్లాడటం ఆరంభించాడు. 'ఇప్పుడు నేను కట్టివేయబడిన విధముగా ఈ నడికట్టుగల మనుష్యుడు యెరూషలేములో బంధించబడును. యూదులు అతనికి ఇలా చేస్తారు. అప్పుడు వారు అతన్ని రోమా సైనికులకు అప్పగిస్తారు.'

వారందరూ ఎంతగా దు:ఖించుచున్నారు. ఆగబు దేవుని సేవకుడు. అతడు సత్యమును పలుకుచున్నాడని వారికి తెలుసు గనుక వారి కండ్లల్లో కన్నీళ్ళు ఉన్నాయి. 'యెరూషలేముకు వెళ్ళవద్దు. అలా చేయవద్దు!' అని వారంతా పౌలుకు చెబుతున్నారు.

కాని పౌలు ఏమని చెబుతున్నాడు? 'మీరు ఎందుకు ఏడుచుచున్నారు? నేను యెరూషలేముకు వెళ్ళెదను. ఏలయనగా నేను అదే చేయాలని ప్రభువు కోరుచున్నాడు. ఒకవేళ నేను అక్కడ బంధిని కావాలని ప్రభువు కోరుకొంటే సమస్తం సవ్యంగా ఉండును. అవును, ఒకవేళ నేను యేసు ప్రభువు కొరకు చనిపోవలసి వచ్చినా కూడ దేవుడు కొరుకొనే ప్రతి ఒక్కటి మంచిది' అని అతడు చెప్పాడు.

పౌలు ఇంకా యెరూషలేముకు వెళ్ళుచున్నాడని ప్రజలు చెప్పగలరు గనుక వారు నిదానించారు. 'అది నిజమే. ప్రభువు చిత్తమే జరుగవలెను' అని వారు ఒకరితో మరొకరు చెప్పుకొన్నారు.

పౌలు యెరూషలేముకు ప్రయాణాన్ని కొనసాగించాడు.

యెరూషలేముకు వెళ్ళడం పౌలు అజ్ఞానము కాదా? తనకు ఏమి జరుగబోవుచున్నదో అతనికి నిశ్చయముగా తెలియదా? అవును, కాని అన్నిటికంటే అత్యధికముగా అతడు ఏమి చేయాలనుకొనుచున్నాడో మీకు తెలుసా? ప్రభువు చేయమని కోరిన ప్రతి ఒక్కటి అతడు చేయాలని ఆశపడ్డాడు. అతడు నిజమైన దేవుని మంచి సేవకుడు. అతడు పూర్ణ హృదయముతో ప్రభువుకు మాత్రమే లోబడాలనుకొన్నాడు. పరిస్థితులు చక్కగా సాగడానికి అది ఒక్కటే మార్గము.

అలాంటి హృదయాన్ని మనకు కూడ ఇవ్వమని ప్రభువును అడుగుదామా? అప్పుడు మాత్రమే మనకు పరిస్థితులు సవ్యంగా సాగుతాయి.

44. యెరూషలేములో పౌలు

పౌలు, ఇతర మిషనరీలు యెరూషలేమును చేరుకొన్నారు. యెరూషలేములోని అపొస్తలులు, మిత్రులు పౌలును చూసినప్పుడు సంతోషించారు. అతడు తనకు సంభవించిన ప్రతి ఒక్కటి వారికి చెప్పాడు. ప్రత్యేకముగా ప్రభువు ఏమి చేసియున్నాడో, ప్రతి చోటా ప్రభువు ప్రజలను రక్షించుచున్నాడని చెప్పాడు. ఇప్పుడు అనేక మంది అన్యులు విగ్రహాలను ఏమాత్రము పూజించడం లేదు. కాని వారు ప్రభువును మాత్రమే సేవించుచున్నారు. వారు దేవుని అద్భుత కార్యాలను బట్టి ఆయన్ని స్తుతించి ఆరాధించారు.

కొంత కాలము తరువాత పౌలు, అతని మిత్రులు మందిరానికి వెళ్ళుచున్నారు. అక్కడ కొంత మంది యూదులు వారిని చూశారు. వారికి కోపమేసింది. చూడండి, వారు పౌలు గురించి ఇతరులతో మాట్లాడుచున్నాడు. ఈ విధముగా వారు ఇతరులను రెచ్చగొట్టారు. అనేక మంది ప్రజలు వారితో చేరారు. వారు జగడాన్ని పుట్టించారు. అప్పుడు? అవును, అప్పుడు వారు అకస్మాత్తుగా పౌలును పట్టుకొన్నారు. ఎందుకు? అతడు ఏమి చేశాడు? 'దేవుని పరిశుద్ధ ధర్మశాస్త్రము గురించి, దేవుని ఇల్లయిన మందిరాన్ని గురించి పౌలు చెడ్డ విషయాలను చెబుతున్నాడు. అతడు మందిరములోకి అన్యున్ని తెచ్చాడు. అన్యులు పరిశుద్ధ మందిరంలోకి ప్రవేశించకూడదు' అని వారు ఒకరితో మరొకరు చెప్పుకొనుచున్నారు. వారు అబద్దాలు చెబుతున్నారు.

ఎంతటి భయానకం! వివాదం మరింతగా విషమించుచున్నది! అనేక మంది ప్రజలు కేకలు వేయుచున్నారు. చూడండి, వారు పౌలును లాగి మందిరం నుండి బయటకు ఈడ్చుకొని వచ్చారు. అప్పుడు వారు అతన్ని భయంకరంగా కొట్టడం ఆరంభించారు. అవును, వారు అతన్ని చంపాలనుకొన్నారు! కాని ఎవరు వచ్చుచున్నారు? ఒక బలమైన రోమా సైనికుల గుంపు మరియు వారికి ముందుగా నడుచుచున్న సహస్రాధిపతి.

పౌలును కొట్టడం యూదులు ఆపవలసి వచ్చింది. పౌలును బంధించమని సహస్రాధిపతి సైనికులకు చెప్పాడు. అప్పుడు 'ఈ మనుష్యుడు ఎవరు మరియు అతడు ఏమి చేసియున్నాడు?' అని అతడు అడిగాడు. ప్రతి ఒక్కరూ అతనికి చెప్పాలనుకొన్నారు. వారంతా ఒకే సమయములో కేకలు వేయడం ఆరంభించారు. అందులో ఒక్క మాట కూడ సహస్రాధిపతికి అర్థం కాలేదు. గనుక సైనికులు నివసించే కట్టడమైన కోటలోకి పౌలును తీసుకెళ్ళమని అతడు సైనికులకు చెప్పాడు. మనము వాటిని సిపాయిల శాలలుగా పిలుచుచున్నాము. తమకు చెప్పబడిన ప్రకారం సైనికులు చేయుచున్నారు. ప్రజలు వారిని కోపంతో వెంబడించుచున్నారు.

పౌలుతో పాటు సైనికులు కోటకు వచ్చినప్పుడు వారు కొన్ని మెట్లు ఎక్కవలసి యున్నది. వారు ప్రజల చేత ఆవరించబడి యున్నారు గనుక అతి కష్టం మీద పైకి ఎక్కుచున్నారు. ఇప్పుడు పౌలు కోటలో ఉన్నాడు. యూదులు అతనికి ఏమాత్రం హాని చేయలేరు. 'నేను ప్రజలతో ఏదైనా మాట్లాడవచ్చా?' అని పౌలు సహస్రాధిపతిని అడిగాడు. అవును, మాట్లాడటానికి సహస్రాధిపతి అతన్ని అనుమతించాడు.

అక్కడ తనను ప్రజలందరూ చూడగల పై మెట్టు మీద పౌలు నిలబడి యున్నాడు. ప్రతి ఒక్కరూ నిశబ్ధంగా ఉండాలని అతడు చేయితో సైగ చేశాడు. అవును ప్రజలు కేకలు వేయడం ఆపివేశారు. చాలా నిశబ్ధంగా ఉంది. ఇప్పుడు పౌలు తన గతాన్ని గురించి మరియు దేవుడు చేయమన్నట్లుగా భావించాడు గనుక అతడు క్రైస్తవులను ఎలా బంధించి పట్టుకొనేవాడో చెప్పడం ఆరంభించాడు. అతడు దమస్కు మార్గములో ఉండగా ఏ విధముగా దేవుడు తనను రక్షించాడో కూడ వారికి చెప్పాడు. అప్పుడు అతడు యేసు ప్రభువుకు, అతని బిడ్డలకు ఏమాత్రము శత్రువుగా లేడు. కాని అతడు వారిని ప్రేమించడం ఆరంభించాడు. 'పౌలా, నీవు నా గురించి ప్రజలకు చెప్పాలని కోరుచున్నాను. అవును, నేను అన్యులను కూడ రక్షించాలనుకొనుచున్నాను



గనుక నీవు అన్యుల వద్దకు కూడ వెళ్ళవలెను' అని యేసు ప్రభువు చెప్పాడని కూడ అతడు వారికి చెప్పాడు.

ఇప్పుడు 'ఆ మనుష్యుడు బ్రదుక తగదు. పౌలు చనిపోవలసినదే' అని యూదులు కోపంతో కేకలు వేయడం మొదలుపెట్టారు.

ఇప్పుడు ప్రజలను శాంతపరచడం అసాధ్యము. సహస్రాధిపతి విభ్రాంతి చెందాడు. పౌలు చేసిన చెడు పనియేమిటో అని అతడు విస్తుపోయాడు. 'పౌలును కోటలోకి తీసుకెళ్ళి కొరడాలతో కొట్టండి. అప్పుడు అతడు చేసిన తప్పిదమేమిటో నిశ్చయంగా మీకు చెప్పను' అని అతడు సైనికులకు చెప్పాడు.

సైనికులు పౌలును కోటలోకి తీసుకెళ్ళారు కాని పౌలును కొరడాలతో కొట్టలేదు. పౌలుకు రోమా వారసత్వము ఉందని సహస్రాధిపతి విన్నాడు. అనగా అతన్ని రోమీయునిగా చూడాలని దాని అర్థం. నిజంగా రోమీయుడు శిక్షకు పాత్రుడైనప్పుడు మాత్రమే అతన్ని కొరడాలతో కొట్టవలెను. పౌలు కోటలో ఉండవలసి వచ్చింది. అతడు ఏమి చేశాడో మరునాడు సహస్రాధిపతి విచారణ చేయును. 'నన్ను యేసు ప్రభువు ఎంత చక్కగా చూసుకొన్నాడు. నేను కొరడాలతో కొట్టబడలేదు కాని యేసే స్వయంగా కొరడాలతో కొట్టబడ్డాడు' అని పౌలు ఆలోచించి యుండవచ్చును. అవును, ప్రభువు తన బిడ్డలను సంరక్షించును. వారి శత్రువులు హాని చేయాలనుకొన్నప్పుడు కూడ సంరక్షించును. పౌలు ధన్యుడైన మనుష్యుడు. ఎందుకు? అతడు ప్రభువు బిడ్డ గనుక. ప్రజలు నీకు హాని చేయాలనుకొన్నప్పుడు మాత్రమే నీవు నిజమైన ధన్యునిగా ఉంటావు.



45. మహా సభ ఎదుట పౌలు

పౌలు చేసిన తప్పిదము ఏమిటో తెలుసుకోవాలని సహస్రాధిపతి ఆశించాడు. కాబట్టి కొంత మంది ప్రముఖులైన యూదులు అతని వద్దకు మరునాడు రావలెను. వారు మహా సభలో సభ్యులైన జ్ఞానులు. అత్యంత ప్రాముఖ్యుడైన మనుష్యుడు ప్రధాన యాజకుడు. అక్కడ ఈ ప్రముఖ వ్యక్తులు కూర్చొన్నారు. పౌలు వారి ముందు నిలబడియున్నాడు కాని అతడు భయపడలేదు. 'నేను ఏ విధమైన తప్పిదము చేయలేదు. అది ప్రభువుకు కూడ తెలుసు' అని అతడు చెప్పాడు.

అప్పుడు ప్రధాన యాజకుడు మరింతగా కోపగించాడు. పౌలును నోటి మీద కొట్టమని అతడు సేవకునికి చెప్పాడు కాని ఇప్పుడు పౌలుకు కూడ కోపమేసింది. 'నీవు చేయునది సరియైనది కాదు గనుక ప్రభువు దీనిని బట్టి నిన్ను శిక్షించును. నీవు ఏ విధమైన తప్పిదము చేయని వ్యక్తిని కొట్టకూడదు' అని అతడు ప్రధాన యాజకునితో చెప్పాడు.

మరల మాట్లాడటానికి పౌలు అనుమతించబడ్డాడు. 'మరణించిన ప్రతి ఒక్కరిని మరల ప్రభువు బ్రతికింపజేయును' అని అతడు చెప్పాడు.





పౌలు చెప్పేది నిజమేనని కొంత మంది ప్రముఖ వ్యక్తులు తలను ఊపి ఒప్పుకొన్నారు. అదే జరుగును కాని ఇతర ప్రముఖ వ్యక్తులు తలను ఆడించారు. 'లేదు, అది నిజము కాదు. అది జరుగదు' అని వారు చెప్పారు.

ఇప్పుడు ప్రముఖులైన మనుష్యులు ఒకరితో మరొకరు వాదించుకోవడం ఆరంభించారు. జగడం మరింతగా విషమించింది. వారు ఒకరి పట్ల మరొకరు మరింత గట్టిగా అరుస్తూ కేకలు వేయుచున్నారు. 'ఇది సరిగా సాగడం లేదు. వెంటనే వారు పౌలును ముక్కలుగా చీల్చివేస్తారు' అని సహస్రాధిపతి భావించాడు. కాబట్టి పౌలును తిరిగి కోటకు తెమ్మని సహస్రాధిపతి చెప్పాడు.

అది రాత్రివేళ. ప్రతి ఒక్కరూ నిద్రించుచున్నప్పుడు ఒకరు పౌలును సందర్శించడానికి కోటలోకి వచ్చాడు. ఆయన యేసు ప్రభువు! అకస్మాత్తుగా తన ప్రక్కనే నిలబడ్డ యేసును పౌలు చూశాడు. 'పౌలా, ధైర్యము తెచ్చుకొనుము. ఇక్కడ యెరూషలేములో నా గురించి నీవు ప్రజలకు చెప్పియున్నావు. త్వరలోనే నీవు చక్రవర్తి నివసించుచున్న రోమా పెద్ద పట్టణములో కూడ ఇదే చేయవలసి యున్నది' అని ప్రభువు చెప్పాడు.

మరునాడు ఉదయం. చూడండి, అక్కడ కొంత మంది మనుష్యులు ఒకరితో మరొకరు మాట్లాడుకొనుచున్నారు. అక్కడ పౌలుకు శత్రువులైన నలబై కంటే మించిన యూదులు ఉన్నారు. 'పౌలు చంపబడవలెను. అవును, అతడు చనిపోయేంత వరకు మేము ఏది తినము, త్రాగము' అని వారు ఒకరితో మరొకరు చెప్పుకొంటున్నారు. అంత అత్యధికముగా వారు పౌలును ద్వేషించుచున్నారు. వారు కలిసి దుష్ట ప్రణాళికను నిర్ణయించారు. వారు మహాసభలో ప్రముఖ వ్యక్తుల వద్దకు వెళ్ళుచున్నారు. 'నిన్నటి దినమున మాట్లాడిన విధముగానే ఈ దినమున కూడ మీరు పౌలుతో మరల మాట్లాడాలన్నట్లుగా నటిస్తూ పౌలును తీసుకొని రావాలని సహస్రాధిపతితో చెప్పవలెను' అని వారికి చెప్పారు.

ఈ ప్రణాళిక గురించి ఎవరికి తెలిసి యుండకపోవచ్చు. అది ఒక రహస్యము కాని ఆ దుష్ట మనుష్యులు గుర్తించకుండా ఎవరో ఒకరు వాటిని వింటున్నారు. అతడు ఒక బాలుడు. అతడు ప్రతి ఒక్కటి వినియున్నాడు. అవును, పౌలు తన మామ గనుక పౌలు ఎవరో అతనికి తెలుసు. దారిలోనే అతని మామను చంపాలని వారు భావించుచున్నారు. కాని అది జరుగకూడదు! అతడు వెంటనే కోటకు వెళ్ళి ప్రతి ఒక్కటి పౌలుకు చెప్పాడు. 'నీవు వెళ్ళి సహస్రాధిపతికి ఈ విషయాలన్ని చెప్పు' అని పౌలు చెప్పాడు. అదే విధంగా బాలుడు చేశాడు. సహస్రాధిపతి విభ్రాంతి చెందాడు కాని అతడు ప్రణాళికను గురించి కూడ ఆలోచించాడు.

అది రాత్రివేళ. అనేక మంది సైనికులు చీకటిలో కోటను వదిలి బయటకు వచ్చుచున్నారు. అలాగే సైనికులతో పాటు గుర్రాలు ఉన్నాయి. వారితో పాటు ఎవరు ఉన్నారు? పౌలు! వారు పౌలును మరో చోటికి తీసుకొని వెళ్ళుచున్నారు. అదొక సుదీర్ఘ ప్రయాణము. తుదకు వారు కైసరయ అనే పెద్ద పట్టణానికి చేరుకొన్నారు. అక్కడే అధిపతి నివసించుచున్నాడు. అతని పేరు ఫేలిక్సు. అతడు యూదయ దేశాన్ని పాలించుచున్నాడు. సైనికులు సహస్రాధిపతి నుండి తెచ్చిన ఉత్తరాన్ని అతనికి అందించారు. ప్రతి ఒక్కటి ఈ ఉత్తరములో వ్రాయబడియుంది. ఫేలిక్సు దానిని చదివాడు. అప్పుడు సైనికులు తిరిగి యెరూషలేముకు మరల వెళ్ళిపోయారు. పౌలు కైసరయలోని చెరసాలలో ఉండవలసి వచ్చింది. ఇప్పుడు యెరూషలేములోని శత్రువులు అతనికి ఏమాత్రం హాని చేయలేకపోయారు. పౌలును చంపడానికి నలబై కంటే ఎక్కువ మంది మనుష్యులు నిలబడియున్నారు... ఇప్పుడు అతడు అక్కడ ఏమాత్రము లేడు!

అవును శత్రువులు దుష్ట ప్రణాళికలను వేయగలరు కాని ప్రభువు మరింతగా బలవంతుడు, జ్ఞానియై యున్నాడు. ప్రభువు తన సేవకులను, తన బిడ్డలను కాపాడుతాడు. అనేక మంది క్రూరమైన శత్రువులు ఉన్నప్పటికి కూడ ప్రభువు చేత కాపాడబడిన వారెవరైనా సురక్షితముగా ఉంటారు.

ప్రభువు కూడ మనలను కాపాడమని మనము అనుదినము ఆయనను అడుగుదాము.

46. అధిపతియైన ఫేలిక్సు ఎదుట పౌలు

అధిపతి అనగా యావతు దేశాన్ని పాలించే వ్యక్తియని మీకు ఇంకా తెలుసు. ఆ సమయములో ఉన్న అధిపతి పేరు ఫేలిక్సు. అలాగే అతడు న్యాయాధిపతి కూడ. ఒకవేళ ప్రజలు ఏదైనా తప్పిదము చేసినట్లయితే అతడు వారిని శిక్షించవలసి యుంటుంది.

కొన్ని దినముల తరువాత పౌలు చెరసాల నుండి బయటకు తేబడ్డాడు. అతడు ఫేలిక్సు అధిపతి ముందు కనబడవలెను. పౌలు చేసిన తప్పిదము ఏమిటో తెలుసుకోవాలని ఫేలిక్సు అధిపతి ఆశించాడు. చూడండి, మహాసభకు చెందిన ప్రముఖ వ్యక్తులు వచ్చియున్నారు. అలాగే అక్కడ ప్రధాన యాజకుడు కూడ ఉన్నాడు. వారు పౌలును నిందించడానికి యెరూషలేము నుండి వచ్చారు. అతడు శిక్షించబడాలని వారు కోరుచున్నారు. అందుకే వారు సుదర్ఘమైన ప్రయాణము చేశారు. తమతో పాటు నిజంగా బాగా మాట్లాడే మరొక వ్యక్తిని వారు తీసుకొని వచ్చారు. అతడు న్యాయవాది. అతని పేరు తెర్తుల్లు. వారు పౌలును అంతగా ద్వేషించుచున్నారు!



తెర్తుల్లు చెబుతన్నాడు, 'అధిపతి, ఈ పౌలు కలవరపరచువాడు. అతడు వెళ్ళిన చోటల్లా జగడాలను కలుగజేయుచున్నాడు. అతడు ప్రజలకు తెగులుగా ఉన్నాడు. అతడు నజరేయుడైన యేసును నమ్మే నజరేయుల ప్రజలకు చెందినవాడు. వారు మోసగాళ్ళు. పౌలు ఈ ప్రజలలో అత్యంత ప్రాముఖ్యుడు. ఇంకా పౌలు ఏమి చేసియున్నాడో మీకు తెలుసా? అతడు అన్యున్ని మందిరములోకి తెచ్చాడు. అది అనుమతించబడదు. ఏలయనగా మందిరము పరిశుద్ధమైనది. మందిరములోకి ప్రవేశించడానికి అన్యులు అనుమతించబడరు.'

తెర్తుల్లు మాట్లాడటం ముగించాడు. ప్రముఖ యూదులందరూ తమ తలను ఊపారు. అవును, తెర్తుల్లు నత్యమునే పలికియున్నాడు. అలాగే మాట్లాడటానికి ఫేలిక్సు పౌలును అనుమతించాడు. అతడు చెప్పాడు, 'అధిపతి, నేను వెళ్ళిన చోటల్లా జగడాన్ని పుట్టించానని వారు చెబుతున్నారు. కాని వారు దానిని నిరూపించలేకపోవుచున్నారు. నేను ఎక్కడ కూడ జగడాన్ని ఎన్నడూ పుట్టించలేదు. అంతే గాక, నేను అన్యున్ని మందిరములోకి తేలేదు. కాని నజరేయులని వారు పిలుచుచున్న ప్రజలకు నేను చెందినవాన్ని అనే మాట నిజం. అవును, నేను యేసు ప్రభువునందు విశ్వాసముంచుచున్నాను. నేను ఆయన్ని సేవించుచున్నాను. కాబట్టి బైబిలు నాకు చెప్పిన విధముగా నేను దేవుని ముందు, మనుష్యుల ముందు జీవించాలని ఆశపడుచున్నాను. ఇప్పుడు నేను చేసిన తప్పిదము ఏమిటో ఈ ప్రజలు చెప్పవలెను.'

పౌలు మాట్లాడటం ముగించాడు. అప్పుడు అధిపతి చెప్పాడు, 'యెరూషలేము నుండి సహస్రాధిపతి వచ్చేలా నేను ఏర్పాటు చేస్తాను. అక్కడ ఏమి జరిగిందో అతనికి నిశ్చయముగా తెలుసు. ఇప్పుడు పౌలును చెరసాలలోకి మరల తీసుకెళ్ళండి.' అదే జరిగింది. అప్పుడు ప్రముఖులైన వ్యక్తులు తిరిగి యెరూషలేముకు వెళ్ళారు.

ఇప్పుడు పౌలు మరల చెరసాలలో ఉన్నాడు కాని చెరసాల కాపాలదారులు అతన్ని బాగా చూసుకొన్నారు. ఎందుకంటే ఫేలిక్సు అదే కోరుకొన్నాడు. త్వరలోనే ఫేలిక్సు మరల పౌలును పిలిచాడు. పాపులను రక్షించాలని ఆశపడుచున్న యేసు ప్రభువు గురించి పౌలు అధిపతికి చెప్పాడు. ఒకవేళ మనము పాపములో కొనసాగితే అది ఎంత భయంకరంగా ఉంటుందో కూడ అతడు చెప్పాడు. దానికి దేవుడు మనలకు శిక్షిస్తాడు. ఏలయనగా ప్రజలందరూ దేవుని ముందు కనబడవలెను. ఆ విధముగా అతడు ఫేలిక్సును హెచ్చరించాడు. అది విన్నప్పుడు ఫేలిక్సు విభ్రాంతి చెందాడు. ఎందుకంటే అతడు చాలా పాపిష్టి జీవితాన్ని జీవించుచున్నాడు. 'పౌలు, నీవు త్వరగా ఇక్కడి నుండి వెళ్ళిపోవడం మంచిది. నేను మరల నీ మాటలను వింటాను. ఇప్పుడు నాకు సమయం లేదు కాని తరువాత నాకు సమయం ఉండొచ్చు' అని అతడు చెప్పాడు.

కొంత కాలము తరువాత ఫేలిక్సు మరల పౌలును పిలిచాడు. అతడు ఇలా అనేకసార్లు చేశాడు. ఎందుకో మీకు తెలుసా? పౌలు స్వతంత్రుడు కావాలని ఫేలిక్సు ఆశించాడు కాని పౌలు అత్యధికమైన ధనాన్ని చెల్లించవలసి ఉంటుంది. లేక పౌలు మిత్రులు కొంత ధనాన్ని ఇవ్వవచ్చును. కాని నిజానికి ఫేలిక్సు పూర్తిగా నిజాయితీపరుడు కాదు!

పౌలు రెండు ఏండ్ల పాటు చెరసాలలో గడిపాడు. ఆ రెండు ఏండ్ల తరువాత ఫేలిక్సు వెళ్ళిపోయాడు. మరో కొత్త అధిపతి వచ్చాడు. అయితే పౌలు చెరసాలలో గడుపవలసి వచ్చింది. ఎందుకో తెలుసా? అదే జరుగాలని యూదులు కోరుకొన్నారు. ఫేలిక్సు నిజంగా యూదులను సంతోషపరచాలని భావించాడు. అది కూడ ఫేలిక్సు అన్యాయం!

ఏ విధముగా పౌలు చేత ఫేలిక్సు హెచ్చరించబడ్డాడో మీకు తెలుసా? నిజానికి అతడు ప్రభువు చేత హెచ్చరించబడ్డాడు. కాని తన దుష్ట మార్గముల నుండి తిరుగడం అతనికి ఇష్టం లేదు. 'అది తరువాత వస్తుంది' అని అతడు భావించాడు గనుక అతడు పాపములో జీవించడాన్ని కొనసాగించాడు. ఎంతగా భయంకరమైనది!

మనము కూడ నిరంతరం హెచ్చరించబడుచున్నాము. మనము ఏమి చేయుచున్నాము? మనము ఫేలిక్సు వలె ఉంటున్నామా? నేను తరువాత మారవచ్చు అని మనము కూడ ఆలోచిస్తున్నామా? కాని మనము త్వరలోనే చనిపోవచ్చు. అప్పుడు అది చాలా ఆలస్యమగును.

తరువాత కాదు ఇప్పుడే మనము పాపాన్ని ద్వేషించి తనను ప్రేమించేలా ప్రభువు కార్యం చేయగలడు. దీని కొరకు మనము అనుదినము ప్రార్థిద్దాము.

47. ఫేస్తు ఎదుట పౌలు

ఫేలిక్సు వెళ్ళిపోయాడని, ఇప్పుడు కొత్త అధిపతి వచ్చాడని మీకు ఇంకా తెలుసు. అతని పేరు ఫేస్తు. అతడు కూడ కైసరయలో నివసించుచున్నాడు. అక్కడ పౌలు చెరసాలలో ఉన్నాడని కూడ మీకు తెలుసు.

మొదట ఫేస్తు యెరూషలేముకు ప్రయాణము చేయుచున్నాడు. అతడు మహాసభలోని ప్రముఖ వ్యక్తులను దర్శించుచున్నాడు. అలాగే ప్రధాన యాజకుడు కూడ ఉన్నాడు.

ఈ మనుష్యులు ఇంకా పౌలును మరచిపోలేదు. పౌలు శిక్షించబడటాన్ని చూడాలని వారు నిజంగా కోరుకొన్నారు. అవును, అతడు చంపబడాలని వారు ఆశించుచున్నారు.

'పౌలు యెరూషలేముకు తిరిగి వచ్చేలా మీరు ఏర్పాట్లు చేయగలరా?' అని వారు ఫేస్తును అడిగారు.


వారు ఎందుకు అలా చేయాలనుకొంటున్నారు? పౌలు యెరూషలేముకు రవాణా చేయబడినప్పుడు దారిలోనే అతడు చంపబడేలా చూసుకోవాలని వారు భావించుచున్నారు.

అయ్యో, వారు అతన్ని ఎంతగా ద్వేషించుచున్నారు!

అయితే 'లేదు, మీరు కైసరయకు రావలసి యుంటుంది. అక్కడ పౌలు చేసిన తప్పిదము ఏమిటో మీరు వివరించవచ్చును' అని ఫేస్తు చెప్పాడు. అదే జరుగుచున్నది. ఫేస్తు కైసరయకు తిరిగి వచ్చాడు. మహాసభ మనుష్యులు కూడ అక్కడికి వచ్చారు.

అది మరునాడు. పౌలు చెరసాల నుండి మరల బయటకు తేబడ్డాడు. వెంటనే అతడు ఫేస్తు న్యాయ పీఠము ముందు నిలబడుతాడు. అవును, అధిపతియైన ఫేస్తు న్యాయాధిపతిగా కూడ ఉన్నాడు. పౌలు ఏదైనా తప్పు చేశాడా లేదా అనేది అతడు నిర్ణయించవలసి ఉంటుంది.

ప్రముఖులైన మనుష్యులు మాట్లాడటం ఆరంభించారు. వారు గతంలో ఫేలిక్సుకు పౌలు గురించి చెప్పిన అవే చెడు విషయాలను చెప్పారు. పౌలు కలవరపరచువాడని, అతడు దేవుని దర్మశాస్త్రానికి విరోధంగా పాపము చేయుచున్నాడని వారు చెప్పారు.



మరల వారు ఏదియు నిరూపించలేకపోయారు. నిజానికి వారు చెప్పేది వాస్తవము కాదు. వారు అబద్దాలు చెబుతున్నారు.


అప్పుడు మాట్లాడటానికి పౌలు అనుమతించబడ్డాడు. వారు చెప్పిన ఈ విషయాలలో ఏది నిజము కాదని, వారు తనను అబద్ధముగా నిందించుచున్నారని అతడు చెప్పాడు.

ఇప్పుడు ఫేస్తు ఏమి చేయవలెను? న్యాయాధిపతి న్యాయంగా వ్యవహరించాలి గనుక నిజానికి అతడు పౌలును విడుదల చేయవలెను. కాని లేదు, ఫేస్తు అలా చేయడం లేదు. ఎందుకు విడుదల చేయడం లేదు? ఈ ప్రముఖులైన యూదుల పట్ల మంచివానిగా ఉండాలని అతడు భావించుచున్నాడు. ఫేలిక్సు చేసినట్టే అతడు వారితో మంచి మిత్రునిగా ఉండాలని ఆశిస్తున్నాడు. లేదు, ఫేస్తు న్యాయమైన న్యాయాధిపతి కాదు. 'నేను నిన్ను యెరూషలేముకు తీసుకెళ్ళాలా? నీకు అది కావాలా?' అని అతడు పౌలును అడుగుచున్నాడు. ప్రతి ఒక్కరూ పౌలు వైపు చూచుచున్నారు. అవును అని పౌలు చెప్పాలని ప్రముఖులైన యూదులు నిరీక్షిస్తున్నారు. ప్రయాణములో అతనికి ఏమి చేయాలని వారు తలపెట్టారో మీకు నిశ్చయంగా ఇంకా గుర్తున్నది కదా?

వారి దుష్ట ప్రణాళికలను గురించి పౌలు ఏదైనా గమనించాడా? వారు తనను ఎంత అత్యధికంగా ద్వేషించుచున్నారో అతడు వారి కండ్లను చూసి చెప్పగలడు. కాబట్టి అతడు చెప్పాడు, 'లేదు, నేను యెరూషలేముకు వెళ్ళదలచుకోలేదు. ఒకవేళ నేను శిక్షకు పాత్రుడనైతే నేను దానిని భరించాలనుకొంటున్నాను. ఒకవేళ నేను చావవలసి వచ్చినా కూడ. అయితే నేను శిక్షకు పాత్రుడనని ఎవరూ నిరూపించలేకపోయారు. ఏలయనగా నేను చేసిన తప్పిదము ఏది లేదు. అది నీకు కూడ తెలుసు అధిపతి. గనుక నేను యెరూషలేముకు వెళ్లదలచుకోలేదు. మరింత ప్రాముఖ్యుడైన ఉన్నత న్యాయాధిపతి వద్దకు అనగా చక్రవర్తి వద్దకు వెళ్ళాలని భావిస్తున్నాను.'

ఫేలిక్సు, ఫేస్తులు అన్యాయస్థులైన న్యాయాధిపతులు కాని చక్రవర్తి నిజాయితీగల న్యాయాధిపతి అని పౌలు భావించుచున్నాడు.

అధిపతి తన సభ సభ్యులతో క్లుప్తంగా మాట్లాడాడు. అప్పుడు 'పౌలు, నేను నిన్ను చక్రవర్తి నివసించుచున్న



రోమాకు తీసుకొని వెళుతాను. అతడు ఉన్నతుడైన న్యాయాధిపతి' అని అతడు చెప్పాడు.

తరచు ప్రజలు, ప్రముఖ న్యాయాధిపతులు కూడ ఎంత అన్యాయస్థులుగా ఉంటారో మీరు చూస్తున్నారు. అది మన హృదయాలలో, ప్రతి ఒక్కరి హృదయాలలో నివసించుచున్నది.

మనకు కొత్త హృదయము అవసరమని మీరు గమనిస్తున్నారా?

ఒకవేళ మనకు నూతన హృదయము ఉంటే మనము ప్రజల ముందు, ప్రభువు ముందు నిజాయితీగా ఉండాలని ఆశపడుతాము.

48. అగ్రిప్ప రాజు



కైసరయలోని ఫేస్తు అధిపతి వద్ద చాలా ప్రముఖులైన సందర్శకులు ఉన్నారు. వారు అగ్రిప్ప రాజు మరియు అతని భార్యయైన బెర్నీకే. ఫేస్తు పాలించుచున్న విధముగానే యూదుల దేశములో పెద్ద భాగమును అగ్రిప్ప రాజు పాలించుచున్నాడు. ఆ విధముగా ఉండాలని చక్రవర్తి కోరుకొన్నాడు.

అన్ని రకాల విషయాలను గురించి వారు కలిసి చాలా కాలము నుండి మాట్లాడుకొనుచున్నారు. అప్పుడు అనుకోకుండా ఫేస్తు రాజుతో చెప్పాడు, 'ఇక్కడ పౌలు అనే పేరుగల ఖైదీ ఉన్నాడు. అతడు శిక్షించబడాలని యూదులు కోరుకొంటున్నారు. అతడు ఏదో తప్పిదము చేశాడని వారు చెబుతున్నారు కాని అది వారి మతాన్ని గురించి గనుక నేను దానిని చాలా చక్కగా అర్థం చేసుకోలేదు. సిలువ మీద మరణించిన యేసు అనే వ్యక్తి గురించి వారు మాట్లాడుచున్నారు కాని అతడు మరల బ్రతికాడని పౌలు చెబుతున్నాడు.'

అగ్రిప్ప వింటున్నాడు. అప్పుడు 'నేను పౌలు మాటలను వినాలనుకొంటున్నాను' అని అతడు చెప్పాడు.

'సరే, రేపటి దినము నీవు అతని మాటలను వింటావు' అని ఫేస్తు చెప్పాడు.

అది మరునాడు. రాజ భవనములో సందడిగా ఉన్నది. ప్రతి ఒక్కరూ ఎంత చక్కగా కనబడుచున్నారు. అవును, వారంతా ప్రముఖులైన వ్యక్తులు. చూడండి, బెర్నీకేయతో కలిసి అగ్రిప్ప రాజు వచ్చుచున్నాడు. వారు మిగతా వారందరి కంటే మరింత ఘనముగా కనబడుచున్నారు! వారు అందమైన బట్టలను, బంగారు, వెండి నగలను ధరించియున్నారు.

అప్పుడు ఒకడు లోనికి తేబడ్డాడు. అతడు ఘనముగా కనబడటం లేదు. అతని చేతులు కట్టివేయబడి యున్నాయి. అతడు ఒక ఖైది. అతడు పౌలు.

ఫేస్తు మాట్లాడటం ఆరంభించాడు. అతడు చెప్పాడు, 'ఈ ఖైది మరణ శిక్షకు పాత్రుడు. అదే నిజమని కనీసం యూదులు చెబుతున్నారు. కాని అతడు చేసిన తప్పిదము ఏమిటో నాకు తెలియదు. అతడు చక్రవర్తి ముందు కనబడవలెనని కోరుచున్నాడు. అతడు చేసిన తప్పిదము ఏమిటో వివరిస్తూ నేను చక్రవర్తికి ఉత్తరాన్ని వ్రాయవలసి యుంటుంది. అందుకే, అగ్రిప్ప రాజా, నేను నిను ఇక్కడికి రప్పించాను. మీరు అతని మాటలను వినండి. అతడు చేసిన తప్పిదము ఏమిటో నేను ఉత్తరములో వ్రాయగలను.'

ఫేస్తు మాట్లాడటం ముగించాడు. ఇప్పుడు మాట్లాడటానికి పౌలు అనుమతించబడ్డాడు.

మొదట్లో తాను యేసు ప్రభువుకు శత్రువుగా ఉన్నానని, కాని తరువాత ప్రభువు తనను ఏవిధంగా మార్చాడో కూడ పౌలు వారికి చెప్పాడు. అప్పుడు అతడు యేసు సేవకునిగా మారాడు. ఇప్పుడు పాపులను రక్షించాలని యేసు ఆశపడుచున్నాడు గనుక ప్రజలందరూ మారుమనసు పొంది రక్షించబడాలని పౌలు చెప్పవలసి యున్నది. ఈ విషయాలన్ని బైబిలులో వ్రాయబడి యున్నాయి.

వినండి, అనుకోకుండా ఫేస్తు చాలా గట్టిగా చెప్పాడు, 'పౌలు, అసలు నిజము కాని వింతైన విషయాలను గురించి నీవు చెబుతున్నావు. దానికి కారణం నీవు ఎంతో తెలివైన వాడివి.'

కాని 'లేదు, అధిపతి, నేను మూర్ఖమైన వింత విషయాలను చెప్పడం లేదు. నేను చెప్పిన ప్రతి ఒక్కటి నిజము. అలాగే అగ్రిప్ప రాజుకు కూడ తెలుసు' అని



పౌలు చెప్పాడు. అది నిజమే. దాని గురించి బైబిలులో ఏమి చెప్పబడిందో అగ్రిప్ప రాజుకు తెలుసు. యేసు ప్రభువుకు యెరూషలేములో ఏమి జరిగిందో కూడ అతనికి తెలుసు.

'రాజా, బైబిలులో వ్రాయబడిన విషయాలను మీరు నమ్ముచున్నారు. నమ్మడం లేదా? అవును, మీరు నమ్ముచున్నారని నాకు తెలుసు' అని అకస్మాత్తుగా పౌలు అగ్రిప్పతో చెప్పాడు.

సంభాషణ చాలా ఎక్కువ సేపు సాగింది. 'నేను క్రైస్తవునిగా మారునట్లు నీవు నన్ను దాదాపుగా ఒప్పింపజేశావు' అని అగ్రిప్ప పౌలుతో చెప్పాడు.

'నేను కోరుకొన్నది ఖచ్చితముగా అదే. దాదాపుగా కాదు కాని నీ పూర్ణ హృదయంతో పూర్తిగా క్రైస్తవునిగా కావాలని కోరుకొంటున్నాను. నీవు నా వలె మారవలెనని ఆశిస్తున్నాను. నీవు ఖైదిగా మారనక్కర లేదు కాని నా వలె నీవు ఒక క్రైస్తవునిగా మారవలెనని నిన్ను కోరుచున్నాను' అని పౌలు చెప్పాడు.

అప్పుడు అగ్రిప్ప పైకి లేచి నిలబడ్డాడు. అలాగే బెర్నీకేతో పాటు మిగతా వారందరూ లేచి నిలబడ్డారు. 'ఈ మనుష్యుడు ఏ విధమైన తప్పిదము చేయలేదు గనుక అతడు శిక్షించబడనక్కర లేదు' అని వారు మెల్లగా ఒకరితో మరొకరు చెప్పుకొనుచున్నారు.

'నిజానికి పౌలు విడుదల చేయబడవలెను' అని అగ్రిప్ప ఫేస్తుతో చెప్పాడు. అయితే చక్రవర్తి ముందు నిలబడాలని పౌలు స్వయంగా కోరుకొన్నాడు గనుక అతడు విడుదల చేయబడడు. అతడు కోరింది జరుగవలెను.

కాబట్టి పౌలు ఖైదిగా ఉండవలెను.

దాదాపుగా అని అగ్రిప్ప రాజు చెప్పాడు కాని పూర్తిగా కాదు. అతడు క్రైస్తవునిగా మారాలని ఆశించినట్లుగా కనబడుచున్నది కాని అదే సమయంలో అలా చేయడం అతనికి ఇష్టం లేదు. అప్పుడు అతడు పాపాన్ని ప్రేమించడం మానేసి ప్రభువుకు లోబడటం ఆరంభించాలి. లేదు, అలా చేయడం అతనికి ఇష్టం లేదు. అతడు ఇంకా పాపములో కొసాగాలనుకొంటున్నాడు.

'ప్రభువా, నేను దాదాపుగా కాదు గాని నా పూర్ణ హృదయంతో పూర్తిగా నిన్ను ప్రేమించి సేవించడాన్ని నేర్చుకొనేలా మీరు కార్యం చేస్తారా?' అని మనము అడుగవలెను.

49. పౌలు రోమాకు ప్రయాణించడము

కైసరయ రేవు నుండి ఒక ఓడ సముద్రయానం చేయుచున్నది. ఆ ఓడలో ఖైదీలు కూడ ఉన్నారు. సైనికులు వారిని కాయవలసి యుంటుంది. వారిలో పౌలు ఒక ఖైదీగా ఉన్నాడు. సైనికుల శతాధిపతి పేరు యూలి.


మీరు ఇదివరకే దానిని అర్థము చేసుకొన్నారు: పౌలు, ఇతర ఖైదీలు చక్రవర్తి ఉండే రోమా పట్టణానికి తీసుకొనబడుతున్నారు.


మరునాడు ఓడ సీదోను రేవుకు చేరుకొన్నది. సీదోనులో మిత్రులను దర్శించడానికి పౌలు అనుమతించబడ్డాడు. అవును, పౌలు పట్ల శతాధిపతి చాలా దయగా ఉన్నాడు. ఆ తరువాత వారు ముందుకు ప్రయాణించారు.

కొన్ని దినముల తరువాత ఓడ మూరకు చేరింది. ఓడ రోమాకు ప్రయాణించడం లేదు గనుక ప్రతి ఒక్కరూ దానిని వదిలిపెట్టవలసి వచ్చింది. రేవులో వారిని అక్కడికి తీసుకెళ్ళే మరో ఓడ ఉన్నది.

ఎదురు గాలి వీచుచున్నది గనుక ఓడ చాలా త్వరగా ప్రయాణించడము లేదు. అనేక దినముల పాటు ప్రయాణించిన తరువాత వారు క్రేతు ద్వీపములో ఉన్న లసై రేవు పట్టణాన్ని చేరుకొన్నారు. గాలి తగ్గాలని ఎదరుచూస్తు వారు అక్కడ చాలా కాలము పాటు గడిపారు. కాని శీతకాలము వచ్చుచున్నది. లసైలో శీతాకాలము గడపడం మంచిది కాదు. ఏమి చేయాలో ఓడ యజమానునికి తెలుసు. శీతాకాలము గడుపడానికి అనుకూలంగా ఉండే ద్వీపంలోని మరో పట్టణానికి వారు ప్రయాణిస్తారు. అది మరో పట్టణానికి చాలా దూరములో లేదు.

కాని పౌలు అక్కడికి వచ్చుచున్నాడు. 'ఒకవేళ ఇప్పుడు మనము సముద్ర ప్రయాణం చేస్తే మనము గొప్ప ప్రమాదంలో ఇరుక్కొంటాము గనుక అది





సవ్యంగా సాగదు. అవును, మన జీవితాలు కూడ ప్రమాదంలో ఉంటాయి' అని అతడు ఓడ యజమానికి, శతాధిపతికి చెప్పాడు. ఆ విధముగా పౌలు ఓడ యజమానిని, శతాధిపతిని హెచ్చరించాడు. కాని 'లేదు, మనము సముద్రములో చాలా దూరము వెళ్ళడం లేదు గనుక మనము బాగానే ఉంటాము. మనము ద్వీపములోని మరో పట్టణానికి వెళ్ళబోవుచున్నాము' అని ఓడ యజమాని తల ఊపి బదులిచ్చాడు.

శతాధిపతియైన యూలియస్ కూడ అంగీకరిస్తాడు. అలాగే వారిలో అత్యధికులు అంగీకరిస్తారు. 'దీని గురించి పౌలుకు ఏమి తెలుసు? అతడు నావికుడు కాదు. అతడు నావికుడా? సముద్ర ప్రయాణం గురించి అతనికి నిశ్చయంగా ఏమి తెలియదు' అని వారు తమ మట్టుకు తామే అనుకొనుచున్నారు.

అది నిజమే. పౌలు నావికుడు కాదు. ఓడను నడుపడం గురించి అతనికి ఏమి తెలియదు. కాని పౌలు దేవుని సేవకుడు. ప్రమాధాన్ని గురించి ప్రభువు అతనికి చెప్పియున్నాడు. అందుకే పౌలు చెప్పింది నిజము. అది దేవుని నుండి వచ్చిన సందేశము.

ఓడ ప్రయాణం చేయుచున్నది. పౌలు, ఇతర ఖైదీలు కూడ అందులో రావలసి యున్నది. మొదట ప్రయాణం సవ్యంగా సాగుచున్నది. మెల్లని గాలి వీచుచున్నది. ప్రజలు పౌలు చెప్పిన మాటలను అప్పటికే మరచిపోయారు. కాని వారు హెచ్చరించబడ్డారు!

ఇది ఏ విధముగా ముగియును?

ఓడలో ఉన్న ప్రజల వలె ప్రజలందరూ హెచ్చరించబడ్డారు. మనము కూడ హెచ్చరించబడ్డాము. మరి ప్రత్యేకముగా మనము సంఘములో ఉన్నప్పుడు ప్రభువు చేత హెచ్చరించబడ్డాము. ఓడలో ఉన్న ఈ ప్రజల వలె మన దుష్ట హృదయాలకు ప్రభువు మాట వినడం ఇష్టం లేదు. మనకు ఒక నూతన హృదయం అవసరం. ఎందుకంటే అప్పుడు మనము ప్రభువు మాటను వింటాము. అప్పుడు మనము ప్రభువు చెప్పేది చేస్తాము.

50. ఓడ బ్రద్దలగుట

అది ఎంత చీకటిగా ఉన్నది! దట్టమైన నల్లని మేఘాలు దొర్లుచున్నాయి. గాలి మరింత గట్టిగా వీచడం మొదలైంది. బాగా కోపపడే తరంగాలుగా మరేలా గాలి సముద్రాన్ని చిలికింపజేస్తుంది. అవి ఓడను ఢీకొంటాయి. వారు దానితో క్రూరమైన ఆట ఆడుచున్నట్లుగా ఉన్నది. చూడండి, మగ గుర్రం వలె ఓడ ముందు భాగము తరంగాల మీద గాలిలో ఎత్తుకు ఎగురుచున్నది. అప్పుడు అది తరంగాల మధ్య ఉన్న లోతైన చీకటి ఖాళీని ఢీకొంటుంది. అలాగే ఉరుము కూడ గర్జిస్తుంది. అగ్నిమయమైన పాముల వలె మెరుపులు ఆకాశమంతటా ప్రకాశించుచున్నాయి!

అయ్యో, ఓడలో ఉన్న ప్రతి ఒక్కరూ ఎంతగా భయపడుచున్నారు! కోపించిన నీళ్ళలో వారందరూ మునిగిపోవలసినదేనా? అది చాలా చీకటిగా ఉన్నది! అనేక దినముల పాటు వారు సూర్యున్ని, చంద్రున్ని, నక్షత్రాలను చూడలేదు. బ్రతుకుతామనే నిరీక్షణ వారికి లేదు.


అకస్మాత్తుగా ఒకరు మాట్లాడటం ఆరంభించారు. అతడు పౌలు. 'మీరు నా మాటను వినకపోవడం చాలా దారుణం. మనము ఓడ రేవును విడిచిపెట్టకుండవలసి యుండేది. నేను మిమ్ములను హెచ్చరించాను. అయితే ధైర్యము తెచ్చుకోండి. ఏలయనగా మనలో ఎవరూ మునిగిపోమని ప్రభువు గత రాత్రి నాతో చెప్పాడు' అని అతడు చెబుతున్నాడు.

అది రాత్రివేళ. నేలకు సమీపముగా వచ్చియున్నామని నావికులు భావించుచున్నారు. సముద్ర గర్భంలో నేల మీద ఓడ నడుచును గనుక అది ప్రమాధకరం. అప్పుడు తరంగాలు నిశ్చయంగా ఓడను ముక్కలుగా విరుగగొట్టుతాయి. ఓడ నేలకు సమీపముగా రాకుండునట్లు నావికులు ఓడ మీద నాలుగు లంగరులను వేశారు. వారు ఓడ నుండి అనేకమైన వస్తువులను, ధాన్యపు సంచులను కూడ నీళ్ళల్లో పడేశారు. అది ఓడను మరింత తేలికగా చేయును. ఆ విధంగా ఓడ నీళ్ళలో పైకి తేలియాడును.

రాత్రి దాదాపుగా గతించిపోయింది. రెండు వారముల పాటు మనలో ఎవరూ కూడ తినలేదు గనుక మనము మొదట తిందాము' అని పౌలు చెబుతున్నాడు.

ప్రతి ఒక్కరూ తన ప్రార్థనను వినునట్లు పౌలు గట్టిగా భయభక్తులతో ప్రార్థించాడు. అప్పుడు వారంతా తింటారు. వారు ఇక ఏమాత్రము భయపడలేదు.

నూతన దినము వచ్చింది. ఓడ నేలకు చాలా సమీపంగా రావడాన్ని వారు చూడగలరు. నావికులు



లంగరులను పైకి ఎత్తారు. ఇప్పుడు గాలి, తరంగాల చేత ఓడ ద్వీపము వైపు త్రోసివేయబడుచున్నది.

అనుకోకుండా, ఒక పెద్ద శబ్ధము వినబడింది! ఓడ ముందు భాగము నేల మీద నడిచింది. వెనుక భాగము క్రూరమైన తరంగాల చేత ముక్కలుగా చేయబడింది. ఇప్పుడు ఓడలో ఎవరూ ఉండలేరు. వెంటనే వారు నీళ్ళలోకి మునిగిపోతారు.


'మనము ఖైదీలందరిని చంపవలెను. లేకుంటే, వారు పారిపోతారు' అని సైనికులు ఒకరితో మరొకరు చెప్పుకొనుచున్నారు. కాని అలా జరుగడం శతాధిపతికి ఇష్టం లేదు. అతడు పౌలును గౌరవించుచున్నాడు గనుక అతడు చంపబడటం అతనికి ఇష్టం లేదు. 'ఎవరైతే ఈదగలరో మొదట వారు నీళ్ళలోకి దుముకండి. తరువాత ఇతరులు వస్తారు' అని శతాధిపతి చెప్పాడు.

ఓడలోని ప్రతి ఒక్కరూ నీళ్ళలోకి దుమికారు. కొంత మంది ఈతకొడుచుండగా ఇతరులు తేలియాడే చెక్క ముక్కను లేక మరేదైనా గట్టిగా పట్టుకొన్నారు. ఓడలో ఎవరూ లేరు.

వారిలో ఎంత మంది మునిగారు? ఎవరూ మునుగలేదు! వారందరూ నేల మీద సురక్షితంగా ఉన్నారు. ప్రతి ఒక్కరూ రక్షించబడ్డారు. అదే విషయాన్ని పౌలు చెప్పియుండలేదా మరియు ప్రభువు అదే వాగ్ధానము చేయలేదా?

అవును, ప్రభువు వాగ్ధానము చేసిన దానిని ఆయన ఎల్లప్పుడు చేయును. ఎల్లప్పుడూ చేయును!

ఈనాడు ప్రభువు ప్రజలను ఇంకా ప్రమాదము నుండి విడిపించి రక్షించాలని కోరుచున్నాడు. అవును, ఒకవేళ మనము రక్షించబడకపోతే ఓడలో ఉన్న ఆ ప్రజల కంటే కూడ మనము గొప్ప ప్రమాదములో ఉన్నాము. ఈనాడు కూడ యేసు ప్రభువు ప్రజలను రక్షించాలని ఆశపడుచున్నాడు. దాని కొరకు ప్రార్థించండి!




51. మెలితే ద్వీపము మీద


ఓడ పూర్తిగా ముక్కలు ముక్కలుగా విరిగిపోయింది. కాని ప్రజలందరూ సురక్షితంగా నేల మీదికి వచ్చారు.

ఇప్పుడు వారు ఏ దేశములో ఉన్నారు? వారు మెలితే అనబడే ద్వీపము మీదకి వచ్చారు. ఈనాడు అది మాల్టాగా పిలువబడుచున్నది. ద్వీపము మీద చక్కని ప్రజలు నివసించుచున్నారు. చూడండి, వారు అప్పటికే వచ్చియున్నారు. పౌలు, ఇతరులంతా తడిసి ఎలా చల్లగా ఉన్నారో వారు చూశారు. ఇంకా వర్షం కురుస్తుంది. 'మాతో రండి' అని వారు చెప్పారు. అప్పుడు వారు పెద్ద మంటను వేయగా వారంతా దాని చుట్టు కూర్చొన్నారు. అది ఎంత వెచ్చగా, చక్కగా ఉన్నది! ఇప్పుడు వారి బట్టలు కూడ వెంటనే ఎండిపోతాయి. వారి పట్ల ద్వీపపు ప్రజలు ఎంత స్నేహపూర్వకముగా ఉన్నారు! వారు మంటను మండిస్తూనే ఉండాలి. కాబట్టి పౌలు కొన్ని కొమ్మలను ప్రోగుచేసి వాటిని మంటలో వేయుచున్నాడు. కాని అయ్యో, చూడండి! పౌలు చేతిలో ఏదో వేలాడుతున్నది? అది సర్పము! అవును, కొమ్మల మధ్యలో పాము దాక్కొని ఉంది. మంట వేడి తగిలినప్పుడు అది వెంటనే పౌలు చేతిని కుట్టి అక్కడ వేలాడుతున్నది. అది విషపూరితమైన సర్పము. అయ్యో ఎంత భయంకరము! ఇప్పుడు పౌలు రక్తములోకి విషం ప్రవేశించింది. అది చాలా ప్రమాదకరమైనది. విషం నిన్ను బాగా అనారోగ్యానికి గురి చేయగలదు. నీవు దాని వలన చనిపోవచ్చు కూడ.

జరుగుతున్న దానిని ద్వీపములోని ప్రజలు చూచుచున్నారు. 'ఆ మనుష్యుడు హంతుకుడు కావచ్చు. అందుకే అతడు సర్పము కాటు వలన చనిపోవలసి వస్తుంది. అది అతనికి శిక్ష' అని వారు ఒకరితో మరొకరు చెప్పుకొంటున్నారు. ఇప్పుడు అతని చేయి చాలా ఉబ్బిపోతుందని లేక అతడు వెంటనే మృతునిగా పడిపోతాడని వారు తమలో తాము అనుకొంటున్నారు.

కాని పౌలు సర్పాన్ని మంటలోకి ఉపాడు. అతనికి ఏమి కాలేదు. అసలేమి కాలేదు. అది ప్రభువు అద్భుతము. అది ద్వీపపు ప్రజలకు అసలు అర్థం కాలేదు. 'ఆ మనుష్యుడు దేవుడై యుండొచ్చు' అని వారు ఒకరితో మరొకరు చెప్పుకొంటున్నారు.





ద్వీపములో అత్యంత ప్రాముఖ్యుడైన వ్యక్తి పొప్లి. అతని పొలంలో కొన్ని పెద్ద ఇండ్లు ఉన్నాయి. ఇప్పుడు అక్కడ చాలినంత స్థలము ఉంది గనుక వారందరిని తనతో ఉండటానికి అనుమతించాడు. వారు అక్కడ మూడు దినముల పాటు ఉన్నారు. వారి పట్ల పొప్లి ఎంతటి దయను చూపాడు!

పొప్లి తండ్రి చాలా అనారోగ్యముతో ఉన్నాడని పౌలు విన్నాడు. అతనికి బాగా జ్వరం ఉంది. ఆ రోగిని సందర్శించాలని పౌలు నిర్ణయించుకొన్నాడు. రోగియైన మనుష్యుడు పండుకొనియున్న మంచము వద్దకు వచ్చినప్పుడు అతడు చాలా జ్వరముతో బాధపడుటను పౌలు చూశాడు. అప్పుడు పౌలు అతని కొరకు ప్రార్థించాడు. పొప్లి తండ్రిని స్వస్థపరచమని అతడు ప్రభువును భయభక్తులతో వేడుకొన్నాడు. తన ప్రార్థన తరువాత పౌలు ఆ రోగి మీద తన చేతులుంచాడు... జ్వరం అతన్ని విడిచిపెట్టింది. అతడు పూర్తిగా స్వస్థపడ్డాడు! ఆ విధముగా ప్రభువు పౌలు ప్రార్థనకు జవాబిచ్చాడు.

అద్భుతాన్ని గురించి ప్రజలు ఒకరితో మరొకరు చెప్పుకొంటున్నారు. ఇంకా అనేక మంది రోగులు పౌలు వద్దకు తేబడ్డారు. వారందరూ స్వస్థపడ్డారు. ప్రజలు ఎంత సంతోషంగా ఉన్నారు! నిజమే, అలాగే యేసు ప్రభువును గురించి పౌలు ఖచ్చితంగా వారికి చెప్పాడు.

కొంత కాలము తరువాత పౌలు, ఇతరులు వీడ్కోలు చెప్పారు. వారు మరల వెళ్ళిపోతున్నారు. తాము ఎంత కృతజ్ఞులమో తెలుపడానికి ద్వీపపు ప్రజలు వారికి కానుకలనిచ్చారు!

ఈ ద్వీపము మీద పౌలు ఉండటం మంచి విషయం. ఇది జరిగేలా ప్రభువు చూసుకొన్నాడు. ఇప్పుడు ఈ ప్రజలు కూడ ప్రభువును గురించి విన్నారు. ఈ ప్రజల పట్ల ప్రభువు ఎంతటి దయాళునిగా ఉన్నాడు. ఆయన రోగులైన వారిని స్వస్థపరచాలనుకొన్నాడు. వారిలో కొందరు రక్షించబడియుండొచ్చు. అది ఆరోగ్యకరమైన శరీరము కంటే ఎంతో అత్యధికంగా విలువైనది. మనము ఎల్లప్పుడు దానిని గుర్తుంచుకోవలెను!

52. రోమాలో పౌలు

చివరికి పౌలు చక్రవర్తి నివసించుచున్న పెద్ద పట్టణమైన రోమాను చేరుకొన్నాడు. అది ఒక సుదీర్ఘమైన ప్రయాణం. మొదట ఓడలో, ఆ తరువాత అనేక దినములు నడుకతో కూడిన ప్రయాణము.


పౌలుకున్న కొందరు మిత్రులు రోమాలో నివసించుచున్నారు. వారు యేసు ప్రభువును ప్రేమించుచున్న క్రైస్తవులు. పౌలు ప్రయాణములో ఉన్నాడని వారు విన్నారు. వారు అతన్ని కలుసుకోవడానికి వెళ్ళారు. వారిని చూచినందుకు పౌలు ఎంతగానో సంతోషించాడు. దానిని బట్టి అతడు ప్రభువుకు వందనాలు చెల్లించాడు.

రోమాలో ఒక ఇంటిలో ఉండటానికి పౌలు అనుమతించబడ్డాడు. కాని అతడు ఇంకా ఖైదియే. రాత్రింబగళ్ళు ఒక సైనికుడు అతన్ని కాయును గనుక అతడు ఇంటిని విడిచిపెట్టి వెళ్ళలేడు. అయితే అతన్ని దర్శించడానికి ప్రజలు అనుమతించబడ్డారు.

రోమాలో అనేక మంది యూదులు నివసించుచున్నారు కాని వారితో మాట్లాడటానికి పౌలు వారి సమాజ మందిరానికి వెళ్ళలేడు. కాబట్టి ఒకవేళ వారు వచ్చి తనను సందర్శిస్తారా అని అతడు అడిగాడు. అదే వారు చేశారు. తాను ఎందుకు ఖైదీగా రోమాకు తేబడ్డానో పౌలు వారికి చెప్పాడు. 'అవును, నీవు ప్రభువు గురించి ప్రజలకు చెబుతున్నావని మేము విన్నాము. నీవు వారికి ఏమి చెబుతున్నావో నిజానికి మేము వినాలనుకొంటున్నాము' అని యూదులు చెప్పారు.

కాబట్టి మరో రోజున తిరిగి వస్తావని వారు పౌలుతో ఏర్పాటు చేసుకొన్నారు. అదే జరిగింది.

యేసు క్రీస్తు మాత్రమే దేవుని కుమారుడని, రక్షకుడని ఆయన గురించి పౌలు వారికి చెప్పాడు.



ఆయన గురించి, ఆయన శ్రమలు, మరణం గురించి, మృతులలో నుండి ఆయన పునరుత్థానము గురించి చాలా కాలం క్రితం మోషే, ప్రవక్తలందరూ ఇదివరకే చెప్పియున్నారు. ఈ విషయాలన్ని బైబిలులో వ్రాయబడ్డాయి.

వారందరూ యేసు ప్రభువు నందు విశ్వాసముంచాలని పౌలు నిజంగా ఆశపడుచున్నాడు గనుక అతడు వారితో దినమంతా మాట్లాడాడు. అవును, పౌలు చెప్పిన దానిని కొందరు నమ్మారు కాని దానిని ఇతరులు నమ్మడం లేదు. వారు ఒకరితో మరొకరు వాదించుకోవడం మొదలుపెట్టారు.

రెండు ఏండ్ల పాటు పౌలు రోమాలో ఖైదీగా ఉన్నాడు. చాలా తరచుగా అతడు సందర్శకులను ఆహ్వానించాడు. మరి ప్రత్యేకంగా అతని మిత్రులు అతన్ని సందర్శించారు. అతడు యేసు ప్రభువు గురించి ఎల్లప్పుడు వారితో మాట్లాడాడు. రెండు ఏండ్ల పాటు అతని ఇల్లు ఒక సంఘమన్నట్లుగా ఉండెను!



పౌలు సందర్శించిన సమాజాలకు అనేక పత్రికలను వ్రాయుచున్నాడు. ప్రభువును ఎలా సేవించాలో అతడు ఆ పత్రికల్లో వారికి చెప్పాడు. తన ప్రజల కొరకు యేసు ప్రభువు చేసి ప్రతి ఒక్కదాని గురించి కూడ అతడు మాట్లాడుచున్నాడు. ఈ పత్రికలు బైబిలులో ఉన్నాయి. ప్రభువు వాటిని పొందుపరిచాడు. అందుకే మనము వాటిని కూడ చదువగలము. అవి దేవుని వాక్యములై యున్నవి.

చివరికి పౌలుకు ఏమి సంభవించింది? అది బైబిలులో చెప్పబడలేదు కాని నీరో చక్రవర్తి పౌలును ఖడ్గముతో చంపాడని కొందరు నమ్ముచున్నారు. పౌలు దానికి పాత్రుడు కాదు గనుక చక్రవర్తి చేసింది భయంకరమైనది. అయినా పౌలుకు మాత్రం అది భయంకరమైనది కాదు. అతడు పరలోకములో యేసు ప్రభువుతో పాటు సదాకాలం ఉండాలని తరచు ఆపేక్షించాడు. అతడు దానిని తన పత్రికల్లో కూడ వ్రాశాడు. అవును, అతడు ప్రభువును ప్రేమించిన ప్రజలను ప్రేమించాడు. అతడు వారిని చూడాలని, వారితో మాట్లాడాలని ఆపేక్షించాడు. అతని పత్రికల నుండి నీవు అది చెప్పగలవు. కాని అన్నిటి కంటే అత్యధికముగా యేసు ప్రభువుతో ఉండాలని పౌలు ఆపేక్షించాడు. ఏలయనగా అతడు సేవించడానికి అనుమతించబడిన యేసు తన రాజై యున్నాడు. యేసు ప్రభువు అతని రక్షకుడు. ఆయన పౌలును ఎంత అత్యధికముగా ప్రేమించాడంటే అతని కొరకు చావడానికి సిద్ధపడ్డాడు. ఆయన అతని సకల పాపములకు మూల్యం చెల్లించాడు. అందుకే పౌలు ఆయన్ని అంత అత్యధికంగా ప్రేమించాడు. అందుకే అతడు ఆయనతో ఉండటానికి ఆపేక్షించాడు.

పౌలు ధన్యుడు. ఇప్పుడు అతడు శత్రువులు లేని పరలోకములో ఉన్నాడు. అక్కడ అతడు తన రాజును, రక్షకున్ని సదాకాలం పాటు స్తుతించి ఆరాధించవచ్చును!

మనము చూడవలసిన నిజమైన సంతోషము అది మాత్రమే. మనము దానిని ప్రభువుతో మాత్రమే కనుక్కోగలము!